శ్రీ

శ్రీ నారాయణ పండితాచార్య విరచిత

శ్రీ సుమధ్వవిజయము

(శ్రీ మధ్వాచార్యుల జీవిత చరిత్ర)

1 నుండి **16** సర్గలు

సంస్కృత మూలము, ఆంధ్రానువాదము

అనువాదకులు :

శ్రీ గురుగోవింద విఠలాత్మక శ్రీ వేణువినోద విఠల నామాంకితులు

శ్రీ ఆదోని వెంకోబరావు

సీనియర్ తెలుగు పండితులు, జిల్లాపరిషత్తు పాఠశాల, బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా.

ప్రకాశకులు :

శ్రీ పూర్ణబోధ పబ్లికేషన్సు

28-8-1, డాబా గార్డెన్సు, లలితాకాలనీ

విశాఖపట్నం - 530 020

1979 వెల: 12 రూ.

శ్రీమదానంద తీర్థులు



అభ్రమం భంగరహితమజడం విమలం సదా ।
ఆనందతీర్థమతులం భజే తాపత్రయా పహం ॥

శ్రీ సుమధ్వ విజయము

మొదటి సర్గము

శ్రీ సిద్ధార్థినామ సంవత్సర భాద్రపద శుద్ధ త్రయోదశి (4-9-1979) న
శ్రీ శ్రీ ఉడిపి పేజావర మఠాధీశులైన శ్రీ 108 శ్రీ విశ్వేశతీర్థ
శ్రీపాదులచే ఈ పుస్తకము ఆవిష్కరణ.

ప్రథమ ముద్రణ : 500 కాపీలు

ప్రతులు దొరకుచోటు:
శ్రీ పూర్ణబోధ పబ్లికేషన్సు,
29-8-1-డాబా గార్డెన్సు, లలితానగర్,
విశాఖపట్నం - 530 020.

ఇతర ప్రచురణలు:

1. శ్రీ మధ్వస్తుతిమాల
2. శ్రీ మధ్వుల తత్వవాద విశిష్టత

ముద్రణ:
[illegible] ప్రెస్,
528, తిరువత్తియూర్ హైరోడ్,
మద్రాసు-600 021.

B. Seshasai

ప్రస్తావన

ద్వైతమత ప్రచారకులైన శ్రీ మధ్వానందతీర్థ భగవత్పాదాచార్యులు దక్షిణ కర్ణాటక ఉడిపి క్షేత్రమునకు సమీపములోనున్న పాజక గ్రామములో మధ్యగేహ భట్టుల పుత్రునిగా జన్మించిరి. వాసుదేవుడనే పేరు పెట్టిరి బాలునకు. బాల్యముననే ప్రతిభాశాలియైన వాసుదేవుడు సకల వేదభాగములను, ఇతిహాసపురాణములను, స్వయముగా అధ్యయనించి ఎల్లరిని ఆశ్చర్యపరచెను. పదహారు సంవత్సరముల ప్రాయమునందే వాసుదేవుడు ప్రాపంచిక విషయములందు అనాసక్తుడై సదా విష్ణుధ్యానపరాయణుడై, సన్యాసదీక్ష పొందుటకై గురువైన అచ్యుతప్రేక్షులను వెదకి, వారిచే సన్యాసదీక్ష పొంది, 'పూర్ణప్రజ్ఞ' అను నామమును పొందిరి.

పూర్ణప్రజ్ఞులు సన్యాసమును స్వీకరించిన రెండు నెలలలోనే ఆశ్రమమునకు వచ్చిన పండితులను జయించి ఆనంద ప్రధానాత్మకమైన శాస్త్రమును వివరించి గురువులచే 'ఆనందతీర్థ'యను బిరుదును పొందిరి.

ఆ కాలములో, ప్రబలించుచున్న బౌద్ధ, జైన, పాశుపత, అద్వైతాది మతములను నిర్దాక్షిణ్యముగా ఖండించుచు, ఆనందతీర్థులు దక్షిణదేశయాత్రను ముగించిరి. శ్రీ పూర్ణప్రజ్ఞులు మొదట గీతాభాష్యమును రచించి, గురువులకు సమర్పించి, విష్ణువుని అవతారమేయైన బాదరాయణమునిని చూడ బదరికి ప్రయాణము చేసిరి. నారాయణుని ప్రేరణచే వారు బ్రహ్మసూత్రములకు విశిష్టపూర్ణమైన భాష్యమును రచించి. పూర్వము ఇతరులచే రచింపబడిన 21 భాష్యములను అద్వితీయముగా ఖండించిరి. బదరినుండి తిరుగు ప్రయాణమందు, శోభనభట్టు యను అద్వైతపండితుడు గోదావరి తీరమందు ఆచార్యులతో వాదమునకు దిగి, ద్వైతతత్వమును అంగీకరించి, శ్రీ పద్మనాభతీర్థులను నామములో ఆచార్యుల ముఖ్యశిష్యులైరి.

త్రివిక్రమ పండితులను పేరుగాంచిన అద్వైతవిద్వాంసులు ఆనందతీర్థులతో పదిహేను రోజులు అఖండముగా వాదన చేసి, ఓడిపోయిన తరువాత వారి శిష్యులైరి. మధ్వాచార్యులని మరొక పేరును పొందిన పూర్ణప్రజ్ఞులు వాయుదేవుల అవతారమే యని అనుభవమునుండి తెలుసుకొన్న త్రివిక్రమపండితులు, 'వాయుస్తుతి' యను ఈ స్తోత్రమును రచించి వాయుదేవుల హనుమద్భీమ మధ్వావతారములను స్తుతించిరి.

త్రివిక్రమపండితుల మూడవ పుత్రుడైన శ్రీ నారాయణ పండితులు వారి చిన్న వయస్సులోనే మధ్వాచార్యుల చూచి, వారి తండ్రి, ఇతరబంధువులు, సమకాలీనులు చెప్పిన విషయములను సంగ్రహించి పూర్ణప్రజ్ఞుల చరిత్రను 'సుమధ్వవిజయ' మను

పేరుతో రచించిరి. ప్రథమసర్గలో హనుమద్భీమావతారములను వివరించి, మిగిలిన పదునైదు సర్గములలో శ్రీమదానందతీర్థుల దివ్యచరిత్రను వర్ణించినారు. ఈ కావ్యమందలి ఏడవసర్గలో హిమవత్పర్వతమునందలి బదరిక్షేత్రవర్ణన, పదహారవసర్గలో సముద్రవర్ణన, పదమూడవసర్గలో శ్రీ మధ్వాచార్యుల పాదయాత్ర, వారి శిష్యశరీర వర్ణన, యెనిమిదవసర్గములో శ్రీమన్నారాయణమునిని వర్ణనతోపాటు శేషాలంకారములతో శ్రీ హరిమహాత్మ్యాది నానావతారములను తెలిపి కావ్యపు సౌందర్యమును ఇనుమడింపజేసిరి. శ్రీ మదానందతీర్థుల బ్రహ్మసూత్ర భాష్యమందలి భావమును శాస్త్రానుసారముగా గ్రహించినవారికే శ్రీహరిప్రసాదము చే మోక్షము దొరకునని పదకొండవసర్గములో ఫలమును తెలిపినారు. ఈ గ్రంథమునందలి ప్రతియొక్క సర్గము చివర శ్లోకమునందు 'ఆనంద' అను శబ్దము ఉండుట కావ్యవిశేషము. 10 వ సర్గములో అన్ని అలంకారములనూ జత గూర్చినారు.

జీవోత్తములైన వాయుదేవుల ఈ అవతారచరిత్రను నిత్యమూ వీలయినంత వరకూ పారాయణచేసి భక్తులు కృతార్థులగుదురని మా ఆశయము. సర్వజ్ఞశిఖామణులైన శ్రీ మధ్వాచార్యుల దివ్యచరిత్రయైన ఈ సుమధ్వవిజయములోని 1008 శ్లోకములు 1008 భగవద్రూపములు. ఈ కావ్యములో అమృతబీజాక్షరములు గలవు. 'ఓం' కారాది ఏడుకోట్ల మహామంత్రములను ప్రకాశింపజేసి, శ్రీ పవమానసూక్తమందలి నాల్గు అధ్యాయముల అర్థమును ప్రతిపాదించుచున్నది ఈ కావ్యము.

ఈ మహాకావ్యప్రచురణకు కారకులైన శ్రీ గురుగోవింద విఠలదాసులకు, వారి ఆదేశానుసారము ఆంధ్రానువాదముచేసి, ఈ మహాత్కార్యమును చేపట్టి తెలుగు మహాజనులను కృతార్థులను చేసిన ఆంధ్రానువాదకులు, శ్రీ గురుగోవింద విఠలదాసుల శిష్యులైన శ్రీ వేణువినోద విఠల నామాంకితులైన శ్రీ ఆదోని వెంకోబాచార్యులు గారికి మే మెంతయో ఋణపడియున్నాము.

ఈ గ్రంథమును సుందరముగా అచ్చువేసి ఇచ్చిన శ్రీడమ్ ప్రెస్సు అధికేతలు శ్రీ ఎం. బాలసుందరంగార్కి, బ్లాకులు ఇచ్చిన ధర్మప్రకాష్ ప్రెస్సువారికి, గ్రంథ ప్రచురణకై రూ. 2000 ఒసగి విశేష ధనసహాయముచేసిన శ్రీ మంగళగిరి నారాయణమూర్తిగారికి మా కృతజ్ఞతలు.

శ్రీరస్తు, శుభమస్తు.

భవదీయ,

పరిగి వసంతకుమార్,

వ్యవస్థాపకులు,

శ్రీ పూర్ణబోధ ప్రచురణసంస్థ.

సెప్టెంబరు, 1979

విశాఖపట్నం.

శ్రీసుమధ్వవిజయ మహాకావ్యము

శ్రీ రాయసం తిరుమలరావు, హరపనహళ్ళి.

ఈ కావ్యమును రచించినవారు కవికులతిలక శ్రీ నారాయణ పండితాచార్యులు. శ్రీ మధ్వాచార్యుల జీవిత చరిత్రమును సుందరముగా చిత్రించినారు. తమ ఎనిమిదవ సంవత్సరమునందు శ్రీ వాగ్దేవి అనుగ్రహమునకు పాత్రులయిన వరకవివర్యులు. మాధ్వ సాహిత్యాకాశమందు జ్వలించు మహాదిత్యులు. మణిమంజరి, సంగ్రహరామాయణము మొదలగు నుత్తమ కావ్యరత్నములను మాధ్వసాహిత్య భండారమునకు జేర్చిన కీర్తి వీరిది. కావ్యోద్దేశము ఆనందానుభవము, శాస్త్రప్రపులత్యము తత్వాన్వేషణం. కావ్యము హృదయదర్శి, శాస్త్రము బుద్ధిగ్రాహ్యము అని పరస్పర వైలక్షణ్యములు స్థూలంగా నిరూపించవచ్చును. ఈ దృష్టి కోణంలో పరిశీలిస్తే సుమధ్వవిజయము కావ్యమూ అగును, శాస్త్రమూ అగును. గంగాయమున సంగమము వలె పవిత్రము మఱియు ప్రేక్షణీయము అయిన క్షేత్రము మాదిరి ఈ కావ్యము రమణీయార్థ ప్రతిపాదకముగను తత్వప్రబోధకముగను ఉన్నది. ఇది ఆహ్లాదమును పుట్టించునట్లు ఆత్మజ్ఞానవృద్ధికై - అజ్ఞాన పటలమును నాశముచేయును. ఈ కావ్య విషయము బళిత్థాసూక్తము. మన్యుసూక్తాది అపౌరుషేయమైన స్వతః ప్రమాణమయిన శ్రుతిమూలముగలది. సర్వజీవ పరమాప్తులయిన శ్రీ వేదవ్యాసుల వాక్యరూపమయిన పద్మపురాణ. స్కాంద పురాణ స్మృతివాక్యముల యాధారముగలది. ఈ గ్రంథమున ప్రామాణ్యసాధక మయిన ప్రబలయుక్తులు కొల్లలుగా నున్నవి.

మహాకావ్యపు లక్షణములు

కావ్యారంభమందు (శ్రీ) ప్రాణనాథుని నమస్కార రూపమయిన మంగళాచరణ శ్లోకమున్నది. చతురోదాత్త గుణయుత నాయకుడు-నగరము-సముద్రము-పర్వతము-ఋతువు- చంద్రసూర్యోదయములు - ఉద్యానము - జలక్రీడ-మధుపానము-సంభోగము వివాహము-ప్రయాణము-యుద్ధము-కథానాయకుని అభ్యుదయము - ఖలనిందా యిత్యాదుల వర్ణనాచాతుర్యములు మెండుగా నున్నవి. రసపూరితమయిన అలంకారయుత వివిధ సువృత్తములతో కూడిన శ్లోకములు విపులముగా నున్నవి. సామాన్యముగా సర్గాంత్యమందు రాబోవు సర్గపుకథ సూచింపబడినది 16 సర్గములతో కూడిన యీ మహాకావ్యము పై జెప్పిన బాహ్యలక్షణములతోపాటు ఉత్తమ కావ్యపు అంతః సత్వమయిన భావము-రసము-ఆనందము-రీతి-ధ్వని వస్తువు మొదలయినవి ఈ కావ్య దుగ్ధాబ్ధియందు అపారముగా నున్నవి. మహా వ్యక్తి మహిమ, అతని గుణగణములతో వ్యక్తమగునట్లు ఈ కావ్యశ్రేష్ఠత్వము ఇందలి భావావేశమువల్లనూ-ఉపమా-అర్థాలంకారమువల్లనూ-ఆనందానుభవము వల్లను తెలియును. అర్థాలంకారములు ఈ కావ్య కామినీగుణ రూపంబులు, శైలి భామినీ గమనము. ప్రాసము, అనుప్రాసము శబ్దాలంకారములే ఈమెపై జణనూపురములు. ఈ బాలకవి ఉపమాలోలుడు. ప్రకృతి, పురాణము, జన జీవనము మొదలయిన క్షేత్రముల నుండి ఉపమలను తెచ్చి వర్ణించినారు. వీరి కావ్యోద్దేశమునందు వివిధ ఉపమామయూర నృత్యముల జూచి వాచకులు పరవశులగుదురు. ఈ కావ్యమనెడి వసంతవనమందు విహరించు పురుషుడు ప్రాసానుప్రాసము లనెడి, శుకపికంబుల మంజులారవంబు లాలకించి

పులకితుడగును. మనోజ్ఞరూపమయిన జలాశయములును, సుందరశేషపు వికసిత పుష్పలతా కుంజరములను జూచి ఈ విహారి హర్షితుడగును.

రీతిరాత్మాకావ్యస్య: అంటే ఉత్తమ విషయ నిరూపణ క్రమమే ఉత్తమ కావ్య లక్షణము. ఈ కావ్యములో వినూతన వస్తు నిరూపణ క్రమము-రమణీయార్థ ప్రతిపాదకమైన శబ్దజాలము చూచి వాచకులు అలౌకికానందమును అనుభవించుదురు. పెండ్లింటిలో తప్పించుకొన్న 'పసిబాలుని జూచి మధ్యగేహ భట్టులు సంతసమందిరి,' అను విషయమును, యీ కవివర్యులు ఎంత అందముగా వర్ణించినారో చూడుడు-

జనసదాగతి సూచితవర్త్మనా
ప్రతిపదం వ్రజతా పరయాతృషా
ద్విజమహా మధుపేన మనోహరం
స్మితమలాభి సుతానన వారిజం॥

[౩ స. ౧ శ్లో.]

విశేష తృష్ణతో గూడిన భృంగము మకరంద పానమునకు పుష్పమును వెదుకుచూ వెళ్ళినదట. కుసుమసురభితో గూడిన మందమారుతము యీ భృంగమునకు మార్గదర్శనము చేసినదట. ఈ మధుప వికసించిన కమలములను చూచి ఆమోదించినదట. ఎట్టి మనోహర చిత్రము! మధ్యగేహ భట్టులే ఆ భృంగము. తప్పించుకొన్న పుత్రుని ముఖమును చూడవలెనను ఉత్కంఠేచ్ఛయే మకరందపానతృష్ణ; బాలుని గమనమార్గమును తెలిపిన మార్గస్థులే సురభిని సూచించిన మందమారుతము. మందస్మితముతో మనోహరమైన ఆ బాలకుని ముఖమే వికసించిన కమలపుష్పము. వాసుదేవ

బాలకుని ముఖ సౌందర్యము పుత్రుని ఎపుడు చూతునా యను ఉత్కంఠేచ్ఛతో గూడిన పుత్రవాత్సల్యము ఎంత సుందరముగా చిత్రితమైనవి!

'వాక్యం రసాత్మకం కావ్యం' రసపూర్ణమయిన వాక్యమే కావ్యమని ఒక లాక్షణికుని మతం. ఏదైన ఒక కళాకృతిని చూచిన లేదా ఒక కావ్యమును చదివిన ఒక విధమైన విలక్షణానందము కల్గును. ఈ ఆనందమునకు కారణమయినది రసం. ఈ మహా కావ్యము జీవరసభరితమయినది. ఇందుండు శృంగార రసము గ్రామ్యశృంగారము కాదు. మణిమాన్యమయిన ముక్తజీవుల శృంగార విలాసము. ఇది సాత్త్వికజీవుల స్వరూపావిర్భూత రూపమయినది. ఇందులో అపూర్ణతగాని-ఈర్ష్య, అసూయాదులుగాని, శ్రమ, విరహవ్యథాదులు గాని ఉండవు. వసంత-హిమ-శిశిర-శరదాది ఋతువులు ఏకకాలమందుండినను అవి కేవలము హితకరములు. స్త్రీ పురుషుల హావభావములు-విలాసవిభ్రమములు జలక్రీడా-సుధాపానము-అన్నియు భగవత్సేవా రూపాలే!

వీరరసము: ఇందులో చిత్రించిన వీరరసం విలక్షణమయినది. రణరంగపు విస్తార వర్ణనాలు లేవు. గదా-బాణం-శక్తి-ఈటె-కటారి ఇత్యాది వివిధాయుధముల ఠణఠణత్కారాలు లేవు. వీర ప్రతివీరుల తిరస్కారపు పరుషవచనములు గాని సింహనాదములుగాని వినబడవు. హయంబుల హేషారవంబులు లేవు. అయినా వీరరసమును ఉద్దీపించు వాగ్యుద్ధమునే కవివర్యులు సుందరముగా చిత్రించినారు. విష్ణు మంగళమందు వాద సంసిద్ధులయిన శ్రీమదాచార్యులతో 15 రోజులు త్రివిక్రమ పండితాచార్యులు జరిపిన ఘోర వాగ్యుద్ధమును రసభరితముగా చిత్రించినారు. త్రివిక్రమవీర్యులు

ప్రతిపక్షమనేది రథ [illegible] నారు. [illegible] మును ధరించినారు. ఆచార్యులే ప్రతి [illegible] మందు కనబడుచున్నారు. శిబిరము నుండి [illegible] రమువలె ఆచార్యుల ఉపన్యాస ధారతో [illegible] చేయును. ఈ ఉపన్యాస సేనా [illegible] బ్రహ్మసూత్రములే రథములు. [illegible] క్తులే మహా [illegible] చార్యుల [illegible] వాణియే యీ [illegible] వానియుద్ధాన [illegible] మల్ల ప్రతిమల్లుల [illegible] హృదయ [illegible] త్మాన్వేషణ [illegible] యుండదు.

అద్భుతరసం: యీ [illegible] ప్రవహించినది. ''భువనాద్భుత మధ్వ [illegible]'' [illegible] ముగా వర్ణించినారు.

శాంతరసము: శాంతరసము యీ కావ్యపు ప్రధానరసమని చెప్పవచ్చును. పవిత్ర పాజక క్షేత్రపుర వర్ణన-ప్రశాంత హిమవత్పర్వత వాతావరణం-శ్రీ మదాచార్యుల దివ్యసుందర విగ్రహ వర్ణనా-బదరీనారాయణ దేవ వేదవ్యాసుల చిత్రదర్శనా-వేలకొలది మునిసేవ్య బదరికాశ్రమము-అరుణోదయ కాలమందు అరుణ [illegible] ప్రద్యుమ్నుల [illegible] ఆచార్యుల [illegible] స్నానము-ఇత్యాది శాంతరస భరితమయిన సన్నివేశములు ఈ కావ్యమందు విపులముగా చూడవచ్చును.

భక్తిరసము: [illegible] శ్రీ [illegible] టయే యీ [illegible] ద్దేశ్యము. భక్తిరసము లేని కావ్యము [illegible]

సూత్రము లేని స్త్రీవలె మాధ్వులు అమంగళముగా నెంతురు. శ్రీహరికి నివేదించని అన్నమువలె నిషేధము. ఈ కావ్యమందలి తక్కిన రసములెల్ల భక్తిరసమనెడి సూత్రములో పోత్రమయినవి. ఆకాశమునుండి పడిన జలములు సముద్రమును చేరునట్లు యీ కావ్యపు నానారస ప్రవాహములు భక్తిరసమనెడి సింధులో కలసినవి. శ్రీహరి గురుభక్తి భావావేశముతో యీ బాలకవి కావ్యరూపమును నిచ్చి వెడలిన అమృత ఝరీ యీ అమర కావ్య గంగగా ప్రవహించినది. లికుచ వంశవృక్షపు కవి నారాయణ పండితాచార్యులు పరిభరితమయిన యీ కావ్యఫలమును మాధ్వ విప్రులకిచ్చి ధన్యులయినారు. యీ కావ్యము సజ్జనమాన్యమయినది.

("తత్వవాద" మార్చి, 1989, సంచిక నుండి పునర్ముద్రితము).

శ్రీ సుమధ్వవిజయము

విషయసూచిక

శ్రీః

శ్రీ సుమధ్వ విజయము

ప్రథమ సర్గము

శ్రీ హనుమద్భీమ మధ్వాంతర్గత రామకృష్ణ వేదవ్యాసాత్మక
శ్రీ లక్ష్మీ హయగ్రీవాయనమః శ్రీ గురుభ్యోనమః హరిః ఓం.

శ్రీ నారాయణ పండితాచార్యులు గ్రంథారంభమునందు ఇష్టదేవతా నమస్కారరూపమైన మంగళమును చేయుచున్నారు.

శ్లో. కాంతాయ కల్యాణ గుణైక ధామ్నే
నవద్యునాథ ప్రతిమ ప్రభాయ।
నారాయణాయాఖిల కారణాయ
శ్రీ ప్రాణనాథాయ నమస్కరోమి ॥ 1

అన్వయము :—కాంతాయ కల్యాణగుణైకధామ్నే నవద్యునాథ ప్రతిమ ప్రభాయ అఖిలకారణాయ శ్రీప్రాణనాథాయ నారాయణాయ నమః కరోమి.

తాత్పర్యము:—శ్రీమన్నారాయణుఁడు సుందరుఁడు. మంగళకరమైన గుణముల కాశ్రయుఁడు. క్రొత్తగ నుదయించు సూర్యునకు సమానమైన కాంతిగలవాఁడు. సమస్తజగత్తునకు కారణుఁడు. లక్ష్మికి భర్త. వాయుదేవునకు ఒడయుఁడు. అట్టి శ్రీ మహావిష్ణునకు నేను నమస్కారము చేయుచున్నాను.

ఈ పద్యమునుండి శ్రీ వేదవ్యాసులను మఱియు శ్రీ కృష్ణుని నమస్కరించుచున్నారు.

శ్లో. అనాకులం గోకుల ముల్లలాస
యత్పాలితం నిత్యమనా విలాత్మ।

తస్మై నమోనీరద నీలభాసే
కృష్ణాయ కృష్ణా రమణప్రియాయ ॥ 2

అన్వయము:—యత్పాలితం నిత్యం గోకులం అనాకులం అనావిలాస్మ ఉల్లలాస. నీరదనీలభాసే కృష్ణా రమణప్రియాయ తస్మై కృష్ణాయ నమః.

తాత్పర్యము:—వేదవ్యాసులు ఎవరిచేతను చేయఁబడని అనాదియైన వేదమును కాపాడిరి. అందువలన నది వ్యాఖ్యానము కాక నిర్దుష్ట మైయున్నది. శ్రీకృష్ణుఁడు నందగోకులమందున్న గోవులను ప్రతిదినము కాపాడెను. అందువలన ఆ గోవులు కష్టములేక శుద్ధ మనస్సుచే నిలిచియుండినవి. అట్టి నీలమేఘమువంటి నీలవర్ణుఁడును, ద్రౌపదికి పతులైన పాండవులకు హితము సేయువాఁడగు వేదవ్యాసులకును, శ్రీకృష్ణునకును నమస్కారము చేయుదును.

ఇపుడు శ్రీ మధ్వాచార్యుల కీర్తిని వర్ణించుటచే తమకు నిర్మల జ్ఞానము కలుగవలెనని ప్రార్థించుకొనుచున్నారు.

శ్లో. అపిత్రిలోక్యా బహిరుల్లసంతీ
తమోహరంతీ ముహురంతరంచ।
దిశ్యాద్దృశం నో విశదాం జయంతీ
మధ్వస్య కీర్తి ర్దిననాథ దీప్తిమ్ ॥ 3

అన్వయము:—మధ్వస్య త్రిలోక్యాః బహిః అపి ఉల్లసంతీ ముహుః అంతరం తమఃహరంతీ దిననాథ దీప్తిం జయంతీచ కీర్తిః నః విశదాం దృశం దిశ్యాత్.

తా:—శ్రీ మధ్వాచార్యులకీర్తియు స్వర్గ, మర్త్య, పాతాళ ములను మూడులోకముల వెలుపలను ప్రకాశించును. మనస్సునం దున్న అజ్ఞానమను చీకటిని నివారించును. కావుననే ముల్లోకముల లోపల మాత్రము ప్రకాశించునట్టియు వెలుపలి చీకటిని పరిహ

రించునట్టి సూర్యుని ప్రకాశముకంటె మేలైనది. ఇట్టికీర్తి మాకు శుద్ధమైనకీర్తి నిచ్చుగాక.

ఇపుడు పండితాచార్యులు తమ తండ్రి త్రివిక్రమ పండితాచార్యులను నమస్కరించుచున్నారు:—

శ్లో. తమోను దానంద మవాపలోక
స్తత్వప్రదీపాకృతి గో గణేన।
యదాస్య శీతాంశు భువా గురూం స్తాన్
త్రివిక్రమార్యాన్ ప్రణమామి వర్యాన్ ॥ 4

అన్వ:—లోకః తమోనుదా యదాస్య శీతాంశుభువా తత్త్వ ప్రదీపాకృతి గోగణేన ఆనందం అవాప. వర్యాన్ గురూన్ తాన్ త్రివిక్రమార్యాన్ ప్రణమామి.

తా:—ప్రపంచపుజనులు చీకటిని నివారించి దీపమట్లు పదార్థ ములను చూపించు చంద్రునికాంతుల సమూహముచే ఆనందమును పొందెదరు. అదేవిధముగ అజ్ఞానమును తొలగించునట్టి మా తండ్రి గారైన త్రివిక్రమ పండితాచార్యులు రచించియున్న శ్రీ మధ్వాచా ర్యుల భాష్యపు వ్యాఖ్యానమైన తత్త్వప్రదీపమను గ్రంథముచే సంతోషమును పొందియున్నారు. అట్టిశ్రేష్ఠులైన మా తండ్రిగారిని నమస్కరింతును.

ఇపుడు తాముచేయునట్టి కార్యమును తెలుపుచున్నారు.

శ్లో. ముకుందభక్త్యై గురుభక్తిజాయై
సతాంప్రసత్త్యైచ నిరంతరాయై।
గరీయసీం విశ్వగురో ర్విశుద్ధాం
వక్ష్యామి వాయోరవతార లీలామ్ ॥ 5

తా:—గురువులయందున్న భక్తిమూలకముగ శ్రీహరి భక్తిని పొంద నభిలషింతును. ఆటంకములేని సజ్జనుల అనుగ్రహ

లాభమును కోరదను. కావున సమస్త ముక్తియోగ్యజనులకు జ్ఞానము నుపదేశము చేయునట్టి శ్రీ వాయుదేవుల శ్రేష్ఠము శుద్ధము నైన హనుమదాది మూడు అవతారముల చరిత్రమును ఈ గ్రంథము నందు వర్ణింతును.

శ్లో. తాంమంత్రవర్ణై దనువర్ణనీయాం
శర్వేంద్ర పూర్వైరపి వక్తుకామే।
సంక్షిప్తవాక్యే మయి మంద బుద్ధౌ
సంతూ గుణాఢ్యాః కరుణాంక్రియాసుః ॥ 6

అన్వ:—శర్వేంద్ర పూర్వైః అపి మంత్రవర్ణైః అనువర్ణనీయాం తాం వక్తుకామే మందబుద్ధౌ సంక్షిప్తవాక్యే మయి గుణాఢ్యాః సంతః కరుణాం క్రియాసుః.

తా:—శ్రీ ముఖ్యప్రాణదేవుల అవతారముల చరిత్రను రుద్రుడు, ఇంద్రుడు మొదలగు దేవతలు బలిత్థాధి వేదమంత్రములచే వర్ణింతురు. నేను అల్పబుద్ధిని అందుచే అధికముగా వర్ణించుటకు సమర్థుడను కాను. అయినను దానిని వర్ణించుటకు ఇష్టపడుచున్నాను. అందువలన గుణగ్రాహులైన సాధుశ్రేష్ఠులు స్వల్పముగ వర్ణించు నాయందు కోపపడక అనుగ్రహించవలెను.

శ్లో. ఉచ్చావచాః యేన సమస్త చేష్టాః
కింతత్రచిత్రం చరితం నివేద్యం।
కింతూత్తమశ్లోక శిఖామణీనాం
మనోవిశుద్ధ్యైః చరితానువాదః ॥ 7

అన్వ:—యేన ఉచ్చావచాః సమస్తచేష్టాః (స్యుః) తత్ర కించరితం చిత్రం నివేద్యం? కింతు ఉత్తమశ్లోక శిఖామణీనాం చరితానువాదః మనో విశుద్ధ్యై. (భవతి)

తా:—శ్రీ ముఖ్యప్రాణదేవులవారు సమస్త ప్రాణులకు నియామకులగుచు అనేకవిధములైన కార్యములను చేయుచుందురు. వానియందు ఏ చరిత్రను ఆశ్చర్యకరమైనదని వర్ణింతును. అయినను వానియందు పుణ్యకరమైన కీర్తిగలవారియందు శ్రేష్ఠులైన శ్రీ ముఖ్యప్రాణదేవుల యొక్క పవిత్ర చరిత్రను వర్ణించుటచే మనస్సు శుద్ధము కాగలదు.

శ్లో. మాలాకృత స్త్వరితాభ్యర్థితస్య
రసాత్మదృష్టేః సకుతూహలస్య।
పూర్వాపరీకార మథాపరం వా
క్షమధ్వంతమే హంత మహాంత్మహాంతః ॥ 8

అన్వ:—మహాంతః త్వరితాభ్యర్థితస్య మాలాకృతః అసూక్ష్మదృష్టేః సకుతూహలస్య మే పూర్వాపరీకారం అథ అపరం వా హంత మహాః క్షమ్యంతు.

తా:—నేనిపుడు వాయుదేవుల చరిత్రను ఒకచోట చేర్చి వర్ణించుటకు గోరుచున్నాను; నాకు సరిగా విమర్శించునట్టి బుద్ధి లేదు. కాని వెంటనే వర్ణించుటకు కుతూహలము గలవాడనై యున్నాను. సూక్ష్మబుద్ధి లేకున్నను కుతూహలముచే రత్నమాలికను రచించు కంసలవానివలె నేను చరిత్రను వర్ణించునపుడు మొదట వర్ణింపదగిన వానిని తరువాతను తరువాత వర్ణింపదగిన వానిని మొదటను వర్ణించి వ్యత్యాసము చేయవచ్చును. ఇట్టి తప్పును సజ్జనులు కరుణించి సహింతురుగాక.

శ్లో॥ శ్రీవల్లభాజ్ఞాం స సురేంద్రయాచ్ఞాం
సంభావ్య సంభావ్యతమాం త్రిలోక్యామ్।
ప్రాణేశ్వరఃప్రాణి గణప్రణేతా
గురుస్సతాం కేసరిణోగృహేఽభూత్ ॥ 9

ఇనుక శ్రీ వాయుదేవుల అవతారలీలను చెప్పఁగలవని చెప్పియున్నారు. ఆ అవతారములందు హనుమంత దేవుల అవతారము మొదటిదగుటచే ఇపుడు ఆ హనుమంత దేవుల లీలను చెప్పుటకు ప్రారంభించుచున్నారు.

అన్వ :—ప్రాణిగణ ప్రణేతా సతాం గురుః ప్రాణేశ్వరః సను కేంద్రయాచ్నాం త్రిలోక్యాం సంభావ్యతమాం శ్రీవల్లభాజ్ఞాం సంభావ్య కేసరిణః గృహే అభూత్.

తా :—ముఖ్య ప్రాణ దేవులు సకల ప్రాణులకు ప్రేరకులును సజ్జనులకు జ్ఞానోపదేశకులును అయియున్నారు. వారిని దేవతలు అవతరించవలెనని ప్రార్థించిరి. అదేవిధముగ శ్రీ హరియు ఆజ్ఞ చేసెను. మూడు లోకములందును సన్మానించుటకు యోగ్యమైన ఆ శ్రీ నారాయణ దేవుని ఆనతిని ఒప్పి వారు కేసరియను కపియొక్క భార్యయైన అంజనాదేవియందు జన్మించిరి.

విశేష విషయము :—పూర్వమొక గజము భరద్వాజాదు మొదలగు మునుల తీర్థములను చెడుపుచుండెను. దానిని కేసరియను కపి చంపెను. దానివలన సంతోషపడి మునులు అతనికి హనుమంతుఁడను పుత్రుని ప్రసాదించిరి. వీరు ముఖ్యప్రాణదేవుల స్పర్శమాత్రముచే అంజనాదేవియందు పుట్టినవారు.

శ్లో. యే యే గుణా నామ జగత్ప్రసిద్ధా
యంతేషు తేషు స్మ నిదర్శయంతి।
సాక్షా న్మహాభాగవత ప్రబర్హం
శ్రీమంతమేనం హనుమంత మాహుః॥ 10

అన్వ :—యే యే గుణాః నామ జగత్ప్రసిద్ధాః, తేషు యం నిదర్శయంతి స్మ. సాక్షాత్ మహాభాగవత ప్రబర్హం శ్రీమంతం ఏనం హనుమంతం ఆహుః.

తా :—ప్రపంచమునందు ఏ యే గుణములు ప్రసిద్ధముగ నున్నవో; ఏ కేసరిపుత్రుని ఆ యా గుణములు గలవాఁడని దృష్టాంతముగా గనుపింపజేయుచుండిరో అట్టి భగవద్భక్తులందు ఉత్తము లను కాంతిగలవారునైన ఆ కేసరి పుత్రుని హనుమంత దేవులని చెప్పుదురు.

శ్లో. కర్మాణి కుర్వన్ పరమాద్భుతాని
సభాసు దైవీషు సభాజితాని।
సుగ్రీవ మిత్రం స జగత్పవిత్రం
రమాపతిం రామ తనుం దదర్శ॥ 11

అన్వ :—పరమాద్భుతాని దైవీషు సభాసు సభాజితాని కర్మాణి కుర్వన్ సుగ్రీవ మిత్రం సః జగత్పవిత్రం రామ తనుం రమాపతిం దదర్శ.

తా :—హనుమంత దేవుల కార్యము అత్యంతాశ్చర్యకరము. దేవతల సభలయందు పొగడబడినది. అట్టి కార్యములను చేయుచున్న ఆ హనుమంత దేవులు వాలి తమ్ముఁడైన సుగ్రీవుని స్నేహితులైరి. వారు జగత్తునందు పరిశుద్ధుఁడైన దశరథపుత్రుడైన రామచంద్రుఁడై యవతరించియున్న శ్రీమన్నారాయణుని ఋష్యమూక పర్వతమునందు చూచిరి.

శ్లో. పాదారవింద ప్రణతో హరీంద్ర
స్తదా మహాభక్తి భరాభినున్నః।
అగ్రాహి పద్మోదర సుందరాభ్యాం
దోర్భ్యాం పురాణేన స పూరుషేణ॥ 12

అన్వ :—తదా మహాభక్తి భరాభి నున్నః పాదారవింద ప్రణతః సః హరీంద్రః పురాణేన పురుషేణ పద్మోదర సుందరాభ్యాం అగ్రాహి.

తా :—ఆ హనుమంత దేవులు ఆ రాముని చూచి అత్యంత భక్తియను భారముచే వంగి పద్మమువలెనున్న అతని కాలికి నమస్కారము చేసిరి. అపుడు అనాది పురుషుఁడైన శ్రీరాముఁడు తామర పూవులోపలి భాగమువలె రమ్యమైన తనచేతులచే భారమైన వస్తువును మోయుటచే వంగినమనుష్యుని యెత్తునట్లు ఆ హనుమంత దేవులను పైకెత్తిరి.

శ్లో. అదార్య సాలావలి దారణేన
వ్యాపాదితేంద్ర ప్రభవేన తేన।
ప్రాదోతనిప్రీతికృతా నికామం
మధుద్విషానంది దితేస వీరః ॥ 13

అన్వ :—అదార్య సాలావలిదారణేన వ్యాపాదితేంద్ర ప్రభవేన నికామం ప్రాదోతనిప్రీతికృతా మధుద్విషా తేనవీరః సః సంది దితే.

తా :—శ్రీరామచంద్రుఁడు బలవిషయమునందు సుగ్రీవునకు నమ్మకము కల్గించుటకు సప్తతాళములను చెట్లను విరిచెను. అనంతరము వాలిని చంపి ఆ సుగ్రీవునకు సంతోషమును కలిగించెను. మధుదైత్యుని చంపిన అట్టి శ్రీరాముఁడు సీతను వెదకుటకై హనుమంత దేవులను పంపించెను.

శ్లో. కర్ణాంతమానీయ గుణాగ్రహీత్రా
రామేణ ముక్తో రణకోవిదేన।
స్ఫురన్నసౌ వైరి భయంకరోఽభూ
త్సత్పక్షపాతీ ప్రదరో యథాగ్ర్యః ॥ 14

అన్వ :—గుణాగ్రహీతా రణకోవిదేన రామేణ కర్ణాంతం ఆనీయముక్తః స్ఫురన్ సత్పక్షపాతీ అసౌ అగ్ర్యః ప్రదరః యథా వైరి భయంకరః అభూత్.

తా :—యుద్ధమునందు చతురుడైన రాముఁడు వేగమును హెచ్చింప దారమును చెవివఱకులాగి బాణమును వదలును. గ్రద్ద ఱెక్కలచే వేగముగ పోవునట్టి శ్రేష్ఠమైన ఆ బాణము వెలుగుచు శత్రువులకు భయమును కలిగించఁగలదు. అట్లే హనుమంత దేవుల గుణములను తెలిసిన ఆ రాముఁడు వారిని చెవులకడకు పిలిచెను. గుట్టుగా సీతకు చెప్పఁదగినమాటలను చెప్పి ముద్రికా ఉంగురము నిచ్చి పంపెను. సజ్జనులందు ప్రీతిగలవారు విరాజల్లుచు శత్రువైన రావణుని కడకుపోయి వానికి భయమును కలిగించిరి. అంటే హనుమంతుల వారు రామునకు బాణమువలె సహాయముగా నుండిరి.

శ్లో. గోభిస్సమానందిత రూపసీతః
స్వవహ్ని నిర్దగ్ధ ఫలాశిరాశిః।
అహో హనూమన్నవవారి దోఽసౌ
తీర్ణాంబుధిర్విష్ణుపదే ననామ ॥ 15

అన్వ :—గోభిః సమానందితరూప సీతః స్వవహ్ని నిర్దగ్ధ ఫలా శిరాశిః అసౌ హనూమన్నవ వారిదః తీర్ణాంబుధిః విష్ణుపదే ననామ అహో.

తా :—నీటితో నిండిన మేఘము నీటినికురిపి పొలములందుండు సస్యములను సంతోషమందించును. తనయందున్న విద్యుత్తుయొక్క నిప్పుచే చెట్లసమూహమును కాల్చును. గాలివేగముచే సముద్రమును దాటి ఆకాశమునందు అడగిపోవును. అట్లే హనుమంత దేవుల మాటలచే ప్రతిమారూపముననున్న సీతను సంతోషింపఁజేసిరి. తన వాలమునందలి అగ్నిచే లంకాపట్టణమును కాల్చునట్టి మూలముగా రాక్షసులను కాల్చిరి. మరల సముద్రమునుదాటి శ్రీరామచంద్రుని పాదములపైఁబడిరి. వీరికార్యము ఆశ్చర్యకరమైనది.

శ్లో. అపక్షపాతీ పురుష త్రిలోక్యా
మభోగభోక్తా పతగాధిరాజమ్।

విశ్వంభరం బిభ్రదసౌ జిగాయ
త్వరా పరాక్రాంతిషు చిత్రమేతత్ ॥ 16

అన్వ :—అపక్షపాతీ పురుషః అభోగభోక్తా విశ్వంభరం బిభ్రత్ అసౌ త్వరాపరాక్రాంతిషు పతగాధిరాజం జిగాయ. ఏతత్ త్రిలోక్యా చిత్రం.

తా :—గరుడుఁడు తెక్కలచే నెగురువాఁడు. సర్పములను తినును. శ్రీమన్నారాయణుని మోచుకొనిపోవును. వేగము పరాక్రమములందు ప్రసిద్ధుఁడు. శ్రీ హనుమంత దేవులు పక్షపాతము లేని పురుషులు. నైష్ఠిక బ్రహ్మచారి యగుటచే విషయ సుఖములను త్యజించినవారు. వీరు గరుడునివలె రెక్కలు లేకున్నను శ్రీరామచంద్రుని మోచుకొనిపోవుచు వేగము మఱియు పరాక్రమములందు ఆ గరుడుని జయించినారనుట మూఁడు లోకములందును ఆశ్చర్యమును కలిగించును.

శ్లో. నిబధ్య సేతుం రఘువంశకేతు
భ్రూభంగ సంభ్రాంత పయోధిమధ్యే।
ముష్టిప్రహారం దశకాయసీతా
సంతర్జనాగ్రోత్తరమేషకోఽదాత్ ॥ 17

అన్వ :—ఏషకః రఘువంశకేతు భ్రూభంగసంభ్రాంతపయోధి మధ్యే సేతుం నిబధ్య దశకాయసీతా సంతర్జనాగ్రోత్తరం ముష్టి ప్రహారం అదాత్.

తా :—శ్రీరాముఁడు కోపముతో బొమముడివెట్టి దారి కడ్డమైన సముద్రమును చూచెను, దానివలన బెదరిన సముద్రము దారివదలెను. శ్రీ హనుమంత దేవులు అట్టి దక్షిణసముద్రపు మధ్య సేతువునుకట్టి దానిమూలమున లంకకుఁబోయిరి. అందు జానకిని పత్నివైయుండకున్నచో నిన్ను చంపెదనని బెదరించుచున్న దశకంఠుని రొమ్మునపై ముష్టిచే గుద్దిరి.

శ్లో. జాజ్వల్యమానోజ్వల రాఘవాగ్నౌ
చక్రే స సుగ్రీవ సుయాయజూకే।
ఆధ్వర్యవం యుద్ధమఖేప్రతి ప్ర
స్థాత్రా సుమిత్రా తనయేన సాకమ్ ॥ 18

అన్వ :—సః జాజ్వల్యమానోజ్వల రాఘవాగ్నౌ సుగ్రీవ సుయాయజూకే యుద్ధమఖే ప్రతిప్రస్థాత్రా సుమిత్రా తనయేన సాకం ఆధ్వర్యవం చక్రే.

తా :—రావణునియందు కుపితుఁడైన రాముఁడు మండుచున్న అగ్నివలె నుండెను. సుగ్రీవుఁడు యాగముచేయు యజమానివలె నుండెను లక్ష్మణుఁడు యుద్ధమను యజ్ఞమునందు ప్రతిప్రస్థాతృవను ఋత్విజుఁడయ్యెను. ఆ హనుమంత దేవులు ఆ యజ్ఞమునందు అధ్వర్యువను పురోహితుని కార్యమును చేసిరి. వారిట్లు రావణుని చంపుటకై సహాయకులైరి.

శ్లో. రామార్చనేయో నయతః ప్రసూనం
ద్వాభ్యాంకరాభ్యామభవత్ ప్రయత్నః।
ఏకేనదోష్ణా నయతో గిరీంద్రం
సంజీవనాద్యాశ్రయమస్య నాభూత్ ॥ 19

అన్వ :—రామార్చనే ద్వాభ్యాం కరాభ్యాం ప్రసూనం నయతః ప్రయత్నః అభవత్. ఏకేనదోష్ణా సంజీవనాద్యాశ్రయం గిరీంద్రం నయతః అస్య న అభూత్.

తా :—ఇంద్రజిత్తు బాణముచే మూర్ఛగొనిన కపులే మొదలైనవారలకు జ్ఞానము కలిగించుటకు ఆ హనుమంత దేవులు సంజీవనమే మొదలైన ఔషధములు నిండియున్న గంధమాదన పర్వతమును పెరికి లంకలోని యుద్ధభూమికిఁ దెచ్చిరి. అయితే వారు శ్రీరాముని పూజకు పూలను తెచ్చునపుడు ఎంత ప్రయాసమయ్యెనో

అప్పు డంత ప్రయాసము కాలేదు. అంటే అతిబలశాలులైన వారికి పర్వతము నెత్తుట పూలనెత్తునట్లే యయుండినది.

శ్లో. సదారి తారిం పరమంపుమాంసం
సమన్వయాసీన్నరదేవ పుత్ర్యా।
వహ్ని ప్రవేశాధిగతాత్మ శుద్ధ్యా
విరాజితం కాంచనమాలయేవ॥ 20

అన్వ :— సః దారితారిం వహ్నిప్రవేశాధిగతాత్మ శుద్ధ్యా వరదేవపుత్ర్యా కాంచనమాలయా ఇవ విరాజితం పరమం పుమాంసం సమన్వయాసీత్.

తా :— శ్రీరామచంద్రుడు రావణాది శత్రువులను చంపెను. అనంతరము జనుల మెప్పుకొఱకు సీతను అగ్నిప్రవేశము గావించెను. ఆమె శుద్ధురాలని అందఱు తెలిసికొనినపిదప అగ్నియందు కాచుటచే కాంతిని పొందియున్న బంగారుమాలవలెనున్న ఆ సీతతోగూడి అయోధ్యకు మరలెను. అపుడు హనుమంత దేవులు అతనిని వెంబడించి వెళ్ళిరి.

శ్లో. శ్యామం స్మితాస్యం పృథుదీర్ఘహస్తం
సరోజనేత్రం గజరాజయాత్రమ్।
వపుర్జగన్మంగళమేష దృగ్భ్యాం
చిరాదయోధ్యాధిపతేః సిషేవే॥ 21

అన్వ :— ఏషః శ్యామం స్మితాస్యం పృథుదీర్ఘహస్తం సరోజనేత్రం గజరాజయాత్రం జగన్మంగలం అయోధ్యాధిపతేః వపుః దృగ్భ్యాం చిరాత్ సిషేవే.

తా :— శ్రీరాముని శరీరము కృష్ణవర్ణముగనుండినది. చిరునవ్వుతోడి ముఖముగలదై దృఢముగా చేతులుగలదిగా నుండినది. కమలమువంటి కన్నులుగలదిగా ఐరావతమట్లు నడకగలదిగా నుండి

నది. జగత్తునకు శుభము కలిగించునట్టి అయోధ్యా సార్వభౌముని అట్టి శరీరమును ఈ హనుమంత దేవులు చాలకాలము సేవించుకొని యుండిరి.

శ్లో. రాజ్యాభిషేకేఽవసితేఽత్రసీతా
ప్రేష్ఠాయనస్తాం భజతాం దిశేతి।
రామస్యవాణ్యా మణిమంజుమాలా
వ్యాజేన దీర్ఘాం కరుణాం బబంధ॥ 22

అన్వ :— రాజ్యాభిషేకే అవసితే నః భజతాం ప్రేష్ఠాయ తాం దిశ ఇతి రామస్య వాణ్యా సీతా మణిమంజుమాలా వ్యాజేన అత్ర దీర్ఘాం కరుణాం బబంధ.

తా :— పట్టాభిషేకము ముగిసిన వెంటనే శ్రీరాముడు సీతకు నీవు పట్టుకొనియున్న రత్నమాలను మనలను సేవించువారి యందు మిక్కిలి ప్రియమైనవానికి నిమ్మనెను. అపుడు సీతకు తమ్ము అనేకవిధముల సేవించి ఉపకారముచేసిన హనుమంత దేవులకు దాని నిచ్చి వారియందు మిక్కిలి అనుగ్రహముచేసెను.

శ్లో. హృదోరు సౌహార్ద భృతాధిమౌలి
న్యస్తేన హస్తేన దయార్ద్రదృష్ట్యా।
సేవాప్రసన్నోఽమృతకల్ప వాచా
దిదేశదేవః స హాభోగమస్మై॥ 23

అన్వ :— ఉరుసౌహార్ద భృతా హృదా అధిమౌలిన్యస్తేన హస్తేన దయార్ద్రదృష్ట్యా అమృతకల్పవాచా సేవాప్రసన్నః దేవః అస్మై సహాభోగం దిదేశ.

తా :— శ్రీరాముడు ఈ హనుమంత దేవుల అమోఘసేవచే సంతుష్టుడయ్యెను. అతనిమనస్సు స్నేహముచే నిండెను. దృష్టియు దయాపూర్ణమైనది. అందుచే అమృతమట్లున్న మాటలచే వారిని

ప్రాగజను. తలమీద చేయిబెట్టి వారికి తనరూపములతో సహా సుఖమును అనుభవించు సత్యలోకపు ఆధిపత్యము నొసంగెను.

శ్లో. ప్రేష్ఠో నరామస్య బభూవ తస్మా
న్న రామరాజ్యేఽసులభంచ కించిత్।
తత్పాదసేవారతిరేషనైచ్ఛ
త్తథాపి భోగా న్ననుసా విరక్తిః॥ 24

అన్వ:—రామస్య తస్మాత్ ప్రేష్ఠః న బభూవ. రామ రాజ్యే కించిత్ చ అసులభం న. తథా అపి తత్పాదసేవా రతిః ఏషః భోగాన్ న ఐచ్ఛత్. సావిరక్తిః నను.

తా:—శ్రీరామునకు ఆ హనుమంత దేవులకంటె మిక్కిలి ప్రియమైన భక్తులు లేకుండిరి. ఆ రామరాజ్యమునందు దుర్లభమైనది ఏదియు లేకుండెను. ఐనను హనుమంత దేవులు రాముని పాదసేవ యందు ఆసక్తులై యితరసుఖానుభవములను కోరలేదు. సుఖసాధన వస్తువులు సన్నిహితమైయుండినను వానిని ఆశపడకుండినది నిజమైన వైరాగ్యమే కదా!

శ్లో. నమో నమో నాథ నమో నమస్తే
నమో నమో రామ నమోనమస్తే।
పునఃపునస్తే చరణారవిందం
నమామి నాథేతి నమన్ సరేమే॥ 25

అన్వ:—సః నాథ! తే నమః నమః నమః, రామ! తే నమః నమః నమః నాథ! తే చరణారవిందం పునః పునః నమామి ఇతి నమన్ రేమే.

తా:—ఆ హనుమంత దేవులు స్వామి! నీకు అనేక నమస్కారములు. శ్రీరామచంద్రా! నీకు అనేక నమస్కారములు. స్వామీ! నీ పాదకమలమును మరల మరల నమస్కరింతును. ఈరీతి చెప్పుచు నమస్కరించుచు వినోదపడిరి.

శ్లో. కిం వర్ణయామః పరమం ప్రసాదం
సీతాపతేస్తత్ర హరిప్రబర్హే।
ముంచన్మహీం నిత్యనిషేవణార్థం
స్వాత్మాన మేవైష దదౌ యదస్మై॥ 26

అన్వ:—యత్ ఏషః మహీం ముంచన్, నిత్యనిషేవణార్థ. అస్మై స్వాత్మానం ఏవ దదౌ. హరిప్రబర్హే తత్ర సీతా పతేః పరమం ప్రసాదం కిం వర్ణయామః.

తా:—శ్రీరామచంద్రుఁడు తన అవతారమును ముగించి వైకుంఠమునకు వెడల నుద్యుక్తుఁడాయెను. అపుడు ఈ హనుమంత దేవులకు ఎప్పుడును సేవించుటకొఱకు తన రూపమునే యిచ్చెను. అందుచే శ్రీరాముఁడు ఈ కపిశ్రేష్ఠులైన హనుమంత దేవులందు ఎంత అనుగ్రహము చేసియున్నాఁడని చెప్పుటకు సాధ్యము లేదు.

శ్లో. స్వానందహేతౌ భజతాం జనానాం
మగ్నస్సదా రామకథాసుధాయాం।
అసావిదానీం చ నిషేవమాణో
రామం పతిం కింపురుషే కిలాస్తే॥ 27

అన్వ:—అసౌ ఇదానీం చ భజతాం జనానాం స్వానంద హేతౌ రామకథాసుధాయాం సదా మగ్నః పతిం రామం నిషేవమాణః కిం-పురుషే ఆస్తే కిల.

తా:—ఈ హనుమంత దేవులు ఇప్పుడును కింపురుషమను ఖండమునందు; సేవించు భక్తజనులకు మోక్షసుఖము నొసఁగు రామచరిత్రయను అమృతమును ఎల్లప్పుడు నాస్వాదించుచు ఆ శ్రీరామచంద్రస్వామిని సేవించుచున్నారు.

ఇపుడు శ్రీ ముఖ్యప్రాణ దేవుల రెండవ అవతారమైన భీమ దేవుల చరిత్రమును చెప్పుటకు ఆరంభించుచున్నారు.

శ్లో. తస్యైవ వాయోరవతారమేనం
సంతో ద్వితీయం ప్రవదంతి భీమం।
స్పృష్టైవ యం ప్రీతిమతానిలేన
నరేంద్రకాంతా సుషువేఽత్ర కుంతీ॥ 28

అన్వ:—ప్రీతిమతా అనిలేన స్పృష్టైవ నరేంద్రకాంతా కుంతీ యం అత్ర సుషువే. సంతః ఏనం భీమం తస్యైవ వాయోః ద్వితీయం అవతారం ప్రవదంతి.

తా:—వాయుదేవుల ప్రీతిచే పాండురాజు భార్యయైన కుంతిని తాకిరి. అందువలన ఆమె వెంటనే భీమసేనదేవులను ప్రసవించెను. బళిత్థాది వేదమంత్రముల అర్థము నెఱిగిన సజ్జనులు ఈ భీమసేనదేవులను వాయుదేవుల రెండవ అవతారమని చెప్పుదురు.

శ్లో. ఇంద్రాయుధం హీంద్రకరాభినున్నం
చిచ్ఛేద పక్షాన్ క్షితిధారిణాం ప్రాక్।
బిభేద భూభృద్వపురంగసంగా
చ్చిత్రం న పన్నో జననీకరాగ్రాత్॥ 29

అన్వ:—ప్రాక్ ఇంద్రకరాభినున్నం ఇంద్రాయుధం క్షితిధారిణాం పక్షాన్ చిచ్ఛేద హి. సః జననీకరాగ్రాత్ పన్నః అంగసంగాత్ భూభృద్వపుః బిభేద. చిత్రమ్.

తా:—వెనుక పర్వతములకు రెక్కలుండెను. అందువలన నవి యెగిరి గ్రామ నగరములపైఁబడి అందలి అన్ని జంతువులను హింసచేయుచుండెను. దీనినిచూచి ఇంద్రుఁడు తన వజ్రాయుధముచే బలముగఁగొట్టి వానిరెక్కలను త్రుంచెను. ఆ భీమసేనదేవులు శిశువుగనున్నపుడు ఎత్తుకొనియున్న కుంతియొక్క చేతినుండి క్రిందపడిరి. అపుడు వారి దేహపు సంబంధముచే వారు నివసించుచున్న శతశృంగ పర్వతము చీలిపోయెను. ఇది ఆశ్చర్యము. అనగా

ఇంద్రుడు బుద్ధిపూర్వకముగా బలముగా ప్రయోగించిన వజ్రాయుధముచే పర్వతముల రెక్కలుమాత్రము తునిగిపోయెను. ఆ భీమసేనదేవులు అకస్మాత్తుగ క్రిందపడినమాత్రముచేతనే పర్వతమే ముక్కలయ్యెను. ఇందుచే వారిశక్తియు అద్భుతమైనదని తెలియవలెను.

శ్లో. పురేకుమారానలసాన్విహారా
న్నిరీక్ష్య సర్వానపి మందలీలః।
కైశోరలీలాం హతసింహసంఘాన్
వనేప్రవృత్తాం స్మరతిస్మ సూత్కః॥ 30

అన్వ:—పురే మందలీలః అపి విహారాత్ అలసాన్ సర్వాన్ కుమారాన్ నిరీక్ష్య వనే ప్రవృత్తాం హతసింహసంఘాన్ కైశోరలీలాం సూత్కః స్మరతి స్మ.

తా:—ఈ భీమసేనదేవులు హస్తినాపట్టణమునందు దుర్యోధనాదులతో సామాన్యముగ నాడుకొనుచుండిరి. అయినను ఆ దుర్యోధనుఁడు మొదలైన రాజకుమారులు దానిచేతనే ఆయాసపడుచుండిరి. దానినిచూచి ఈ భీమసేనదేవులు వెనుక తాము శతశృంగపర్వతపు అడవియందు సింహములతో ఆడుకొనుచుండిన దానిని జ్ఞాపకముచేసికొని అట్టి ఆటలాడుటకై ఉత్సుకులైరి.

శ్లో. భుక్తంచ జీర్ణం పరిపంథిదత్తం
విషం విషఘ్నో విషభృద్గణో౽తః।
ప్రమాణకోటేః సహి హేలయాఽగా
న్నేదం జగజ్జీవనదే౽త్రచిత్రం॥ 31

అన్వ:—పరిపంథిదత్తం విషం భుక్తంచ జీర్ణం. అతః విషభృద్గణః విఘ్నః; సః ప్రమాణకోటేః హేలయా ఆగాత్ హి. జగజ్జీవనదే అత్ర చిత్రమ్ న.

తా. దుర్యోధనాదులు ఈ భీమసేనదేవులను చంపుటకై వంటలవారి మూలకమైన విషమిశ్రితమైన భక్ష్యములను వారికొఱ

గిరి. వారు దానిని తిని జీర్ణించుకొనిరి. పడుకొనియుండిన వారిని కరచుటకై శత్రువులు మారకమూలకముగ ప్రయోగించిన పాములను వారు సారధి సహితముగా పొడిచేసిరి. శత్రువులు వారిని ప్రమాణకోటి యను లోతైన మడుగునకు త్రోసిరి. వారు దానినుండి ఆయాసము లేకయే పైకి వచ్చిరి. ఇది ప్రపంచమందలి జంతువులకు జీవన మొసంగు ముఖ్య ప్రాణదేవుల విషయమునందు ఆశ్చర్యము కాదు.

శ్లో. దగ్ధ్వాపురం యోగ బలాత్ స నిర్యన్
ధర్మానివ స్వాన్ సహజాన్ దధానః ।
అదారిభావేన జగత్సు పూజ్యో
యోగీవ నారాయణ మాససాద ॥ 32

అన్వ:—యోగబలాత్ పురం దగ్ధ్వా నిర్యన్ స్వాన్ సహజాన్ ధర్మాన్ ఇవ దధానః అదారిభావేన జగత్సు పూజ్యః సః యోగీ ఇవ నారాయణం ఆససాద.

తా. ఉపాయముగల గూఢచారి తన యుపాయపు సామర్థ్యముచే శత్రుపట్టణమును కాల్చి యచటినుండి వెళ్లును. అదృష్టబలముచే శత్రువులబాధ లేక ప్రపంచమునందు పూజ్యుడై తన స్వామిని చేరును. యోగాభ్యాసము చేసిన యోగియు ధ్యానశక్తిచే తన శరీరమును కాల్చి వెళ్లి పుణ్యవిశేషముచే శరీరవిచ్ఛేదనము లేక ప్రపంచపూజ్యుడై బింబరూపియైన నారాయణుని చేరును. అట్లే ఈ భీమసేనదేవులు ఉపాయపుబలముచే దుర్యోధనుడు తమ్ము చంపుటకు నిర్మించిన రాజమందిరమును కాల్చిరి. అచటినుండి సహోదరులను మోచుకొనివెళ్ళి హిడింబ రాక్షసుని చంపి ప్రపంచమునందు పూజ్యులైరి. మఱియు హిడింబిని పెండ్లియాడుటకై యొప్పించుటకై యచటికివచ్చిన వేదవ్యాసులకడకు వెడలిరి.

శ్లో. సమర్ప్య కృత్యాని కృతీకృతాని
వ్యాసాయభూమ్నే సుకృతాని తావత్ ।
కరిష్య మాణాని చ తస్య పూజాం
సంకల్పయా మాస స శుద్ధ బుద్ధిః ॥ 33

అన్వ:—కృతీ శుద్ధ బుద్ధిః సః సుకృతాని కృత్యాని కృతాని భూమ్నే వ్యాసాయ తావత్ సమర్ప్య కరిష్యమాణాని చ తస్య పూజాం సంకల్పయా మాస.

తా. కుశలుగను, భగవద్విషయకమైన బుద్ధిగలవారును నైన యీ భీమసేనదేవులు తాము చేసిన హిడింబుని సంహారము మొదలగు కార్యములను గుణపూర్ణులైన వ్యాసులకు సమర్పించిరి. ముందు తాము చేయు బకాసురవధ మొదలైన కార్యములు ఆ వ్యాసుల పూజయనియే భావించిరి.

శ్లో. విష్ణోః పదశ్రీ ద్బక సన్నిరాసీ
క్షిప్తాన్య పక్షి ప్రకరః సుపక్షః ।
సహోదరో ఽథాదిత రాజహంసః
సరాజహంసీ మివ రాజకన్యామ్ ॥ 34

అన్వ:—అథ విష్ణోః పదశ్రీత్ బకసన్నిరాసీ క్షిప్తాన్యపక్షి ప్రకరః సుపక్షః సహోదరః సః రాజహంసః రాజహంసీం ఇవ రాజకన్యాం ఆదిత.

తా. హంసము ఆకాశమునందు ఎగురును. కొంగలను ఓడించును. ఇతరపక్షుల గుంపును చెదరగొట్టును. సుందరమైన రెక్కలుగల యట్టి హంస ఆడుహంసను తనకు సహచారిణిగా చేసికొనును. అట్లే భీమసేనదేవులు శ్రీమన్నారాయణుని భక్తులు. బకాసురుని చంపినవారు. ఇతరసిద్ధాంతములను ఖండించినవారు, మంచి సిద్ధాంతములను స్థాపించినవారు. అట్టి భీమసేనదేవులు అన్నదమ్ములతోగూడి ద్రుపదరాజకుమార్తె ద్రౌపదిని పెండ్లియాడిరి.

శ్లో. ఇందీవరశ్రీ జయ సుందరాభం
స్మేరాననేందుం దయితం ముకుందం।
స్వమాతులేయం కమలాయతాక్షం
సమభ్యనందత్సుచిరాయ భీమః॥ 35

అన్వ:—భీమః ఇందీవరశ్రీజయ సుందరాభం స్మేరాననేందుం దయితం స్వమాతులేయం కమలాయతాక్షం ముకుందం సుచిరా య సమభ్యనందత్.

తా. ఈ భీమసేనదేవులు ద్రౌపదీ స్వయంవరమునందు నల్ల కలువవంటి నీలవర్ణుఁడును, చిరునవ్వుముఖము గలవాఁడును, తమ కత్యంతప్రియుఁడును, తమకు మేనమామ కుమారుఁడైన వసుదేవపుత్రుఁడును, తామరరేకువంటి విశాలమైన కన్నులు గలవాఁడునగు ఆ కృష్ణుని చూచి చాలప్రొద్దు ఆనందపడిరి. (లేక ద్రౌపదీ స్వయంవరమునందు తమతో యుద్ధముసేయ వచ్చిన రాజులను ఓడించి శ్రీ కృష్ణుని సంతోషపెట్టిరి.)

శ్లో. మహాగదం చండరణం పృథివ్యాం
బార్హద్రథం మంక్షు నిరస్య వీరః।
రాజా సమత్యుజ్జ్వల రాజసూయం
చకార గోవింద సురేంద్రజాభ్యామ్॥ 36

అన్వ:—వీరః మహాగదః పృథివ్యాం చండరణం బార్హద్రథం గోవింద సురేంద్రజాభ్యాం మంక్షు నిరస్య రాజా నామ అత్యుజ్జ్వల రాజసూయం చకార.

తా. పరాక్రమశాలులైన యీ భీమసేనదేవులు కృష్ణార్జునులతో భూమియందు పెద్ద గదచే భయంకరయుద్ధమును చేయుచుండిన బృహద్రథుని కుమారుఁడైన జరాసంధుని వెంటనే చంపిరి. పెద్ద రథములతో కూడిన పర్వతములను భేదించు కీచకుఁడు మొదలైన వారిని యుద్ధమునందు ఓడించిరి. అనంతరము అన్నగారైన ధర్మజు

నిచే శాస్త్రయుక్తముగా శోభించు రాజసూయయాగమును చేయిం చిరి.

శ్లో. దుశ్శాసనేనా కులితాన్ ప్రియాయాః
సూక్ష్మాన్ సరాలానసితాంశ్చ కేశాన్।
జిఘాంసయా వైరిజనస్య తీక్ష్ణః
స కృష్ణ సర్పానివ సంచికాయ॥ 37

అన్వ:—సః దుశ్శాసనేన ఆకులితాన్ సూక్ష్మాన్ అరాలాన్ అసితాన్ ప్రియాయాః కేశాన్ వైరిజనస్య జిఘాంసయా తీక్ష్ణ కృష్ణసర్పాన్ ఇవ సంచికాయ.

తా. దుశ్శాసనుఁడు భీమ్నాదులు వెలుఁగుచున్న సభయందు ద్రౌపదియొక్క మృదువైన వంకరలై నల్లనై యున్న వెండ్రుకలను లాగి చెదరెను. అపుడు కోపిష్ఠులైన యీ భీమసేనదేవులు శత్రువులను చంపెదనని ప్రతిజ్ఞచేసి ఆ వెండ్రుకలను తామే ముడివేసిరి. అది గరుడమంత్రమును తెలిసి యొక దుష్టుఁడు తన మంత్రౌషధముల బలముచే పంజరమునుండి వెడలగొట్టిన పాములను, గరుడమంత్రములను తెలిసిన మఱియొకఁడు శత్రువులను చంపుటకై తన పంజరమునం దుంచికొనిన ట్లయినది.

శ్లో. జాజ్వల్యమానస్య వనే వనేఽలం
దిధక్షతః పార్థివ సార్థముగ్రమ్।
పత్యావిపుంసాం భయదాని నాశం
వృకోదరాగ్నే ర్గురు తేజసాపుః॥ 38

అన్వ:—వనే వనే అలంజాజ్వల్యమానస్య ఉగ్రం పార్థివ సార్థం దిధక్షతః వృకోదరాగ్నేః గురుతేజసా పుంసాం భయదాని పత్యాని నాశం ఆపుః.

తా. ప్రతి అరణ్యమునందును మండుచున్న, ముండ్లచే ప్రవేశింపవలవికాని, చెట్లను కాల్చునట్టి కార్చిచ్చు మానవులకు

భయంకరమైన సింహము మొదలైన క్రూరజంతువులను కాల్చెను. అదేవిధముగా ప్రతి అరణ్యమున దాను క్రూరరాజులను చంపుటవల చిన భీమసేన దేవులు తమ అధికమైన సామర్థ్యముచే మనుష్యులకు భయమును కలిగించు కిర్మీరుడు మొదలైన ఘాతకులను చంపెను.

శ్లో. భోగాధికా ద్భోగవతో. ఉరుణాక్షే
నితాన్తతః సంచలతో ధరేంద్రే।
బహూన్ ద్విజిహ్వాన్ మణిమత్పురోగాన్
అసోఢటూన్ క్రోధవశాన్ జఘాన॥ 39

అన్వ:— భోగాధికాత్ భోగవతః అరుణాక్షాన్ ధరేంద్రే నితాన్తతః సంచలతః ద్విజిహ్వాన్ కటూన్ మణిమత్పురోగాన్ బహూన్ క్రోధవశాన్ జఘాన.

తా. కాల్చుచున్న గంధమాదన పర్వతమందు అక్కడక్కడ తిరుగాడు సర్పములను కాల్చి బూడిదచేయును. ఆ సర్పములు పెద్ద దేహము కలవియు, ఎఱ్ఱనికన్నులు కలవియు, రెండు నాలుకలు కలవియు, క్రౌర్యము కలవియు, కోపము నొందినవియు, తలయందు రత్నముకలవియు నైయున్నవి. అదేవిధముగా భీమసేనదేవులు మణిమంతుడే మొదలైన అనేకమంది క్రోధవశులను దానవులను చంపిరి. ఆ దానవులు అధిక సుఖభోగములందాసక్తులు. బలిష్ఠులు. ఎఱ్ఱనికన్నులు కలవారు. గంధమాదన పర్వతమునందు అక్కడక్కడ తిరుగుచుండువారు, అసూయగలవారు, కఠినులునై యుండిరి.

శ్లో. అథైష వేషాంతర భస్మలీనః
క్రమేణ వాయుప్రభవః సుతేజాః।
రుద్ధాఖిలాశం ముఖరం ప్రచండం
భస్మీచకారాఖిల కీచకౌఘాన్॥ 40

అన్వ:— వాయుప్రభవః ఏషః అథ వేషాంతర భస్మలీనః

క్రమేణ సుతేజాః రుద్ధాఖిలాశం ముఖరం ప్రచండం అఖిలకీచకౌఘాన్ భస్మీచకార.

తా. నివురుగప్పియున్న నిప్పు గాలిచే ప్రజ్వలించి అన్ని దిక్కులందును వ్యాపించును. గాలిచే శబ్దము చేయు ముద్దలచే తీక్ష్ణమైన వెదుళ్ళ సమూహమును కాల్చును. అదేవిధముగా భీమసేనదేవులు వనవాసము ముగిసిన తరువాత అజ్ఞాతవాసమునందు విరాటరాజు ఇంటియందు వంటలవాని వేషమున నుండిరి. అచట వారు ద్రౌపదికి తొందర కల్గించినవారు, తమ్ము జయించు నాశకల శత్రువులను నిరాశగావించినవారు, మనసుకు వచ్చినట్లు మాట్లాడువారు, కఠినులునైన కీచకులను విరాటుని బావమరదితో యుద్ధమాడి చంపిరి.

శ్లో. సత్కృష్ణ వర్త్మా విజయేన యుక్తో
ముహుర్మహాహేతి ధరోఽప్రధృష్యః।
భీష్మ ద్విజా ద్వైరతి భీషణాభం
విపక్షకక్షం క్షపయన్ విరేజే॥ 41

అన్వ:— కృష్ణవర్త్మా విజయేన యుక్తః మహాహేతి ధరః అప్రధృష్యః సః భీష్మద్విజాద్వైః అతిభీషణాభం విపక్షకక్షం ముహుః క్షపయన్ విరేజే.

తా. అతిజయశాలియు, గొప్ప జ్వాలకలదియు, సహింపరానిదియు, నైన అగ్ని భయంకరపక్షి మొదలైనవానిచే భయంకరమైన అరణ్యమును కాల్చెను. అట్లే కృష్ణుడు చూపిన మార్గమునందు నడచువారును, అర్జునునిచే కూడినవారును, గొప్ప ఆయుధములను ధరించినవారును, చంపలేనివారును ఆ భీమసేనదేవులు భీష్మద్రోణ మొదలైనవారి బలముచే భయంకరులైన దుర్యోధనుడు మొదలైనవారిని నాశనముగావించుచు విరాజిల్లిరి.

శ్లో. తరస్వినః ప్రోచ్ఛలితా నధీరా
న్నిర్దగ్ధ పక్షాన్నతి తీక్ష్ణకోపాన్।
స ధార్తరాష్ట్రాగ్నీన్ బహుహేతి లీలో
వినాశ్య హంసాన్ పరయా శ్రియాభాత్ ॥ 42

అన్వ :— బహుహేతి లీలః సః తరస్వినః ప్రోచ్ఛలితాన్ అధీరాన్ నిర్దగ్ధపక్షాన్ అతి తీక్ష్ణకోపాన్ హంసాన్ ధార్తరాష్ట్రాన్ వినాశ్య పరయా శ్రియా అభాత్.

తా. అధికమైన జ్వాలగల కార్చిచ్చు వేగము గలదియు, తమగూటినుండి వెడలినదియు, అగ్నిని దాటిపోవుటకు ధైర్యము లేనిదియు, కాలిన రెక్కలు గలవియు, మిక్కిలి కోపముగలవియు నైన అన్ని హంసలను అనుకరించును. అట్లే అనేకాయుధములను ధరించిన ఈ భీమసేన దేవులు బలము గలవారును, ధర్మభ్రష్టులును, ధైర్యము లేనివారును, నాశమైన సహాయముగలవారును, మిక్కిలి కోపముగలవారును నైన ఆ ధృతరాష్ట్రుని కుమారులైన దుర్యోధనాదులను చంపి మిక్కిలి విజయవంతులై విరాజిల్లిరి.

శ్లో. కృష్ణాంఘ్రి పంకేరుహ భృంగరాజః
కృష్ణాముఖాంభోరుహ హంసరాజః।
ప్రజా సరోజావళి రశ్మిరాజః
సహోదరో రాజత వీరరాజః ॥ 43

అన్వ :— కృష్ణాంఘ్రి పంకేరుహ భృంగరాజః కృష్ణా ముఖాంభోరుహ హంసరాజః ప్రజాసరోజావళి రశ్మిరాజః వీరరాజః సహోదరః అరాజత.

తా. ఈ భీమసేన దేవులు తుమ్మెదకమలమునందాసక్తులై యున్నట్లు శ్రీ కృష్ణుని పాదములను ధ్యానించుచుండిరి. హంసము కమలములందాసక్తమైయున్నట్లు ద్రౌపదియొక్క లాలన పోషణ పొందరై సవానియందు నిరతులైయుండిరి. సూర్యుడు తామరపూవు

లను వికసింపజేయునట్లు ప్రజలను ధర్మమార్గము నాపాది సంతోష పెట్టుచుండిరి. ఇటువంటి వీర భీమసేన దేవులు రాజ్యమునందు అన్న దమ్ములతో విరాజిల్లిరి.

శ్లో. పౌత్రే పవిత్రా హ్వయజామి పౌత్రే
ధరాం విధాయా సురధీషు తాపమ్।
కీర్తిం త్రిలోక్యాం హృదయే ముకుందం
భేజే పదం స్వం సహజైః స భీమః ॥ 44

అన్వ :— స భీమః పవిత్రాహ్వయజామి పౌత్రే పౌత్రే ధరాం అసురధీషు తాపం, త్రిలోక్యాం కీర్తిం. హృదయే ముకుందం విధాయ సహజైః స్వం పదం భేజే.

తా. ఈ భీమసేన దేవులు ఈ రీతి రాజ్యమును పరిపాలించి చివరకు ఆ రాజ్యమును సుభద్రకును, తనకును మనుమడైన పరీక్షిద్రాజునకు ఒప్పించిరి. శ్రీ కృష్ణుని ధ్యానించుచు అన్నదమ్ములతో తమలోకమునకు మరలిరి. వారిచే దానవులు వ్యథను పొందిరి. వారికీర్తియు ముల్లోకములందు వ్యాపించెను.

ఇకముందు శ్రీ ముఖ్యప్రాణదేవుల మూడవ అవతారపు కథను చెప్పెదరు.

శ్లో. విష్ణోః పదాంతం భజతా నిలేన
ఘోరప్రఘాతై రితి నాశితాస్తే।
రక్షోజ్ఝితాశ్చంచల వృత్తయో ఽలం
శోభాం నభేజుః సురవైరి మేఘాః ॥ 45

అన్వ :— విష్ణోః పదాంతం భజతా అనిలేన ఘోరప్రఘాతైః ఇతి నాశితాః రక్షోజ్ఝితాః అలం చంచలవృత్తయః తే సురవైరి మేఘాః శోభాం న భేజుః.

తా. శ్రీకృష్ణుని దగ్గర సేయుచున్న భీమరూపులైన వాయు దేవులు ఇట్లు పరాక్రమములు యుద్ధమునందు దైత్యులను చంపిరి. వారందరు శక్తిలేక [illegible] పరుగెత్తిపోయి ఆకాశమునందు గాలిదెబ్బచే పాడిపోయినట్లై [illegible] తేలుచున్న మేఘము [illegible] వలె నైరి.

శ్లో. ఏతత్ప్రతీపం కిల కర్తుకామా
నష్టౌజసః సంకటమేవమాప్య।
ముకుంద వైగుణ్య కథాస్వయోగ్యాం
కాలేకలావాకలయంత తే ఽలమ్॥ 46

అన్వ:—నష్టౌజసః తే ఏవం సంకటం ఆప్య ఏతత్ప్రతీపం కర్తుకామాః కిల కలౌ కాలే స్వ యోగ్యాం ముకుంద వైగుణ్య కథాం అలం అకలయంత.

తా. ఇట్లు మణిమంతుడు మొదలైన దైత్యులు భీమసేన దేవులచే చంపబడినవారై శక్తిలేనివారైరి. అతికష్టమును పొంది కలియుగమునందు పుట్టిరి. తమ స్వభావమునకు అనుగుణమైన శ్రీకృష్ణుని గుణము లేనివాడని తెలియజేయు గ్రంథములను రచించిరి.

శ్లో. యో భూరివైరో మణిమాన్ మృతః ప్రా
గ్వాగ్మీ బుభూషః పరితోషితేశః।
స సంకరాఖ్యోంఘ్రి తలేషు జజ్ఞే
స్పృధాపరేఽప్యాసు రిహా సురేంద్రాః॥ 47

అన్వ:—ప్రాక్ యః మణిమాన్ మృతః సః భూరివైరః వాగ్మీబుభూషః పరితోషితేశః అంఘ్రితలేషు సంకరాఖ్యః జజ్ఞే అపరే అసురేంద్రాః అపి స్పృధా ఇహాఽసుః.

తా. వెనుక ద్వాపరయుగమునందు భీమసేన దేవులు సౌగంధికా పుష్పములు తెచ్చునపుడు మణిమంతుడను రాక్షసుని చంపి

యుండిరి. అందుచే ఆ దైత్యుడు భీమసేన దేవులందు మిక్కిలి ద్వేషము గలవాడై యుండెను. తాను వాచాలుడు కావలెనని [illegible] తపస్సు చేసెను. శివుడు సంతుష్టుడై అట్లే వరము నిచ్చెను. తరువాత కాలడి యను గ్రామమునందు పుట్టి సంకరుడను పేరుచే ప్రసిద్ధుడయ్యెను. ఇతరులైన అసురులు వాయు దేవులపై అసూయచే ఈ భూమియందు అట్లే పుట్టిరి.

శ్లో. సాన్నాయ్య మవ్యక్తహృదా ఖుభుగ్వా
శ్వావా పురోడాశ మసారకామః।
మణిస్రజం వాప్లవ గోఽవ్యవస్థో
జగ్రాహ వేదాదిక మేష పాపః॥ 48

అన్వ:—అవ్యక్త హృత్ ఆఖుభుక్ సాన్నాయ్యం వా, అసారకామః శ్వా పురోడాశం వా, అవ్యవస్థః ప్లవగః మణిస్రజం వా పాపః ఏషః వేదాదికం జగ్రాహ.

తా. యజ్ఞమున కవశ్యకమైన హవిస్సురూపమైన పాలను పిల్లి త్రాగుట కపేక్షించినను, ఆ యాశను చూపక కండ్లు మూసికొనియుండి సమయము దొరకినపుడు ఆ పాలను త్రాగును. అమేధ్యమును తినగోరు కుక్కయు ఒకసారి యజ్ఞపుద్రవ్యములను తినును. మిక్కిలి చంచలమైన మనస్సుగల కోతియు రత్నమాలయొక్క స్వరూపము తెలియకున్నను దానిని తీసికొనును. అట్లే ఆ సంకరుడు బ్రహ్మ యేహేదవాక్యములచే తను చెప్ప నసాధ్యమగుటచే వానిని చెప్పుటకు యత్నించు వేదము ప్రమాణముకాదు. జీవుడు మఱియు బ్రహ్మకు భేదములేదు. బ్రహ్మ నిర్గుణుడు. వాడే జీవరూపమును పొంది సంసారియగును. ప్రపంచమంతయు అసత్యము. ఇదే మొదలైన విషయములను ప్రతిపాదించెను. సంసారపు బంధనము సంసారపు విమోచనము మొదలైన వ్యవస్థను సమర్థించుటకు అశక్తుడై

యున్నను [illegible] బ్రహ్మ నిర్వి[illegible] [illegible] యభిప్రాయమును ప్రకటించలేదు.

శ్లో. జనోనమేన్నా పరథేతి మత్వా
కశ్చతుర్థాశ్రమ మేష భేజే।
పద్మాకరంవా కలుషీ (షం) చికీర్షు
సుదుర్గమో దుష్టగజో విశుద్ధమ్॥ 49

అన్వ :—శర. ఏష. అపర థాజన. న నమేత్ ఇతి మత్వా సుదుర్గమ. దుష్టగజ. విశుద్ధం కలుషీ(షం) చికీర్షుసన్ పద్మాకరం వా చతుర్థాశ్రమం భేజే.

తా. మావటివాఁడు ఏ విధముగను లొంగ జేసికొనలేని మదపుటేనుగు తేటనీరుగల సరోవరమునుకలిపి తామరలను త్రుంచ గోరి దగును. అట్లే వేదము మొదలైనవానియందును, వానియందు వర్ణితుఁడైన బ్రహ్మయందును గుట్టైన ద్వేషముగల ఈ సంకరుఁడు తాను సన్యాసాశ్రమమును తీసికొనకున్నచో జనులు తన్ను నమస్కారము చేయరు. తనమాటను వినరు. అని ఆలోచించి సన్యాసాశ్రమమును స్వీకరించెను.

శ్లో. అవైధికం మాధ్యమికం నిరస్తం
నిరీక్ష్య తత్పక్ష సుపక్షపాతీ।
తమేవ పక్షం ప్రతిపాదుకో ఽసౌ
న్యరూరు పన్మార్గ మిహానురూపమ్॥ 50

అన్వ:—అసౌ అవైదికం మాధ్యమికం నిరస్తం నిరీక్ష్య తత్పక్ష సుపక్షపాతీతం ఏవపక్షం ప్రతిపాదుక. ఇహ అనురూపం మార్గం న్య రూరుపత్.

తా. వైదికులు వేదమునకు విరుద్ధమైన విషయమును తెలుపు బౌద్ధమతమును ఖండించిరి. ఈ సంకరుఁడు దానినిచూచి ఆ బౌద్ధ

[illegible] ప్రతిపాదనము చేయువాఁడయ్యెను. [illegible] ప్రకటించుచు ఆ బౌద్ధమతమును సమర్థించు గ్రంథములను [illegible].

శ్లో. అసత్పదే సన్పద సద్విపి క్తం
మాయాఖ్యయా సం.వృతి మభ్యధ త్త।
బ్రహ్మేప్యఖండం బతశూన్య సిద్ధ్యై
ప్రచ్ఛన్న బౌద్ధో ఽయమత. ప్రసిద్ధ॥ 51

అన్వ :—అసన్ అసత్పదే సదసద్వివిక్తం సంవృతిం మాయాఖ్యయా శూన్యసిద్ధ్యై బ్రహ్మ అఖండం అపి అభ్యధత్త బత. అత. అయం ప్రచ్ఛన్న బౌద్ధ. ప్రసిద్ధ.

తా. బౌద్ధులు ప్రపంచము లేదు. బ్రహ్మయందు గుణాదులు లేకుండుటచే నతడు అఖండుఁడు. అందుచే బ్రహ్మను శూన్యుఁ డందురు. ఈ సంకరుఁడును అదేరీతిగా అభిప్రాయము గలవాఁడై యున్నను జనులు వీడు అవైదికుడని యందురేమో యను భయముచే ప్రపంచము లేదనుటకు బదులుగా అది ఉన్నదియుకాదు, లేనిదియు కాదు. దీనికి విలక్షణమైనది. అని బౌద్ధులు చెప్పు సంవరణమును మాయయని చెప్పెను. ఇట్లు శూన్యత్వ సిద్ధికై బ్రహ్మను అఖండుడు (నిర్గుణుడు) అని ప్రకటించెను. అందుచే సజ్జనుల సభయందు ఈ సంకరుఁడు వేరేవేషముచే తనస్వరూపమును మరగుపఱచి బౌద్ధుఁడని ప్రఖ్యాతుఁడయ్యెను.

శ్లో. యద్బ్రహ్మ సూత్రోత్కర భాస్కరం చ
ప్రకాశయంతం సకలం స్వగోభి।
అచూచురద్వేద సమూహవాహం
తతో మహాతస్కరమేవ మాహు॥ 52

అన్వ:—గాత్ స్వగోభిః సకలం ప్రకాశయంతం వేద సమూహానాం బ్రహ్మసూత్రోత్కరం భాస్కరం చ అమూముదత్ తతః ఏనం మహాన్ తస్కరం అహుః.

తా. వేదవ్యాసులు వేదముల అర్థమును నిర్ణయించుటకై బ్రహ్మసూత్రములను రచించిరి. ఈ బ్రహ్మసూత్రముల సమూహము తిమవాక్యములచే జీవేశ్వరస్వరూపమే మొదలుగాగలవాని ప్రకటన మూలకమైన కిరణములచే ప్రపంచమును ప్రకాశింపజేయు వేద సమూహముల వాహనముగాగల సూర్యునట్లు ప్రకాశించును. ఈ సంకరుడు ఆ సూత్రములను దొంగిలించెను. అందుచే వానిని పెద్ద దొంగ యందురు.

శ్లో. స్వసూత్ర జాతస్య విరుద్ధభాషీ
తద్భాష్యకారో ఒహమితి బ్రువశ్యః।
తం తత్క్షణాద్యో న దిధక్షతిస్మ
స వ్యాసరూపో భగవాన్ క్షమాబ్ధిః॥ 53

అన్వ:—యః స్వసూత్రజాతస్య విరుద్ధభాషీ అహం తద్భాష్యకారః ఇతి బ్రువన్ (వర్తతే). తం యః వ్యాసరూపః భగవాన్ తత్క్షణాత్ న దిధక్షితిస్మ. సః క్షమాబ్ధిః.

తా. ఆ సంకరుడు వ్యాసుల బ్రహ్మసూత్రములకు విరుద్ధమైన ప్రపంచము మిథ్యయను నివియే మొదలైన అర్థమును చెప్పుచు వానికి నేను భాష్యకారుడని చెప్పుచుండెను. ఇట్లున్నను క్షమాసముద్రుడట్లున్న వ్యాసరూపి నారాయణుడు వానిని వెంటనే దహింప నిష్టపడలేదు.

శ్లో. నిగమ సద్మణి దీపగణోభవ
త్తదురువాగ్గణ పంకనిగూఢభాః।
అవిదుషామితి సంకరతాకరః
స కిలసంకర ఇత్యభి శుశ్రువే॥ 54

అన్వ:—నిగమ సద్మని దీప గణః తదురువాగ్గణ పంక నిగూఢభాః అభవత్. ఇతి అవిదుషాం సంకర ఆకరః సః సంకరః ఇతి అభిశుశ్రువే.

తా. రత్నదీపములు భగవంతుని స్వరూపము మొదలైన వానిని బాగుగా దెలియజేయు వేదము ఆ సంకరుని దుష్ట వ్యాఖ్యానము బురదచే కప్పబడినదయ్యెను. ఇట్లు వేదార్థము తెలియని మూఢమానవులకు యే భేదము లేదను జ్ఞానమును కల్గించుటచే వాడు విద్వాంసుల సభయందు సంకరుడని ప్రసిద్ధిబొందెను.

శ్లో. విశ్వంమిథ్యా విభురగుణవాన్ ఆత్మనాం నాస్తిభేదో
దైత్యాఇత్థం వ్యదధతగిరాం దిక్షుభూయః ప్రసిద్ధిమ్।
ఆనందాద్యైర్గురుగుణగణైః పూరితో వాసుదేవో
మందం మందం మనసిచసతాం హంతనూనం తిరోభూత్॥

ఇతి శ్రీమత్కవి కుల తిలక శ్రీ త్రివిక్రమ పండితాచార్య
సుతనారాయణ పండితాచార్య విరచితే శ్రీమన్మధ్వ
విజయే మహాకావ్యే ఆనందాంకే దుర్వాదిమత
వ్యాప్తిర్నామ ప్రథమః సర్గః.

అన్వ:—దైత్యాః విశ్వం మిథ్యా, విభుః అనుగుణవాన్, ఆత్మనాం భేదః నాస్తి. ఇత్థం దిక్షు గిరాం భూయః ప్రసిద్ధిమ్ వ్యదధత, ఆనందాద్యైః గురుగుణగణైః పూరితః వాసుదేవః సతాం మనసి మందం మందం తిరోఽభూత్. నూనం హంత.

తా. మణిమంతుడు మొదలైన దైత్యులు ప్రపంచము అసత్యము, ఉన్నదియు కాదు, లేనిదియు కాదు. వీనికి వ్యత్యాసమైనది; అన్నిచోట్లయందు వ్యాప్తుడైన శ్రీ మహావిష్ణువు గుణము లేనివాడు; ఆ పరమాత్ముడే జీవుడైయుండుటవలన దోషముగల

వారు ఆత్మలకు పరస్పర భేదము లేదు. ఈ రీతి నన్ని దేశములందును ప్రచారము చేసిరి. దీనిచే భ్రాంతిపడిన సజ్జనులు మెల్ల మెల్లగా ఆనందాది గుణసమూహముచే పూర్ణుడైన శ్రీ విష్ణువు లేడని తెలిపిరి.

ఇది శ్రీ గురుగోవింద విఠలాత్మక శ్రీ వేణు వినోద విఠల
ప్రీతిగా శ్రీ వేణు వినోద విఠల దాస విరచితమైన
శ్రీ సుమధ్వవిజయ మహాకావ్యపు ప్రథమసర్గపు
శ్లోకాదిని యను ఆంధ్రానువాద
తాత్పర్యములు ముగిసినవి.

శ్రీ గురుభ్యోనమః

శ్రీ సుమధ్వ విజయము

ద్వితీయ స్సర్గము

శ్లో. విజ్ఞాన భానుమతి కాలబలేన లీనే
దుర్భాష్య సంతమస సంతతితో జనేంద్రే।
మార్గాత్పతాం స్ఖలతి భిన్నహృదో ముకుందం
దేవాశ్చతుర్ముఖ ముఖాః శరణం ప్రజగ్ముః॥ 1

తా. కలికాలపు మహత్వముచే సూర్యుడు మునుగునట్లు ఉత్కృష్టమైన జ్ఞానము మరుగుపడెను. సంకరుడు మొదలైనవారు చేసిన ఇరువదియొక్క బ్రహ్మసూత్ర భాష్యములచే చీకటినుండి కన్నులు గ్రుడ్డియగునట్లు జనుల జ్ఞానము మందమయ్యెను. వారు సజ్జనులు ఆచరించిన ధర్మముయొక్క దారిని వదిలిరి. ఇందుచే బ్రహ్మ మొదలైన దేవతలు వ్యథపడిరి. వారు శ్రీమన్నారాయణుని శరణుజొచ్చిరి.

శ్లో. నాథః కలౌ త్రియుగహూతి రనుద్భవూష
బ్రహ్మణ మప్యనవతార మనాదిదిక్షుః।
సర్వజ్ఞ మన్య మనవేక్ష్య సకార్య వీర్యం
స్మేరాననో భువన జీవన మాబభాషే॥ 2

తా. శ్రీమన్నారాయణుడు కృత, త్రేత, ద్వాపర యుగములందు మాత్రము అవతారము చేయదగినవాడు. అందువలన అతడు కలియుగమునందు అవతారము చేయ ఇష్టపడలేదు. బ్రహ్మయు భూమియం దెప్పుడును అవతారము చేయని వాడగుటచేత అతనిని

అవతారము చేయునట్లు ఆ నారాయణుడు ఆజ్ఞ యొసగలేదు. అన్నిటిని తెలిసినవాడును కార్యమును సాధించుటకు శక్తి గల వాడును అయిన ఇతరు దేవుడును అతనికి తోచలేదు. అందువలన అతడు ముఖ్యప్రాణదేవునకు చతుర్వ్యూహాలతో ఇట్లు ఆజ్ఞ చేసెను.

శ్లో. వేదాంత మార్గ పరిమార్గణదీన దీనాః
దైవీః ప్రజా విశరణాః కరుణా పదం నః ।
ఆనందయేః సుముఖ భూషిత భూమిభాగో
రూపాంతరేణ మమ సద్గుణ నిర్ణయేన ॥ 3

తా. ఓ ముఖ్యప్రాణా! నీవు నా గుణములను నిర్ణయించు మధ్వరూపముచే భూలోకమునందు అవతరించుము. నా భక్తులు ఉపనిషత్తులు మొదలైనవాని అర్థమును తెలియుటకు శ్రీ వేదవ్యాసులు రచించియున్న బ్రహ్మసూత్రపు అర్థమును తెలియక దుఃఖము పడియున్నారు. వారు దయచూపుటకు యోగ్యులు. వారికి వేరే రక్షకులు లేరు. అందువలన నా భక్తులకు సరియైన సూత్రార్థమును వివరించి సంతోషపెట్టుము.

శ్లో. ఆదేశ మౌలి మణిముజ్జ్వల వర్ణమేనం
బద్ధాంజలి ర్మరుద నర్ఘ్యమధత్త మూర్ధ్నా ।
హారావలీ మివహృదా విబుధేంద్ర యాజ్ఞాం
బిభ్రన్నిజానను జిఘృక్షురవాతి తీర్షత్ ॥ 4

తా. ఈ రీతి వాయుదేవులు శ్రీమన్నారాయణుని మంగళకరమైన అక్షరములగల యుత్తమమైన యాజ్ఞను చేతులు జోడించుకొని శిరసావహించిరి. అది సేవకుడు స్వామి యొసగిన ప్రకాశించు వర్ణములగల అమూల్యమైన కిరీటము తలపై ధరించినట్లయినది. మరియును మనస్సుచే హారముల సమూహమట్లు దేవతల ప్రార్థనను చింతించుచు భక్తుల ననుగ్రహింప భూలోకమునం దవతరింప నభిలషించిరి.

శ్లో. కాలః స ఏవ సమవర్తత నామ యావ
చ్చింతాకులం వివిధ సాధుకులం బభూవ ।
వేదాంత సంతత కృతాంతరసం న విద్మః
శ్రేయో లభీమహి కథం ను వయం బతేతి ॥ 5

తా. బ్రహ్మాది దేవతలు శ్రీ విష్ణువును ప్రార్థించిన సమయమునందే సజ్జనలు "మాకు సంప్రదాయముచే వచ్చిన వేదాంత శాస్త్ర సిద్ధాంతపు రహస్యము తెలియదు. మే మెట్లు మోక్షమును పొందగలము" అని దుఃఖపడుచుండిరి.

శ్లో. తత్ప్రితయే రజత పీఠ పురాధివాసీ
దేవో వివేశ పురుషం శుభసూచనాయ ।
ప్రాప్తే మహాయ మహితాయ మహాజనౌఘ
కోలాహలేన సకుతూహలినీ ప్రవృత్తే ॥ 6

తా. ఇట్లుండ ఒకానొకదినము ఉడిపియందు మకరసంక్రాంతి ఉత్సవము జరిగెను. దానిని చూచుటకు జనులు గుంపులు గుంపులుగా చేరియుండిరి. అప్పుడు అక్కడ ఉన్న అనంత పద్మనాభస్వామి చింతాక్రాంతులైన తరువాత శ్రీ ముఖ్యప్రాణులు అచ్చట అవతారము చేయుటను తెలుపగా ఒక మూర్ఖ మనుష్యునియందు ఆవేశించిరి.

శ్లో. అవిష్టవానకుశలం పురుషం ప్రకృత్యా
ప్రత్యాయయన్నిజ జనాన్నిత రామనృత్యత్ ।
ఉత్తుంగకేతు శిఖరే సకృతాంగహారో
రంగాంతరే నట ఇవాఖిల విస్మయాత్మా ॥ 7

తా. ఆ అనంతాసన దేవుడు స్వభావముచేతనే మూర్ఖుడైన మనుష్యునియందు ఈ రీతిగా ఆవేశించి అందరికి ఆశ్చర్యమును కలిగించుచుండెను. తన భక్తులను నమ్మించుచూ ఎత్తైన ధ్వజస్తంభము యొక్క కొనయందు రంగస్థలమునందు నర్తకుడు నాట్యము చేయునట్లు హావభావములను ప్రకటించుచూ నాట్యము చేసెను.

శ్లో. ఆ భావ్యసూత్ర జనతాం శపతానువిద్ధ
ముచ్చైరిదం వచనముద్ధృత దోః స్ఫుభాషే ।
ఉత్పత్స్యతే జగతి విశ్వజనీన వృత్తి
ర్విశ్వజ్ఞ ఏవ భగవాన చిరాదిహేతి ॥ 8

తా. ఆ అనంతాసనుడు అప్పటి జనుల సంతతిని సంబోధించి చేతుల నెత్తుకొని గట్టిగా ఓ జనులారా! తొందరలోనే ఈ ప్రపంచమునందు సకల జనులకు హితమును కలిగించునట్టి సర్వజ్ఞుడైన ఒక మహాత్ముడు అవతరించునని ప్రతిజ్ఞ పలికెను.

శ్లో. సద్వీపవారి నిధిసప్తక భూతధాత్ర్యా
మధ్యేఽపి కర్మ భువి భారతనామ ఖండే ।
కాలేకలౌ సువిమలాన్వయ లబ్ధజన్మా
సన్మధ్యగేహ కులమౌలి మణిర్ద్విజోఽభూత్ ॥ 9

తా. కలియుగమునందు ఏడు ద్వీపములచే తను ఏడు సముద్రములచేతను కూడిన భూమి మధ్యమున గల జంబూద్వీపమునందు కర్మ చేయుటకు యోగ్యమైన భరతఖండము గలదు. అందు మధ్యగేహుడను పవిత్రమైన ఒక వంశమున్నది. దానియందు ఒక బ్రాహ్మణశ్రేష్ఠు లుండిరి.

శ్లో. వేదాద్రిసద్రజత పీఠ పురేశ్వరాభ్యాం
గ్రామో విభూషితతరః శివరూప్యనామా ।
హేమాద్రిరాజ విధురాజదిలావృతాభ
స్తస్యా భవద్గురుగుణః ఖలు మూలభూమిః ॥ 10

తా. అప్పటనే వేదాద్రి మరియు అనంతేశ్వర దేవునిచే అలంకృతమై యున్న శివరూప్యమను ఒక గ్రామము ఉండెను. అది మేరుపర్వతము మరియు శంకరునిచే అలంకృతమైన ఇలావృతఖండమట్లు కనబడుచుండెను. వేద శాస్త్రాభిజ్ఞులైన సజ్జనులు నివాసము

చేయుచుండుటచే మిక్కిలి గుణములుగల ఆ గ్రామమునందు ఆ బ్రాహ్మణులు పుట్టిరి.

శ్లో. రామాధిపేశిత హరిస్వస్పృమౌలిమాలా
రాజద్విమాన గిరిశోభిత మధ్యవాస ।
క్షేత్రం సహాజకపదంత్రికులైక కేరుః
కంయద్దధాతి సతతంఖలు విశ్వహాజాప్ ॥ 11

తా. ఆ రూప్య పీఠమను గ్రామమునగ్గఱ పాజక మను క్షేత్రము యున్నది. దానిచుట్టూ నాలుగు దిక్కులందు పరశురాముడు గొడ్డలి, విల్లు, బాణము గద మొదలగువానిచే రాతిభూమిని చీల్చి నాలుగు తీర్థములను నిర్మించెను. ఆ క్షేత్రము పై భాగమున విమానమట్లున్న కొండయందు పరశురాముడు శ్రీకృష్ణుని చెల్లెలైన దుర్గాదేవిని ప్రతిష్ఠ చేసియున్నాడు. ఈ విమానగిరిచే ఆ క్షేత్రము మిక్కిలి ప్రకాశించుచుండెను. అట్టి ఆ పాజక క్షేత్రమునందు వళిప్ప, పార్వదాన, కలేకోడె అను మూడు వంశములందు శ్రేష్ఠులైన ఈ బ్రాహ్మణులు వాసము చేసుకొనియుండిరి.

శ్లో. అర్థంకమప్య నవమం పురుషార్థహేతుం
పుంసాం ప్రదాతు ముచితాముచిత స్వరూపామ్ ।
కన్యాం సువర్ణలసితామివ వేదవిద్యాం
జగ్రాహ విప్ర వృషభ ప్రతిపాదితాంసః ॥ 12

తా. ఆ బ్రాహ్మణులు సజ్జనులకు మోక్షమును పురుషార్థము నొసగు పరబ్రహ్మ అను వస్తువును ప్రతిపాదించునట్టియు బ్రాహ్మణు వరు చదువుటకు యోగ్యమైనట్టిదియు మంచి అక్షరములు గలదియు బ్రాహ్మణశ్రేష్ఠుడైన గురువుచే ఉపదేశింపబడినదియు అయిన వేద విద్యను అధ్యయనము చేసిరి. తరువాత అట్టి సజ్జనులకు జ్ఞానాది పురుషార్థములను ఇచ్చు మధ్వాచార్యులను ఉత్తమ వస్తువును ప్రత

నిందుటకు కాల, కాష, వయస్సు పనవడికలచే తనకు యోగ్యురా లైన ఒక కన్యను పెండ్లాడిరి.

శ్లో. వేదేష్వథోపనిషదేవ మహా వివేకో
భక్త్యైవ శుద్ధకరణః పరమక్రియాలమ్ ।
మిథ్యాభిమానరహితః పరయేవముక్త్యా
స్వానంద సంతతి కృతాసతయా ద్విజేంద్రః ॥ 13

తా. ఆ బ్రాహ్మణులు బుద్ధిమంతులు; శుద్ధమైన మనస్సు గలవారు. అసూయము, అభిమానము లేనివారు. వారు శుద్ధురాలును, విష్ణుభక్తురాలును ఆనంద తీర్థులను పుత్రుని ప్రసవించునట్టిదియు నగు నా భార్యతో సంసారసుఖముల ననుభవించుచుండిరి. అది నిత్యా నిత్య వస్తుజ్ఞానము గలవాడు దోషములేని యుపనిషత్తుచే వినోదపడు నట్లును, శుద్ధ మనస్సు గలవాడును విష్ణుభక్తిచే వినోదపడు నట్లును, తత్త్వజ్ఞానియు, స్వరూపానందమును గలిగించు ముక్తిచే వినోదపడు నట్లును అయినది.

శ్లో. తస్యప్రభోశ్చరణయోః కులదేవతాయా
భక్తిం బబంధ నిజధర్మరతః స ధీరః ।
విజ్ఞాన భారతపురాణ మహా రహస్యం
యంభట్ట ఇత్యభివదంతి జనావినీతమ్ ॥ 14

తా. ఆ బ్రాహ్మణులు స్థిరబుద్ధి గలవారును, తమ ధర్మము లందాసక్తి గలవారునై తమ కులదేవతయైన ఆ అనంతాసనుని యందు భక్తి చేసిరి. వారు భారత, భాగవతాది పురాణముల గూఢార్థములను తెలిసియుండిరి. జితేంద్రియులైన (వినేయులైన) వారిని జనులు భట్టు అని పిలుచుచుండిరి.

శ్లో. గోవింద సుందర కథాసుధయాస్వన్యా
మానందయన్నకిల కేవల మింద్రియాణి ।

కింత్వప్రభో రజతపీఠపురే పదాబ్జం
శ్రీవల్లభస్య భజతామపి దైవతానామ్ ॥ 15

తా. ఆ మధ్యగేహ భట్టు భాగవతాది పురాణములను చెప్పుచు అన్యోన్యమట్లున్న శ్రీమన్నారాయణుని మనోహరమైన కథలచే భక్తజనుల చెవి మొదలైన యింద్రియములను ఆనందము నొందించిరి. అంతేకాక రజతపీఠ పురమును ప్రసిద్ధమైన ఆ శివుని యందు గల శ్రీ మదనంత పద్మనాభ దేవుని సేవించుచున్న దేవతల యింద్రియములను ఆనందము నొందునట్లు గావించిరి.

శ్లో. ఇత్థం హరేర్గుణ కథాసుధయా సుతృప్తో
నైర్గుణ్యవాదిషు జనేష్వపి సాగ్రహేషు ।
తత్త్వే సకాల చలధీరతి సంశయాలు
ర్ధీమాన్ధియా శ్రవణశోధితయా ప్రదధ్యౌ ॥ 16

తా. ఆ మధ్యగేహభట్టు యీ రీతి నారాయణుని చరిత్రలచే తృప్తినొందిరి. అయితే అప్పుడు బ్రహ్మను గుణములేనివని చెప్పు అద్వైతులు బ్రహ్మ యెట్లు సగుణుడగును? అది సరి కాదని కోపము నొందిరి. దీనివలనను, కలి ప్రభావమువలనను వారి మనస్సు బ్రహ్మ సగుణుడనియు నిర్గుణుడనియు సందేహము నొందెను. అయితే వివేక వంతులైనవారు పురాణాది శ్రవణముచే శుద్ధమైన మనస్సుచే నే నిపుడేమి చేయవలెనని చింతింపదొడగిరి.

శ్లో. త్రాతాయ ఏవ నరకాత్సహి పుత్రనామా
ముఖ్యావనం నసులభం పురుషాదపూర్ణాత్ ।
తస్మాత్సమస్త విదపత్యమవద్యహీనం
విద్యాకరాకృతి లభేమహి కైరుపాయైః ॥ 17

తా. తల్లిదండ్రులను నరకమునకు పోకుండునట్లు కాపాడు వాడే పుత్రుడనిపించుకొనును. సర్వజ్ఞుడు కాని పుత్రుడు సరిగా

కాపాడ లేదు. అందువలన విద్యలకు ఖని యట్లున్న పుత్రు నెట్లు పొంద గలము!

శ్లో. పూర్వేపి కర్దమ పరాశర పాండుముఖ్యా
యత్సేవయా గుణగణాఢ్యమపత్య మాపుః ।
తంపూర్ణ సద్గుణ తనుం కరుణామృతాబ్ధిం
నారాయణం కులపతిం శరణం ప్రజేష ॥ 18

తా. పూర్వమున నుండిన కర్దమ ప్రజాపతి మొదలైనవారు నారాయణుని సేవచే గుణశాలురైన పుత్రులను పొందిరి. అనగా కర్దములు కపిలమునిని, పరాశరులు వ్యాసులను, పాండురాజు ధర్మజాదులను పుత్రులను పొందియున్నారు. అట్లే నేను ఇపుడు ఈ సద్గుణపూర్ణుడును, దయాళువును, కులదేవుడునగు నారాయణుని ఆశ్రయించగలను.

శ్లో. ఇత్థం విచింత్య సవిచింత్య మనన్యబంధుః
ప్రేష్ఠప్రదం రజతపీఠ పురాధివాసమ్ ।
భక్త్యాభవాబ్ధి భయభంగ దయాశుభాత్మా
భేజే భుజంగశయనం ద్విషడబ్దకాలమ్ ॥ 19

తా. ఆ మధ్యగేహభట్టులకు శ్రీమన్నారాయణునికంటె వేరే యుత్తమ బంధువులు లేకుండిరి. ఇట్లు పరిశుద్ధ మనస్కులైన ఆ బ్రాహ్మణులు పూర్వము చెప్పినట్లు ఆలోచించిరి. తరువాత ధ్యానించుటకు యోగ్యుడును, భక్తుల కత్యంతవరముల నొసగువాడును, ఉడుపియందు నివసించు శేషశాయియునైన అనంతాసన స్వామిని సంసారబంధమును నాశనముచేయు భక్తితో పండ్రెండు సంవత్సరములు సేవించిరి.

శ్లో. పత్న్యా సమం భగవతః సభజన్ పదాబ్జం
భోగాన్ లఘూనపి పునర్లఘయాం చకార ।

దాంతం స్వయంచహృదయం దమయాంచకార
స్వచ్ఛంచ దేహమధికం విమలీచకార । 20

తా. ఆ బ్రాహ్మణులు అనంతాసనదేవుని తన భార్యతో కూడినవారై సేవించుచుండిరి. అపుడు వారు మొదలే తగ్గించుకొనిన విషయ సుఖానుభవములను మఱియు తగ్గించుకొనిరి. ఇంద్రియములను నిగ్రహించి మనస్సును నిలిపిరి. మొదలే శుద్ధమైన శరీరమును శౌచాచమనాదులచే శుద్ధి గావించిరి.

శ్లో. తీవ్రైః పయోవ్రతముఖైః వివిధైః వ్రతాగ్రైః
జాయాపతీ గుణగణార్ణవ పుత్రకామౌ ।
సంపూర్ణపూరుష మతోషయతాం నితాంతం
దేవేరితావివపురాదితి కశ్యపౌ తౌ ॥ 21

తా. పూర్వము బ్రహ్మ అదితికశ్యపులను గూర్చి వామనుడు మీకు కొడుకుగా జనించుటకు మీరు తపస్సును చేయుడని ప్రేరేపించెను. అట్లు వారు కఠిన వ్రతములచే తపస్సుచేసి వామనుడు తమయందు అవతారము చేయునట్లు చేసిరి. అట్లే ఈ మధ్యగేహభట్టు దంపతులు శ్రీమన్నారాయణుని ప్రేరణ మేరకు మిక్కిలి గుణవంతుడైన పుత్రుని బడయ నపేక్షించి క్షీరవ్రతము మొదలైన వ్రతములచే శ్రీ నారాయణుని మిక్కిలి సంతోషపెట్టిరి.

శ్లో. నాథస్య భూరి కరుణాసుధయాభిషిక్తౌ
శ్రీశ్రీధరప్రతతి శారశరీరయష్టీ ।
భూరివ్రతప్రభవ దివ్యసుకాంతి మంతౌ
తౌ దేహశుద్ధి మతిమాత్ర మథాలభేతామ్ ॥ 22

తా. అపుడా దంపతులు శ్రీమన్నారాయణుని మిక్కుటమైన దయకు పాత్రులైరి. లక్ష్మీనారాయణుల సన్నిధానము గల దేహము గలవారైరి. అధికముగా నాచరించిన వ్రతములయొక్క

దివ్యమైన కాంతిచే ప్రకాశించి కన్నులపండువు గావించిరి. ఇట్లు వారు అత్యంతముగా దేహశుద్ధిని పొందిరి.

శ్లో. కాంతావృతా సముచితేఽథ బభారగర్భం
సా భూసురేంద్ర దుహి(దయి)తా జగతాంసుభాయ।
అభ్రాంబరేవ రజనీ పరిపూరితాశా
భావిస్యహాస్త తమసం విధుమాద్యపక్షాత్ ॥ 23

తా. శరదృతువు రాత్రియందు చంద్రుడు నిష్కళంకముగ ప్రకాశమానమై యుండును. ఆకాశము స్వచ్ఛమై యుండును. వెన్నెల దిక్కులయందు వ్యాపించియుండును. అట్టి శుక్లపక్షపు రాత్రిచంద్రుని పొందియున్నట్లు. దేహశుద్ధిని పొందిన తిరువాత స్వచ్ఛమైన వస్త్రము కలదియు సంపూర్ణమైన అదృష్టము గలదియునైన బ్రాహ్మణోత్తముని కూతురైన మధ్యగేహభట్టు భార్యయు జగత్తునకు సౌఖ్యమును గలిగించుటకు ఋతుకాలమందు అజ్ఞానమును నివారించునట్టి గర్భమును ధరించినది. అనగా గర్భవతియైనది.

శ్లో. తంపూర్వపక్షసితబింబమివ ప్రవృద్ధం
యావద్ద్విజేంద్ర వనితాసుషువేఽత్రతావత్।
అంశేన వాయురవతీర్య సరూప్య పీతే
విష్ణుం ప్రణమ్య భవనం ప్రయయౌతదీయమ్ ॥ 24

తా. ఆ మధ్యగేహభట్టుయొక్క భార్యయు శుక్లపక్షపు చంద్రునట్లు వృద్ధిపొందిన ఆ గర్భమును తొమ్మిదినెలల తిరువాత ప్రసవించిరి. వెంటనే పూర్వము విష్ణువుచే ఆజ్ఞ చేయబడిన ముఖ్యప్రాణులు ఒక అంశముచే భూమికివచ్చి ఉడుపియందున్న అనంతేశ్వర స్వామిని నమస్కరించి ఆ మధ్యగేహభట్టుయొక్క యింటికి వెళ్ళిరి.

శ్లో. సంపూర్ణ లక్షణచణం నవరాజమాన
ద్వారాంతరం పరమసుందరమందిరం తత్।

రాజేవసత్పురవరం భువనాధిరాజో
నిష్కాసయన్ పరమసౌ భగవాన్ వివేశ ॥ 25

తా. లోకములకు ప్రభువైన యీ వాయుదేవుడు ఆమధ్యగేహభట్టు ఇంటియందు వారి భార్య గర్భమునందు తొమ్మిది నెలల కాలము వాసముగానున్న జీవుని వెడలగొట్టిరి. దాని అన్ని లక్షణములచేఁ గూడిన వనద్వారపు శ్రేష్ఠమైన గృహమైన శరీరమును ప్రవేశించిరి. అది యొక వీరుడైన రాజు శత్రువు నోడించి వాని యుత్తమ లక్షణములచే గూడిన క్రొత్తదిగా ప్రకాశించు వాకిళ్లుగల సుందరమైన గృహములుగల శత్రువుయొక్క పట్టణమును ప్రవేశించినట్లయినది.

శ్లో. సంతుష్యతాం సకల సన్నికరైరసద్భిః
ఖిద్యేత వాయురయ మావిరభూత్పృథివ్యామ్।
అఖ్యాన్తివసుర దుందుభి మంద్రనాదః
ప్రాశ్రావి కౌతుకవశైరిహ మానవైశ్చ ॥ 26

తా. ఈ ముఖ్యప్రాణులు భూమియందు అవతారముచేసిన వెంటనే దేవతల ధంకావాద్యములు మ్రోగినవి. దానిని మనుష్యులు సంభ్రమముతో వినిరి. అపుడామధ్యముల ధ్వని యీ వాయుదేవుని అవతారముచే సజ్జనులు సంతోషమును పొందుదురుగాక. దుర్జనులు దుఃఖింతురుగాక అని చెప్పుచున్నట్లు డెను.

శ్లో. నాథంనిషేవ్యభవనానతి దూరమాప్తః
ప్రాజ్ఞో మహాప్రకృత దుందుభినాదపూర్వాత్।
పుత్రోద్భవ శ్రవణతో మహదాప్యసౌఖ్యం
జ్ఞానం పరోక్షపదమప్యమ తేష్ట హేతుమ్। 27

తా. ఆ మధ్యగేహభట్టు ఇంటియందు కొడుకుపుట్టిన సమయమందు ఉడుపియందుగల అనంతేశ్వరుని సేవించుచుండిరి. వారట్లు

సేవించి యింటికి వెళ్ళుచున్నప్పుడు ఇంటికి సమీపమందు శిశుజననోత్సవము కొఱకు కొందరు జనులు ప్రయోగించిన వాద్యనాదమును వినిరి. దానిచే వారు పుత్రుడు పుట్టినాడని తెలిసి మిక్కిలి యానందపడిరి. దీనివలన మీరు ఇష్టవస్తువును ప్రత్యక్షముగా చూచుట మాత్రము సుఖమునకు కారణము కాదు. కనబడకున్నను దాని విషయమును తెలియుటచే సౌఖ్యమగునని తెలిసికొనిరి.

శ్లో. ఆవిశ్యవేశ్మ నిజనందన మిందువక్త్రం
భూయోఽభినంద్య స ముకుందదయాం ప్రవంద్య।
జాతస్య తస్య గుణజాతవహస్య జాత
కర్మాది కర్మనివహం విదధే సుకర్మా॥ 28

తా. ఆ శ్రోత్రియులైన మధ్యగేహభట్టు తమ యింటికి వెళ్లి చంద్రునివంటి ముఖముగల పుత్రునిచూచి మిక్కిలి యానందమొందిరి. అట్లే యిట్టి పుత్రుని యొసగిన శ్రీ అనంతేశ్వరుని దయను పొగడిరి. అట్లే ఆ గుణశాలియైన శిశువునకు జాతకర్మ నామకరణములను చేసిరి.

శ్లో. జ్ఞానార్థమేవ యదభూద్వసుదేవ ఏషః
యద్వాసుదేవ పదభక్తిరతః సదాసౌ।
తద్వాసుదేవ పద మన్వవదన్సురేంద్రా
స్తాతేన యన్నిగదితం సుతనామకర్త్రా॥ 29

తా. ఈ వాయుదేవుడు భక్తులకు జ్ఞానోపదేశము చేయుట కొఱకు అవతారము చేసిరి. మఱియు ఎల్లప్పుడు శ్రీ వాసుదేవుని యందు భక్తిగలవారై యుండిరి. అందువలన తండ్రియు పెట్టిన వాసుదేవ యను పేరును దేవతలును సరియని యొప్పుకొనిరి.

శ్లో. పాతుంపయాంసి శివవేదిలగో ప్రదోఽస్మై
పూర్వాలయః స్వసుతసూనుతయా ప్రజాతః।

నిర్వాణహేతుమలభిష్ట పరాత్మవిద్యాం
దానం ధ్రువం ఫలతి పాత్ర గుణానుకూల్యాత్ ॥ 30

తా. ఆ వాసుదేవునకు శిశువునకు పాలను త్రాగుటకు 'మూడిల్లాయ' అను నొక బ్రాహ్మణుడు ఆవును దానముగా నిచ్చెను. అతడా పుణ్యప్రభావముచే తరువాత తన పుత్రునకు పుత్రుడుగా జన్మించి శ్రీ మధ్వాచార్యులచే మోక్షమునిచ్చు వేదాంతజ్ఞానమును పొందెను. ప్రపంచమునందు సత్పాత్రునందు దానము చేసినచో దాని ఫలము సత్పాత్రుని యోగ్యతానుసారముగా నిశ్చయముగా లభించును.

శ్లో. అత్రస్తమేవ సతతం పరిపుల్లచక్షుః
కాంత్యా విడంబితనవేందు జగత్యనర్ఘ్యమ్।
తత్పుత్రరత్న ముపగృహ్య కదాచిదాప్తః
స్వస్వామినే బుధ ఉపాయన మార్పయత్సః॥ 31

తా. ఆ వాసుదేవుడు ఎల్లప్పుడు భయములేనివాడై యుండెను. అతని కన్నులు వికసించియుండెను. అతడు చంద్రునట్లు వెలుగుచు ప్రపంచమునందు లెక్కింప నలవికానివాడుగా నుండెను. జ్ఞానియైన మధ్యగేహభట్టు ఒకానొకదినము దోషములేని సరియైన లంధముగల అమూల్య రత్నమట్లు ప్రకాశించునట్టి ఆ వాసుదేవుని ఎత్తికొనికొని వెళ్లిరి. అచట తమ స్వామియైన అనంతాసనునకు ఆ శిశువును కానుకగా నొప్పించిరి.

శ్లో. నత్వాహరిం రజతపీఠపురా (లయంతం) ధివాసం
బాలస్య సంపదమనాపదమర్థయిత్వా।
సాకంసుతేన పరివార జనాన్వితోఽసౌ
ప్రాయాన్నిశీథసమయే నిజమేవధామ॥ 32

తా. ఆ మధ్యగేహభట్టు ఆ అనంతపద్మనాభునకు నమస్కరించి శిశువునకు చెడుపులేనియట్లు శ్రేయస్సుగాక యని వేడుకొనిరి.

ఆ శిశువును దీసికొని శిష్యులతో అర్ధరాత్రి సమయమునందే పాజక క్షేత్రమునందున్న తమ యింటికి వెళ్లిరి.

శ్లో. దోషాయుషాం సమమనేనవనేఽతి భీమే
 రక్త్రిడితగ్రహ ఇహైకతమం రురోధ।
ఉద్వాంత రక్తమవలోక్య తమక్ష్యధాయి
 కేనాప్యహోన శిశురుత్కథమేష ఇత్థమ్॥ 33

తా. ఆ మధ్యగేహాభట్టు శిశువును ఎత్తుకొని శిష్యులతో భయంకరమైన అడవియందు వెళ్లుచుండిరి. అపుడా అడవియందు ఉన్న ఒక భూతము వారియందొకనిని పీడించెను. అతడు రక్తము కార్చుకొనెను. అపుడొక వానిని చూచి యీ భూతము ఈ శిశువును పీడింపలేదు. ఇది యెట్లు? అనెను.

శ్లో. ఆవిశ్యపూరుషమువాచ మహాగ్రహోఽసౌ
 వస్మద్విహార సమయోపగతాన్నమస్తాన్।
యచ్ఛక్తి గుప్తిరహితా నలమస్మిహంతుం
 లోకేశ్వరః స బత బాల తమః కిలేతి॥ 34

తా. ఈ పెద్దభూతము రక్తమును కార్చుచున్న మనుష్యునందు ఆవేశించెను. మేనూకు సమయమైన యీ అర్ధరాత్రియందు ఇచటికి వచ్చియున్న శ్రీముఖ్య ప్రాణదేవుని రక్షణలేని అందరిని చంపుటకు నేను సమర్థుడను. వారు మిమ్ములనందరిని కాపాడుచుండుటచే నేనేమి చేయలేనివాడుగా నున్నాను. వారు ప్రపంచప్రభువులు. వారిని తెలియని మనుష్యుడు చిన్నబిడ్డయని చెప్పును. ఇది యాశ్చర్యమై యున్నది. అనెను.

శ్లో. స్తన్యేన బాల మథితోఽష్యముహుః స్వధామ్నో
 మాతా కదాచన యయౌ విరహాసహాపి।
విశ్వస్య విశ్వపరిపాల కపాలనాయ
 కన్యాం విజామనుగుణాం కిల భీరురేషా॥ 35

తా. ఒకానొకదినము భయశీలురు, పుత్రుని విరహమును సహింపనివారునైన తల్లియు పుత్రునిని ఒక పనికై యింటినుండి వెలుపలికి వెళ్లిపోయిరి. అపుడు వారు బిడ్డను చనుబాలతో తృప్తి నొందించిరి. ఆ జగత్పాలకుడైన శిశురూపుడైన ముఖ్యప్రాణదేవుని రక్షింప అనుకూలమైన తన చిన్న బాలిక నొకదానిని నియమించి యింటినుండి వెలుపలికి వెళ్లిపోయిరి.

శ్లో. సాదాంకం ప్రరుదితం పరిసాంత్వయంతీ
 ముగ్ధాక్షరేణ వచసాను వినాయ ముగ్ధా।
మాతాత తాత సుముఖేత పునఃప్రరోదీ
 మాతా తనోతి రుచితం త్వరితం తవేతి॥ 36

తా. తరువాత ఆ చిన్న బాలికయు మిక్కిలిగా ఏడ్చుచున్న బిడ్డను 'బిడ్డా మరలమరల ఇట్లు ఏడువవలదు. అమ్మ నీకు కావలసిన పాలను అరటిపండ్లను వెంటనే తెచ్చి యీయగలదు. ఊరకుండుము' అని యోదార్చెను.

శ్లో. రోదక్రియాసమభిహారత ఏవవృత్తే
 పూతస్యమాతరిచిరాదపి నాగతాయామ్।
జగ్రాహబాలమథ చైక్షత మాతృమార్గం
 సాపిక్రియాసభిహారత ఏవబాలా॥ 37

తా. ఆ బాలికయు ఇట్లు సమాధానముచేసినను బిడ్డ మరల మరల ఏడ్చుచుండెను. చాల ప్రొద్దువఱకు తల్లి రాలేదు. తరువాత ఆ బాలికయు ఆ శిశువును ఎత్తుకొనెను. మరల మరల తల్లి వచ్చునేమోయని ఆ తల్లి మార్గమును చూచెను.

శ్లో. కర్తవ్య మౌఢ్యమభిపద్యనియాప్యసా తం
 ప్రాభోజయ్యస్థలు కులిత్థకులం ప్రపక్వమ్।

శీతం పయోఽపి సతతం పరిపాయయంతీ
యస్యోష్ణరోగమతివేల మశంకతాంబా ॥ 38

తా. ఆ బాలికయు అట్లు ఏడ్చుచున్న బిడ్డకు ఏమి చేయవలెనని తెలియలేదు. తల్లియు ఏ బిడ్డకు ఉష్ణజ్వరము వచ్చునని తెలిసి పాలను త్రాగించునపుడును దానిని చల్లార్చి త్రాగించుచుండెను. అట్టి బిడ్డకు ఎద్దుకొఱకు ఉడికించి పెట్టిన ఉలవగింజలను బాగుగా తినిపించెను.

శ్లో. నూనం పిపాసురతిరోదితిహంత బాలో
జిహ్మాం దయావిరహితాం పరకృత్యసక్తామ్।
ఇత్యాకులా గృహముపేత్య తదాప్రసన్నం
పూర్ణోదరం సుతమవైక్షత విప్రపత్నీ ॥ 39

తా. అపుడు వెలుపలికి వెళ్లియున్న తల్లి 'అయ్యో బిడ్డ చనుబాలను త్రాగుటకు ఇంటియందు ఏడ్చుచున్నది. నేను వేరే పనియందున్నాను. నాకు బిడ్డయందు కొంచెముకూడ కరుణలేదు. ఛీ' అని తనను తిట్టుకొనుచు వ్యథతో ఇంటికి వచ్చెను. అచట కడుపు నిండుటచే సంతోషముతోనున్న బిడ్డను చూచెను.

శ్లో. పృష్ట్వావగమ్య సకలం చ తతః ప్రవృత్తం
యూనాం చ దుస్సహమిదం శిశునోపభుక్తం।
ఇత్థం విచింత్య తనయాం బహుభర్త్సయంత్యా
భీతం తయాతకుపితం మనసానుతప్తమ్ ॥ 40

తా. ఆ తల్లి తరువాత కూతురును 'బిడ్డకడుపెట్లు నిండినది' అని యడిగెను. కూతురుచే జరిగిన సమాచారమంతయు తెలిసికొనెను. ఈ బిడ్డ తినియున్న ఉలవగింజలను పెద్దవారుకూడ తినలేరు. అని చింతతో కూడెను. ఇట్లు 'ఏల ఉలవగింజలను తినిపించితి' వని కోపముతో కూతురును గద్దించెను. బిడ్డకు దీనిచే ఏమగునో!

అని భయపడెను. మనస్సునందు నా ఔదాసీన్యముచే నిట్లయ్యెనని పశ్చాత్తాపమును బొందెను.

శ్లో. ఆరోగ్యశాలిని తదాపి పురేవ పుత్రే
విస్మేరతాముపజగామ జనస్యముష్య।
యస్యత్రిలోకజననీ జననీ విశేషి
పీతేన విస్మయమవాప సమస్తశత్రేః ॥ 41

తా. పూర్వము దేవదానవులు ఒకటిగాచేరి మందరపర్వతముతో క్షీరసముద్రమును చిలుకునపుడు విషము పుట్టినది. అపుడు ముఖ్యప్రాణదేవుడు దానిని త్రాగి జీర్ణించుకొనిరి. ఇట్టి కుమారుడైన వాయుదేవుడు విషమును త్రాగినను అతడన్ని విషయములందు సమర్థుడగుటచే తల్లి లక్ష్మీదేవి అపుడాశ్చర్యమును పొందలేదు. ఇపుడట్టి ముఖ్యప్రాణదేవుని అవతారమైన యీ శిశువు ఉలవలు తినినను ఆరోగ్యముగా నుండుటను చూచి తల్లియైన మధ్యగేహభట్టు భార్య ఆశ్చర్యము నొందెను.

శ్లో. స్తన్యం ముహుః కిలదదౌ జననీగృహీత్వా
క్షేమాయతంకిల దధజ్జనకోజజాప।
అన్యోజనోఽపి కిలలాలయతిస్మ కింతు
సర్వోఽపి తన్ముఖసుహాస రసాయనోత్కః ॥ 42

తా. తల్లియు బిడ్డనెత్తుకొని ప్రీతితో స్తన్యము నిచ్చెను. తండ్రియు బిడ్డకు శుభమునుగోరుచు ఎత్తుకొని ధన్వంతరీ మంత్రము, శాంతిసూక్తము మొదలైనవానిని జపించిరి. ఇతర జనులును ముద్దు చేసిరి. అందరును అతని చిరునవ్వుతోడి ముఖమును చూచుటకు ఆత్యాశకలవారైరి.

శ్లో. దేవాది సద్భిరనుపాలిత యాదరేణ
దేవ్యాత్మనేవ విలసత్పదయావితాంతమ్।

అవ్యక్తయా ప్రథమతో వదనేఽస్య వాణ్యా
శాలీన యేవ భువనార్చితయా విజహ్రే। 43

తా. శ్రీ సరస్వతియు బ్రహ్మసభయందు దేవతలు నిరీక్షించుచున్నపుడే విలాసముచే అడుగులను పెట్టుచు మొదలు అస్పష్టమై తరువాత సిగ్గుతో బ్రహ్మయెదుటవచ్చి వివరించును. అట్లే యీ వాణియు ఈ బిడ్డ నోటియందు దేవతలే మొదలైన సజ్జనులు బిడ్డ ఎప్పుడు మాట్లాడునని నిరీక్షించుచున్నపుడే దేహమును ధరించినదనునట్లు అస్పష్టముగా వివరించినది. అనగా శిశువు వచ్చిరాని మాటలచే మాటలాడుటకు ప్రారంభించెను.

శ్లో. ప్రాగింఖణాం స్వయమథస్థితిమేష చక్రే
పశ్చాద్గతిం పరిచయేన కిలక్రమేణ।
విశ్వస్యచేష్టిత మహో యదనుగ్రహేణ
సర్వం తదస్య పవనస్య విడంబనం హి॥ 44

తా. ఈ శిశువు మొదలు సామాన్యపుబిడ్డలట్లు తప్పటడుగులను తరువాత నెవరి సహాయము లేకయే నిలుచుకొనెను. తరువాత మెల్లమెల్లగా నడుచుటకు నేర్చెను. ఏ జగత్ప్రాణుని అనుగ్రహముచే (అగునో) ఈ ప్రపంచపు చలనస్థితులు జరుగునో; శిశువైయున్నయట్టి ముఖ్యప్రాణదేవునకు ఇదంతయు నటనమే కదా!

శ్లో. పుచ్ఛాంతమచ్ఛమవలంబ్య కదాచిదేష
ప్రాతర్వ్రజాద్వ్రజత ఏవ నిజర్షభస్య।
ప్రాయాత్ప్రియస్య సహసా స్వజనైరదృష్టో
నానావనేషు చరతశ్చరతస్తృణాని॥ 45

తా. ఆ మధ్యగేహభట్టుయొక్క యింటియందు ఒక ఎద్దు ఉండెను. ఒకానొకదినపు ఉదయము దానిని మేయుటకు అడవికి వదలిరి. అది అట్లే అడవికి వెళ్ళుచుండునపుడు యీ చిన్నబిడ్డ

దాని తోకను పట్టుకొని తండ్రి మొదలైనవారు కనలకున్నపుడు అకస్మాత్తుగా తానును దానితో కూడ అడవికి వెళ్లెను.

శ్లో. ఉత్తుంగశృంగలసితస్య మహిష్ఠమూర్తేః
పాదావృతావనితలస్య సురంధ్రకస్య।
ఆశ్రిత్యతస్య కకుభేఽవయవైకదేశం
బాలో దివాకర ఇవోదయ పర్వతస్య॥ 46

తా. ఆ ఎద్దును ఎత్తయిన కొమ్ములుగలది, పెద్ద దేహముగలది; వెడల్పైన పాదములుగలదై పాదములచే నడచుచున్నదియు, బాగుగా నున్నదియునగు ఆ ఎద్దు తోకను పట్టుకొని పోవుచుండెను. అపుడతడు ఎత్తయిన శిఖరములుగలదియు, మిక్కిలి పెద్దదియు, మిట్టలచే భూమిని ఆవరించుకొనినదియు, మంచి గుహలు గలదియునగు ఉదయపర్వతమునందు ఉదయించుచున్న బాలసూర్యునట్లు విరాజిల్లుచుండెను.

శ్లో. లీలాంకరోతిను గృహాంతరగోను బాలః
కోపాంతరేను పతితః ప్రకృతిస్వతంత్రః।
ఇత్థం విచింత్యసముహుః స్వజనోవిమృగ్య
హంతానవేక్ష్యతనయం హృదితామవాప॥ 47

తా. తల్లిదండ్రులు, స్వేచ్ఛగా వర్తించు స్వభావముగల బాలకుడు ఇంటియందు ఆడుకొని తమాష చేయుచున్నాడో! లేక బావియందు పడెనో! అని మిక్కిలి ఆలోచించి వెదకి ఎచ్చటను కనుగొనక విచారపడిరి.

శ్లో. బాలస్య బాలపరిలంబన గోచరం త
ద్వ్యాశ్వస్యతాపి వచనం వనగోచరోక్తమ్।
యత్ప్రాయమైక్షితజనః శిశుమాప్రజంత
మేకాబ్దికం వృషభ బాల కృతావలంబమ్॥ 48

తా. వెదకి చూడిన తల్లిదండ్రులు సాయంకాలము ఎద్దు తోకను పట్టుకొనివచ్చుచున్న యొక సంవత్సరము వయస్సుగల తమ కుమారుని చూచిరి. అందుచే అడవియందు సంచరించు గొల్లవాడు తెల్లవారి బిడ్డడు ఎద్దుతోకను పట్టుకొని పోవుచుండుటను నేను చూచితినని చెప్పినమాటను నమ్మిరి.

శ్లో. చింతామణీంద్ర మివ చింతితదం దరిద్రో
విజ్ఞానమార్గ మివ విష్ణుపరం ముముక్షుః।
నష్టం చ నందన మితి స్వజనోఽస్య లబ్ధ్వా
నాథస్య తస్య త మనుగ్రహమేవ మేనే॥ 49

తా. ఈ బాలకుని తల్లిదండ్రులు తెల్లవారినుండి కనబడని యిష్టార్థములనొసగు విష్ణుస్వరూపుడైన పుత్రుని సాయంకాలము చూచిరి. అది మిక్కిలి బీదవానికి కోరినదానినిచ్చు చింతామణి యను రత్నము దొరకినట్లయినది. వారు ఈ కుమారుడు చిక్కియుండుట అది శ్రీ అనంతాసనస్వామి యనుగ్రహమే యని తెలిసికొనిరి.

శ్లో. లీలాపసానసమయే సహసా కదాచి
దార్త్యోఽమునాభ్యవహృతిం ప్రతిచోద్యమానః।
రోద్దైషనోఽస్తి ధనికోఽవృష విక్రయాతి
ప్రోవాచ నందనముఖేందు మవైక్ష్యమందం॥ 50

తా. ఒకానొకదినము ఈ బాలకుడు ఆడుకొనుట ముగిసిన వెంటనే తండ్రిదగ్గరకువచ్చి నాయనా! 'భోజనమునకు రా' అని పిలిచెను. అపుడు ఇదిగో చూడుము. మనకొరకు ఎద్దును తరువాత ద్రవ్యమునిమ్మని అమ్మిన ధనికుడు ఇచట కూర్చొనియున్నాడు. ఇతడు నాకు డబ్బునివ్వకున్న నీవు భోజనమునకు పోకూడదనుచున్నాడు. నేనును భోజనము చేయకూడదని హఠముతో నున్నాడు. అందువలననే నిపుడితనికి ధనమునీయక భోజనముచేయుటకు వీలులేదు.

నీవు భోజనము చేయుము అని కొడుకు ముఖమునుచూచి మెల్లగా చెప్పిరి.

శ్లో. లీలాకరేణ సకరేణ సుకోమలేన
బీజాంతరాణి కిలకాని చిదాహరత్స్మ।
స్మిత్వార్భకోఽవిమత నిష్క్రయదే యదాదా
దావత్త తాని ధనికో బహుమానపూర్వమ్॥ 51

తా. ఆ బాలకుడు వెంటనే ఆట్లాడుకొను మెత్తని చేతులచే ఈయవలసిన ద్రవ్యమునకు తగిన చింతగింజలను ఆ ధనికునకిచ్చెను. అతడు వాని నాదరముగా తీసుకొని నాకు రావలసినడబ్బు వచ్చెనని చెప్పి వెళ్లిపోయెను. అని జనులు మాట్లాడుకొనుచుండిరి.

శ్లో. లబ్ధం సుతాదితి వదన్ ద్విజపుంగవేన
కాలాంతరే నిజధనే ప్రతిదిత్సితేఽపి।
సాక్షాదమానవ నవాకృతితః స లేభే
బీజచ్ఛలేన పురుషార్థ మహో విశిష్టమ్॥ 52

తా. ఒకానొకప్పుడు మన్యగేహభట్టు ఎద్దునిచ్చినవానికి తామీయవలసిన ద్రవ్యమును ఒసగ వెళ్లిరి. అప్పుడతడు మీ కుమారునిచే నాకు డబ్బు ముట్టినదనెను. ఇట్లా ధనికుడు వాయుదేవుని క్రొత్త అవతారమైన వాసుదేవుడొసగిన చింతగింజలను తీసుకొను మూలముగా ముఖ్యపురుషార్థమైన మోక్షమునే పొందెను. అనగా వాసుదేవుడు ధనికునకు బీజమునిచ్చునట్లు కనబడినను అది మోక్షమును ఇచ్చినదే అయియున్నది.

శ్లో. వాసుదేవ మిహ వాసుదేవతా
సత్కలా మభిననంద తం జనః।
వాసుదేవ మితి వాసుదేవ స
న్నామకం వివిధలీల మర్భకమ్॥ 53

తా. ఇట్లీ భూమియందవతరించియున్న శ్రీ ముఖ్యప్రాణదేవుని స్వరూపుడగు వాసుదేవుడు నానావిధ బాలక్రీడలను చేయుచుండెను. సజ్జనులు అట్టి యీ బాలకుని విని, చూచి, వసుదేవుని కుమారుడైన శ్రీకృష్ణుని విని, చూచి, ఆనందపడినట్లు ఆనందపడిరి.

శ్లో. ఇతి విరహితమహ్యం విష్ణుదాసేఽపి గూఢే
సమజనిసుజనానాం చిత్తమానందపూర్ణమ్।
ఉదయతి మనమూలాలీన భానౌచ భానౌ
వనజన నయనాబ్జైర్నభ్యకేఽలం వికాసః॥ 64

ఇతి శ్రీమత్కవికులతిలక శ్రీ త్రివిక్రమ పండితాచార్యసుత నారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమధ్వవిజయే మహాకావ్యే ఆనందాంకే శ్రీ వాసుదేవ క్రీడాప్రపంచో నామ ద్వితీయః సర్గః।

తా. సూర్యుడు మేఘముల వెనుక ఉదయించినను తామర పూవులు బాగుగా వికసించును. జనుల కన్నులు వికాసమునొందును. ఇట్లే శ్రీ ముఖ్యప్రాణదేవుడు వాసుదేవుని రూపముచే అవతరించి గూఢముగా మనుష్యుకట్లు నటించుచున్నను వారి మాహాత్మ్యము అపారముగుటచే సజ్జనుల మనస్సు ఆనందముచే నిండెను.

రెండవసర్గపు తాత్పర్యములు ముగిసినది.

శ్రీ సుమధ్వ విజయము

తృతీయ సర్గః

శ్లో. అథకదాచన మందరనందన
స్మితముఖేందు దృశాం దయితోత్సుకామ్।
మహా(మ)తాం నిజబంధు ముదేముదా
ప్రయయతుః స్వజనైః సహదంపతీ॥ 1

తా. వాసుదేవుని సుందరమైన మందహాసముతోటి ముఖమును చూచుచున్న జనులు అట్టి సంతానమునొందిన తల్లిదండ్రులు ధన్యులని ఆ మధ్యగేహభట్టును, అతని భార్యను ప్రీతి చేయుచుండిరి. అట్టి దంపతులు ఒకనాడు ఒక దినము వారి బంధువుల పిలుపును మన్నించి సంతోషముతో తమ జనులతో ఉత్సవమునకై యింటినుండి వెళ్ళిరి.

శ్లో. స్వజనతాపగమాగమసంగమ
ప్రతిసభాజిత పూర్వకసంభ్రమే।
అవిదుషీజననీతి సబాలకః
కరణతోరణతో విరగాన్న్యధిః॥ 2

తా. ఆ యుత్సవమునందు వాసుదేవుడు తల్లియు బంధువుల దగ్గరకు పోవుటయు, వచ్చుటయు, చేరుటయు, సన్మానము మొదలైన వాని కలకలమునందు తాను వెళ్ళిపోవుటను తెలియజాలదని ఆలోచించెను. అందువలన అతడు కోలాహలమగుచుండ ఇంటి నుండి ఒక్కడే వెళ్ళిపోయెను.

శ్లో. క్షమయయాసని తాత నసాంప్రతం
స్వజనసంత్యజనం తవసాంప్రతమ్।

ఇతి విభుః పథి తై రుదితో(?)ఽజనా
స్స్మరమనాకుల ముత్తరమారచేత్ ॥ 3

తా. అపుడు బాటసారులు [illegible]! [illegible] ఇపుడు [illegible] నీవు [illegible] పోవుటకు [illegible] అని చెప్పిరి. వాసుదేవుడు వారికి నిర్భయమైన [illegible] చూచి ముందు కెళ్లెను.

శ్లో. త్వరితమేత్య [illegible] దేవతా
సదనమత్ర [illegible] రమాపతిమ్।
అపి తతః ప్రగతో లఘు [illegible]
[illegible] ॥ 4

తా. ఆ వాసుదేవుడు [illegible] దేవాలయమునకు [illegible] దేవాలయమునందున్న [illegible] నమస్కారము చేసెను.

శ్లో. [illegible] విదారణ [illegible]
[illegible]।
జనమనో[illegible]
[illegible] ప్రయయావసౌ ॥ 5

తా. ఆ వాసుదేవుడు [illegible] శ్రీనృసింహుని [illegible] చూచి [illegible] ముందు [illegible] జనుల [illegible] కన్నులను [illegible] ఉడిపికి వెళ్లెను.

శ్లో. మహదమేద [illegible]
హరినమస్కృతయః [illegible]

[illegible] రపి [illegible]
[illegible] ॥ 6

తా. అచట ఆ వాసుదేవుడు [illegible] నమస్కారము చేసెను. అపుడు [illegible] అచట [illegible] శ్రీకృష్ణ [illegible] ప్రణామము [illegible] ఆశ్చర్యముతో [illegible].

శ్లో. [illegible] సతతం [illegible]
[illegible]।
అపి [illegible] విశేషతః
[illegible] ॥ 7

తా. [illegible] వాసుదేవుడు [illegible] నమస్కారము [illegible] చేయవలెను [illegible] నమస్కారము చేసెను.

శ్లో. అనవలోక్య [illegible]
[illegible]।
[illegible]
పథి పథి ప్రగతో [illegible] ॥ 8

తా. ఆ [illegible] కొడుకును [illegible] చూచితిరా! అని ప్రశ్నించెను.

శ్లో. జన సదాగతి సూచితవర్త్మనా
ప్రతిపదం ప్రజతా పరయాత్వరా।
ద్విజమహో మధుపేన మనోహరం
స్మితమలాభి సుతానన వారిజమ్ ॥ 9

తా. ఆ మధ్యగేహాభట్టు బాటసారులు తెల్పిన దారినుండి మిక్కిలి తొందరగా పోవుచూ తన కుమారుని సుముఖమును చూచెను. అది తామరయొక్క సువాసనచే కూడిన గాలిచే సూచింపబడిన దారినుండి ఆత్యాశచేపోవుచున్న తుమ్మెద వికసించిన సుందరమైన తామరపూవును చూచినట్లైనది,

శ్లో. విరహఖేనత మోద్గ మనోన్ముఖం
న్యరుణదశ్రు పురానయయోర్వృశోః।
అశ్రతయోః ప్రమదా త్రితమప్యదః
ప్రతినిరుధ్య గిరం గురుర బ్రవీత్ ॥ 10

తా. ఆ మధ్యగేహాభట్టు పుత్రుని వియోగముచే మిక్కిలి దుఃఖపడి ఏడ్చుచూ! అమంగళపు భయముచే మొదట కన్నీళ్ళను నిలుపుకొనిరి. కొడుకును చూచినతరువాత కల్గిన ఆనందబాష్పములను అనే అమంగళపు భయముచే నిలుపుకొని ఇట్లనిరి. అనగా మొదలువారికి దుఃఖముచేతను తరువాత సంతోషముచేతను కన్నీళ్లను కార్చిరి.

శ్లో. అయి సుతేదముదాహర తత్వతో
నను సమాగతవానసి సాంప్రతమ్।
స్వజనతార హితస్యతుకోత్ర తే
సహచరోర్ధ్వని ష్నుతమేపథి ॥ 11

తా. బిడ్డా! నీవు ఇంతదూరము వచ్చియున్నావు. నీతో బంధువు లెవరూ రాలేదు. ఇంతదూరము వచ్చునపుడు నీకు దారియందు ఎవరూ సహాయముగా నుండిరి. నిజముగా చెప్పుము.

శ్లో. జనకవాచమిమామన ధారయన్
కలముదాహరదంబురుహేక్షణః।
స్వపదమాప్రజతో ప్రజతోప్యతో
నను సభా మమకానన గోవిభుః ॥ 12

తా. ప్రసన్నముఖముచే సుందరుడైన ఆ వాసుదేవుడు తండ్రి చెప్పిన ఈ మాటను వినెను. నాయనా నేను అడవియందున్న శ్రీ నారాయణుని గుడికి అచటినుండి తాళెకుడె గుడికి పోవునపుడు ఆ స్వామియే స్నేహితుడై యుండెననెను.

శ్లో. తదితరాయ తనాత్తు యదాగమం
కృతరతిః (నతిః) ఖలుతత్రహరిః సఖా।
అహమిహాపి మహేంద్ర దిగాలయం
ప్రణతవానుత యావదధీశ్వరమ్ ॥ 13

తా. నాయనా నేను అరణ్య దేవాలయమునందు హరికి నమస్కారముచేసి అచటినుండి తాళెకుడె దేవాలయమునకు వచ్చి అచటినుండి ఉడుపికి వచ్చితిని. ఇచట పూర్వదిక్కులోని గుడియందున్న హరికి నమస్కారము చేసితిని. ఇచ్చటివరకు నాకు ఆ అరణ్య దేవాలయపు హరియే స్నేహితుడై యుండెను.

శ్లో. అపితతోహ ముపేత్యసహోమునా
భగవతేత్ర సతే ప్రణతిం వ్యధామ్।
ఇతినిగద్య విభాతి శిశుఃస్మవి
స్మిత సభాజనచీర్ణ సభాజనః ॥ 14

1 తా. ఆ బాలకుడు నేను ఉడుపియందును పూర్వాలయపు హరితో పశ్చిమాలయమునకు వచ్చితిని. ఇచ్చటనున్న అనంతాసన దేవుని నమస్కరించితిననెను. అందుచే ఆ సభయందుగల జనులందరు

ఆశ్చర్యపడి అతనికి సన్మానము చేసిరి. ఈ రీతి ఆ అద్భుతుడైన బాలకుడు ప్రకాశించెను.

శ్లో. విరహితస్వజనం చరణప్రియం
వివిధ భూత భయంకరవర్త్మని।
అయి కృపాలయ పాలయ బాలకం
లఘు శుభస్య మమేత్యనమన్ద్విజః॥ 15

తా. అనంతపద్మనాభా! నీవు దయాళుడవు. నేను దౌర్భాగ్యుడను; నా బిడ్డ బాధువులనందరిని వదలి ఒక్కడే ఈ భయంకరమైన దారియందు సంచరింప అపేక్షగలవాడై యున్నాడు. ఇట్టి బిడ్డను కాపాడుము అని మధ్యగేహభట్టు అనంతాసనుని నమస్కరించెను.

శ్లో. తముపగృహ్య సుతం సుతపోనిధి
ర్గృహమసౌ గృహిణీ సహితోయయౌ।
ఉదయతీతి హి బాలదివాకరే
స్మితమభూత్సు జనానన వారిజమ్॥ 16

తా. తపోధనులైన మధ్యగేహభట్టులవారు ఆ కుమారుని పిలిచి భార్యతో తమ యింటికి మరలిరి. ఈ వాసుదేవుని సామర్థ్యము ఇట్లు ప్రకటితమగుచుండ సూర్యుడు ఉదయింప తామరపూవు వికసించునట్లు సజ్జనులముఖము వికాసమొందినది.

శ్లో. వరవిమాన గిరావపి చండికా
శిశుమహో జననీ తమలాలయత్।
అపరథా పరితుష్టమనాః కథం
చిరమిహైష వసేద్విసహాయకః॥ 17

తా. ఈ వాసుదేవునకు అడవియందుగల పాజకక్షేత్రమునందు సహాయకులెవరు లేకున్నను అచట విమానమను కొండయందు

వాసమైయున్న లక్ష్మీస్వరూపమైన దుర్గాదేవియు లాలించుచుండెను. అట్లు లేకున్నచో రక్షకుడైన అనంతాసనుడు అచట లేకుండుటచే నీ వాసుదేవుడు ఆ పాజకక్షేత్రమునందు చాలకాల మిట్లు సంతోషముచే వాసము చేసినవాడయ్యుండెడి?

శ్లో. సకల శబ్దమయీవ సరస్వతీ
సతత మానమతి స్వయమేవతమ్।
ద్విజవరూథ కదాచన మాతృకాః
కిలసుతం పరిపాయ యతిస్మతమ్॥ 18

తా. సరస్వతీదేవి సమస్త శబ్దములకును అభిమానదేవతయై యున్నది. ఆమె తానే ముఖ్యప్రాణదేవులవారి అవతారమైన ఆ వాసుదేవుని ఎప్పుడును నమస్కరించును. అట్టి వాసుదేవునకు అక్షరాభ్యాసము చేయించుట అనవసరమైనను తండ్రి మధ్యగేహభట్టులవారు ప్రపంచపు బిడ్డలందరికంటె అతనికి శుభముహూర్తమునందు అక్షరాభ్యాసము చేయించిరి.

శ్లో. లిపికులం సనుతాత గతేదినే
లిఖితమేవ పునర్లిఖితం కుతః।
ఇతి నిజప్రతిభా గుణభావితం
హరిపదస్య వచస్తమనందయత్॥ 19

తా. తండ్రి మధ్యగేహభట్టులవారు సామాన్యమైన బిడ్డలకు వ్రాయుటకు నేర్పించునట్లు వాసుదేవునకును వెనుకటిదినము వ్రాసి యిచ్చిన అక్షరములను నేర్పింప మరల వ్రాసియిచ్చిరి. దానిని చూచి వాసుదేవుడు తండ్రీ! నిన్న వ్రాసిన యక్షరములనే ఏల వ్రాసియున్నారు అని అడిగెను. ఇట్లు స్వాభావికబుద్ధిచే నిపుణుడైన కొడుకుమాటను విని తండ్రి ఆనందమునందెను.

శ్లో. ఉరసా ప్రతిభాంబుధిరిత్యలం
జన మనోవచన గ్రహపీడనాత్
నధవేతాదితితం విజనస్థలే
స్వతనయం సమశిక్షయదేషకః॥ 20

తా. ఈ మధ్యగేహభట్టులవారు తమ కొడుకునకు విద్యను నేర్పించునపుడు జనులతని ప్రతిభనుగని ఈ బాలుడెంత ప్రతిభగలవాడై యున్నాడు అని చెప్పినారు. అందుచే ఏమైనను దృష్టిదోషము వచ్చి కట్టబడినదని తెలిసి గుట్టుగా అతనికి విద్యను నేర్పిరి. అథవా నీవెల్లు జనులముందు ప్రతిభను ప్రకటించరాదని తెలిపిరి.

శ్లో. మహవతా స్వజనేన సమీరిత
స్వజననీ సహితేన కదాచన।
రుచిరవాచనయార్పిత వాక్ క్రియా
ప్రతియయే ప్రథుణాప్పృతవల్యపి॥ 21

తా. ఒకానొకదినము నేయంపల్లియను పల్లెయందు గల బంధువు ఇంటియందు ఒక యుత్సవము జరిగెను. అచటనున్న వాసుదేవుని తల్లియొక్క బంధువు రావలెనని వారిని కోరెను. అపుడు వాసుదేవుడు తల్లితో అచటికి వెళ్లెను. అంతలోనే ఆ వాసుదేవుడు అన్ని పుస్తకములను చదువుటయందు చతురుడైయుండెను. అందు వలన అతనిని అందరు గౌరవించుచుండిరి.

శ్లో. పరిషదా వితరాం పరివారితః
శివపదః కిల ధౌతపటోద్భవః।
ఇహాసకథాం కథయన్ దదృశే తతః
పృథువియా పృథుకాకృతినాఽమునా॥ 22

తా. ఆ నేయంపల్లియందు మడివాండ్ల వంశమునందు పుట్టిన శివుడను బ్రాహ్మణుడు పురాణకథను చెప్పుచుండెను. సభలోని

జనులందరు కుతూహలముతో గుంపులు గుంపులుగా ఆ బ్రాహ్మణుని చుట్టుకొనియుండిరి. చిక్కిలి బుద్ధిశాలియైన ఈ వాసుదేవుడు అతనిని చూచెను.

శ్లో. ఇదమువాచ విచార విచక్షణః
శుచివచః శనకైః స జనాంతరే।
అపరథా కథితం కథకత్వయా
ననుమతాన్మహతా మతిసస్మితమ్॥ 2

తా. ఆ వాసుదేవుడు శబ్దార్థములను విచారము చేయుటయందు చతురుడైయుండెను. అతడు జనులందరు వినుచున్నప్పుడే ఓ పౌరాణికులారా మీరు చెప్పియున్నది సరికాదు. ఇది వ్యాస, శుకాదుల సిద్ధాంతమునకు విరుద్ధమైనది అని స్పష్టముగా నవ్వుచు మెల్లగా చెప్పెను.

శ్లో. అగణయన్న శివం జనతాతదా
సవచనే వసుదేవ సుతాహ్వయే।
ముఖరమిచ్ఛతికో మృగధూర్తకం
ప్రకృత హుంకృత సింహశిశౌసతి॥ 24

తా. ఈ వాసుదేవుడు స్ఫుటముగా మాట్లాడుటకు ఆరంభించినవెంటనే అచ్చట వచ్చియున్న జనులందరు శివపౌరాణికుని పురాణమును వినుటను వదలి ఇతని మాటనే వినిరి, అది ఉచితమే. సింహపు పిల్లయు గర్జించుచుండ వెఱ్ఱిచున్న నక్క నిస్సారమైన కూతను ఎవరు విందురు.

శ్లో. అథకథం(థాం) కథయేతి తదాజనే
గదితమత్యుచితార్థ ముదాహరత్।
స సమలాల్యత విస్మయభిర్న్నరై
రపినుతై ర్ద్విజయాంకుర పూజితైః॥ 25

తా. జనులు ఓ బిడా! పౌరాణికులు చెప్పిన అర్థము సరి లేకున్నచో ఎట్లు అర్థమును చెప్పవలెను నీవే చెప్పుమనిరి. అప్పుడు వాసుదేవుడు జనులు మెచ్చునట్టి సరియైన అర్థమును చెప్పెను. అందు వలన జను లాశ్చర్యపడిరి. వారు ముఖ్యప్రాణదేవుని జయముయొక్క ఆరంభముచే సంతోషపడిన దేవతలు ఆ వాసుదేవుని సన్మానించిరి.

శ్లో. సజననీ సహితో జనకం గృహే
ప్రగతవాంస్త ముదంత మవేదయత్ ।
నిగద తాత శివః కథకః స కిం
వితథగీరథ వాహమతీరయన్ ॥ 26

తా. ఆ వాసుదేవుడు తరువాత తల్లితో ఇంటికి వెళ్లెను. అచట తండ్రినిగూర్చి నాయనా ఆ పౌరాణికుడు చెప్పినది తప్పో లేక నేను చెప్పినది తప్పో మీరే చెప్పుడని జరిగిన సమాచారము చెప్పెను.

శ్లో. ననుసుతా వితథం కథితంత్వయే
త్యమముదీర్యస విస్మయ మస్మరత్ ।
ప్రకృతితః కృతితాఖలు మేశితో
ర్మదధినాథ దయోదయ చేత్యసౌ ॥ 27

తా. మధ్యగేహాభట్టు, బిడ్డా! నీవు సరియైన అర్థమును చెప్పితివనిరి. మఱియు ఆశ్చర్యముచే నాబిడ్డ ఎవరి శిక్షణయు లేక యే బుద్ధిమంతుడై యున్నాడు. ఇది నా స్వామియైన శ్రీ అనంతాసన దేవుని దయచే కలిగినదని ఆ స్వామిని స్మరించుకొనెను.

శ్లో. కథయతాం ప్రథమే కథయత్యలం
స్వజనకే జనసంఘవృతే కథామ్ ।
సకలలోక మనోనయనోత్సవ
శ్చతురధీసకదాచిద వాచయత్ ॥ 28

తా. ఒకానొక సమయమునందు పౌరాణికశ్రేష్ఠులైన మధ్యగేహాభట్టు పురాణము చెప్పుచుండెను. వారిచుట్టు జనులు కూర్చుని యుండిరి. అపుడు జనులందరి కన్నులకు; మనస్సులకు ఆనందమును కలిగించు బుద్ధిశాలియైన వాసుదేవుడు ఇట్లనెను.

శ్లో. వివిధశాఖిపదార్థ నివేదనే
లికుచనామ్ని తదానుదితార్థకే ।
కిమితితాత తదర్థ మవర్ణయన్
కథయసీతి శనైరయ మబ్రవీత్ ॥ 29

తా. పురాణమును చెప్పుచున్న మధ్యగేహాభట్టు అన్ని చెట్లను బోధించు శబ్దములకు అర్థమును చెప్పి లికుచ అను శబ్దమునకు అర్థమును చెప్పకయే పై విషయమును చెప్పుటకు ప్రారంభించిరి. అప్పుడు వాసుదేవుడు తండ్రీ! లికుచ పదమునకు అర్థము చెప్పక ఏల పురాణము చెప్పుచున్నారు అని మెల్లగా అడిగెను.

శ్లో. అవదతీతి పితర్యపి చోదితే
ప్రతి బుభుత్సుషు తత్ర జనేష్వపి ।
అయముదీర్య తదర్థ మవాప్తవాన్
పరిషదోహ్యా సమాన సుమానసామ్ ॥ 30

తా. వాసుదేవుడు తండ్రికి చెప్పుడని తెలిపినను వారు చెప్ప లేదు. ఆ సభయందు చేరియున్న జనులు దాని అర్థమును తెలియుటకు ఉత్సుకులైరి. అప్పుడు వాసుదేవుడు లికుచమను పదముయొక్క సరియైన అర్థమును తానే చెప్పెను. అందువలన సభలోని వారందరు ఆనందముచే వాసుదేవుని పూజించిరి.

శ్లో. బహువిధైశ్చ అతైరితి చారుభిః
సకలలోక కుతూహల కారిణమ్ ।
ద్విజవరేణ వయస్యుచితే స్థితం
తముపనేతు మనేన దధేమనః ॥ 31

తా. జనులు ఓ బిడ్డా! పౌరాణికులు చెప్పిన అర్థము సరి లేకున్నచో ఎట్లు అర్థమును చెప్పవలెను నీవే చెప్పుమనిరి. అప్పుడు వాసుదేవుడు జనులు మెచ్చునట్టి సరియైన అర్థమును చెప్పెను. అందు వలన జను లాశ్చర్యపడిరి. వారు ముఖ్యప్రాణదేవుని జయముయొక్క ఆరంభముచే సంతోషపడిన దేవతలు ఆ వాసుదేవుని సన్మానించిరి.

శ్లో. సజననీ సహితో జనకం గృహే
ప్రగతవాంస్త ముదంత మవేదయత్ ।
నిగద తాత శివః కథకః స కిం
వితథగీరథ వాహమతీరయన్ ॥ 26

తా. ఆ వాసుదేవుడు తరువాత తల్లితో ఇంటికి వెళ్ళెను. అచట తండ్రినిగూర్చి నాయనా ఆ పౌరాణికుడు చెప్పినది తప్పో లేక నేను చెప్పినది తప్పో మీరే చెప్పుడని జరిగిన సమాచారము చెప్పెను.

శ్లో. ననుసుతా వితథం కథితంత్వయే
త్యముముదీర్యస విస్మయ మస్మరత్ ।
ప్రకృతితః కృతితాఖిలు మేశితో
ర్మదధినాథ దయోదయ చేత్యసౌ ॥ 27

తా. మధ్యగేహభట్టు, బిడ్డా! నీవు సరియైన అర్థమును చెప్పితివనిరి. మఱియు ఆశ్చర్యముచే నాబిడ్డ ఎవరి శిక్షణయు లేకయే బుద్ధిమంతుడై యున్నాడు. ఇది నా స్వామియైన శ్రీ అనంతాసన దేవుని దయచే కలిగినదని ఆ స్వామిని స్మరించుకొనెను.

శ్లో. కథయతాం ప్రథమే కథయత్యలం
స్వజనకే జనసంఘవృతే కథామ్ ।
సకలలోక మనోనయనోత్సవ
శ్చతురధీసకదాచిద వాచయత్ ॥ 28

తా. ఒకానొక సమయమునందు పౌరాణిక శ్రేష్ఠులైన మధ్య గేహభట్టు పురాణము చెప్పుచుండెను. ఆ సమయమున జనులు గూర్చొని యుండిరి. అప్పుడు జనులందరి కన్నులకు, మనస్సులకు ఆనందమును కలిగించు బుద్ధిశాలియైన వాసుదేవుడు ఇట్లనెను.

శ్లో. వివిధశాఖిపదార్థ నివేదనే
లికుచనామ్ని తదానుదితార్థకే ।
కిమితితాత తదర్థ మవర్ణయన్
కథయసీతి శనైరయ మబ్రవీత్ ॥ 29

తా. పురాణమును చెప్పుచున్న మధ్యగేహభట్టు అన్ని చెట్లను బోధించు శబ్దములకు అర్థమును చెప్పి లికుచ అను శబ్దము నకు అర్థమును చెప్పకయే పై విషయమును చెప్పుటకు ప్రారంభించిరి. అప్పుడు వాసుదేవుడు తండ్రీ! లికుచ పదమునకు అర్థము చెప్పక ఏల పురాణము చెప్పుచున్నారు అని మెల్లగా అడిగెను.

శ్లో. అవదతీతి పితర్యపి చోదితే
ప్రతి బుభుత్సుషు తత్ర జనేష్వపి ।
అయముదీర్య తదర్థ మవాప్తవాన్
పరిషదోహ్య సమాన సుమాననామ్ ॥ 30

తా. వాసుదేవుడు తండ్రికి చెప్పుడని తెలిపినను వారు చెప్ప లేదు. ఆ సభయందు చేరియున్న జనులు దాని అర్థమును తెలియ టకు ఉత్సుకులైరి. అప్పుడు వాసుదేవుడు లికుచమను పదముయొక్క సరియైన అర్థమును తానే చెప్పెను. అందువలన సభలోని వారందరు ఆనందముచే వాసుదేవుని పూజించిరి.

శ్లో. బహువిధైశ్చ అతైరితి చారుభిః
సకలలోక కుతూహల కారిణమ్ ।
ద్విజవరేణ వయస్యుచితే స్థితం
తముపనేతు మనేన దధేమనః ॥ 31

తా. ఇట్లు వాసుదేవుడు అనేక విధములైన మనోహర చరిత్రములచే సమస్త జనులకు ఆశ్చర్యమును కలిగించుచుండెను. మధ్యగేహభట్టు, గర్భమైన ఎనిమిదవ సంవత్సరపు వయస్సునందైనను, పుట్టిన ఎనిమిదవ సంవత్సరపు వయస్సునందైనను బ్రాహ్మణునకు ఉపనయనము చేయవలెనను శాస్త్రపుపద్ధతి ననుసరించి ఆ వాసుదేవునకు ఉపనయనము చేయగోరిరి.

శ్లో. సముచిత గ్రహయోగ గుణాన్వితం
సమ వధార్య ముహూర్తమదూషణమ్ ।
ప్రణయ బంధుర బాంధవ వానసా
ద్విజకులాకుల ముత్సవ మాతనోత్ ॥ 32

తా. తరువాత మధ్యగేహభట్టు ఉపనయనమునకు ముహూర్తమును పెట్టిరి. అది అష్టమశుద్ధి మొదలైన గుణములచే కూడి దోషము లేనిదై యుండెను. ఆ దినము వారి ప్రియమైన బంధువులు బ్రాహ్మణులు చేరిరి. అట్టి శుభముహూర్తమునందు వాసుదేవునకు సంతోషముతో ఉపనయన మహోత్సవమును నెరవేర్చిరి.

శ్లో. వివిధ వేదతయా విజిహీర్షవో
వదనరంగ పదేశ్య చిరాయ యాః ।
సురవర ప్రమదా అపి సప్రియా
అభిననందు రహో వియతో మహమ్ ॥ 33

తా. లక్ష్మి, భారతీ, వారుణీ, పార్వతీ మొదలైన వేదాభిమానులైన దేవతాస్త్రీలు అతని ముఖమను రంగస్థలమునందు నాట్యము చేయకోరియుండిరి. అందువలన ఉపనయనమైన ఆ వాసుదేవుని చూచి సంతోషపడి తమ భర్తలతోకూడి ఆకాశమునుండి చూచిరి.

శ్లో. విహిత సాధన సాధిత సత్క్రియో
జ్వలన ముజ్వల ధీ జ్వలయన్నయమ్ ।

ఉపనినాయ సుతం సమలం కృతం
కుశలినం కుశలీకృత శీర్షకమ్ ॥ 34

తా. శుద్ధ మనస్సుగల ఈ మధ్యగేహభట్టు ఆహుతులచే అగ్నిని మండునట్లుచేసిరి. వేదములందు చెప్పిన వస్తువులచే ఉపనయన హోమమును ముగించిరి. జ్వరము మొదలగు వ్యాధులు లేక క్షేమముగానున్న కొడుకునకు క్షౌరము చేయించి నగలచే అలంకారముచేసి ఉపనయన సంస్కారమును సాంగముగా నెరవేర్చిరి.

శ్లో. పరిచరాగ్ని గురో చరితవ్రతః
సుచరణః పఠసాధు సదాగమాన్ ।
ఇతి గురోస్త్రి జగద్గురు శిక్షణే
స్ఫుట మహసి సురైః కృత సాక్షిభిః ॥ 35

తా. మధ్యగేహభట్టు ఉపనయనమైన తరువాత వాసుదేవుని గూర్చి ఇట్లనిరి. నీవు ఆచారవంతుడుగ అగ్నికార్యమును చేయుచుండుము. బ్రహ్మచర్య నియమములను ఆచరించుము. వేదములను చదువుము అని ఉపదేశము చేసిరి. దీనిని చూచుచున్న సూర్యుడు మొదలైన సాక్షిదేవతలు త్రిలోక గురువైన ముఖ్యప్రాణదేవునకు ఇట్లు ఉపదేశముచేయుట చూచి నవ్విరి.

శ్లో. జిత కుమారగుణం సుకుమారకం
నిజకుమార మవేక్ష్య నిరంతరమ్ ।
సముచితా చరణే చతురం స్వతః
క్షితిసురో ముదమాయత శిక్షయన్ ॥ 36

తా. మధ్యగేహభట్టు ఉపనయనమైన వెంటనే సుబ్రహ్మణ్యునికంటె గుణశాలియైన కొడుకునకు శుద్ధిక్రమము, ఆచమనము, సంధ్యావందనము మొదలైనవానిని నేర్పించిరి. అయితే ఆ బాలుడు

తానే ఎల్లప్పుడు వానిని చేయుటయందు బుద్ధిశాలియై యుండెను. దీనిని చూచి తండ్రికి చాల సంతోషమయ్యెను.

శ్లో. సపట ఖండమకించన తత్క్వచి
త్స్వ విభవానుచితం చరణాదికమ్।
భువన భర్తురహో స్వనిగోహనం
సురసభాసు కుతూహల మాతనోత్॥ 37

తా. ఆ వాసుదేవుడు బీదబాలుని యట్లు గుడ్డలను గట్టుకొని సంచరించుచుండెను. అది మూడులోకములకు ప్రభువైన అతని వైభవమునకు యోగ్యము కాదు. ఇట్లతడు తన ఐశ్వర్యమును మరగు పఱచుటను చూచి దేవతలు సంతోషమునొందిరి. ఇది యెంత యాశ్చర్యము!

శ్లో. అవిరలై ర్గరలోష్మ భిరాకులీ-
కృత సమ స్తజనో విచచారయః।
క్వచిదముం నిజఘాంసుర శాంతిమా
నుపస సర్పస సర్పమయోసురః॥ 38

తా. సర్పాకారమును ధరించిన యొక దైత్యుడు తన విష జ్వాలచే జనులందరిని బెదరించుచు సంచరించుచుండెను. అతని విషము, మంత్రము, ఔషధము మొదలగువానిచే శాంతము కాలేకుండెను. ఆ దైత్యు డొకదినము ఈ వాసుదేవుని చంపుటకు వచ్చెను.

శ్లో. త్వరిత ముద్యత వి స్తృత మ స్తకః
ప్రతిదదంశ యదైన మవిక్షతమ్।
ప్రభుపదారుణ చారుతరాంగులీ-
విహృతి విష్టతనః ప్రతతామసః॥ 39

తా. సర్పాకారపు ఆ దైత్యుడు కోపముచే పడగవిప్పెను. వెంటనే యే విధమైన గాయములేని యీ వాసుదేవుని కరచెను.

అపుడు సమర్థుడైన వాసుదేవుడు తన కాలియొక్క అంగుష్ఠము చేతనే అనాయాసముగా దాని నడచెను. అందువలన వాడు ముక్తి నసూయపొందెను.

శ్లో. గరుడతుండమివ ప్రతిపన్నవా
న్ద్విజకుమారపదం స మహోరగః
సముచితం చరితం మహతామిదం
సుమనసో మనసే మపూజయన్॥ 40

తా. ఆ సర్పాకారపు దైత్యుడు గరుడుని నోటికిచిక్కి చచ్చునట్లు వాసుదేవుని కాలిత్రొక్కిడిచే చచ్చెను. అది పెద్దవారికి సాధ్యమైనదియు, సజ్జనుల కిష్టమైనదియునై యుండెను. దీనిని దేవతలు తమ మనస్సుచేతనే సంతోషముతో సన్మానించిరి.

శ్లో. గిరిశ గుర్వమరేంద్ర ముఖై శ్చయ
చ్చరణరేణు రధారి సురాధిపైః।
క్షితి సురాంఘ్ర్యభివందన పూర్వకం
సవిదధేధ్యయనం ఫలమానుషః॥ 41

తా. ముఖ్యప్రాణదేవుని అవతారమైన యీ వాసుదేవుని పాదములకు శంకర, బృహస్పతి, దేవేంద్ర మొదలైన దేవతలు నమస్కారము చేయుచుండిరి. ఇపుడు నిమిత్తమాత్రముచే మనుష్యుడైన ఆ వాసుదేవుడు మానవబాలునివలె బ్రాహ్మణులకు నమస్కారముచేసి వేదాధ్యయనము చేయుటకు ప్రారంభించెను.

శ్లో. కరతలే ఖలు కందుక వత్సదా
సకలయా కలయా సహవిద్యయా।
అరి ధరేణ సమం స్ఫురితం గురో
ర్మనసి తస్య విడంబయతోజనాన్॥ 42

తా. మానవుడు సకల వేదవిద్యలను సంగీతము మొదలైన కళలను స్వాధీనము చేసికొనుటకును, వానిచే ప్రతిపాద్యుడైన భగవంతుని తెలిసికొనుటకును అభ్యాసము చేయవలెను. అయినను సమస్త జగత్తుకు గురువైన యీ వాసుదేవుడు మొదలే వానిని అరచేతియందున్న బంతివలె పూర్తిగా తెలిసికొనియుండెను. అయినను సామాన్యజనులట్లు నటించుచు ఆ విద్యల నభ్యాసము చేయుచుండెను.

శ్లో. అనధి కైరధికైశ్చ వయస్యధో
బహుభిరధ్యయనో పరమాంతరే।
అనికటీ వటుభిః పటుభిర్గురోః
సవిజహార సుఖీ సుఖిభిః సమమ్॥ 43

తా. తరువాత సుఖమైన ఆ వాసుదేవుడు చదువు ముగియు సంతలోనే తనకు సమవయస్కులైనవారు, పెద్దవారు స్నేహితులు నైన అనేకులు బుద్ధిశాలురైన బాలకులతో గురువులున్న స్థలమునకు దూరమునందు ఆటలాడెను.

శ్లో. పదముదీర్య జవేన యయాసితం
దృత సఖేష్వ భవత్స పురస్సరః।
అయమయత్న తయేతిన విస్మయో
నను మనోజవ జిత్పవనో సకౌ॥ 44

తా. ఈ వాసుదేవుడు పరుగెత్తుటయందు స్పర్ధను ఏర్పఱచెను. దానియందు పరుగెత్తి తాకునట్టి యొక స్థలమును నిశ్చయించెను. స్పర్థకువచ్చిన స్నేహితులతో పరుగెత్తెను. వారందరికంటె ముందుగా నిర్దిష్టస్థలమును తాను తాకి గెలిచెను. మనస్సు వేగమును మీరిన వేగముగల వాయుదేవుని అవతారుడైన యీ వాసుదేవుని విషయమందిది ఆశ్చర్యముకాదు.

శ్లో. ప్లవనతేజసి హంతన కేవలం
విజితవాన్ సతదా సకలాన్ జనాన్।

ప్రసభ విదేశకరో హనుమత్తనౌ
సమజిగాయ సవాలి సుతాదికాన్॥ 45

తా. ఆ వాసుదేవుడు దాటునట్టి పోటీయందు సంతోషముతో అందరిని జయించి బలశాలియని యనిపించుకొనెను. పూర్వము రామావతారమునందు శ్రీరాముని యాజ్ఞననుసరించి సీతను వెదకి ఆమెకు ముద్రాంగరము నిచ్చుటకొరకు నూరు యోజనములు దూరముగల దక్షిణసముద్రమును దాటి లంకనుచేరి వాలి కుమారుడైన అంగదుడు మొదలైనవారిని గెలిచిన యితనికిది యాశ్చర్యము కాదు.

శ్లో. జలవిహార పరాజయిభిః స్పృథా
సఖి భిరీరిత వారి పరిశ్రితమ్।
వదన మాకుల లోచన మాదధే
స్మితమ ముష్యషి కంచన విభ్రమమ్॥ 46

తా. ఈ వాసుదేవుడు స్నేహితులతో జలక్రీడలాడి వారిని గెలిచెను. అపుడు వారు స్పర్థతో నితని ముఖమునకు దోసిళ్ళచే నీటిని చల్లిరి. అది యితని కన్నులకుపడి తొందరమైనను ముఖము అప్పుడును విలక్షణమైన కాంతిని ప్రసరించెను.

శ్లో. సశనకైర్బలినో యుగపద్గతాన్
ప్రవిహృతేషు సఖీన్నిరపాతయత్।
అశనకైర్యుగపత్ప్రకృతాహవాన్
సహసితో ద్విజసూను రయత్నవాన్॥ 47

తా. ఆ వాసుదేవుడు తమాషగా ఒక్కరొక్కరుగా జగడమాడుటకు వచ్చిన బలశాలురైన స్నేహితులను మెల్లగా నేలపై పడవేసెను. అనంతరము ఒక్కటిగా జగడమాడుటకు వచ్చిన ఆ స్నేహితులను అనాయాసముగా భూమిపై వెంటనే పడవేసెను.

తా. మానవుడు సకల వేదవిద్యలను సంగీతము మొదలైన కళలను స్వాధీనము చేసికొనుటకును, వానిచే ప్రతిపాద్యుడైన భగవంతుని తెలిసికొనుటకును అభ్యాసము చేయవలెను. అయినను సమస్త జగద్గురుడైన యీ వాసుదేవుడు మొదలే వానిని అరచేతియందున్న బంతివలె పూర్తిగా తెలిసికొనియుండెను. అయినను సామాన్యజనులట్లు నటించుచు ఆ విద్యల నభ్యాసము చేయుచుండెను.

శ్లో. అనధి కైరధికైశ్చ వయస్యధో
బహుభిరధ్యయనో పరమాంతరే।
అనికటీ వటుభిః పటుభిర్గురోః
సవిజహార సుఖీ సుఖిభిః సమమ్॥ 43

తా. తరువాత సుఖమైన ఆ వాసుదేవుడు చదువు ముగియునంతలోనే తనకు సమవయస్కులైనవారు, పెద్దవారు స్నేహితులైన అనేకులు బుద్ధిశాలురైన బాలకులతో గురువులున్న స్థలమునకు దూరమునందు ఆటలాడెను.

శ్లో. పదముదీర్య జవేన యయాసితం
దృత సఖేష్వ భవత్స పురస్సరః।
అయమయత్న తయేతిన విస్మయో
నను మనోజవ జిత్పవనో సకౌ॥ 44

తా. ఈ వాసుదేవుడు పరుగెత్తుటయందు స్పర్థను ఏర్పరిచెను. దానియందు పరుగెత్తి తాకునట్టి యొక స్థలమును నిశ్చయించెను. స్పర్థకువచ్చిన స్నేహితులతో పరుగెత్తెను. వారందరికంటె ముందుగా నిర్దిష్టస్థలమును తాను తాకి గెలిచెను. మనస్సు వేగమును మీరిన వేగముగల వాయుదేవుని అవతారుడైన యీ వాసుదేవుని విషయమందిది ఆశ్చర్యముకాదు.

శ్లో. ప్లవనతేజసి హంతన కేవలం
విజితవాన్ సతదా సకలాన్ జనాన్।

ప్రభు నిదేశకరో హనుమత్తనా
ననుజిగాయ సవాళి సుతాదికాన్॥ 45

తా. ఆ వాసుదేవుడు దాటునట్టి పోటీయందు సంతోషముతో అందరిని జయించి బలశాలియని యనిపించుకొనెను. పూర్వము రామావతారమునందు శ్రీరాముని యాజ్ఞననుసరించి సీతను వెదకి ఆమెకు ముద్దుటుంగరము నిచ్చుటకొరకు నూరు యోజనములు దూరముగల దక్షిణసముద్రమును దాటి లంకనుచేరి వాలి కుమారుడైన అంగదుడు మొదలైనవారిని గెలిచిన యితనికిది యాశ్చర్యము కాదు.

శ్లో. జలవిహార పరాజయిభిః స్పృథా
సఖి భిరీరిత వారి పరిశ్రితమ్।
వదన మాకుల లోచన మాదధే
స్మితమ ముష్యషి కంచన విభ్రమమ్॥ 46

తా. ఈ వాసుదేవుడు స్నేహితులతో జలక్రీడలాడి వారిని గెలిచెను. అపుడు వారు స్పర్థతో నితని ముఖమునకు దోసిళ్ళచే నీటిని చల్లిరి. అది యితని కన్నులకుపడి తొందరమైనను ముఖము అప్పుడును విలక్షణమైన కాంతిని ప్రసరించెను.

శ్లో. సశనకైర్బలినో యుగపద్గతాన్
ప్రవిహృతేషు సఖీన్నిరపాతయత్।
అశనకై ర్యుగపత్ప్రకృతాహవాన్
సహసితో ద్విజసూను రయత్నవాన్॥ 47

తా. ఆ వాసుదేవుడు తమాషగా ఒక్కరొక్కరుగా జగడమాడుటకు వచ్చిన బలశాలురైన స్నేహితులను మెల్లగా నేలపై పడవేసెను. అనంతరము ఒక్కటిగా జగడమాడుటకు వచ్చిన ఆ స్నేహితులను అనాయాసముగా భూమిపై వెంటనే పడవేసెను.

శ్లో. గ్రహణ నిగ్రహణే గ్రహణేదృఢే
గురుభరోద్ధరణాది విధౌ పటౌ।
ఇహ విభావుపచార ధియాన్నృణా
మృతమయం ననుభీమ ఇతీరితమ్॥ 48

తా. ఈ వాసుదేవుడు ఇంకొకరు పట్టుకొనినపుడు విడిపించుకొనుటయందును, మిక్కిలి భారమైన వస్తువును ఎత్తుటయందును, ఇంకొకరిని పట్టుకొనుటయందును, మిక్కిలి సమర్థుడై యుండెను. అందువలన నితడు ముఖ్యప్రాణదేవుని అవతారుడై యున్నాడని తెలియని జనులు ఇతనిని చూచి ఇతడు భీమునియట్లున్నాడని చెప్పిరి. ఈమాట బాలుడు సింహమట్లున్నాడను సాదృశ్యపుమాట యట్లు లాక్షణికమై యుండెను. అయినను పూర్వము భీముడుగానున్న ఇతని యందు అది సత్యమే అయినది.

శ్లో. విహరతీతి పఠత్యపి నస్ఫుటం
స్వగృహగామిని చాద్రుతమాయతి।
పరితుతోష నతత్ర జగద్గురౌ
సకిలపూగ వనాన్వయజోద్విజః॥ 49

తా. జగద్గురువైన ఆ వాసుదేవుడు తాను అన్నిటిని తెలిసినవాడగుటచే ఈ రీతినాడుచు బాగుగా వేదపాఠములను చదువుచుండలేదు. ఎల్లపుడు భోజనము మొదలైనవానికొఱకు ఇంటికి వెళ్ళుచుండెను. వెంటనే పాఠమును చదువుటకు వచ్చుచుండలేదు. దీనిని చూచి అతని మహిమ తెలియని యుపాధ్యాయులైన తోటంతిల్లాయ వంశపు బ్రాహ్మణులు అసమాధానమును పొందిరి.

శ్లో. అథకదాచనసోఽధ్య యనాంతరే
తమవదత్కుపితోఽన్య మనస్వినమ్।
పఠసినో శఠతే సఖిభిః సమం
కిమితి నిత్య ముదాసిత ధీరితి॥ 50

తా. తరువాత నొకదినము వాసుదేవుడు పాఠమును చదువుచున్నపుడు దానియందు మనసునుంచక వేరే దేనినో ఆలోచించుచుండెను. అపుడు ఉపాధ్యాయులకు కోపము వచ్చెను. వారు ఓ మూర్ఖుడా! నీవెల్లప్పుడు పాఠమునందు ఉదాసీనుడై యుండుదువు. నీ స్నేహితులట్లు నీవు ఎందుకు మనసుపెట్టి చదువుటలేదు? అని గద్దించిరి.

శ్లో॥ గుణనికా చరణాదిక గోచరా
న మమ హృద్ధయిలేత్యది తేఽమునా।
వద విశారద వాద య ఘేప్సితం
త్వము పరీత్యవద ద్ధరణీసురః॥ 51

తా. వాసుదేవుడు ఓ గురువులారా! వేదమంత్రమును నేర్పించునపుడు మొదట ఋక్కుయొక్క పాదభాగము, తరువాత అర్ధభాగము, తరువాత మొత్తమును నేర్పించి దానిని నేను ఆవృత్తి చేయుచున్నది నాకు సరిగా తోచలేదు. అందుచే నేను ఉదాసీనముగా నున్నాను అనెను. అపుడు గురువులు నీవు అన్నిటిని తెలిసిన విద్వాంసునట్లు మాట్లాడుచున్నావు. అట్లయినచో నేను నేర్పించుచున్న మంత్రముకంటె ముందర నీకిష్టమైన ఏదైన యొక మంత్రమును చెప్పుము. చూచెద మనిరి.

శ్లో. సకల లక్షణ శిక్షణ మూలభూః
శ్రుతి సమా మననం స్ఖలనోజ్ఝితమ్।
నఖలు కేవలమస్య గురోర్వ్యధా
త్సుమనసామపి తత్ర కుతూహలమ్॥ 52

తా. అపుడు వాసుదేవుడు సంప్రదాయమట్లు వేదోచ్చారణమును చేయు సకల లక్షణములచేకూడి కొంచెమైనను తప్పక వర్గ క్రమములచే తనకు గురువులు నేర్పించకుండినటువంటి మునుపటి వేదమంత్రములను చెప్పెను. అపుడు గురువులు ఆశ్చర్యము నొందిరి. అంతియేకాక దేవతలును ఆశ్చర్యమునుపడిరి.

శ్లో. ప్రియవయస్య శిరో గురువేదనా
మశమయత్స హజా మపిదుస్సహామ్।
సవిపినే విజనేముఖ వాయునా
శ్రవణ గోచరితేన కదాచన ॥ 53

తా. ఒకానొకదినము ఆ వాసుదేవుడు మిక్కిలి స్నేహితుడైన గురువుల కొడుకుతో అడవికి వెళ్ళియుండెను. అచట యితరులెవ్వరు లేరు. అపుడా స్నేహితుని పుట్టుకనుండి యుండిన తలనొప్పి మిక్కిలి పీడించెను. అతడు దానిని సహింపలేక బాధపడుచుండెను. వాసుదేవుడతని చెవిరంధ్రమందు నోటితో గాలినూది ఆ నొప్పిని పోగొట్టెను. ఆ స్నేహితుని యనేక పూర్వజన్మ విషయములనుకూడ తెలిపెను.

శ్లో. అధిగతోప నిషచ్చ సకృచ్ఛ్రుతా
ప్రకట భాగవతీతి సవిస్మయః।
అధిగతా ననుజాత్వపి నశ్రుతాః
ప్రతిభయా శ్రుతయః శతశోఽమునా ॥ 54

తా. ఈ వాసుదేవుడు తానొకసారి వినిన పరమాత్మను బోధించు నారాయణోపనిషత్తును తెలిసికొనెననుట ఆశ్చర్యము కాదు. ఇతడొకసారి వినిన నూరార్ల వేదమంత్రములను ప్రతిభాశక్తిచే తెలిసియుండెను. వినకుండిన దానిని కూడ తెలిసికొనియున్న యితడు వినినదానిని తెలిసికొనియుండుట ఆశ్చర్యముకాదు.

శ్లో. సాక్షాదథోపనిషదో విభురైతరేయ్యాః
పాఠచ్ఛలేన విజనేఽర్థ రసాన్ బ్రువాణః।
అధ్యాపకాయ వితతార విమోక్ష బీజం
గోవిందభక్తి ముచితాం గురుదక్షిణాంసః ॥ 55

తా. సమర్థుడైన వాసుదేవుడు గురువు దగ్గర ఇతరాదేవి కుమారుడైన మహిదాసుడను విష్ణువు కనిపెట్టిన ఐతరేయోపనిషత్తును పఠించుచుండెను. ఇట్లు పఠించుచు ఆ గురువులకు తాదియందు లేని మోక్షమునకు కారణమైన విష్ణుభక్తి స్వరూపమును తెలిపెను. అదే వారికి సమర్పింపవలసిన గురుదక్షిణయైనది.

శ్లో. అయిస్వామిన్ దుష్టాన్ దమయ దమయ వ్యక్తమచిరాత్
గుణాన్ గూఢాన్ విష్ణోః కథయ కథయ స్వాన్ ప్రమదయన్।
తదానందం తన్వన్నితి సుమనసాం స్తోఽనుసరతా
మనుజ్ఞా మాదత్త త్రిభువనగురు ర్బ్రాహ్మణగురోః ॥ 56

ఇతి శ్రీమత్కవికుల తిలక శ్రీమత్త్రివిక్రమ పండితాచార్య
సుతనారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమధ్వ
విజయే మహాకావ్యే ఆనందాంకే శ్రీవాసుదేవ
విద్యాభ్యాసో నామ తృతీయస్సర్గః.

తా. ఇట్లు వాసుదేవుని గురుకుల విద్యాభ్యాసము ముగిసెను. అపుడు దేవతలతనిని సమీపించి ఓ స్వామీ! నీవు జగత్తునందున్న దుర్జనులను శిక్షింపుము. నీ భక్తులైన సజ్జనులను సంతోషింపజేయుచు అద్వైతులు నిర్గుణుడని వాదించి మూసిపెట్టిన అతని ఆనందాదిగుణములను సప్రమాణముగా శీఘ్రముగా ప్రకటింపుము అని వేడుకొనిరి. ముల్లోకపు గురువైన ఆ వాసుదేవుడు ఆ దేవతల ప్రార్థనను మన్నించి వారి నానందపరచెను. ఆ విష్ణువు గుణముల ప్రచారకార్యమును నెరవేర్ప బ్రాహ్మణులైన యుపాధ్యాయులచే ఆజ్ఞనుపొంది యింటికి వెనుదిరిగెను.

శ్రీ సుమధ్వ విజయము

చతుర్థస్సర్గము

శ్లో. అథైషసల్లోక దయా సుధార్ద్రయా
సదాగమస్తేన నిరాసకామయా।
రమావరావాస భువా విశారదో
విశాల యాచింతయదాత్మనోధియా॥ 1

తా. వాసుదేవుఁడు గురుకులమునుండి ఇంటికివచ్చి శ్రీమన్నారాయణునందు నిలిచిన బుద్ధిగలవాఁడయ్యెను. వేదము మొదలగు వానికి విరుద్ధార్థములను కల్పించి జనులను వంచించిన శంకరుని అద్వైత మతమును ఖండించి సజ్జనులందు దయతో ఉపకారము చేయఁదలఁచి యిట్లు ఆలోచించెను.

శ్లో. అనన్యసంగాద్గుణ సంగితా హరే
ర్జనస్య మానం తు విశిష్ట చేష్టితమ్।
అసంగ మస్మాత్ప్రకటీక రోమ్యహం
నిజం భజన్ పారమహంస్య మాశ్రమమ్॥ 2

తా. మానవునకు దేవునికంటె వేరైన విషయములందు ఆసక్తి లేకుండినచో దేవుని గుణములందాసక్తి జనించును. ప్రపంచపు జనులు పెద్దల యాచరణముల ననుసరింతురు. (పెద్దలట్లు నడతురు) అందుచేత నేను సన్న్యాసమును స్వీకరింతును. అదియే విషయాశలను పోగొట్టుకొనుటకు సాధనమగును. ఆ కారణముచే నా స్వభావసిద్ధమైన విషయాశల అభావమును వ్యక్తముచేయుదును.

శ్లో. మమప్రభోః నాపరథా హి శోభతే
ద్విషత్సు విష్ణుంయద దండధారణమ్।

హరిస్స్వసా సన్వ్వచిరాదసద్భిదే
భవేదతో నాస్మిచ దండధారకః॥ 3

తా. నేను శిష్టద్వేషులను దండింప సమర్థుఁడను. ఇట్లున్నను అట్లు చేయకుండుట దండమును ధరించిన సన్న్యాసికి నాకు ఉచితము కాదు. అటువంటి దుష్టులను శిక్షింప శ్రీకృష్ణుని చెల్లెలైన దుర్గయు త్వరలోనే అవతరించును. ఈ కారణముచే నేను ఆ పనిని చేయుటకు పోలేను. శిక్షింపకుంట కర్తవ్యమైన సన్న్యాసమును స్వీకరింతును.

శ్లో. విచింతయన్నిత్థ మనంత చింతకః
సమస్త సన్న్యాస నిబద్ధ నిశ్చయః।
అసావనుజ్ఞార్థ మథాన మద్ధరిం
సమస్త సంవ్యాపిన మాత్మదాయగమ్॥ 4

తా. ఆ దేరీతి పరమాత్ముని ధ్యానమునందు ఆసక్తుఁడైన ఈ వాసుదేవుఁడు ఈ రీతి ఆలోచించుచు అన్నిటిని త్యాగముచేయ నిశ్చయించెను. అట్లే సన్న్యాసమునకు అనుజ్ఞబడయుటకు సర్వవ్యాపియైన తన యింటియందుగల విష్ణువును నమస్కరించెను.

శ్లో. నిజేజనే కిం నమసీతి పృచ్ఛతీ
బ్రువన్ స్వవస్తుప్రణతిం వ్యథామితి।
గురోఃకిలాన్వేషణవాన్ జగద్గురు
స్తదా జగామాఖిల లోకశిక్షకః॥ 5

తా. ఈరీతి వాసుదేవుఁడు ఇంటి పదార్థములందు అంతర్యామిగానున్న విష్ణువును నమస్కారముచేయుచుండ అతని అభిప్రాయము తెలియగని తండ్రి మొదలైన బంధువులు ఎందుకిట్లు నమస్కరించుచున్నావు? అని యడిగిరి. ఇతడు తాను విష్ణువుకు నమస్కారము చేయుచున్నానని తెలుపక నా పదార్థమునకు నమస్కారము చేయుచున్నాననెను. ఇట్లు జగత్తుకు గురువైన సమస్తజనులకు తన యాచ

రణముచే జ్ఞానమును కలిగించు ఆ వాసుదేవుడు సన్యాస స్వీకారము
నకు గురువులను వెదకుకొని వెళ్ళెను.

శ్లో. యతిర్యతాత్మా భువి కశ్చనాభవ
ద్విభూషణో భూరివిరక్తి భూషణః।
ననామ మాత్రా చ్ఛుచిమర్థతోఽపియం
జనోచ్యుతప్రేక్షముదాహరత్స్ఫుటమ్॥ 6

తా. అపుడు భూమియందు సన్యాసాశ్రమమునకు తగినట్లు జితేంద్రియులును మిక్కిలి వైరాగ్యశాలురునైన అచ్యుతప్రేక్షులను నొక సన్యాసు లుండిరి. వారు అచ్యుతప్రేక్షయను పేరుకు అనుగుణముగా శ్రీమన్నారాయణుని విషయకమైన తత్వజ్ఞానమును పొంది యుండిరి.

శ్లో. పురైష కృష్ణాకర సిద్ధ శుద్ధిమ
ద్వరాన్న భుక్త్యాకిల పాండవాలయే।
విశోధి తాత్మా మధుకృత్ప్ర వృత్తిమాన్
చచారకాంశ్చిత్ పరివత్సరాన్ముదా॥ 7

తా. పూర్వజన్మమునందు సన్యాసులైన యీ యచ్యుతప్రేక్షులు తేనెటీగ ఒక పూవునుండి మఱియొక పూవునందు తేనెను సంగ్రహించునట్లు భిక్షాటనము చేయుచుండిరి. వీరు ద్రౌపతి వంటచేయుటచే శుద్ధమైన అన్నమును భుజించుటచే పవిత్రమైన మనస్సుగలవారై పాండవుల యింటియందు కొన్ని సంవత్సరములకాలము సంచరించుచుండిరి.

శ్లో. అభూత్కుశాస్త్రాభ్యసనం న పావకం
క్రమాగతా ద్విప్రతిసారతో యతేః।
యథాకుశాస్త్రా ధ్యసనం మురద్విషః
పదాంబుజే వ్యాధవరస్య గర్హితమ్॥ 8

తా. ఈ అచ్యుతప్రేక్షులు మధ్వశాస్త్రమును చదివిన తరువాత తాము వెనుక చదివిన దుష్టమైన అద్వైతసిద్ధాంతముచే పశ్చాత్తాపము పొందిరి. వెనుక జరా యను బోయవాడు అందరు యాదవులు స్వర్గమునకు వెళ్ళు కాలమునందు రావిచెట్టుక్రింద కూర్చొనియున్న శ్రీకృష్ణుని పాదకమలములకు తెలియక పక్షియనుభ్రాంతిచే బాణము ప్రయోగించి తరువాత పశ్చాత్తాపము నొందెను. అందుచే వానికి పాపము కలుగలేదు. అట్లే ఈ యచ్యుతప్రేక్షులకు పాపము కలుగలేదు.

శ్లో. వినీత మామ్నాయ శిరో విశారదం
సదైవతత్వం ప్రబుభుత్సుమాదరాత్।
గురుర్విదిత్వోపగతాం నిజాంమృతిం
కదాచి దూచే తముపహ్వరే గిరిమ్॥ 9

తా. ఆ అచ్యుతప్రేక్షాచార్యుల గురువులు ఒకానొక దినము తమకు మరణము సమీపించుట తెలిసిరి. విధేయులూ, ఉపనిషత్తులందు కుశలురు, ఎల్లప్పుడు ప్రీతితో భగవత్తత్వమును తెలియ నాసించు శిష్యులైన అచ్యుతప్రేక్షులనుగూర్చి రహస్యముగా నిట్లనిరి.

శ్లో. అహం స్వయం బ్రహ్మ నకించి దస్తిమ
త్పరం విజృంభిత యదాస్ఫుటం చితిః।
ఇతీహ మాయా సమయోపపాదితం
నిరన్వయం సువ్రతమాస్మ విశ్వసీః॥ 10

తా. నియమానుష్ఠానపరుడవగు అచ్యుతప్రేక్షా! మాయావాదులు నేనే బ్రహ్మము (దేవుడు) అను జ్ఞానము పక్వమైనపుడు ప్రపంచమునందు నాకంటె వేరే యే వస్తువులేదని తెలియును, ఇదే అద్వైతసిద్ధాంతమని ప్రతిపాదింతురు. ఇట్లు ఆ మాయావాదులు సమర్థించు విషయము తగినదికాదు. అందువలన దానిని నమ్మవద్దు.

శ్లో. యదే తదాత్మైక్య ముపా స్తిచోదితం
నమేగురోరప్య పరోక్షతాంగతమ్।
పురాతనానామపి సౌమ్య కుత్రచి
త్తతో ముకుందం భజ సంవిదేముదా॥ 11

తా. ఓ అచ్యుతప్రేక్షా! మాయావాదులు జీవబ్రహ్మాభేదమును ఉపాసనము చేయువలెనని చెప్పినారు. ఇది మా గురువులకును, వారికంటె వెనుకటివారికిని ఎచ్చటను అనుభవముచే ప్రత్యక్షము కాలేదు. అందువలన నీవు దీనిని త్యజించి ముక్తినొసగు శ్రీ నారాయణుని తత్త్వజ్ఞానమునకై సేవించుము.

శ్లో. ఇతీద మాదిశ్య వచో వచస్వినీ
స్వకేగురౌలోక మథాన్యమీయుషి।
అసేవతా లోచ్యముహుర్గు రోర్గిరం
సరూప్య పీఠాలయ మిందిరావరమ్॥ 12

శ్లో. సుభ క్తినాతేన సభ క్తవత్సలో
నిషేవి తత స్తత్ర పరంబు భుచ్చునా।
భవిష్యతః శిశ్యవరాబ్ధి విద్ధిమా
మితి ప్రవిష్టః పురుషం తమభ్యధాత్॥ 13

తా. ఇట్లు ఆ అచ్యుతప్రేక్షులు గురువుల ఆజ్ఞచే పరమాత్మని తెలియుటకై ఆ వుడిపియందుగల అనంతాసనుని సేవించుచుండ ఆ అనంతాసనుడు ఒక మనుష్యునియందు ఆవేశించినవారై యిచ్చట నీకొకడు శిష్యుడగును. వానిచేతనే నీవు నన్ను తెలియుమనెను.

శ్లో. ప్రతీక్షమాణం తమనుగ్రహం ముదా
నిషేవమాణం పునరంబు జేక్షణం।
సతాంగురుః కారణ మానుషాకృతి
ర్యతిం ప్రశాంతం తముపాస సాదసః॥ 14

తా. ఆ అచ్యుతప్రేక్షులు భగవంతుని ఆ అనుగ్రహమును నిరీక్షించుచు సంతోషముతో మరియు అనంతాసనుని సేవించుచుండిరి. అప్పుడు ద్వైతమత సత్వమును ప్రచారము చేయుటకై వాసుదేవుని రూపముచే అవతరించిన సజ్జనుల గురువులైన వాయుదేవుడు, శాంతులైన ఆచార్యులకు శిష్యులగుటకు దగ్గరకు వెళ్ళిరి.

శ్లో. సుతం యతీంద్రానుచరం విరాగిణం
విశమ్య సన్యాస నిబద్ధమానసం।
సుపత్సతౌ రూప్యతలా లయస్థితం
నియోగతాం తౌపితరౌ సమీయతుః॥ 15

తా. అప్పుడు పుత్రునియందు మిక్కిలి ప్రీతిగల వాసుదేవుని తల్లితండ్రులు అతని కలవరముచే బాధపడినవారై తమ కుమారుడు అచ్యుతప్రేక్షుల శిష్యుడై వైరాగ్యశాలి అయినాడు. సన్యాసమును స్వీకరించుటయందు నిశ్చితమైన మనస్సుగలవాడై ఉడిపియందున్నాడు. అను విషయమును విని అతనికడకు వచ్చిరి.

శ్లో. వరాశ్రమ స్తే జరతోరనాథయో
ర్నజీవతోః శ్యాదయి నందనావయోః।
సయాచనం వాక్యముదీర్యతా విదం
పరీత్య పుత్రాయనతిం వితేనతుః॥ 16

తా. ఆ తల్లితండ్రులు, కుమారా మేము ముసలివారము, మమ్ములను కాపాడువారు నీకంటే వేరు ఎవ్వరులేరు. ఇట్టి మేము బ్రతికియుండగా నీవు సన్యాసమును స్వీకరించుట వుచితముకాదు అని వేడుకొనిరి. ఇట్లు పలికి వారు పుత్రుని మనస్సు మార్చుటకు అతనికి ప్రదక్షిణము చేసి నమస్కరించిరి.

శ్లో. నతిర్న్నశుశ్రూషజ నాయశశ్యతే
నతం భవద్భ్యాం స్ఫుటమత్ర సాంప్రతం।

అహో విధాత్రా స్వయమేవదాపితా
తదభ్యనుజ్ఞేజ గాద ప్రభుః ॥ 17

తా. ఉత్తములు సేవకులకు నమస్కారము చేయుట వుచితము కాదు. ఇప్పుడు మీరిద్దరు అందరి ఎదుట నాకు నమస్కారము చేసితిరి. ఇందువలన నేను మీకంటె శ్రేష్ఠుడైనట్లయినది. అట్లు అయినచో నేను సన్యాసి కావలసియున్నది. భగవంతుడు నాకు తానే మీచే సన్యాసమునకు అనుజ్ఞ యిచ్చియున్నాడు. ఆశ్చర్యము అని సమర్థుడైన వాసుదేవుడు పలికెను.

శ్లో. అనుత్తరజ్ఞః సతమర్థయన్ పున
ర్యతీంద్రమానమ్యగతః ప్రియాయుతః ।
గృహేవసన్ కల్పసమాన్ క్షణాన్నయన్
సుతా ననేందురనిశం తతోస్మరత్ ॥ 18

తా. అప్పుడు మధ్యగేహాభట్టు కుమారుని మాటకు సమాధాన మొసగ సమర్థులు కాకుండిరి. అందుచే వారు బిడ్డా! నీవు సన్యాసమును స్వీకరించవలదు. అని కుమారుని ప్రార్థించుచు అచ్యుత ప్రేక్షులకు నమస్కరించి భార్యతో తమయింటికి వెళ్ళిరి. అచ్చటవారు ఒక్కొక్క క్షణమును ఒక్కొక్క కల్పముగా భావించుచు ఎప్పుడును కుమారుని ముఖమును జ్ఞాపకము చేసుకొనుచుండిరి.

శ్లో. సచింతయన్ పుత్ర మనోరథం శుచా
పునశ్చ తీర్త్వోపగతో మహానదీం ।
వ్రతీశ్వరానువ్రత మాత్మ నందనం
త మైక్షత గ్రామవరీ మఠాంతరే ॥ 19

తా. ఇంటియందు ఆ మధ్యగేహాభట్టు పుత్రుని సన్యాసమును స్వీకరించుటకు యిష్టము పడుటను ఆలోచించుచు, దుఃఖపడుచుండిరి. వారు మరలి నేత్రావతీనదిని దాటి కారేపూరు గ్రామము

నందుగల కుత్యాడి అనుమఠమునందు అచ్యుతప్రేక్షులట్లే నియమమును ఆచరించుచున్న పుత్రుని చూచిరి.

శ్లో. సజాత కోపాకులితో ధరాసురో
మహాత్మనాం లంఘన భీరు రప్యలం ।
సుతస్య కౌపీనధృతం హి సాహస
ప్రతిశ్రమో మేదృఢయిత్య భాషత ॥ 20

తా. మధ్యగేహాభట్టు పెద్దవారిని మీరుటచే భయపడునట్టి స్వభావముగలవారు అయినప్పటికిని వారు కోపమును పొంది నా కుమారుడు సన్యాసిఅయి కౌపీనధారి అయినచో నేను నిశ్చయముగా వుపవాసము మొదలగు సాహసకార్యమును చేయగలననిరి.

శ్లో. క్షణేన కౌపీన ధరోనిజం పటం
విదార్య హేతాత కురుష్వ సాహసం ।
ఇతీము ముక్త్వావిభు రబ్రవీత్ పునః
శుభాయంతరాయం నఖవాంశ్చరేదితి ॥ 21

తా. సమర్థుడైన వాసుదేవుడు తండ్రియొక్క ప్రతిజ్ఞను విని వెంటనే తన వస్త్రమును చించి కౌపీనమును దాల్చెను. తండ్రీ, యిప్పుడు సాహసకార్యమును చేయుడు అని అనెను. మరల మీరు, నేను సన్యాసమును స్వీకరించు. శుభకార్యమునకు అడ్డగింపకుడు అని చెప్పెను.

శ్లో. నపుత్ర పిత్రోరవనం వినాశుభం
వదంతి సంతోనను తౌను తౌమృతా ।
నివర్తమానేన నహిపాలకో స్తినా
త్వయీతి వక్తారమముం సుతోబ్రవీత్ ॥ 22

తా. అప్పుడు మధ్యగేహాభట్టు, కుమారా, పుత్రునికి తల్లి తండ్రులను కాపాడుట వదలి వేరే శుభకార్యములేదు అని ధర్మ

శాస్త్రమును రచించిన మన్వాదులు చెప్పుదురు. అందువలన నిన్ను యీ సన్యాస స్వీకారము నిను శుభము కాదు. నీ సహోదరు లిద్దరు మృతులై యుండుటవలన నీవు సన్యాసి అయినచో మాకు వేరే రక్షకులు లేరని. అప్పుడు వాసుదేవుడు తండ్రినిగూర్చి యిట్లనెను.

శ్లో. యదా విరక్తిః పురుషః ప్రజాయతే
తదైవ సన్యాసవిధిః శ్రుతౌ శ్రుతః।
నసంగ హీనోపి పరివ్రజామివా
మహంతు శుశ్రూషు మకల్పయన్నితి॥ 23

తా. తండ్రీ మనుష్యునకు వైరాగ్యము కలిగిన వెంటనే అతడు సన్యాసమును స్వీకరించవలెనని వేదము తెల్పుచున్నది. అందుచే నేను యిప్పుడు విరక్తుడై యున్నను మీ సేవకొరకు సేవకుని నియమించక సన్యాసి కాలేను.

శ్లో. బహుశ్రుతత్వాయది తత్పసోబలా
నసాసవిత్రీ విరహం సహేతవత్।
ఇతిద్విజేనాభిహితే నమత్సతం
భవా ననుజ్ఞాం ప్రతదాద్వితి బ్రువన్॥ 24

తా. కుమారా నేను అనేక శాస్త్రములను విని యుండుటచే ఒక్కవేళ నీ సన్యాస స్వీకారముచే యేర్పడు విరహమును, శక్తితో సహింతును. అయితే నీ తల్లియు దానిని ఓర్వజాలదు అని మధ్యగేహ భట్టు చెప్పగా వాసుదేవుడు అట్లయినచో మీరు అనుజ్ఞనొసగుడు అని చెప్పుచు తండ్రికి నమస్కరించెను.

శ్లో. విచింత్య విద్యాన్స, నిరుత్తరీకృత
స్తథాప్స మాతాను వదేద్యదీచితం।
ఉదీర్యకృచ్ఛ్రా దుపగం తుందిరం
ప్రియాసకా నేతము దంతమబ్రవీత్॥ 25

తా. కుమారుడు సన్యాసమును [illegible] తండ్రికి ప్రత్యుత్తరము [illegible] ఆలోచించి నీ తల్లి ఒప్పినచో నీవు [illegible] మును స్వీకరించుము అని చెప్పె [illegible] కష్టముతో [illegible] కుమారునకు జరిగిన విషయము చెప్పె.

శ్లో. నిశాచరేరారివ లక్ష్మణప్రా
వృకోదరశ్చైవ సురేంద్రనందనః।
గదో భకర్తో రివకర్మకృత్ ప్రియః
సుభక్తిమాన్ విష్ణువిదో సహోదరః॥ 26

తా. శ్రీరామునకు లక్ష్మణుడు తమ్ముడై యుండెను. భీమునకు అర్జునుడు స్నేహముగల తమ్ముడై యుండెను. శ్రీకృష్ణునకు గదుడనువాడు సేవచేయు తమ్ముడై యుండెను. [illegible] వాసుదేవునకు మిక్కిలి భక్తిగలవాడును, స్నేహముగలవాడును, సేవకుడైన ఒక తమ్ముడు పుట్టెను.

శ్లో. కదాచిదాఖ్యాలయ బద్ధిరాలయం
వివేదయన్ పాలకమేవ మేతయోః।
దృఢస్య సన్యాస విషేద నిశ్చయం
భవానమత్యేదమ మాచమాతరం॥ 27

తా. ప్రళయకాలమునందును [illegible] వాసుదేవుడు ఒకానొక దినము తండ్రియున్న [illegible] అచ్చట తమ్ముని చూపి నేను సన్యాసమును స్వీకరించిన [illegible] మిమ్ములను కాపాడునని తల్లిదండ్రులతో చెప్పెను. [illegible] భర్త అభిప్రాయమట్లు తన సన్యాసమునకు అడ్డము చెప్పు [illegible] యుండిన తల్లిని గూర్చి యిట్లనెను.

శాస్త్రమును [illegible] మన్వాదులు చెప్పుదురు. అందువలన నిన్ను యీ సన్యాస స్వీకారము నీకు శుభము కాదు. నీ సహోదరు లిద్దరు మృతులై యుండుటవలన నీవు సన్యాసి అయినచో మాకు వేరే రక్షకులు లేరెవరు. అప్పుడు వాసుదేవుడు తండ్రినిగూర్చి యిట్లనెను.

శ్లో. యదా విరక్తః పురుషః ప్రజాయతే
తదైవ సన్యాసవిధిః శ్రుతౌ శ్రుతః ।
ననంగ హీనోపి పరివ్రజామివా
మహంతు శుశ్రూష మకల్పయన్నితి ॥ 23

తా. తండ్రీ మనుష్యునకు వైరాగ్యముకలిగిన వెంటనే అతడు సన్యాసమును స్వీకరించవలెనని వేదము తెల్పుచున్నది. అందుచే నేను యిప్పుడు విరక్తుడై యున్నను మీ సేవకొరకు సేవకుని నియమించక సన్యాసి కాలేను.

శ్లో. బహుశ్రుతత్వాయది తత్స హేబలా
ననాసవిత్రీ విరహం సతేతవత్ ।
ఇతిద్విజేనాభిహితే నమత్సతం
భవా ననుజ్ఞాం ప్రతదాద్వితి బ్రువన్ ॥ 24

తా. కుమారా నేను అనేక శాస్త్రములను విని యుండుటచే ఒక్కవేళ నీ సన్యాస స్వీకారముచే ఏర్పడు విరహమును, శక్తితో సహింతును. అయితే నీ తల్లియు దానిని ఓర్వజాలదు అని మధ్యగేహభట్టు చెప్పగా వాసుదేవుడు అట్లయినచో మీరు అనుజ్ఞనొసగుడు అని చెప్పుచు తండ్రికి నమస్కరించెను.

శ్లో. విచింత్య విద్యాన్స, నిరుత్తరీకృత
స్తథాత్సు మాతాను వదేద్యదీచితం ।
ఉదీర్యకృచ్ఛ్రా దుపగం తుందిరం
ప్రియానకా నేతము దంతమబ్రవీత్ ॥ 25

తా. కుమారుడు నమస్కారమును చేసిన వెంటనే విద్వాంసులైన తండ్రికి ప్రత్యుత్తరము యివ్వుటకు కాలేక, అప్పుడు వారు ఆలోచించి, నీ తల్లి ఒప్పినచో నీవు నీ యిష్టానుసారము సన్యాసమును స్వీకరించుము అని చెప్పి కుమారుని వదలియుండుటను కష్టముతో సహించుకొని యింటికి వెళ్ళిరి. అచ్చట భార్యదగ్గర తనకు, కుమారునకు జరిగిన వివాదము చెప్పిరి.

శ్లో. సితాచరీరారివ లక్ష్మణపురా
వృకోదరః శ్చైవ సురేంద్రనందనః ।
గదో భవర్వే రివకర్మకృత్ ప్రియః
సుభక్తిమాన్ విశ్వవిదో సుజోభవత్ ॥ 26

తా. శ్రీరామునకు లక్ష్మణుడు తమ్ముడై యుండెను. భీమసేనునకు అర్జునుడు స్నేహముగల తమ్ముడై యుండెను. శ్రీకృష్ణునకు గదుడనువాడు సేవచేయు తమ్ముడై యుండెను. అట్లే సర్వజ్ఞుడైన వాసుదేవునకు మిక్కిలి భక్తిగలవాడును, స్నేహముగలవాడును, సేవకుడైన ఒక తమ్ముడు పుట్టెను.

శ్లో. కదాచిదాప్యాలయ బుద్ధిరాలయం
నివేదయన్ పాలకమేన మేతయోః ।
దృఢస్వ సన్యాస నిషేద నిశ్చయాం
భవానుమత్యేదము మాచమాతరం ॥ 27

తా. ప్రళయకాలమునందును నాశనముకాని జ్ఞానముగల ఆ వాసుదేవుడు ఒకానొక దినము తండ్రియున్న తన యింటికి పోయెను. అచ్చట తమ్ముని చూపి నేను సన్యాసమును స్వీకరించిన తర్వాత వీడు మిమ్ములను కాపాడునని తల్లితండ్రులకు చెప్పెను. ఇట్లు చెప్పినను భర్త అభిప్రాయమట్లు తన సన్యాసమునకు అడ్డము చెప్ప నిశ్చయించి యుండిన తల్లిని గూర్చి యిట్లనెను.

శ్లో. సర్వాశ్రమాంతిం మమ సంపదస్మమా
కదాచిదవ్యంబ యదీచ్ఛ శిక్షితుం ।
యదన్యథా దేశమిమం పరిత్యజన్
నజాతు దృష్టేర్విషయో భవానివహా ॥ 28

తా. అమ్మా నీవు ఎప్పుడైనను నన్ను చూడగోరెదవో యిప్పుడు సన్యాసము స్వీకరించుటకు నాకు అనుజ్ఞయిమ్ము. అట్లు ఒప్పుకున్నచో నేను యీ దేశమును వదలి వెళ్లెదను. తర్వాత నీవు ఎప్పుడును నన్ను చూడజాలవు.

శ్లో. ఇతి బ్రువాణేతనయే కదాచిద
ప్యదర్శనం తస్యమ్మృతేరి ర్దశనం ।
విచింతవర్యా కులితాచి కీర్షితం
సుతస్య కృచ్ఛ్రాన్న్యరుణన్ నకాకుథా ॥ 29

తా. కుమారుడు యీ రీతి చెప్పగా తల్లియు, ఏమియూ చెప్పుటకు తోచక వ్యథపడెను. మంగళకార్యమునకు అనుకూలురాలైన ఆ తల్లి, పుత్రుని సన్యాసస్వీకారమునందు ఎప్పుడైనను చూడవచ్చును. సన్యాసమునకు ఒప్పుకొండినచో అతని దర్శనమే లేకపోవును. అది మరణమునకు సమానమైనది అని ఆలోచించి అతి కష్టముతో పుత్రుని సన్యాస స్వీకారమునకు ఒప్పుకొనెను.

శ్లో. అథోపగమ్యైపగురం జగత్ గురుః
ప్రసాద్యతం దేవ పరప్రసాదితః ।
సదా సమస్తాశ్రమభాక్ సురేశ్వరో
విశేషతః ఖల్వ భజద్వరాశ్రమం ॥ 30

తా. తర్వాత దేవతలచే దుర్మతములను ఖండించి సన్మతమును స్థాపింపమని ప్రార్థింపబడి ప్రపంచమునకు గురువైన వాయుదేవుని అవతారుడైన ఆ వాసుదేవుడు అచ్యుత ప్రేక్షాచార్యుల

దగ్గరకు వెళ్లెను. [illegible] తాను [illegible] దేవతలచే [illegible] స్వీకరించెను.

శ్లో. గురూణాం కలానాం సకలం సకాల వి
ద్యానసమార్ధణ విదాయ చేతసాం ।
సదా ప్రసన్నత్వ మహేః ప్రసన్న తమే
మహాః సమస్త స్వమనం సముద్యదాత్ ॥ 31

తా. [illegible] అనుట [illegible] వాసుదేవుడు [illegible] చేసెను. [illegible] అని చెప్పి అట్లే చేసెను.

శ్లో. అనంత మాత్రాంత ముదాహరంతియం [illegible]
త్రిమాత్రపూర్వం ప్రణవోద్భవం ఏదాః ।
తదాపద్ద్వాపి చతుర్ముఖాకృతిః
జపాధికారీ యతిరత్ర కాదికః ॥ 32

తా. జ్ఞానులు అకార ఉకార మకార రూపమైన ఓంకారము చేతనే అష్టాక్షర మంత్రార్థము వేదము నిర్ణయించి చెప్పగలదని చెప్పుదురు. దీనిని జపించుటకు ముఖ్యాధికారులు యతీశ్వరులై యుందురు. దానియందును వాసుదేవుడు మొదలు బ్రహ్మపదవికి వచ్చు వాయుదేవుల అవతారులగుటచే మిక్కిలి ముఖ్యాధికారి అయ్యెను.

శ్లో. గుణానురూపోన్నతి పూర్ణబోధయు
క్తమముష్యనామ ద్విజబృంద వందితః ।
ఉదాహరత్ భూరియశాహి కేవలం
సమంత్రవర్ణః సద మంత్రవర్ణకః । 33

తా. వాసుదేవుడు సర్వజ్ఞుడు అగుటచేత పూర్ణబోధ పూర్ణప్రజ్ఞ దశప్రమతి అను నామధేయములను పొందెను. ఈ పేరులను బ్రాహ్మణులచే పూజింపబడి మిక్కిలి కీర్తిగల వేదము దశప్రమతీంజన యంతా ... ... చే పొగడగలదు. అట్లే బ్రాహ్మణ పూజ్యులు కీర్తిశాలులు అయిన ప్రణవమంత్రమును ఉపదేశించిన అచ్యుతప్రేక్షులు యీ నూతన యతికి పూర్ణప్రజ్ఞులని పేరుపెట్టిరి.

శ్లో. నిరంగరాగం ముఖ రాగవర్జితం
విభూషణం విష్టపభూషణాయితం।
అముంధృతాషాఢ మవేక్షిషీజిరే
స్వభావశోభాను మువమేతిజం తదా॥ 34

తా. ఈ పూర్ణప్రజ్ఞలు గంధము మొదలైన లేపన ద్రవ్యములను పూసికొనుటలేదు. తాంబూలము మొదలైనవానిని నమిలి నోటిని ఎఱ్ఱగా చేసుకొనుటలేదు. నగలను ధరించుటలేదు. ఇట్లున్నను ప్రపంచమునకు అలంకారప్రాయులై యుండిరి. దండమును కట్టిన యిట్టి పూర్ణప్రజ్ఞులను చూచి జనులు వీరు స్వాభావికములైన కాంతి గలవారు యీ స్వాభావిక కాంతికి సాటిలేదని తెలిసిరి.

శ్లో. భుజంగ భూతేశ విహంగపాదిభిః
ప్రవందితః సావసర ప్రతీక్షకైః।
ననామసోయం గురుపూర్వకాన్ యతీ
నహోమహీయో మహతాం విడంబనమ్॥ 35

తా. ఈ పూర్ణప్రజ్ఞులను ఆదిశేషుడు, రుద్రుడు, గరుడుడు మొదలైన దేవతలు సమయము నిరీక్షించి నమస్కరించుచుండిరి; అటువంటి వీరు తమకంటె తక్కువవారైన అచ్యుతప్రేక్షులు మొదలైన యతులను నమస్కరించిరి. పెద్దవారు సామాన్యజనులు తెలియుటకై సామాన్యజనులట్లు నటించుట ఆశ్చర్యకరమైనది.

శ్లో. వరాశ్రమాచార విశేష శిక్షణం
విధిత్సురస్యా చరితం నిశామయన్।
విశేషశిక్షాం స్వయమాప్య ధీరధీ
ర్యతీశ్వరో విస్మయ మాయతాంతరమ్॥ 36

తా. ఉత్తమ శిష్యులు గలవారలచే స్థిరమనస్సుగల అచ్యుతప్రేక్షులు ఈ పూర్ణప్రజ్ఞులకు సన్యాసాశ్రమముయొక్క ఉత్తమాచారమును చెప్పించుటకు కోరిరి. అయితే వారు తామే చేయుచున్న తమకు తెలియని విశేషాచారములను చూచి. తామే ఉత్తమాచారములను వారిచే నేర్చుకొనినవారై మనస్సునందే ఆశ్చర్యముపడిరి.

శ్లో. సరోప్య పీఠాలయవాసినే యదా
ననామ నాథాయ మహామతిర్ముదా।
తదామునాగ్రాహి నరప్రవేశినా
భుజే భుజేనాశు భుజంగశాయినా॥ 37

తా. ఈ పూర్ణప్రజ్ఞులు ఆశ్రమమును స్వీకరించిన తరువాత ఉడుపియందుగల అనంతాసన స్వామికి సంతోషముతో నమస్కారము చేసిరి. అపుడు అత డొక మనుష్యునియందు ఆవేశించి తన చేతితో వారిచేతిని పట్టుకొనెను.

శ్లో. చిరాత్సు తత్వం ప్రబుభుత్సునాత్వయా
నిషేవణంమే యదకారి తత్ఫలం।
ఇమం (అముం) దదామీత్యభిధాయ సోఽమునా
తదాప్రణేయ ప్రదదే ఽచ్యుతాత్మనే॥ 38

తా. ఆ మనుష్యునందు ఆవేశించిన అనంతాసనస్వామియు పూర్ణప్రజ్ఞులను చేతితో పట్టుకొని అచ్యుతప్రేక్షులకడకు వచ్చెను. "అచ్యుతప్రేక్షులారా! మీరు బహుకాలమునుండి నా తత్వమును తెలియుటకై నన్ను సేవించియున్నారు. దానికి ఫలముగా ఈ పూర్ణ

ప్రజ్ఞలను మీకు నిచ్చెదను. వీరు మీకు అధ్యాత్మతత్వమును తెలుప గలరు.'' అని వారిని అచ్యుతప్రేక్షులకు అప్పగించెను.

శ్లో. అనుగ్రహం తం ప్రతిగృహ్య సాగ్రహం (సాదరం)
ముదాత్మ నాప్తాం కృతకృత్యతాం స్మరన్ ।
అభూదసం గోపి స తత్సు సంగవా
నసంగభూషా ననుసాధు సంగితా ॥ 39

తా. అచ్యుతప్రేక్షులు అన్నిటిని త్యజించిన సన్యాసులు. అయినను ఆ అనంతస్వామి అనుగ్రహరూపుడై యొసగిన పూర్ణప్రజ్ఞలను సంతోషముతో స్వీకరించి తాము ధన్యులని భావించిరి. ఆ పూర్ణప్రజ్ఞల సహవాసమును చేసిరి. విషయములను త్యజించినవారికిని సజ్జనుల సహవాసము అలంకారరూపమైన దే.

శ్లో. ఇయాసతి స్వ స్తటినీం ముహుర్ముహు
ర్నమత్యసు జ్ఞార్థిని భూరిచేతని ।
తమస్మరత్స్వామి నమేవ దూనధీ
ర్గురు ర్విష్య ద్విరహాగ్ని శంకయా ॥ 40

తా. పూర్ణప్రజ్ఞులు కాశియందుగల గంగయందు స్నానము చేయుటకు పోవ నపేక్షించిరి. అందులకు గురువులైన యచ్యుతప్రేక్షులను అనుమతి నొసగవలెనని చాలసారులు నమస్కరించి యడిగిరి. అయితే అచ్యుతప్రేక్షులు వారి వియోగ దుఃఖమును సహింపలేక వ్యథగొనినవారై ఆ అనంతాసనస్వామిని ధ్యానించిరి.

శ్లో. ఇత స్తృతీయే దివసే ద్యు నిమ్నగా
త్వదర్థ మాస్మాక తటాకమా వ్రజేత్ ।
అతోన యాయాః ఇతితం తదావద
త్ప్రవిశ్య కం చిత్కరుణాకరో హరిః ॥ 41

తా. అపుడు దయాళువైన అనంతాసనస్వామి ఒక మనుష్యుని యందు ఆవేశించెను. ఓ పూర్ణప్రజ్ఞ! గంగానదియు నీ కొరకు ఈ రోజునుండి మూడవదినమునకు మన కొలనికి రాగలదు; ఇందువలన నీవు కాశికిపోవలదు అని చెప్పెను.

శ్లో. తదాజ్ఞయోపాగత జాహ్నవీజలే
జనోఽత్ర సస్నౌ సహపూర్ణ బుద్ధినా ।
తతఃపరం ద్వాదశ వత్సరాంతరే
సదా వ్రజేత్సా తదనుగ్రహాంకినీ ॥ 42

తా. అచ్చటి జనులందరు ఆ అనంతాసనస్వామి యనుజ్ఞచే ఆ కొలనికివచ్చిన గంగాజలమునందు పూర్ణప్రజ్ఞులతో స్నానమాడిరి. అనంతరమాగంగయు పండ్రెండేండ్లకొకసారి ఆ పూర్ణప్రజ్ఞులకు అనంతపద్మనాభుడు చేసిన అనుగ్రహమును జ్ఞప్తికి తెచ్చుకొనునదై ఆ కొలనికి ఎప్పుడు వచ్చును.

శ్లో. గతే దినానాం దశకే సమాసకే
వరాశ్రమంప్రాప్య స పత్ర లంబనం ।
జిగాయజైత్రాన్ బహుతర్క కర్కశా
న వాసుదేవాహ్వాయ పండితాదికాన్ ॥ 43

తా. ఆ పూర్ణప్రజ్ఞాచార్యులు సన్యాసాశ్రమమును స్వీకరించి యొక నెలమీద పదిరోజులైనవి. అపుడు వారిని జయింప వాసుదేవ పండితుడే మొదలైన తర్కశాస్త్ర ప్రవీణులై అందరిని జయించిన పండితులు వాదమునకు వచ్చిరి. అపుడు ఆచార్యులు వారినందరిని వాదమునందు జయించి జయపత్రమును వ్రాయించుకొనిరి.

శ్లో. గురోః స శిష్యం చతురం చికీర్షతః
ప్రచోదనాచ్ఛ్రోతు మిహోపచక్రమే ।

అభీష్ట సిద్ధిశ్చలజాతి వారిధి
ర్నిరాదరేణాపి మహాత్మనామునా ॥ 44

తా. అచ్యుతప్రేక్షాచార్యులు తమ శిష్యులైన పూర్ణప్రజ్ఞులను బుద్ధిమంతులుగా చేయదలచిరి. ఆ గురువర్యులు వారు ఛలోత్తర జాత్యుత్తరములచే నిండి దోషపూర్ణమైన దియును బ్రహ్మలకు భేదము లేదని బోధించు అద్వైత గ్రంథమైన ఇష్టసిద్ధిని వినవలెనని ప్రేరేపించిరి. మహాత్ములైన పూర్ణప్రజ్ఞులు తమకు దానియందు ఆసక్తిలేకున్నను దానిని వినుటకు ప్రారంభించిరి.

శ్లో. తదాద్య పద్యస్థ మవద్యమండలమ్
యదావదత్ షోడశక ద్వయాత్మకం ।
ఉపర్యపాస్తం త దితి బ్రువత్యసా
గురౌ త మూర్చే ప్రణిగద్యతా మితి ॥ 45

తా. ఆ పూర్ణప్రజ్ఞులు ఆ ఇష్టసిద్ధియను గ్రంథపు మొదటి శ్లోకమునందే ముప్పది రెండు దోషములు గలవనిరి. గురువులా దోషములనెల్ల మునుపటి గ్రంథమందు పరిహరించినారని చెప్పిరి. అపుడు పూర్ణప్రజ్ఞులు అట్లున్న వానిని చెప్పుమనిరి.

శ్లో. భవత్ప్రవక్తృత్వ సమర్థతా నమే
స కోపమిత్థం వదతి వ్రతీశ్వరే ।
అపీహమాయాసమయే పటౌన్నృణాం
బభూవ తద్దూషణ సంశయాంకురః ॥ 46

తా. అపుడు అచ్యుతప్రేక్షులు జీవబ్రహ్మలకు భేదము లేదు. బ్రహ్మవేతనుట మాయచేత కల్పించబడెనను అద్వైత సిద్ధాంతమునందు తాము నిపుణులైనను ఉత్తరముచెప్ప సాధ్యముకాకుండుటచే నాకు, నీకును వివరణముచేసి చెప్పుటకు శక్తిలేదనిరి. అపుడు అక్కడ

చేరియున్న గురుశిష్యుల వివాదమును వినుచుండిన జనులకు అద్వైత సిద్ధాంతము సరికాదని దానియందు సందేహము కలిగెను.

శ్లో. బుధో విధానం శ్రవణం బుధేతరో
ధ్రువం విధత్తా ద్విషమముక్షురాత్మనః ।
యతిర్విశేషా దిత లోకబోధనా
త్ప్రవివక్తిమాయా సమయం స్మపూర్ణధీః ॥ 47

తా. ప్రవచనమును మోక్షమును గోరు విద్వాంసుడు సందేహము లేక జనులకు శాస్త్రమును వివరించి చెప్పవలెను. విద్వాంసుడు కాని వాడు మోక్షమును పొందుటకొఱకు తానే శాస్త్రమును వినవలెను. అన్నిటిని త్యజించిన సన్యాసి గృహస్థుని కంటె శ్రేష్ఠుడగుటచే వివరణమునుగాని వినుటగాని అవశ్యకముగా చేయవలెను. అందువలన యతీశ్వరులైన వీరు మాయావాద సిద్ధాంతమును వివరించుమని జనులు ఒకటిగాచేరి చెప్పగా పూర్ణప్రజ్ఞులు అట్లే ఆ సిద్ధాంతమును వివరించిరి.

శ్లో. అఖండితోపన్యసనం విసంశయం
స సంప్రదాయం ప్రవదో దృఢోత్తరం ।
సమాగమం చ్చోర్త్రితుమముష్యసాగ్రహా
జనాః శ్రుతరాఢ్యా శ్చతురా బుభూషవః ॥ 48

తా. శాస్త్రమును చదివిన జనులు, తాము పూర్ణప్రజ్ఞుల వ్యాఖ్యానమును విని బుద్ధిశాలురు కావలెనని కోరిరి. వారు ఆ ఆచార్యుల అటంకములేని వాగ్ధోరణిగల సంశయములేని స్థిరోత్తరము గల శాస్త్ర సంప్రదాయములను అనుసరించిన శాస్త్ర వివరణమును వినవాసక్తిచే నచటికి వచ్చిరి.

శ్లో. గురోరుపాంతే శ్రవణే రతైర్ద్విజైః
సపంచషై ర్భాగవతే కదాచన ।

బహుప్రకారే లిఖితేతు వాచితే
ప్రకారమేకం ప్రభు రభ్యధా ద్దృఢమ్ ॥ 49

తా. ఒకానొక దినము అచ్యుత ప్రేక్షాచార్యులు భాగవత పురాణములను చెప్పుచుండిరి. అపుడు పురాణమును వినుచున్న ఐదారుమంది బ్రాహ్మణులు వేరు వేరు విధముల వ్రాసిన భాగవత పాఠమును చదివిరి. అపుడు సమర్థులైన పూర్ణప్రజ్ఞులు వానియందొక పుస్తకపు పాఠము వేదవ్యాసులకు సమ్మతమై సరియైనదని నిశ్చయించి చెప్పిరి.

శ్లో. పరప్రకారేష్వపి సంభవత్సుతే
వినిర్ణయో ఽస్మిన్ కథ మిత్యుదీరితే।
ముకుంద బోధేన మహాహ్యదబ్రవీ
త్ప్రకారమేకం భగవత్కృతం స్ఫుటమ్ ॥ 50

తా. అపుడు అచ్యుతప్రేక్షులు ఇతర పాఠములు పొందుటచే నీకు ఈ పాఠమే సరియను నిర్ణయము ఎట్లని ప్రశ్నించిరి. పూర్ణప్రజ్ఞులు వేదవ్యాసులు చేసిన పాఠప్రకారమును యుక్తిసహితముగా ఉపపాదించి అదే సరియైన పాఠమనిరి.

శ్లో. నిగద్యతాం గద్య మిహైవ పంచమే
జగద్గురోర్వేత్థ కృతిస్థితిం యది।
ఇతిబ్రువాణే యతిసత్తమే స్వయం
తదుక్తమార్గేణ జగాద భూరిహృత్ ॥ 51

తా. అపుడు అచ్యుతప్రేక్ష యతివర్యులు నీవు వేదవ్యాసులు రచించియున్న భాగవతపు పాఠగ్రంథమును సరిగా తెలిసినవాడైనచో ఇదే భాగవతగ్రంథపు ఐదవస్కంధమునందు గల ఒక గద్యమును (ఛందస్సులేని వాక్యమును) చెప్పి దాని అర్థమును

వివరింపుము. చూతము. అని చెప్పిరి. పూర్ణప్రజ్ఞులు ఆమే వేదవ్యాసులు చెప్పిన రీతిగా ఆ గద్యమును అర్థసహితముగా చెప్పిరి.

శ్లో. అశేషశిష్యైశ్చ తదాజ్ఞయా తదా
పరీక్షణాయైక్షి సమస్త పుస్తకమ్।
స తత్రహంతైక తమేక్షితం (స్థితం) త్యజ
న్న తావదధ్యాయ నికాయ మభ్యధాత్ ॥ 52

తా. ఆ పూర్ణప్రజ్ఞులు గద్యమును చెప్పుచున్నపుడు గురువులు శిష్యులందరికిని అన్ని పుస్తకములను పరీక్షించుకొని చూచునట్లు చెప్పిరి. వారందరు అట్లే పుస్తకముల పాఠమును చూచుచుండిరి. అపుడు పూర్ణప్రజ్ఞులు ఏదో యొక పుస్తకపు పాఠక్రమము ననుసరించి అధ్యాయముల సమూహమును చెప్పిరి.

శ్లో. అత్రజన్మని న యత్పఠితంతే
జైత్రభాతి కథమిత్యమునోక్తే।
పూర్వజన్మను హి వేదపురీదం
సర్వమిత్యమిత బుద్ధిరువాచ ॥ 53

తా. విజయశీలియైన పూర్ణప్రజ్ఞుడా! నీవు పురాణాదులను ఈ జన్మమునందు చదువలేదు. అయినను నీకెట్లు వచ్చెను! అని గురువులడిగిరి. దానికి పూర్ణప్రజ్ఞులు నేను వీని నన్నిటిని వెనుకటి జన్మలయందు నేర్చుకొని యున్నాను అని సమాధానమొసగిరి.

శ్లో. ఇతి బహువిధ విశ్వార్చర్య చిత్రప్రవృత్తే
ర్జగతి వితతి మాపన్నూతనాప్యస్య కీర్తిః।
క్షపిత తత తమస్కా భాస్కరీవ ప్రభాలం
సుజన కుముద వృందా నందదా చంద్రికేవ ॥ 54

ఇతి శ్రీమత్కవికుల తిలక త్రివిక్రమ పండితార్యసుత నారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమధ్వవిజయే మహాకావ్యే ఆనందాంకే శ్రీ వాసుదేవ సన్న్యాసస్వీకారోనామ చతుర్థస్సర్గః

తా. సూర్యునికాంతి దట్టమైన చీకటిని నివారించి ప్రపంచమున వ్యాపించును. చంద్రుని వెన్నెల కలువపూవులను వికసింపజేసి జగత్తునంతయు వ్యాపించును. అట్లే జనులందరికి ఆశ్చర్యమును గలిగించు మనఃప్రవృత్తిగల యీ పూర్ణప్రజ్ఞుల కీర్తియు క్రొత్తదైనను సమస్తజనుల అజ్ఞానమును నివారించి సజ్జనులకానందమును గలిగించుచు ప్రపంచమునందు వ్యాపించెను. ఈ చంద్రసూర్యుల దృష్టాంతముచే పూర్ణప్రజ్ఞులు అనిష్టమును నివారించి ఇష్టమును చేకూర్చు మహాగురువులను విషయము వ్యక్తమగును.

నాల్గవ సర్గము సంపూర్ణము.

శ్రీ సుమధ్వ విజయము

పంచమస్సర్గము

శ్లో. వేదాంతవిద్యా నిజరాజ్యపాలనే
సంకల్ప్యమానో గురుణా గరీయసి।
అవక్ర చేతా అభిషిచ్యతే పురా
సవారిభిః వారిజపూరితై రథ॥ 1

తా. పూర్ణప్రజ్ఞాచార్యులు ఇట్లు భాగవతమును చెప్పిన తరువాత అచ్యుతప్రేక్షులు వారిని బ్రహ్మవిద్యయను రాజ్యమును పాలించుటకు నియమింపగోరిరి. ఆ కారణముచే పూర్ణప్రజ్ఞాచార్యులను వారు శంఖమునందు నింపిన నీటితో అభిషేకము చేసిరి.

శ్లో. ఆనందరూపస్య పరస్య పాత్రతీ
రానందసందాయి సుశాస్త్ర కృత్వయత్।
ఆనందతీర్థేతి పదం గురూదితం
బభూవ తస్యా త్యనురూప రూపకమ్॥ 2

తా. అనంతరమా పూర్ణప్రజ్ఞులకు గురువులైన అచ్యుతప్రేక్షులు ఆనందతీర్థులని పేరుపెట్టిరి. ఆ ఆనందతీర్థులు ఆనందస్వరూపుడైన పరమాత్మునియందు మంచి మనస్సుగలవారగుటచే ఆనందుడైన విష్ణువుచే శుద్ధులగుటచేతను, ఆనందమునొసగు శాస్త్రమును రచించువారగుటచేతను ఆనందతీర్థులని యీ పేరు వారికి మిక్కిలి ఉచితమాయెను.

శ్లో. కదాచిదత్రోప యయౌ యతిస్తథా
గోవింద బుద్ధేర్బహు శిష్యసంవృతః।

అముష్యశిష్యా అనుమాన శిక్షితా
స్తదా జిగీషణా గురుబుద్ధి ముద్ధతాః॥ 3

తా. ఒకానొకదినము అచ్యుతప్రేక్షాచార్యుల స్నేహితులైన ఒక యతివర్యులు తమ శిష్యులతో వారికడకు వచ్చిరి. అపుడు వారి తర్క-శాస్త్రమునందు పండితులైన ఉద్ధతశిష్యులు ఆనందతీర్థులను వాదమునందు జయింపగోరిరి.

శ్లో. భిదా సుసాధ్యే త్యనుమాన మస్త్రతైః
ప్రాయుజ్యతాను ప్రతిపక్ష భీషణమ్।
అఖండయద్వ్యక్త ముఖండ ధీరిదం
సపక్షదక్షః ఫణీనం విరాడివ॥ 4

తా. ఆ శిష్యులు జీవబ్రహ్మభేదమును సుఖముగా సాధింపవచ్చునని ఆ విషయమునందు 'జీవపరమాత్మా నాభిన్నా నియమ్యనియామకత్వాత్ రాజభృత్యవత్' అను అనుమానమును చెప్పిరి. (సిద్ధాంతమును) పక్షమును సాధించుటయందు కుశలురైన ఆ పూర్ణప్రజ్ఞులు ఆ అనుమానమును ప్రబలమైన రెక్కలుగల గరుడుడు సర్పమును ఖండించునట్లు స్పష్టముగా ఖండించిరి.

శ్లో. అథాపిమిథ్యా విమతం మతత్వతో
వివాదనిర్ముక్త వదిత్య వాదితైః।
అనేన సత్యం విమతం మతత్వతో
యథా ఘటాదీత్యను మాన్యగద్యత॥ 5

తా. ఆ శిష్యులు భేదమును సాధించుటకొఅకు చెప్పిన అనుమానమును ఖండించిన తరువాతను కొందరు సత్యమని కొందరు అసత్యమని యీ ఆకాశము మొదలైనవి భ్రాంతిచే వెండియని తెలిసికొనిన ముత్యపుచిప్పవలె ఎట్లు కనులకు కాన్పించునది అబద్ధమో అట్లు అబద్ధమను అనుమానమును ప్రయోగించిరి. తరువాత యీ

ఆనందతీర్థులు, కండ్ల కనులకు కనబడుచుండుటచే సత్యగానది; దాని నుండి మనము సిరు మొదలైనవానిని తీసికొని వచ్చెదము. అట్లే ఆకాశము మొదలైన వస్తువు సత్యమైనదని ప్రత్యనుమానమును చెప్పిరి.

శ్లో. హేతోరతివ్యాప్తి రవాదితైర్యదా
స కౌతుకై స్తూర మసావ విస్మయః।
నశు క్తి రూప్యాది మతం యదన్యథా
మతం తదిత్యాది వదణా జిగాయతాణా॥ 6

తా. ఆ శిష్యులు మొదలు విమతం మిథ్యాదృశ్యత్వాత్ శుక్తిరజతాదివత్ (ఆకాశాదులు కనులకు కన్పించుకారణమున భ్రాంతిచే ముత్తెపుచిప్పయందు కనపడు వెండియట్లు అబద్ధము) అని అనుమానమును చెప్పిరి దానికి పూర్ణప్రజ్ఞులు విమతం సత్యం దృశ్యత్వాత్ ఘటాదివత్ (ఆకాశాదులు కనులకు కనపడు కారణమున ఘటము మొదలైనవానియట్లు సత్యమైనవి) అని ప్రతి అనుమానమును చెప్పిరి. వెంటనే ఆ శిష్యులు పూర్ణప్రజ్ఞులు చెప్పిన అనుమానమునందుగల దృశ్యత్వాత్ అను హేతువు పక్షముకాని అబద్ధమైన ముత్యపుచిప్పయందు కనపడు వెండియందు గలదు (అతి వ్యాప్తమైనది) అని శీఘ్రముగా చెప్పిరి. దానికి పూర్ణప్రజ్ఞులు దృశ్యము కావలసినచో కనులకు వస్తువునకు సంబంధముండవలెను. మీరు చెప్పు శుక్తిరజతము అనునది భ్రాంతిచే ముత్తెపుచిప్పయందు కనపడు వెండికి మన కనులకు సంబంధము లేదు. ఆ కారణముచే దృశ్యము కాదు. అందువలన మీరు చెప్పు అతివ్యాప్తియు సరియైనదికాదని ఖండించి ఆ వాదులను గెలిచిరి.

శ్లో. తత్త్వేఽప్యతత్త్వే విమతేఽనుమాం వదం
స్తదప్రతిష్ఠాం ప్రతిపాదుకః స్వయం।
విజిత్య విశ్వాణా విదుషాం (షః) సభాస్వసౌ
జగామనామ్నా ప్యనుమాన తీర్థతామ్॥ 7

తా. శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు విద్వాంసుల సభయందు ఆ వాదులు చెప్పిన అనుమానము సరికాదని వాదించిరి. వివాదమునకు లోనయియున్న సర్వజ్ఞతార్థ విషయమునందును తామే స్వయముగా అనుమానమును చెప్పి ప్రత్యక్షప్రమాణపు బలముచేత అనుమానము ప్రమాణము కానేరదని స్థిరముగానించి వాదులను జయించిరి. అందుచే వారికి అనుమానతీర్థులను పేరు వచ్చినది.

శ్లో. సమస్తవాదీంద్ర గజ ప్రభంగద
 శ్చిరన్నవన్యాం ప్రతిపక్ష కాంక్షయా।
వేదద్విషాం యః ప్రథమః సమాయయౌ
 సవాది సింహోఽత్ర సబుద్ధి సాగరః ॥ 8

తా. ఇట్లే వాదిసింహుడను ప్రసిద్ధుడు తన శక్తులచే గలిచిన బుద్ధిసాగరుడను ఒక బౌద్ధ పండితోత్తముడుండెను. వాడు ప్రతివాదులను ఏనుగులను సింహమట్లు గెలుచుచు ప్రతివాదులను వెదకుచు భూమియందు సంచరించుచుండెను. అతడు వాదమునకై ఆ వాది సింహునితో అచ్యుతప్రేక్షాచార్యుల దగ్గరకు వచ్చెను.

శ్లో. తతోఽస్య దుర్గర్వవతో జిగీషయా
 నిశాతమాదత్త ముకుంద కీర్తితమ్।
స్వశిష్య హస్తేన మతాంత రేషధేః
 సుపక్షదక్షం సుఖతీర్థ మార్గణం ॥ 9

తా. అచ్యుతప్రేక్షాచార్యులు, అహంకారియైన బుద్ధిసాగరుని గెలువగోరిరి. దానికొఱకు ఇంకొక మతమునందుగల సిద్ధాంతమును స్థాపింప చతురులైన ఆనందతీర్థులను శిష్యులనుగా పిలిపించిరి. అది జయశీలుడైన భటుడు శత్రువును గెలువ అమ్ములపొదినుండి బాణమును తీసికొనునట్లయినది. అనగా శిష్యుడు అచ్యుతప్రేక్షాచార్యుల చేయియట్లును, మతాంతరము అమ్ముల పొదియట్లును, ఆనందతీర్థులు వాడియైన బాణమట్లును ఉండిరి.

శ్లో. చైత్రం ప్రజిజ్ఞాసు కుతూహలాకులం
 నృణాం కులం ప్రత్వరితం నిశామయన్।
అవ్యందతోఽపేత్య గురుం గరిష్ఠ ధీః
 సమాప్య పీఠాయ తనోత్తమ స్థితమ్॥ 10

తా. అపుడు యెవరు జయింతురని తెలియుటకు కుతూహలముచే వేగమే జనులు గుంపులు గుంపులుగా వచ్చుచుండిరి. మిక్కిలి మేధావులైన ఆ పూర్ణప్రజ్ఞాచార్యులు వారిని చూచుచు ఉడుపియందు గల శ్రేష్ఠమైన గృహమందు వాసమైయున్న అచ్యుతప్రేక్షాచార్యుల కడకువచ్చి వారికి నమస్కరించిరి.

శ్లో. సవాది సింహస్య గిరంగరీయసీ
 మఖండ యత్పండిత మండలాంతరే।
తీక్ష్ణేన వాక్యేన మితేన వేగినా
 గదాంశరేణేవ విశారదో ముహుః॥ 11

తా. ఆ పూర్ణప్రజ్ఞులు వాదులను జయించుటయందు కుశలురై యుండిరి. వారు వాదికి సహించరాని వేగమైన స్వల్పమైన మాటలచే బుద్ధిసాగరునితో వచ్చిన వాదిసింహుని యుక్తియుక్తముగా ప్రబలమైన మాటను పండితుల సమూహమందు అనేకపర్యాయములు ఖండించిరి. అది శూరుడైన భటుడు మితమైన వేగముగల బాణముచే శత్రువు గదను ఖండించినట్లయినది.

శ్లో. అసావసూయః ద్వినవప్రకారతో
 వ్యజీక్లృపత్కించి దథార్థ ముద్వృత్తైః।
జగద్విచేతుశ్చ జయే స సంశయ
 స్త్వావజ్ఞనోఽజాయత పూర్ణచేతసః॥ 12

తా. పూర్ణప్రజ్ఞులు వాదిసింహుని యుక్తిచే ఖండించుటచే వారియందు అసూయ పడెను. దానిచే ఏదోయొక విషయమును పదు

టీ. శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు విద్వాంసుల సభయందు ఆ వాదులు చెప్పిన అనుమానము సరికాదని వాదించిరి. వివాదమునకు లోనైయున్న సత్యపదార్థ విషయమునందును తామే స్వయముగా అనుమానమును చెప్పి ప్రత్యక్ష ప్రమాణపు బలముచేత అనుమానము ప్రమాణము కానటులు స్థిరముగావించి వాదులను జయించిరి. అందుచే వారికి అనుమానవిద్యయందు పేరు వచ్చినది.

శ్లో. సమస్తవాదీంద్ర గజప్రభంగద
స్ఫురన్నఖాగ్రం ప్రతిపక్షకాంక్షయా।
వేదద్విషాం యః ప్రథమః సమాయయౌ
సవాదిసింహోఽత్ర సబుద్ధిసాగరః॥ 8

టీ. ఇట్లు వాదిసింహులను జైకొని తన చురుకుదనముచే గెలిచిన బుద్ధిసాగరుడను ఒక శాస్త్రపండితోత్తముడుండెను. వాడు ప్రతివాదులను ఏనుగులను సింహమువలె గెలుచుచు ప్రతివాదులను వెదకుచు భూమియందు సంచరించుచుండెను. అతడు వాదమునకై ఆ వాదిసింహునితో అచ్యుతప్రేక్షాచార్యుల దగ్గరకు వచ్చెను.

శ్లో. తతోఽస్య దుర్గర్వవతో జిగీషయా
నిశాతమాదత్త ముకుందతీర్థ్యతమ్।
స్వశిష్యహస్తేన మతాంతరేషుదే
సుపక్షదక్షం సుఖతీర్థమార్గణం॥ 9

టీ. అచ్యుతప్రేక్షాచార్యులు, అహంకారియైన బుద్ధిసాగరుని గెలువగోరిరి. దానికొరకు ఇంకొక మతమునందుగల సిద్ధాంతమును స్థాపింప చతురులైన ఆనందతీర్థులను శిష్యునిమూలముగ పిలిపించిరి. అది జగమునైన భటుడు శత్రువును గెలువ అమ్ములపొదినుండి బాణమును తీసికొనునట్లయినది. అనగా శిష్యుడు అచ్యుతప్రేక్షాచార్యుల చేయియట్లును, మతాంతరము అమ్ముల పొదియట్లును, ఆనందతీర్థులు సూటియైన బాణమట్లును ఉండిరి.

శ్లో. చైత్రం ప్రజిజ్ఞాసు కుతూహలాకులం
నృణాం కులం ప్రత్వరితం సిషామయన్।
అవాదతోఽపేత్య గురుం గరిష్ఠధీః
సమాప్య పీఠాయ తపోత్తమస్థితమ్॥ 10

టీ. అపుడు ఎవరు జయింతురని తెలియుటకు కుతూహలముచే నేకమంది జనులు గుంపులు గుంపులుగా వచ్చుచుండిరి. మిక్కిలి మేధావులైన ఆ పూర్ణప్రజ్ఞాచార్యులు వారిని చూచుచు ఉపపీఠమునందుగల శ్రేష్ఠమైన గ్రామాదు ఆసనమైయున్న అచ్యుతప్రేక్షాచార్యుల కడకువచ్చి వారికి నమస్కరించిరి.

శ్లో. సవాదిసింహస్య గిరం గరీయసీ
మఖండ యుక్త్యంచిత మండలాంతరే।
తీక్ష్ణేన వాక్యేన మితేన వేగినా
గదాంకదేవ ఏకారతో మహః॥ 11

టీ. ఆ పూర్ణప్రజ్ఞులు వాదులను జయించుటయందు కుశలురై యుండిరి. వారు వాదికి సహించరాని వేగమైన స్వల్పమైన మాటలచే బుద్ధిసాగరునితో వచ్చిన వాదిసింహుని యుక్తియుక్తముగా ప్రబలమైన మాటను పండితుల సమూహమునందు అనేకపర్యాయములు ఖండించిరి. అది శూరుడైన భటుడు తీక్ష్ణమైన వేగముగల బాణముచే శత్రువు గదను ఖండించినట్లయినది.

శ్లో. అసావమాయా త్రివిధప్రకారతో
వ్యజీక్లృపత్కించిదథార్థముద్వైః।
జగద్విచేతుశ్చ జయే న సంశయ
స్తావజ్జనోఽజాయత పూర్ణచేతసః॥ 12

టీ. పూర్ణప్రజ్ఞులు వాదిసింహుని యుక్తిచే ఖండించుటచే వాడు అసూయ పడెను. దానిచే ఏకారముల విషయమును వదు

పదియిరి ప్రకారములచే వికల్పించెను. అపుడు అచటనున్న జనులు ఈ పూర్ణప్రజ్ఞులు ప్రపంచమును జయించునట్టివారైనను ఇపుడు ఈ వాదిసింహుని జయింతురో లేదో యని సందేహపడిరి.

శ్లో. వికల్పకోటీరథ ఖండయన్ ద్రుతం
తదేకకం స్మేరముఖో బృహన్మతిః ।
తమస్తతీర్వా ద్యుమణిర్విశుద్ధయా
గవాం తతో విష్ణుపదం సదా స్పదమ్ ॥ 13

తా. అచటనున్న జనులు ఈ పూర్ణప్రజ్ఞాచార్యులు వాదిసింహుని వికల్పములను ఖండింతురో, లేదో? అని సందేహపడిన తరువాత సజ్జనుల కాశ్రయమైన శ్రీ నారాయణుని పాదమును ఆశ్రయించిన బుద్ధిమంతులైన ఈ పూర్ణప్రజ్ఞాచార్యులు నవ్విరి. అనాయాసముగా ఆ వికల్పప్రకారములను వెంటనే విశుద్ధవాక్యములచే ఖండించి మిక్కిలి ప్రకాశించిరి. అది ఆకాశమును ఆశ్రయించిన సూర్యుడు తన నిర్మల కిరణములచే చీకటిని దూరము చేసినట్లయినది.

శ్లో. అగాధమాత్మ న్యతివేల ముద్ధతం
తిరస్కృతాశేష సరస్వతీ తతిం ।
కామం మహామానస కుంభసంభవో
నిరాచకారే త్యపి బుద్ధిసాగరమ్ ॥ 14

తా. పూర్ణప్రజ్ఞాచార్యులతో వాదముచేయు బుద్ధిసాగరుడు వచ్చెను. అతడు మిక్కిలి బుద్ధిమంతుడును మిక్కిలి అహంకారియు అయియుండి వాదుల మాటలను ఖండించియుండెను. వానిని ఈ పూర్ణప్రజ్ఞాచార్యులు వాదిసింహుని యట్లే అనాయాసముగా జయించి నిరహంకారిగా చేసిరి. అది అగస్త్యమహర్షి, లోతును, హద్దుమీఱి ప్రవహించినదియూ, నదులను కలిసియున్నదియునగు సముద్రమును త్రాగి నిరహంకారిగా చేసినట్లయినది.

శ్లో. శ్వఏవ వాదో స్త్వితి వాదినౌ ఖలౌ
వదో్యత్తరం ధాతి యదీర్యతామతి ।
మధ్వే బ్రువాణేఽమత తౌ జితౌ జనః
స నిశ్చికాయాథ నిశాపలాయనాత్ ॥ 15

తా. పూర్ణప్రజ్ఞాచార్యులు బుద్ధిసాగరుని వాదమునందు ఖండించినవెంటనే దుష్టులైన ఆ వాదిసింహ బుద్ధిసాగరులు రేపు వాదము జరుపమని అనిరి. అప్పుడు మధ్వాచార్యులు నీకు సమాధానము తెలిసినచో యిప్పుడే తెలుపమని అనిరి. అపుడు అచటనున్న జనులు వాదిసింహ బుద్ధిసాగరులు ఓడిపోయిరని తెలిసికొనిరి. తరువాత వారిద్దరు చెప్పక రాత్రియే పరుగెత్తిపోవుటచే ఓడిపోయినట్లు నిశ్చయించిరి.

శ్లో. బుద్ధ్యబ్ధినా వాది వరేణ చార్జితాం
జయశ్రియం భూ పరివర్తనా చిరాత్ ।
అహో ముహూర్తాదయ మప్రయత్నవా
నవాప్తవా నిత్యతి విస్మితం జనైః ॥ 16

తా. ఈ బుద్ధిసాగరుడు మఱియు వాదిసింహుడు చాలకాలము వఱకు భూమియందు సంచరించి అనేక విద్వాంసులను గెలిచి కీర్తి నార్జించియుండిరి. ఈ మధ్వాచార్యులు స్వల్పకాలమునందే అనాయాసముగా వారినిద్దఱిని గెలిచి యా జయలక్ష్మిని పొందుట ఆశ్చర్యమని జనులు మిక్కిలి విస్మయముపడిరి.

శ్లో. వ్యాఖ్యా కదా చిన్మణిమ ద్వినిర్మితం
భాష్యం జనై స్తర్క విశారదై ర్వృతః ।
ఉవాచవాచం పరిహాస హాసవా
సమ్మోదతీర్థః సురమోద దాయినీమ్ ॥ 1

నదిమతి వ్యక్తులచే నిరసింపఁబడెను. అపుడు అచటనున్న జనులు ఈ పూర్ణప్రజ్ఞులు ప్రపంచమును జయించుచున్నట్టివారై యను ఇపుడు ఈ వాదినిఁ బాగుగ జయింతురో లేదో యని సందేహపడిరి.

శ్లో. వికల్పకోటీరథ ఖండయన్ ద్రుతం
రేజేऽధికం స్మేరముఖో బృహన్మతిః।
తమ స్తతీర్వా ద్యుమణిర్విశుద్ధయా
గవాశ్రితో విష్ణుపదం సదా స్పదమ్॥ 13

తా. అచటనున్న జనులు ఈ పూర్ణప్రజ్ఞాచార్యులు వాదిసింహుని వికల్పములను ఖండింతురో, లేదో? అని సందేహపడిన తరువాత సజ్జనుల కాశ్రయుడైన శ్రీ నారాయణుని పాదమును ఆశ్రయించిన బుద్ధిమంతులైన ఈ పూర్ణప్రజ్ఞాచార్యులు నవ్విరి. అనాయాసముగా ఆ వికల్పప్రకారములను వెంటనే నిర్దుష్టవాక్యములచే ఖండించి మిక్కిలి ప్రకాశించిరి. అది ఆకాశమును ఆశ్రయించిన సూర్యుడు తన నిర్మల కిరణములచే చీకటిని దూరము చేసినట్లయినది.

శ్లో. అగాధమాత్మ న్యతివేల ముద్ధతం
తిరస్కృతాశేష సరస్వతీ తతిం।
కామం మహామానస కుంభసంభవో
ఽఘూచకారే త్యపి బుద్ధిసాగరమ్॥ 14

తా. పూర్ణప్రజ్ఞాచార్యులతో వాదముచేయ బుద్ధిసాగరుడు వచ్చెను. అతడు మిక్కిలి బుద్ధిమంతుడును మిక్కిలి అహంకారియు అయియుండి వాదుల మాటలను ఖండించియుండెను. వానిని ఈ పూర్ణప్రజ్ఞాచార్యులు వాదిసింహుని యట్లే అనాయాసముగా జయించి నిరహంకారిగా చేసిరి. అది అగస్త్యమహర్షి, లోతును, హద్దుమీరి విస్తరించినదియూ, నదులను కలిసియున్నదియునగు సముద్రమును త్రావి నిరహంకారిగా చేసినట్లయినది.

శ్లో. శ్వఏవ వాదో స్త్వితివాదినో ఖలా
వదోత్తరం భాతి యదీర్యతామితి।
మధ్వే బ్రువాణేऽమత తౌకితౌజనః
స నిశ్చికాయాథ నిశాపలాయనాత్॥ 15

తా. పూర్ణప్రజ్ఞాచార్యులు బుద్ధిసాగరుని వాదమునందు ఖండించిన వెంటనే దుష్టులైన ఆ వాదిసింహ బుద్ధిసాగరులు రేపు వాదము జరుపుదమని అనిరి. అప్పుడు మధ్వాచార్యులు మీరు సమాధానము తెలిసినచో యిప్పుడే తెలుపుమని అనిరి. అపుడు అచటనున్న జనులు వాదిసింహ బుద్ధిసాగరులు ఓడిపోయిరని తెలిసికొనిరి. తరువాత వారిద్దరు చెప్పక రాత్రియే పరుగెత్తిపోవుటచే ఓడిపోయినట్లు నిశ్చయించిరి.

శ్లో. బుద్ధ్యబ్ధినా వాది వరేణ చార్జితాం
జయశ్రియంభూ పరివర్తనా చిరాత్।
అహో ముహూర్తాదయ మప్రయత్నవా
నవాప్తవా నిత్యతి విస్మితం జనైః॥ 16

తా. ఈ బుద్ధిసాగరుడు మఱియు వాదిసింహుడు చాలకాలము వఱకు భూమియందు సంచరించి అనేక విద్వాంసులను గెలిచి కీర్తి నార్జించియుండిరి. ఈ మధ్వాచార్యులు స్వల్పకాలమునందే అనాయాసముగా వారినిద్దరిని గెలిచి యా జయలక్ష్మిని పొందుట ఆశ్చర్యమని జనులు మిక్కిలి విస్మయముపడిరి.

శ్లో. వ్యాఖ్యాక్షరదా చిన్మణిమ ద్వినిర్మితం
భాష్యం జనైస్తర్క విశారదైర్వృతః।
ఉవాచవాచం పరిహాస హాసవాన్
సమ్మోదతీర్థః సురమోద దాయినీమ్॥ 17

తా. ఒకానొకదినము శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు శంకరుని రూపముచే భూమియందవతరించిన మణిమంతుడను దైత్యుడు రచించిన బ్రహ్మసూత్రభాష్యమునకు అర్థమును చెప్పుచుండిరి. అపుడు వారితోగూడ తర్కశాస్త్ర పండితులుండిరి. ఆచార్యులు అపహాస్యపు నవ్వుచే దేవతలకునూ ఆనందమునిచ్చు మాటలనాడిరి.

శ్లో. సత్సూత్రభావే ప్రవిచారితే పృథ
గ్భాష్యాభిసంధౌ చ విశుద్ధ బుద్ధిభిః।
నిగృహ్య గూఢాగ్రహముగ్రమే తయో
ర్మనోఽన్వయోఽన్యోన్య మహో న దృశ్యతే॥ 18

తా. రాగ ద్వేషములేని నిర్మలమైన మనస్సుగల పండితులు పాపసాధనమైన పట్టుదలనువదలి బ్రహ్మసూత్రములను, శంకరాచార్యుల భాష్యమును పెట్టుకొని వాని అభిప్రాయముల పరస్పరపొందికను విమర్శనచేసి అపుడు ఒకటికొకటి సంబంధములేవని స్పష్టముగా తెలియగలరు. ఇట్టి భాష్యమును జనులు ఆదరించుట ఆశ్చర్యకరముగానున్నది.

శ్లో. ఇతి బ్రువాణే ప్రతిపాదయ త్యలం
భాష్యేఽత్ర దోషాన్ ప్రబలాన్ ముహుర్ముహుః।
తస్మింస్తువిస్మే రథియోపి యత్నతో
న స్థేయ సః పర్యహర న్నిమానమీ॥ 19

తా. ఇట్లు మధ్వాచార్యులు ఈ శంకరుల భాష్యము మిక్కిలి పెద్ద తప్పులుగలవని యుక్తిచే వివరించిరి. దీని వచటగల తర్కపండితులు ఆశ్చర్యముచే వినుచుండిరి. వారు ప్రబలమైన దోషములను పరిహరించుటకు యత్నించిరి. అయినను సాధ్యముకాలేదు.

శ్లో. నన్వస్య సూత్రస్య పరోఽర్థ ఉచ్యతాం
యద్భాష్యమాత్రం భవతా నిరస్యతే।

భవాదృశైర్యః కవిభిర్న దూష్యతే
కథం చ నేత్యో చురిమే వచస్వినః॥ 20

తా. ఓ మధ్వాచార్యులారా! మీరు శంకరుల భాష్యమును మాత్రము నిందించుచున్నారు. బ్రహ్మసూత్రము సరిగానున్నదని చెప్పుచున్నారు. అట్లయినచో మీరు మీవంటి విద్వాంసులు దూషింపరాని వేరే అర్థమును ఈ సూత్రమునకు చెప్పుడని ఆ వాచాలురైన పండితులు చెప్పిరి.

శ్లో. అక్లిష్ట శబ్దాన్వయమేష సంభవ
త్సూత్రార్థ ముచ్చైర్వచనం తదాదదే।
మానీకృతామ్నాయ యుత స్మృతిక్షణా
దేష్యత్కథా తాండవ సూత్రధారకమ్॥ 21

తా. ఈ మధ్వాచార్యులు ఈకాలమునందు గట్టిగా మాటలాడిరి. ఆ మాటలయందుగల శబ్దములు సరిగ అర్థమును ఒసగుచుండెను. అర్థము బ్రహ్మసూత్రముల అర్థమునకు అనుగుణమైయుండెను. ఆ మాటకు ప్రమాణముగా వేదము మఱియు స్మృతుల సంబంధముండెను. ముందువారు వ్రాయు భాష్యమునకు నాట్యముయొక్క పూర్వరంగముగా నుండెను. అనగా వారు భాష్యమును వ్రాయగలరని సూచించుచుండెను.

శ్లో. బుభుత్సయా మత్సర వర్జితాః జనాః
సమత్సరాన్వా విజిగీషయాగతాః।
శ్రుత ప్రవీణానతి తార్కికాన్మహా
22
ర్భంగ్యానయా భంగముపానినాయసః॥

తా. ఆ మధ్వాచార్యులదగ్గర కొందరు జనులు వచ్చిరి. వారిలో కొందరు శాస్త్రపారంగతులు. తర్కశాస్త్రమును బాగుగా తెలిసినవారు. మాత్సర్యము లేనివారు. పరతత్వమును తెలుసుకొనదలచినవారు. మఱికొందరు మాత్సర్యము కలిగినవారు; జయించవలె

నను అపేక్షగలవారు. ఆ మధ్వాచార్యులు వేదము, స్మృతి, యుక్తులచే కూడిన మాటలచే వారిని సమాధానము గావించిరి. జయించ నిచ్ఛగలవారిని ఓడించిరి.

శ్లో. కదాచిదేనం ప్రతిగమ్య సౌమ్యైః
సమధ్యగేహాఖ్యవరః ప్రసీదివాన్ ।
హేతోఃకుతశ్చిద్విమనీకృతోఽప్యహో
గుణార్ద్రియాఢ్యః సుజనః ప్రసీదతి ॥ 23

తా. మృదుస్వభావపు సాధుశ్రేష్ఠులైన ఆ మధ్యగేహభట్టులు ఒకానొకదినము శ్రీ మధ్వాచార్యులదగ్గరకు వచ్చిరి. వారు వెనుక ఏదో యొక కారణముచే కొడుకునందు వాత్సల్యము పొందియుండిరి. సజ్జనులు గుణములందు మిక్కిలి ఆశపడువారై ఆ గుణము గలవారియందు స్నేహము చేయుదురు. అట్లే సజ్జనులైన ఈ మధ్యగేహభట్టులు కొడుకునందు వాత్సల్యము పొందియుండిరి. గుణవంతులైన ఆ పుత్రునిచూచి సంతోషపడిరి.

శ్లో. తేజోమృతం నందనగాత్ర పాత్రగం
నేత్రాంజలిభ్యామపి బిభ్రదావ్యయమ్ ।
విద్యాసుధాం చాస్యవచో మహాఘటే
పూర్ణామపాత్ కర్ణపుటేన పండితః । 24

తా. విద్వాంసులైన మధ్యగేహభట్టులు పుత్రుని ఒకేవిధమై యున్న దేహపు అమృతమట్లు ఆకర్షించు తేజస్సును ప్రీతిగా చూచిరి. ప్రవచనమునందు నిండియున్న విద్యామృతమును చెవులతో ఆదరముతో వినిరి. అనగా ప్రవచనముచే వ్యక్తమగు విద్యయొక్క లోతును కనుగొనిరి.

శ్లో. లీలావివాదే గురుణా జగద్గురోః
ప్రసంగతస్తత్ర తదావృతే సతి ।

సూత్రార్థ విక్షేత్యుగురుభాష్య మంజసే 25
త్యాక్షేపపూర్వం గురురభ్యదాదిమమ్ ॥

తా. అచ్యుతప్రేక్షాచార్యులకు, మధ్వాచార్యులకు వెనుక తెలిపినట్లు సూత్రార్థవిషయమునందు పక్షపాతములేని వాదము జరుగుచుండెను. అపుడు భిన్నాభిప్రాయములు ఏర్పడినవి. అందుచే గురువులు కొంచెము కుపితులైరి. మీకు సూత్రార్థములు బాగుగా తెలిసియున్నచో వెంటనే భాష్యమును వ్రాయుడని కోపముతో శిష్యునకు చెప్పిరి.

శ్లో. విధానమాత్రం తదుపాదదే తదా
పయోయథాచ్ఛం పరమః సహంసరాట్ ।
తల్లీనమాక్షేప ముపైక్షతా ఫలమ్
వారీవ సంతోహి గుణాంశ తోషిణః ॥ 26

తా. ఉత్తమమైన హంస ముందు పాలలో నీటిని కలిపిపెట్టినచో నది సారమైన పాలనుమాత్రము త్రాగును. ప్రయోజనము లేని నీటిని వదలిపెట్టును. అట్లే పరమహంసులైన శ్రీ మధ్వాచార్యులు అపుడు గురువుల భాష్యమును శీఘ్రముగాచేయుమని సారమైన ఆజ్ఞను మాత్రము స్వీకరించిరి. సూత్రార్థము మీకు తెలిసియున్నచో అను ఆగ్రహపు నిరర్థకమైన మాటను మనస్సుకు తీసికొని కోపపడలేదు. ఇట్లు సజ్జనులు గుణభాగముచేతనే సంతోషము పొందెదరు.

శ్లో. వైరాగ్య వైయాత్య సువాక్త్వ పూర్వకైః
యుక్తోగుణైః పారమహంస్య భూషణైః ।
జ్యేష్ఠో యతిర్లికుచాన్వయోద్భవ
స్తం భూరిభక్తిః సకదాచిదబ్రవీత్ ॥ 27

తా. లికుచకుల వంశమునందు ఒక పెద్ద సన్యాసులుండిరి. వారియందు సన్యాసులందుండవలసిన వైరాగ్యము, ఇంద్రియజయము, వాగ్మిత్వగుణము లుండెను. వారు విష్ణువుకు మిక్కిలి భక్తులై యుండిరి. వారు ఒకానొకదినము శ్రీ మధ్వాచార్యులనుగూర్చి ఇట్లనిరి.

శ్లో. విరోధి వేదాంత కృతాంత సంపదాం
భాష్యాదికం చేదిదమస్తు కాక్షతిః ।
అస్మభ్యమా చక్ష్వ విచక్షణోచితం
భావంతు సూత్రోపనిష ద్వివక్షితమ్ ॥ 28

తా. శంకరాచార్యులు బ్రహ్మసూత్రములకు భాష్యము మొదలైనవానిని రచించియున్నారు. అవి వేదశాస్త్రములకు విరుద్ధముగా నుండవచ్చును. అందువలన మనకేమి హానిలేదు. మీరు కుశలురై యున్నారు. బ్రహ్మసూత్రము మఱియు ఉపనిషత్తుల సరియైన అర్థమును వివరించి చెప్పుడు.

శ్లో. ఇత్యస్వవాచా శరదేవ భాసితా
యదాభిలాశాః శుభపూర్ణయా జభౌ ।
ప్రమోద తీర్థానన చంద్రచంద్రికా
వ్యాఖ్యాభిధా విష్ణు పదప్రకాశినీ ॥ 29

తా. మంగళకరమైన పూర్ణిమగల శరత్కాలము సమస్త దిక్కులను వెన్నెలచే ప్రకాశింపజేయును. ఆ రీతి పుణ్యాకరమైన యీ లికుచవంశపు యతిశ్రేష్ఠుల మాటలచే సమస్త సజ్జనులు బ్రహ్మసూత్రమును తెలిసికొనవలెనని యిష్టపడినట్లు వ్యక్తమైనది. అపుడు వెన్నెల ఆకాశమును ప్రకాశింపజేయునట్లు శ్రీ పూర్ణప్రజ్ఞులు శ్రీ విష్ణువుయొక్క స్వరూపమును తెలుపు బ్రహ్మసూత్రార్థమును వివరించి సజ్జనులను సంతోషింపజేసిరి.

శ్లో. జేష్యన్కదా చిత్కిల కాలపాలితాం
దిశం ప్రయాతో ఒచ్యుత బుద్ధినాసహ ।
సమగ్ర ధీర్మండిత విష్ణుమంగళం
విష్ణుం జగన్మంగళ మాననామ సః ॥ 30

తా. ఆపూర్ణప్రజ్ఞులు ఒకానొకదినము దక్షిణదేశ విద్వాంసులను జయింపగోరిరి. అట్లే వారు అచ్యుతప్రేక్షాచార్యులతో దక్షిణ దిక్కునకు వెళ్ళిరి. అచట విష్ణుమంగళమును పల్లెకువెళ్ళి యచటగల జగన్మంగళకరుడైన విష్ణువునకు నమస్కరించిరి.

శ్లో. భిక్షాప్రదాత్రాత్ర పరీక్షితుం ముహూ
ర్దత్తే ప్రభుక్తే కదళీఫలోచ్చయే ।
అనేన నిర్యత్న మవార్య విస్మయ
స్తమార్య వర్యం విజనేవ దద్గురుః ॥ 31

తా. ఈ విష్ణుమంగళ గ్రామమునందు ఒక గృహస్థుడు ఆచార్యులకు అన్నము పెట్టెరి. వారి భోజనము ముగిసినతరువాత పరీక్షచేయ రాసులురాసులైన అరటిపండ్లను ఒసగిరి. వానిని వారు అనాయాసముగా తినిరి. అందువలన అచ్యుతప్రేక్షాచార్యులు మిక్కిలి ఆశ్చర్యమును పొందిరి.

శ్లో. భిక్షావసానే ద్విశతాధికైః ఫలై
ర్వ్యాప్తైః ప్రభుక్తైః పరిపూరితే ఒపితే ।
తనూదరే నాస్తి గరిష్ఠతా కథం
సుచిత్తసత్యం వదతా దృవానితి ॥ 32

తా. సుబుద్ధిగల పూర్ణప్రజ్ఞులారా! మీరు భోజనము చేసిన తరువాత రెండువందలకుపైన అరటిపండ్లను తినియున్నారు. ఆ పండ్లు పెద్దపెద్దవిగా నుండినవి. ఇటువంటి పండ్లచే మీ చిన్నకడుపు నిండియున్నది. అయినను మీ కడుపు బరువుగా లేదా? ప్రసన్నచిత్తులై యున్నారు. నిజమును చెప్పుడు.

శ్లో. అంగుష్ఠమాత్రం జఠరే ప్రతిష్ఠితం
జాజ్వల్యమానం మమజాద వేదసం ।
నిత్యం హితం విశ్వదహంచ విత్తతం
విశ్వేశ చేతా ఇతిసో ఒబ్రవీత్తదా ॥ 33

తా. అపుడు విష్ణుధ్యానమునందు నిరతులైన ఆ మధ్వాచార్యులు గురువులారా! నా కడుపునందు వెలుగుచున్న అగ్ని అంగుష్ఠ పరిమాణముగలది. ఎప్పుడును మండుచుండును. అట్లున్నను నాకు అది హితకరమై యున్నది. మఱియు శ్రీహరి యనుగ్రహముచే ప్రళయకాలమునందు ప్రపంచమునే కాల్చు శక్తిగలది అని తెలియజేసిరి.

శ్లో. పర్యాకులానేక సరస్వతీ తతీః
న్యాయోపపన్నాః వివిధార్థ సంయుతాః ।
అతీత్య దేశాః సమయాంశ్చ చారుధీః
రసౌజగామాలి మతేన వర్త్మనా ॥ 34

తా. కుశలబుద్ధులైన శ్రీ మధ్వాచార్యులు ఆ విష్ణుమంగళమను ప్రదేశమునుండి అనేక దేశములను దాటి తమకిష్టమైన దారిని పట్టి దక్షిణదిక్కునకు సాగిరి. ఆ దేశములందు నిండి ప్రవహించుచున్న అనేక నదులుండినవి. వివిధములైన ధర్మములుండినవి. అనేకవిధములైన వస్తువులుండినవి. అట్లే అనేక సిద్ధాంతములను ఖండించి తమ సిద్ధాంతమును ప్రకటించిరి. ఆ అన్యసిద్ధాంతములు అనేక విధవిపరీతార్థముల నొసగు మాటలచే కూడియుండెను. ఆ యా మతముల కనుగుణమైన యుక్తి మఱియు ప్రమేయములతో కూడి యుండెను.

శ్లో. స్మహేలయా పాతిత పార్థివ వ్రజాం
ధీశుద్ధిదాం కేరళ భూషణాయితాం ।
పయస్వినీం ప్రేక్షపథి ద్విజార్చితాం
స భావినీ మస్మరదత్ర చండికామ్ ॥ 35

తా. ఆ మధ్వాచార్యులు ముందుకు సాగుచు దారియందు పయస్వినీయను నదిని చూచిరి. ఆ నదియు తన ప్రవాహరభసముచే తీరమునందుగల వృక్షములను ఒరయుచుండెను. స్నానపానములచే జనులబుద్ధిని స్వచ్ఛము చేయుచుండెను. ఆ కేరళ దేశమునకు అలంకారమై యుండెను. పవిత్రులు. బ్రాహ్మణులు దానిని సేవించుచుండిరి. దానికి ఆ నదిని చూడగనే ముందు అచట అవతరించు దుర్గాదేవి జ్ఞప్తికి వచ్చెను. ఆ దుర్గయు తన ఆగమనముచేతనే దుష్టరాజులను చంపదగినది. స్మరించుటచేతనే చిత్తశుద్ధి నొసగునది. బ్రాహ్మణులచే పూజింపబడునది. అందువలన ఆ కేరళదేశమునకు అలంకారముగా నున్నది.

శ్లో. తతః క్రమేణ ప్రచలన్నుపేయివాన్
అవందతేందీవర సుందరచ్ఛవిమ్ ।
అంభోజనాభం సభుజంగశాయినం
శ్రీవల్లభం శ్రీమదనంత సత్పురే ॥ 36

తా. ఆ మధ్వాచార్యులు క్రమముగా సాగుచు అనంతశయనమను ఉత్తమ పట్టణమునకు వెళ్ళిరి. అచట చతుర్ముఖబ్రహ్మకు ఉత్పత్తిస్థానమైన తామర నాభియందుగల అనంతపద్మనాభునకు నమస్కరించిరి. ఆ అనంతపద్మనాభుడు నల్లకలువవంటి కాంతితో సుందరుడై మహాశేషునిపై పవళించియుండెను.

శ్లో. వేదాంతసూత్రాణి కృతాంత విత్తమో
వ్యాఖ్యాదసౌ శిష్యగణాయ సంసది ।
విలక్షణం జీవగణా ద్గుణార్ణవం
బ్రహ్మేత్యతాఖ్య ప్రతిపాదయన్మహః ॥ 37

తా. ఆ మధ్వాచార్యులు బ్రహ్మసూత్రముల సిద్ధాంతమును బాగుగా తెలిసినవారై యుండిరి. వారు విద్వాంసుల సభయందు శిష్యులకు ఆ సూత్రములను ప్రవచనము చేసిరి. బ్రహ్మశబ్దవాచ్యుడైన విష్ణువు గుణపరిపూర్ణుడగుటచే అల్పగుణ జీవులకంటె వేఱైనవాడని యుక్తియుక్తముగా వివరించిరి.

తా. అపుడు విష్ణుధ్యానమునందు నిరతులైన ఆ మధ్వాచార్యులు గురువులారా! నా కడుపునందు వెలుగుచున్న అగ్ని అంగుష్ఠ పరిమాణముగలది. ఎప్పుడును మండుచుండును. అట్లున్నను నాకు అది హితకరమై యున్నది. మఱియు శ్రీహరి యనుగ్రహముచే ప్రళయకాలమునందు ప్రపంచమును కాల్చు శక్తిగలది అని తెలియఁజేసిరి.

శ్లో. పర్యాకులానేక సరస్వతీ తతీః
న్యాయోపపన్నాః వివిధార్థ సంయుతాః।
అతీత్యదేశాన్ సమయాంశ్చ చారుధీః
రసాజగామాధి మతేన వర్త్మనా॥ 34

తా. కుశలబుద్ధులైన శ్రీ మధ్వాచార్యులు ఆ విష్ణుమంగళమను ప్రదేశమునుండి అనేక దేశములను దాటి తమకిష్టమైన దారిని పట్టి దక్షిణదిక్కునకు పోయిరి. ఆ దేశములందు నిండి ప్రవహించుచున్న అనేక నదులుండినవి. వివిధములైన ధర్మములుండినవి. అనేకవిధములైన వస్తువులుండినవి. అట్లే అనేక సిద్ధాంతములను ఖండించి తమ సిద్ధాంతమును ప్రకటించిరి. ఆ అన్యసిద్ధాంతములు అనేక విధవిపరీతార్థముల నొసగు మాటలచే కూడియుండెను. ఆ యా మతముల కనుగుణమైన యుక్తి మఱియు ప్రమేయములతో కూడియుండెను.

శ్లో. స్వహేలయా పాతిత పార్థివ వ్రజాం
ధీశుద్ధిదాం కేరళ భూషణాయితాం।
పయస్వినీం ప్రేక్షవతి ద్విజార్చితాం
స భావినీ మస్మరదత్ర చండికామ్॥ 35

తా. ఆ మధ్వాచార్యులు ముందుకు పోవుచు దారియందు పయస్వినీయను నదిని చూచిరి. ఆ నదియు తన ప్రవాహరభసముచే తీరమునందుగల వృక్షములను ఒరయుచుండెను. స్నానపానములచే

జనులబుద్ధిని స్వచ్ఛము చేయుచుండెను. ఆ కేరళ దేశమునకు అలంకారమై యుండెను. పక్షులు, బ్రాహ్మణులు దానిని సేవించుచుండిరి. దానికి ఆ నదిని చూడగనే ముందు అచట అవతరించు దుర్గాదేవి జ్ఞప్తికి వచ్చెను. ఆ దుర్గయు తన ఆగమనముచేతనే దుష్టరాజులను చంపదగినది. స్మరించుటచేతనే చిత్తశుద్ధి నొసగునది. బ్రాహ్మణులచే పూజింపబడునది. అందువలన ఆ కేరళదేశమునకు అలంకారముగా నున్నది.

శ్లో. తతః క్రమేణ ప్రచలన్నుపేయివాన్
అమందశేందీవర సుందరచ్ఛవిమ్।
అంభోజనాభం సభుజంగశాయినం
శ్రీవల్లభం శ్రీమదనంత సత్పురే॥ 36

తా. ఆ మధ్వాచార్యులు క్రమముగా పోవుచు అనంతశయనమను ఉత్తమ పట్టణమునకు వెళ్ళిరి. అచట చతుర్ముఖబ్రహ్మకు ఉత్పత్తిస్థానమైన తామర నాభియందుగల అనంతపద్మనాభునకు నమస్కరించిరి. ఆ అనంతపద్మనాభుడు నల్లకలువవంటి కాంతితో సుందరుడై మహాశేషునిపై పవళించియుండెను.

శ్లో. వేదాంతసూత్రాణి కృతాంత విత్తమో
వ్యాఖ్యాదసౌ శిష్యగణాయ సంసది।
విలక్షణం జీవగణా ద్గుణార్ణవం
బ్రహ్మాచ్యుతాఖ్యం ప్రతిపాదయన్ముహుః॥ 37

తా. ఆ మధ్వాచార్యులు బ్రహ్మసూత్రముల సిద్ధాంతమును బాగుగా తెలిసినవారై యుండిరి. వారు విద్వాంసుల సభయందు శిష్యులకు ఆ సూత్రములను ప్రవచనము చేసిరి. బ్రహ్మశబ్దవాచ్యుడైన విష్ణువు గుణపరిపూర్ణుడగుటచే అల్పగుణ జీవులకంటె వేరైనవాడని యుక్తియుక్తముగా వివరించిరి.

శ్లో. అప్రాంశు నూత్నోప పదాది వాసజః
ససంకరో వైరపరాయణః పునః ।
అసూయయో చేఽత్ర మహానతిక్రమః
సూత్రార్థవాదో ఽకృత భాష్యకేష్వితి ॥ 38

తా. వెనుక కాలడిగ్రామమునందు శంకరాచార్యుడై పుట్టి అద్వైతమతమును స్థాపించిన మణిమంతుడను దైత్యుడు ఇపుడా ద్వేషమును సాధించుటకు మరల కుదుపుస్తూరు వంశమునందు పుట్టెను. అతడు శ్రీమధ్వాచార్యుల బ్రహ్మసూత్రముల వివరణమును వినెను. వారియందు కడుపుమంటచే దానిని సహించలేదు. బ్రహ్మసూత్రములకు భాష్యమును వ్రాసినవారు భాష్యసహాయము లేక సూత్రముల అర్థమును ప్రతిపాదించుట యుచితము. భాష్యమును చేసియుండని యీ మధ్వాచార్యులు భాష్యము లేక యిట్లు సూత్రార్థమును వివరించుట సంప్రదాయమునకు విరుద్ధమనిరి.

శ్లో. వదో తరం భాతి యదీహ కుర్మహే
భాష్యం కృతిర్నాస్య హి దండవారితా।
జగద్గురూణా మితి తాం గురోర్గిరం
జనః సమస్తో ఽభిననంద సస్మితామ్ ॥ 39

తా. 'ఇపుడు నేను సూత్రార్థమును ఈ రీతి చెప్పెదను. దీనిని ఖండించు అర్థము నీకు తెలిసినచో చెప్పుము; ఆవశ్యకమైనచో భాష్యమును నేను చేసెదను. భాష్యము చేసినచో శిక్ష యగునని రాజాజ్ఞ లేదు.' అని రుద్రాదులకు గురువైన శ్రీ మధ్వాచార్యులు నవ్వుచు చెప్పిరి. అక్కడ చేరిన జనులందరు ఆచార్యుల మాటలు సరియైనవని పొగడిరి.

శ్లో. ప్రాజ్ఞైర్మహా పూరుష సర్వలక్షణైః
సంపన్నదేహో ఽయమితీరితే ప్రభౌ।
పరేపకస్యా ప్యతిపీనతా దృశః
స్ఫిజ్యోరత్ర సంశం సనమత్ర చక్రిరే॥ 40

తా. ఆ సభయందుండు సాముద్రిక లక్షణములను తెలిసిన విద్వాంసులు ఈ మధ్వాచార్యులందు మహాపురుషుల లక్షణములు కనబడుచున్నవనిరి. అపుడా శంకరుని పక్షమువారు దానిని సహింపక శంకరాచార్యుల నడుము ఎంత పుష్టిగా సుందరమైయున్నదని మాత్రము పొగడిరి.

శ్లో. స్ఫిగ్దూషణాని ప్రతిపాదయత్యలం
సంపూర్ణ సంఖ్యేస్య తు లక్ష్మణ శాస్త్రతః।
తద్దండ సంఖండన సంశ్రవం వ్యధాత్
తదక్షమోసౌ ప్రకృతిర్హి సా సతామ్॥ 41

తా. శ్రీ మధ్వాచార్యులు దానిని విని నడుము స్థూలముగా నుండుట లక్షణశాస్త్రమునకు విరుద్ధమైనదని వివరించిరి. అందుచే కోపించిన శంకరుడు వారి దండమును విరిచెదనని ప్రతిజ్ఞ చేసెను. అది వానిచే గానిపని. అసాధ్యమైన పనిని సాధింతుననుట దుష్టుల స్వభావమే కదా!

శ్లో. స్నాత్వాత్ర తీర్థేష్వ చిరేణ కన్యకా
తీర్థే సుతీర్థే సుఖతీర్థ ఆప్లుతః।
సముద్రసేతౌ చ నిమజ్య విష్ణవే
శ్రీరామనాథాయ నమశ్చకారసః। 42

తా. ఆ మధ్వాచార్యులు ఈ అనంతశయనమునందు గల తీర్థమునందును కన్యాకుమారి తీర్థమునందును మునిగిరి. తరువాత

శ్రీరాముడు కట్టించిన సేతువునందు స్నానముచేసిరి. అందుగల రామేశ్వరలింగమునందు సన్నిహితుడైన విష్ణువునకు నమస్కరించిరి.

శ్లో. తమావ్రజంతం యతివేష (మాసురం) ధారిణం
దండం ప్రకాశ్యైష హసన్నభాషత।
ఖండ్యేతదండో యది ఖండన త్వయా
త్వం షండకో ఉపండిత వంధ్యవాగితి॥ 43

తా. శ్రీ మధ్వాచార్యులు దారియందు పోవుచుండ శంకరుడు సన్యాసివేషముతో ఎదురువచ్చెను. అపుడు ఆచార్యులు వానికి తమ దండమును చూపించిరి. నవ్వుచు, ఓ పిచ్చి మూర్ఖా! నీవు వెనుక ప్రతిజ్ఞ చేసినట్లు నా దండమును విరుచుము. అట్లు విరువకున్నచో అర్థములేని మాటలాడు నీవు నపుంసకుడ వనిరి.

శ్లో. అజానతః సార్థ మథార్థ యన్న పన్
ఉపైక్ష్యతా సౌ ద్విజనాయకైస్తదా।
ఆనందయంతం వదనేందునా జగ
త్తంద్వేష్టి కః ప్రాజ్ఞ మిహేతి వాదిభిః॥ 44

తా. తరువాత మధ్వాచార్యుల మాటలను విని ఆ దుష్టశంకరుడు సిగ్గుతో తలవంచెను. తాను ప్రతిజ్ఞ చేసినట్లు దండమును విరుచుకార్యమునందు అచటగల బ్రాహ్మణులను సహాయము చేయవలెనని అడుగుకొనెను. వారు ఈ మధ్వాచార్యులు తమ దర్శనముచేతనే ప్రపంచపు జనులను సంతోషపెట్టుచున్నారు, బుద్ధిశాలులైయున్నారు. వీరితో నెవరు ద్వేషము చేసికొందురు అని శంకరుని మాటకు లెక్కచేయక ఉదాసీనము చూపిరి.

శ్లో. యాః యాః ప్రసక్తాః పరిషత్సు పూరుషైః
విద్యా విదగ్ధై ర్వివిధై స్సమాగమే।

సతాసు తాసు ప్రతిభాతి భాసురో
విద్యాసు విద్యాధి పతిర్జిగాయతాన్॥ 45

తా. అప్పుడప్పుడు అనేక విద్వాంసుల సభలు నడచుచుండెను. దానికి నానాశాస్త్రపండితులు వచ్చుచుండిరి. అపుడు సకల విద్యలకు ప్రభువులైన శ్రీ మధ్వాచార్యులు తమ ప్రతిభచే ప్రకాశించుచు ఆయా శాస్త్రములందు వాదించి ఆ పండితులనందరిని జయించుచుండిరి.

శ్లో. అచాల్యమానః సగుణః సచాపలై
రసజ్జనానామ బలీయ సామిహ।
ఉవాస మాసాంశ్చతురో మహామనాః
సింహో గుహాంతోపగతః శునామివ॥ 46

తా. గుహలోనున్న సింహమును దుర్బలమైన కుక్కలు తమ చపలతచే బెదిరింపజాలవు. అట్లు శ్రీ మధ్వాచార్యులను అసమర్థులైన దుష్టజనులు తమ చేష్టలచే తొందరచేయ శక్తులు కాకుండిరి. అట్టి మధ్వాచార్యులు తమ గురువులతో రామేశ్వరమందు నాలుగు నెలలు చాతుర్మాస్యవ్రతమును చేపట్టి నిశ్శంకతో నివసించిరి.

శ్లో. శృంగార సింధుం స భుజంగశాయినం
శ్రీరంగవాసం కృతమంగళం సతాం।
అమంద ధీర్దేవ మవందతా గతః
కవేరకన్యా హిమవాయు సేవితమ్॥ 47

తా. శ్రీ మధ్వాచార్యులు చాతుర్మాస్యవ్రతము ముగిసిన తరువాత రామేశ్వరమునుండి శ్రీరంగక్షేత్రమునకు వచ్చిరి. అచ్చట శ్రీరంగనాథస్వామికి నమస్కరించిరి. ఆ శ్రీరంగనాథుడు అత్యంత శృంగారుడై యుండెను. మహాశేషునిపై పవళించియుండెను, సజ్జను

లకు శ్రేయస్సును కలుగచేయుచుండెను. శ్రీవారిపై రెండువైపుల నుండి కావేరినదీ చల్లని వాయువులు వీచుచుండెను.

శ్లో. తతో నివృత్తః పరమేవ పూరుషం
ప్రణమ్య నానాయతనేషు సంచరన్।
ప్రకాశయన్ స్వాతిశయాన మానుషాన్
ఆశాముదీచీం ప్రయయావ సౌ క్రమాత్ ॥ 48

తా. శ్రీ మధ్వాచార్యులు ఆ శ్రీరంగక్షేత్రమునుండి వెళ్ళిరి. సంచారక్రమముగా అనేక దేవాలయములను ప్రవేశించిరి. అచట సర్వోత్తముడైన విష్ణువునకు నమస్కరించిరి. తాము సంచరించిన స్థలములందెల్ల మనుష్యులందు లేని తమ మాహాత్మ్యములను జనులకు చూపించుచు ప్రయాణక్రమముతో ఉత్తరదిక్కునకు వెళ్ళిరి.

శ్లో. తత స్తతో విస్మితలోచనై ర్నరై
ర్నిరీక్ష్యమాణో ఒతి సులక్షణాకృతిః।
గ్రామోత్తమాన్ప్రాప్య పయస్వినీ తటే
వివేశ దేవాయతనం స కించన॥ 49

తా. ఉత్తరదిక్కునందు శ్రీ మధ్వాచార్యులు శ్రేష్ఠమైన గ్రామములకు వెళ్ళిరి. వారు ప్రయాణము చేయుచున్నప్పుడు అందందు వారి యుత్తమలక్షణములు గల సుందర దేహమును జనులు ఆశ్చర్యముతో చూచుచుండిరి. తరువాత పయస్వినీ నదీతీరమునందలి దేవాలయమును ప్రవేశించిరి.

శ్లో. అధీత్య ధర్మేణ షడంగ మాగమం
తదర్థ సంవర్ణన నిర్ణయాన్వితాః।
ప్రాపుర్ద్విజేంద్రా స్తమ పూర్వపూరుషం
జిజ్ఞాసవః సుప్రథితం జగత్త్రయే॥ 05

తా. ఆ దేవాలయమునందు నిలిచియున్నపుడు మూడులోకములందు ప్రసిద్ధులును అప్పటివరకు చూడని ఆమధ్వాచార్యులను తెలిసికొన కొంతమంది బ్రాహ్మణోత్తములు కుతూహలముతో అచటికి వచ్చిరి. వారు సంప్రదాయము ప్రకారము శిక్షా, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పమను ఆరు అంగముల చేకూడిన వేదమును అధ్యయనము చేసి దాని అర్థములను నిర్ణయించి చెప్పుటకు సమర్థులై వుండిరి.

శ్లో. సుస్మితేందు మరవిందలోచనం
స్వర్ణ వర్ణమతి భద్ర భాషణమ్।
వీతభూషమపి విశ్వభూషణం
తం దిదృక్షు రలమాప తజ్జనః॥ 51

తా. అచటికి జనులనేకులు ఆ మధ్వాచార్యులను చూచుటకు వచ్చిరి. ఆ ఆచార్యులు చిరునవ్వు చిందించు మొగము గలవారై యుండిరి. వారి కన్నులు తామర రేకులవలె నుండెను. శరీర కాంతి బంగారమువలె నుండెను. మాటలు మనోహరమైయుండెను. సన్యాసులగుటచే అలంకారములను ధరింపకున్నను ప్రపంచమున అలంకారప్రాయమైనవారై యుండిరి.

శ్లో. విద్యోరుద్యుతి ధీరతారకతిరస్కారే పతంగాయితో
దుర్వాదీభకుతర్కకుంభదలనే సింహప్రబర్హాయితః।
లోలాలోక కలోకదృక్కుముదినీ సంహ్లాదనే ఒబాయితః
సంసన్మండల మండనాయి తవపుః స్వానందతీర్థోబభౌ ॥52

తా. శ్రీ మధ్వాచార్యులు అచట, సూర్యుడు మిక్కిలి ప్రకాశించి నక్షత్రములను అడగించునట్లు, విద్యామదముతో మెఱయుచు వాదమునకు వచ్చిన విద్వాంసులను జయించుచుండిరి. బలిష్ఠమైన

సింహము మదపుటేనుగు కపోలమును చీల్చునట్లు దుష్ట మాయావాదులను, భగవంతుడు నిర్గుణుడు, నిరాకారుడు, అనునవే మొదలుగాగలిగి సాధించు తర్కములను ఖండించుచుండెను. చంద్రుడు కలువలను వికసింపజేయునట్లు జనుల కన్నులకు ఆనందమును కలిగించుచుండెను. సభలకు అలంకారప్రాయముగా నుండెను. ఈ రీతి వారు అన్ని చోట్లయందును ప్రకాశించిరి.

ఐదవసర్గము ముగిసెను.

శ్రీ సుమధ్వ విజయము

షష్ఠస్సర్గము

శ్లో. ఐతరేయ మథ కించన సూక్తం
సూచయన్ సదసి తత్రగరిష్ఠః।
శ్రోతుమిచ్ఛతి సభా భగవద్భ్యః
సూక్తభావమితి తావ దువాచ॥ 1

తా. చేరిన అనేక మంది జనులు ఆ మధ్వాచార్యులను చూచిన తరువాత ఆ సభయందున్న యొక పండిత శ్రేష్ఠుడు ఐతరేయోపనిషత్తు యొక్క యొక సూక్తమును చెప్పెను. ఆచార్యులారా! ఈ సభయందలి జనులు దీని యభిప్రాయమును తెలియగోరుచున్నారనెను.

శ్లో. వర్ణసౌష్ఠవ గరిష్ఠమతూర్ణం
తుల్యమాత్ర మతిమాత్ర సులక్ష్మ।
వ్యాథ హ్యాజ్జలద ఘోష మముష్యో
చ్చారణం విదధ దభ్యధితార్థమ్॥ 2

తా. శ్రీ మధ్వాచార్యులు ఐతరేయసూక్తపు అర్థమును చెప్పిరి. అపుడు వారి అక్షరముల ఉచ్చారణ స్పష్టముగానుండుటచే ఉత్తమమైయుండెను. వేగముగా నుండలేదు. మాత్రల హ్రస్వ దీర్ఘ ప్లుతముల ననుసరించియుండినది. మంచి లక్షణములచే కూడియుండినది. ఉరుముల వలె గంభీరధ్వని గలిగియుండెను.

శ్లో. లక్షణాన్వితతయా వచనే ఽస్మిన్
దేవతాగురు మసావతి శేతే।
మానమిత్యపి విధాయ ధియాతే
తత్తుసూక్త మపరార్థ మవోచన్॥ 3

[illegible]

పంచమసర్గము ముగిసెను.

శ్రీ సుమధ్వ విజయము

షష్ఠస్సర్గము

శ్లో. ఐతరేయ మథ కించన సూక్తం
సూచయన్ సదసి తత్రగరిష్ఠః।
శ్రోతుమిచ్ఛతి సభా భగవద్భ్యః
సూక్త భావమితి తావ దువాచ॥ 1

తా. చేరిన అనేకమంది జనులు ఆ మధ్వాచార్యులను చూచిన తరువాత ఆ సభయందున్న యొక పండితశ్రేష్ఠుడు ఐతరేయోపనిషత్తు యొక్క యొక సూక్తమును చెప్పెను. ఆచార్యులారా! ఈ సభయందలి జనులు దీని యభిప్రాయమును తెలియగోరుచున్నారనెను.

శ్లో. వర్ణసౌష్ఠవ గరిష్ఠమతూర్ణం
తుల్యమాత్ర మతిమాత్ర సులక్ష్మ।
వ్యక్త వ్యంజన ఘోష మముష్యో
చ్చారణం విదధ దభ్యధితార్థమ్॥ 2

తా. శ్రీ మధ్వాచార్యులు ఐతరేయసూక్తపు అర్థమును చెప్పిరి. అపుడు వారి అక్షరముల ఉచ్చారణ స్పష్టముగానుండుటచే ఉత్తమమైయుండెను. వేగముగా నుండలేదు. మాత్రల హ్రస్వ. దీర్ఘ ప్లుతముల ననుసరించియుండినది. మంచి లక్షణములచే కూడియుండినది. ఉరుములవలె గంభీరధ్వని గలిగియుండెను.

శ్లో. లక్షణాన్వితతయా వచనే ఽస్మిన్
దేవతాగురు మసావతి శేతే।
మానమిత్యపి విధాయ ధియా తే
తత్సూక్త మపరార్థ మవోచన్॥ 3

తా. ఈ మధ్వాచార్యులు ఉచ్చారణ సుచితమైన లక్షణములచే సూక్తమును చెప్పిరి. దాని అర్థమును వివరించిరి. ఇందుచే వీరు బృహస్పత్యాచార్యులకంటె శ్రేష్ఠులు. అని ఆ బ్రాహ్మణులు మనస్సునందు వీరిని సన్మానించిరి. ఐతే అసూయచే మీరు చెప్పిన సూక్తార్థము సరికాదని ఆ సూక్తమునకు వేరే అర్థమును చెప్పిరి.

శ్లో. స్యాత్తథేత్థమపి సంభవితార్థః
త్ర్యర్థతాం శ్రుతిషు విత్త దశార్థమ్।
భారతం ననుశతార్థ మపిస్యా
ద్వైష్ణవంపద సహస్రతయం హి॥ 4

తా. పండితులారా! వేదవాక్యములకు మూడర్థములు గలవు. భారత శ్లోకములకు పది అర్థములున్నవి. విష్ణు సహస్రనామపు శబ్దములకు నూరర్థములున్నవి. అందువలన నేను చెప్పిన అర్థమును సరియైనదే. మీరు చెప్పిన అర్థము సరియైనదే.

శ్లో. ఇత్యుదీరయతి విస్తృత చిత్తే
భూసురా ఇహ జిగీషవ ఏనమ్।
ఊచురర్థ శతకం హరినామ్నాం
వర్ణ్యతామితి సహో స ముఖాస్తే॥ 5

తా. శ్రీ మధ్వాచార్యులు ఇట్లు చెప్పగా ఆ బ్రాహ్మణులు ఆ విషయమునందు వీరిని జయింపదలచిరి. అందుచే నవ్వుచు విష్ణు సహస్రనామములకు నూరర్థములను చెప్పుడనిరి.

శ్లో. వర్ణయామి తదహం సకలం వః
సౌష్ఠవాదను వదంతు భవంతః।
తం వదంతమితితే ఽథ వదంతో
బాధమిత్యతి దృఢోద్యమ మాపుః॥ 6

తా. నేను ఆ నూరర్థములను ఇపుడు చెప్పెదను. తరువాత మీరు స్పష్టముగా వాని నన్నిటిని చెప్పవలయును, అని శ్రీ మధ్వాచార్యులు ఆ బ్రాహ్మణులతో చెప్పిరి. వారు అట్లే కానిండని ఒప్పుకొని దృఢప్రయత్నముతో నుండిరి.

శ్లో. ప్రత్యయ ప్రకృతి సంగమ భంగీం
శబ్దశాస్త్ర విహితాం ప్రతిదర్శ్య (దృశ్య)।
శుద్ధధీః శ్రుతి శిరస్యత సిద్ధా
నభ్యధా త్స్వపది విశ్వపదార్థాన్॥ 7

తా. శ్రీ మధ్వాచార్యులు వెంటనే విష్ణుసహస్రనామపు మొదటిదగు విశ్వమను శబ్దమును తీసికొని దానియందుగల విశ్ అను ప్రకృతిని క్వయను ప్రత్యయమును వ్యాకరణశాస్త్రమునందు నిర్ణయించినట్లు విశదీకరించిరి. అట్లే అనేక ఉపనిషత్తుల ప్రమాణమును ఉదాహరించి అర్థములను చెప్పిరి.

శ్లో. యావదర్థ శతకం న విశంకం (కః)
సంతతోక్తి కృదపూపుర (రయ) దేషః।
వర్ణితావ ధృతి దుర్బల చిత్తా
స్తావదాకుల హృదో హ్యభవంస్తే॥ 8

తా. ఈ మధ్వాచార్యులు సంగ్రహమైన సందేహములేని విశ్వపదముయొక్క అర్థములను చెప్పుచుండిరి. అయితే దానిని పూర్తి చేయకుండగనే ఆ బ్రాహ్మణులకు చెప్పిన ఆ అర్థములను మనసునందుంచుకొన కాలేదు. వారు భ్రాంతిపడిరి.

శ్లో. సాంగవేద చతురా ఇతిహాసే
శిక్షితాః సు బహవో ఽప్యతి ధృష్టాః।
నైత దీరిత మహోఽజ గృహుస్తే
విశ్వసంశయ పయోధిగతావా॥ 9

తా. ఆ బ్రాహ్మణులు సాంగవేదములను చదివియుండిరి. భారతాది యితిహాసగ్రంథములను బాగుగా అభ్యసించి నిపుణులై యుండిరి. మిక్కిలి ధైర్యశాలులై యుండిరి. అయినను శ్రీ మధ్వాచార్యులు చెప్పిన విశ్వపదముయొక్క అర్థములను అవధారణ చేయుటకు సమర్థులు కాలేకుండిరి. అది భూమియందుగల బావుల సమూహములు ప్రళయకాలపు నీటిని నింపుకొనుటకు సమర్థము కానియట్లు అయినది.

శ్లో. దేవతా స్వసులభా ప్రతిభాతే
మానుషేషు చపలేషు కథాకా।
క్షామ్య సౌమ్య సకలజ్ఞ నమస్తే
తేబ్రువంత ఇతితం కిలనేముః॥ 10

తా. శ్రీ మధ్వాచార్యులారా! మీరు సర్వజ్ఞులరు; మీకున్న ప్రతిభ దేవతలందును లేదు. చంచలమనస్సుగల మనుష్యులందు లేనేలేదు. చపలతచే మేము చేసిన తప్పును క్షమింపుడు. మీకు నమస్కారమని ఆ బ్రాహ్మణులు ఆచార్యులకు నమస్కరించిరి.

శ్లో. వేదశాస్త్ర చతురై రిహ విద్యా
విత్తలిప్సు భిరవాప్త మశేషైః।
ప్రాపకేరళ సుమండల జాతై
రన్యదాయతన మాయత చేతాః॥ 11

తా. అనంతరము శ్రీమధ్వాచార్యులు ఆ పయస్వినీ నదీ తీరమునందుగల మరియొక దేవాలయమునకు వెళ్ళిరి. అచట అనేక కేరళదేశపు విద్వాంసులు చేరియుండిరి. వారందరు వేద శాస్త్రములందు మంచి పండితులై యుండిరి. విద్యచే ద్రవ్యమును సంపాదింప నపేక్షగలవారై యుండిరి.

శ్లో. తర్కతంత్ర కుశలానపి పుంసః
చర్కరీతి బతసో ఽయమమూనాన్।
మానమాన మయతీహ కథంనో
నైష మండల భువాం స మితానామ్॥ 12

తా. ఈ మధ్వాచార్యులు తర్క మీమాంసా శాస్త్రములందు ప్రవీణులైన విద్వాంసుల అహంకారమును మిక్కిలి ఖండించుచున్నారు. మేమిచట నందరము నొకటిగా జేరియున్నాము. కేరళదేశపు విద్వాంసులైన మమ్ము జయించి అహంకారమును ఎట్లయినను ఖండింపగలరు.

శ్లో. మంత్రయంత ఇతికే ద్విజవర్యా
అన్యదేశజ ముఖాస్త మపృచ్ఛన్।
సద్దదాద దనుశంసన నిందా
కారిసూక్త గత మర్థముపేత్య॥ 13

తా. అచ్చట చేరిన ఆ కేరళదేశపు బ్రాహ్మణులు పరస్పర మాలోచించిరి. మేమే యీ మధ్వాచార్యులను ప్రశ్నించి వారిచే నోడిన మా దేశమున కవమానమగును. అందుచే వేరేదేశపు బ్రాహ్మణులచే ప్రశ్నింపజేయవలెనని నిశ్చయించిరి. అట్లే ఆ బ్రాహ్మణులచే సజ్జనులకు దానముచేయువారు, చేయనివారు వీరి స్తుతినిందలను బోధించు 'సవా ఉదేవా' ఇత్యాది సూక్తార్థములను అడుగునట్లు చేసిరి.

శ్లో. తంస్ఫుటం ప్రకట (థ) యన్న పృణీయా
చ్ఛబ్దమూల మవదత్ప్రిణ ధాతుమ్।
తంజిగీషు మథ విప్రమదప్రీఙ్
ధాతుమేష నిగదంత మువాచ॥ 14

తా. శ్రీ మధ్వాచార్యులు ఆ సూక్తార్థమును వివరించుచు దానియందుగల పృణీయాత్ అను క్రియాపదమునకు పృణ.పీణనే అను ధాతువు ప్రకృతిగా నున్నదనిరి. వారిని జయించు నపేక్షచే ప్రశ్న నడిగిన బ్రాహ్మణుడు అది సరి కాదు. పృణీయాత్ అను దానికి ప్రధాతువు ప్రకృతి యనెను. అపుడు ఆచార్యులు వానినిగూర్చి యిట్లనిరి.

శ్లో. ప్రాతిభేద మవిదన్ గుణయత్వం
మూఢ। పాంసుషు లిఖన్ లిపిసంఘం।
భర్త్సయన్నితి జహాస సుహాసో
మత్సరా కులధియో జడయన్ సః॥ 15

తా. ఓ పండితుడా! నీకు, ప్ర. పృ. ప్రి. మొదలైనవాని భేదమే తెలియదు. మూర్ఖుడవు, అందుచే దుమ్మునుపఱచి అందు వ్రేలిచే అక్షరములను దిద్ది భేదమును తెలిసికొనుము. అని యా పండితుని గద్దించిరి. మఱియు నవ్వుచు అసూయతో నిండిన ఆ కేరళ దేశపు విద్వాంసులను స్తబ్ధులుగా జేయుచు హాస్యము చేసిరి.

శ్లో. తత్ప్రసంగ బలతో ఽఖిలవిద్యా
పాటవం పృథు హృదః ప్రతిబుద్ధ్యా
ఆనమన్ స బహుమాన మమీతం
యం నమంతి కిలనాకి నికాయా॥ 16

తా. ఆ బ్రాహ్మణులు ఆ సూక్తార్థమును చెప్పుటచే ఈ మధ్వాచార్యులు సమస్త విద్యలయందు ప్రవీణులని తెలిసికొనిరి. మఱియు వారికి ఆదరముతో నమస్కరించిరి. దేవతలచే వందితులైన యీ మధ్వాచార్యుల కిదేమియు హెచ్చు కాదు.

శ్లో. కన్యకాదృత సురేంద్ర వపుః శ్రీ
దానవాచి వరసూక్త హృదుక్తౌ।

కుత్రచిత్సదసి తావదపాలా
కీర్తితాతి తరుణీ త్యయమూచీ॥ 17

తా. ఒక కన్య దేవేంద్రుని సత్కరించెను. అందువలన సంతోషముపొంది అతడా కన్యయొక్క శరీరమున నుత్తమశోభ నిచ్చెను. అను అర్థమును బోధించు నొక సూక్తము గలదు. శ్రీ మధ్వాచార్యులు ఈ సూక్తార్థమును చెప్పుచుండిరి. ఈ సూక్తము నందు ఒక అపాలా యను శబ్దమున్నది. ఆ శబ్దమునకు ఆచార్యులు అత్యంత యువతియని అర్థమనిరి.

శ్లో. శ్వ్రోత్రిణీభవతి తత్పదవాచ్యే
త్యాగ్రహేణ వదతో విదుషోఽత్ర।
కశ్చిదేష్యతి విపశ్చిది హైనం
పృచ్ఛతే త్యయ మగచ్ఛ దథోక్త్వా॥ 18

తా. ఓ మధ్వాచార్యులారా! మీరు అపాలా యను శబ్దమునకు అత్యంత తరుణీ యని అర్థమును చెప్పియున్నారు. అది సరి కాదు. దాని యర్థము కుష్ఠురోగము గలదని కోపముతో ప్రమాణము లేని ఆ పండితులు వాదించిరి. అపుడు ఆచార్యులు, ఓ బ్రాహ్మణులారా! కొన్ని దినములకు యిచటి కొక పండితుడు వచ్చును. అతనిని యీ శబ్దార్థమును అడుగుడు అని చెప్పి అచటినుండి వెళ్ళి పోయిరి.

శ్లో. దేశమే నమ చిరాదుపయాత
స్తాదృశాకృతి రహో కృతబుద్ధిః।
తాం స్తథాభ్యధిత తత్పదభావం
సూరిమౌళి మణినాత్ర యథోచీ॥ 19

తా. శీఘ్రముగా ఆ బ్రాహ్మణులున్న దేశమునకు, ఒక విద్వాంసుడు వచ్చెను. అతని ఆకారము ఆచార్యులు చెప్పినట్లే

నుండెను. అతడు 'అపాలా' యను శబ్దముయొక్క అభిప్రాయమును శ్రీ మధ్వాచార్యులు చెప్పినట్లే చెప్పెను. అది ఆశ్చర్యకరమైనది.

శ్లో. కేవలం న సకలాః శ్రుతివిద్యా
మానపూర్వక సమస్త గిరోఽస్య।
అప్యనాగత గత ప్రతిపత్తిం
శ్రద్దధుః పృథుల చేతస యేతే ॥ 20

తా. శ్రీ మధ్వాచార్యులు అన్ని మాటలను ప్రమాణపూర్వకముగా చెప్పుచుండిరి. అందుచే ఆ బ్రాహ్మణులు వీరు అన్ని వేదవిద్యలను తెలిసికొనియున్నారు. అంతేకాక భూతభవిష్యత్ విషయములను తెలిసినవారని నమ్మిరి.

శ్లో. యద్య దేవసపది ప్రకృతం స్యా
త్తత్తదేశ యద వేదఖిలంచా।
సర్వదా సదసి సర్వబుధానాం
సర్వవిద్య ఇతీతి ప్రతితోఽభూత్ ॥ 21

తా. అప్పుడప్పుడు అక్కడక్కడ అన్ని శాస్త్రములను తెలిసిన పండితుల సభలు జరుగుచుండెను. ఆ పండితులు అప్పుడే ప్రస్తాపించిన యే విషయమైననూ యీ మధ్వాచార్యులకు తెలియుచుండెను. అందువలన వీరు సర్వజ్ఞులైన యతులని ప్రఖ్యాతులైరి.

శ్లో. అప్రయాతమతి దేశమశేషం
వ్యానశే సుజనకైరవ బంధుః।
పూర్ణదృక్ ప్రతతయా నిజకీర్త్యా శ
పూర్ణచంద్రఇవ చంద్రికయాలం ॥ 22

తా. చంద్రుడు ఉదయించినవెంటనే కలువపూవులు వికసించును. అందుచే అతడు ఆ పూవులకు బంధువుగా నుండును. ఆ

పూర్ణచంద్రుడు ఆకాశమునందు నెచ్చటనో ఒకచోట ఉదయించినను, అతని వెన్నెల ప్రపంచమున అన్ని భాగములయందు వ్యాపించును, అట్లే శ్రీ మధ్వాచార్యులు సజ్జనులకు సంతోషమును కలిగించుటకే వారికి బంధువై ఉందురు. వారి కీర్తియు వారు వెళ్ళకున్న దేశమునందును వ్యాపించెను.

శ్లో. సుందరేషు సురమందిరవృందే
ష్వింధిరా రమణ వందనకృత్యమ్।
ఆచరన్న సుచిరా త్సువిచారో
రాప్య పీఠపతి మాప ముకుందమ్ ॥ 23

తా. ఆ మధ్వాచార్యులు దేవతలందరి సామర్థ్యమును తెలిసినవారు. అందుచే వారు శివా, పార్వతీ మొదలైన దేవతల ఆలయములందును శ్రీమన్నారాయణునే నమస్కారము చేయుచు వెంటనే ఉడిపియందుగల శ్రీ అనంతపద్మనాభుని దగ్గరకు వచ్చిరి.

శ్లో. భూసుర ప్రవరబుద్ధి సమృద్ధి
వ్యక్త యుక్త వపుషం రుచిరాంగీమ్।
సూత్ర దీప్తమణి మాలిక యాలం
భూషితాం భువన భూషణ భూతామ్ ॥ 24

తా. వెనుక దుశ్శాసనుడు సభయందు ద్రౌపది వస్త్రమును లాగుచుండ ముఖ్యప్రాణదేవుని అవతారులైన భీమసేనదేవులు దుష్ట కౌరవులను చంపునట్లు ప్రతిజ్ఞ చేసిరి. ఆ ద్రౌపదియు ద్రుపదుని పురోహితులు అగ్నియందు హవిస్సుచే హోమము చేయుచుండ పుట్టినట్టిది. సుందరమైన అవయవములు గలది. శ్రేష్ఠమైన రత్నమాలచే అలంకరింపబడి ప్రపంచమునకు అలంకారమువలెనుండెను. అట్లే యిపుడు శ్రీ మధ్వాచార్యులు యితరులచే తప్పుగా వ్యాఖ్యానము

చేసి రచించియున్న వేదములను చూచి పరుల సిద్ధాంతములను ఖండించుటకు ప్రతిజ్ఞ చేసిరి. ఆ వేదసమూహమును బ్రాహ్మణోత్తములైన వసిష్ఠ, వామదేవ మొదలైనవారు చూచి కనిపెట్టిరి. దానికి సుందరమైన శిక్షాదిషడంగములు గలవు. అవి బ్రహ్మసూత్రములను రత్నముల మాలచే అలంకారమును బొంది లోకమునకు అలంకారముగనున్నది.

శ్లో. పాదసుందర పదక్రమ భావైః
భాసితాం ప్రకట వర్ణగుణాఢ్యమ్।
భారతోత్తమ భృతామను రూపా
చ్ఛాదనాం సమధికస్వర శోభామ్॥ 25

తా. మఱియు ద్రౌపది సుందరమైన గమనవిలాసములచే ప్రకాశమానురాలై స్పష్టమైన వర్ణము, భక్తి రూపగుణములు గలదిగా నుండెను. భరతవంశమునందు శ్రేష్ఠులైన పాండవులచే వివాహము చేసికొనబడినదై ఉత్తమమైన వస్త్రములను ధరించియుండెను. ఇంపైన కంఠధ్వని గలదిగా నుండెను. అట్లే వేదసమూహము పాద, సుందర శబ్దములు, క్రమ అభిప్రాయము వీనిచే అలంకరింపబడియుండెను. మహాభారతము, సాత్త్విక పురాణములు వీని అర్థమును వివరించి చదువుట కనర్హులైనవారికి తెలియనట్లు రహస్యముగ ఉదాత్తాదిస్వరములచే ప్రకాశింపబడియుండెను.

శ్లో. రాజసూయ ముఖసన్మఖవృత్తం
వాసుదేవ గుణనిష్ఠితభావామ్।
సర్వధర్మ పరిశిక్షణదక్షాం
వందితాం జనతయా జననీవత్॥ 26

తా. ద్రౌపదియు ధర్మరాజు చేసిన రాజసూయము మొదలైన మంచి యాగములయందు సహకారిణియై యుండెను. శ్రీకృష్ణునియందు

దృఢమనస్కురాలై యుండెను. అన్ని ధర్మములను తెలుపుటయందు సమర్థురాలై యుండెను. జనులామెను తల్లివలె నమస్కారము సేయుచుండిరి. అట్లే వేదసమూహము రాజసూయము మొదలైన యాగములయందు మంత్రరూపముగా నుండును. శ్రీవిష్ణువుయొక్క గుణములను ముఖ్యముగా ప్రతిపాదించును. అన్ని ధర్మములను బోధించును. తల్లికివలె ఆ వేదసమూహమునకు జనులు నమస్కారము చేయుదురు.

శ్లో. మౌలిసంగ్రహ వికర్షణదూనాం
మాయినాసదసి దుష్టజనేన।
న్యాయమార్గమపహాయ మహాంతం
స్వేశ్వరత్వ మపి సాధయతాలమ్॥ 27

తా. కౌరవుల సభయందు దుష్ట దుశ్శాసనుడు పాండవులకు కురురాజ్యమునందు అధికారము లేదు అని చెప్పుచు ఉత్తమమైన ధర్మమార్గమును వదలి ద్రౌపదియొక్క తలవెండ్రుకలనుపట్టి లాగెను. దానిచే నామె దుఃఖమొందెను. అట్టి ద్రౌపదివలెనున్న వేదశాస్త్రసిద్ధమైన ఉత్తమమార్గమును వదలి దుష్టుడైన మాయావాది తానే బ్రహ్మయని సాధించుచు వేదమునకు శిరస్సైన ఉపనిషత్తులకు బలాత్కారముగా అపార్థములను కల్పించి వేదసమూహములను బాధించిరి.

శ్లో. సజనైః కతిపయై రతిదీనైః
చాలితైః కలిబలాచ్ఛుభమార్గాత్।
అప్యపేక్షిత వికర్షణదుఃఖాం
సాతిరోకమపికైశ్చన దృష్టామ్॥ 28

తా. కలిదైత్యుడు తన శక్తిచే కొందరు సజ్జనులైన భీష్మాదులను దుర్బలులుగాచేసి, న్యాయమార్గభ్రష్టులుగా చేసెను. అందుచే

వారు దుశ్శాసనుడు ద్రౌపదియొక్క కొప్పును లాగుచుండునపుడు ఉదాసీనులై ఉండిరి. విదురుడు, సాక్షి దేవతలు మొదలైనవారు దుఃఖితమనస్కులై ద్రౌపదిని చూచుచుండిరి. అట్లే కలియొక్క శక్తిచే దుర్బలులైన కొందరు సజ్జనులు న్యాయమార్గమును తప్పి కపటులైనవారిచే అపార్థములు చేయబడిన వేదసమూహమును కేవలము ఋషి మొదలైనవారు ఉదాసీనులై దుఃఖముతో చూచుచుండిరి.

శ్లో. వాసుదేవ ధరణీధర నాథే
త్యుచ్చకై రపి ముహుః ప్రవదంతీం।
పూర్ణసద్గుణ మజంగతదోషం
బిభ్రతీంహృది వివిక్త మశేషాత్ ॥ 29

తా. ద్రౌపదియు బిగ్గరగా కృష్ణా, ధరణీధర, స్వామీ యని అనేకపర్యాయములు అఱచుచుండెను. మనస్సునందు సద్గుణపూర్ణుడును, దోషములేనివాడును, జగత్తుకంటె విలక్షణుడగు హరిని ధ్యానించుచుండెను. అట్లే వేదము వాసుదేవా, ధరణీధరనాథా! అని మాటిమాటికి అధికముగా ప్రతిపాదన చేయుచుండెను. మరియు భగవంతుడు, సద్గుణపూర్ణుడు దోషరహితుడు, ఉత్పత్తిశూన్యుడు, జగత్తుకంటె విలక్షణుడని పొగడుచుండెను.

శ్లో. వార్యతాం బుధజనైర్నను హా హా
నైషధర్మ ఇతిచాభి దధానామ్।
కృష్ణపాలిత తమా మనవద్యా
మప్య నన్య శరణాం శరణోత్కామ్ ॥ 30

తా. దుశ్శాసనుడు చీరను లాగుచుండునపుడు ద్రౌపది, జ్ఞానులైన భీష్మాదులారా! దుశ్శాసనుడు నా చీరను లాగుచుండుటను మీరు అడ్డగింపుడు. ఈ జూదమాడుట ధర్మమే కాదు అయ్యో అని

అఱచుచుండెను. అపుడు ఆమెను శ్రీకృష్ణుడు కాపాడెను. ఆమె అజ్ఞానాదిదోషములు లేనట్టిది. భీముడుతప్ప ఆమెకు వేరే రక్షకులు లేకుండిరి. అందువలన రక్షణ పొందుటయందు ఉత్సుకురాలై యుండెను. అట్లే వేదసమూహములు "ఈ జీవపరమాత్మలకు అభేదములను బోధించు అద్వైతమతమును ఖండింపుడు. అయ్యో ఈ అభేదవాదము న్యాయసమ్మతమైనది కానే కాదు", అని చెప్పుచున్నది. దానిని వేదవ్యాసులు విభజించి ప్రమాణగ్రంథముగా జేసిరి. అది అపౌరుషేయము అగుటచే దోషములేనిది. శ్రీ మధ్వాచార్యులను వదలి వేరే రక్షకులు దానికి అపుడు లేకుండిరి. అందువలన అది రక్షణకొరకు కళవళపడుచుండెను.

శ్లో. వేదిజామివ పురా భరతాగ్ర్యః
స స్వయంశ్రుతి తతిం ఖలు దృష్ట్వా।
పుష్టబుద్ధిరకరోత్కరుణాబ్ధి
ర్దుష్ట పక్షదమన స్థిరసంధామ్ ॥ 31

తా. పూర్వము దుశ్శాసనుడు సభయందు ద్రౌపది కేశము మొదలైనవానిని లాగుట కుద్యుక్తుడయ్యెను. అపుడు భరతవంశశ్రేష్ఠులైన భీమసేనులు కౌరవులను చంపునట్లు ప్రతిజ్ఞ చేసిరి. అట్లే దయాళురైన శ్రీ మధ్వాచార్యులు మాయావాదులు అపార్థముచేసి దూషించిన వేదసమూహమును చూచిరి. కుపితులై ఆ అద్వైతమతమును ఖండించుటకై దృఢమైన ప్రతిజ్ఞ చేసిరి.

శ్లో. అవ్యయం సతత మప్యుపభుక్త్వా
విత్తమగ్ర మివదూరయి యాసుః।
జ్యాయసే స గురవే హరిగీతా
భాష్యమేష విరచయ్య తదాదాత్ ॥ 32

తా. ధనవంతుడు తాను పరస్థలమునకు వెళ్ళునపుడు తాను యెంత అనుభవించినను తఱుగని అపారధనమును తన వారికొసగి వెళ్ళును. అట్లు శ్రీ మధ్వాచార్యులు దూరదేశమునకు వెడల నపేక్షించినపుడు వారు భగవద్గీతకు భాష్యము రచించిరి. అమూల్యమైన ఆ గీతాభాష్యమును ఆశ్రమమందు తమ గురువులతో కూడిన శ్రేష్ఠులైన లికుచవంశపు యతులకొసగిరి.

శ్లో. హేతువాదిని విశంకట బుద్ధౌ
తీర్థమర్థయతి గంతు మనుజ్ఞామ్।
తాం దిదేశ పురుషోత్తమ తీర్థ
శ్చింతయన్ స పురుషోత్తమ రక్షామ్॥ 33

తా. విశాలమైన జ్ఞానముగల శ్రీ మధ్వాచార్యులు తాము తీర్థక్షేత్రములకు వెడల నపేక్షించిరి. వారు తమ గురువులైన అచ్యుతప్రేక్షులను తాము దేవకార్యసిద్ధికొఱకు పుణ్యక్షేత్రములకు వెళ్ళవలయుననియు అనుజ్ఞనొసగవలయుననియు కోరిరి. అచ్యుతప్రేక్షులు అనుజ్ఞనొసగి శ్రీ మధ్వాచార్యులను కాపాడవలెనని శ్రీమన్నారాయణుని ధ్యానించిరి.

శ్లో. నీరజా మలయ మండలవృత్త్యై
శ్లాఘితో భువి స దాల్యను యాతః।
సాధుపాంథ పరితాప మపాస్య
న్నుత్తరాం దిశమయా న్మరుదంశః॥ 34

తా. ధూళిలేని గాలి మలయపర్వతమునందుగల శ్రీగంధపు చెట్లపై వీచుచు సువాసనగా నుండును. దానిని తుమ్మెదలు వెంబడించును. అట్టి గాలి మార్గస్థుల తాపమును బాగుగా పోగొట్టుచు ఉత్తరదిక్కునకు వీచును. అట్లే రజోగుణములేని శ్రీ మధ్వాచార్యులు

దక్షిణదేశపు దుర్వాదులను ఖండించి జనుల పొగడ్తలకు పాత్రులైరి. వారిని సజ్జను లనుసరించిరి. వారపుడు దారియందుగల సజ్జనుల వ్యథను నివారించుచు ఉత్తరదిక్కునకు ప్రయాణము చేసిరి.

శ్లో. బుద్ధి శుద్ధి కరగో నికరాఢ్యం
తీర్థజాత ముభయం చ ధరణ్యామ్।
ఆత్మమజ్జనత ఏవ నికామం
పర్యశోధయ దమంద మనీషః॥ 35

తా. భూమియందు అనేక పుణ్యనదులు మనస్సును శుద్ధిగావించు నీటిచే నిండియుండును. శ్రీ పూర్ణప్రజ్ఞులు తమ స్నానముచే ఆ నదులను పరిశుద్ధగావించిరి. అట్లే మనస్సును శుద్ధిగావించు శాస్త్రములను విమర్శించి పరిశుద్ధి గావించిరి.

శ్లో. వాసుదేవ పద సంతత సంగీ
తేజ సాఫల్య మధః కృత శర్వః।
అత్య వర్తత నితాంత మథాసౌ
గాంగ మోఘ మఘ నాశనకీర్తిః॥ 36

తా. ఈ మధ్వాచార్యులు ఎల్లప్పుడు శ్రీమన్నారాయణుని ధ్యానము చేయుచుండిరి. మహేశ్వరునికంటె అధికబలము గలవారై యుండిరి. వీరి కీర్తిని వినుటచేతనే జనుల పాపము పరిహారమగుచుండెను. ఇట్టి మధ్వాచార్యులు తరువాత గంగానదిని దాటిరి. ఒకపుడు శ్రీమన్నారాయణుని పాదసంబంధమును పొందియుండి తదుపరి శివునిచే నడగింపబడిన గంగకంటె ఉత్తములై యుండిరి.

శ్లో. తత్ర తత్రస జగత్రయ చిత్రం
కర్మ శర్మద మనుస్మృతి మాత్రాత్।

సంచరన్ విదధ దాప నరాణాం
గోచరం బదరికాశ్రమ పార్శ్వం । 37

తా. ఆ మధ్వాచార్యులు ఆయా తీర్థక్షేత్రములందు సంచరించుచుండిరి. అచట మూడు లోకములకు ఆశ్చర్యమును కలిగించునట్టి, స్మరణము చేసికొనుటచేతనే సుఖమును కలిగించు కార్యములను చేయుచుండిరి. వారు మనుష్యులకు కనపడు నరనారాయణులుండు బదరికాశ్రమముదగ్గరకు వెళ్లిరి.

శ్లో. మండయన్ భరతఖండ మఖండం
నాదిరాయణ పదోఽత్ర పరోయః ।
తం నమ న్నృచిరధీర్హరి గీతా
భాష్య మార్పయ దుపాయనమస్మై ॥ 38

తా. ఈ బదరికాశ్రమమునందు సమస్త భరతదేశమును అలంకరించుచు శ్రీమన్నారాయణుడు సన్నిహితుడుగా నుండును. శ్రీ మధ్వాచార్యులు నారాయణునకు నమస్కరించి అతనికి తాము క్రొత్తగా రచించియున్న భగవద్గీతాభాష్యమును కానుకగా నిచ్చిరి.

శ్లో. ప్రీతయేఽస్య పురతో వరభాష్యం
వాచయన్ స జనతా మపసార్య ।
వచ్మి శక్తిత ఉరుక్రమ గీతా
భాష్యమిత్య కథయత్పురుసంఖ్యః ॥ 39

తా. తరువాత శ్రీ మధ్వాచార్యులు అచట చేరియున్న జనులను దూరము వెళ్లునట్లు చెప్పి తాము రచించిన భగవద్గీతా భాష్యమును శ్రీమన్నారాయణుని యెదుట వారిని సంతోషపెట్టుటకు చదువనారంభించిరి. నేను నా శక్తిననుసరించి చెప్పగలననిరి.

శ్లో. ఏతదర్థ మతిసూక్ష్మ మపిత్వం
శక్తఏవ నయనార్థ సమస్తమ్ ।
తేనలేశత ఇతీహ పదం
స్యాదిత్య గద్యత జగజ్జనకేన ॥ 40

తా. శ్రీ మధ్వాచార్యులు తాము వ్రాసిన భగవద్గీతాభాష్యపు మంగళ శ్లోకమునందు శక్తితః యను పదమును చేర్చియుండిరి. ఆ పద్యమును శ్రీమన్నారాయణుని యెదుట వారు చదువుచున్నపుడు "భగవద్గీతార్థము నీవు పూర్తిగా చెప్పుటకు శక్తుడవైయున్నను పూర్తిగా చెప్పలేదు. అందుచే ఈ శ్లోకమునందు నీవు ఉపయోగించిన 'శక్తి ననుసరించిన' అను అర్థమును ఒసగు శక్తితః అను శబ్దమునకు బదులుగా 'లేశతః' అను శబ్దమును చేర్చుమని" శ్రీమన్నారాయణుడు చెప్పెను.

శ్లో. తేన తత్ప్రవచనే విహితేఽలం
శుశ్రువు ప్రశయితా అపిశిష్యాః ।
ఉచ్యతా మితి ముహుః స ప్రథివ్యా
స్ఫాలనం పదమహో హరిణోక్తమ్ ॥ 41

తా. శ్రీ మధ్వాచార్యులు గీతాభాష్యమును శ్రీ నారాయణుని యెదుట బాగుగా శిష్యులకు చెప్పిరి. తరువాత అందరు పడుకొనిరి. అపుడు నారాయణుడు సంతోషమును పొంది మరల చెప్పుము చెప్పుమని నేలనుకొట్టి శబ్దముచేసి చెప్పెను. నారాయణుడు చెప్పిన ఆ మాటను అచట పడుకొనియున్న శ్రీ మధ్వాచార్యుల శిష్యులు వినిరి.

శ్లో. శబ్దభేద మవధార్య తమర్చా
సన్నిషణ్ణ వపుషః పరమస్య ।

తస్యభావ విదమంద మనీషః
ప్రోత్థితః ప్రవచనం వ్యధిదైభ్యః ॥ 42

తా. శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు అచటగల విగ్రహమునందు సన్నిహితుడై యున్న శ్రీమన్నారాయణుని 'ఉ వ్యక్తాం' అను శబ్దమే శేషముగ ఏక మనస్సుతో పాలించిరి. వారి యభిప్రాయమును తెలిసిన వారై మరల లేచి శిష్యులకు ఈ గీతాభాష్యము నుపదేశించిరి.

శ్లో. మజ్జనం వ్యధిత శీతలగంగా
వారినిత్య మరుణోదయకాలే।
యత్ స్పృశంతి ననరా హిమభీతా
అంశ ఏష పృషతా మధిపస్య॥ 43

తా. ఆ బదరికాశ్రమమునందుగల గంగానదీ నీరు మిక్కిలి చల్లగానుండును. అచటగల జనులు చలికిబెదరి ఆ నీటిని తాకరు. అట్టి చల్లని గంగయందలి నీటిలో ముఖ్యప్రాణావతారులైన ఈ మధ్వాచార్యులు నిత్యమును అరుణోదయకాలములందు స్నానము చేయుచుండిరి.

శ్లో. కాష్ఠమౌన మదధా దుపవాసం
శుద్ధమప్య కృత శుద్ధ హృదివ్భన్।
నిత్య తుష్ట హరితోష విశేషం
చింతయన్ ప్రభు మనంత మతాంతః॥ 44

తా. శ్రీమన్నారాయణుడు ఆ మధ్వాచార్యులందు ఎల్లప్పుడు సంతుష్టుడై యుండును. ఇట్లున్నను శుద్ధమైన మనస్సుగలవారు శ్రీమన్నారాయణుని మిక్కిలి ప్రీతిని అపేక్షించి శ్రీ నారాయణుని

దేవాలయమునందు కూర్చొని ఆ నారాయణుని ధ్యానించుచు స్థిర మౌనమును పొంది ఉపవాసమును చేసిరి.

శ్లో. ప్రైరయత్స్వ చరణే రతచిత్తం
మధ్వమత్ర దిన మండలమేనం।
స్వాశ్రమోప గమనాయ ముకుందో
దీప్తిదృష్టి విదితాగతి రన్యైః॥ 45

తా. అపుడు శ్రీ వేదవ్యాసులు ఆ నారాయణ దేవాలయమునకు వచ్చిరి. వారిరాకను ఇతరులు వారి అత్యంత ప్రకాశముచే కనిపెట్టిరి. ఆ వేదవ్యాసులు అచట నలుబదియెనిమిది రోజులనుండి తమ్ము ధ్యానించుచున్న శ్రీ మధ్వాచార్యులను తమ ఆశ్రమమునకు వచ్చునట్లు ప్రేరేపించిరి.

శ్లో. నక్తమేవ భగవత్యుపయాతే
ప్రోదితే సతి సహస్ర మరీచౌ।
మౌనవాన లిఖ దుత్తమచిత్తః
శిష్య శిక్షణ పరః కరుణావాన్॥ 46

తా. శ్రీ వేదవ్యాసులు ఈరీతి తెలిపి రాత్రియందే తమ ఆశ్రమమునకు వెడల తెల్లవారెను. అపుడు మౌనవంతులై మాటలాడకున్న శ్రీ మధ్వాచార్యులు దయతో తాము వేదవ్యాసాశ్రమమునకు పోవు విషయమును శిష్యులకు వ్రాసిపంపిరి.

శ్లో. నేదృశం స్థల మలం శమలఘ్నం
నాస్య తీర్థ సలిలస్య సమంవాః।
నాస్తి విష్ణు సదృశం ననుదైవం
నాస్మదుక్తి సదృశం హితరూపం॥ 47

తా. పాపమును పూర్తిగా పరిహరించు ఇట్టిది మఱియొక స్థలము లేదు. ఇచటగల గంగాతీర్థజలమునకు సమానమైన జలము వేరే లేదు. మా మాటకు సరియైన మిక్కిలి హితమును కల్గించు మఱియొకమాట లేదు. శ్రీ మహావిష్ణువుకు సరియైన మఱియొక దేవత లేనేలేదు.

శ్లో. యాతితాప దధునైవ జనోనయం
వ్యాసరూప మజితం ప్రతి దృష్టుః।
ఆవ్రజేదిహ నవానహి వేద
స్వస్తివో౽స్త్వితి యయావథ మధ్వః ॥ 48

తా. నేను ఇప్పుడే వేదవ్యాసరూపియైన శ్రీ నారాయణుని చూచుటకు ఇచటినుండి వెళ్లెదను. మరల నేను ఇచటికి వచ్చెదనో లేదో నాకు తెలియదు. అది ఆ వేదవ్యాసులకు తెలియును. మీకు క్షేమమగునుగాక అని వ్రాసిరి. తరువాత అచటినుండి మధ్వాచార్యులు వెళ్లిరి.

శ్లో. నాథనాథ బతనో౽త్ర వినాథాన్
మాత్యజోరు కరుణో భగవంస్త్వమ్।
నోదితం స్మృత మపీతి హి శిష్యైః
స్వామినో౽భిమత భంగ భయేన ॥ 49

తా. స్వామీ! పూజ్యులైన ఆచార్యులారా! దయామయులైన మీరు అనాథులైన మమ్ము ఈ పరస్థలమందు వదలి వెళ్ళకుడు. అయ్యో! అని శిష్యులు ఆచార్యులను వేడుకొనవలయునని మనస్సునందాలోచించిరి గాని వారట్లు వేడుకొనినచో దయామయులైన గురువులు తమ ప్రయాణమును నిలిపివేయుదురను కారణముచే గురువుగారి యిష్టార్థము చెడునని భయపడి వారట్లు వేడుకొనలేదు.

శ్లో. సద్గురోర్న విరహం సహమానః
సత్యతీర్థ యతిరన్వగమత్తమ్।
యస్త్రితార మితరా నుతశాథా
స్వార్థమగ్ర్య మశృణో త్పురుసంఖ్యాత్ ॥ 50

తా. సత్యతీర్థ యతీంద్రులు శ్రీ మధ్వాచార్యులచే ఇతరేయ పుత్రుడైన మహిదాసు కనిపెట్టిన ఐతరేయోపనిషత్తుయొక్క శ్రేష్ఠ అర్థమును మూడుసార్లు విని తెలిసికొనియుండిరి. వారు గురు మధ్వుల విరహమును సహింపలేనివారై గురువులను వెంబడించిరి.

శ్లో. దురమార్గ గత మప్యనుధావన్
రావనో౽యమ కుటీభవతీనే।
లీలయా సజవమాక్ర మమాణం
వ్యాశ్రయాంతర సుదూర శిలాను ॥ 51

తా. ఆ సత్యతీర్థ యతీంద్రులు మధ్వాచార్యులు రాళ్ళు, ముండ్లచే నిండిన దుర్గమ మార్గమునందు వెళ్ళుచున్నను వారిని వెంబడించుచుండిరి. సూర్యుడు అస్తమించుచుండెను. ఆచార్యులుమధ్య మధ్య సంబంధము లేని పెద్ద పెద్ద బండలమీద అనాయాసముతో ఎగిరి ఎగిరి వేగముగా వెళ్లుచుండుటవలన వారిని వెంబడింప సాధ్యము కాకుండెను.

శ్లో. అనివృత్తవ పుషా గురుణారాత్
పాణినా హ్యభినయేన నునున్నః।
త్రస్తధీరతి యయాస ముహూర్తాత్
తద్దినోపగత మార్గము శేషమ్ః 52

తా. ఇట్లు సత్యతీర్థులు వెంబడించిపోవుచుండ గురువులు ఒక్కసారి కొంచెము వెనుక తిరిగిచూచి వెంబడించుచున్న

శిష్యులను చూచి మీరు వెనుకకు వెళ్ళుడు. నాతో రావలదు. అని సన్న చేసిరి. సచ్ఛిష్యులు ఆ పర్వతమునందు హింసచేయు మృగములచే భయపడియున్నను ఆయా ఆ దినము పోగల దారినంతయును గురువుల అనుగ్రహముచే రెండు గడియలలోనే దాటి ముందున్న వారిని కలిసిరి.

శ్లో. ఆశ్రమే నిజజనానిహ దృష్ట్వా
తం ప్రసాద మహిమా న మనుష్య।
ప్రోచ్య తత్ప్లవనమ ప్యతిచిత్రం
తస్యతై స్పృహా సదా స్మరదేషః ॥ 53

తా. ఈ సచ్ఛిష్యులు ఆనందమఠమందుగల తమ జనులను చూచిరి. శ్రీ మధ్వాచార్యులు అనుగ్రహముచేసి తమ్ము వెనుకకు పంపిన క్రమమును, ఆచార్యులవారు ఒక బండనుండి మఱియొక బండకు ఎగిరి ముందుకుపోవుచున్న విచిత్రరీతిని చెప్పిరి. అట్లు వారు ఆ జనులతో ఎల్లప్పుడును ఆచార్యులను స్మరించుచుండిరి.

శ్లో. వానరేంద్ర ఇవ వాయుజవోఽసౌ
భీమసేన ఇవ దానవ భీమః।
ఉల్లలాస గిరిపుంగవ శృంగే
సవ్రజన్ వృజిన నాశన నామా ॥ 54

తా. శ్రీ మధ్వాచార్యుల నామస్మరణచేతనే పాపము పరిహారమగును. ఇట్టి ఆచార్యులు హిమాలయపు శిఖరమునందు ఒక బండనుండి మఱియొక బండకు ఎగిరిపోవుచుండిరి. అపుడు వారు గాలివలె వేగముగా సముద్రమును దాటుచున్న హనుమంతునివలెను సౌగంధికవనమునకు పోవుచు దానవులకు భయమును గలిగించుచున్న భీమసేనునివలెను ప్రకాశించిరి.

శ్లో. బహుసత్వగణం సవికంస మహా
విషమోషి మహో హిమవంతమయమ్।
విషమోషి మహో హిమవంతమయ
స్నగమైషిత ఫుల్ల ద్రుగస్తభయః ॥ 55

తా. మాంచిన ఆకాశమువలె భయములేక వెళ్ళుచున్న ఆ పూర్ణప్రజ్ఞులు హిమాలయమును చూచిరి. ఆ పర్వతమునందు నానావిధములైన పక్షులు, వివిధములైన ప్రాణులు, విషమును కార్చుచున్న పాములు నిండియుండెను. ఆ కొండ వాటిని కాపాడుచుండెను.

శ్లో. సుహసిత కమలాకరోప గూఢం
సుజన సుపార్థ మనంతభోగశయ్యమ్।
వికసిత సుమనోఘటాగ ముచ్ఛం
మరకతరత్న మయస్థలాగ్ర్య శోభమ్॥ 56

తా. శ్రీమన్నారాయణుడు నవ్వుచున్న లక్ష్మీదేవియొక్క చేతులతో నాలింగనము సేయబడియున్నాడు. సజ్జనులకు సౌఖ్యమును కల్గింప నాలుగు నెలలు శేషునను శయ్యయందు శయనించియున్నాడు. సంతోషమును పొందిన దేవతలందు అంతర్యామియై యుండును. సర్వోత్తముడు గరుడపచ్చలవలె ప్రకాశించు నీలమైన శరీరము గలవాడు. ఈ హిమవత్పర్వతము అతనివలె వికసించిన తామరలచే నిండియున్నది. సజ్జనుల భోగముకొఱకు లెక్కలేని పూలమాలల పడకలుగలది. వికసిన పూలచెట్లచే ప్రకాశించునది, మరకతమణియొక్క భూములచే శోభించుచున్నయది. శ్రీ మధ్వాచార్యులు ఇట్టి హిమవత్పర్వతమును చూచి దీనివలెనున్న శ్రీమన్నారాయణుని ఔత్సుక్యముచే స్మరించిరి.

శ్లో. పాదోపాంతనమన్మహా మునిగణం హేమప్రదీప్తాంబరం
శ్రీమద్రత్న కలాపమగ్ర్య కటకై ర్విభ్రాజితం హాటకైః।

దృష్ట్వాతం ధరణీధరం సువనమాలోల్లాసినం సుందరం
స్వానందాకృతి మస్మరన్మురరిపుం స్వానంద తీర్థస్తదా ॥

తా. శ్రీమన్నారాయణుని కాళ్లకు మహర్షులు నమస్కరించుచుందురు. అతడు పీతాంబరమును ధరించియుండును. రత్నాలంకారములను ధరించియుండును. వనమాలలను ధరించి సుందరుడై యుండును. నిర్దోషానంద స్వరూపుడై యుండును. అట్టి హిమాలయము పాదమునందు మహర్షులు నమస్కరించుచుందురు. రత్నములచే నిండియుండును. బంగారపు గడియములచే విరాజిల్లుచుండును. వనములపంక్తులచే విరాజిల్లుచు సుందరమై యుండును. ఇట్టి ఆనందమును కలిగించు ఆకారముగల హిమవత్పర్వతమును చూచి శ్రీమధ్వాచార్యులు శ్రీమన్నారాయణుని ఉత్సాహముతో ధ్యానము చేసిరి.

ఇతి శ్రీమత్కవికులతిలక త్రివిక్రమ పండితాచార్య సుత
శ్రీమన్నారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమధ్వ
విజయే మహాకావ్యే ఆనందాంకే బదరీనారాయణాయ
గీతా భాష్యార్పణం నామషష్ఠ స్సర్గః ॥

ఆరవ సర్గము ముగిసినది.

శ్రీ సుమధ్వ విజయము

సప్తమ స్సర్గము

శ్లో. అథ హైమవతే తటాంతరే
బదరీషండ విశేష మండితమ్ ।
పరమాశ్రమ మాశ్రయం శ్రియః
సకలజ్ఞః స దదర్శ విశ్రుతమ్ ॥ 1

తా. సర్వజ్ఞులైన ఆ మధ్వాచార్యులు తరువాత హిమాలయపు మఱియొక పాదమునందు ఉత్తమమైన ఉత్తర బదరికాశ్రమమును చూచిరి. ఆ ఆశ్రమము రేగుచెట్లచే అలంకారముగా శోభించుచు ప్రసిద్ధమైయుండెను.

శ్లో. హిమవర్ష రవి ప్రభాసహాః
పృథుసత్ర ప్రథితా ద్విజాశ్రయాః ।
అపి విష్ణుపద స్పృశోఽలస
న్నధయే యత్ర విచిత్రశాఖినః ॥ 2

తా. ఈ బదరికాశ్రమమందు వివిధ వృక్షములు కనులపండువై యుండెను. అవి మంచు, వాన, యెండలను ఓర్చుచుండెను. పెద్ద పెద్ద అడవులందు విస్తారముగా పెరిగి ప్రసిద్ధమైయుండెను. పక్షులు వాటియందు గూళ్ళను కట్టుకొని ఆశ్రయించుకొని యుండెను. ఆకాశమును తాకునంతటి యెత్తుగా నుండెను. ఇట్లే అచట నానావిధములైన వేదభాగములకు సంబంధించిన మహర్షులుండిరి. వారు హిమము వర్షము, ఎండను సహించి తపస్సు చేయుచుండిరి. గొప్ప యజ్ఞములను చేయుటచే ప్రసిద్ధులైన బ్రాహ్మణుల కాశ్రయులై యుండిరి. శ్రీ విష్ణుపాద ధ్యానమునందు ఆసక్తులై ప్రకాశమానులై యుండిరి. ఇట్టి బదరికాశ్రమమును చూచిరి.

శ్లో. శ్రవణామృత గీర్భిరద్భుతైః
శుకముఖ్యైః శుభపక్షి భిర్యుతామ్।
కమలేక్షిత మస్థిరాంతరై
రపి హంసైః పరమై రమేచకైః ॥ 3

తా. ఆ బదరికాశ్రమమందు చెవులకు ఇంపుగా మాటలాడు చిలుక మొదలైన పక్షులుండెను. వాని రెక్కలు మనోహరమై యుండెను. మరియు తామరలందు ఆసక్తమైన మనస్సుగల తెల్లని ఉత్తమ హంసలుండెను. అవి కాక చెవుల కింపైన భగవంతుని గుణములను వర్ణించు శుకాచార్యులు మొదలైన బ్రాహ్మణు లుండిరి. వారు ఉత్తమమైన వైష్ణవ సిద్ధాంతము నవలంబించియుండిరి. మరియు శ్రీ రమాపతిని ధ్యానించుచున్న శుద్ధులైన సన్యాసులుండిరి. అట్టి ఆశ్రమమును చూచిరి.

శ్లో. సుమనో నికరేణ పూరితం
స్వమనోభీష్టద మల్ప దుర్గమమ్।
అపరస్పర మత్సర ప్రజం
ననువైకుంఠ మివాచ్యుతాలయమ్॥ 4

తా. శ్రీమన్నారాయణుని వాసస్థానమైన వైకుంఠలోకము దేవతలచే నిండియుండును. భక్తుల మనస్సుకు కోరినదాని నిచ్చును. జ్ఞానభక్త్యాదులు లేనివారికి ప్రవేశింప నలవికాకుండును. అచటగల వారు పరస్పరము ద్వేషము లేనివారు. అట్లే ఈ బదరికాశ్రమము, పుష్పములు మరియు మునుల సమూహముచే నిండియుండును. భగవద్భక్తుల కిష్టార్థములనిచ్చును. భక్తిజ్ఞానాదులు లేనివారికి ప్రవేశింపరానిది. పరస్పర ద్వేషము లేని జనులచే నిండినది. శ్రీమన్నారాయణుని అవతారరూపులైన వేదవ్యాసులకు నివాసస్థానమైనది. ఇట్టి బదరికాశ్రమమును శ్రీమధ్వాచార్యులు చూచిరి.

శ్లో. త మిమం ప్రవిశంత మాశ్రమం
ద్వ్యధిక త్రింశదుదార లక్షణం।
గుణసార విదః కుతూహలాత్
అవలోక్యర్షయ ఇత్య చింతయన్॥ 5

తా. ఆ బదరికాశ్రమమందున్న మునులు మనుష్యుల గుణముల సారమును తెలిసినవారై ఆ ఆశ్రమమును ప్రవేశించుచున్న ముప్పదిరెండు ఉత్తమ లక్షణములుగల ప్రసిద్ధులైన ఆ మధ్వాచార్యులను చూచి యిట్లు చింతించిరి.

శ్లో. కనకా తులతాల సన్నిభః
కమలాక్షో విమలేందు సన్ముఖః।
గజరాజ గతిర్మహాభుజః
ప్రతియాన్ కోఽయమపూర్వ పూరుషః॥ 6

తా. వ్యాసుల కభిముఖముగా పోవుచున్న యితడు బంగారపు తాటిచెట్టువలె ఉన్నతుడై యున్నాడు. ఇతని కన్నులు తామరవలెనున్నవి. ముఖము కళంకములేని చంద్రునివలెనున్నది. ఏనుగువలె నడచుచున్నాడు. ఈ క్రొత్త మనుష్యుడెవరు!

శ్లో. అతి శాంతవపుర్నిశా కరః
స్వయమేకాంత ఖరో దివాకరః।
ఇతి నాస్య గుణార్ణవాకృతే
రుపమానం భువనేషు లభ్యతే॥ 7

తా. చంద్రుని శరీరము సౌమ్యమైనది. సూర్యుడత్యంత తీక్ష్ణుడు. ఇట్లు సకల సద్గుణములచే సముద్రమును బోలు ఆకారముగల ఇతనికి లోకములందు సరిపోలు వస్తువే దుర్లభమై యున్నది.

శ్లో. పరమాశ్రమిణాం గతశ్రమో
నను చిహ్నాని బిభర్తి ధీరధీః।
అపి మానుష భావ విగ్రహో
విపులం విస్మయ మాతనోతి నః॥ 8

తా. ఇతని కాయాసమే లేదు. పరస్థలమైనను భయము లేక స్థిరమనస్కుడై యున్నాడు. సన్యాసి చిహ్నములు గల దండకమండలము మొదలైనవానిని ధరించియున్నాడు. మనుష్యుడైనను ఇతడు మనకు మిక్కిలి ఆశ్చర్యమును కలిగించుచున్నాడు.

శ్లో. చతురశ్చతురాననః స్వయం
పవనో వా ప్రతిరూప ఆవ్రజన్।
శ్రుతినాథ దిదృక్షయాన్యథా
నఖలు స్యాన్నిఖిలాగ్య్రలక్ష్మవాన్॥ 9

తా. ఇతడు శ్రీ వేదవ్యాసులను చూచుటకు వచ్చుచున్నాడు. సన్యాసివేషమును దాల్చియున్నాడు. ఇతడు సాక్షాత్ చతుర్ముఖ బ్రహ్మయో? లేక వాయువో? కాకున్నచో అన్ని సులక్షణములు గలవాడుగా నుండజాలడు.

శ్లో. అవలోకిత లక్షణః సతైః
ఇతి సంచింత్య కుతూహలాకులైః।
అవిలంబ గతిర్న్యభాలయ
త్తరుమారాత్పురపాద పోత్తమమ్॥ 10

తా. మునులు కుతూహలముతో నిట్లు ఆలోచించి ఆ మధ్వాచార్యుల లక్షణములను చూచిరి. ఆచార్యులు వెంటనే ముందుకు వెళ్లుచు దూరమునందు కల్పవృక్షమువలెనున్న ఒక రేగుచెట్టును చూచిరి.

శ్లో. మసృణత్వచ మున్నతం తతం
బహుశాఖా ఘనమాన రత్నకం।
భగవంత మనంత మంతికే
స్థిత మీశస్య విశేషణాయ వా॥ 11

తా. ఆ చెట్టుయొక్క చర్మము మృదువై యుండెను. అది యెత్తుగా కొమ్మలచే గొడుగువలె నల్లుకొనియుండినది. దాని కొమ్మలు వామువదుగవలెనుండి వానియందు రత్నములవలె పూలు వికసించియుండెను. ఇట్టి చెట్టును చూడగా, మృదువై, శ్రేష్ఠమై, చుట్టును రత్నములుగల పడగలను విప్పుకొనిన మహాశేషుడు ప్రభువులైన వేదవ్యాసులను సేవింప దగ్గర వచ్చి నిల్చియున్నాడో యను నట్లుండెను.

శ్లో. అతి చిత్ర విచిత్ర పత్రిణాం
బహువర్ణం హరిగో నివారకం।
మునినందన మిందిరాపతే
రధికేష్టం పతతా మివాధిపమ్॥ 12

తా. గరుడుడు వివిధ వర్ణపు రెక్కలు గలవాడు. నానా వర్ణములు గలవాడు. ఇంద్రుని వజ్రాయుధమును అడ్డగించువాడు. తండ్రి కశ్యపులను సంతోషింపజేయువాడు. శ్రీమన్నారాయణునకు వాహనమగుటచే మిక్కిలి ప్రియుడు. అట్లే మిక్కిలి ఆశ్చర్యమును కల్గించు నానావర్ణములుగల అనేకవిధములైన ఆకులు దట్టముగా నుండుటచే సూర్యుని కిరణములను అడ్డగించునది. మునులకు సంతోషమును గలిగించునది, శ్రీ వ్యాసులకు మిక్కిలి ప్రియమైనది. ఇట్టి వృక్షమును శ్రీమధ్వాచార్యులు చూచిరి.

శ్లో. అమృతాత్మ మహాఫలప్రదం
దురవాపం హరిభక్తి వర్జితైః।

శ్లో. పరమాశ్రమిణాం గతశ్రమో
    ననుచిహ్నాని బిభర్తి ధీరధీః ।
అపిమానుష భావ విగ్రహో
    విపులం విస్మయ మాతనోతినః ॥ 8

తా. ఇతని కాయాసమే లేదు. పరస్థలమైనను భయములేక స్థిరమనస్కుడై యున్నాడు. సన్యాసి చిహ్నములు గల దండకమండలము మొదలైనవానిని ధరించియున్నాడు. మనుష్యుడైనను ఇతడు మనకు మిక్కిలి ఆశ్చర్యమును కలిగించుచున్నాడు.

శ్లో. చతురశ్చతురాననః స్వయం
    పవనోవా ప్రతిరూప ఆవ్రజన్ ।
శ్రుతినాథ దిదృక్షయాన్యథా
    నఖలు స్యాన్నిఖిలాగ్య్రి లక్ష్మవాన్ ॥ 9

తా. ఇతడు శ్రీ వేదవ్యాసులను చూచుటకు వచ్చుచున్నాడు. సన్యాసివేషమును దాల్చియున్నాడు. ఇతడు సాక్షాత్ చతుర్ముఖ బ్రహ్మయో? లేక వాయువో? కాకున్నచో అన్ని సులక్షణములు గలవాడుగా నుండజాలడు.

శ్లో. అవలోకిత లక్షణః సతైః
    ఇతి సంచింత్య కుతూహలాకులైః ।
అవిలంబ గతిర్న్యశామయ
    త్తరుమారా త్పురపాద పోత్తమమ్ ॥ 10

తా. మునులు కుతూహలముతో నిట్లు ఆలోచించి ఆ మధ్వాచార్యుల లక్షణములను చూచిరి. ఆచార్యులు వెంటనే ముందుకు వెళ్లుచు దూరమునందు కల్పవృక్షమువలెనున్న ఒక రేగుచెట్టును చూచిరి.

శ్లో. మసృణత్వచ మున్నతం తతం
    బహుశాఖా ఫణసూన రత్నకం ।
భగవంత మనంత మంతికే
    స్థిత మీశస్య నిషేవణాయ వా ॥ 11

తా. ఆ చెట్టుయొక్క చర్మము మృదువై యుండెను. అది ఎత్తుగా కొమ్మలచే గొడుగువలె నల్లుకొనియుండినది. దాని కొమ్మలు పాముపడగవలెనుండి వానియందు రత్నమువలె పూలు వికసించియుండెను. ఇట్టి చెట్టును చూడగా, మృదువై, శ్రేష్ఠమై, చుట్టును రత్నముగల పడగలను విప్పుకొనిన మహాశేషుడు ప్రభువులైన వేదవ్యాసులను సేవింప దగ్గర వచ్చి నిల్చియున్నాడో యనునట్లుండెను.

శ్లో. అతి చిత్ర విచిత్ర పత్రిణం
    బహువర్ణం హరిగో నివారకం ।
మునినందన మిందిరాపతే
    రధికేష్టం పతతా మివాధిపమ్ ॥ 12

తా. గరుడుడు వివిధ వర్ణపు రెక్కలు గలవాడు. నానా వర్ణములు గలవాడు. ఇంద్రుని వజ్రాయుధమును అడ్డగించువాడు. తండ్రి కశ్యపులను సంతోషింపజేయువాడు. శ్రీమన్నారాయణునకు వాహనమగుటచే మిక్కిలి ప్రియుడు. అట్లే మిక్కిలి ఆశ్చర్యమును కల్గించు నానావర్ణములుగల అనేకవిధములైన ఆకులు దట్టముగా నుండుటచే సూర్యుని కిరణములను అడ్డగించునది. మునులకు సంతోషమును గలిగించునది, శ్రీ వ్యాసులకు మిక్కిలి ప్రియమైనది. ఇట్టి వృక్షమును శ్రీమధ్వాచార్యులు చూచిరి.

శ్లో. అమృతాత్మ మహాఫలప్రదం
    దురవాపం హరిభక్తి వర్జితైః ।

శ్రితసాధు పురాణ భారతం
నిగమం మూర్త మివోరుశాఖినమ్ ॥ 13

తా. వేదము చదువువారికి మోక్షరూప మహాఫలము నొసగును. అవైష్ణవులకు చదువ నశక్యమైనది. ఉత్తమ పురాణ, భారతాదుల అర్థమును ప్రతిపాదించునది. ఐతరేయము, కౌషీతకశాఖల మొదలైన శాఖలచే కూడియున్నది. ఈ చెట్టు శరీరమును ధరించిన వేదమువలె పురాణములను పోగొట్టు పెద్దపెద్ద పండ్లను ఇచ్చునది. విష్ణుభక్తి లేనివారికి పొందనశక్యమైనది. లెక్కలేని కొమ్మలు గలది. శ్రీమధ్వాచార్యులు ఇట్టి చెట్టును చూచిరి.

శ్లో. అథ తస్య సవేదికాంతరే
సువిశాలే విమలే మనోహరే।
అవలోకిత వా ననంతధీ
ర్దివి దేవానివ తాపసోత్తమాన్ ॥ 14

తా. తరువాత శ్రీమధ్వాచార్యులు ఆ చెట్టుయొక్క మిక్కిలి విశాలమైన శుద్ధమైన సుందరమైన వేదికమీద ప్రకాశించుచున్న శ్రేష్ఠులైన మునులను చూచిరి. ఆ మునులు దేవలోకమందుగల దేవతవలె నుండిరి.

శ్లో. అపి సప్తతయా విరాజితాన్
గత సంఖ్యాన్ గుణినో గుణోజ్ఝితాన్।
అపి మన్యుమదాది వర్జితాన్
గతభోగాన్ పవనాశనాన్ సదా ॥ 15

తా. అచట మునులు అనేకులు జటలను ధరించిన సన్యాసులై జ్ఞానభక్త్యాదులచే కూడియుండిరి. కోపమును, అహంకారమును, విషయభోగములను వదలి పాములవలె గాలినిమాత్రము సేవించి జీవించుచుండిరి. ఇట్టి మునులను శ్రీమధ్వాచార్యులు చూచిరి.

శ్లో. మునిమండల మధ్యవర్తినం
త్రిజగన్మండల మండనాయితమ్।
ఇహ సత్యవతీసుతం హరిం
పరిపూర్ణ ప్రమతిః సమైక్షత ॥ 16

తా. ఆ మునులమధ్య సత్యవతీదేవి కుమారుడైన వేదవ్యాసులు ఆ చెట్టు క్రింది వేదికపై కూర్చునియుండిరి. ఆ వేదవ్యాసులు మూడులోకములకు అలంకారమువలె నుండిరి. వారిని శ్రీమధ్వాచార్యులు చూచిరి.

శ్లో. నిజహృత్కమలేఽతి నిర్మలే
సతతం సాధు నిశామయన్నపి।
అవలోక్య పునః పునర్నవం
తమసౌ విస్మిత ఇత్య చింతయత్ ॥ 17

తా. శ్రీ పూర్ణప్రజ్ఞులు, కామక్రోధాదులు లేనివారైనందున మిక్కిలి స్వచ్ఛమైన తమ హృదయమను పద్మమునందు శ్రీ వేదవ్యాసులను ఎల్లప్పుడు చూచుచుండురు. అయినప్పటికిని ఈ బదరికాశ్రమమందు నివసించుచున్న శ్రీ వ్యాసులు వారికి క్రొంగ్రొత్తవారై కనిపించిరి. అందుచే వారు ఆశ్చర్యముతో నీరీతి నాలోచించిరి.

శ్లో. అగణేయ గుణార్ణవోఽమలః
స హి నారాయణ ఏష కేవలమ్।
విధినాను స్మృతం పరాశరా
త్సుషువే సత్యవతీ కిలాత్రయమ్ ॥ 18

తా. ఈ వ్యాసులు సకలగుణపూర్ణుడైన దోషములేని సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే అయియున్నారు. వీరు చతుర్ముఖబ్రహ్మయొక్క ప్రార్థనచేత భూమియందు పరాశరమునిచే సత్యవతికి పుత్రుడై యవతరించియున్నారు.

శ్లో. భవలేఽస్య మనః పయోనిధౌ
సదనుక్రోశ గిరీంద్రలోలితే।
ప్రకటీ భవతిస్మ సుందరీ
దయితా దైత్యరిపో స్త్రయీమయీ ॥ 19

తా. శ్రీ వేదవ్యాసులు సజ్జనుల దుఃఖమును పరిహరింపదలచి తమ కత్యంత ప్రియమైన వేదములను విభజించి సజ్జనుల కొసగిరి. అది క్షీరసముద్రమును దేవదానవులు మందరపర్వతముచే చిలికినపుడు సుందరియైన శ్రీమహాలక్ష్మి జనించిన దానితో పోల్చదగును.

శ్లో. ఇతఏవ పురాణ గౌరగా
స మహాభారత పారిజాతకే।
సతిజాతవతి వ్యజాయత
ప్రవరం సూత్రగణామృతం స్వయమ్ ॥ 20

తా. ఈ వేదవ్యాసులే మహాభారతము, మఱియు పదునెని మిది పురాణములను రచియించిరి. తరువాత బ్రహ్మతత్వమును నిశ్చ ష్టముగా బోధించు నాలుగు అధ్యాయముల బ్రహ్మసూత్రములను విరచించిరి. అది క్షీరసముద్రము నుండి చంద్ర పారిజాతవృక్షములు పుట్టిన తరువాత దేవదానవులకు ముఖ్యముగా కావలసిన అమృతము పుట్టినట్లయినది.

శ్లో. నిరవగ్రహ మూర్వనుగ్రహం
విదధ త్వాందు సుతాది సజ్జనే।
అవనావ వనాయ సంవిదాం
సుచిరాయైషచ చార చారుగీః ॥ 21

తా. మధురముగ మాట్లాడునట్టి శ్రీ వేదవ్యాసులు ఈ భూమి యందంతట చాలకాలము సంచారము చేయుచు పాండవులు మొద లైన సజ్జనులకు పూర్ణానుగ్రహమును చేయుచుండిరి. తత్త్వజ్ఞానమును ప్రచారము చేయుచు జ్ఞానులను కాపాడుచుండిరి.

శ్లో. అధునా కలికాలవృత్తయే
సవితేవ క్షణదాను వృత్తయే।
జనదృగ్విషయత్వ మత్యజ
దృగవా న్నాశ్రమమావ సన్నిమమ్ ॥ 22

తా. ఇపుడు ఈ వేదవ్యాసులు తాము పూర్వమువలె భూమియందు సంచరించినచో కలికాలము నడువక కృతయుగమే అగునని భావించి యీ బదరికాశ్రమమందు సామాన్యజనులకు కనబడనట్లు వాసమైయున్నారు. అది సూర్యుడు రాత్రియగుటకొఱకు కనబడనట్లు...

శ్లో. తదిదం వపురస్య దృశ్యతే
దలితేందీవర సుందరద్యుతి।
పరమాజిన యోగపీఠగం
మమ చేతో నయనాభి నందనమ్ ॥ 23

తా. నా మనస్సునకు కన్నులకు ఆనందము నొసగుచు కనబడుచున్నవారే ఆ పూజ్య వేదవ్యాసులు. వీరి శరీరము వికసించిన నల్లకలువలవలె సుందరకాంతి గలదై యున్నది. వీరు ఉత్తమమైన కృష్ణాజినాసనముపై ఆశీనులై యున్నారు.

శ్లో. అగణేయ గుణైః సుపూరితం
పరిపూరా గణితాత్మ సద్గుణైః।
ఇదమస్త సమస్త దూషణం
సచిదానందమయం హి కేవలమ్ ॥ 24

శ్లో. ధవలేఒస్య మనః సమాధిభో
పదముక్రోశ గిరీంద్రలోలితే ।
ప్రకటీ భవతిస్మ సుందరీ
దయితా వైకుంఠతో ప్రయాణయా ॥ 19

తా. శ్రీ వేదవ్యాసులు సజ్జనుల దుఃఖమును పరిహరింపవలెనని తమ కర్తవ్యంగా నిశ్చయించి వేదములను విభజించి సజ్జనుల కొసగిరి. అది క్షీరసముద్రమును దేవదానవులు మందరపర్వతముచే చిలికినపుడు సుందరియైన శ్రీలక్ష్మి ఉదయించినట్లే చెప్పవచ్చును.

శ్లో. ఇతఏవ పురాణ గోగణే
స మహాభారత పారిజాతకే ।
సతిజాతవతి వ్యజాయత
ప్రవరం సూత్రగణామృతం స్వయమ్ ॥ 20

తా. ఈ వేదవ్యాసులే మహాభారతము, మరియు పదునెనిమిది పురాణములను రచించిరి. తరువాత బ్రహ్మతత్త్వమును విశిష్టముగా బోధించు నాలుగు అధ్యాయముల బ్రహ్మసూత్రములను విరచించిరి. అది క్షీరసముద్రము నుండి దేవేంద్ర పారిజాతవృక్షము పుట్టిన తరువాత దేవదానవులకు ముఖ్యముగా కావలసిన అమృతము పుట్టినట్లయినది.

శ్లో. నిరవగ్రహ మార్జవానుగ్రహం
విదధ త్పాండు సుతాది సజ్జనే ।
అవనావ వనాయ సంవిదాం
సుచిరాయైష చార చారుగీః ॥ 21

తా. మధురముగ మాట్లాడునట్టి శ్రీ వేదవ్యాసులు ఈ భూమి యందంతట చాలకాలము సంచారము చేయుచు పాండవుల వంటి

లైన సజ్జనులకు పూర్ణానుగ్రహమును చేయుచుండిరి. తత్త్వజ్ఞానమును ప్రచారము చేయుచు జ్ఞానులను కాపాడుచుండిరి.

శ్లో. అధునా కలికాలవృత్తయే
సవితేవ క్షణదాను వృత్తయే ।
జనదృగ్విషయత్వ మత్యజ
దృగవా న్నాశ్రమమావ సన్నిమమ్ ॥ 22

తా. ఇపుడు ఈ వేదవ్యాసులు తాము పూర్వమువలె భూమియందు సంచరించినచో కలికాలము నడువక కృతయుగమే అగునని భావించి యీ బదరికాశ్రమమందు సామాన్యజనులకు కనబడనట్లు వాసమైయున్నారు. అది సూర్యుడు రాత్రియగుటకొఱకు కుదయించినట్లయినది.

శ్లో. తదిదం వపురస్య దృశ్యతే
దలితేందీవర సుందరద్యుతి ।
పరమాజిన యోగపీఠగం
మమ చేతో నయనాభి నందనమ్ ॥ 23

తా. నా మనస్సునకు కన్నులకు ఆనందము నొసగుచు కనబడుచున్నవారే ఆ పూజ్య వేదవ్యాసులు. వీరి శరీరము వికసించిన నల్లకలువలవలె సుందరకాంతి గలదై యున్నది. వీరు ఉత్తమమైన కృష్ణాజినాసనముపై ఆశీనులై యున్నారు.

శ్లో. అగణేయ గుణైః సుపూరితం
పరిపూర్ణా గణితాత్మ సద్గుణైః ।
ఇదమస్త సమస్త దూషణం
సచిదానందమయం హి కేవలమ్ ॥ 24

తా. ఈ వేదవ్యాసుల శరీరము వర్ణింపనలవి కాని ఉత్పత్తి నాశనము లేని పూర్ణ ఆనందాదియుక్త సద్గుణములు గలది. దోషము లేనిది. జ్ఞానానంద స్వరూపమైనది. ఇట్టి శరీరమును నేను చూచుచున్నాను.

శ్లో. కమలా కమలా సనానిలె
ద్విహగాహీంద్ర శివేంద్ర పూర్వకైః
పదపద్మ రజోఽస్య ధారితం
శిరసాహంత వహామ్యహం ముహుః ॥ 25

తా. లక్ష్మీదేవి, బ్రహ్మ, ముఖ్యప్రాణుడు, గరుడ, శేష, శంకర, దేవేంద్ర మొదలైనవారు ఈ వేదవ్యాసుల తామరలవంటి పాదముల ధూళిని ప్రసాదమువలె తలపై దాల్తురు. అట్లే నేనును ఇట్టి పాదధూళిని తలపై ధరించి ఆనందింతును.

శ్లో. ప్రణమామి పదద్వయం విభో
ర్ధ్వజ వజ్రాంకుశ పద్మ చిహ్నవత్ ।
నిజమానస రాగపీడనా
దరుణీభూత మివారుణం స్వయమ్ ॥ 26

తా. శ్రీ వేదవ్యాసుల చరణములందు ధ్వజము, వజ్రాయుధము, అంకుశము, పద్మము వీనిని చూపించు రేఖలున్నవి. ఆ రెండు పాదములు స్వాభావికముగనే ఎఱ్ఱనైయున్నవి. వానిని చూచినచో ఆ పాదములు తన భక్తుల మనస్సునందు వెలసియుండు విషయాభిలాషలను మర్దించుటచే ఎఱ్ఱనైనవో యనునట్లు తోచును అనగా శ్రీ వ్యాసుల పాదములు చూచు భక్తుల మనస్సునందు గల విషయాసక్తులను పోగొట్టును. ఆ రెండు పాదములకు నేను నమస్కరింతును.

శ్లో. నను కేవలమేవ వైష్ణవం
శ్రితవంతః పరమాత్మ రోచిషా ।
తమసోఽప్యుభయస్య నాశకా
విజయంతే నఖరా నవం రవిమ్ ॥ 27

తా. ఈ పాదముల గోళ్ళు విష్ణుపదమను శబ్దార్థమైన శ్రీ వ్యాసుల పాదములయందు గలది. అందుచే ఇవి భక్తుల మనస్సులందు గల అజ్ఞానమును, వెలుపల నావరించియుండు చీకటిని నివారించును. సూర్యుడు విష్ణుపదమను శబ్దపు సూక్ష్మార్థమైన ఆకాశమునందుండి వెలుపలి చీకటిని మాత్రము దూరముచేయగలడు. ఆ కారణముచే ఈ గోళ్లు ఉదయించిన సూర్యునికంటె శ్రేష్ఠమైనది.

శ్లో. సుకుమార తలాంగులీ మతోః
పదయోరస్య నిగూఢ గుల్ఫయోః ।
ఉపమాన మహో న దృశ్యతే
కవివర్యైరితరేతరం వినా ॥ 28

తా. ఈ వేదవ్యాసుల పాదముల వ్రేళ్ళు మిక్కిలి మృదువై పుష్టిగానుండుటచే ముడులు కనబడుట లేదు. అందువలన అతి సుందరమైన పాదములకు వేరే దృష్టాంతములు ప్రపంచమునందు లేనందున కవిశ్రేష్ఠులు వారి యొడమకాలికి కుడికాలును, కుడికాలికి ఎడమకాలును దృష్టాంతముగా నిత్తురు.

శ్లో. ఉచితాం గురుతాం దధత్క్రమా
చ్ఛుచితేజస్వి సువృత్త ముత్తమమ్ ।
భజతోఽత్ర చ భాజయత్యధో
విభుజంఘా యుగలం సరూపతామ్ ॥ 29

తా. వ్యాసుల రెండు మోకాళ్ళు పాదములనుండి పైవఱకు క్రమముగా ఔచిత్యము ననుసరించి లావుగా నున్నవి. రోమము లేనివి. కాంతిగలవి. గుండ్రముగ నుండి శ్రేష్ఠముగ నున్నవి. ఇవి తమ్ము సేవించు భక్తులను మోక్షమునకు ముందే యీ లోకము నందు తమవలె రోమము లేని వారినిగ జ్ఞానభక్త్యాదులచే నుత్తములుగా చేయును.

శ్లో. అచలాసన యోగపట్టికా
పరకక్ష్యా సకృదాప్త మిష్టదమ్।
పరతోఽపి హి హారిం స్ఫురంత్యయో
అనిశం ధన్యతమేతి మే మతిః॥ 30

తా. ఈ వేదవ్యాసులను ఒకసారి దర్శనము చేసినను ఇష్టార్థము నొసగుదురు. వారు స్థిరమైన ఆసనపు సిద్ధికొఱకు నడుమునందు కట్టుకొనియున్న యోగపట్టె వారిచుట్టు నెల్లప్పుడు ప్రకాశించుచుండును. అందుచే నిది మిక్కిలి ధన్యమైనదని నే నెఱుగుదును.

శ్లో. రుచిరేణ వరైణ చర్మణా
రుచిరాజద్యుతి చారురోచిషా।
పరమోరు నితంబ సంగినా
పరమాశ్చర్య తయా విరాజ్యతే॥ 31

తా. శ్రీ వేదవ్యాసులు తమ శ్రేష్టమైన నడుమునకు వస్త్రమువలె ఉత్తమమైన కృష్ణాజినమును ధరించుకొనియుండిరి. అది సూర్యునివలె కాంతిగలదిగా ఆశ్చర్యకరమై వెలుగుచున్నది.

శ్లో. తనునిమ్న సునాభి శోభితే
వలిభే వారిజనాభ ఆదధే।

ప్రతనావతి సుందరే మృదా
ఉదరేస్మిన్ జగదండ మండలం॥ 32

తా. ఈ వేదవ్యాసుల కడుపు సన్నని లోతైనబొడ్డుచే ప్రకాశమానమైయున్నది. దానియందు మూడు ముడుతలున్నవి. అవి సన్నవై, మనోహరమై మృదువైయున్నవి. అయినను వీరు యీ కడుపునందే పూర్తి బ్రహ్మాండమును ధరించియున్నారు.

శ్లో. హృదయే కృతసజ్జనోదయే
సువిశాలే మునివంశ శేఖరః।
ఉభయం వహతి త్రయీమయం
విమలం బ్రహ్మసూత్ర ముత్తమమ్॥ 33

తా. వశిష్ఠమునుల వంశమునందు శ్రేష్ఠులైన యీ వేదవ్యాసుల హృదయము విశాలమై యున్నది. వీరీహృదయముచే ఎల్లప్పుడు సజ్జనుల అభివృద్ధిని చింతించుచు దానిని నెరవేర్తురు. ఆ హృదయముచే నాలుగు అధ్యాయముల పవిత్ర త్రివేదాత్మకమైన బ్రహ్మసూత్రమును ధరించియున్నారు. తెల్లనైన వేదసిద్ధమైన శ్రేష్ఠమైన జందెమును ధరించియున్నారు.

శ్లో. అసమే ఒనధికే సుసాధితే
విజయతే రవిరాశి దీధితి।
ప్రదదౌ త్రిజగజ్జయ ధ్వజం
విధిరే తద్గలసంగి భూషణమ్॥ 34

తా. తన తండ్రియగు నారాయణునకు సమానులు, అధికులు ఎవ్వరు లేరని శ్రీ వేదవ్యాసులు సాధించిరి. అపుడు బ్రహ్మ సంతోషించి వ్యాసుల కనేక సూర్యులవలె ప్రకాశించుచు ముల్లోకపు జయమును సూచించు ధ్వజమువలెనున్న గొంతునందు ధరించు కౌస్తుభమణి నొసగిరి.

శ్లో. అరివారిజ లక్షణోల్లస

త్సుకుమారారుణ పాణి పద్మయోః ।

పృథుపీ వరవృత్త హస్తయో

రుపమాం నైవ లభామహేఽనయోః ॥ 35

తా. ఈ వేదవ్యాసుల మెత్తని ఎఱ్ఱని శంఖచక్ర రూపారేఖ చిహ్నములచే సుందరమైన హస్తములకు లోకమునందు దృష్టాంతము నొసగ నర్హమైన యింకొక వస్తువు దొరకదు.

శ్లో. భజతాం వరతర్క ముద్రయా

ద్యుతి హస్తాగ్ర మబోధమీ శితుః ।

అధిజాను సమర్పితం పరం

కృతభూయో భయభంగ మంగళమ్ ॥ 36

తా. స్వామియైన వేదవ్యాసులు కుడిచేతినెత్తి జ్ఞానముద్రచే భక్తితో సేవించు భక్తుల మూఢత్వమును పరిహరింతురు. ఎడమ చేతిని మోకాలిపై నుంచుకొని అభయముద్రచే భక్తుల కేర్పడిన సంసారభయమును దూరముచేసి ముక్తిరూప శుభమును కలిగింతురు.

శ్లో. సతతం గలతా స్వతః శ్రుతి

త్రితయోనేవ నికామ మంకితః ।

సువిడంబిత కంబురీక్ష్యతే

వరరేఖా త్రయవాన్ గురోర్గలః ॥ 37

తా. ఈ వేదవ్యాసుల కంఠమునుండి ఋగ్యజుస్సామములను మూడు వేదములు ఎల్లప్పుడు వెలువడుచుండును. దానిచేతనే యీ కంఠమునందు మూడు రేఖలు ఏర్పడినవో యనితోచుచున్నది. ఇందు వలన వీరి గొంతు శంఖమువలె నున్నది.

శ్లో. సకలాస్త కలంక కాలిమ

స్ఫురదిందు ప్రకరోరు విభ్రమమ్ ।

అధరీ కురుతే స్వశోభయా

వదనం దేవశిఖామణే రిదమ్ ॥ 38

తా. దేవోత్తములైన ఈ వ్యాసుల ముఖము మిక్కిలి కాంతి గలదిగా నున్నది. ఇది కలంకపు నలుపును పోగొట్టుకొనిన అనేక పూర్ణచంద్రులకంటెను మిక్కిలి కాంతిగలదిగా నున్నది.

శ్లో. అరుణాశ్మ దలాంతరోల్లస

న్నవముక్తావలి మస్య లజ్జయేత్ ।

హసతః సిత దంతసంతతిః

పరమశ్రీ రరుణోష్ఠరోచిషః ॥ 39

తా. ఈ వేదవ్యాసుల పెదవులు ఎఱ్ఱగ నున్నవి. వీరు నవ్వు నపుడు తెల్లగ నున్న పండ్లవరుస ప్రకాశించును. అపుడవి పద్మరాగమణియొక్క రంధ్రముల నడుమ కూర్చియున్న ముత్యాల సరము వలె మిక్కిలి ప్రకాశించును.

శ్లో. ద్విజవృందకృతం మహోదరా (కుతూహలా)

దనుయోగాంధు సహస్ర ముత్తమమ్ ।

ఇయమేక పదే సరస్వతీ

శ్రుతిభర్తుః పరిపూరయ త్యహో ॥ 40

తా. హెచ్చిన సరస్వతీ మొదలైన నదీప్రవాహములు ఒక్కేసారి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యశూద్రాద్యనేక బావులను నీటిచే నింపును. అట్లే వేదములకు ప్రభువులైన శ్రీ వ్యాసులమాట బ్రాహ్మణాదు లడిగిన అనేక ప్రశ్నలకు ప్రీతిచే ఒకేసారి ఉత్తరము కాగలదు. అనగా శ్రీ వ్యాసులు ఋషుల వేలకొలది ప్రశ్నలకు ఒకేసారి ఉత్తరము నొసగి సమాధానము గావింతురు.

శ్లో. జలజాయుత లోచనస్య మా
మవలోకోఽయ ముపేత్య లాలయన్ ।
కురుతే పరిరభ్య పూరితం
భువనానంద కర స్మితాన్వితః ॥ 41

తా. శ్రీ వ్యాసుల కండ్లు తామర పుష్పములవలెను. తాలవిగనున్నవి. వీరి కన్నుల చూపు ప్రపంచమును సంతోషము కలిగించు చిరునవ్వుచే కూడినది. ఆ చూపుచే వీరు నన్ను చూచి ధన్యునిగా చేయగలరు.

శ్లో. ఉపకర్ణ మముష్య భాసితా
తులసీమంత్ర యతీవలాలితా ।
మమనాథపదం న మత్సరాత్
జలజాద్యాని హరేయురిత్యలమ్ ॥ 42

తా. ఈ వ్యాసులు తమ చెవివద్ద తులసీదళమును ప్రీతిచే పెట్టుకొని దానిని అలంకారము గావించియున్నారు. దానిని చూచి నచో తులసియు "స్వామీ! తమకు ఈ స్థలము దొరకవలెనని అసూయపడిన తామరపూవు మొదలైనవాని మాటలచే తాము నన్ను దూరము చేసి నా స్థలమందు వానిని పెట్టుకొని నాకీ ఉత్తమ స్థలము లేనట్లు చేయకుడు." అని చెవివద్ద ఎన్నో మాటలచే వేడుకొనినట్లు తోచును.

శ్లో. విభవాభి భవోద్భవాదికం
భువనానాం భువనప్రభోర్భ్రువోః ।
అనయోరపి దభ్ర విభ్రమా
త్సభవాం భోజభవాత్మనాంభవేత్ ॥ 43

తా. ఈ ప్రపంచమునకు శంకర బ్రహ్మలు ప్రభువులై యున్నారు. అయినను యీ వ్యాసులు తమ కనుబొమలను కొంచె

మాడించుటచేతనే యీ ప్రపంచపు సంపత్తు, ఉత్పత్తి, సంహారాదులను చేయగలరు.

శ్లో. త్రిజగత్తి లకాలికాంతరే
తిలకోఽయం పరభాగమాప్తవాన్ ।
హరినీల గిరీంద్రమస్తక
స్ఫుటశోణోపల పంక్తిసన్నిభః ॥ 44

తా. ఈ వ్యాసులు ముల్లోకములకు తిలకము వలె అలంకారముగ నున్నారు. వీరు తమ నొసటియందు ఎఱ్ఱని తిలకమును ధరించి యున్నారు. అది నీలవర్ణమైన వారి నొసటియందు బాగుగా ప్రకాశించుచున్నది. అది గరుడ పచ్చల కొండ శిఖరమునందుగల పద్మరాగమణి వలె ప్రకాశించుచున్నది.

శ్లో॥ నవమంబు ధరం విడంబయ
ద్వర విద్యుద్వలయం జగద్గురోః ।
అవలోక్య కృతార్థతా మగాం
సజటామండల మండనం వపుః ॥ 45

తా. ఈ వ్యాసుల శరీరము నీలవర్ణమై యున్నది. తలమీద పసుపురంగు జడ లున్నవి. అందుచే వీరి శరీరము మెఱుపుతీగల సమూహము గల నీలమేఘమును బోలుచున్నది. ఇట్టి యుత్కృష్ట శరీరమును చూచి నేను ధన్యుడనైతిని.

శ్లో॥ న రమాపి పదాంగులీ లస
న్నఖభూ రాజదనంత సద్గుణాన్ ।
గణయేద్గణయంత్య నారతం
పరమాన్కోఽస్య పరో గుణాన్వదేత్ ॥ 46

తా. ఈ వ్యాసుల చిటికెనవ్రేలియందు విరాజిల్లు గోటిసద్గుణములే అనంతముగ నున్నది. ఆ ఒక అవయవపు గుణములనే లక్ష్మి

దేవి యెల్లప్పుడు లెక్కించుచున్నను పూర్తిగా లెక్కింపజాలకున్నది. అందుచే ఇతరులెవరు ఈ వ్యాసుల సకలావయముల ఉత్తమ గుణములను లెక్కించుటకు శక్తులు కారు.

శ్లో॥ న కుతూహలితా కుతూహలం
తనుమేనా మవలోక్య సద్గురోః।
సనవా వరణాండ దర్శినో
గృహబుద్ధ్యా మమ నిష్కుతూహలమ్॥ 47

తా. నేను జల, తేజస్సు, వాయు, ఆకాశ, అహంకార, మహత్తత్వ, సత్వ, రజః, తమోగుణములు అను ఆవరణములచే కూడిన మిక్కిలి పెద్ద బ్రహ్మాండమను ఇంటిని చూచుచున్నాను. నాకు ఈ వ్యాసుల శరీరమును చూచిన వెంటనే ఆశ్చర్యము గలుగుచున్నది. వ్యాసుల శరీరము ప్రతిక్షణము క్రొత్తక్రొత్తదైనదిగా తోచుటచే నా కిట్లు ఆశ్చర్యముగా నుండుట అతిశయోక్తి కాదు. అనగా ఈ వ్యాసుల శరీరము అద్భుతమైనది. దీనికి సమానమైనది ఏదియును లేదు.

శ్లో॥ ఇతి చింతయతా మహాధియా
పదవీం బాహ్యగతా మతీయుషా।
సమనో నయనైః పురాగతః
తత ఆపే వపుషాపి వేదరాట్॥ 48

తా. శ్రీమధ్వాచార్యులు దారిపొడవునను ఈ రీతి మనస్సునందు చింతించుచు ఆ వ్యాసులను చూచుచు ముందుకు సాగిరి. తరువాత వారు ఆ వ్యాసుల దగ్గరకుపోయి నిలిచిరి.

శ్లో॥ గురుభక్తి భరా నతాకృతి
ర్విరచయ్యాంజలి బంధమంజసా।
క్షణమా ముకులీకృతే క్షణః
స గురుం కేవల మభ్య వందత॥ 49

తా. మధ్వాచార్యులు శ్రీ వ్యాసుల దగ్గర చేరిన వెంటనే కొంతసేపు కన్నులను మూసికొని మిక్కిలి భక్తితో చేతులను జోడించి ముఖ్య గురువులైన ఆ వ్యాసులను స్తోత్రము చేసిరి.

శ్లో॥ వినయా భరణేన భూషితః
స్ఫుట మష్టాంగ విశిష్ట చేష్టితః।
భగవత్తమ పాద పంకజే
భగవాన్ స ప్రణనామ భాగ్యవాన్॥ 50

తా. మధ్వాచార్యులు వినీయమను భాగ్యముతో గూడియుండిరి. వారు పరమపూజ్యులైన శ్రీ వ్యాసుల పాదపద్మములకు సాష్టాంగ నమస్కారము చేసిరి.

శ్లో॥ స నిరీక్ష్య పరాశరాత్మజః
ప్రణతం ప్రేష్ఠ మశేష సద్గుణైః।
కర యోర్యుగలేన వల్గునా
తముదస్థాపయదాశు పాతినా॥ 51

తా. శ్రీ మధ్వాచార్యులు సకల సద్గుణములు గలవారగుటచే శ్రీ వ్యాసుల కత్యంత ప్రియులై యుండిరి. వారు తమకు నమస్కారము చేయుటను చూచి వ్యాసులు వెంటనే తమ కోమలమైన రెండుచేతులతో వారిని పైకెత్తిరి.

శ్లో॥ అమిత ప్రమతిం శ్రుతీశ్వరః
పరిరేభే పరిగృహ్య తం ద్రుతమ్।
ప్రణయామృతపూర్ణ మానసః
స్మితవక్త్రః పరిఫుల్ల లోచనః॥ 52

తా. వ్యాసులు స్నేహము చేకూడిన మనస్కులై యుండిరి. చిరునవ్వు ప్రకాశించుచున్న కన్నులతో సంతోషముతో వేదాచార్యులైన ఆ మధ్వాచార్యులను వెంటనే ఆలింగనము చేసికొనిరి.

శ్లో॥ యమునామ్బుదవాహ ఉద్ధితో
యది జాంబూనదవారి సంప్రవజేత్ ।
కనకద్యుతి మధ్వసంగవాన్
ఉపమీయేత స తేన నీలభాః ॥ 53

తా. శ్రీ వ్యాసులు కృష్ణవర్ణులు. శ్రీ మధ్వాచార్యులు బంగారము వలె పసుపుపచ్చని రంగుగలవారు. ఇట్టి మధ్వాచార్యులతో చేరిన వేదవ్యాసులకు దృష్టాంతముగా ఏ వస్తువును లేదు. ఒక వేళ యమునానది యొక్క నల్లని నీళ్ళు పొంగి బంగారునది యొక్క బంగారురంగుగల నీటితో చేరినప్పుడు దానిని దృష్టాంతముగా నీయవచ్చును.

శ్లో॥ యది రాజ విభూషణైర్యుతౌ
ద్విజ వర్యాన్వయ జావిమౌహరీ।
నృపగోత్ర భువోః పురాత్మనోః
స్ఫుటతుల్యా వుపగూఢయో ర్మిథః ॥ 54

తా. వ్యాసులు వశిష్ఠుల వంశమునందును, శ్రీ మధ్వాచార్యులు మధ్యగేహాభట్టుల వంశమందును జన్మించినవారు. ఇపుడు వీరిద్దరు ఒకరి నొకరు కౌగిలించుకొని యున్నారు. యీ స్థితియందు వీరికి దృష్టాంతముగ నిచ్చుటకు సరియైన వారెవరు లేరు. ఒక వేళ వీరిద్దరును రాజులు ధరించు కిరీట కుండలాదులు ధరించినచో పూర్వము యదు కురు వంశములందు జన్మించి అన్యోన్యముగా కౌగిలించుకొనిన కృష్ణ భీములతో పోల్చవచ్చును.

శ్లో॥ ఇదమాప శుకోఽపి లాలనం
న సమగ్రం జగతాం పితుః పితుః।
అలభిష్ట యదేష ధన్య ఇ
త్యతి కౌతూహలమాప తాపసైః ॥ 55

తా. ఈ మధ్వాచార్యులు జగత్ప్రభువులైన శ్రీ వ్యాసులచే అసాధారణ సన్మానమును పొంది ధన్యులైరి. ఇట్టి సన్మానమును స్వంత కుమారుడైన శుకాచార్యులుగూడ తన తండ్రియైన వ్యాసుల వద్ద పొందలేదని అచట గల ఋషులు ఆశ్చర్యమొందిరి.

శ్లో॥ అముష్య శిష్యా వినయేన తస్మై
గురోరభిప్రాయ విదో విదగ్ధాః।
తదానురూపం దదురాసనం తే
చతుర్ముఖాయేవ ముకుందదాసాః ॥ 56

తా. అచట నుండిన శ్రీ వ్యాసుల శిష్యశ్రేష్ఠులు మధ్వాచార్యులకు ఆసనము నొసగవలెనను గురువుయొక్క అభిప్రాయము నెఱిగి వెంటనే వినయముతో మధ్వాచార్యులకు యోగ్యమైన ఆసనము నిచ్చిరి. అది శ్రీమన్నారాయణుని సేవకులు వైకుంఠమునందు చతుర్ముఖబ్రహ్మ కాసనము నొసగుదానితో సమానము.

శ్లో॥ ఆస్యతామిత్యు దీర్యోపవిష్టే
సత్య వత్యాఃసుతే సత్యవాచి।
మానయ న్మందహాసావలోకై
స్తాన్మునీంద్రాన్నిహోపా విశత్సః ॥ 57

తా. సత్యవతీపుత్రులైన శ్రీ వ్యాసులు సత్యవచనులు. వారు శ్రీ మధ్వాచార్యులను కూర్చుండుమని తాము కూర్చొనిరి. ఈ మధ్వాచార్యులు అచట నున్న మునులను చిరునవ్వుల చూపులచే సంతోషపెట్టుచు తామును కూర్చుండిరి.

శ్లో॥ అవగమ్యతం మునిగణా వరిష్ఠతో
విధివద్వ్య దుర్విధి విదోఽస్య మాననామ్।
అపి సత్కథాః (సంకథాః) శ్రుతిసుఖాః కపీంద్రయో
రనయోర్నిశమ్య వరమాం ముదం యయుః॥ 58

తా. సర్వోత్తములైన శ్రీ వ్యాసులు ఆ మునులకు ఈ మధ్వాచార్యులు శ్రీ ముఖ్యప్రాణుల అవతారమని తెలిపిరి. అపుడు శాస్త్రముల బాగుగా నెఱిగిన ఆ మునులు శ్రీ మధ్వులకు శాస్త్ర సమ్మతమైన సన్మానము చేసిరి. అనంతరము జ్ఞానశ్రేష్ఠులైన శ్రీ వ్యాసులు శ్రీ మధ్వుల ఇంపైన సంభాషణను విని మిక్కిలి సంతోషపడిరి.

శ్లో॥ సజ్ఞానాయానంద విజ్ఞానమూర్తీ
ప్రాప్తౌ పృథ్వీమాశ్రమే తత్రతావత్।
జాజ్వల్యేతే విష్ణువాయూ స్మదేవౌ
వేదవ్యాసానంద తీర్థాభిధానౌ ॥ 69

ఇతి శ్రీ మత్కవికులతిలక త్రివిక్రమ పండితాచార్యసుత
నారాయణ పండితాచార్య విరచితే శ్రీ సుమధ్వవిజయే
మహాకావ్యే ఆనందాంకే శ్రీ మధ్వాచార్యస్య
వేదవ్యాస దర్శనంనామ సప్తమస్సర్గః।

తా. ఆ వేదవ్యాసులును మధ్వాచార్యులును సజ్జనులకు తత్త్వజ్ఞానము నుపదేశించుటకై భూమియందవతారము చేసిరి. విష్ణువాయుదేవుల అవతారులైన ఆ యిద్దరి శరీరములు జ్ఞానానంద రూపములైనవి. వారు బదరికాశ్రమమందు మునుల మధ్య మిక్కిలి విరాజిల్లిరి.

ఏడవసర్గము ముగిసినది

శ్రీ సుమధ్వవిజయము

అష్టమః సర్గము

శ్లో. ప్రతిభా ప్రభా ప్రముఖ సద్గుణైర్నిజై
రతివిస్మయం నిదధతాం మనోఽనయోః।
పురుధీః కదాచి దథ వేదనాయకం
విజనే శనైరుపససాద తం వనే॥ 1

తా. అపూర్ణప్రజ్ఞులు తమ ప్రతిభ, తేజస్సు మొదలైన సద్గుణములచే ఆ బదరికాశ్రమమందుగల మునులకు ఆశ్చర్యమును కలిగించుచుండిరి. వారా వేదవ్యాసులను దర్శించిన తరువాత ఒక దినమున అడవియందు రహస్యముగా ఆ వ్యాసులవద్ద విశేష విషయములను తెలిసికొనుటకై వారిని సమీపించిరి.

శ్లో. సువిశేష శేషవద శేష వర్ణిత
ప్రతిబోద్ధురస్య నను శిష్యతోచితా।
గురుమానసస్య గురుతాపి సత్పతే
రితిసోప సత్తిరమరై రమాన్యత ॥ 2

తా. శ్రీమన్నారాయణుడు దేవతలందరి యోగ్యతలకు తగినట్లు పరతత్త్వమును బోధించును. అయితే బ్రహ్మయు వాయుదేవులును ఇతర దేవతలకు తెలియ శక్యముగాని గోప్యప్రమేయమును బోధించుదురు. అట్టి ప్రమేయమును తెలిసికొనుట కొఱకు యోగ్యులైన యీ పూర్ణప్రజ్ఞులు ఆ వ్యాసులకు శిష్యులగుటయు, వ్యాసులు వీరికి గురువులగుటయు యోగ్యమేయని దేవతలు పూర్ణప్రజ్ఞులగు రూపసర్పణమును గౌరవించిరి.

శ్లో. పురఏవ పూరిత మహారయత్సున
ర్నను కృష్ణ ఏవ పరమార్థ సంఖ్యయా।
భగవన్మనః పురమివాయతం పురా
నిజధామ తాం దజగృహే తదద్భుతమ్॥ 3

తా. పూర్వము శ్రీకృష్ణుడు అనేక కోటిద్రవ్యములతో నిండిన తన వాసస్థలమైన ద్వారకాపట్టణమున జరాసంధ, నరకాసుర మొదలగువారిని చంపి తర్వాత మరల ద్రవ్యములతో నింపియుండెను. అట్లే వ్యాసరూపియైన ఆ కృష్ణుడు తన వాసస్థలమైన మధ్వాచార్యుల మనస్సు మొదలే తత్వజ్ఞానముచే నిండియున్నను మరల తత్వజ్ఞానము నుపదేశము చేసెను. ఈ రీతిగా మొదటనే నిండియున్న మనస్సును ద్వారకాపట్టణమున్ను విశాలమై మరల నింపుటకు అవకాశమును పొందియుండుట ఆశ్చర్యముకదా!

శ్లో. ఇతిహాస సుందర పురాణసూత్ర స
త్ప్రియ పంచరాత్ర నిజభావ సంయుతమ్।
అశృణో దనంత హృదనంతతో ఒచిరాత్
పరమార్థ మప్యగణితాగమావలేః॥ 4

తా. శ్రీ వేదవ్యాసులు శ్రీపూర్ణప్రజ్ఞులకు అన్ని వేదములు, మహాభారతము, సాత్త్విక పురాణములు, బ్రహ్మసూత్రములు, పంచరాత్రాగమము మొదలైనవాని తత్వార్థములను వెంటనే యుపదేశము చేసిరి.

శ్లో. ద్విజపుంగవస్య పరిజానతః స్వయం
సకలం తదప్యలమనంత జన్మ సు।
స్వకృతో ర్వనుగ్రహబలాద ముష్యతాం
విశేష శేషశయనః పునర్దియమ్॥ 5

తా. శ్రీవ్యాసులు అనేక జన్మములందు శ్రీ ముఖ్యప్రాణదేవులకు మిక్కిలి అనుగ్రహము చేసియున్నారు. అందువలన శ్రీ

వ్యాసులు ఉపదేశము చేసిన విషయములన్నిటిని మధ్వాచార్యులు తెలిసికొనుచుండిరి. అట్టి మునిగణములు, శ్రేష్ఠులైన ఆమధ్వాచార్యులకు ఆ వ్యాసులు మరల ఉపదేశముచేసి వారి బుద్ధిని బాగుగ పెంపొందించిరి.

శ్లో. అథ బాదరాయణ సహాయ సంపదా
ప్రయయౌ ప్రణంతు (ప్రణేతు) మమితాంతరోయుతః।
అపినాది నారాయణ పదోదితం హరే
ర్వపురంతరం లసిత మాశ్రమాంతరే॥ 6

తా. శ్రీ వేదవ్యాసుల ఆశ్రమ సమీపమున మఱియొక ఆశ్రమమందు శ్రీమన్నారాయణుడు విలసిల్లుచుండెను. అతనికి నమస్కారము చేయుటకు శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు శ్రీ వ్యాసులతో నచటికి వెళ్ళిరి.

శ్లో. తమపశ్య దాశ్రమవరే ప్రభూతధీ
ర్జ్వలనం జ్వలంతమివ ధూమవర్జితమ్।
వరవల్కలా కలిత మౌంజిమేఖలం
విలసజ్జటా వలయమాది పూరుషం। 7

తా. ఇంకొక ఆశ్రమమందు వెలసియున్న శ్రీమన్నారాయణుడు నారవస్త్రమును దర్భలమొలనూలును నడుమునకు కట్టుకొనియుండెను. తలయందు జటలను ధరించి పొగలేని నిప్పువలె తోచుచుండెను. ఇట్లున్న నారాయణుని పూర్ణప్రజ్ఞులు చూచిరి.

శ్లో. అతిదుర్జయేంద్రియ జయాది రూపిణా
తపసా వసంత మివ సంతతం వనే।
నిజరూపభూత నిరపేక్ష నిర్మల
ప్రచురాత్మ సౌఖ్య రతమప్య నారతమ్॥ 8

తా. ఆ నారాయణుడు ఎల్లప్పుడు శాశ్వతమైన స్వరూపానందమును అనుభవించుచున్నను జయింప సాధ్యముకాని యింద్రియములను నిగ్రహించియు తపస్సు చేయుచు అడవియందు నివాసము చేయుచున్నాడోయని అనిపించు నారాయణుని చూచిరి.

శ్లో. నయనద్వయేన నలినప్రభాముషా
పరిఫుల్లతావిలసితేన విస్మయాత్ ।
తమవేక్ష్య ధర్మజ మధర్మ దుర్లభం
మనసేతి భూరితర మానసోఽ స్మరత్ ॥ 9

తా. ఆ నారాయణుడు యమధర్ముని కుమారుడు. పుణ్యము చేయని వారిచే పొందనశక్యుడు. వాని శ్రీ పూర్ణప్రజ్ఞులు తమ సుందరమైన కనుదామరలచే చూచి ఆశ్చర్యముతో మనసునందీరీతి స్మరించిరి.

శ్లో. జగతాం చతుర్దశతయం చతుర్ముఖ
ప్రముఖైర్యుతం ప్రలయ మానినాయయః ।
సమముల్ల సన్కమల యైవకేవలం
పరమః సఏష హి పురాణపూరుషః ॥ 10

తా. లక్ష్మీదేవితో కూడి మిక్కిలి ప్రకాశించు శ్రీమన్నారాయణుడు బ్రహ్మాది దేవతలతో సహితమైన పదునాల్గు లోకములను ప్రళయమున అంత మొనరించెను. అతడే యమధర్మరాజు కొడుకుగా ఇపుడు జనించి యున్నాడు.

శ్లో. త్రిగుణాకృతి పకృతితో మహత్తత
త్త్రి విధామహంకృతి మమ ర్త్య ఖాన్యతః ।
అపి భూతపంచక మితోండమండలం
భగవానసావిహ జగంతి చాసృజత్ ॥ 11

తా. ఈ నారాయణుడు ప్రాణుల ఉత్పత్తి, నాశ, ఆగమన, గమన, విద్య, అవిద్య అను వానిని తెలిసినవాడగుటచే భగవంతుడు. ఇతడు సత్వ, రజః, తమః అను మూడు గుణముల ఆకారమైన ప్రధానతచే మహత్తత్వాభిమానియైన బ్రహ్మను సృష్టించెను. అతనిచే వైకారిక, తైజస, తామసములను మూడు విధముల అహంకార తత్త్వముల కభిమానియైన శంకరుని, ఆ అహంకారతత్త్వములచే దేవతలు, ఇంద్రియములు, పంచమహాభూతములను సృష్టించెను. అనగా వైకారిక అహంకారతత్త్వముచే పది యింద్రియాభిమాన దేవతలను, తైజసాహంకారముచే ఘ్రాణాది, వాగాది పది యింద్రియములను, తామసాహంకారముచే శబ్దాదిగుణములతో అకాశాదిపంచమహాభూతములను సృష్టించెను. మొత్తము చేరిన బ్రహ్మాండమును, ఈ బ్రహ్మాండమునందు పదునాల్గు లోకములను సృష్టించెను.

శ్లో. విధి వాయు వీంద్ర శివ కౌశికేశకా
నమరామరానుగ నరాసురాదికాన్ ।
సృజతి ప్రపాలయతి హంతి సంతతం
స్వగతిం ప్రయాపయతి చైష లీలయా ॥ 12

తా. దేవ, గంధర్వ, మానవ, అసురులు మొదలైనవారికి బ్రహ్మ, వాయు, గరుడ, శివ, దేవేంద్ర మొదలైనవారు ప్రభువులై యున్నారు. ఈ నారాయణుడు అనాయాసముతో వారి నందరిని సృష్టించును. కాపాడును, హరించును. మఱియు వారివారికి తగిన పదవుల నిచ్చును.

శ్లో. అగణేయ సద్గుణగణో విదూషణః
స్వవశాఖిలోఽప్య నుపచారతః స్వయమ్ ।
స్మృతికీర్తన ప్రణతి భిర్విముక్తయే
స్వజనస్య యాత్యయ మనేకరూపతామ్ ॥ 13

తా. ఈ నారాయణుని సద్గుణములను ఎంతయని వర్ణింప సాధ్యమగును. ఇతడు దోష లేశము లేనివాడు. అన్ని లోకములు ఇతని అధీనమందున్నవి. ఇతడు ఒకే రూపముతో అన్ని కార్యములను చేయ శక్తుడైనను తన భక్తులు తన్ను ధ్యానించుట చేతను, నామములను ఉచ్చరించుట చేతను, నమస్కారము చేయుట చేతను ముక్తిని పొంద జేయుటకు వాసుదేవాది అనేక అవతారములను పొందును.

శ్లో. చతురాననాయ చతురః పురాగమాన్
ప్రదదావ సావనిమిషేశ్వరః ప్రభుః।
వినిహత్య హి శ్రుతిముషం పురాతనం
వపుషోద్ధతం హయముఖేన సద్రిపుమ్॥ 14

తా. ఈ నారాయణుడు మత్స్యావతారమున వేదముల నపహరించిన హయగ్రీవాసురుని చంపి అతడు అపహరించిన నాలుగు వేదములను బ్రహ్మదేవున కొసగెను. మఱియు ఈ నారాయణుడు హయగ్రీవావతారమున వేదముల నపహరించిన మధువను రాక్షసుని చంపి వేదములను బ్రహ్మదేవున కొసగెను.

శ్లో. అమరేంద్రవైరి భుజదండ మండలి
ప్రతి కర్షపుష్కర పతద్ధరోద్ధృతిః।
విదధే వరాహవపు షామునోర్మిమ
త్స్ఫృతి సింధుకచ్ఛ పతయాప్తరక్షణా॥ 15

తా. ఈ నారాయణుడు ఉత్తమ యుద్ధమును చేయుటకు సమర్థుడు. దేవతలను మన్నించును. మఱియు శరణాగత భక్తులను కాపాడును. పూర్వము దేవదానవులు చేరి అమృతమును పడయుటకై క్షీరసముద్రమును మందరపర్వతముచే తమ భుజ బలము నుపయోగించి చిలుకుట కారంభించిరి. అపుడా పర్వతము క్షీర సముద్రమందు మునుగుచుండెను. అంత ఈ నారాయణుడు అలల విజృం

భణచే శబ్దించు ఆ క్షీర సముద్రమందు తాబేలు రూపము ధరించి ఆ పర్వతమును పైకెత్తెను. ఈ నారాయణుడు గర్భాది ఆరు ఊర్ములచే నిండిన సంసారమను సాగరమునుండి భక్తుల నుద్ధరించి మోక్షము నొసగును. పూర్వము హిరణ్యాక్షుడను దానవుడు తన వేయి చేతులతో భూమిని లాగగా భూమి నీటియందు మునుగుచుండెను. అపుడు ఈ నారాయణుడు వరాహావతారము నెత్తి ఆ దానవుని సంహరించి భూమిని కాపాడెను.

శ్లో. నరసింహ ఏషవిదదార దారుణం
ప్రతిఘోదయే నఖర చక్రతేజసా।
స్వరిపుంక్షణేన సరసః స్ఫురత్తనుం
పృథుసత్త్వ మిష్టజనభీతి భంజనః॥ 16

తా. ఆ నారాయణుడు బలశాలి, మఱియు భక్తుల భీతిని నివారించువాడు. ఇతడు పూర్వము నరసింహావతారమున, కుమారుడైన ప్రహ్లాదుని హింసచేయుచున్న మిక్కిలి బలశాలియగు అతని తండ్రియైన హిరణ్యకశ్యపుని కోపముతో గోళ్ళతో చీల్చి చంపెను. మఱియు బలశాలియైన మొసలినోటికి చిక్కి బాధపడుచున్న తన భక్తుడైన గజేంద్రుని రక్షింప నా మొసలిని సరోవరము నుండి పైకి లాగి తన చక్రాయుధముచే చీల్చియున్నాడు.

శ్లో. అపివామనో లలిత భాల్యవానయం
ప్రతిభాబలేన కృతదైత్య కౌతుకః।
ఉపధేరథః కృతబలీంద్ర శాత్రవః
స్వజనాయ కేవల మదాత్పరంపదమ్॥ 17

తా. ఈ నారాయణుడు పొట్టివామనుడై కపటముచే దైత్యరాజగు బలిని మూడడుగుల భూమిని వేడెను. అతడు యిచ్చునట్లొప్పుకొనెను. అనంతరము పెద్దవాడై పెరిగి ఆ బలిచే మూడడుగుల భూమిని కొలిచి తీసికొను నెపమున అతనిని పాతాళమునకు త్రొక్క

తన భక్తుడైన దేవేంద్రునకు త్రైలోక్యాధిపత్యము నొసగెను. (అర్థాంతరము) జినునికుమారుడై (బుద్ధుడై) తన ప్రతిభతో జైనులైన దైత్యులను ఆశ్చర్యము నొందించెను. ప్రపంచము అసత్తు, క్షణికము మొదలైనవిగా జైనుల కుపదేశముచేసి వారిని భ్రాంతులుగా చేసియుండెను. తన భక్తులైన దేవతలు మొదలగువారికి తానే సర్వోత్తముడను సదుదేశముజేసి మోక్షము నిచ్చెను.

శ్లో. కథయంత్యముం పరశుధా సమానగో
హతమర్త్య దేవ తమసం ముహుర్మహుః।
జగతాం హితంహరి మివాపరం హరిం
గురుశక్తి తాపసవరా న్వయోద్భవమ్॥ 18

తా. ఈ శ్రీమన్నారాయణుడు పూర్వము మిక్కిలి సమర్థులైన భృగు వంశమునందు జనించి పరశురాముడని విఖ్యాతుడై ఇరువది యొక్క మారులు తన గొడ్డలిచే క్షత్రియులను సంహరించి జగత్తునకు హితముగావించి యుండెను. శ్రీ వేదవ్యాసులు మునులకు మంగళకరమైన శక్తియను ముని శ్రేష్ఠుల వంశమునందు జన్మించిరి. అనేక పర్యాయములు తమ యుత్తమమైన మాటలచే మనుష్యుల మఱియు దేవతల అజ్ఞానమును పోగొట్టి ప్రపంచమునకు హితమును గావించియున్నారు. సూర్యుడతి శ్రేష్ఠులైన కశ్యపుల వంశమునందు జన్మించెను. తన కిరణములచే మనుష్యులకు, దేవతలకు తొందర కలిగించు చీకటిని నివారించి లోకమునకు హితమును కలిగించెను. పరశురామ, వేదవ్యాస రూపములతో నవతరించిన ఈ నారాయణుడు సూర్యునివలె నున్నాడని జ్ఞానులు చెప్పుదురు.

(ఈ పద్యము నుండి ఆరంభించి 34వ పద్యము వఱకు రామ కృష్ణావతారములను వర్ణించుచున్నారు.)

శ్లో. కరుణాకరః స వసుదేవమోదదో
భగవాన్ పురా హితకరాన్వయేఽభవత్।

జితవాన్దిశో దశరథోఽగ్ర్యసంపదో
జనకోఽబభూవ భువి యస్య వైరిహా॥ 19

తా. దయాళువైన యీ నారాయణుడు వసువులకు, దేవతలకు ఆనందము నిచ్చుటకు త్రేతాయుగమున సూర్యవంశమునందు శ్రీరామచంద్రుడను పేరుతో అవతరించెను. అపుడు ఇతనికి నానా దిక్కులందు గల శత్రువులను జయించిన దశరథుడను రాజు తండ్రి అయ్యెను.

కృష్ణుని పక్షమున దయాళువైన ఈ నారాయణుడు ద్వాపరయుగమునందు చంద్రవంశమునందు కృష్ణుడై జనించి తండ్రియైన వసుదేవునికి ఆనందము గలుగజేసెను. ఇతనికి దశదిక్కులందు అడ్డములు పాటింపక శత్రువులను నిగ్రహించు రథముండెను. అది అతనికి ఉత్తమైశ్వర్యము నొసగుచుండెను.

శ్లో. భుజగేశ్వరోఽపి భువనేశ్వరప్రియః
సమజన్యథారి దరజన్మ భువ్యభూత్।
తమముష్యకాంతి విజితేందు మగ్రజం
రమణీయ మాహురిహ రామనామకమ్॥ 20

తా. శ్రీరాము డవతరించగా శ్రీమన్నారాయణునకు ప్రియుడైన మహాశేషుడు లక్ష్మణుడై అవతరించెను. తరువాత శ్రీ విష్ణువు యొక్క శంఖ చక్రములకు అభిమానులైన మన్మథుడు అతని పుత్రుడైన అనిరుద్ధుడును భరతశత్రుఘ్నులై యవతరించిరి. ఈ లక్ష్మణుని అన్నయై చంద్రునికంటె మిక్కిలి కాంతిగల సుందరుడైన వానిని రాముడందురు.

కృష్ణుని పక్షమున

శ్రీమన్నారాయణుడు కృష్ణుడై అవతరించగా అతనికి ప్రియుడైన మహాశేషుడు బలభద్రుడై జన్మించెను. ఈ కృష్ణ బలభద్రుల అవతారములచే శత్రువులకు భయమేర్పడెను. శ్రీ కృష్ణుని అన్నయై చంద్రునికంటె మిక్కిలి కాంతిగలవానిని బలరాముడని చెప్పుదురు.

శ్లో. జనకేనసోఽథ విరహాసహిష్ణునా
మహరీక్షితో వనమనీయత ప్రభుః।
చకితేనదుష్ట జనత స్త పస్వినా
తత ఆసురీం నిశిచరీం జఘానసః॥ 21

తా. కొన్నిదినముల తరువాత ఆ రాముని సుబాహు మారీచాది రాక్షసులవలన బెదరిన విశ్వామిత్రముని తన యజ్ఞ సంరక్షణమునకై పంపవలెనని కోరెను. అపుడు దశరథుడు పుత్రుని విరహమును సహింపక దీన దృష్టిచే వారిని చూచెను. విశ్వామిత్రునితో అడవులకు వెళ్ళిన రాముడు అచట తాటకి యను రాక్షసిని చంపెను.

కృష్ణుని పక్షమున

దుష్టుడైన కంసునిచే బెదరిన వసుదేవుడు శ్రీకృష్ణుడు జన్మించిన వెంటనే పుత్రుని విరహమును సహింపనివాడైనను వానిని నందగోపుని యింటికి తెచ్చెను. అచట కృష్ణుడు కంసుని దాదియైన పూతన యను రాక్షసిని చంపెను.

శ్లో. మునిస ప్తతంతు కృతవైరబంధనం
కటుకేశ్య రిష్టపద ముఖ్యదుర్జనమ్।
క్షపయంత ముద్యత సుబాహు మాహవే
తమథాభ్య నందదమరాది సద్గణః॥ 22

తా. సుబాహుడు, విశ్వామిత్రమునియొక్క యజ్ఞమునందు ద్వేషముగలవాడును, క్రూరమైన వెంద్రుకలు గలవాడై అరిష్టమును గల్గించుటలో మిక్కిలి దుష్టుడై యుండెను. అట్టి సుబాహుని యుద్ధమునందు శ్రీరాముడు చంపెను. దానిని చూచి దేవతలు మొదలైన సజ్జనులు ఆనందముచే పొగడిరి.

కృష్ణుని పక్షము

కేశి, అరిష్టులను ముఖ్యమైన దుష్టదానవు లిద్దరు కంసుని

యాజ్ఞచే మునిబాలకులను హింసించుచుండిరి. వీరిని కృష్ణుడు చంపుచుండుటను చూచి దేవతలు మొదలైనవారు శ్రీకృష్ణుని సంతోషముతో పొగడిరి.

శ్లో. సవనే వికస్వరగుణ స్వరద్విజే
స్ఫురితే చరన్ సకల గోకులప్రియః।
ఇతగామ తాపసరసార్ద్ర ధీగిరః
ప్రతిలాల యన్నర మతైషసుందరీః॥ 23

తా. శ్రీరాముడు సకల వేదములు తెలిసిన విశ్వామిత్రులకు ప్రీతిగావించుచుండెను, అతనియాగమును సంరక్షించుటకై గుణవంతులైన ఉదాత్తాదిస్వరములతో వేదము నుచ్చరించు బ్రాహ్మణులచే నిండి ప్రకాశించు యజ్ఞము చుట్టును సంచరించుచుండెను. నిర్విఘ్నముగా యజ్ఞము సమాప్తమగుటచే సంతుష్టుడైన విశ్వామిత్రుడు ప్రీతిచే సీతాస్వయంవరమునకు, మిథిలా పట్టణమునకు బయలుదేరుదమని హితవచనమును చెప్పగా విశ్వామిత్రుని మాటను గౌరవించెను.

కృష్ణుని పక్షము

సకల గోకులమందలి జనులకు, గోవుల సమూహములకు ప్రియుడైన శ్రీకృష్ణుడు పక్షుల మధుర ధ్వనిచే వీనులవిందగు బృందావనమందు సంచరించెను. అచ్చట కామాతురులై ప్రియవచనములు పలుకుచున్న సుందరులైన, చతురులైన గోపికాస్త్రీలతో విహరించెను.

శ్లో. సహజాన్వితః సకలమిత్ర సంయుతో
మధురాం పురీం జనకవల్లభాం గతః।
ప్రతి శన్నిమాం స జగదేక సుందరో
నరనార్యుదార నయనోత్సవో భవత్॥ 24

తా. శ్రీరాముడు తమ్ముడైన లక్ష్మణునితోను విశ్వామిత్రునితోను జనకరాజునకు ప్రియమైన సుందరమైన మిథిలానగరమునకు

వెళ్ళెను. ప్రపంచమునందు మిక్కిలి సుందరుడైన రాముడు మిథిలా నగరము ప్రవేశించునపుడు అచటగల స్త్రీ పురుషులు అతనినిచూచి మిక్కిలి ఆనందపడిరి.

కృష్ణుని పక్షము

శ్రీకృష్ణుడు, బలరాముడు స్నేహితులతో తన తండ్రికి ప్రియమైన మధురానగరమునకు వెళ్ళెను. అతి సుందరుడైన కృష్ణుడు ఆ పట్టణమును ప్రవేశించునపుడు అందలి స్త్రీపురుషులు అతనిని జూచి మిక్కిలి సంతోషపడిరి.

శ్లో. అధ ఖండితేశ్వరధనుః సలీలయా
క్షపితోగ్ర సేన నృప పుత్ర పౌరుషః।
సముపాస్య విప్రగురుమబ్జ భూగురుః
స్వ జనానమోదయ దమేయతేజసా ॥ 25

తా. తరువాత ఆ రాముడు స్వయంవరమందు పణముగా నున్న శివధనుస్సును అనాయాసముతో విఱచెను. అనంతరము యుద్ధమునకు వచ్చిన రాజకుమారులను జయించెను. విశ్వామిత్రుల వద్దనుండి పొందిన అపరిమితమైన శక్తిచే లక్ష్మణుడు మొదలగువారిని సంతోషింపచేసెను.

కృష్ణుని పక్షము

శ్రీకృష్ణుడు మధురను ప్రవేశించిన తరువాత అచట కంసునకు శివుడొసగిన వింటిని విఱచెను. ఉగ్రసేనుని కుమారుడును తన మామయునైన కంసుని చంపెను. బ్రహ్మకు తండ్రియైన ఆ కృష్ణుడు గురువైన సాందీపని సేవించి తన అపరిమిత సామర్థ్యముచే వసుదేవుడు మొదలైన బంధువులను సంతోషింపచేసెను.

శ్లో. కమలామయం కమలపత్ర లోచనం
భువమగతాం నృపసుతాం గృహీతవాన్।

నిజలీలయా విపితరాజ క్షాత్రవో
ముంమాపదాప్య పురమబ్ధి దుర్గమమ్॥ 26

తా. శ్రీరాముడు భూమియందవతరించిన లక్ష్మీస్వరూపిణియైన జనక పుత్రియగు సీతను వివాహమాడెను. తరువాత దారియందు యుద్ధమునకు వచ్చిన పరశురాముని సునాయాసముగా జయించి అయోధ్యను చేరి సంతోషము నొందెను.

కృష్ణుని పక్షము

కృష్ణుడు భూమియందవతరించిన లక్ష్మీ స్వరూపిణియైన భీష్మక రాజు కూతురగు రుక్మిణిని బలాత్కారముగా వరించెను. తరువాత దారి యందు యుద్ధమునకు వచ్చిన జరాసంధ, రుక్మి మొదలైన రాజులను జయించి సముద్రమధ్య నున్న ద్వారకానగరమును చేరి సంతోషము పొందెను.

శ్లో. సజగామ మాతృ జనతుష్టయే కిల
త్వరితోవదం విదధీదీప్సితం సతామ్।
సహభార్యయాపి శుభయా మహాజయ
ధ్వజ లక్ష్మణాగ్ర్య సుహృదా వినా ముదా॥ 27

తా. శ్రీరాముడు సజ్జనుల యిష్టముల నెరవేర్చుచుండెను. అతడు తన పినతల్లి కైకను సంతోషపెట్టుటకై భార్యసీతతోను, జయమును గల్గించు మిత్రుడైన తమ్ముడగు లక్ష్మణునితోను సామ్రాజ్యమును వదలి సంతోషముతో వనమునకు వెళ్ళెను.

కృష్ణుని పక్షము

శ్రీ కృష్ణుడు మునులను కాపాడుచుండెను. నరకాసురుడు తన తల్లియగు అదితి కుండలముల నపహరింప నామెను సంతోషపెట్టుటకై భార్య సత్యభామతో గరుడునిపై నెక్కి నరకాసురుని జయింప వెళ్లెను.

శ్లో. సమ తీతపర్వత పురోగ దుర్గమం
ఖరదూషణాది సుజనద్విషో బహూన్।
స నిహత్య విశ్వభయదం సుదుస్సహం
నరకం మహాతమ ఉపానయత్క్రిమాత్॥ 28

తా. శ్రీరాముడు అడవియందు చిత్రకూటము మొదలైన కొండలను దాటి సజ్జనులను హింసించుచుండిన ఖరదూషణాది రాక్షసులను చంపెను. వారు ప్రారబ్ధకర్మమును అనుభవించిన తరువాత వారిని అందరికిని భయంకరమగు మహాతమమను నరకమునకంపెను.

కృష్ణుని పక్షము

నరకాసురుని పట్టణము చుట్టునున్న దుర్గమమైన పర్వతములను దాటి ముందుకు సాగి శ్రీ కృష్ణుడు మిక్కిలి దుష్టులైన దైత్యులను, నరకాసురునితో చంపి వారిని సమస్త జనులకు భయంకరమగు నరకమునకు పంపెను.

శ్లో. రుచిరాశ్రమాజి రచితాగ్ర్య తేజసా
ప్రియయా ప్రియో భువనమాన్య యాసమమ్।
భృశమాకు లీకృత మదప్రమాదవ
త్స్పురపారిజాత హృద వాప ధామసః॥ 29

తా. ఖరదూషణాది రాక్షసులు అహంకార విస్మరణములు గలవారై దేవేంద్రునకు శత్రువులై యుండిరి. శ్రీరాముడు వారిని చంపెను. అడవియందు సుందర కుటీరపు ప్రాంగణమందు కాంతిని ప్రసరించుచున్న లోకపూజ్యురాలైన సీతాదేవితో విరాజిల్లెను.

కృష్ణుని పక్షము

ఇంద్రాది దేవతలు అసురావిష్టులై అహంకారులై విస్మరణము గలవారై యుండిరి. శ్రీకృష్ణుడు వారి పారిజాతవృక్షమును పెకలించుకొని వారికి తెలివిని గలిగించి ప్రియుడయ్యెను. మఱియు నింద్రునితో యుద్ధమాడునపుడు అనాయాసము లేక తన సామర్థ్యమును ప్రకటించిన లోకపూజ్యురాలైన సత్యభామతో ద్వారకకు వచ్చెను.

శ్లో. హరితామధీశ నరదేవమండలం
దశకం విజిత్య పరభీషణం ముహుః।
స్ఫురితా మిహ ప్రియతమాం నిజశ్రియం
భగవానుపైక్షత హరం తమప్రియం॥ 30

తా. రావణుడు అనేక పర్యాయములు నానాదేశపు రాజులను జయించి శత్రువులకు భయంకరుడై యుండెను. శ్రీరాముడు ఆశ్రమమందు విరాజిల్లుచున్న తన కత్యంత ప్రియురాలైన సీతను ఆ రావణుడు దొంగిలించియున్నను వేరొక ప్రయోజనపు దృష్టిచే వానియందుదాసీనుడై యుండెను.

కృష్ణుని పక్షము

దుర్యోధనుడు పదిదిక్కులయందుగల గొప్పరాజులను జయించి శత్రువులకు భయంకరుడై యుండెను. అట్టి దుర్యోధనుడు ఇంద్రప్రస్థమందు గల పాండవుల అధికైశ్వర్యమును జూదమునందు మోసగించినను శ్రీకృష్ణుడు తనవారైన ఆ పాండవుల సంపదను కాపాడక ఉదాసీనుడై యుండెను.

శ్లో. అభివందితః పవననందనాదిభిః
సకదాచిదింద్ర సుతవర్ధకోగవా।
నిజరాజ్య మాత్మదయితాయ దత్తవాన్
హరి సూనవే హతవిపక్షముత్తమమ్॥ 31

తా. శ్రీరాముడు ఋష్యమూక పర్వతమునకు వెళ్ళెను. అచ్చట అతనికి హనుమంతుడు మొదలైన కపులు నమస్కరించిరి. తరువాత సుగ్రీవునితో స్నేహము పొందిన శ్రీరాముడు సుగ్రీవుని

శత్రువైన వాలిని బాణముచే చంపెను. నిష్కంటకమైన కిష్కిందా రాజ్యమును తన స్నేహితుడైన సుగ్రీవున కొసగెను.

కృష్ణుని పక్షము

ఉపప్లావ్య నగరమునందు భీమసేనుడు మొదలైన పాండవులు శ్రీకృష్ణునికి నమస్కరించిరి. తరువాత పాండవ కౌరవులకు యుద్ధము ప్రారంభమయ్యెను. అర్జునుడు తాను బంధువులను చంపలేనని వింటిని పడవేసెను. శ్రీకృష్ణుడు అతనికి గీతావాక్యముచే ధర్మము నుపదేశించెను. దానివలన అర్జునుడు ధుర్యోధనాదులతో యుద్ధము చేసి వారిని చంపెను. తరువాత శ్రీకృష్ణుడు శత్రువులులేని కురు రాజ్యమును తనకు ప్రియుడైన ధర్మరాజునకిచ్చెను.

శ్లో. ముదమాప్య తత్రదయిలోరు వార్తయా
మధుహా మరుత్సుత ముఖప్రవృత్తయా।
హరితిగ్మచక్రల సితోద్ధి మధ్యగం
ప్రియయాస పుణ్య జనసేవితం పురమ్ 32

తా. శ్రీరాముడు ఋష్యమూక పర్వతమునందున్నప్పుడు సీతను వెదకుటకు దక్షిణ దిక్కునకు వెళ్ళిన ఆంజనేయుడు తిరిగి వచ్చి సీతాదేవి సమాచారమును తెలిపెను. రాముడు సంతోషపడి కపివీరుల సైన్యముతో సముద్ర మధ్యనున్న రావణాది రాక్షసులు నివసించుచున్న లంకానగరమునకు యుద్ధమునకై బయలుదేరెను.

కృష్ణుని పక్షము

శ్రీకృష్ణుడు ఉపప్లావ్య నగరమునందు భీముడు తెలిపిన కీచక సంహార సమాచారముచే ఆనందపడెను. తరువాత మిక్కిలి ప్రకాశమానమైన చక్రముతో పుణ్యవంతులైన జనులు నివసించు సముద్ర మధ్యనున్న ద్వారకకు వెళ్ళెను.

శ్లో. పృథు కుంభకర్ణ గజరాజ ముద్ధతం
స సహోదరం సవిబుధేంద్ర శాత్రవమ్।
ధరణీభరం పృథులచక్ర మక్షిణో
న్నిశితేషు చక్రకృత విక్రమః ప్రభుః॥ 33

తా. కుంభకర్ణుడు ఏనుగువలె మదించి యుండెను. అన్న రావణుడు అతని కొడుకు ఇంద్రజిత్తు వీరిచే అధికమైన సైన్యముచే భూమికి భారమై ప్రకాశించుచుండెను. వానిని శ్రీరాముడు తీక్ష్ణమైన బాణములతో చంపెను.

కృష్ణుని పక్షము

కౌరవుల సైన్యమునందు విశాలమైన చెక్కిళ్ళు చెవులుగల ఏనుగులుండెను. మనుష్యులై అవతరించిన రాక్షసులుండిరి. ఆ సైన్యము బలిష్ఠమై భయములేకుండెను. అట్టి భూమికి భారమైన గొప్పసైన్యమును శ్రీకృష్ణుడు అర్జునుని బాణములచేతను తన చక్రము చేతను నాశనము చేసెను.

శ్లో. అథభార్యయా హతవహం ప్రవిష్టయా
సహితః సహోదర పురస్సరై రపి।
అయమాప్య ధామ చిరమిష్టదః సతాం
నిజమూలరూప పరమైక్య మేయివాన్॥ 34

తా. శ్రీరాముడు కుంభకర్ణుడు మొదలైనవారిని చంపిన తరువాత సీతాదేవి అగ్నిప్రవేశముచే పరిశుద్ధురాలాయెను. రాముడు సీతా లక్ష్మణ సమేతుడై అయోధ్యనుచేరి అనేక సంవత్సరముల కాలము సజ్జనులకు హితము గల్గించుచుండెను. చివర వైకుంఠమును చేరి తన మూలరూపముతో నైక్యమయ్యెను.

కృష్ణుని పక్షము

కౌరవుల సైన్యమును నాశనము చేసినతర్వాత శ్రీకృష్ణుడు

స్వర్గారోహణకాలమునందు అగ్నిని ప్రవేశించిన రుక్మిణితోను బల రామునితోను వైకుంఠమునకు వెళ్ళెను. అచట తన మూలరూప ముతో నైక్యమయ్యెను.

శ్లో. మహిదాసపూజ్య చరణో ద్విజాదభూత్
విదితాత్మ విష్ణుయశసోఽమహాత్మనః।
ఇహ యో దదేజగతి పాపశాంతయే
బహుధామ హేతిమతి దీప్తగోస్థితిమ్॥ 35

తా. విష్ణువుయొక్క యశస్సును శ్రవణమననము చేయుటచే శుద్ధమైన మనస్సుగలవాడైన ప్రసిద్ధమైన బ్రాహ్మణుడొకడుండెను. శ్రీమన్నారాయణుడు ఆ బ్రాహ్మణునిచే ఇతరాదేవియందు మహిదా సాచార్యుడై యవతారము చేసెను. అతడు మిక్కిలి సంకటమునకు పాల్పడినవాడై యీ ప్రపంచమునందు పాప పరిహారమునకై మిక్కిలి స్పష్టమైన వైష్ణవతత్వశాస్త్రమును రచించెను.

అర్థాంతరము

ఆ నారాయణుడు విష్ణుయశస్సను ప్రసిద్ధుడైన బ్రాహ్మణు నిచే కల్కియై అవతరించెను. బ్రహ్మాదులకు పూజ్యుడైన ఇతడు జగత్తునందు వజ్రమువలె మిక్కిలి పాపమును చంపుటకు తేజస్సుగల కత్తిని ప్రయోగించెను,

శ్లో. సుతపోరు చేరయమ పాపకర్దమా
న్ననుమానవీతనయ తాము పేయివాన్।
సమయేన భూరివిజభక్తి పూరితాన్
వ్రజమజీజనత్సుమనసః సదేవరాట్॥ 36

తా. పాపము లేశము లేని రుచియను తపోధనుడైన ప్రజాపతి యుండెను. అతనికి స్వాయంభూమనువుయొక్క కూతురైన ఆకూతి యను పత్ని యుండెను. నారాయణుడు ఆమెయందు యజ్ఞుడను

పేరుతో అవతరించెను. ఇతనికి దక్షిణ యను పేరుతో లక్ష్మి
భార్య యయ్యెను. ఇతడు కొంతకాలము తరువాత దేవేంద్రుని ప
యందుండి తపస్సునందు భక్తిగల దేవతలను ఆమెయందు పొందెన
మఱియు తపస్సునందు అభిరుచిగల పుణ్యాత్ముడైన కర్దముడ
ప్రజాపతి యుండెను. అతనికి మనువు కూతురైన దేవహూతి పత్ని
యయ్యెను. నారాయణుడు ఆమె యందు కపిలుడను పేరుతో
అవతరించెను. సాంఖ్యయోగశాస్త్రమును రచించి సజ్జనులైన దేవ
తలను బుధులను తన యందు భక్తి కలుగునట్లు చేసెను.

శ్లో. సుదృఢత్వయోధర మిథః ప్రసంహతి
ప్రకటీభవత్పరమ యౌవనాకృతిః
అసురాహితాం పరవిలాసినీ తనుః
ప్రదదావముష్య సురరాశయే సుధామ్॥ 37

తా. పూర్వము దేవదానవులు చేరి అమృతమును పొందు టకు మందరపర్వతమును క్షీరసముద్రమునందు నిలిపి వాసుకిచే చిలుక నారంభించిరి. శ్రీమన్నారాయణుడు ధన్వంతరీరూపమును దాల్చి చిలుకుటచే పుట్టిన అమృతమును అసురులకు ఉచితముకాదని తెలిసి దానిని దేవతల కీయ గోరెను. అపుడు శ్రీమన్నారాయణుడు అమృతమును వేరే యేరీతి చేతను పొందుటకు సాధ్యముకాదని భావించి ఉత్తమమైన పెద్ద స్తనములచే విరాజిల్లు మోహిని రూపమును దాల్చెను. దైత్యులను తనహావభావములచే మోహింపజేసి అమృత మును దేవతలకు పంచి దేవతలే త్రాగునట్లు చేసెను.

శ్లో. సుజనాయ దత్తపద ఆత్మశుద్ధిదః
సుకుమార రూపస్త్రీ భవదేషశాశ్వతః।
అనసూయ యాశుచిమనీషయా ధృతః
పరమాదరేణముని పుంగవోఢయా॥ 38

తా. ఈ నారాయణుడు సజ్జనుల మనస్సును శోధింపఁగల

నిత్యుడు. పూర్వము అత్రిమునులకు వార్ధ్వమునీయు పత్నియైన అన సూయ ఇతనిని భక్తితో తన గర్భమున ధరించెను. ఇత డామె యందు శిశువుగా జనించి దత్తాత్రేయుడను పేరును పొందెను. ఈ నారాయణుడు సజ్జనుల మనస్సును శుద్ధిగావించి వారి మనస్సు నందు వసియించును. నిత్యము మునివర్యులు నిష్కపటమైన తమ మనస్సులతో భక్తితో ఈ నారాయణుని ధ్యానింతురు. ఇతడు పూర్వము సనత్కుమారుడుగా అవతరించియున్నాడు.

శ్లో. దయితఃసీతామృషభ ఏషభూధరో
 వపురుద్వహన్ పరమహంస లక్షణమ్।
వ్యహరద్వ్యలక్షతమ పక్షశోధనమ్
 పర తత్త్వలిప్సు సనకాది వందితః॥ 39

తా. సజ్జన ప్రియుడైన నారాయణుడు ఋషభుడను రాజుగా పరిశుద్ధమైన సిద్ధాంతమును బోధింప సన్యాసి శరీరమును ధరించెను. మఱియు నీనారాయణుడు సజ్జనులయందు ప్రీతి గలవాడు. స్వామి, భూమిని ధరించినవాడు. ఇతడు సనకాది మునులు పరతత్త్వమును బోధింపవలెనని ప్రార్థింప తెల్లని హంసపక్షిరూపముతో తత్త్వములను వారికి బోధించి విహరించెను.

శ్లో. ఉదపాదిధర్మ తనయో హ్యయంహరి
 ర్నరదేవసోదర ఉదార విక్రమః।
అపికృష్ణ ఇత్యభిహితో ముదేసతాం
 స్వయమేవయస్య సహజో వ్యజాయత॥ 40

తా. శ్రీమన్నారాయణుడు హరి యను పేరుతో ధర్మప్రజా పతి పుత్రుడుగా జన్మించెను. ఈ నారాయణుడు అతిశయమైన పరా క్రమము గలవాడు. శేషావతారుడైన నరుని సహోదరుడు. ఇతనికి కృష్ణుడను పేరున్నది. మఱియు నీ యాశ్రమమందు విరాజిల్లు నారా యణుడను హరియు యమధర్ముని కుమారుడు. ఇతడు పెద్దైన

పరాక్రమము గలవాడు. నరుని సహోదరుడు. ఇతడు తానే కృష్ణు డను పేరుతో సజ్జనులను సంతోషము నొందింప నారాయణునకు సహోదరుడుగా జన్మించెను. అనగా నర, నారాయణ, హరి, కృష్ణ లనా నల్వురు ధర్ముని బిడ్డలు. నరుడు శేషుడు. నారాయణ, హరి, కృష్ణులు శ్రీమహావిష్ణువుయొక్క అవతారములు.

శ్లో. పరమాత్మనే సతతమేక రూపిణే
 దశరూపిణే శతసహస్ర రూపిణే।
అవికారిణే స్ఫుటమనంత రూపిణే
 సుఖచిత్సమస్తతనవే నమోనమః॥ 41

తా. ఓ నారాయణా! నీవు ముఖ్యముగా ఆత్మయను శబ్ద వాచ్యుడవు. ఎల్లప్పుడు ఒక ముఖ్యరూపము గలవాడవు. మత్స్య కూర్మ మొదలైన దశరూపములు గలవాడవు. నారాయణ మొద లైన నూరు రూపములుగలవాడవు. విశ్వ, విష్ణు మొదలైన వేయి రూపములు గలవాడవు. పుట్టుక, చావు మొదలైన వికారములు లేని వాడవు. ఆనంద జ్ఞానమయమైన శరీరముగలవాడవు. ఇట్టి అనంతా ద్భుత మహిమగల నీకు అనంత సాష్టాంగ నమస్కారములను చేయు దును.

శ్లో. ఇతి చింతయన్న విరలాంతరోహరిం
 ప్రణనామ సప్రణయ మాదృతోఽమునా।
అజితౌ పరస్పర సభాజితౌస తౌ
 వి శతషా విషీదతి పురోపవేశినౌ॥ 42

తా. పై చెప్పినట్లు ధ్యానించుచు ఆ పూర్ణప్రజ్ఞాచార్యులు నారాయణునకు సాష్టాంగనమస్కారము చేసిరి. నారాయణుడు వారిని ప్రీతితో సన్మానించెను. వ్యాస నారాయణులు ఒకరినొకరు సన్మానించుకొని ఆసనమందు కూర్చొనిరి. తరువాత మధ్వాచార్యులు వారిదగ్గరనే కూర్చుండిరి.

శ్లో. వివిధా విధాయ కిలతత్ర సంకథా
వదనం మునీంద్ర తనయస్య సుందరమ్।
అవలోక్య లోకపతిరానతం మహా
సుఖ తీర్థమాహ రహసిస్మ గామమామ్॥ 43

తా. అపుడు జగత్తునకు ప్రభువైన శ్రీమన్నారాయణుడు ఆ యాశ్రమమునందు అనేక విధముల సంభాషణలను చేసెను. పరాశర తనయులైన వేదవ్యాసుల సుందరముఖమును తన మాటకు ఒప్పిదమును పొందుట కొఱకు చూచెను. తరువాత భక్తితో విధేయులైన శ్రీ పూర్ణ ప్రజ్ఞులను గూర్చి రహస్యముగా ఈరీతి చెప్పెను.

శ్లో. శృణుదేవకార్య మవధార్య ధైర్యవ
ద్య (ధైర్యవాన్మ) దుదీర్యమాణ మదమార్య సమ్మతమ్।
భవితాన్యదుష్కరతరం విధాయ య
త్తరుణం తవావ తరణం మహాఫలం॥ 44

తా. పూర్ణప్రజ్ఞ! నేనిపుడు ధైర్యముగా చెప్పుచున్న దేవతల కార్యము. ఇది శ్రీ వ్యాసులకు ప్రియమైనది. దీని నితరులెవరును చేయజాలరని నీవు నిశ్చయమునొంది చేయుము. ఇందువలన నీ మూడవ అవతారము మిక్కిలి ప్రయోజనము కలదియగును.

శ్లో. అపిధాయ సూత్రహృదయం సతాంప్రియం
ప్రవిధాయ భాష్యమధునా నిజేచ్ఛయా।
అపరైః శ్రుతి స్మృతి నిజార్థ దూషకైః
సుతరాంతిరోభవతి సంవిదాహ తా॥ 45

తా. ఇపుడు దైత్యులు భూమియందు మాయావాదులుగా పుట్టియున్నారు. వారు వేదముల, స్మృతుల, నిజమైన అర్థములను దూషించుచున్నారు. బ్రహ్మసూత్రముల సత్యమైన, సజ్జనులకు ప్రియమైన అర్థమును మఱుగుపరచి తమ యిష్టానుసారముగా భాష్యమును వ్రాసి యున్నారు. అందువలన తత్వజ్ఞానము మిక్కిలి పాడైపోయినది.

శ్లో. అపనేతు మేనమనయం కృతంబలైః
ప్రతినేతు మాత్మజనతాం శుభాంగతిం।
కురుసూత్ర భాష్య మవిలంబితం ప్రజేః
సుమతేన యోజ్యమకవే (కవేః) శ్రుతిస్మృతిః॥ 46

తా. జ్ఞానియైన పూర్ణప్రజ్ఞా! నీవు దుష్టులుచేసి యున్న ఈ దుశ్శాస్త్రములను ఖండింపవలసి యున్నది. మనవారిని మోక్షమునకు పంపవలసి యున్నది. అందువలన బ్రహ్మసూత్రమునకు భాష్యమును రచింపుము. వెంటనే ఇచటి నుండి బయలుదేరుము. వేదముల స్మృతుల సిద్ధాంతార్థమును స్పష్టము చేయుము.

శ్లో. అమితాం మితామపి గిరం జగద్గురో
రితితాం నిశమ్య విరలేతరాం తరః।
వదతాం వర స్తమువద త్తదా తయో
ర్విరహాక్షమఃఖలు చరాచరేశయోః॥ 47

తా. శ్రీ పూర్ణప్రజ్ఞులు వక్తలందు శ్రేష్ఠులు. వారు జగత్ప్రభువైన శ్రీమన్నారాయణుని మితమైనను మితిలేని అర్థము గలదగుటచే ఆ మాటను విని వారిని గూర్చి యిట్లనిరి. వారు స్థావర జంగమాత్మక ప్రపంచపు ఒడయులైన ఆ వ్యాసనారాయణుల విరహమును సహింపజాలకుండిరి.

శ్లో. భవతోరితః సతతసేవనామృతే
మమ మంక్షుమస్తు భగవన్ననుగ్రహః।
నలభేయ వల్లభత మేదృశం సుఖం
జగతాంత్రయేఽపి జగదేకమంగళమ్॥ 48

తా. పూజ్యుడవైన ఓ నారాయణా! నేను ఇచటచే యుండి తమ యిద్దరిని వదలక సేవించు నవకాశమును కల్పించి అనుగ్రహింపుము. ఆ సేవ నాకు అమృతమునందు స్నానము చేసినదానితో

సమానమగును. అతి ప్రియుడవైన ఓ నారాయణా! జగత్తునకు మంగళకరమైన యట్టి సౌఖ్యము నాకు నాల్లోకములందును దొరకజాలదు.

శ్లో. కలికాలకాలితగుణే ధరాతలే
సుజనోన నూన మధునాస్తి యోగ్యధీః,
పర తత్త్వ వర్ణనమయోగ్యతావతే
వను హవ్యదాన మివ నింద్యతే శునే॥ 49

తా. స్వామీ! ఇపుడు ఈ భూలోకమునందు కలిప్రభావముచే జ్ఞాన, భక్తి వైరాగ్యాది గుణములు గల జనులు లేరు. అందువలన తత్త్వజ్ఞానోపదేశమునకు యోగ్యుడైన మనుష్యుడే లేడు. యోగ్యత లేని మానవునకు పరబ్రహ్మజ్ఞానోపదేశమునకు ఉచితము కాదు. అది యజ్ఞపు హవిస్సును కుక్కకు తినుటకు ఇచ్చునట్లుగా నిందాస్పదమగును.

శ్లో. ఇతి తంబ్రువాణమయమ బ్రవీద్విభుః
భువిసంతి సౌమ్య పురుషాఃగుణోచితాః,
విమలాన్ మణీనివ గుణోజ్ఝితానిమాన్,
దయయా విశోధయ విశుద్ధ గోగణైః॥ 50

తా. అపుడు సర్వవ్యాపియైయున్న శ్రీ నారాయణుడు ఇట్లు చెప్పుచున్న మధ్వాచార్యులతో ఇట్లు చెప్పెను. లోకమునందు జ్ఞాన భక్తి వైరాగ్యాది గుణములకు ఆశ్రయమైన జనులున్నారు. వారికి సరిగా ఉపదేశము చేయువారు లేకుండుటచేతను సహవాసదోషముచేతను వారు మలినముతో కూడిన రత్నములవలె నున్నారు. అందువలన నీవు దయచేసి మలినమైన రత్నములను నీటిచే కడిగి ఉజ్వలింపజేయునట్లు వారికి శుద్ధమైన బోధనలచే జ్ఞానము నుపదేశించి జ్ఞానులుగా జేయుము.

శ్లో. తవకీర్తి భార్తిమతి మాత్రమానయే
దశుభాన్ ప్రభాకరవిభే వకాశకాన్,

కమలాకరానివ శుభాన్ ప్రబోధయే
త్వరమాజ్ఞయా మమ విశేషతో నిశమ్॥ 51

తా. సూర్యుడు తన కాంతిచే కమలములను వికసింపజేయును. గూబలను దుఃఖంపజేయును. అట్లే నీవు నా యాజ్ఞ ననుసరించి నీ కీర్తిని వెలిగించి దుష్టులను మిక్కిలి వ్యథ నొందించుము. సజ్జనులకు తత్వజ్ఞానము నుపదేశించి వారిని జ్ఞానులుగా చేయుము.

శ్లో. ఇతిసా మహీధర ముఖాద్వినిస్సృతా
జగతాంసుధాయ విశదా సరస్వతీ,
ద్విజరాజగో విషయతాతిపూరితం
ప్రవివేశ మధ్వ పృథుబుద్ధి వారి ధిమ్॥ 52

తా. ప్రపంచమునకు సౌఖ్యము నొందింప చంద్రుని కిరణముల సంబంధముచే ఉప్పొంగిన సముద్రమునకు కొండగుహనుండి వెడలిన నది చేరును. అట్లే శ్రీమధ్వాచార్యుల అధికమైన బుద్ధిని శ్రీ వేదవ్యాసుల యుపదేశము అధికము చేసెను. దాని నిపుడు మహీధరుడైన శ్రీమన్నారాయణుని నోటినుండి వెడలిన సదుపదేశవాణి జగత్తునకు సౌఖ్యమును గల్గింపచేసెను.

శ్లో. మతమిత్యవేత్యమహితం మహతో
రభిధాయ బాధమితి ధీరమతిః,
అనయోర్నియోగమధిరోపితవాన్
స్వశిరస్యనన్య సువహంప్రణమన్॥ 53

తా. శ్రీమధ్వాచార్యులు తానటనుండి వెడలునదే శ్రీవ్యాస నారాయణుల పూజ్యమైన అభిప్రాయమును తెలిసికొని నమస్కరించి దానిని ప్రతిజ్ఞాపూర్వకముగా ఒప్పుకొనిరి ఇతరులచే సాధించుటకు వలనుగాని వారి యాజ్ఞను శిరసావహించిరి.

శ్లో. ఆమ్నాయాస్త్రయ ఇవ సత్త్వబోధకాస్తే
పాపఘ్నాస్త్రయ ఇవ పావకాః ప్రజానామ్।
లోకాహ సకలభృతస్త్రయోఽత్ర రేజుః
సానందా మునినుత ధర్మసూను మధ్వాః॥ 54

తా. ఈ శ్రీవ్యాసనారాయణ మధ్వాచార్యులను ముగ్గురు మహానుభావులు మూడు వేదములవలె ప్రజలకు పరతత్త్వమును బోధించుచుండిరి. మూడు అగ్నులవలె ప్రజల పాపములను నివారించుచుండిరి, మూడు లోకములను సకలమును ధరించియుండిరి. వీరు ఈ బదరికాశ్రమమందు సంతోషముతో ప్రకాశించిరి.

గద్య

ఇతి శ్రీమత్కవికుల తిలక త్రివిక్రమ పండితాచార్యసుత
నారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమధ్వ
విజయే మహాకావ్యే ఆనందాంకే శ్రీ మధ్వ
వ్యాస నారాయణ సమాగమో నామ
అష్టమః సర్గః

— —

శ్రీ సుమధ్వ విజయము

నవమస్సర్గము

శ్లో. బోధయంతమథ గంతు మాదరా
త్తత్ర ధర్మజమజం ప్రణమ్య సః।
సౌఖ్యతీర్థ కవిలోక నాయకో
వేదనాయక పురస్సరోయయౌ॥ 1

తా. శ్రీ మధ్వాచార్యులు పరమ సౌఖ్యమును గలిగించు శాస్త్రమును రచించువారు. మఱియు జ్ఞానులకు ప్రభువులు. వారిని శ్రీమన్నారాయణుడు జ్ఞాన ప్రచారమునకు అచటి నుండి వెళ్ళుటకు ఆజ్ఞ చేసిరి. కనుక ఆ మధ్వాచార్యులు వేదవ్యాసులతో అచటినుండి వెడలిరి.

శ్లో. ఆశ్రమాంతరమవాప్య కృష్ణతః
శ్రావ్యమేష సకలంచ శుశ్రువాన్।
చిత్తవృత్తి మనువృత్తిమాన్ గురుః
సాధ్వవేత్య గమనోన్ముఖో భవేత్॥ 2

తా. శ్రీ మధ్వాచార్యులు వ్యాసులతో మఱియొక ఆశ్రమమునకు వెళ్ళిరి. అచట ఆ వ్యాసులవద్ద వినదగిన విషయముల నన్నిటిని వినిరి. వారి మనస్సుయొక్క అభిప్రాయమును తెలిసికొని వెళ్ళుటకు ఉద్యుక్తులైరి.

శ్లో. మందహాస మృదుసుందరాననం
వంద నియమభివంద్య సత్పతిమ్।
ప్రాజ్ఞ మౌళి మణిరభ్యనుజ్ఞయా
తస్య తావదగమన్మహా మతిః॥ 3

తా. శ్రీ వేదవ్యాసులు చిరునవ్వును చిందించు సౌమ్యము సుందరమయిన ముఖము గలవారు నమస్కారము చేయబడినవారు సజ్జనులకు ప్రభువులు. జ్ఞాని శ్రేష్ఠులైన ఈ పూర్ణప్రజ్ఞులు ఆ శ్రీవ్యాసులకు నమస్కరించి వారి అనుమతి పొంది అచటనే నుండి వెళ్ళిరి.

శ్లో. తస్య వల్లభత మాస వాసభూ
మాన సాత్ప్రతుల మాన సస్యనో।
నాత్య జత్క్షణ మపి హ్యాసావిదం
నృషనాథ విరహీతతో భవత్॥ 4

తా. శ్రీ వేదవ్యాసులు శ్రీ మధ్వాచార్యుల మనస్సు నందు యెల్లప్పుడు నివసించి యుండిరి. వారికి అంతకంటె వేరే ప్రియమైన వాసస్థానము లేకుండెను. అందువలన ఆ పూర్ణప్రజ్ఞులు స్వామియైన వ్యాసుల వియోగము కలవారు కాకుండిరి. అనగా మధ్వాచార్యులు యెల్లప్పుడును శ్రీ వేదవ్యాసులను మనస్సులో చిత్రించికొని యుండిరి అని భావము.

శ్లో. వీరదృష్టి కృతసింహ విభ్రమః
శాంతదృష్టి కృతశాంత సమ్మదః।
తత్ర తత్ర పథిపథ్య విభ్రమః
పర్వతాదవత తార సర్వదీః॥ 5

తా. ఆ మధ్వాచార్యులు హిమాలయము నుండి క్రిందికి దిగునపుడు వారు పులి మొదలైన క్రూరజంతువుల కన్నులకు సింహము వలె కనబడుచుండిరి. శాంతమైన జింక మొదలగు ప్రాణులకు తమ సౌమ్య దృష్టిచే ఆనందమును కలిగించుచుండిరి. ఇట్లు దారియందు వారు ఆయా ప్రాణులకు తగిన భ్రమలు కలిగించుచుండిరి.

శ్లో. వానరేంద్ర ఇవ తీర్ణవారిధి
వాసుదేవ ఇవ రత్నరాజవాన్।

భీమసేన ఇవ సూనవర్యహృ-
న్నిర్వృతిం స్వజన మానినాయసః॥ 6

తా. పూర్వము హనుమంతుడు సీతను వెదకుట కొరకు సముద్రమును దాటి ఆ సీతయొక్క వృత్తాంతమును అంగదాది బంధువులకు తెలిపి సంతోషపెట్టెను. శ్రీ కృష్ణుడు స్యమంతక మణిని తెచ్చి వసుదేవుడు మొదలైన యాదవులను సంతోషపెట్టెను. భీమసేనుడు సౌగంధిక వనము నుండి ఉత్తమమైన పుష్పములను తెచ్చి ధర్మరాజు మొదలైన బంధువులను సంతోషపెట్టెను. అదే విధముగా మధ్వాచార్యులు బదరికాశ్రమము నుండి తిరిగి వచ్చి అనంత మఠము నందు తమ శిష్యులను సంతోషపెట్టిరి.

శ్లో. అగ్నిశర్మముఖ పంచషైద్విజై
రన్న మాహృతమలం పృథక్ సమమ్।
కృత్స్నమాదదయ మిత్య విస్మయః
కృత్స్నమత్తు మలమేషహి శ్రియే॥ 7

తా. శ్రీ మధ్వాచార్యులు వెంటనే ఆ అనంతమఠము నుండి వెళ్లుటకు నిశ్చయించిరి. అచ్చట అగ్నిశర్మ మొదలైన ఐదారుగురు బ్రాహ్మణులు తాము ఆచార్యులకు భిక్ష నొసగువలయునని కోరిరి. ఆచార్యులువారి భిక్షనంతయును ఒకే దినము జరుపుమనిరి. అట్లే ఆ బ్రాహ్మణులందరు ఒకరొకరు ఆచార్యులకు వారి పరివారమునకు సరిపోవునట్టి అన్నము, భక్ష్యములు మొదలైనవాటిని తెచ్చి యిచ్చిరి. ఆచార్యులు వాటినన్నిటిని పూర్తిగా భుజించిరి. ప్రళయకాలమందు ప్రపంచమంతయు మ్రింగుటకు సమర్థులైన వారియందు ఇదేమియు ఆశ్చర్యము గాదు.

శ్లో. వ్యాసదేవ హృదయాతి వల్లభం
వాసుదేవ మగణయ్య సద్గుణమ్।

సాధయత్సకల దోష వర్జితం
జ్ఞాన భక్తి దమనంత సౌఖ్యదమ్ ॥ 8

తా. ఆ మతమునందే శ్రీ మధ్వాచార్యులు బ్రహ్మసూత్రములకు భాష్యమును వ్రాసిరి. అది శ్రీ వేదవ్యాసులకు మిక్కిలి ప్రియముగా నుండెను. శ్రీ నారాయణుడు లెక్కలేని సద్గుణములు గలవాడు, ఏ దోషములు లేనివాడు అని ప్రతిపాదించుచుండెను. దానిని విని మననము చేయుటచే జ్ఞానభక్తులను, మోక్షము నిచ్చునట్టిదై యుండెను. దీనిచే ఆ భాష్యము ఆచార్యుల వారి రూపాంతరముగా నుండెను.

శ్లో. ఉక్త ముక్తమ భిదేయ ముత్తమం
వేదవాక్య మనువాద యన్మహాః।
వ్యంజయత్స్మృతివ చోభిరంజసా
తస్య చార్థమతియుక్త యుక్తిమత్ ॥ 9

తా. ఆ భాష్యమునందు ప్రతి అర్థమును సాధించుటకొఱకు వేదవాక్యమును ఉదాహరించియుండిరి. ఆ వేదవాక్యపు అర్థమును స్మృతి వచనములచే బాగుగా స్పష్టము చేసి మిక్కిలి ఉచితమైన యుక్తులతోనిండి అది శ్రేష్టమైన వారి యొక్క మరురూపముగా నుండెను.

శ్లో. బాల సంఘమపి బోధయద్భృశం
దుర్నిరూప వచనంచ పండితైః।
అప్రమేయ హృదయం ప్రసాదవత్
సౌమ్యకాంతి చ విపక్ష భీషణమ్ ॥ 10

తా. ఆ భాష్యము మూఢులకు భగవత్స్వరూపమును బోధించుచుండినది. పండితులకు దానియందు గల వాక్యముల అర్థమును నిర్ణయించి చెప్పుటకు కష్టముగా నుండెను. దాని భావార్థము

తెలియుటకు అసాధ్యమై యుండెను. సులభ శబ్దము మంచి యుదాహరణములచే కూడి ప్రతివాదులకు భయమును గలిగించుచుండినది. ఆ మధ్వాచార్యుల ఆకారపు రీతిని మూఢులు తెలుసుకొనుచుండిరి. పండితులకు వారిమాటలను వివరించుటకు సాధ్యము కాకుండెను. వారి అభిప్రాయము తెలియుచుండుట లేదు. ముఖమందు ప్రసన్నత మంచి కాంతియును కూడిన వారి రూపము శత్రువులకు భయంకరముగా తోచెను.

శ్లో. అస్తదూషణమవంధ్య భాషణం
లక్షితం సకల లక్షణైస్సమమ్।
మాననీయ మపినాకి నాయకైః
రూపమున్యదివ ధన్యమాత్మనః ॥ 11

తా. ఆ పూర్ణప్రజ్ఞుల భాష్యము కామాది దోషములు లేనిది. సత్యమైన మాటలు గలది. ఆ లక్షణములచే కూడినది. అపశబ్దాది దోషములు లేనిది. నిష్ఫలమైన మాటలు లేనిది. దేవోత్తములకును మాన్యమైనది. మిక్కిలి పుణ్యకరమైనది. అది ఆచార్యుల మరురూపమే.

శ్లో. ఏకవింశతి కుభాష్య దూషకం
బ్రహ్మసూత్రగణ భాష్యమద్భుతం।
అప్యదూష్య మతనోదనంతధీ-
ర్భూతభావి భవదాత్మభిః క్వచిత్ ॥ 12

తా. శ్రీ మధ్వాచార్యులు ఇట్టి అద్భుతమైన బ్రహ్మసూత్రభాష్యమును చేసిరి. దానియందు వారు భారతీ విజయము, సంవిదానందము, బ్రహ్మఘోషము, శతానందము, ఉధ్వర్తము, విజయము, రుద్రభట్టము, వామనము, యాదవ ప్రకాశము, రామానుజము, భర్తృప్రపంచము, ద్రవిడము, బ్రహ్మదత్తము, భాస్కరము విశాచము, వృత్తికారకము, విజయభట్టము, విష్ణుక్రాంతము, వాదీం

ద్రము, మాధవ దాసకము, సంకరము ఈ ఇలువదియొక్క బ్రహ్మసూత్ర భాష్యములను ఖండించిరి. పూర్వ, ప్రస్తుత, భవిష్యత్ లోని ఏ విద్వాంసులు గాని ఆ భాష్యమునులోని ఒక వాక్యమునుగాని ఖండింప జాలరు. వారి రూపముగూడ ఇట్లే నిర్దుష్టముగా నుండెను.

శ్లో. గాంగ మంగళ తరంగ భంగద -
ప్రాంతసుశ్రీ హరివేశ్మ కృత్సమః।
యద్గతైక తమవర్ణ లేఖకః
సత్యతీర్థ ఇహ భాష్యమా లిఖత్ ॥ 13

తా. పూర్ణప్రజ్ఞులు రచించిన భాష్యమునందు ఒక్కొక్క అక్షరమును వ్రాసినవాడు పుణ్యాకరమైన గంగానదీ తీరమునందు సుందరకరమైన విష్ణు దేవాలయమును నిర్మించినవానికి సమానుడగును. ఇట్టి పవిత్రమైన భాష్యమును ఆ మధ్వాచార్యుల యొక్క శిష్యులైన సత్య తీర్థులను వారు వ్రాసిరి.

శ్లో. తత్రదేవ మభివంద్య యాతవాన్
స్వామినోవచన గౌరవాద్దుతమ్।
సానుగో వివిధ భూరితీత్యగో
దావరీతట మమగాదలేశధీః ॥ 14

తా. శ్రీ మధ్వాచార్యులు ఆ అనంతమఠమునందు గల శ్రీమన్నారాయణులకు నమస్కరించి అతని మాట ప్రకారము శీఘ్రముగా అచటి నుండి బయలుదేరి అనేక ప్రదేశములను దాటి గోదావరీ నదీ తీరమును చేరిరి.

శ్లో. ప్రాజ్ఞ వి త్తమయమాప్తు మాగతైః
పండితైః ద్వినవశాఖిభిః శ్రుతీః।
ప్రస్తుతా అభిదధౌ పరీక్షకైః
షట్చ తత్ర సమయాను ఖండయత్ ॥ 15

తా. ఆ గోదావరీ తీరమునందు తమ తమ పాండిత్యమును ప్రదర్శించి అధికమైన ధనమును శ్రీ మధ్వాచార్యుల వద్ద పొందుటకు అనేక పండితులు వచ్చిరి. పదునెనిమిది శాఖలను తెలిసినవారు పరీక్షకొరకు కొన్ని వేల వాక్యములను ప్రస్తాపించిరి. ఆచార్యులు వేదవాక్యముల నన్నిటిని చెప్పిరి. మఱియు భట్ట, ప్రాభాకర, వైశేషిక, నైయాయిక, బౌద్ధ, చార్వాక సిద్ధాంతములను షడ్దర్శనములను ఖండించిరి.

శ్లో. తేపృథక్ పృథగముం స్వశాఖయా
దర్శనేన చ పరీక్ష్య నిర్జితాః।
సర్వవిత్త్వ మసి ముఖ్యతఃకవే
నాస్తితే సదృశ ఇత్యథా బ్రువన్.॥ 16

తా. ఆ విద్వాంసులైన బ్రాహ్మణులు తమ తమ శాఖారీతుల నుండియు, సిద్ధాంతపు రీతుల నుండియు పూర్ణప్రజ్ఞులను వేరు వేరుగా పరీక్షించి ఓడిపోయిరి. తరువాత వారు జ్ఞానులారా! మీరు సర్వజ్ఞులలో ముఖ్యులు. మీకు సమానులు ఎవరు లేరు అని పొగడిరి.

శ్లో. యస్త్రయీ సకల పక్షశిక్షకః
తత్రసంసది వరిష్ఠసమ్మదః।
శోభనోపపద భట్టనామకః
పూర్ణసంఖ్య మనమన్మ హుర్ముదా ॥ 17

తా. ఆ సభయందు శోభనభట్టను నొక విద్వాంసుడుండెను. అతడు వైదిక సిద్ధాంతముల నన్నిటిని తెలిసినవాడై నిర్ణయించి చెప్పుటకు సమర్థుడు. మాన్యులైన పండితులకు అందరికి ప్రియమైనవాడు. అతడు శ్రీ పూర్ణప్రజ్ఞులను అనేక పర్యాయములు నిక్కిలి సంతోషముతో నమస్కరించెను.

శ్లో. యస్తు తార్కిక శిఖామణిస్సుధీః
వర్తమాన సమయాన్నిరాకరోత్ ।
వేదభారత పురాణనిష్ఠితో
భాష్యమే తదశృణోత్స మద్వతః ॥ 18

తా. ఆ శోభనభట్టు న్యాయశాస్త్రము నందు నిపుణుడై యుండెను. తన పాండిత్య బలముచే ఆ కాలమునందు ప్రచారమై యుండిన భట్టాది సిద్ధాంతములను ఖండించి యుండెను. వేదము, భారతము, పురాణములు వీనియందు ప్రతిపాదించియున్న ఆచారములను నిష్ఠతో ఆచరించుచుండెను. అతడు శ్రీ పూర్ణప్రజ్ఞుల శిష్యుడై వారి బ్రహ్మసూత్ర భాష్యమును వినెను.

శ్లో. నాపరేషు రతిమాయ యోక్వచి
ద్భాష్యమద్భుత మిదంస శుశ్రువాన్ ।
నారవింద మకరంద మాప్తవాన్
అచ్ఛపిచ్ఛ ఇవవాంచతీ తరత్ ॥ 19

తా. హంసపక్షి ఒకసారి తామరపూవు నందలి తేనె రుచిని చూచినచో ఇతర పూల తేనెను త్రాగుటకెట్లు అపేక్షింపదో ఆ రీతిగా ఆ శోభనభట్టు శ్రీ పూర్ణప్రజ్ఞుల నిర్దుష్టమైన అద్భుతమైన భాష్యమును వినిన తరువాత వేరే యే శాస్త్రమును గాని చదువుటకు ఇష్టపడలేదు.

శ్లో. తత్ర తత్ర ససభాసు భాసురో
నందితీర్థ సమయోక్త యుక్తిభిః ।
వాదినో విశకలయ్య తాన్సమా
క్రమ్య వాచముచితా ముదాహరత్ ॥. 20

తా. పాండిత్యముచే ప్రకాశించు ఆ శోభనభట్టు అచ్చటచ్చట చేరిన పండితుల సభలయందు కుయుక్తులచే వాదించు దుర్వాదులను ఆనందతీర్థులు తమ సిద్ధాంతములం దుదహరించియున్న యుక్తులచే ఖండించెను. సభలయందు వారి వాదములను లెక్కసేయక చెప్పుటకు యోగ్యమైన మాటలను మాట్లాడుచుండెను.

శ్లో. చూర్ణకృద్ద్వివిధ శంఖచూర్ణక
శ్చూర్ణనాయ బహుధాప్య శక్నువన్ ।
అత్యజద్వ్రిఫలధీః ప్రదక్షిణా
వర్తవారిజ మనర్ఘ్య మప్యహో ॥ 21

తా. శంఖము మొదలైనవానిని కాల్చి పొడిచేసి తాంబూలములో నుపయోగించు సున్నమును తయారు చేయుదురు. ఒకసారి యొక సున్నము చేయునాతనికి, పూజించినచో మిక్కిలి యైశ్వర్యము నిచ్చు కుడి మొగము గల శంఖము దొరికెను. అతడు దానిని పొడిచేయుటకు అగ్నిలోపెట్టి కాల్చగా అది పొడి కాలేదు. అందువలన నతడు అది ప్రయోజనము లేనిదని పారవేసెను. ఈ మూర్ఖుడు కుడిముఖపు శంఖమును పారవేసినది యెంతయాశ్చర్యమైనది!

శ్లో. అప్రమేయ మతి శాస్త్ర మీదృశం
యస్త్యజత్యుపనతం సుదుర్లభం ।
తస్యతుల్యమతిరేష దుర్జనో
నాథవాస్యసదృశోస్తినీ చ ధీః ॥ 22

తా. శ్రీ మధ్వాచార్యుల శాస్త్రము కుడిమొగము శంఖమువలె అమూల్యమైనది. సులభముగా దొరకునది కాదు. అనాయాసముగా దొరికిన యిట్టి శాస్త్రమును ఆదరముతో విననివాడు దుష్టుడు శంఖమును వదలిన వానివలె మూర్ఖబుద్ధి గలవాడు. వానికి సమానమైన నీచబుద్ధి గలవాడు మఱియొకడు లేదు.

శ్లో. యస్తు తార్కిక శిఖామణిస్సుధీః
వర్తమాన సమయాన్నిరాకరోత్।
వేదభారత పురాణనిష్ఠితో
భాష్యమేవ తదశృణోత్స మద్వ్రతః॥ 18

తా. ఆ శోభనభట్టు న్యాయశాస్త్రమునందు నిపుణుడై యుండెను. తన పాండిత్య బలముచే ఆ కాలమునందు ప్రచారమై యుండిన భట్టాది సిద్ధాంతములను ఖండించి యుండెను. వేదము, భారతము, పురాణములు వీనియందు ప్రతిపాదించియున్న ఆచారములను నిష్ఠతో ఆచరించుచుండెను. అతడు శ్రీ పూర్ణప్రజ్ఞుల శిష్యుడై వారి బ్రహ్మసూత్ర భాష్యమును వినెను.

శ్లో. నాపరేషు రతిమాయ యోత్వచి
ద్భాష్యమద్భుత మిదంస శుశ్రువాన్।
నారవింద మకరంద మాప్తవాన్
అప్యపేచ్ఛ ఇవవాంఛతీ తరత్॥ 19

తా. హంసపక్షి ఒకసారి తామరపూవు నందలి తేనె రుచిని చూచినచో ఇతర పూల తేనెను త్రాగుటకెట్లు అపేక్షింపదో ఆ రీతిగా ఆ శోభనభట్టు శ్రీ పూర్ణప్రజ్ఞుల విరచితమైన అద్భుతమైన భాష్యమును వినిన తరువాత వేరే యే శాస్త్రమును గాని చదువుటకు ఇష్టపడలేదు.

శ్లో. తత్ర తత్ర ససభాసు భాసురో
నందితీర్థ సమయోక్త యుక్తిభిః।
వాదినో విశకలయ్య తాన్నమా
క్రమ్య వాచముచితా ముదాహరత్॥. 20

తా. పాండిత్యముచే ప్రకాశించు ఆ శోభనభట్టు అచ్చటచ్చట చేరిన పండితుల సభలయందు కుయుక్తులచే వాదించు దుర్వా

దులను ఆనందతీర్థులు తమ సిద్ధాంతములం దుదహరించియున్న యుక్తులచే ఖండించెను. సభలయందు వారి వాదములను లెక్క సేయక చెప్పుటకు యోగ్యమైన మాటలను మాట్లాడుచుండెను.

శ్లో. చూర్ణకృద్ద్వివిధ శంఖచూర్ణక
ర్మార్జనాయ బహుధాప్య శక్నువన్।
అత్యజద్విఫలధీః ప్రదక్షిణా
వర్తవారిజ మనర్ఘ్య మప్యహో॥ 21

తా. శంఖము మొదలైనవానిని కాల్చి పొడిచేసి తాంబూలములో నుపయోగించు సున్నమును తయారు చేయుదురు. ఒకసారి యొక సున్నము చేయువానికి, పూజించినచో మిక్కిలి యైశ్వర్యము నిచ్చు కుడి మొగము గల శంఖము దొరికెను. అతడు దానిని పొడిచేయుటకు అగ్నిలో పెట్టి కాల్చగా అది పొడి కాలేదు. అందువలన నతడు అది ప్రయోజనము లేనిదని పారవేసెను. ఈ మూర్ఖుడు కుడిముఖపు శంఖమును పారవేసినది యెంతయాశ్చర్యమైనది!

శ్లో. అప్రమేయ మతి శాస్త్ర మీదృశం
యస్త్యజత్యుపనతం సుదుర్లభం।
తస్యతుల్యమతిరేష దుర్జనో
నాథవాస్యసదృశోస్తినీ చ ధీః॥ 22

తా. శ్రీ మధ్వాచార్యుల శాస్త్రము కుడిమొగము శంఖమువలె అమూల్యమైనది. సులభముగా దొరకునది కాదు. అనాయాసముగా దొరికిన యిట్టి శాస్త్రమును ఆదరముతో విననివాడు దుష్టుడు శంఖమును వదలిన వానివలె మూర్ఖబుద్ధి గలవాడు. వానికి సమానమైన నీచబుద్ధి గలవాడు మఱియొకడు లేదు.

శ్లో. కోఽపితం గుణవిశేష విచ్ఛవి
క్రీయ భూరి ధనమాప పూరుషః।
న హ్యనర్ఘ్య గుణమూల్య మాప్యతే
భాగ్యదై మిహ యోగ్యతానుగమ్॥ 23

తా. ప్రపంచమునందు అమూల్యవస్తువు ప్రయోజనమును పొందుటకు యోగ్యత లేని వానికి సాధ్యము కాదు. అదృష్టము మనుష్యుని యోగ్యత ననుసరించి సంపదను ఇచ్చును. అట్లే ఆ అమూల్యమైన శంఖముచే కలుగు ప్రయోజనమును తెలిసిన ఒక మహానుభావుడు ఆ శంఖమును అమ్మి మిక్కిలి ద్రవ్యమును సంపాదించెను.

శ్లో. వ్యక్తమున్నతి మిహా ఉప్యయంజన
స్తస్యయన్నలభతే ఽఖిలం ఫలమ్।
స్తోకమాన తయా తతో వ్రజే
త్తస్యహంత పురుషస్య తుల్యతామ్॥ 24

తా. నిజముగా నేను జ్ఞాన భక్త్యాది సుగుణములను పొంది శ్రేష్ఠుడై యున్నాను. అయినను నా బుద్ధి అల్పమైనది. అందువలన నేను ఆ కుడి ముఖము శంఖమును తాను పూజింపక అమ్మి హెచ్చు ధనమును పొందిన వానికి సమానుడై యున్నాను. ఇందువలన స్వల్పసంతోషము గలిగియున్నది.

శ్లో. క్రీతవాన్నరపతి ర్మహాదరం
సాదరం పునరుదార చేష్టితః।
అర్చయన్ సతతమాప సంపదో
యానతావచన చిత్తగోచరాః॥ 25

తా. ఉత్తమ శంఖమును ఉత్తమ బుద్ధి గల ఒక రాజు కొనెను. అతడు దానిని మిక్కిలి భక్తితో ఎల్లప్పుడూ పూజించెను. అందువలన అతడు మిక్కిలి ఐశ్వర్యమును పొందెను. ఆ ఐశ్వర్య

మును ఎంతయని చెప్పుటకు గాని ఆలోచించుటకుగాని సాధ్యము కాదు.

శ్లో. శాస్త్రకల్పక తరోర ముష్యకః
ప్రాప్నుయా త్సకలమప్యహో ఫలమ్।
యస్తము త్తమగుణం విడంబయో।
దిత్యుదీర్య స జనానరంజయత్॥ 26

తా. శ్రీ మధ్వాచార్యులు రచించియున్న శాస్త్రము కల్పవృక్షమువలె ఇష్టమైన మోక్ష ఫలము నిచ్చును. అయితే అట్టి ఫలమును అందరును పొందజాలరు. కుడి ముఖముగల శంఖమును పూజించి మిక్కిలి ఐశ్వర్యమును పొందిన రాజువలె ఉత్తమ గుణములు గలవాడే పొందగలడు. లేక కల్పవృక్షమువలె నున్న మధ్వశాస్త్రపు ఫలమును ఎవడైన మనుష్యుడు పొందినచో అతడు కుడి ముఖము శంఖమును పూజించి మిక్కిలి ఐశ్వర్యమును పొందిన రాజువలె అగును అని చెప్పి శోభన భట్టు అచట గల జనులను సంతోషపెట్టెను.

శ్లో. నేదృశైః కవిభిరేవ కేవలం
హంత పూజ్యచరణో ఽభ్యపూజ్యత।
శర్వ శక్రగురు పూర్వదేవతై
రప్యలంను సమయోద్గమోత్సవే॥ 27

తా. ఉత్కృష్టమైన నడతగల శ్రీ మధ్వాచార్యులు తాము రచించిన సూత్ర భాష్యమును ప్రకటించినపుడు అచ్చట చేరియున్న ఆ శోభనభట్టు వంటి విద్వాంసులేగాక శంకరుడు, ఇంద్రుడు, బృహస్పతి మొదలైన దేవతలుగూడ సంతోషముతో పూజించిరి.

శ్లో. నిమ్నభూరివ సతీః ప్రజావ్రజన్
వారిదర్తురశనై ర పూరిసః।

ప్రాజ్య తాపహర దర్శనాంబునా
తుంగదేశ మివ దుర్జనంతునో ॥ 28

తా. వానకాలము మేఘములు వేసవి తాపమును నివారించు నీటిని కురిసి భూమిపై పల్లపు చోటులను నిండించును. ఎత్తైన స్థలమును నింపదు. అట్లే శ్రీ మధ్వాచార్యులు ఉడిపికి వెళ్ళుచూ దారియందు జ్ఞానముతో సంసార కష్టములను పోగొట్టు తమ శాస్త్రమును సజ్జనులకు ఉపదేశించిరి. దుర్జనులకు ఉపదేశము చేయలేదు.

శ్లో. కర్మభిః సకలలోక కౌతుకై
ర్మానితః పథిజనైః సమాగతః ।
సన్ననామ శివనామ కీర్తనం
రాజతాసన పురే విరాజితమ్ ॥ 29

తా. శ్రీ మధ్వాచార్యులు ఉడిపికి వచ్చుచూ దారియందు అనేక ఆశ్చర్యకరములైన పనులను చేయుచుండిరి. అందువలన జనులు వారిని పూజించుచుండిరి. ఇట్లువారు ఉడిపికి వచ్చి అచ్చట విరాజిల్లుచున్న శివుడను పేరుగల అనంత పద్మనాభునికి నమస్కరించిరి.

శ్లో. అచ్యుత ప్రమతి రుచ్యుత ప్రియం
తందశప్రమతి మాగతం తదా ।
వందమాన మవలోక్యయాం ముదం
ప్రాప్తవాం స్తదవధి ర్నవిద్యతే ॥ 30

తా. అపుడు శ్రీహరి ప్రియులైన శ్రీ మధ్వాచార్యులు గురువులైన అచ్యుత ప్రేక్ష్యాచార్యులకు నమస్కరించిరి. అచ్యుత ప్రేక్షాచార్యులకు మితిలేని ఆనందము కలిగెను.

శ్లో. ప్రీతిమార్య యతిరుత్తమాం పురా
ప్రేషితా ప్రతిమ భాష్యదృగ్యయో ।

అప్యతో ఽతిశయనీం శుచిస్మితం
తం విలోక్య సుచిరాద్ది దృక్షితమ్ ॥ 31

తా. శ్రీ మధ్వాచార్యులు తాము చేసిన బ్రహ్మసూత్ర భాష్యమును లికుచ వంశపు శ్యేమయతీశ్వరులకు పంపియుండిరి. వారు దానిం జూచి మిక్కిలి సంతోషపడి వారు శ్రీ మధ్వాచార్యులను మరల చూడవలెనని అపేక్షించుచుండిరి. ఇపుడు మధ్వాచార్యులు చిరునవ్వుతో సమీపించిన వెంటనే అత్యధిక సంతోషము పొందిరి.

శ్లో. పూర్ణదృష్టి జలధేర్గృహీతవాన్
భాష్య సంజ్ఞ మమృతం సుఖావహమ్ ।
చిత్రమేష యతిరాడ్ఘనాఘనో
గ్రాహయంశ్చ మనుజా న్మమోచనో ॥ 32

తా. వర్షమును కురిపించు నల్లని మేఘము సముద్రము నుండి నీటిని తీసికొని భూమియందుగల జనుల కొఱకు వానను కురిసి వట్టి దగును. ఈ శ్యేమ యతీశ్వరులు శ్రీ మధ్వాచార్యులనుండి మోక్షప్రదమైన భాష్యమును పొంది శిష్యులకు దానిని బోధించి ఊరకుండక దానియందే ఆసక్తులైరి.

శ్లో. సాను నీతి రథ నీతిమానయం
భాష్యసద్గుణ గణానవర్ణయత్ ।
శోభనాయ గురవే స్వభావతః
కాలతః కలుతతీన బుద్ధయే ॥ 33

తా. అచ్యుత ప్రేక్షులు స్వభావముచేత మంచివారు కాని కలికాల ప్రభావముచే వారి బుద్ధి మాయావాది మతమునందు దృఢముగా నిలిచి యుండెను. ఒక దినము నీతిని తెలిసిన యా మధ్వాచార్యులు సమాధానముతో తమ భాష్యమందున్న గుణములను ఆ గురువుల ముందు వర్ణించిరి.

శ్లో. ఉక్తిభిస్తమ సత్కృతుప్ప యుక్తిభిః
బోధయన్ బహులధీః ప్రసంగతః ।
స్థేయసో భిషగివాస్య హృద్గతం
మూలదోష మరుచీ రచింతయత్ ॥ 34

తా. శ్రీ మధ్వాచార్యులు ఇట్లు అనేక పర్యాయములు యుక్తమైన శాస్త్రవచనములచే తమ సిద్ధాంతమును గురువులకు బోధించిరి. అయితే వారి మనస్సు మాయావాద మతమందు స్థిరముగా నిలిచియుండుటచే వీరి మాటల స్వారస్యము ఆతనికి గ్రాహ్యము కాలేదు. అపుడు మధ్వాచార్యులు వైద్యుడు రోగి యొక్క నాలుకయొక్క అరుచిని మానసిక వ్యథచేతనో, రోగముచేతనో, అని కనిపెట్టునట్లు గురువుల అస్వారస్యమునకు మూలకారణమును చింతించిరి.

శ్లో. దక్షపక్ష విహృతేన తాడయన్
భీషయన్ సమధిక స్వనిస్రియా ।
హంసరాట్ కలిమలం నిరాకరో
దేకదృష్టి మివ మానసాద్గురోః ॥ 35

తా. మానస సరోవరమునందు నివసించియున్న కాకిని హంస తన రెక్కల దెబ్బలచేతను, కూతలచేతను బెదరించి తరుమును. అట్లు పరమహంసోత్తములైన శ్రీ మధ్వాచార్యులు తమ ప్రబలమైన సిద్ధాంతపు యుక్తి స్వారస్యముచే దూరము సేయుచు వివరించు ధ్వని సంపదచే విరుద్ధముగా చెప్పినపుడు బాధకమును చూపించి బెదరించుచు అచ్యుతప్రేక్షాచార్యుల మనస్సునందు నిలిచిన కల్యావేశముచే నేర్పడిన బుద్ధి దోషమును నివారించిరి.

శ్లో. నిష్కలంక మివచంద్రమండలం
పుండరీక మివఫుల్లతాం గతమ్ ।

వారి శారదమివ ప్రసాదవత్
చిత్తమచ్యుత మతేర్భృశం బభౌ ॥ 36

తా. ఇట్లు శ్రీ మధ్వాచార్యులు అచ్యుత ప్రేక్షాచార్యుల బుద్ధిదోషమును నివారించిన వెంటనే వారి మనస్సు మచ్చలేని చంద్రమండలమునలె ప్రకాశించెను. వికసించిన తామరపూవు వలె వికసెను. శరత్కాలమునందలి నీటివలె తేటయయ్యెను.

శ్లో. ఆననందసహి మధ్వ శాస్త్రమా
కర్ణయన్కుసుమ యాగ్రహీపురా ।
యోహపీతలవణోదకో ముహుః
ప్రాశివానురమృతం పిబన్నివ ॥ 37

తా. ఒకానొక దప్పిగొనిన మానవుడు మొదట ఉప్పునీటిని త్రాగి అదే బాగున్నదని నిశ్చయమును పొందును. తరువాత (మంచి నీటిని) అమృతమును త్రాగి ఆనందమును పొందును. అపుడతనికి తాను మొదట త్రాగిన నీళ్ళు ఉప్పు, సరియైన పానీయము కాదని నిర్ణయము కలుగును. ఆ విధముగా శ్రీ అచ్యుత ప్రేక్షాచార్యులు వేదాంత జ్ఞానమును పొందు కోరికతో మాయావాద సిద్ధాంతపు గ్రంథములను మొదలు చదివిరి. అదే సరియైన సిద్ధాంతమని తలచిరి. తరువాత శ్రీ మధ్వాచార్యులచే వారి శాస్త్రములను వినిరి. అపుడు వారికి ఇది ఉత్తమ సిద్ధాంతమని తెలిసికొని సంతోషమును పొందిరి.

శ్లో. విస్తృతాంతర వియత్ప్రదాయతీ
అస్యతాను సమయ ప్రకాశనాత్ ।
తౌయథా విధురవీ అహో అహో
రాత్రమప్యు రుత మోన్యమోహకమ్ ॥ 38

తా. సూర్యచంద్రులు పగలు రాత్రి ఆకాశమునందు ఉదయించి జనులకు పదార్థములు కనబడకుండునట్లు చేయు చీకటిని నివా

రించెను. అట్టి శ్రేష్ఠయతీశ్వరులు, అద్వైతప్రేమాచార్యులు శ్రీ మధ్వాచార్యుల ఆశ్రయముచే పగలు రాత్రి మధ్వశాస్త్రమును వివరించుచుండిరి. దానిచే జనుల అజ్ఞానము పీడబోయెను.

శ్లో. సజ్జనాన్సహ మహీదరేణస్వాన్
పాపినాం ప్రకృతితో ఒప్రియాకృతి ।
దారుణాఘ గణ దారణం స్మన
గ్రాహకృత్యపి సుదర్శనద్వయమ్ ॥ 39

తా. మధ్వశాస్త్రము పాపులకు స్వభావముచే అహితముగా కనపడును. సుదర్శన చక్రము భయంకరమైన పాపమును నివారించును. శ్రీ మధ్వాచార్యులు తమ శాస్త్రమును సజ్జనులకు మిక్కిలి ప్రీతితో బోధించిరి. మరియు శంఖముతో చక్రధారణము చేయించిరి. అనగా శంఖ చక్రాంకనమును చేసికొనిన వారే శ్రీ మధ్వశాస్త్రమును తెలియుటకు అధికారులై యుండుటచే శ్రీ మధ్వాచార్యులు సజ్జనులకు శంఖచక్రాంకనమును చేసి తమ సిద్ధాంతపు శాస్త్రము నుపదేశము చేసిరి.

శ్లో. సన్వ సన్య శరణాత్మనాం సతాం
సిద్ధి విఘ్నముఖదోషభేషజమ్ ।
ఐచ్ఛ దచ్ఛలదయో దయాదయం
రూపసీతపురగః శదాచన ॥ 40

తా. ఒకానొక దినము శ్రీ మధ్వాచార్యులు ఉడుపియందున్నపుడు వారితో తమ్మాశ్రయించియున్న సజ్జనులందు నిర్వ్యాజమైన కరుణ కలిగెను. అపుడు వారు వారికి మోక్షము ఆటంకము లేక దొరకునట్లు చేయవలెనని అపేక్షించిరి. శ్రీకృష్ణుని ఉడుపియందు ప్రతిష్ఠించి అతని అనుగ్రహముచే సజ్జనులకు మోక్షము లభించునట్లు చేయవలెనని తలచిరి. ఇందువలన ముక్తియోగ్యజీవులు ఉడుపిలోనున్న శ్రీ కృష్ణుని ప్రతిమను సందర్శించినచో సచ్ఛాస్త్రశ్రవణపు

విఘ్నము నివృత్తియై మోక్షసాధనము సిద్ధించునని వ్యక్తమగుచున్నది.

శ్లో. గోపికా ప్రణయినః శ్రియఃపతే
రాకృతిం దశమతిః శిలామయీమ్ ।
శిష్యశైత్రి చతుర్రై ర్జలాశయే
శోధయ న్విహితతో వ్యగాహయత్ ॥ 41

శ్రీ మధ్వాచార్యులు తాము తలచిన గోపికా ప్రణయుడైన శ్రీకృష్ణుని ప్రతిమను అచట నున్న మధ్వసరోవరమందు ముగ్గురు నలుగురు శిష్యులచే అభిషేకము చేయించిరి. తరువాత అచ్చటనే ఆ ప్రతిమను జలాధివాసము చేయించిరి. ఈ సందర్భమున జనులలో ఒక కథ యున్నది.

కథ

ఒకానొక దినము శ్రీ మధ్వాచార్యులు శ్రీకృష్ణ ప్రతిమను ఉడుపియందు ప్రతిష్ఠ చేయవలెనని ఆలోచించిరి. అట్లేవారు సమీపమందున్న పశ్చిమ సముద్రమునందు మునిగి తీరమునందు జపము చేసికొనుచు కూర్చుండిరి. అపుడొకానొక ద్వీపము నుండి యొక పడవ అచటికి వచ్చి తీరమును చేరకముందుకు వెళ్ళక అచటనే నిలిచెను. అపుడు పడవలోని నావికులు మొదలైనవారు అచట కూర్చొని యున్న శ్రీ మధ్వాచార్యులను సహాయము చేయవలెనని వేడుకొనిరి. అపుడు శ్రీ మధ్వాచార్యులు తమ వస్త్రమును విసరి దాని గాలిచే పడవను తీరమునకు వచ్చునట్లు చేసిరి. దానివలన పడవలోనివారు సంతోషపడి ''యతీంద్రులారా! ఈ పడవయందలి వస్తువులందు తమకు కావలసినదానిని తీసికొను''డనిరి. ఆచార్యులు పడవయందలి గోపీ చందనపు పెద్దగడ్డను తీసికొనిరి. దానియందున్న శ్రీ కృష్ణుని ప్రతిమను మధ్వసరోవరమందు శిష్యులచే శుద్ధము చేయించి పెట్టియుంచిరి.

శ్లో. స్పర్శనా ద్భగవతో ఒతిపావనాత్
సన్నిధాన పదతాం గతాం హరేః ।
త్రింశదుద్య తనరైః సుదుర్ధరాం
లీలయా ఒనయది మామసౌ మఠమ్ ॥ 42

తా. తరువాత శ్రీమధ్వాచార్యులు ఆ కృష్ణుని ప్రతిమను తటాకమునుండి పైకెత్తుటకు ముప్పదిమందిని నియమించిరి. కాని ఆ ప్రతిమ స్నానము చేయించునపుడు ఆ మధ్వాచార్యుల పవిత్ర కర స్పర్శచే శ్రీకృష్ణుని సాన్నిధ్యమును పొందియుండుచే ఆ ముప్పదిమంది ఎత్తుటకు సాధ్యముగా లేదు. అపుడు మధ్వాచార్యులు తామొక్కరే అనాయాసముగా ఆ ప్రతిమను తమ వాసస్థానమునకు తీసికొనివెళ్ళిరి.

శ్లో. మందహాస మృదు సుందరాననం
నంద నందన మతీంద్రి యాకృతిం ।
సుందరం స ఇహ సన్న్యధాపయ
ద్వంద్వమాకృతి శుచి ప్రతిష్ఠయా ॥ 43

తా. శ్రీకృష్ణుడు చిరునవ్వును చిందించు సౌమ్యసుందర ముఖముగలవాడు. వాని స్వరూపమును మనప్రాకృతేంద్రియములచే గ్రహించుటకు సాధ్యముగాదు. వానిని బ్రహ్మాదులు స్తుతింతురు. నంద గోపుని కుమారుడైన ఇట్టి సుందర శ్రీకృష్ణుని శ్రీ మధ్వాచార్యులు తాము శాస్త్రోక్తముగా ప్రతిష్ఠించిన ఆ ప్రతిమయందు సన్నిహితు డగునట్లు చేసిరి.

శ్లో. మానినోఽపి హి వశీచకారయో
దైవత ప్రతిభయాత్మనః ఖలః ।
యా యజాత గుణమాత్మనః స్మరన్
యో జరాఘటిత గోత్రఉచ్యతే ॥ 44

శ్లో. ఆత్మనః ప్రియతమక్రతో రముం
పాప పూరుష మవేక్ష్య ఘాతుకమ్ ।
తం నిరీక్ష్య జనమప్యథా హితం
సర్వభూధర సమర్థపూర్వకమ్ ॥ 45

శ్లో. విశ్వ విస్మయకరః స్వతేజసా
వంద్యమాన చరణః పునర్జనైః ।
చిత్ర దిగ్విజయ కీర్త్య కీర్తిమాన్
మోద యన్ననుదినం నిజాః ప్రజాః ॥ 46

శ్లో. వాసుదేవ దయితో మహిష్ఠ ధీః
వాసుదేవ మఖసాధ్వయా జయత్ ।
ధర్మసూను మివధార్మికం పురా
భీమమూర్తి యమేవ భూసురమ్ ॥ 47

తా. ఈ మధ్వాచార్యులు తమ అద్భుతశక్తితో ప్రపంచము నకు ఆశ్చర్యమును కలిగించుచుండిరి, వీరిని జనులు భక్తితో నమస్క రించుచుండిరి. వీరి అద్భుతమైన శ్లాఘ్యమైన దిగ్విజయ కీర్తి అన్ని చోట్లను వ్యాపించియుండెను. శ్రీ కృష్ణునకు ప్రియులైన వీరు తమ భక్తులను యెల్లప్పుడు సంతోషపెట్టుచుండిరి. పూర్వము ద్వాపర యుగమునందు జరాసంధుడను దుష్టరాజు శంకరుని నరమేధముచే సంతోషపెట్టి తానే యాగము చేయువారియందు మేటియుని యుండెను. రుద్రుని వరముచే ప్రతిభను పొంది ప్రబల రాజులను తన వశము చేసుకొని యుండెను. ధర్మరాజు రాజసూయ యాగమును పాడుచేయ యత్నించుచుండెను. ఆచార్యులు పూర్వము అట్టి దుష్టుని భీముడై చంపి ఇతర శత్రురాజులను జయించి ధర్మరాజుచే తమకు ప్రియమైన రాజసూయయాగమును చేయించిరి. అదే విధముగ ఇపుడు మోరడిద్రాయ అను పేరుగల బ్రాహ్మణుడుండెను. దుష్టుడైన వాడు తన దైవదత్త ప్రతిభచే పూజ్యులను వశము చేసుకొని

యుండెను. యాగము చేయుటయందు తానే సమర్థుడని భావించి యుండెను. ఆచార్యుల యొక్క వేదోపాధ్యాయుల పుత్రుని గురించి ఇతడు కులీనుడు కాడు. యాగము చేయుటకు అనర్హుడని అతని యాగమునకు ఆటంకములు కల్గించెను. అట్టి దుష్టుని ఇతర శత్రువులను ఆచార్యులు బాల కన్యా నగరపు రాజు పూర్వపక్ష సిద్ధాంతములను లను పరిశీలించుటకు సమర్థులైన పండితులు ఇతర జనుల ఎదుట ఖండించిరి. తమ ఉపాధ్యాయుని కొడుకైన వాసుదేవుడను ధార్మిక బ్రాహ్మణునిచే యాగము చేయించిరి.

శ్లో. యాజ్యయా సముచితాను వాక్యయా
సప్రవర్గ్యనిభ వైరిభీష్ట వైః।
విశ్వవేత్తు రనుజోఽస్య హోతృతాం
ప్రాప్య దైవత తతీషయత్ ॥ 48

తా. ఈ యాగమునందు శ్రీ మధ్వాచార్యుల తమ్ముడే ఋగ్వేద పురోహితుడయ్యెను. అతడు వౌషట్ అను మాట చివరి యందుగల ఋక్కులచే కూడిన ఓంకారాంత యాజ్య ఋక్కుల చేతను, వషట్కారాంత యాజ్య, మహావీర, ప్రస్తోత్ర నామములచే సహితమైన బ్రహ్మజ జ్ఞాన ఇత్యాది ప్రణవాంత ఋక్కులచేతను దేవతల సమూహమును సంతోషపెట్టెను.

శ్లో. స ప్రయుజ్య నిశితా నిశాత ధీ
ర్వైశ్వదేవ వరశాస్త్ర (శ) సంతతీః।
రాక్షసాసుర నిరాశ కృత్సురాన్
వీరవర్య ఇవ భాగమాపయత్ ॥ 49

తా. ఆ యాగమునందు కుశలబుద్ధిగల శ్రీ మధ్వాచార్యులు యజ్ఞమునందు సమర్థమైన అగ్ని, మారుత, మరుత్వత్ అను విశ్వదేవ సంబంధమైన వేదమంత్రములను చెప్పిరి. అందువలన రాక్షసులు అసురులు యజ్ఞముయొక్క హవిర్భాగమును తీసుకొనకుండునట్లుచేసి

దేవతలకే చెందునట్లు చేసిరి. న్యాయమార్గమందున్న శూరుడొకడు శస్త్రములను ప్రయోగించి అన్యాయముతో ధనదభాగమును అపేక్షించు జనులను దూరముచేసి ఆ ధనదుని భాగమును అర్హులైన వారికి ఇచ్చిన విధముగా నుండెను.

శ్లో. వాయునా త్రిరపి పూర్వపాయినా
సర్వదైవత జితా తరస్వినా।
యోఽపరోక్ష వపుషాఽప్య పేక్షితః
కోఽత్ర వర్ణయతి తం మహాక్రతుమ్ ॥ 50.

తా. ఐతరేయ బ్రాహ్మణమునందు పూర్వమొక యాగమునందు దేవతలు నేను సోమరసమును మొదట త్రాగెదను, నేను త్రాగెదనని జగడమాడి యుద్ధమునందు ఎవడు మమ్ము జయించునో వాడు మొదట సోమరసమును త్రాగునని యుద్ధము చేసిరి. అపుడు శ్రీముఖ్య ప్రాణదేవుడు దేవతలందరిని ఓడించి మూడు సార్లును తామే మొదట సోమరసమును త్రాగి యున్నారు అని చెప్పబడి యున్నది. మఱియు వేగముతో దేవతలందరిని జయించి యున్నారు. అట్టి ముఖ్యప్రాణులవారు ఇపుడు మధ్వరూపులై యాగమును నడిపించుచున్నారు. అందువలన అట్టి మహాయజ్ఞమును ఎవరికిని వర్ణించుటకు సాధ్యము కాదు.

శ్లో. బ్రహ్మవేదన నివిష్ట చేతసాం
కర్మతత్ర కరణాంతరం భవత్।
జ్ఞాపయన్నితి పరాత్మవేదకః
కర్మధర్మ మపి సహ్యాచీ కరత్ ॥ 51

తా. సమస్త కల్యాణగుణపూర్ణుడైన శ్రీమన్నారాయణుని తెలియనకక్తులైన మోక్షార్థులు శాస్త్రశ్రవణమును చేయునది జ్ఞానమునకు కారణమగును. స్వర్గాదిఫలముల నపేక్షింపక శ్రీ విష్ణుప్రీత్యర్థముగనే చేయు యజ్ఞాదులును ఆ జ్ఞాన సంపాదనకు సాధనమగు

వనుటను తెలియజేయుటకు శ్రీ మధ్వాచార్యులు తమ తమ్మునిచే యాగమును చేయించిరి.

శ్లో. యానియాని చరితాని యానియా
నీరితానిచ మనోహ రాణ్యహో ।
తాని తాని చ వితాన చేతసో
విశ్వ విస్మయ కరాణి భాంతి హి ॥ 52

తా. శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యుల కార్యములు. మృదు మధురములైన మాటలు ప్రపంచ జనులకు ఆశ్చర్యము కలిగించుచుండెను. ఇట్లు మాటలచేతను, కార్యములచేతను, ఆనందము నొందించునది ఆశ్చర్యకరమైనది.

శ్లో. సర్వతీవృత్తీ కరీః శరీరిణా
మతీత్య బహ్వీః సమతీత గోత్రకః ।
పురేవ కృష్ణప్రియ మాపదశ్రమం
పృథుప్రబోధః పునరుత్తమాశ్రమమ్ ॥ 53

తా. శ్రీ మధ్వాచార్యులు మొదట స్వర్గాది నశ్వరఫలములను జ్ఞానమును గలిగించి జనులను ప్రేరేపించు అనేక వేదవాక్యములను మోక్షరూప శాశ్వతఫలమును నిరూపించునని బోధించిరి. బ్రహ్మచర్యము, గృహస్థము, వానప్రస్థాశ్రమములకు ఉచితమైన విశ్వామిత్రాది గోత్రముల ఆచారమును వదలి పరమాత్మునికి ప్రియమైన సన్యాసాశ్రమమును స్వీకరించిరి. మఱియు బదరికాశ్రమమునకు వెళ్ళియుండిరి. అట్లే ఇపుడు జనులకు స్నానపానాదులచే జీవనమునిచ్చు గోదావరీ మొదలైన నదులను దాటిరి. సహ్యాము మొదలైన కొండలను దాటి శ్రీ వేదవ్యాసులకు ప్రియమైన బదరికాశ్రమమునకు సునాయాసముతో వెళ్లిరి.

శ్లో. సహభోగ మనన్య లభ్యమస్మై
హనుమద్రూప వతే దదౌ పురాహి ।

అనవేక్షపరం స్వభీష్ట కర్త్రే
ప్రతిదాతుం హరిరైధ యత్తమేవ ॥ 54

తా. పూర్వము రామావతారమునందు శ్రీమన్నారాయణుడు తనకిష్టమైన కార్యముచేసిన ఆంజనేయ రూపియైన శ్రీ మధ్వాచార్యులకు సహభోగమను బ్రహ్మలోకపు ప్రభుత్వమును ఒసగియుండెను. ఇపుడా మధ్వాచార్యులు బ్రహ్మసూత్ర భాష్య రచనము మొదలైన తనకు ప్రియమైన కార్యములను చేసియుండుటను మెచ్చి వారికి పూర్వముకంటె గొప్పదైన పదవిని ఇచ్చుటకు తోచక ఆ సహభోగమునే అధికము చేసిరి.

శ్లో. ప్రణమ్య గురుమాదరాదథ నియోగతో యోగ్యతః
సతస్య జగతాం హితం విదధతోగతః సానుగః ।
మహిష్ఠ హృదయో మహామహిమ సింధురానందతో
నిజై రభిగతోఽనమద్రజతపీఠవాసం హరిమ్ ॥ 55

తా. తరువాత మిక్కిలి మహిమగల శ్రీ మధ్వాచార్యులు ఆ బదరికాశ్రమమందున్న శ్రీ వ్యాసులకు నమస్కరించిరి. ప్రపంచమునకు హితమును గావించుచున్న ఆ వ్యాసులు తమకు ఉచితమైన ఆజ్ఞను చేయ దానిని శిరసావహించి పరివారముతో ఉడుపికి వెళ్ళిరి. ఆ ఉడుపియందున్న వారి భక్తులు సంతోషముతో వారిని ఎదుర్కొనిరి. తరువాత ఆచార్యులు అచట నున్న శ్రీ కృష్ణునికి నమస్కారము చేసిరి.

గద్య

ఇతి శ్రీమత్కవికుల తిలక శ్రీవిక్రమపండితాచార్య సుత
నారాయణపండితాచార్య విరచితే శ్రీమత్సుమధ్వ
విజయే మహాకావ్యే ఆనందాంకే రజతపీఠే
శ్రీకృష్ణ ప్రతిష్ఠాపనోనామ నవమః సర్గః.
తొమ్మిదవ సర్గము.

శ్రీ సుమధ్వ విజయము -

దశమస్సర్గము

శ్లో. సపది నమస్కృరుత భృశం
మాధవ గుణసాధకోఽథ మధ్వరవిః
భృగుకుల తిలకస్థానం
తాపకరః పాప పాంథానామ్ ॥ 1

తా. సూర్యుడు వసంతఋతువునందు శుక్రుని స్వక్షేత్రమైన వృషభరాశిని ప్రవేశించి సంపెంగ మొదలైన పూవులను వికసింప జేయును, కోకిలల కింపైన ధ్వనిని ఉజ్వలింపజేయును. గూబలకు, దారి దోపిడులకు దుఃఖమును గలిగించును. అట్లే శ్రీ మధ్వాచార్యులు శ్రీ పరశురాముడు సృష్టించిన తౌళవదేశమును విశేషముగా అలంకరించిరి. అచట శ్రీమన్నారాయణుడు ఆనందాది గుణపూర్ణుడని వారు సాధించిరి. దుర్వాదుల వాదమును ఖండించి వారికి దుఃఖమును గలిగించిరి.

శ్లో. దశమతి శిష్యః కశ్చి
చ్ఛుభజనతా యై కుతూహలనతాయై।
వివిధ సువృత్తం వాక్యం
కావ్యమితోజే సనాయక స్తవకమ్ ॥ 2

తా. కొందరు సజ్జనులు ఒకదినము శ్రీ మధ్వాచార్యుల చరిత్రను వినుటకు ఉత్సాహముతో ఆచార్యులతో బదరికాశ్రమమునకు బయలుదేరిన వారి శిష్యులను విస్తారముగా చెప్పవలెనని ప్రార్థించిరి. వారు శ్రీ మధ్వాచార్యులను ప్రశంసించునట్టివారి నానా చరిత్రలను ఈ క్రిందిరీతి చెప్పదొడగిరి. వారిమాటలు నానా ఛందస్సు

గల కథానాయకుని చరిత్రతో కూడిన నైషధాది మహాకావ్యముల వలె నుండెను.

శ్లో. భువనాద్భుత మధ్వచేష్టితం
న వదేమాపి సురాయుషా వయమ్।
సకలం ఖలు కించిదప్యథ
శుశ్రూషుజనాయ వర్ణ్యతే ॥ 3

తా. శ్రీ మధ్వాచార్యుల చరిత్ర సకల లోకముల కాశ్చర్యము కలిగించునట్టిది. దేవతల ఆయుష్యపు కాలము నుండియు దానిని మేమందరము చేరినను చెప్పజాలము. అయినను వినగోరు జనులకు స్వల్పముగా చెప్పెదను.

శ్లో. క్వచిదీశ్వర దేవమేష భూపం
ఖననం పాంథజనైర్వి ధాపయంతం।
స్వమపి ప్రతి చోదయింత మూచే
క్రియయానోఽకుశలాన్వి బోధయేతి ॥ 4

తా. ఈ మధ్వాచార్యులు బదరికాశ్రమమునకు ప్రయాణము చేయుచుండునపుడు ఒక దేశమందు ఈశ్వర దేవుడను రాజు దారి నడచువారిచే బలాత్కారముగ చెఱువును త్రవ్వుటకు భూమిని త్రవ్వించుచుండెను. అతడీ మధ్వాచార్యులను నీవిచట త్రవ్వుపనిని పూర్తిచేసి ముందుకు వెళ్ళుమనెను. అపుడు వీరు మాకాపని యెట్లు చేయవలెనో తెలియదు. నీవు చేసి చూపుమనిరి.

శ్లో. ప్రకారం ప్రకటీకర్తు మారభ్య విరరామనో।
మహీయోమతి మాహాత్మ్యై ర్దైవవశ్యేన ఖనన్థలః ॥ 5

తా. అపుడు ఈశ్వర దేవుడు శ్రీ మధ్వాచార్యులకు భూమిని త్రవ్వు విధానమును తెలుపుటకు తానే గుద్దలితో త్రవ్వుటకు ఆరంభించెను. మధ్వాచార్యుల ప్రభావముచే పరవశుడైనవాడై త్రవ్వుటను నిలుపనే లేదు.

శ్లో. నానే నేనా (నానే) నేనానేనో నూనేనన మనున్నాః।
నానానా నో నూనం నానేనా నూన నామున్నః॥ 6

తా. ఈ మధ్వరూపియైన ముఖ్య ప్రాణదేవుడు దోషరహితుడు, గుణపూర్ణుడు, ప్రాణులకు ప్రాణుడు ఇతడే అనేక నామములుగా అనేక ప్రాణులను ఆయా కార్యములందు ప్రేరేపించును. అయితే బ్రహ్మాదులకు ప్రధానుడై సకల కల్యాణగుణపూర్ణుడైన శ్రీనారాయణుడు మాత్రము ఇతని ప్రేరణకు లోబడడు. అందువలననే ఈ యీశ్వర దేవుడును రాజు వలె ప్రేరణచే విశ్రాంతుడు కాలేకపోయెను.

శ్లో. యమశేష భవ ప్రభవః స్మరతా
మనుభార్ది రపైతి న చిత్రమిదమ్।
మరుతీదృశి భాంతి హి యత్రనవనే
యమశేష భవప్రభవః స్మరతాః॥ 7

తా. ఈ ముఖ్య ప్రాణదేవుని ధ్యానించు సజ్జనుల సమస్త దుఃఖములు నివారణయగును. యమ శేష, శంకర మొదలైన దేవతలును ఈ ముఖ్య ప్రాణదేవుని స్తోత్రము చేయుటయందు ఆసక్తులై విరాజిల్లుచున్నారు. అందువలన ఈ యీశ్వర దేవుడు కార్యనిరతుడై విశ్రాంతుడు కాకుండుటలో ఆశ్చర్యము లేదు.

శ్లో. సంచరన్నంచనీయః కదాచిద్విభుః
విష్ణు పద్యాస్తటం వైష్ణవాగ్రేసరః।
ప్రాపదాప్తై ర్నిజై రేష శిష్యైర్వృతః
త్యక్త విశ్వప్లవం శాత్ర వాతంకతః॥ 8

తా. ఒకానొక దినము వైష్ణవ శ్రేష్ఠులైన శ్రీ మధ్వాచార్యులు ఉత్తర దిక్కున సంచరించుచుండిరి. అపుడు వారితో

ప్రియశిష్యులు కూడ ఉండిరి. వారు సంచరించుచు గంగానదీ తీరమునకు వెళ్ళిరి. అచట నావికులందరు శత్రువుల భయముచే నావలను అచ్చటచ్చటనే వదలి వెళ్ళియుండిరి.

శ్లో. ఇమాన్ స్వస్వ పూర్వాశ్రయా నాత్మ వాక్యాత్
సలీలం దయాళుఃస మూలాశ్రయాత్మా।
నిషేద్ధ్రా ననాదృత్య చానన్య లంఘ్యాం
తదాత్యా యయత్తాం నదీం సంసృతిం వా॥ 9

తా. దయామయులైన ఆ మధ్వాచార్యులు నావికులు లేకున్నను నావ లేక వేరె దేని చేతను దాట వీలుగాని ఆ గంగానదిని ఈదుకొనుచు పోయి దాట యత్నించిరి. అపుడచట నున్న వారు అది వీలు కాదనిరి. అయినను ఆచార్యులవారు వారిని లెక్కించక లేదు. ఓ శిష్యులారా నేను మొదట వెళ్లెదను. నన్నొకడు పట్టుకొనుడు. వాని నింకొకడు పట్టుకొనుడు. ఇట్లందరును పట్టుకొనుడనిరి. శిష్యులందరు అట్లే చేసిరి. ఆచార్యులు మొదటివారై ఆ నదిని అనాయాసముగా దాటిరి. వారినందరిని దాటించిరి. అది సంసారమును దాటుట కడ్డమగు కామక్రోధాదులను జయించి ఉత్తమ భక్తిగల భక్తులను సంసారము నుండి దాటించు మార్గములో పోల్చదగును.

శ్లో. వారయత వారయత వైరి సుహృదోఽమూన్
మారయత మారయత పారగమనాత్ప్రాక్।
ఆపతత ఆలపత ఇత్యవద దుచ్చైః
సత్వర కరాజపురుషానుచిత వాచా॥ 10

తా. ఇట్లు మధ్వాచార్యులు నదిని దాటుచున్నపుడు ఆవలి తీరమున గల తురుష్క రాజభటులు ఎవరో శత్రుస్నేహితులు వచ్చుచున్నారు. మన తీరమును చేరుటకు ముందే చంపుడని చెప్పుచు నదిలో దిగుచుండిరి. అపుడు ఆచార్యులు ఆ తురుష్క రాజభటులను గూర్చి వారి భాషలోనే బిగ్గరగా నిట్లనిరి.

శ్లో. నానే నేనా (నానే) నేనానేనో నూనేనన నునున్నా: ।
వానానా నో నూనం నానేనా నూన నానున్న: ॥ 6

తా. ఈ మధ్వరూపియైన ముఖ్య ప్రాణదేవుడు దోషరహితుడు. గుణపూర్ణుడు. ప్రాణులకు [illegible] ఇతడే అనేక విధములుగా అనేక ప్రాణులను ఆయా కార్యములందు ప్రేరేపించును. అయితే బ్రహ్మాదులకు ప్రభువై సకల కల్యాణగుణపూర్ణుడైన శ్రీనారాయణుడు మాత్రము ఇతని ప్రేరణకు లోబడడు. అందువలననే ఈ యీశ్వర దేవుగను రాజు ఇతని ప్రేరణచే విశ్రాంతుడు కాలేక పోయెను.

శ్లో. యమశేష భవ ప్రభవ: స్మరతా
మనుభాద్ధి రపైతి న చిత్రమిదమ్ ।
మరుతీదృశి భాంతి హి యత్స్వవనే
యమశేష భవప్రభవ: స్మరతా: ॥ 7

తా. ఈ ముఖ్య ప్రాణదేవుని ధ్యానించు సజ్జనుల సమస్త దు:ఖములు నివారణయగును. యమ శేష, శంకర మొదలైన దేవతలును ఈ ముఖ్య ప్రాణదేవుని స్తోత్రము చేయుటయందు ఆసక్తులై విరాజిల్లుచున్నారు. అందువలన ఈ యీశ్వర దేవుడు కార్యనిరతుడై విశ్రాంతుడు కాకుండుటలో ఆశ్చర్యము లేదు.

శ్లో. సంచరన్నంచనీయ: కదాచిద్విభు:
విష్ణు పద్యాస్తటం వైష్ణవాగ్రేసర: ।
ప్రాపదాప్తై ర్నిజై రేష శిష్యైర్వృత:
త్యక్త విశ్వప్లవం కాత్ర వాతంకత: ॥ 8

తా. ఒకానొక దినము వైష్ణవ శ్రేష్ఠులైన శ్రీ మధ్వాచార్యులు ఉత్తర దిక్కున సంచరించుచుండిరి. అపుడు వారితో

ప్రియశిష్యులు కూడ ఉండిరి. వారు [illegible] [illegible] [illegible] మునకు వచ్చిరి. అచట నావికులందరు శత్రువుల భయమునకు [illegible] అచ్చటచ్చటనే వదలి వెళ్ళియుండిరి.

శ్లో. ఇమాన్ స్వస్య పూర్వాశ్రయా నాత్మ [illegible]
సలీలం దయాళుస్స మూలాశ్రయాత్మా ।
నిషేద్ధ్వా సనాదృత్య బాసస్య అంఘ్యాం
తదాత్యా యయత్తాం నదీం సంస్మృతిం వా ॥ 9

తా. దయామయులైన ఆ మధ్వాచార్యులు [illegible] లేకున్నను నావలేక వేరే జేసిచేతను దాట [illegible] ఆ [illegible] ఈదుకొనుచు పోయి దాట యత్నించిరి. అపుడచట [illegible] వారు అది వీలు కాదనిరి. అయినను ఆచార్యులవారు వారిని [illegible] లేదు. ఓ శిష్యులారా నేను మొదట వెళ్లెదను. [illegible] పట్టు కొనుడు. వాని నింకొకడు పట్టుకొనుడు. ఇట్లందరును పట్టుకొనుడనిరి. శిష్యులందరు అట్లు చేసిరి. ఆచార్యులు మొదటివారై ఆ నదిని అనాయాసముగా దాటిరి. వారినందరిని దాటించిరి. అది సంసారమును దాటుట కడ్డమగు కామక్రోధాదులను జయించి ఆ [illegible] భక్తులను సంసారము నుండి దాటించు మార్గముతో పోల్చదగును.

శ్లో. వారయత వారయత వైరి సుహృదోఽమూన్
మారయత మారయత పారగమనాత్ప్రాక్ ।
ఆపతత ఆలపత ఇత్యపద దుచ్చై:
సత్వర కరాజపురుషానుచిత వాదా ॥ 10

తా. ఇట్లు మధ్వాచార్యులు నదిని దాటుచున్నపుడు ఆవలి తీరమున గల తురుష్క రాజభటులు ఎవరో శత్రుసైనికులు వచ్చుచున్నారు. మన తీరమును చేరుటకు ముందే చంపుడని చెప్పుచు నదిలో దిగుచుండిరి. అపుడు ఆచార్యులు ఆ తురుష్క రాజభటులను గూర్చి వారి భాషలోనే బిగ్గరగా నిట్లనిరి.

శ్లో. నజడా జలేపతత సాహసాదయో
నభయం నహివో బహుతయా బహోర్జనాత్ ।
భవతాం పతిం క్షితిపతిం దిదృక్షవః
ప్రతియామకేన కలహం చికీర్షథ ॥ 11

తా. ఓ బుద్ధిహీనులారా! ఆలోచింపక నీటిలో దిగవలదు. ఇదేమి ఆశ్చర్యము. మీరు చాలమంది యున్నారు. తక్కువ సంఖ్య గల మావలన మీకేమి భయము? మేము మీ దొరను చూడ వచ్చుచున్నాము. ఏల జగడమాడ గోరెదరు?

శ్లో. వచసేత్యనేన స పరన్న్యరుణ
ద్భుజగాన్నరేంద్ర ఇవ మంత్రబలాత్ ।
ఉదార యత్వరిజనం మృతిభీ
సరితశ్చ దేవసరితశ్చ సమమ్ ॥ 12

తా. పాములాటవాడు (విషవైద్యుడు) తన మంత్రబలముచేత సర్పములను కదలకుండునట్లు నిలుపును. అట్లు శ్రీమధ్వాచార్యులు తనమాటలచే తురుష్క శత్రువులను ముందుకు రాకుండునట్లు నిలిపిరి. దీనిచే తమ సేవకులకు నదివలె అడ్డము వచ్చిన చావు భయమునుండి తప్పించి వారిని గంగానదిని దాటించిరి.

శ్లో. నిర్వికార చరితోఽపి పరీతః
క్రూరకింకర సహస్ర తయేన ।
స వ్రజన్న దలసజ్జగ ధీశః
సింహరాడివ సృగాల సమూహే ॥ 13

తా. శ్రేష్ఠమైన సింహము వేలకొలది నక్కలు చుట్టుముట్టినను బెదరక ముందుకు సాగును. అట్లే ప్రపంచ ప్రభువులైన మధ్వాచార్యులు అనేక వేల తురుష్క భటులు చుట్టుముట్టి బెదరించినను లెక్కింపక భయములేక ముందుకు వెళ్ళుచువిరాజిల్లిరి.

శ్లో. అప్రకంప్యవపుషం సురాసురైః
సింహ సంహనన మేనా మున్నతమ్ ।
ప్రాప్త మాత్మ నగరాంతికం నృపః
ప్రేక్ష్య సౌధ శిఖరే స్థితోఽబ్రవీత్ ॥ 14

తా. ఈ మధ్వాచార్యులు దేవదానవులకును కదిలింపుటకు శక్యము కాని శరీరముగల వారై యుండిరి. ఎత్తయిన సుందర రూపముగల వారై యుండిరి. తన పట్టణమునకు దగ్గర వచ్చిన వీరిని అంతఃపుర సౌధముపై నిలిచియున్న తురుష్కరాజు చూచి యిట్లనెను

శ్లో. రిపునృప ప్రణిధి ప్రతిశంకయా
పథికపాటన కర్మణి దీక్షితైః ।
సుముఖమే పురుషైః కథం
యమ భటైరివ నాసి విహింసితః ॥ 15

తా. ఓ హాసన్ముఖుడా! నేను శత్రురాజుల గూఢచారులు వచ్చుచున్నారను ఊహచే మిమ్ము హింసచేయ నాభటులను నియమించితిని. వారు యమభటులవంటి కఠినులు. వారు నిన్ను చంపక యెట్లు వదలిరి?

శ్లో. అప్లవ దేవనదీ తరణం తే
హంత కథం చ చికీర్షసి కింత్వమ్ ।
తం నిగదంతమితి ప్రభృతీహ
స్మాహ మహాపురుషోత్తమ దాసః ॥ 16

తా. ఓ ధీరుడా! ఈ గంగానదియందు నావను నడుపకుండునట్లు అడ్డగించి యున్నాను. నీవీ నది నెట్లు దాటి వచ్చితివి! ఇది ఆశ్చర్యము. ఇచటనీవేమి చేయనపేక్షింతువు? రాజు ఇట్లె ప్రశ్నల నడిగెను. అపుడు ఉత్తమ విష్ణుభక్తులైన శ్రీ మధ్వాచార్యులు ఆ రాజుతో నిట్లనిరి.

శ్లో. యోఽసౌదేవో విశ్వదీపః ప్రదీప్తః
కుర్మ స్సర్వం తత్పరానుగ్రహేణ।
యామస్తావ త్తూర్ణమాశాముదీచీ
మిత్యాద్యం తద్భాషయా చిత్రవాక్యమ్॥ 17

తా. శ్రీమన్నారాయణుడు ఆకాశమునందు కన్పడు సూర్యునందు ప్రపంచము వెలిగించుచున్నాడు. అతని యుత్తమ అనుగ్రహబలము చేతనే మేమందరము అసాధ్య కార్యములను చేయుచున్నాము. మేము శీఘ్రముగా ఉత్తర దిక్కునకు వెళ్ళెదము. అని రాజుయొక్క రెండు ప్రశ్నలకు శ్రీ మధ్వాచార్యులు అతని తురుష్క భాషలో ఆశ్చర్యకరముగా సమాధానమిచ్చిరి.

శ్లో. గాంభీర్యం ధృతిమురు వీర్యమార్య భావం
తేజోఽగ్ర్యం గిరమపి దేశకాలయుక్తామ్।
రాజాస్య స్ఫుటము పలభ్య విస్మితోఽస్మై
రాజ్యార్థం సపది సమర్పయాం బభూవ॥ 18

తా. ఆ రాజు ఈ మధ్వాచార్యుల గాంభీర్యము, ధైర్యము విపుల సామర్థ్యము. పాండిత్యము, ఉత్తమ కాంతి దేశకాలములకు చితమైన మాటలు విని బాగుగా తెలిసికొనెను. అందుచే మిక్కిలి నాశ్చర్యము నొందినవాడై వెంటనే తన అర్ధరాజ్యమును వీరికి సమర్పించెను.

శ్లో. దండార్హబుద్ధి విషయో నృపపూరుషాణాం
రాజ్యార్హబుద్ధి విషయోఽభవదిత్థ మేషః।
నీతిం ప్రకాశయితుమేవ విపత్సుకార్యాం
గంతుం ప్రభుః ప్రసభతోఽపి తథా వ్యధాత్సః॥ 19

తా. తురుష్క రాజభటులు శ్రీ మధ్వాచార్యులు శత్రుపక్షపువారు. వారిని చంపవలెనని ఆలోచించి యుండిరి. ఇపుడా భటు

రిట్లు వారు తమరాజ రాజ్యమునందర్ధ భాగమును దానము చేయుటకు పాత్రులని తలచిరి. ఆ మధ్వాచార్యులు తమ దివ్య సామర్థ్యముచే వారినందరిని తిరిగి మూడును పోవుటకు సమర్థులయినను ప్రపంచమునందు అశక్తజనులు ఆపద వచ్చినపుడేమి చేయవలెనని తెలుపుటకు సన్యాసులైన తమకు అనుచితమైనను తురుష్క భాషలో రాజుతో సంభాషించి అతనిని సంతోషపెట్టి అర్థరాజ్యమును పొందిరి.

శ్లో. కదాచి చ్చోరాణాం నికరమవలోక్యా భిపతతాం
అవస్థాప్య స్వీయాన్ కరగపట పిండార్థ మతికృత్।
చరన్నే తేష్వే తానథమిథ ఇహాఘాత యదహో
విభుః సమ్మోహ్య ప్రాగ్విజయ ఇవ సంస ప్తకగణాన్॥ 20

తా. ఒకదినము ఈ మధ్వాచార్యులు శిష్యులతో ప్రయాణము చేయుచుండగా దొంగలు కొందరు ధనమును దొంగలింప అడ్డగించిరి. ఆచార్యులు తమవారి నందరి నొకచోట నిలిపిరి. చేతితో నొక గుడ్డను మడిచి మూటగాచేసి దొంగలకది ధనపుమూట యని భ్రాంతి గల్గించి వారి మధ్య తిరుగుచుండిరి. ఆదొంగలు ప్రతియొకడు తనకా మూట కావలెనని ఒకరితో నొకరు జగడమాడి చచ్చిరి. అది పూర్వము భారత యుద్ధమందు అర్జునుడు సంసప్తకులకు సమ్మోహనాస్త్రమును ప్రయోగించి ఒకరికొకరి కర్జునుడని తెలియునట్లు జగడము పెట్టినరీతి యాయెను.

శ్లో. అన్యత్ర చ చోరాన్ ధన్యప్రవరోఽసౌ
శూరాఞ్ఛతసంఖ్యాన్ప్రాప్తాన్ స్వజిఘాంసూన్।
ఏకేనతు శిష్యేణాకృష్ట కుఠారా
న్నిస్తాడిత యూథ్యా న ద్రావయత ద్రాక్॥ 21

తా. మరియొకచోట నూరుమంది గజదొంగలు శ్రీ మధ్వాచార్యులను చంపుటకు వచ్చిరి. అపుడు ఆచార్యుల శిష్యులు ఉపేంద్రతీర్థులను వారొకరు వారి చేతిలోనున్న ఆయుధములను లాగుకొనిరి.

దానితో ఆ దొంగల గుంపులో నొకనిని కొట్టిరి. ఇట్లా దొంగల నందరిని మధ్వాచార్యులు పరుగెత్తునట్లు చేసిరి.

శ్లో. క్వచిచ్ఛిలాచ్ఛటా (దా) భ్రమాదముం ససంఘ మత్యజన్ ।
అవేక్ష్య దస్యవః పునః కుతూహలాత్త మానమమ్ ॥ 22

తా. ఇంకొక చోట కొంతమంది దొంగలు శిష్యులతో సహితులైన శ్రీ మధ్వాచార్యులను పట్టుకొనుటకు వచ్చిరి. వెంటనే శిష్యులతో కూడిన ఆచార్యులు వారికి రాళ్ళ రాశివలె కన్పించిరి. వారు రాళ్ళని భ్రమసి ఆచార్యులను వదలిరి. కొంచెము ముందుకుపోగా ఆచార్యులు మనుష్యులవలె కనపడిరి. అపుడా దొంగలు ఆశ్చర్యముతో వారికి నమస్కరించిరి.

శ్లో. సత్యోచ్ఛేదే సేచ్ఛాయాతం
వ్యాఘ్రాకారం దైత్య వ్యాఘ్రం :
ప్రాలే యాద్రే ప్రాంతే ప్రాజ్ఞః
పాణేర్లీలా లేశేనాస్యత్ ॥ 23

తా. ఒకప్పుడు హిమాలయము సమీపమున శ్రీ మధ్వాచార్యులు సత్యతీర్థులచే దేవుని ఎత్తించుకొని వెళ్ళుచుండిరి. అపుడొక దైత్యుడు పులియాకారమును దాల్చి ఆచార్యులను పట్టుటకు సాధ్యముకాక వారి శిష్యులైన సత్యతీర్థులను చంపదలచి సమీపమునకు వచ్చెను. ఆచార్యులు తమ చేతితో మెల్లగా తట్టుటచేతనే వానిని దూరముగా తఱిమిరి.

శ్లో. ప్రాపస నారాయణతః శుద్ధశిలాత్మ ప్రతిమాః
యాను స పద్మా సహితో దూష్య హితః సన్నిహితః ॥ 24

తా. శ్రీమధ్వాచార్యులు మనుష్య గోచరమైన బదరికాశ్రమమందు శిష్యుల నుంచి తాము పెద్ద బదరికాశ్రమమునకు వెళ్ళిరి. అచట భగవద్ద్వేషులకు శత్రువైన శ్రీమన్నారాయణుడు వారికి

తాను లక్ష్మీ సహితముగా సన్నిహితుడై యున్న శిలాప్రతిమలను ఇచ్చెను.

శ్లో. పారాశర్యః పరతత్త్వ ప్రదిష్టైః
తాత్పర్యార్థం పరమం భారతస్య ।
వ్యక్తం వక్తుం నియువక్తి స్మ సాక్షా-
దేనం ధన్యం భువనే మన్య మానః ॥ 25

తా. పరాశరుల తనయులైన వేదవ్యాసులు శ్రీ మధ్వాచార్యులను ప్రపంచమునందెల్ల ధన్యులని భావించినందువలన భగవంతుని స్వరూపమును జనులకు బాగుగా తెలుపుటకు వారిని తాము రచించిన మహాభారత తాత్పర్యమును నిర్ణయించు గ్రంథమును రచింప నియమించిరి.

శ్లో. తీర్థేషు తీర్థేషు చ సౌఖ్య తీర్థః
క్షేత్రేషు చక్షేత్ర విదాం వరిష్ఠః ।
గోవింద మావంద్య సహానుగోఽగా
ద్గంగాం పునస్తుంగ తరంగ మాలామ్ ॥ 26

తా. శ్రీ మధ్వాచార్యులు శ్రీ వేదవ్యాసుల ఆజ్ఞను స్వీకరించి బదరికాశ్రమము నుండి వెడలిరి. దారియందు పవిత్ర తీర్థ క్షేత్రములందు విరాజిల్లు శ్రీమన్నారాయణుని నమస్కరించి స్తుతించిరి. శిష్యులతో మరలి పెద్ద పెద్ద అలలుగల గంగానది కడకు వచ్చిరి.

శ్లో. ప్లవైరపేతా మవలోక్య సింధుం
సరోజ బంధుంచ తదాఽఽప్త సింధుమ్ ।
తటే నిషణ్ణా నధికం విషణ్ణా
న్నిరీక్ష్య శిష్యాన తరత్స ఏతామ్ ॥ 27

తా. అపుడు శ్రీ మధ్వాచార్యుల శిష్యులు గంగను దాటుటకు పడవ లేకుండుటను చూచిరి. సాయంకాలమగుటచే సూర్యుడు మునుగుచుండుట చూచిరి. ఇంకేమి చేయగలమని విచారముతో తీరమునందు కూర్చుండిరి. వారిని శ్రీమధ్వాచార్యులు చూచి జలస్తంభన విద్యతో వస్త్రము తడిసిపోకుండునట్లు తామొకరే గంగను దాటిరి.

శ్లో. నవానరేంద్రస్య విలంఘితాబ్ధేః
నవానరేంద్రస్య విహర్తు రప్స్యామ్।
ఇమేఽస్మరం స్తద్యపు షోఽన్యథాస్య
శక్తస్య శంక్యేత విపత్కథం తైః॥ 28

తా. ఈ శిష్యులు పూర్వము సముద్రమును దాటిన ఆంజనేయునిగాని, గంగయందు బాల్యమునందు జలక్రీడలాడుచుండిన భీమసేనుని గాని జ్ఞాపకము చేసికొనలేదు. అట్లు జ్ఞాపకము చేసికొనియున్నచో ఆ ఆంజనేయ భీమసేనావతారమైన యీ మధ్వాచార్యులు గంగను దాట శక్తులుకారను శంక గలుగలేదు.

శ్లో. జగత్ప్రదీపాయిత గోగణాఢ్యే
దివాకరే మధ్వ దివాకరేచ।
అవ్యక్త రూపేశ్రియ మత్యజన్ ద్రాక్
సహాంబుజై స్తన్న యనాంబుజాని॥ 29

తా. ప్రపంచమున ప్రకాశము గలిగించు సూర్యుడు అస్తమించెను. తామరపూవులు ముడుచుకొని కాంతిహీనములయ్యెను. అట్లే జగత్తుకు తమ అమూల్యములైన మాటలతో అధ్యాత్మ తత్త్వమును బోధించు సూర్యుని వలెనున్న శ్రీమధ్వాచార్యులను చీకటి ఆవరించియుండుటచే వారు కనపడలేదు. అపుడు శిష్యుల తామర

పూవులవలె నున్న కన్నులు విచారముచే కాంతిలేనివైనవి. అనగా వారు మరుగుపడియుండిరి.

శ్లో. పదం పశోర్వా వినతా తనూజ
స్తీర్త్వా నదీం తావద దీనసత్త్వః।
అనార్ద్ర వాసాః సకుతూహలార్ద్రైః
నృదేవ భూదేవ ముఖై ర్వవందే॥ 30

తా. వేగముగా ఎగురు గరుడుడు పశువు యొక్క అడుగును అనాయాసముగా దాటును. ఆ విధముగా మిక్కిలి బలముగల మధ్వాచార్యులు గంగానదిని శిష్యులకంటె ముందు ఆయాసము లేక దాటి ఆవలితీరమును చేరిరి. అయితే వారి బట్టలు తడికాలేదు. అందువలన అటనున్న రాజును బ్రాహ్మణులును ఆశ్చర్యముతో వారికి నమస్కరించిరి.

శ్లో. భీ త్యైరరాతే రతిమాత్ర మత్ర
నతారకై రప్యథ తారకైః సః।
స్వతేజసా విస్మిత భూపనున్నైః
ప్లవేన శిష్యాన్నిర తారయత్తామ్॥ 31

తా. అచట నావికులు శత్రుభయముతో మిక్కిలి బెదరి యెవరిని నదిని దాటించకుండిరి. అయినను తన గుడ్డలు తడిగాక నదిని దాటిన మధ్వాచార్యులను చూచి ఆశ్చర్యపడిన రాజు నావికులకు ఆచార్యుల శిష్యులను దాటించునట్లు ఆజ్ఞ చేసెను. వారా శిష్యులను వెంటనే నదిని దాటించిరి. ఇట్లాచార్యుల ప్రభావమే శిష్యులను నదిని దాటించుటకు కారణమయ్యెను.

శ్లో. విశంకటం స్వస్తటినీ తటంతే
దీపప్రదీప్తం జనతాభిపూర్ణమ్।

సంచోదయత్స్పందిత మండలాఢ్యమ్
నాథావలోకోత్క హృదోఽథ్య పశ్యన్ ॥ 32

తా. శ్రీమధ్వాచార్యులను చూడగోరిన ఆ శిష్యులు ఆ గంగానదీ విశాలతీరమును చూచిరి. అపుడా తీరమున దీపములు వెలుగుచుండెను. అచట జనులు నిండియుండిరి. వివాద గ్రస్త విషయములను వినుచున్న పండితులు చేరి యుండిరి.

శ్లో. ఆమ్నాయ మామార్నాయ విదా విదగ్ధం
సభావభేదం ప్రవదంతమత్ర ।
దేవ్యాం సభాయా మివ పద్మయోనిం
ప్రేక్షంత సాక్షాత్సుఖ తీర్థమేతే ॥ 33

తా. ఈ శిష్యులు గంగానదీ తీరమునందు చేరియున్న విద్వాంసుల సభయందున్న వేదమును తెలిసిన వారిలో శ్రేష్ఠులైన మధ్వాచార్యులను ప్రత్యక్షముగా చూచిరి. వారు అచట వేదములను వేర్వేరు అభిప్రాయములతో వివరించుచు దేవతల సభయందున్న బ్రహ్మదేవుని వలె నుండిరి.

శ్లో. ప్రాప్తస్తతో హస్తిన రాజధానీం
మాసాను వాసేహ సవాసయోగ్యాన్ ।
మఠాంతరేఽనంత గుణాంతరః స
న్నేకాంత దేశే సరితోఽసమీపే ॥ 34

తా. తరువాత శ్రీ మధ్వాచార్యులు హస్తినాపురమునకు వెడలిరి. అచట గంగానదికి కొంతదూరము నందున్న యొక మఠము నందు శ్రీమన్నారాయణుని ధ్యానించుచు చాతుర్మాస్యవ్రతమును అనుష్ఠానము సేయుచు నివసించిరి.

శ్లో. భిత్వా భువం దేవనదీ జగామ
శాఖా విశేషేణ నిషేవితుం తం ।

వాణీవ యత్ప్రేష్య తయా కృతార్థా
శివాది వంద్యా న తదత్ర చిత్రమ్ ॥ 35

తా. గంగయు చాతుర్మాస్యవ్రతానుష్ఠాన కాలమున శ్రీ మధ్వాచార్యులను సేవింప ఆ మఠము దగ్గరనున్న చెట్టుక్రింద శాఖారూపముతో భూమిని చీల్చి కనిపించెను. శంకరుడు మొదలైన దేవతలు పూజించు గంగకంటె ఉత్తమురాలైన సరస్వతియే శ్రీ మధ్వాచార్యులను సేవించి ధన్యురాలగుటచే, గంగయు సేవించుట ఆశ్చర్యముగాదు.

శ్లో. గురుప్రబర్హస్య పదారవిందం
విదూరతః సాప్రణనామమూర్తా ।
ఔదార్య సౌందర్య తనుం తనుంతా
మాలక్ష్య శిష్యైరతి విస్మితంతైః ॥ 36

తా. సామాన్య జనులు చూచునట్లు దేహమును దాల్చి వచ్చిన ఆ గంగ గురువర్యులైన శ్రీ మధ్వాచార్యులకు కొంత దూరము నుండియే నమస్కారము చేసెను. ఆమె శరీరమున ఔదార్యము సౌందర్యము కలిగియుండెను. అట్టి గంగ శరీరము నా శిష్యులు చూచి అత్యాశ్చర్యము నొందిరి.

శ్లో. తనూప యాతేన కదా చనాథ
వారాణసీం పాప నివారణేన ।
అవాది వాణీ బలినః స్వశిష్యాన్
విలోక్య లీలావ సరేఽవలిప్తాన్ ॥ 37

తా. దర్శన సేవాదులచే భక్తుల పాపమును నివారించు ఆ మధ్వాచార్యులొకప్పుడు శిష్యులతో కాశికి వెళ్ళిరి. అచట ఆటపు సమయమందు శిష్యులు అహంకారము నొందియుండుట చూచి వారిని గూర్చి యిట్లనిరి.

శ్లో. నియుద్ధ సిద్ధ్యై యుగపద్ధి పీరం
మన్యా భవంతోఽ భిపతంతు మాం ద్రాక్ ।
సమస్త శక్తిం న యునక్తి యఃస్వా
మత్రాస్మ దాజ్ఞాం స నిరాకరోతి ॥ 38

తా. శిష్యులారా మీరు మేమే బలశాలురని అహంకారము పొంది యున్నారు. అందువలన మీరందరు చేరి నాతో మల్ల యుద్ధమునకు సిద్ధులై రండు. ఈ మల్ల యుద్ధమునందు మీరు మీ సామర్థ్యమునంతయు చూపించవలెను. అట్లు ఎవరు పూర్తిశక్తిని ఉపయోగింపకుందురో వారు నా యాజ్ఞను మీరినవారగుదురు.

శ్లో. ఇతీరయన్ పంచదశైష యూనః
ప్రాప్తాన్ ప్రయుద్ధాన్ యుగ పన్నిపాత్య ।
ఉత్థీయతాం యస్య సమర్థతా స్యా
దితి బ్రువాణః (జో) శనకైర్జహాస ॥ 39

తా. ఆచార్యులిట్లనిన వెంటనే పదునైదుగురు బలిష్ఠులైన శిష్యులు ఒకే దపా ఆచార్యులపైబడి జగడము చేసిరి. శ్రీ మధ్వాచార్యులు వారి నందరిని వెంటనే క్రిందికి త్రోసిరి. మీకు సామర్థ్యమున్నచో పైకిలెండని చెప్పుచు మెల్లగా నవ్విరి.

శ్లో. సౌమేరవం గౌరవ మావహంతి
తవాంగ మంగాంగుల యశ్చనోఽంగే ।
పురావినశ్యామ ఇతో దయాళో
స్వామిన్ విముంచేత్య వదంస్తదాతే ॥ 40

తా. ఆచార్యులిట్లు నవ్వినపుడు, ఆ శిష్యులు ఆచార్యులారా తాము మాశరీరముపై మీ అవయవములను, వ్రేళ్ళను పెట్టి యున్నారు. అవి మాకు మేరు పర్వతమంత బరువుగా నున్నవి.

సహించుటకు సాధ్యము కాకున్నది. ఓ దయామయులారా మమ్ము వదలిపెట్టుడని వేడుకొనిరి.

శ్లో. తేనాఽథముక్తైరతి విస్మయస్తై
రవాప్య నాలోచ్య హి తత్స్వరూపమ్ ।
యద్భ్రూ విజృంభేణ సశంభు శక్రం
జగత్సమస్తం నియతం నికామమ్ ॥ 41

తా. శ్రీ మధ్వాచార్యులు శిష్యులు వేడుకొనిన వెంటనే వారి నందరిని విడిచిపెట్టిరి. శిష్యులు మధ్వాచార్యుల సామర్థ్యమును అదివరకు తెలిసికొనకుండుటచేత మిక్కిలి ఆశ్చర్యపడిరి. ఆ మధ్వాచార్యులు తమ కనుబొమల కదలిక చేతనే రుద్ర ఇంద్ర మొదలైన వారిచే కూడిన ప్రపంచమును ఇష్టము వచ్చినట్లు ప్రేరేపింప సమర్థులు.

శ్లో. సదాక్ష్య మాక్షిప్త సమస్త పక్షకో
యతిః ప్రభుం కోఽప్యమరావతీ పదః ।
జిగీషయా జ్ఞాన సహాయ కర్మణః
ప్రసాధ్యతాం సాధన తేత్యుదాహరత్ ॥ 42

తా. ఒక దినము అమరేంద్రపురీయను అద్వైతియతి యొకడు శ్రీ మధ్వాచార్యుల కడకు వచ్చెను. అతడన్ని సిద్ధాంతములను బుద్ధి చాతుర్యముతో ఖండించి యుండెను. అతడాచార్యులను జయింప దలచెను. ఆచార్యులతని యెదుట సందర్భవశమున బ్రహ్మజ్ఞాని చేయుకర్మయే మోక్షసాధకమని చెప్పిరి. అతడది యెట్లు సాధించితిరని అనెను.

శ్లో. సంసాధితేఽర్థే భగవత్య యుక్తివిత్
పప్రచ్ఛ స జ్ఞానపదార్థ ముగ్ర ధీః ।
జ్ఞాతః సతే జ్ఞాన్యసి చేన్న చేన్నసః
ప్రశ్నే ఘటేతేతి నిరాకృతైషతమ్ ॥ 43

తా. శ్రీమధ్వాచార్యులు జ్ఞానముతో సహితమైన కర్మము మోక్షసాధకమను విషయమును బాగుగా ప్రతిపాదనము చేసిరి. దానిని ఖండించుటకు ఆ యతికి యుక్తి తోచలేదు. అపుడు కఠిన బుద్ధిగల అతడు జ్ఞానమను పదమునకు అర్థమేమి? అని ప్రశ్నించెను. ఆచార్యులు నీకు జ్ఞానముగలదా? అట్లయినచో నీకా జ్ఞానమను పదమునకు అర్థము తెలిసెనా? ఆ ప్రశ్న నివడుగుట నీవు పిచ్చివానితో సమానము. జ్ఞానములేని మూఢుడవైనచో శబ్దార్థములను తెలియ శక్తి లేని నీవు ప్రశ్నించుట సరికాదని ఆ అమరేంద్రపురీ యతిని ఖండించిరి.

శ్లో. వితత తమతిమోంఽతం సాధయంత్యా నితాంతం
సదసి సదసి రేజే వ్యాఖ్యయా వ్యాస శిష్యః।
సకలసమయి హస్తాంభోజ బంధాభి నంధీ
శరది శరది చంద్ర శ్చంద్రికా సంపదేవ ॥ 44

తా. చంద్రుడు తన వెన్నెలచే శరత్కాలమునందు ఆవరించిన చీకటిని నివారించుచు తామరపూవులు మొగ్గలై యుండుటను చూచి సంతోషముతో ప్రకాశించును. అట్లు శ్రీ వేదవ్యాసుల శిష్యులైన మధ్వాచార్యులు ప్రతి సభయందును వేదార్థములను వివరించుచు జనులందావరించియున్న అజ్ఞానమును తొలగించుచుండిరి. సకల సిద్ధాంతములను తెలిసిన విద్వాంసులు వీరి వ్యాఖ్యాన చాతుర్యమును చూచి ఆనందముతో నమస్కరించిరి. ఇట్లు వీరు ప్రకాశించిరి.

శ్లో. జననం సమయే సమయే జగతః
ప్రథితే సమయే సమయే దమితే।
సనిరా సమయేఽ సమయే స్థితియుత్
స్వభావ సమయేఽ సమయేష్ట ధియా ॥ 45

తా. పరబ్రహ్మము వేదాంతశాస్త్రమునందు సకల శబ్దములచే ముఖ్యముగా చెప్పబడును. అవాచ్యుడుకాడు. ఈ జీవ సమూహము చేరువ నుండునేకాని యీ జీవములతో కలిసియుండువాడు కాడు. అతనియందు కాలవ్యత్యాసమువలన రాగల ముప్పు, చావు మొదలైన మార్పులు లేవు. అనగా అతడు నిత్యుడు. జ్ఞానరూపుడు. తన సాధారణమైన ఇచ్ఛచేతనే ప్రపంచసృష్టి, పాలనము, నాశనము లగునేగాని మాయావాదులు చెప్పునట్లు మాయచే కాదు.

శ్లో. వర్త స్వాధ్యధి సర్వం దివ్యేదం
సోఽనిశం స్వతంత్రో విష్ణుః।
ఉజ్జాసయే దుష్టానాం సంస్కురు
సాధూన్ గుణాభి పూర్ణోఽప్య గుణః ॥ 46

తా. శ్రీమన్నారాయణుడు స్వతంత్రుడు. ప్రపంచజీవుల హృదయమందు నివసించి యుండును. ఈ ప్రపంచములో అడును. దుష్టులైన అసురులను నరకమునందు ప్రవేశము గల్గించి దుఃఖము నొందించును. మోక్షమునకు యోగ్యులైన సజ్జనుల దోషములను పరిహరించును. ఆనందాది సకల కల్యాణగుణములచే పూర్ణుడు. అతనియందు సత్త్వ, రజస్తమో గుణములు లేవు.

శ్లో. అసమోత్తమో మతోఽసౌ శ్రియః
పతిర్విశ్వతో విభిన్నాత్మా।
పరమాన్ప్రకామ మర్థాన్
ప్రకాశ యామాస సేత్యాదీన్ ॥ 47

తా. లక్ష్మీపతియైన నారాయణునకు సములును ఉత్తములును లేరు. ఇతడు సమస్త ప్రపంచమున కంటె మిక్కిలి భిన్నుడు అను అనేక విషయములను మధ్వాచార్యులు వేదమును వ్యాఖ్యానము చేయుచు వివరించిరి.

శ్లో. సమానయా యానమాస
మాయయా తతయాయమా

నయాసనా నాసయాన
యాతనాలలనాతయా ॥ 48

తా. శ్రీ మధ్వాచార్యులు చేసియున్న వ్యాఖ్యానమును ప్రమాణమువలె తోచునట్టి అప్రమాణమునుచే బలిష్ఠముగా వ్యాపించియున్న అద్వైతశాస్త్ర రూపమాయచే ఖండించుటకు సాధ్యము కాలేదు. ఈ వ్యాఖ్యానమునకు సరితూగు వ్యాఖ్యానమే లేదు. ఇది న్యాయముతో కూడినది. దీనికి విరుద్ధమైన అద్వైతశాస్త్రాను చరణ మిక్కిలి దుఃఖకరమైన నరకపీడ గలిగించును.

శ్లో. ప్రాజ్ఞోరాజ్ఞాం త్రిదివపదవీం కౌరవం క్షేత్రమాప్తః
సస్మారాథ స్వవిహ్వృతి పతద్ధస్తి యుద్ధోత్స వానామ్।
సత్యాత్మాద్యైరిహ పరివృతో భావి మారీచ దృగ్భిః
విస్మేరైః స్వైర్ని జ నృపతనూ హేతిదృష్ట్యాఽతి తుష్టైః॥ 49

తా. తరువాత పూర్వము యుద్ధమున మరణించిన రాజులు స్వర్గలోకమునకు పోవ కారణమైన కురుక్షేత్రమునకు వెళ్లిరి. అచట తాము పూర్వము భారత యుద్ధమునందు ఏనుగుతో యుద్ధము చేసి యుండుటను తలచుకొనిరి. వారితో సత్య తీర్థులు మొదలైన శిష్యులుండిరి. వారి కచట మునుపు మారీచుడగుటకు తపస్సు చేయుచున్న డాంభిక మునిని చూపించిరి. మఱియు నచట భూమిని త్రవ్వి తమ భీమావతారపు ఆయుధమైన గదను చూపించిరి. ఆచార్యుల త్రికాల జ్ఞానమును చూచి ఆ శిష్యులు ఆశ్చర్యానందములచే పొంగిరి.

శ్లో. విప్రాత్మేశః క్షణార్థం కృతనతి రశితి శ్రీహృషీకేశ దేశే
స్పష్టం దృష్టోఽప్య దృష్టః సపది విహితవాన్ విస్మయందేహ
భాజామ్।

స్వప్నే స్వప్రేరితాన్య స్థలగనిజనరో పాహృతైర్భక్ష్య భోజ్యై
ప్రాజ్ఞైః ప్రాభోజయత్స్వం గురుమఖిలగురుం వేదయన్ వేద
బంధుమ్ ॥ 50

తా. కొన్నాళకు శ్రీ మధ్వాచార్యులు హృషీకేశక్షేత్రమునకు వెళ్లిరి. అచట మహాదేవుడు శుభ్రవర్ణపు బ్రాహ్మణ రూపమును దాల్చి జనులందరు చూచుచుండగా మధ్వాచార్యుల దగ్గరకు వచ్చి నమస్కారము చేసెను. పూజ్య ఆచార్యులారా, నేను మీకు భిక్షనిడుదును. దానిని స్వీకరించి అనుగ్రహింపుడని ప్రార్థించి భిక్షకు ఆహ్వానించి వినయముతో వెళ్లెను. అందువలన అందరు ఆశ్చర్యపడిరి. తరువాత శంకరుడు ఇంకొక శివక్షేత్రమునందు తన భక్తుడైన క్షేత్రాధికారికి స్వప్నమున తన నిజ స్వరూపముతో కన్పించి సమస్త జీవులకు గురువైన అధికముగా తనకు గురువైన శ్రీ మధ్వాచార్యులు హృషీకేశక్షేత్రమునందున్నారు. వారికి భిక్షనిచ్చి పూజించుమని ప్రేరేపించెను. ఆ భక్తుడు శివునాజ్ఞమేరకు సమస్త భక్ష్య భోజ్యములను సిద్ధముచేసి హృషీకేశక్షేత్రమునకు తెచ్చి ఆచార్యుల కిచ్చి భోజనము చేయించెను.

శ్లో. అవాప్తవాన్ పునరిషు పాతమస్మర
ద్రమాపతిం స పరశురామ మాదరాత్।
స రాజకేల్యూరు కదలీ సహస్రకం
తదా తదత్త్యవసిత (సాభ్యవహృతి) దత్తముత్తమామ్॥ 51

తా. శ్రీ మధ్వాచార్యులచట నుండి ఇషుపాతమను క్షేత్రమునకు వెళ్ళిరి. అచట క్షేత్రాధిపుడైన పరశురామ రూపి లక్ష్మీపతిని భక్తితో ధ్యానించిరి. అచట వారు ఒక దినము భోజనము ముగిసిన తరువాత అథవా భోజనము కొఱకు రాజు ఇచ్చిన రాజకేళియను (లేక) రాజు తమూమగా నిచ్చిన పెద్దదైయున్న వేయి అరటిపండ్లను సునాయాసముగా తినిరి.

శ్లో. స శంకరపద ద్విజోప హృత మహ్య గోవాఖ్యగాం
గరిష్ఠ కదళీ ఆసద్ధ శకలిచతుష్కం చరన్ ॥
పయః కలశపంచక త్రిక యుగాభిపూర్ణం పపౌ
పద్ధళిష్ట గరిరష్య మాస్మ్యప సృమండలై రుద్యతైః ॥ 52

తా. మధ్వాచార్యులు తరువాత గోవే అను దేశమునకు వెళ్ళిరి. అచట శంకరుడను బ్రాహ్మణుడు వారికి పెద్దవైన బాగుగా మాగిన నాలుగువేల అరటిపండ్లను తినుట కొసగెను. ఆచార్యులు వాటినన్నిటిని తిని పూర్తిగా నిండిన ముప్పది చెంబుల పాలను త్రాగిరి. ఇందువలన ఆశ్చర్యమును పొందిన ఆ దేశపు రాజు వారిని తన దేశమునందే ఉంచుకొనవలెనని అభిప్రాయముతో వారి నెచ్చటకును వెళ్ళకుండునట్లు నిలుపుటకు తన సేవకుల కాజ్ఞ చేసెను. వారట్లే నిలుపుటకు సిద్ధులై నిలిచియుండ ఆచార్యులు తమ ప్రభావముతో వారు చూడకుండునట్లు వెళ్ళిపోయిరి.

శ్లో. అయమేవ గోవిషయతోఽపి కుత్రచి
త్సదసి జనతార్థితో జవాత్ ।
పుష్పయుత ఫలమహో విదధే
జనసుప్తి దానుపగమగాన సంపదా ॥ 53

తా. పుశుప అను / నొక గ్రామ జనులు ఒక సభయందు శ్రీ మధ్వాచార్యుల మహాత్మ్యమును విని ఎప్పుడును పూవులు కాయలు కాయని పోకలు మొదలైన చెట్లయందు పూవులు కాయలు కాయునట్లు చేయవలెనని కోరిరి. అపుడాచార్యులు జనులకు మైమరపు కలిగించు తమ సంగీత ప్రభావముతో వెంటనే ఆ చెట్లయందు పూవులు కాయలు కాయునట్లు చేసిరి.

శ్లో. ధన్యోఽమహ్యాత నాకి నామహిత హృద్వాణః
సమోఽజస్యయో
మధ్వో ధ్వస్త దురాగమోగ్యశ్రి హిమగుశ్రీః
కామయామి (మ) హ్యాత్ ।

విష్ణుంవిశ్వ జయప్రదం సహి సమన్ సేవ్యం
సుసౌఖ్యం ముదా
దాక్ష్య ఛ్ఛిధర మాపయాది విరహి
యోగీసు హ్యాత్సర్వదా ॥ 54

తా. శ్రీ మధ్వాచార్యులు ఏ లోపములేని పూర్ణులు. దేవతలు శత్రువులను నాశము చేయువారు. చతుర్ముఖ బ్రహ్మను సములు. మరాద్యదుల దుస్సిద్ధాంతములను ఖండించినవారు. పూర్ణచంద్రునివలె పూర్ణకాంతిగలవారు. పూర్ణజ్ఞానముగలవారు. సమస్తమైన వారికి జయము నిచ్చువాడును, సేవించుట కర్హుడును, ఆనందపూర్ణుడును, లక్ష్మీపతియునైన శ్రీమన్నారాయణుని సంతోషముతో నమస్కరించువారు. ఎల్లప్పుడు హరికి ప్రియుడు. అట్టి శ్రీ మధ్వాచార్యులను అందరును పూజించిరి

శ్లో. ఇతిభువన విభూషణస్య భూయాం
స్య విగణితా వి కృతాంతరాణి హంత ।
శ్రవణ మననకీర్తనై రభీష్టం
ప్రతిద దతీత్యమరాః ప్రకీర్తయంతి ॥ 55

తా. శ్రీ మధ్వాచార్యులు లోకముల కలంకార ప్రాయులు. ఇపుడు నేను చెప్పని అనేక అద్భుత కార్యములున్నవి. వానిని విని, ధ్యానించి, చెప్పునట్టి భక్తుల కిష్టార్థములు లభించునని దేవతలు చెప్పుదురు.

శ్లో. ఇతి వివిధ గోధారావారైర్విశారద వారిదో
హరిపదరతో విద్యావిద్యుద్వ్రి దీపిత దిఙ్ముఖః ।
భవభయ మహాఘ ర్మోత్తప్తం సదంభ్రిప మండలం
సఫలసుమనః సాంద్రానందం వ్యధాదవి పల్లవమ్ ॥ 56

తా. వర్షించు మేఘము ఆకాశమునందు వ్యాపించి మెరుపు లతో దిక్ప్రదేశములను ప్రకాశింపజేయును. అది యెండ వేడిమిచే

[illegible]

శ్రీ సుమధ్వ విజయము

ఏకాదశస్సర్గము

శ్లో. ప్రచురాంతర ప్రవచనం ఫణిరా
డుపశుశ్రువా న్సనకాది మునిః।
గగనేఽల్ప దృష్ట వపురత్రజనై
స్త్వరితం నిలీనరుచిరాప పదమ్॥ 1

తా. ఒక రాత్రి శ్రీ పూర్ణప్రజ్ఞలు ఉడుపియందు శిష్యులకు బ్రహ్మసూత్ర భాష్యమును వివరించుచుండిరి. అపుడు ఆదిశేషుడు సనకాది మునులతో చేరి అచటికివచ్చి ఆకాశమునందే నిలిచి ఆచార్యుల ప్రవచనములను వినుచుండిరి. భూమియందున్న జనులు స్వల్ప మాత్రము ఆదిశేష దేవుని శరీరమును చూచిరి. అంతలో వారు శీఘ్రముగా వెళ్ళిపోయిరి. ఈ విషయమునందు ఒక ఐతిహ్యమున్నది. ఏవనగా "ఒక దినము రాత్రి చంద్రుడు లేని చీకటిలో వెలుగు కనబడెను. అపుడు జనులు వెన్నెలయని భ్రాంతి పడిరి. శ్రీ మధ్వాచార్యులది శేష దేవుని కాంతియని జనులకు తెలిపి వారు పోవుచుండుటను జనులకు చూపించిరి."

శ్లో. అతి చిత్ర ధామ్ని నిజధామ్ని రతం
స సహస్ర మస్తక మనంత మముమ్।
మునయోఽధి వాద్య వినయా భరణాః
వరమన్వ యుంజత తదర్థ మిమమ్॥ 2

తా. సనకాదిమునులు విచిత్రకాంతిగల వేయిపడగల శేష దేవుని సమీపించి వినయముతో నమస్కరించిరి. శ్రీ మధ్వశాస్త్రపు ప్రమేయమును తమకు తెలుపునట్లు ప్రార్థించిరి.

గ్రాగిన చెట్లను వాన నీటితో తడిసి వానియందు చిగుళ్ళు, పూలు, పండ్లు కాయునట్లు చేయును. అట్లే (శ్రీ) విష్ణువు పాదముల ధ్యానము నందు నిరతులైన విద్యచే దిక్కులను ప్రకాశింప జేసిన విద్వాంసులైన శ్రీ మధ్వాచార్యులు ఈ రీతి అనేకమైన అద్భుతమైన మాటలాడిరి. అందువలన సంసారముచే బాధపడుచుండిన సజ్జనులు మిక్కిలి జ్ఞానము, మంచిమనస్సు గాఢానందము గలవారైరి.

గద్య

ఇతి శ్రీమత్కవికుల తిలక శ్రీ త్రివిక్రమ పండితాచార్య సుత
నారాయణ పండితాచార్య విరచితే శ్రీ సుమధ్వ
విజయే మహాకావ్యే ఆనందాంకే శ్రీ మధ్వ
వివిధ వృత్త వర్ణనో నామ దశమస్సర్గః.
పదియవ సర్గము ముగిసెను

శ్రీ సుమధ్వ విజయము

ఏకాదశస్సర్గము

శ్లో. ప్రమరాంతర ప్రవచనం ఫణిరా
డుపకుత్రు వాన్సనకాది మునిః ।
గగనేఽల్ప దృష్ట వపురత్రజనై
స్త్వరితం నిలీనరుచిరాప పదమ్ ॥ 1

తా. ఒక రాత్రి శ్రీ పూర్ణప్రజ్ఞులు ఉడుపియందు శిష్యులకు బ్రహ్మసూత్ర భాష్యమును వివరించుచుండిరి. అపుడు ఆదిశేషుడు సనకాది మునులతో చేరి అచటికివచ్చి ఆకాశమునందే నిలిచి ఆచార్యుల ప్రవచనములను వినుచుండిరి. భూమియందున్న జనులు స్వల్ప మాత్రము ఆదిశేష దేవుని శరీరమును చూచిరి. అంతలో వారు శీఘ్రముగా వెళ్ళిపోయిరి. ఈ విషయమునందు ఒక ఐతిహ్యమున్నది. ఏమనగా "ఒక దినము రాత్రి చంద్రుడులేని చీకటిలో వెలుగు కనబడెను. అపుడు జనులు వెన్నెలయని భ్రాంతి పడిరి. శ్రీ మధ్వాచార్యులది శేష దేవుని కాంతియని జనులకు తెలిపి వారు పోవుచుండుటను జనులకు చూపించిరి."

శ్లో. అతి చిత్ర ధామ్ని నిజధామ్ని రతం
స సహస్ర మస్తక మనంత మముమ్ ।
మునయోఽభి వాద్య వినయా భరణాః
వరమన్వ యుంజత తదర్థ మిమమ్ ॥ 2

తా. సనకాదిమునులు విచిత్రకాంతిగల వేయిపడగల శేష దేవుని సమీపించి వినయముతో నమస్కరించిరి. శ్రీ మధ్వశాస్త్రపు ప్రమేయమును తమకు తెలుపునట్లు ప్రార్థించిరి.

శ్లో. భగవత్తమస్య విపులప్రమతేః
సమయం మనోహరతమం జగతి
మహితం భవద్భి రపిలోకపతే
పఠతాం ముహుః ఫలముదేష్యతికిమ్ ॥ 3

తా. నాగలోక ప్రభువైన ఆదిశేషుడే అత్యంత ఉత్తములైన శ్రీ మధ్వాచార్యుల బ్రహ్మసూత్రభాష్యము మొదలైన శాస్త్రములు ప్రపంచము నందత్యంత చిత్తాకర్షకమైనది. మీరును దానిని గౌరవించి యున్నారు. దాని అర్థమును తెలిసికొని చదువు జనులకు ఏ ప్రయోజనము లభించును ?

శ్లో. అధికారిణాం ఫలమలం విదుషాం
భవతి ప్రవృత్తిరతి వీర్యవతీ।
ఇతిత్ఫలం సఫల సంకథనో
భగవాన్ ప్రపంచయతు భూరిదయః ॥ 4

తా. శ్రీ మధ్వాచార్యుల శాస్త్ర గ్రంథములను వినునట్టియు చెప్పునట్టియు యోగ్యతగల వారు దాని ప్రయోజనమును బాగుగా తెలిసికొని కార్యమునందు ప్రవేశించినచో వారికి అతిశయ ఫలము దొరకును. మీరు మిక్కిలి కరుణగలవారు. మీరు చెప్పునదియు ఫలవత్తరమైనది. అందువలన పూజ్యులైన మీరు దాని ప్రయోజనమును బాగుగా వివరించుడు అని కోరిరి.

శ్లో. ఇతితైరుదీరిత ముదారమతి
ర్వచనం నిశమ్య సజగాద గిరమ్।
శృణుతాదరేణ మహనీయతమాం
మహనీయపాద సమయస్య ఫలమ్ ॥ 5

తా. ఆ శేషదేవు డుత్కృష్టమైన బుద్ధిగలవారు. వారా మునుల మాటలను విని శ్రీ మధ్వాచార్యుల సిద్ధాంత శాస్త్రపు అతి పూజ్య ఫలమును భక్తితో వినుడని ఇట్లు చెప్ప నారంభించిరి.

శ్లో. త్రిదివాది లభ్యమపి నాస్యఫలం
కథితం కృషేరివ పలాలకులమ్।
స్వఫలంతు ముక్తి పదముక్తి పదం
శుకశారదాది పరమార్థ విదాం ॥ 6

తా. వ్యవసాయము చేయు రైతులకు వరి మొదలైనవి ఫలము. జబ్బు మొదలైనవి ముఖ్యఫలముకాదు. అట్లే స్వర్గాదులు సుఖముగా దొరకునట్టివైనను అది యీ మధ్వ శాస్త్రమునకు ముఖ్య ఫలముకాదు. శుకమునులు సరస్వతి మొదలైన ఫలము నెరిగిన మహనీయులు ముఖ్య ఫలమని పొగడిన మోక్షమే ముఖ్యఫలమై యున్నది.

శ్లో. పరమాగమార్థ వరశాస్త్ర మిదం
భజతామ మానవ కలారచితమ్।
వ్రజతామహో పరమ వైష్ణవతాం
రతయే స్వలోక మజితో దిశతి ॥ 7

తా. ఈ మధ్వశాస్త్రమును మనుష్యుడు కాని ముఖ్యప్రాణుని అంశగల శ్రీ మధ్వాచార్యులు రచించియున్నారు. ఉత్తమ వేదము యొక్క ముఖ్యార్థమే యీ యుత్తమ శాస్త్రము. ఈ ఉత్తమ శాస్త్రమును వినువారును మననము చేయువారును పరమవిష్ణు భక్తులగుదురు. శ్రీమన్నారాయణుడు వీరి సుఖానుభవము కొరకు తనలోకమైన వైకుంఠమును ఇచ్చును. ఎంతటి ఆశ్చర్యము.

శ్లో. నను తత్ర విశ్వ విభవైకపదం
పరిభాతి పూర్ణపురుషస్య పురీ।
ఉపలభ్యతే యదుప మానపదం
ప్రతిబింబమేవ మణివప్రగతమ్ ॥ 8

తా. ఆ వైకుంఠమునందున్న శ్రీమన్నారాయణుని పట్టణమందు సమస్తైశ్వర్యము లున్నందున నది ప్రకాశమానమైయున్నది. దానికి సరితూగునట్టి మఱియొక పట్టణమే లేదు. అందువలన ఆ పట్టణపు రత్న నిర్మితమైన కోట గోడయందు ప్రతిబింబించుచున్న ఆ పట్టణమునే దానికి ఉపమానముగా నీయవలసియున్నది.

శ్లో. సితసౌధ సంతతిరు చాస్ఫురితా
పరితోఽరుణాశ్మ గృహ పంక్తిరుచిః।
ఇహ మచ్ఛరీరవలయే లసితా
మనుయాతి మూర్తి మనురాసుహృతః॥ 9

తా. ఈ వైకుంఠమునందు పద్మరాగమణులతో నిర్మించిన మందిరముల సమూహము లున్నవి. వాని కాంతి సున్నము పూయబడిన తెల్లని ప్రాకారముల యొక్కయు స్ఫటికమణిమయ సౌధముల తెల్లని కాంతిచే ప్రకాశించుచున్నది. ఇది నా తెల్లని దేహము యొక్క వలయములపై పడుకొనియున్న శ్రీమన్నారాయణుని శరీరమును బోలును.

శ్లో. శబలా వలీక ఘటితస్ఫటిక
ద్యుతి భిర్హరి న్మణిమయీ వలభీ।
ప్రతిసద్మభాతి యమునా మిలితా
సిత సౌరసైంధవ పయోభిరివ॥ 10

తా. వైకుంఠలోకమున ప్రతి యింటి పైకప్పు చివరి సూరునందు స్ఫటికమణులు అమర్చియున్నందున వాటి కాంతిచే చేరిన ఆ పైకప్పును గంగానది యొక్క తెల్లనినీటితో చేరిన యమునానదివలె వెలుగుచున్నది.

శ్లో. యదినాభవిష్య దిహ విభ్రమతా
నియమోజనస్య నిలయావలిషు।

వికటా విటంక కృత పత్త్రి తతిః
కృతకేత్య వేక్ష్యత కథంచన నో॥ 11

తా. ఇచట నున్న ఇండ్లయందు శిల్పులు పక్షుల గూళ్ళను నిర్మించి వానియందు సుందరమైన పలురకముల పక్షులను రచించియున్నారు. వైకుంఠలోకమున నివసించు ముక్తజనులకు భ్రాంతి లేదు. అట్లు వారికి భ్రాంతి కలిగించు సంభవ ముండియున్నచో వారు కృత్రిమగూళ్ళయందున్న సుందరకృత్రిమ పక్షులను చూచి నిజమైన పక్షులనుకొనియుందురు. అనగా అచట అంత శ్రేష్ఠమైన కుశలకళల చిత్రము లున్నవి అని భావము.

శ్లో. వివిధస్తు లోపగతచిత్ర పటీ
సువితా నలంబి మణిదామ గణః।
శరణాంతరే ష్వథిక పూరణతః
ప్రచకాస్తి విభ్రమ ఇవావగలన్॥ 12

తా. వైకుంఠలోకపు ఇండ్ల లోపలభాగమున నానా వర్ణముల బట్టలతో మేల్కట్టును కట్టియున్నారు. దానియందు రత్నహారములను వ్రేలాడుట చూచినచో రత్నముల కాంతిలోపల నిండి పొర్లి క్రింద చిందుచున్నదో యని తోచును.

శ్లో. విమలాకృతిః ప్రకృతిరేవ మహః
మణి హేమ మయ్యఖిల వస్తుమయీ।
ఇహ సంభవేత్సకల కాంతిరసః
కథితోఽధికోక్తిభి రతః కవిభిః॥ 13

తా. ఈ వైకుంఠ లోకమునందు స్వభావసుందరియైన లక్ష్మీదేవియే రత్నహేమమయమై సమస్త వస్తు రూపిణియై యున్నది. అందువలన దీనిని కవులు సకలైశ్వర్య స్థానమని చెప్పియుండుట

అతిశయోక్తికాదు. ఇది సకలకాంతులకును బిడారమై యుండుటచే కవులమాట సత్యము.

శ్లో. తదనాదికాల మిత ముక్తి రతే
రగణయ్య శంభు ముఖ సంఘ తతే।
సగరై ర్మ హాపురమ సంహతి మ
ల్లసతి ప్రభోరయ మహో మహిమా ॥ 14

తా. ఈ వైకుంఠ లోకమునందు బహుకాలము నుండి అనేక కోమంది బ్రహ్మాదులు ముక్తులై నివసించుచున్నారు. వీరి పట్టణములే లెక్కలేనన్ని యున్నవి. అయినను ఈ లోకము లనేక పట్టణములచే నిండియున్నను కిక్కిరిసియుండక మిక్కిలి విశాలముగా నున్నది. ఇది శ్రీమన్నారాయణుని అద్భుతమహిమచేత అగుచున్నది. ఆశ్చర్యము.

శ్లో. భవనం వి భాతి భువనైకపతే
ర్భువన త్ర యాద్బు తగు (గ)ణా తిశయి।
వరమందిర ప్రకట మధ్యగ తం
ద్విజ మండల స్థ శశిమండలవత్ ॥ 15

తా. వైకుంఠ లోకమునందు ప్రపంచములకెల్ల ముఖ్య ప్రభువైన శ్రీమన్నారాయణుని ఇల్లు ఉత్తమమైన యితర గృహముల మధ్య నున్నది. ఈ ఇల్లు ముల్లోకములలోని అత్యుత్తమ గుణములనెల్ల మీరుచున్నది. ఇది నక్షత్ర సమూహపు నడుమనున్న చంద్రమండలమువలె విరాజిల్లుచున్నది.

శ్లో. స్వయ మిందిరైవ పతి మానకరీ
గృహ కర్మయత్ర కురుతే సుతరామ్।
అపికింకరీ దశశతీ మహితా
శ్రియ మత్ర వర్ణయతి వేశ్మనికః ॥ 16

తా. ఈ శ్రీమన్నారాయణుని ఇంటియందు శ్రీ లక్ష్మీదేవి పతిసేవయందు ఆసక్తురాలైయున్నది. ఆమెను వేయిమంది దాసీజనులు పూజించుచు సేవించుచుందురు. అయినను లక్ష్మీదేవి తన యింటి పనులను స్వయముగానే చేయుచుండును. అందువలన యీ ఇంటి శోభను వర్ణించుటకు యెవరికిని సాధ్యముకాదు.

శ్లో. కమలాపతిః కమలయాఽమలయా
కమనీయ యా కమలలోచనయా।
అమృతాహి రాజమృదు భోగగతః
స్వరతోఽపి తత్రరమతే పరమః ॥ 17

తా. సర్వోత్తముడైన శ్రీమన్నారాయణుడు తనయందే క్రీడించును. ఇట్లున్నను అతడా సుందర భవనమందు ముక్తమహాశేషుని కోమల శరీరముపై పవళించి నిర్దుష్టమై సౌందర్యరాశియై విరాజిల్లు శ్రీ లక్ష్మీదేవితో వినోదించును.

శ్లో. తరుణ ప్రభాకర సహస్ర రుచం
కనకాంబరం మణిమయాభరణమ్।
హసితాన నేందు మరవింద దృశం
తమరీంద్ర ధారిణ మనుస్మరత ॥ 18

తా. ఆ నారాయణుడు ఉదయించుచున్న వేయి సూర్యుల కాంతిగలవాడు. పీతాంబరమును ధరించి, రత్నములచే చెక్కిన నగలను దాల్చియున్నాడు. చిరునవ్వును చిందించు చంద్రునివంటి ముఖము గలవాడు. తామరల వంటి కన్నులు గలవాడు. శంఖమును దాల్చినవాడు. మునులారా మీరట్టి వానిని ధ్యానింపుడు.

శ్లో. గణయేద్రమాస్య న గుణానఖిలాం
శ్చతురాన నశ్చ తురవాగపి నో।

న వయం సహస్ర వదనా అపితా
న పరోదితా నతివదేయ పునః ॥ 19

తా. ఈ నారాయణుడు అనంతగుణములు గలవాడు. అందువలన అతని అన్ని గుణములను లక్ష్మీదేవియు వర్ణింపజాలదు. వాగ్మియైన చతుర్ముఖ బ్రహ్మయు చెప్పజాలడు. నాకు వేయి నోళ్లున్నవి. నేనును చెప్పలేను. అయితే యితరులు భాగవతాది గ్రంథములందు చెప్పియున్న గుణములను విపులముగా వర్ణించి చెప్పియున్నాను.

శ్లో. విధయోవిహంగ పతయోఽగణితా
రమణీయ తాశ్చపణీపేంద్రా ముఖాః।
పరయోగభూరి సుఖభోగమతా
అవలోక్య తం దధతి మోద రసమ్ ॥ 20

తా. ఇచట లెక్కలేని బ్రహ్మ గరుడ శేషాదులు మొదలైన దేవతలు ఎల్లప్పుడు పరమాత్ముని ధ్యానమునందు ఆసక్తులై మోక్షమును పొంది సుఖాతిశయమును అనుభవింతురు. వారు తమ తమ భార్యలతో ఆ నారాయణుని జూచుచు అతిశయానందమును పొందుదురు.

శ్లో. సచతుర్భుజా వనజపత్ర దృశో
వరవేషి ణోఽత్ర సపిశంగ పటాః।
అరుణప్రభాశ్చ తరుణాభ్రరుచో
విచరంతి నాథరుచయః పురుషాః ॥ 21

తా. ఇచట సారూప్యముక్తిని పొందినవారు సుఖముగా సంచరింతురు. వారు నాల్గు భుజములు గలవారు. తామర రేకుల వంటి కన్నులు గలవారు. ఉత్తమమైన అలంకారముచే ప్రకాశించువారు. పీతాంబరములను ధరించినవారు. కొందరు ఎఱ్ఱని కాంతిగలవారు. మఱికొందరు నల్లని మేఘములవలె శోభిల్లువారు. ఇందువలన వారు శ్రీ నారాయణుని వలె కాంతిగలవారై యున్నారు.

శ్లో. భగవత్సమీపము వయా తవతాం
ప్రమదో న కేవల మలబ్ధ తులః।
అపితస్యలోక మతిలోక గుణం
భజతాం సు దుర్లభ మభూరి శుభైః ॥ 22

తా. వైకుంఠలోకము అల్పపుణ్యము చేసిన వారిచే పొంద శక్యముకానిది. బ్రహ్మలోకాదులకంటె హెచ్చు గుణములు గలది. దానిని చేరి యెచ్చటనో యొకచోట నివసించువారి కేర్పడు ఆనందమునకు సాటిలేదని చెప్పిన తరువాత ఆ లోకమును చేరి సామీప్యముక్తిచే భగవంతుని సమీపమును పొందినవారి ఆనందమునకు పారమే లేదని చెప్ప నవసరము లేదు.

శ్లో. న భవంతి యత్ర మృతి జన్మజరా
త్రివిధం భయం కిముత దుఃఖగణః।
అపరం చ కించిదశుభం న భవే
న్నగుణాది తత్ప్రభవ మూలమపి ॥ 23

తా. వైకుంఠలోకమునందున్న ముక్తులకు చావు, పుట్టుకలు, కష్టములు లేవు. ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక మను మూడు విధముల భయములు లేవు. వేరే దుఃఖములును లేవు. ఇతర మాత్సర్యాది దోషములు లేవు. ఈ మరణాదులకు కారణమైన సత్త్వ రజస్తమో గుణములును లేవు. అందువలననే అచట యేవిధమైన అనిష్టము లుండజాలవు.

శ్లో. అనుభూయతే సుఖ మనంతసఖైః
స కలై రల మ్మతిపదం సతతమ్।

అపితార తమ్యస హితైః స్వగురు
ప్రవణైః పరస్పర మురుప్రణయైః ॥ 24

తా. వైకుంఠ లోకమునందు సారూప్య, సామీప్య సాలోక్య సాయుజ్యములను చతుర్విధ మోక్షములను పొందిన ముక్తులు తారతమ్యముతో కూడి సుఖమును అనుభవించుచు నివసింతురు. వీరొకరి కొకరు స్నేహముగలవారై తమకంటె పెద్దవారియందు విధేయులు. శ్రీ నారాయణునకు సన్నిహితులు. వీరెల్లరూ స్వరూపానందమును అనుభవించి తృప్తినొందియున్నారు.

శ్లో. అతి సుందరాః సురభయః పురుషాః
హరిచందనేన నవచంద్ర రుచా ।
చలచారు చామర ధరానుచరా
విచరంతి నిత్య తరుణా ఇహతే ॥ 25

తా. వైకుంఠ లోకమునందు సంచరించుచున్న ముక్తులు మిక్కిలి సుందరులై క్రొత్తగా ఉదయించుచున్న చంద్రునివలె ఎఱ్ఱగనున్న గంధమును పూసికొని సువాసనతో నుందురు. వారికి సేవకులు తెల్లని చామరములతో విసరుచుందురు. వీరు సదా యౌవనులు.

శ్లో. సవిలాస లాస్య పరితుష్ట దృశో
మృదుగీత వాద్య ముదిత శ్రవణాః ।
అనురంజయంతి నవకుంజ దృశో
రమణా అమీ స్వరమణీ స్తరుణీః ॥ 26

తా. ఇచట నున్న భర్తలు తమ భార్యాల హావభావముల చేత నేత్రానందమును, వారి యింపైన గానము, వాద్యములచే శ్రవణానందమును పొందుదురు. భార్యలు పతుల యిష్టానుసారము నడచుచు పద్మనయనలై వారు తమ్ము మిక్కిలి ప్రేమించునట్లు చేయుదురు.

శ్లో. పరిణాయ కానుప వనాభిముఖా
నను నిస్సరంతి హరిణీ నయనాః ।
విమలా ద్విమానవలయాచ్ఛనకైః
శశిమండలాదివ రుచో రుచిరాః ॥ 27

తా. ఇచట సుందరులైన తరుణులు తమ భర్తలు విహారము కొఱకు ఉద్యానవనమునకు వెళ్ళుటకు ఉద్యుక్తులుకాగా తాము వారి ననుసరించి నిర్మల విమానముల నుండి వెలుపలికి వచ్చెదరు. అది చంద్రమండలము నుండి ఇవతలికి మనోహర కాంతులు వచ్చునట్లుండును. అనగా విమానములు చంద్రునివలెను తరుణులు చంద్రకాంతివలె నుండునని భావము.

శ్లో. అరుణాశ్మవర్ణ తనవ స్తనవః
శుభహారసన్నిభరు చోఽత్రపరాః ।
హరినీల నీలరుచయోఽప్య పరాః
ప్రకటీ భవంతి వివిధాభరణాః ॥ 28

తా. అట్లు విమానమునుండి ఇవతలికి వచ్చుచున్న స్త్రీలు కొందరు పద్మరాగమణులవలె ఎఱ్ఱని శరీరము గలవారు, కొందరు ముత్యాలహారములవలె తెల్లని కాంతి గలవారు. మఱికొందరు నీలమణి వంటి కాంతి గలవారు నానావిధములైన నగలను దాల్చి విరాజిల్లుచుందురు.

శ్లో. సుచిరద్యుతిర్దధతి సూక్ష్మతరం
స్వయమంబరంచ ఖలు బిభ్రతి యాః ।
శకునిస్వనా ధ్రువమిమాః అపరా
సుపయోధరాః జలధరా వలయః । 29

తా. ఇచటి తరుణులు చాల కాలము ప్రకాశించు కాంతులు గలవారు. మిక్కిలి పలుచనైన వస్త్రములను ధరించియున్నారు.

చిలుకవలె కంఠధ్వని గలవాడు. సుందరమైన కుచములు గలవారు. మేఘముల సమూహములు తుణీక కాంతి మెఱపును ధరించి, ఆకాశమునే ఆశ్రయించినవి. కఠోరధ్వని గలవై యున్నవి. పదునా రేండ్ల యువతిని జలధరావళియందురు. అట్లే ఈ తరుణులు జలధరా వళులని ప్రసిద్ధులైనను మేఘముల వరుసలకంటె వేరైనవారు.

శ్లో. సమతీత విద్రుమ భువాం సుదృశాం
పదపల్ల వాగ్ర్య సఖరక్త రుచీః ।
పరభాగతః స్ఫటికకుట్టిమభూః
ప్రకటీకరోతి నపురా ప్రకటాః ॥ 30

తా. వైకుంఠలోకమునందు స్ఫటికమణిచే చెక్కిన నేలయు, పగడపు భూమియు గలదు. ఇచట నున్న సుందరతరుణులు మొదట ఎఱ్ఱగ నున్న పగడపు భూమిపై సంచరించునపుడు గోళ్లు మఱియు పగడపు నేలల కాంతియు సమానమగుటచే వారి పాదముల గోళ్ళ కాంతి స్పష్టముగా అగపడవు. తరువాత వారు తెల్లని స్ఫటికపు నేలపై నడచునపుడు తెల్లని కాంతి సంబంధముచే గోళ్ళ కెంపురంగు స్పష్టముగా కనుపించును.

శ్లో. హరిణీదృశాం సువసనాని బృహ
త్సునితంబబింబ రుచిరోరు రుచా ।
శబలద్యుతీని మదనస్య జగ
జ్జయ వైజయంత్య ఇతినిశ్చినుమః ॥ 31

తా. అచటనున్న సుందర యువతులు మంచి దుస్తులను ధరించి యుందురు. అది వారి విశాలమైన సుందర నితంబముల అధిక కాంతితో మిశ్రితమై శోభిల్లును. దానిని కాముడు కామిజనులను జయించినదానిని సూచించు పతాకమని తెలియనగును. అనగా ఆ కామజనులు సుందరుల నితంబపు వస్త్రములను చూచినవెంటనే వారి వశులగుదురు.

శ్లో. కరపల్లవై స్తరలితై ర్లలితై
రసకృత్క్వణ త్కనక కంకణకైః ।
నవరోమ రాజి వలివల్లు మృదు
ప్రతనూదరై రతి మనోజ్ఞై రలైః ॥ 32

తా. ఇచట నున్న ఆడువారి చేతులు హావభావములచే అల్లాడుచు, మృదువై యున్నవి. ఆ చేతులయందు గలగల శబ్దము చేయు బంగారు గాజు లున్నవి. మఱియు వీరి ఉదరములు మిక్కిలి సున్నితములుగ నున్నవి. వానియందు క్రొత్త రోమముల చాలు మఱియు త్రివళి యున్నవి. దీనిచే నవి మనోహరమై యున్నందున ఈ ఆడువారు సంచరించుచుండ మగవారు వెనుక తిరిగి చూతురు.

శ్లో. కుచ కుంభపూర్ణ తరకాంతి సుధా
రసశేష బిందు విసరచ్ఛ విభిః ।
వరహార రాజిభిరుతాను పదం
ప్రతి లోడితాభిరశనై రురసి ॥ 33

తా. ఆ వైకుంఠ లోకపు తరుణులు ధరించి యున్న ముత్యాల హారములు వారి రొమ్ములపై ప్రతిఅడుగు నందును ఇటునటు వేగ ముగా దొరలాడును. ఆహారములను చూచినచో ఆ యాడువారి కల శముల వలెనున్న కుచముల యందు నిండి స్థలములేక వెలుపలికి వచ్చిన అమృతబిందువుల సమూహాలోయని తోచును. ఇట్టి హార ములచే కూడిన యువతులు సంచరించుచుండ యువకులు వెనుక తిరిగి చూతురు.

శ్లో. అపి లీలయా కువలయోల్లసితై
రపరైః కరైః సహ చరీ నిహితైః ।
వదనైః శుచిస్మిత కటాక్ష రసైః
శ్చల కుండలోల్లసిత గండయుగైః ॥ 34

తా. అచట నున్న తరుణులు కుడిచేతియందు నల్లుకలువ పూవులను దాల్చియుందురు. ఎడమ చేతులను దాసీజనుల భుజములపై వేసి యుందురు. వారి మొగములు సుందరమైన చిరునవ్వులతోను, ఉత్తమమైన కడగంటి చూపులతోను కూడియున్నవి. గండస్థలములు ఊగులాడుచున్న చెవిపోగుల కాంతులచే విరాజిల్లును. ఇట్టి యువతుల సంచరించుచుండ యువకులు వెనుదిరిగి చూతురు.

శ్లో. ప్రగతాసుతాసు రణితైరశనా
మణినూపురై రివపురా(తదా) గదితాః।
అనువీక్షితుం తనువిలాస మిమం
తరుణాభవం త్యథ నివృత్త ముఖాః॥ 35

తా. అట్టి తరుణులు విమానములనుండి దిగి ముందుకు వెళ్లగా వారి యొడ్డాణములు కాలి యందెలు గల్లుగల్లని శబ్దము చేయును. ఆ శబ్దములు ముందు వెళ్లుచున్న యువకులను వెనకకు తిరిగి ఆ స్త్రీల శరీరపు హావభావమును చూడుడని సూచించుచున్నవో యని వారు వెనుక తిరిగి చూతురు. ఆ తరుణుల నడకలంత ఆకర్షణమై యుండును.

శ్లో. అనుపాలితాః స్వదయితై ర్దయితాః
కథమప్యుపేత్య కుచభార నతాః।
శనకైః పునస్తదవలంబ బలాత్
కిలతా విశంతి పరమో పవనమ్॥ 36

తా. అచట తరుణులు ఘనమైన స్తనముల భారముచే వంగి నడచుటకు కష్టపడుదురు. వారు తమ భర్తలతో ఉద్యాన విహారము కొరకు వెళ్ళి దారియందు భర్తలను అనుకరించుట కశక్తులై వెనుదీయుచుండ వారి భర్తలు వారి యాగమనమును నిరీక్షించి సమీపమునకు శ్రమతో వచ్చిన తమ భార్యలను పట్టుకొని మెల్లగా వనమునకు వెళ్లుదురు. ఇట్లా తరుణులు ప్రయాసముతో ఉద్యానవనమును చేరుదురు. ఆ వైకుంఠమందత్యప్తిలేకున్నను కేవలము విడంబనమునకై యట్లు చేయుదురు.

శ్లో. హసితప్రసూన నికరోరుభర
ప్రణమ త్సువర్ణ మణి సర్వతరూన్।
ఉపగూహయన్న మృతసి ధు సఖః
పవనో న కస్య సుఖమేధ యతి॥ 37

తా. వైకుంఠ లోకమునందు బంగారు మఱియు రత్నముల చెట్లున్నవి. అవి వికసించిన పూలభారముచే వంగియున్నవి. గాలి ఆ చెట్లపైనను, అచట నున్న అమృత సముద్రములపైన, ఉష్ణము, శీతలము సౌరభ్యము, మాంద్యములచే కూడి అచట నివసించు జనులకందరికి సుఖమును అధికము చేయును.

శ్లో. ఉపచార నందనమిదం ద్యువనం
నియమేన నందయతి యన్నజనమ్।
పరమేవ నందనముపేంద్ర వనం
సకలం సదా యదభి నందయతి॥ 38

తా. దేవలోకమునందున్న నందనవనము జనులకు సంతోషమును గలిగించు నని యేనియమము లేదు. అందువలన అది ముఖ్యమైన నందనవనము కాదు. వైకుంఠలోకమునందున్న వనము అందరికిని ఎల్లప్పుడు ఆనందమును గలిగించును. అందుచే అదియే ముఖ్యమైన నందన వనము.

శ్లో. వరపారిభద్రక సుకల్పతరు
వ్రజపారిజాత హరి చందనవత్।
సహి తం సమాదిపరుతా ననగైః
పరిభూషయంతి తదహూ ఋతవః॥ 39

తా. వైకుంఠలోకమునందున్న ఉద్యానవనమందు మందార, పారిజాత, సంతానకల్ప, హరిచందనమను నైదు ఉత్తమ వృక్షము లున్నవి. ఆరు ఋతువులలో ఆ వృక్షములందు తమతమ శాఖల యందు నియమముగా అత్యుత్తమ పుష్పఫలాదులు గలిగి బాగుగా ప్రకాశించుచున్నవి.

శ్లో. స్మితమాధవీ కుసుమ రమ్యతరౌ
నవచంపకాది కుసుమోల్లసితౌ।
మధుమాధవౌ మధుపగీర్మ ధురౌ
మధు జిత్రియాన్ప్రిమదమాన యతః॥ 40

తా. వైకుంఠలోకమునందు చైత్ర, వైశాఖ మాసములందు లందు మాధవీవృక్షములు వికసించిన పూవులచే కనులపండువు చేయును. సంపెగ మొదలైన వృక్షములందును పూలు వికసించి సువాసనను వెదజల్లును. తుమ్మెదలు ఈ పూలమకరందమును త్రాగి ఆనందముతో ఇంపుగా ఘీంకరించుచుండును. ఈ రీతి చైత్ర వైశాఖ మాసములు అచట నివసించుచున్న విష్ణుభక్తులకు సంతోష దాయకములు.

శ్లో. నవ మల్లికా స్రజమభీష్ట తమః
శుచి సంభవాం ప్రణయినీ శిరసి।
కలయన్ స్వయం న కుశలేతి కిల
ప్రతిఘట్ట యత్యరుకుచా వురసా॥ 41

తా. వైకుంఠమునందు దంపతులు విహారము చేయుచున్న పుడు ప్రియజ్యేష్ఠ మాసమునందు వికసించిన మల్లెపూలమాలను తన కొప్పునందు ముడుచుకొన యత్నించును. అపుడు ప్రియుడు ఆ ప్రేయసిని గాఢముగా ఆలింగనము సేయగోరి నీకు సరిగా ముడుచు కొనుటకు తెలియదు అని ఆ మాలను తాను తీసికొని కొప్పులో

పెట్టు నెపముతో తన రొమ్ములో దాని ఘనకుచములను గట్టిగా నొత్తి ఆలింగనము చేయును.

శ్లో. మధురస్వరాస్త తప తత్ర తతి
ప్రకటాంత పంక్తి ధృతనేత్రరుచః।
శిఖినోఽనుయాంతి హి సహస్రదృశం
జలదర్తు లక్ష్మ నిజనృత్త మహే॥ 42

తా. వైకుంఠమునందు వర్ష ఋతువునందు నెమలులు మేఘ ములను చూచి యింపుగా కూయుచు సంతోషముతో నాడును. ఆ నాట్యము వర్షాకాలపు ప్రారంభమును సూచించును. అపుడవి తమ రెక్కలను విప్పికొనియుండుటచే వాని కొనలందు కన్నులవలె గుండ్ర ముగనున్న ఆకారములు కాన్పించును. అందువలన ఆనెమళ్లు వేయి కన్నులుగల దేవేంద్రునివలె తోచును.

శ్లో. శరదోల్లస త్కువలయే క్షణయా
వికచారవింద రుచిరా ననయా।
ప్రియయా చ శోభన శుకస్వనయా
రమతేజనో ముఖర హంసకయా॥ 43

తా. వైకుంఠ లోకమునందు శరత్కాలమునందు కన్నుల వలె నున్న కలువపూవులు వికసించిన తామరలవలెనున్నవి. చిలు కల ఇంపైన స్వరములు వినుబడుచుండును. తామర తూండ్లు తిని కూయుచున్న హంసలున్నవి. ఇట్టి శరత్కాలమునందు ముక్తులైన జనులు తమ భార్యలతో వినోదపడుదురు. ఆ తరుణుల కన్నులు కలువ పూవులవలె విరాజిల్లు చుండును. ముఖములు వికసించిన తామరవలె ప్రకాశించును.

శ్లో. అభినందయన్ హిమఋతుం సుసఖా
స్ఫటికాచల చ్ఛల హిమాధికృతమ్।

ఫలినీ కులం కుసుమయన్ శిశిరో
హసతీవ పుల్లి నవకుందరుచా ॥ 44

తా. వైకుంఠ లోకమునందు హేమంత ఋతువునందు అన్ని చోటుల యందును స్ఫటికమణులవలె హిమము వ్యాపించి యుండును. అనంతరము శిశిరర్తువు వచ్చి పొదయందు పూవులను వికసించుచు వికసించిన కుందకుసుమములచే విరాజిల్లుచు నవ్వునట్లు అగుపడును.

శ్లో. హిమ శీతవర్ష పరితాప పుర
స్సరదోష మూల మిహ నర్తుగణః ।
ప్రియమేవ సాధయతి నిత్యమహో
సవిముక్తి మానితి విముక్తి మతామ్ ॥ 45

తా. హేమంత ఋతువునందు మంచు, శిశిరర్తువు నందు శీతము, వర్షర్తువు నందు వాన, గ్రీష్మర్తువు నందు వేడిమి మొదలైన దోషములున్నవి. అయితే ఆ వైకుంఠ లోకమునందలి ఋతువులందీ దోషములు లేవు. అవి ముక్తులకు ఎల్లప్పుడును సౌఖ్యమునే కలిగించును. ఇట్లుదోషము లేనందువలన ఆ ఋతువులును ముక్తిని పొందియున్నవి. ఇట్లా వైకుంఠ లోకము ఆశ్చర్యకరమైనది.

శ్లో. అమృతస్రగుత్తమ ఫలప్రసవా
నమృతాయ తత్ర జనతార్పయతి ।
ఉపభోక్తు మప్య విధి బంధవశా
ప్రకృతిం ప్రయాతి సకలోఽపి సదా ॥ 46

తా. ఈ వైకుంఠ వాసము చేయుచున్న ముక్తులు వేద స్మృతుల యందు ఉక్తమైన నియమములకు అధీనులుగా నుండువారు కారు. అయినను వారు తాము ఉపయోగించుట కంటె ముందు అమృతము, పూలమాల, శ్రేష్ఠమైనపండ్లు, పుష్పములు వీనిని

ముక్తులు కాకముందు చేసిన విధముననే శ్రీహరికి సమర్పించి తర్వాత ఉపయోగింతురు. లోకమందు సమస్తజనులు ఎల్లప్పుడు తమ స్వభావమును అనుసరింపదగినవారు.

శ్లో. ప్రమదాతిరేక ముపయాతవతా
ప్రమదా గణేన చరతోప వనే ।
ఉపగీయతే స్మ మధురం మధు జి
చ్చరితం సకాంత తతినా సతతమ్ ॥ 47

తా. వైకుంఠలోకపు స్త్రీలు తమ ప్రియులతో ఉద్యానమునందు సంతోషముతో విహారము చేయుచు సుఖాతిశయముతో శ్రీమన్నారాయణుని చరిత్రను ఎల్లప్పుడును ఇంపుగా పాడుచుందురు.

శ్లో. లలనా లలంత్యభివరం ప్రవరా
లలితాలునంతి కుసుమాని పరాః ।
ఇతరాః స్రజో విరచయంతి పతీ
ననురం జయంతి నను కాశ్చన నో ॥ 48

తా. వైకుంఠ లోకమునందు కొందరు ఉత్తమ స్త్రీలు తమ భర్తల యెదుట నృత్యము సేయుదురు. మఱికొందరు కోమలాంగులు పూలను కోయుదురు. ఇంక కొందరు పూలమాలలను కట్టుదురు. ఇట్లందరు తమ పతులకు ఆనందమును కలిగించుచుందురు.

శ్లో. వనలీలయా వివిధయా ముదితా
స్తరుణా ఘనస్తన నతా స్తరుణీః ।
సులతాల యేషు పరిరభ్యరతిం
వదనారవింద మధుపా దధతి ॥ 49

తా. ఇచటనున్న పురుషులు స్త్రీలతో ఉద్యాన విహారములలో సంతోషము నొందుదురు. వారు సుందరలతా గృహములందు

ఉన్నిన శిఖరములలో వంగిన తరుణులను గాఢముగా ఆలింగనము చేసి ముఖమునందు ముద్దుపెట్టుచు సురత క్రీడయందు దాసక్తులగుదురు.

శ్లో. రసికాః సుధాప్సు సరసీషు తతో
రుతనూపురాను కృతసార సకాః।
విహరంతి సాకమవగాహ్య ధవై
ర్జలమండుకోత్సవ హాసద్వదనా॥ 50

తా. ఉద్యానక్రీడ ముగిసిన తరువాత నీటికోళ్ళవలె ధ్వని చేయుచు కాలియందెలను దాల్చియున్న విలాసినులైన ఆ కాంతులు అమృతమయమైన సరోవరములందు దిగుదురు. అచట తమ భర్తలపై చేతులతో నీటిని చల్లి మద్దెల శబ్దమువలె శబ్దములు చేయుచు దాని కనుగుణముగా నృత్యము సేయుచు విహరింతురు.

శ్లో. వివిధాఃవిధాయ విహృతీః సలిలే
వికటేషు విద్రుమతటేషు గతాః।
సురభిం సువర్ణమథ వర్ణకమా
దదతే సఖీ కరగతం మహిళాః॥ 51

తా. తరుణులిట్లు నీటియందు విధ విధములైన క్రీడలనాడి పైకి వచ్చి పగడములచే నిర్మించిన తీరమునందు నిలుతురు. అచట సఖులు తెచ్చి యిచ్చిన సుగంధపు లేపనద్రవ్యమును (గంధమును) తీసికొని దేహమునకు పూసికొందురు.

శ్లో. జఘనాం శుకైరవ యవా భరణైః
కుచ కుంకుమైశ్చ కచమాల్య వరైః।
నయనాం జనైరపి మిథోఽబ్జ దృశాం
ఘటితై రలంకృతిరలం క్రియతే॥ 52

తా. అచట నున్న సుందరస్త్రీలు ధరించియున్న వస్త్రములచే జఘనమునకు, జఘనముచే వస్త్రములకు, అలంకారములచే కాలుచేతులకు, కాలుచేతులచే అలంకారములకు, కుంకుమముచే స్తనములకు, స్తనములచే కుంకుమమునకు, ఉత్తమ పూలమాలచే కొప్పునకు, కొప్పుచే పూలమాలకు, కాటుకచే కన్నులకు, కన్నులచే కాటుకకు బాగుగా అలంకారమగును. అనగా వారి జఘనాదులు వారు ధరించిన వస్త్రాదులు మిక్కిలి అందముగా నుండును.

శ్లో. తనుమధ్యమాః నిజగృహాణి గతాః
సమమాత్మ నామ సుసమై రసమైః।
అమృతం పిబంత్య సులభం ధవిభి
శ్చషకై ర్మహారజత రత్యమయైః॥ 53

తా. వైకుంఠలోకమునందు తరుణులు తమకంటె ఉత్తములు, ప్రాణసములు అయిన పతులతో నానా విధములుగా క్రీడింతురు. తరువాత తమ గృహములకు వెళ్ళి రత్న ఖచితమైన బంగారు పాత్రలలో మోక్షమును పడయని సంసారులకు చిక్కనటువంటి అమృతమును త్రాగుదురు.

శ్లో. మృదుకమ్రశయ్య రాగవతాం
మణి మంచమంచిత దృశోఽవసరే।
అపి(పతి)చోదితా అధిరుహంతి శనైః
వినయో హి భూషయతి సర్వరసమ్॥ 54

తా. వైకుంఠమునందు ప్రియులు తాము మనోహరమైన పడకగల రత్నపు మంచమునందు కూర్చుండి ప్రేయసులను సురత క్రీడకు పిలుతురు. కన్నులకు కాటుకను దిద్దుకొన్న ఆ సుందరులు అది సురత క్రీడకు సకాలమైయున్నను, వినయము అన్ని రసములకు అలంకారమగుటవలన, మంచమును మెల్లగా నెక్కుదురు.

శ్లో. అభికాంతమున్నమితకాంత కుచా
కిల బధ్నతీ సుకుసుమాం కబరీమ్।

సుముఖీ సులక్ష్య భుజమూలవలీః
పరిరభ్యతే ప్రణయినాతి రసాత్ ॥ 56

తా. అచట ఒక సుందర యువతి ప్రియునకు తన యందను రాగమును హెచ్చించుటకు అతని ముందు పూలచే గూడిన కొప్పును సవరించుకొను నెపముతో స్తనములను ఉబ్బించుకొని నిలిచియుండును. అపుడు దాని బాహామూలము బాగుగా కనబడును. అందువలన కామోద్రేకము నొందిన ప్రియుడు మిక్కిలి అనురక్తుడై ఆమెను కౌగిలించుకొనును.

శ్లో. పృథువృతుంగ కఠినోరసి జ
ద్వయ వారితా యత నిజాంతరయోః।
భుజ యోర్యుగేన రమణో రమణీం
పరిరభ్య కోఽత్ర సుఖ యేన్న సుఖీ ॥ 56

తా. వైకుంఠ లోకమునందు ప్రతి భర్త తన ప్రియురాలిని రెండుభుజములతో కౌగిలించుకొనును. అపుడతని రొమ్ము ప్రియురాలి విశాలము, గుండ్రము, ఎత్తు గట్టిదియునై యున్న స్తనములచే ఒత్తబడి ఇద్దరి రొమ్ములు పరస్పర సంబంధము నొందును. భర్త యిట్టి గాఢాలింగనముచే ప్రియురాలికి ఆనందము గలిగించును.

శ్లో. స్మితపుల్ల ముల్లసితచిల్లి లస
న్మణికుండలం మృదుకటాక్ష పటు।
విభృతో నిరీక్ష్య సుచిరం సుతనోః
ప్రతిచుంబతి ప్రియతమో వదనమ్ ॥ 57

తా. అచట నున్న సుందరాంగి యొక్క ముఖము చిరునవ్వుతో వికసించుచుండును. ప్రకాశించు కుండలములు గలది. కోమలమైన కడగంటి చూపులయందు చతురమైనది. ఇట్టి సుందర వదనమును ప్రియుడు చాలసేపు దృష్టించి చూచి ముద్దుపెట్టును.

శ్లో. నతమున్నమయ్య ముఖచంద్రమసం
పరిరంభ సంభృతముదా సుదృశః।
ఉపరమ్యతే న తరుణేన చిరం
మధురా ధరామృత రసం పిబతా ॥ 58

తా. వైకుంఠమున వయస్కుడైన ప్రియుడు ప్రియురాలిని కౌగలించుకొని అమితానందము పొందును. సిగ్గుచే వంచబడిన ఆమె ముఖమును పైకెత్తి చాలసేపు ముద్దుపెట్టు చుండును.

శ్లో. సురతోత్సవోత్సుకతయా త్వరయన్
కరపల్లవం నివసన గ్రహణే।
కరరుద్ధమాయతదృశః స హసా
త్వరయత్యథ ద్విగుణ మిష్టతమః ॥ 59

తా. ప్రియుడు ప్రియురాలి ముఖమును చుంబించిన తరువాత రతిక్రీడయందు ఉత్సుకుడగును. అందుచే విశాలాక్షియైన ప్రియురాలి నితంబము నుండి వస్త్రమును తన చేతిలో తొలగించుట కుద్యుక్తుడై తొందరపడును. అపుడు ప్రియురాలు తన చేతితో ప్రియుని చేతి నడ్డగించును. అంతలో అతడు వస్త్రమును తొలగించుటకు రెండింతలు తొందరపడును.

శ్లో. రభసా వపాతిత పృథో రసిజః
పరిరభ్య తక్షణ వియాత తరః।
మణితాది సౌరత వితాన పటూ
రమయత్యమూ న్యువతి సంఘ ఉత ॥ 60

తా. ఇచట యువతులు ఉపరి సురత క్రీడయందు ఆసక్తులగుచు వేగముగా తమ పెద్దదైన కుచములను క్రింది ముఖముగా వంచి మిక్కిలి దిట్టలై రతిక్రీడా సక్తి హెచ్చించుచు తమ ప్రియతములను గాఢముగా కౌగలించి ఆ ప్రియులు క్రీడించునట్లు చేయుదురు.

శ్లో. అతి లౌకికాన్ రమయతో రమణాన్
రమయంత్య లౌకిక గుణా లలనాః ।
అనురూప రూపమతి లోకసుఖం
తద లౌకికం నిధు వనం లసతి ॥ 61

తా. వైకుంఠ లోకమునందు అంగనలు లోకాతిరేక గుణములు గలవారు. వారితో క్రీడించు భర్తలు లోక విలక్షణులు. ఇట్టి భర్తలతో క్రీడించి ఆ సుందరులు వారి కానందమును కలిగింతురు. వారి రతిక్రీడయు పరస్పరము పొందికగలది. ఇతరలోక సుఖమును మీరునది. ఇతరలోక విలక్షణమైనది. ఇట్టి సురత ముద్యానమై ప్రకాశమానమగును.

శ్లో. నరతిః శ్రమాది ఖచిత నియమా
ద్విరహా వ్యథాపి న వధూ వరయోః ।
ప్రతికామినీ ప్రణయతః కలహో
న సమస్తదోష రహితే హి పదే ॥ 62

తా. వైకుంఠలోకమునందు మనుష్య స్వభావసిద్ధమైన దోషములు లేవు. అందువలననే అచట రతిక్రీడలయందు ఆయాసము, చెమట, మొదలైనవి కలుగవు. భార్యాభర్తలం దేకారణముచేతను విరహము ప్రాప్తించి దుఃఖము కలుగదు. భర్త సవతియందు అనురక్తుడయ్యెనను నెపముచే ప్రణయకలహమును లేదు.

శ్లో. సుఖసంవిదాత్మ కతయావపుషాం
సురభిత్వమేవ బహిరం తరపి ।
హరి ధామ్ని దంపతి గణస్య తతో
నను మాన్యతేఽపి మునిభిః సురతమ్ ॥ 63

తా. వైకుంఠలోకమునందున్న ప్రతి భార్యాభర్తల శరీరములు జ్ఞానానందాత్మకమైనది. అందుచేతనే శరీరము లోపలను

వెలుపలను సువాసన యుండును. ఆ కారణముచే అచటనున్న జనుల మైథునమును జ్ఞానులు పొగడుదురు.

శ్లో. శృణుతాప్య లోకవిషయం విషయం
సకలస్య ముక్త నికరస్య దృశామ్ ।
వపు రిందిరాపతి రమంద రసం
నను సుందరం ప్రకటయత్య నిశమ్ ॥ 64

తా. ఓ మునులారా! వైకుంఠలోకమునందున్న సమస్త ముక్తులు ఒక అద్భుతమైన వస్తువును ఎల్లప్పుడును చూచుచుండురు. ఆ వస్తువును ఇతర లోకములందున్న జనులు చూడజాలరు. అది యేమనగా శ్రీ లక్ష్మీదేవి భర్తయైన మహావిష్ణువు తన సకల సద్గుణపూర్ణమైన సుందర శరీరమును ఎల్లప్పుడు ముక్తజనులకు చూపుచుండును. అనగా శ్రీమన్నారాయణుడు ముక్తులకు ఎల్లప్పుడును ప్రత్యక్షమగుచుండును.

శ్లో. మణిరాజి రాజిత మహా ముకుటం
శితి కాంతకుంతల సహస్రతయమ్ ।
అలికార్ధచంద్ర విలసత్తిలకం
శ్రవణోల్లస న్మకర కుండలయుక్ ॥ 65

తా. ఆ నారాయణుని తలమీద రత్నములచే విరాజిల్లు కిరీట మున్నది. మిక్కిలి నల్లగానున్న ముంగురు లున్నవి. అర్ధచంద్రుని వలె నొసటియందు బొట్టు వెలుగుచుండును. చెవులయందు మకరకుండలము లున్నవి.

శ్లో. పరిపూర్ణ చంద్ర పరిహాసిముఖం
జలజాయతాక్ష మరుణోష్ఠ పుటమ్ ।
హసి తావలోక లలితై రతులై
రభినంద యత్ప్రణత మాత్మజనమ్ ॥ 66

తా. మఱియు ఆ విష్ణువు ముఖము పూర్ణచంద్రుని వలె రమ్యమై యుండును. కన్నులు తామరపూవుల వలె విశాలములు. పెదవు లెఱ్ఱగా నుండును. వీనిచే శోభించు శరీరము విలక్షణమైన నవ్వు చూపులతో నమస్కరించు భక్తులకు ఆనందము గలిగించును.

శ్లో. నవకంబు కంఠ మహిమాంశు మహో
మహిమోప లేంద్ర వరహారధరమ్।
రమణీయరత్న గణవిద్ధ లస
ద్వలయాంగుళీయక వరాంగదవత్ ॥ 67

తా. ఆ నారాయణుని కంఠము శంఖాకారము గలది. అతడు సూర్యునివలె ప్రకాశించు కౌస్తుభమణి, ఉత్తమ ముత్యాల సరము, సుందరమైన రత్న ఖచితమైన కంకణము, ఉంగరము, భుజకీర్తులు ధరించి యుండును.

శ్లో. రవిచక్ర రుక్ప్రచుర చక్రకరం
విధు బింబకంబు మధురాంబురుహమ్।
జ్వలనజ్వల ద్గద ముదార ధనుః
పృథు వృత్తహస్త మతి తామ్రతలమ్ ॥ 68

తా. ఆ హరి ఒక చేతియందు సూర్యుల సమూహము వంటి కాంతిగల చక్రమును, ఇంకొక చేతిలో చంద్రునివంటి తెల్లని శంఖమును, మఱియొక చేతిలో సుందరకమలమును, ఇంకొక చేత ధగధగ మెఱయు కౌమోదకీగదను, ఉత్తమమైన శార్ఙ్గమను వింటిని పట్టుకొని యున్నాడు. అతని చేతులు పొడుగాటివై గుండ్రముగా నున్నవి. అరచేయి యెఱ్ఱగా నున్నది.

శ్లో. వరపీ వరాంస మధిరాజ దురో
మణిమంటపాగ్ర్య విలసత్కమలమ్।

సజగద్ద్విసప్తక తనూదరకం
శుభ నాభికంజ గతకాలి నుతమ్॥ 69

తా. ఆహరి శరీరము ఉత్తమమైన పుష్టిగల భుజములతో నొప్పి యున్నది. అతని అత్యంత ప్రకాశమానమైన వక్షస్థలమను నుత్తమ మంటపమందు లక్ష్మీదేవి విరాజిల్లు చుండును. సన్నని యుదరము నందు పదునాల్గు లోకములడగి యున్నవి. మంగళకరమైన బొడ్డునందున్న బ్రహ్మ కమల మందున్న తుమ్మెదవలె స్తోత్రము చేయుచుండును.

శ్లో. అతికాంత కాంచి పదకాంతి మల
త్తపనీయ భంగరుచి పింపటమ్।
వరహస్తి హస్త సదృశోరు యుగమ్
క్రమవృత్త చారుతర జఘ్వముత ॥ 70

తా. ఆ విష్ణువు నడుమునందు బంగారు కాంతులు వెదజల్లు పీతాంబరమును గట్టికొని యున్నాడు. తొడలు శ్రేష్ఠమైన ఏనుగు తొండములవలె నున్నవి. మనోహరములైన మోకాళ్ళు క్రమమైన గుండ్రముగా నున్నవి.

శ్లో. వరనూపురం పరమ రుక్ప్రపదం
నవ విద్రుమద్యుతి నఖాంగులియత్।
అరివారిజ ధ్వజ కలం కలస
త్పద పాంసు పావిత జగత్త్రితయమ్ ॥ 71

తా. ఆ విష్ణువు ఉత్తమమైన కాలి యందెలు ధరించి యుండును. అతని కాళ్ళ చివర మిక్కిలి కాంతియుండును. వ్రేళ్ళ యందు క్రొత్త పగడముల కాంతులుగల గోళ్ళుండును. పాదములు చక్రము, పద్మము, ధ్వజ చిహ్నములచే విరాజిల్లును. ఈ పాదము

లచే అతడు మూడు లోకములందు సంచరించుచు వాని ధూళితో ఆ లోకములను పవిత్రము చేయుచుండును.

శ్లో. నిఖిలాగమావగమిత్తైరమితైః
సుఖ సంవిదాదిభి రనంత గుణైః।
ప్రపదాదిభికాంత సకలావ యవా
కృతిభిః సదైక్యవద దోషలవమ్॥ 72

తా. ఆ శ్రీమన్నారాయణుని శరీరము వేద ప్రతిపాదితమైన మితిలేని జ్ఞానానందాది గుణములచే అభేదమును పొందియుండును. అనగా శ్రీ హరియందున్న అనంతగుణములును అతని శరీరము నొకటియే. హస్తపాదాద్యవయములకు, ఆకృతులకు అతని శరీరమునకు భేదము లేదు. మఱియు అతని శరీరము స్వల్పమైనను దోషము లేనిది.

శ్లో. అధికారిణాం గుణవిశేష వశాత్
ద్విపదాద్యనంత చరణాం తతయా।
అతి భాసితం ఘనగుణాప ఘనై
రితరైశ్చ తత్తదుచితై రుచిరైః॥ 73

తా. పరమాత్మని ఉపాసనచేయుటకు మనుష్యుని మొదలొనిని బ్రహ్మవఱకు జీవులు అధికారులు. వీరి యందున్న జ్ఞానభక్త్యాదులు వేర్వేరుగా నుండుటచే తారతమ్యమున్నది. వీరియందు ఎవరు రెండు పాదములు గల భగవంతుని రూపమును చూచుట కధికారులో వారికి అట్టి స్వరూపపు శరీరమును కనిపించును. ఇట్లే వారి వారి యోగ్యతానుసారముగా మనోహరమును, గుణపూర్ణమునైన ఇతర అవయవములు గల రూపము కనిపించును.

శ్లో. నవభాను భాః పరం కనకాంతి పరం
వరహారహారి హరినీల హరిత్।

శబలప్రభాది వివిధ ద్యుతిమ
త్సుఖబోధ సౌరభ సురూపగుణమ్॥ 74

తా. పరమాత్మని ఒక రూపము క్రొత్తగా ఉదయించిన సూర్యునివలె శోభగలది. ఇంకొక రూపము బంగారు వలె ప్రకాశించును. మఱియొక రూపము ముత్యాల సరమువలె మనోహరమైనది. ఇంకొక రూపము ఇంద్రనీలముల పోలు నీలమైనది. మఱియొకటి మిశ్రమమైన నానా వర్ణములు గలది. ఇంకొక రూపము ఆనంద జ్ఞానపరిమళములచే కూడిన ఆకారగుణము గలది.

శ్లో. ఆశ్చర్యరత్నే ష్వధికం జగత్త్రయేఽ
ప్యాశ్చర్య మాశ్చర్య మహో ముహుర్ముహుః।
సౌందర్య సారైకరసం రమాపతే
రూపం సమానంద యతీహ యః॥ 75

తా. లక్ష్మీనారాయణుని స్వరూపము మూడులోకము లందున్న అద్భుత శ్రేష్ఠములైన వస్తువులకంటె ఆశ్చర్యకరమైనది. ఎంత చూచినను మఱిమఱి ఆశ్చర్యమును కలిగించునది. సుందర వస్తువులయందెల్ల అతి సుందరమైనది. ఇట్టి రూపము వైకుంఠమందున్న ముక్తులను ఆనందింపఁ జేయును.

శ్లో. ఇజ్యతే యజ్ఞశీలైః స యజ్ఞః
ప్రాజ్ఞ మధ్యే పరః ప్రోచ్యతేఽ న్యైః।
గీయతే గేయకీర్తి స్సుగీతైః
విద్య బద్ధైః సదానంద సాంద్రైః॥ 76

తా. వైకుంఠ లోకమందున్న ముక్తులకు శాస్త్రముల విధి నిషేధములు బాధింపవు. వారు సదా ఆనందపూర్ణులు. అందుచేత వారు అనిష్ట నివారణకుగాని, ఆనందాతిశయమునకుగాని శ్రీ పరమాత్మని పూజించవలసినది లేదు. అయినను ఆనందోద్రేకములో

లచే అతడు మూడు లోకములందు సంచరించుచు వాని ధూళితో ఆ లోకములను పవిత్రము చేయుచుండును.

శ్లో. నిఖిలాగమావగమిత్తైరమితైః
సుఖసంవిదాదిభిరనంత గుణైః ।
ప్రపదాదిభికాంత సకలావయవా
కృతిభిః సదైక్యవద దోషలవమ్ ॥ 72

తా. ఆ శ్రీమన్నారాయణుని శరీరము వేద ప్రతిపాదితమైన మితిలేని జ్ఞానానందాది గుణములచే అభేదమును పొందియుండును. అనగా శ్రీ హరియందున్న అనంతగుణములును అతని శరీరము నొకటియే. హస్తపాదాద్యవయవములకు, ఆకృతులకు అతని శరీరమునకు భేదము లేదు. మఱియు అతని శరీరము స్వల్పమైనను దోషము లేనిది.

శ్లో. అధికారిణాం గుణవిశేష వశాత్
ద్విపదాద్యనంత చరణాం తతయా ।
అతి భాసితం ఘనగుణాప ఘనై
రితరైశ్చ తత్తదుచితై రుచిరైః ॥ 73

తా. పరమాత్ముని ఉపాసనచేయుటకు మనుష్యుని మొదలుకొని బ్రహ్మవఱకు జీవులు అధికారులు. వీరి యందున్న జ్ఞాన భక్త్యాదులు వేర్వేరుగా నుండుటచే తారతమ్యమున్నది. వీరియందు ఎవరు రెండు పాదములు గల భగవంతుని రూపమును చూచుటకధికారులో వారికి అట్టి స్వరూపపు శరీరమును కనిపించును, ఇట్లే వారి వారి యోగ్యతానుసారముగా మనోహరమును, గుణపూర్ణమునైన ఇతర అవయవములు గల రూపము కనిపించును.

శ్లో. నవభాను భాః పరం కనకాంతి పరం
వరహారహారి హరినీల హరిత్ ।

శబలప్రభాది వివిధ ద్యుతిమ
త్సుఖబోధ సౌరభ సురూపగుణమ్ ॥ 74

తా. పరమాత్ముని ఒక రూపము క్రొత్తగా ఉదయించిన సూర్యునివలె శోభగలది. ఇంకొక రూపము బంగారు వోలె ప్రకాశించును. మఱియొక రూపము ముత్యాల సరమువలె మనోహరమైనది. ఇంకొక రూపము ఇంద్రనీలముల పోలు నీలమైనది. మఱియొకటి మిశ్రమమైన నానా వర్ణములు గలది. ఇంకొక రూపము ఆనంద జ్ఞానపరిమళములచే కూడిన ఆకారగుణము గలది.

శ్లో. ఆశ్చర్యరత్నేష్వధికం జగత్త్రయేఽ
ప్యాశ్చర్య మాశ్చర్య మహో ముహుర్ముహుః ।
సౌందర్య సారైకరసం రమాపతే
రూపం సమానంద యతీహ యః ॥ 75

తా. లక్ష్మీనారాయణుని స్వరూపము మూడులోకము లందున్న అద్భుత శ్రేష్ఠములైన వస్తువులకంటె ఆశ్చర్యకరమైనది. ఎంత చూచినను మఱిమఱి ఆశ్చర్యమును కలిగించునది. సుందర వస్తువులయందెల్ల అతి సుందరమైనది. ఇట్టి రూపము వైకుంఠమందున్న ముక్తులను ఆనందింపఁజేయును.

శ్లో. ఇజ్యతే యజ్ఞశీలైః స యజ్ఞః
ప్రాజ్ఞమధ్యే పరః ప్రోచ్యతేఽన్యైః ।
గీయతే గేయకీర్తి స్సుగీతైః
విద్యబద్ధైః సదానంద సాంద్రైః ॥ 76

తా. వైకుంఠ లోకమందున్న ముక్తులకు శాస్త్రముల విధి నిషేధములు బాధింపవు. వారు సదా ఆనందపూర్ణులు. అందుచేత వారు అనిష్ట నివారణకుగాని, ఆనందాతిశయమునకుగాని శ్రీ పరమాత్ముని పూజించవలసినది లేదు. అయినను ఆనందోద్రేకముతో

పూర్వము యజ్ఞముసేయు స్వభావముగలవారు. యజ్ఞనామకుడైన అతనిని యాగముచేసి పూజింతురు. ప్రవచనాదులయందు ఆసక్తులై యుండినవారు విద్వాంసుల నడుమ వానిని సర్వోత్తముడని పొగడుదురు. గాయకులు గానము చేయు యోగ్యమైన కీర్తిగల అతనిని పాడి కొండాడుదురు.

శ్లో. వైకుంఠేతే శ్రీవిశేషా జనానా
మత్యాశ్చర్యం చిత్రవాచామ భూమిః।
వైకుంఠేతే శ్రీవిశేషా జనానా
ముక్తశ్లాఘ్యే యుక్తమేతా దృశత్వమ్॥ 77

తా. వైకుంఠలోకమునందు నివసించుచున్న జనులపై నుదహరించిన కాంతి విశేషములు మిక్కిలి ఆశ్చర్యకరములు. ఆ విశేషములను ఆలోచింపగా, మాటలచే పొగడుటకు సాధ్యముకాదు. వైకుంఠలోకమునందు శ్రీ నారాయణుడు ఎల్లప్పుడు సన్నిహితుడై యుండుటను లక్ష్మి గరుడ శేషబ్రహ్మ మొదలైనవారు పొగడుదురు. ఇట్టి లోకమునందు ఇట్లుండుట ఉచితమే.

శ్లో. యం యం సుఖీకామయతే ఒర్థమత్ర
సంకల్ప మాత్రాత్సకలః (అపి) స సస్యాత్।
ఇత్యేవ వేదా అపి వేదయంతి
ముక్తిం తతఃకో విభవాతిరేకః॥ 78

తా. వైకుంఠలోకమునందు దుఃఖములేని సుఖముగల ముక్తుడు కోరినవన్నియు ఆలోచనచేతనే లభించును. వేదములు అట్లే చెప్పును. దీనికంటెను అధికమైన వైభవమేది యున్నది?

శ్లో. మహానంద తీర్థస్యయే భాష్య భావం
మనో వాగ్భిరావర్తయంతే స్వశక్త్యా।

సురాద్యా నరాంతా ముకుంద ప్రసాదా
దిమ మోక్షమేతే భజంతే సదేతి॥ 79

తా. సర్వజ్ఞులయం దుత్తములైన శ్రీమదానందతీర్థుల బ్రహ్మసూత్ర భాష్యపు అర్థమును తమ శక్త్యానుసారము ఎల్లప్పుడు మనస్సుచే మననము చేయుటచే దేవతలు మొదలు మనుష్యుల వఱకు గల వారందరు ఆ వైకుంఠాధిపుని అనుగ్రహముచే నిరంతర మోక్షమును పొందుదురు.

శ్రీమత్కవికుల తిలక త్రివిక్రమ పండితాచార్య సుత నారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమధ్వవిజయే
ఆనందాంకే వైకుంఠవర్ణనో నామ
ఏకాదశ స్సర్గః.

ఏకాదశస్సర్గము ముగిసినది.

శ్రీ సుమధ్వ విజయము

ద్వాదశస్సర్గః

శ్లో. తత్రానంత స్వాంత వేదాన్తి సింహే
ముఖ్యవ్యాఖ్యా నిస్వనే జృంభమాణే।
సద్యో మాద్యద్వాది దన్తీంద్ర భీమే
భేజేక్షోభో మాయిగోమాయు యూథైః ॥ 1

తా. ఉడుపియందు శ్రీ మధ్వాచార్యులు శ్రీమన్నారాయణుని ధ్యానించుచు వేదాంత శాస్త్రమును వ్యాఖ్యానము చేయుచు సింహమువలె విరాజిల్లుచుండిరి. వారు మదించిన యేనుగు వలెనున్న ప్రతివాదులకు భయంకరులై యుండిరి. అపుడు వారి వ్యాఖ్యానమును విని నక్కలవలె మాయావాదులు (అద్వైతులు) బెదిరి దుర్మనస్కులై యుండిరి.

శ్లో. సంభూయామీ చోలజద్వీపి పుర్యోః
పార్శ్వే పాపా మంత్రయామాసురుగ్రాః।
సాసూయా భూ భూషణే వాయుదేవే
మూఢా యద్వద్ధార్తరాష్ట్రాంతికే ప్రాక్ ॥ 2

తా. మాయా వాదులు పాపులు, క్రూరులు. వారు భూమికి అలంకారముగా నున్న శ్రీ వాయుదేవుని అవతార రూపులైన శ్రీ మధ్వాచార్యులందు అసూయనొందిరి. అందువలన ఆ చోళదేశపు పద్మతీర్థులు మఱియు పుండరీకముని వీరివద్దకు వెళ్ళుటకు ఆలోచించిరి. అది పూర్వము ద్వాపరయుగము నందు మూఢ రాజకుమారులు భీమసేనుని యందు అసూయనొంది దుర్యోధనుని వద్దకు వెళ్లి ఆలోచించినట్లే.

శ్లో. సన్మాత్సర్యం బద్ధమూచే ఽథభానాం
వాచాలోలం కోఽపిగాం ధారకస్య।
మధ్యే తేషాం నీచనీత్యా సమానో
వాచా లోలం కోఽపి గాంధారకస్య ॥ 3

తా. ఆ మాయా వాదులందు దుర్నీతియందు శకునివలె ఒక వాచాలుడు మాట్లాడుటకారంభించెను. అతని మాట దుష్టులందు అగ్రగణ్యుడైన పద్మతీర్థులకు సజ్జనులందున్న ద్వేషము స్థిరముగా నిలుచుటకు సహాయకమై యుండినది.

శ్లో. ఏకం తత్త్వం వష్టి మాయా మయీయం
వాక్యైః ప్రాచ్యై రప్యవాచ్యంవి ధత్తే।
పూర్వా పూర్వా హంత దౌర్ఘట్యభూషా
చిత్రం చిత్రం దర్శనాచార్య నీతిః ॥ 4

తా. శ్రీ శంకరాచార్యులు రచించిన మాయా మూలకమైన అద్వైత దర్శనము (శాస్త్రము) అనాదికాలము నుండి వచ్చినది. సులభముగా తెలియుట కశక్యమైనది. పైన చూచునపుడు అసంగతముగా కనపడునదే దీనికొక భూషణము. ఇది ప్రపంచమునందు బ్రహ్మమను వస్తువొకటే, సత్యమై యద్వితీయమై యుండును. దానిని వర్ణించుటకు వేదవాక్యములకును సాధ్యము కాదని ఆశ్చర్యకరముగా చెప్పుచున్నది. అహహా.

శ్లో. మర్త్యా మర్త్యా మర్త్యా విద్విట్పురోగం
విశ్వం దృశ్యం విప్రచండాల పూర్వం।
భేదాపేతం భేదిమానైః సమానైః
సాధీయః కః సాధయేత్తా మనద్ధా ॥ 5

తా. ప్రపంచము నందు మనుష్యులు, దేవదైత్యులు, బ్రాహ్మణ చండాలురు మొదలైన జాతులవారు నివసింతురు. దీనిని

ప్రత్యక్షము, ఆగమము (వేదము) మొదలైన ప్రమాణములు భేదముగలదని బోధించును. ఇట్లున్నపుడెట్లు భేదములేనిదని శంకరాచార్యుల శాస్త్రము తెలుగని యే విద్వాంసుడు దృఢముగా సమర్థింపజాలడు.

శ్లో. సత్యం సత్యం వ్యావహారంవిభత్తే
సర్వం మోహే సర్వనిర్వాహిదే సా।
జ్ఞానే జాతే దగ్ధవస్త్ర ప్రతీతం
పశే తస్మింస్తప్తలోహే ప్త పార్శ్వత్ ॥ 6

తా. శంకరాచార్యులు వ్యావహారికస్థితి. పారమార్థిక స్థితియని రెండు అంతస్తులను కల్పించియున్నారు. మనకు ప్రత్యక్షము. మఱియు ప్రమాణముచే అజ్ఞానముండునపుడు సత్యముగా తోచు ఈ ప్రపంచము వ్యవహార విషయమునందు సత్యముగా తోచును. ఇట్లు తోచుటకు మనకు సరియైన జ్ఞానము లేకుండుటయే కారణము. పరోక్షజ్ఞానమేర్పడగా జగత్తు కాలిన వస్త్రమువలె తోచును. అనగా కాలిన వస్త్రమును చూచిన వానికి ఇది బూడిద, వస్త్రముకాదను దృఢజ్ఞానమున్నను అది పొడియగు వఱకు దాని బూదియైన దారములు వస్త్రమనియే తెలియునట్లు జగత్తు సామాన్యముగా సత్యమనియే తోచును. జీవజడ రూపమైన ప్రపంచము మిథ్య. జీవబ్రహ్మలకు భేదములేదను జ్ఞానము పక్వముకాగా (అపరోక్షజ్ఞానమేర్పడగా) కాగిన యినుముపై పడిన నీళ్లు ఇంకిపోయి యినుముకంటె వేఱుగా తోచకుండునట్లు అన్నియు బ్రహ్మమే యని తోచి భేదజ్ఞానము పూర్తిగా మాయమగును.

శ్లో. జ్ఞాని శ్రేష్ఠశ్రేష్ఠ విజ్ఞాని వర్గే
నైర్గుణ్యాస్థే సాంప్రతం నాథ భూతాః।
ఆక్రందం మే హంత శృణ్వంతు సోఽయం
హాహా మాయా వాదఉత్పాద మేతి ॥ 7

తా. జ్ఞానిశ్రేష్ఠుడు మొదలుగాగల ఉత్తమ జ్ఞానులు ఇపుడు నిర్గుణ బ్రహ్మ స్వరూపమైన మోక్షమును పొందినారు. అందువలన ఇపుడు మాకు నీవే రక్షకుడవు. నీవు మా గోడును వినుము. అయ్యో మాయావాదము నాశము అగునుగాక.

శ్లో. భ్రష్టా భాట్టా న ప్రభాకృత్ప్రబుధా
స్త్రస్తా మాహాయానికాద్యాశ్చ యత్ర।
దుర్గం మాయావాదసత్రం దిధక్షు
ర్నో పేక్ష్య న స్తత్త్వ వాదాగ్ని జిహ్వా ॥ 8

తా. మాయా వాదమనునది దుర్గమమైన అడవివలె నుండు ను ఇట్టి మాయావాద శాస్త్రమును ఖండించుటకు ప్రయత్నించి మా మీమాంసకులు, భట్టశిష్యులు దుర్గమమైన అడవియందు దారితప్పిన వారివలె ఉత్తరమొసగ సమర్థులు కాలేకున్నారు. సూర్యుని ప్రకాశము దట్టమైన అడవియందు పడనట్లు ఆయెను. బౌద్ధులు మొదలైన మహారథికులు దట్టమైన ఆ అడవియందు ప్రవేశించుటకు వీలుకాక బెదరి పరువెత్తిరి. అయితే యిపుడు ప్రపంచమంతయు సత్యమని తెలుపుద్వైతశాస్త్రము, అగ్నిజ్వాలవలె అడవిని కాల్చునట్లు మాయావాదశాస్త్రమును ఖండించుట కుద్యుక్తమై యున్నది. దీనిని మేము ఉదాసీనము చేయరాదు.

శ్లో. యం యం ప్రాపద్భూరి చిత్తః ప్రదేశం
తస్మాత్తస్మాదాగతే రంతరాయః।
ప్రత్యజ్ఞాయి వ్యక్తమార్యేణ సోఽపి
ప్రాప్నో త్యార్యత్వం హా వయం భాగ్యహీనాః ॥ 9

తా. పద్మతీర్థులు మధ్వాచార్యులున్న స్థలము నుండి ముందుకు రాకుండునట్లు అడ్డగింతునని ప్రతిజ్ఞ చేసి యుండిరి. అయితే వారికి అట్లుచేయ వీలుపడలేదు. ఆ మధ్వాచార్యులు మన దగ్గరకు వచ్చి

యున్నారు. పద్మతీర్థులు ఏమి చేయును. మీము అదృష్టహీనులని వారి ప్రతిజ్ఞను నెరవేర్చుటకు వీలు కాలేదు.

శ్లో. ప్రశ్నః పృష్టః ఖండ్యతే తేన నూనం
యుక్తాం యుక్తిం వక్తి చాసావఖండ్యామ్।
వాది వ్రాతం లజ్జయేన్నో విశేషా
దాక్షేప్తేతి శ్రూయతే కింను కుర్మః॥ 10

తా. ఆ మధ్వాచార్యులు నిశ్చయముగా ప్రతివాది చేసిన ఆక్షేపములను నిరాకరించును. ఖండించుటకు ఉచిత యుక్తితో నిరూపించును. అందుచేత ప్రశ్నించిన వాదులకు సిగ్గును కలిగించును. దానియందును మాయావాదులైన మనలను విశేషముగా ఖండించునని వినవచ్చుచున్నది. ఇట్టి స్థితియందు మనమిపుడేమి చేయవలెను?

శ్లో. ప్రాచ్యం శాస్త్రం యత్సపాదం తు లక్షం
వాక్యే నైకే నాక్షిపద్ధర్ష తీర్థః।
ఇత్థం పాంథై ర్వర్ణితం శృణ్వతః ప్రా
గ్యుష్మత్రాప్త పద్దూయమానం మనో మే॥ 11

తా. మధ్వాచార్యులు శంకరాచార్యులు రచించియున్న నూట యిరువదియైదు వేల శాస్త్ర గ్రంథములను ఒకమాటతో ఖండించి యున్నారు, అని బాటసారులు చెప్పచున్న మాటలను విని నామనస్సు బాధనొందుచున్నది. అందువలన నేను ఆ ఆనంద తీర్థులమాటను ఖండించుటకు పద్మతీర్థులు మొదలైనవారు సమర్థులని ఆలోచించెను.

శ్లో. వేదవ్యాసో న్వేష వేదోను మూర్తో
దివ్యా మూర్తిర్యస్య సుస్మితస్య।
తద్దృష్టాణాం చేతి వాణీ కృపాణో
నూనం మాయాపక్షమూలం భిన్నత్తి॥ 12

తా. చిరునవ్వుగల మధ్వాచార్యులను జనులు చూచి ఇతని శరీరము లోకవిలక్షణమైనది. ఈ మధ్వాచార్యులు శ్రీ వేదవ్యాసులో? దేహమును ధరించిన వేదమో? అని మాట్లాడుచున్నారు. కత్తి చెట్టుమొదటిని నఱుకునట్లు ఈ జనులమాట మాయావాది మతముయొక్క మొదటినే కత్తిరించును. (అనగా శ్రీ మధ్వాచార్యులను పొగడుచున్న జనులు మధ్వమతయే యుత్తమము. మాయావాది మతము సరియైనది కాదని, వారద్వైతమతమును ఆదరించుటచే మాయావాద మతము పూర్తిగా నాశనమగును.)

శ్లో. అక్లిష్టం తత్సూత్రభాష్యం బలీయో
మానోపేతం కా క్షతిర్నస్తథా చేత్।
అస్మాకాః కేఽప్యే వముక్త్వా విలజ్జా
లజ్జాసింధౌ దుస్సహే ఽమజ్జ యన్నః॥ 13

తా. కొందరు జనులు ఆ మధ్వాచార్యులు వ్రాసిన బ్రహ్మసూత్ర భాష్యము సరళముగా నుండుటచే సులభముగా అర్థమగును. ప్రబలప్రమాణముచే సిద్ధాంతమును సమర్థించి యున్నారని మాట్లాడు కొందురు. అట్లయినచో మాకు దానివలన ఏమి చెడుపు? అని కొన్ని సిగ్గులేనివాటిని మనవారు చెప్పుదురు. దీనిని వింటే మనకు సహింపలేనంత సిగ్గు కలుగుచున్నది.

శ్లో. తస్య వ్యాప్త్యైః శిష్య జాలైస్తు గౌణైః
సంసత్సిం ధౌ శంఖచక్రాది భృద్భిః।
మా గృహ్యేరన్ విశ్వసత్త్వాం తరాణి
క్షేమాప్త్యై న స్తత్ర నీతిం విధత్త॥ 14

తా. ఆ మధ్వాచార్యుల శిష్యులు శంఖము, చక్రము, గదా పద్మాది చిహ్నములను ధరించి తియ్యని మాటలాడుచు అన్ని చోట్లు లందు వ్యాపించుకొని యున్నారు. బెస్తవారు సముద్రమునందు వలతో నానా విధములైన శంఖాదిజలచర ప్రాణులను పట్టునట్లు

యున్నారు. పద్మతీర్థులు ఏమి చేయుదురు. మేము అదృష్టహీనులని వారి ప్రతిజ్ఞను నెరవేర్చుటకు వీలుగాలేదు.

శ్లో. ప్రశ్నః పృష్టః ఖండ్యతే తేన నూనం
యుక్త్యా యుక్తిం వక్తి దోషోపఖండ్యామ్ ।
వాది వ్రాతం లజ్జయేన్నో విశేషా
దాశ్వేత్తీతి శ్రూయతే కింను కుర్మః ॥ 10

తా. ఆ మధ్వాచార్యులు నిశ్చయముగా ప్రతివాది చేసిన ఆక్షేపములను నిరాకరించును. ఖండించుటకు ఉచిత యుక్తితో నిరూపించును. అందుచేత ప్రశ్నించిన వాదులకు సిగ్గును కలిగించును. దానియందును మాయావాదులైన మనలను విశేషముగా ఖండించునని వినవచ్చుచున్నది. ఇట్టి స్థితియందు మనమిపుడేమి చేయవలెను?

శ్లో. ప్రాచ్యం శాస్త్రం యత్ప్రపాదం తు లక్షం
వాక్యైర్నైకే నాతిపద్ధర్ష తీర్థః ।
ఇత్థం పాంథై ర్వర్ణితం శృణ్వతః ప్రా
గ్యష్మాన్నాపద్దూయమానం మనో మే ॥ 11

తా. మధ్వాచార్యులు శంకరాచార్యులు రచించియున్న నూట యిరువదియైదు వేల శాస్త్ర గ్రంథములను ఒకమాటతో ఖండించి యున్నారు, అని బాటసారులు చెప్పుచున్న మాటలను విని నామనస్సు బాధ నొందుచున్నది. అందువలన నేను ఆ ఆనంద తీర్థులమాటను ఖండించుటకు పద్మతీర్థులు మొదలైనవారు సమర్థులని ఆలోచించెను.

శ్లో. వేదవ్యాసో న్వేష వేదోను మూర్తో
దివ్యా మూర్తిర్యస్య సుస్మితస్య ।
తద్ధ్విష్టాగ్రిణాం చేతి వాణీ కృపాణీ
నూనం మాయాపక్షమూలం భిన్నత్తి ॥ 12

తా. చిరునవ్వుగల మధ్వాచార్యులను జనులు చూచి ఇతని శరీరము లోకవిలక్షణమైనది. ఈ మధ్వాచార్యులు శ్రీ వేదవ్యాసులో? దేహమును ధరించిన వేదమో? అని మాట్లాడుచున్నారు. కత్తి చెట్టుమొదటిని నఱుకునట్లు ఈ జనులమాట మాయావాది మతముయొక్క మొదటినే కత్తిరించును. (అనగా శ్రీ మధ్వాచార్యులను పొగడుచున్న జనులు మధ్వమతమే యుత్తమము. మాయావాది మతము సరియైనది కాదని, వారద్వైతమతమును ఆదరించుటచే మాయావాద మతము పూర్తిగా నాశనమగును.)

శ్లో. అక్లిష్టం తత్సూత్రభాష్యం బలీయో
మానోపేతం కా క్షతిర్నస్తథా చేత్ ।
అస్మాకాః కేఽప్యేవముక్త్వా విలజ్జా
లజ్జాసింధౌ దుస్సహే ఽమజ్జయన్నః ॥ 13

తా. కొందరు జనులు ఆ మధ్వాచార్యులు వ్రాసిన బ్రహ్మసూత్ర భాష్యము సరళముగా నుండుటచే సులభముగా అర్థమగును. ప్రబలప్రమాణముచే సిద్ధాంతమును సమర్థించి యున్నారని మాట్లాడుదురు. అట్లయినచో మాకు దానివలన ఏమి చెడుపు? అని కొన్ని సిగ్గులేనివాటిని మనవారు చెప్పుదురు. దీనిని వింటే మనకు సహింపలేనంత సిగ్గు కలుగుచున్నది.

శ్లో. తస్య వ్యాప్తైః శిష్యజాలైస్తు గాఢైః
సంసత్సింధౌ శంఖచక్రాది భృద్భిః ।
మా గృహ్యేరన్ విశ్వసత్త్వాం తరాణి
క్షేమాప్త్యైన స్తత్ర నీతిం విధత్త ॥ 14

తా. ఆ మధ్వాచార్యుల శిష్యులు శంఖము, చక్రము, గదా పద్మాది చిహ్నములను ధరించి తియ్యని మాటలాడుచు అన్ని చోట్లలందు వ్యాపించుకొని యున్నారు. జెస్తవారు సముద్రమునందు వలతో నానా విధములైన శంఖాదిజలచర ప్రాణులను పట్టునట్లు

ఆ శిష్యులు సభలయందు జనులందరి మనస్సును ఆకర్షించు ఉపాయములను చేయుచున్నారు. కనుక మన మాయావాద శాస్త్రమును రక్షింపుడు.

శ్లో. గాత్రైస్సర్వైర్గౌణవాక్యాభి గుప్తై
ర్గౌణీం బుద్ధి వర్ధయంతే నృణాంతే।
హంసానాం నో వాగ్విఘాత ప్రవీణాః
సింధుం భూయో వారివర్షైరి వాబ్దాః॥ 15

తా. మేఘములు సమృద్ధిగా వర్షమును గురిపించి హంసలను కూయకుండునట్లు చేయును. మఱియు సముద్రమునుప్పొంగునట్లు ఆ మధ్వాచార్యుల శిష్యులు సన్యాసులైన మన వారి మాటలను ఖండించుచు బ్రహ్మకు గుణవైశిష్ట్యమును బోధించు ఆగమవాక్యములచే పోషితమైన అనుమానమును నిరూపింతురు. అందువలన జనులకు బ్రహ్మ గుణవిశిష్టుడను జ్ఞానమునే హెచ్చింతురు.

శ్లో. బాహుల్యేన హ్యేత దుక్త్వాఖలు ద్రా
గేతే విశ్వం వ్యాప్నువంతి ప్రకామమ్।
అస్మిన్న స్మద్దర్శ నాపాయ కాలే
యద్వల్లోకా పాయకాలే లయాపః॥ 16

తా. పరపక్షపు ఉత్కర్షమును తెలుపు ఈ మాటలను హెచ్చుగా చెప్పకూడదు. ఇపుడు మన శంకర సిద్ధాంతమునకు అవసానము కలుగును. ఈ సమయమునందు ఈ మధ్వ శిష్యులు ప్రళయకాలమునందు నీరు ప్రంచమును ఆవరించి నాశము చేయునట్లు స్వేచ్ఛగా ప్రపంచమునంతయు వ్యాపింతురు.

శ్లో. ఆకర్ణ్యేత్థం తస్యవాణీ మథా న్యో
మాన తేషాం మానినాం చిత్తవేత్తా।

స్వానాం చేతో నందయన్ మందచేతా
ధృష్టా ముచ్చైర్వాచ మాచష్ట కష్టః॥ 17

తా. తరువాత అహంకారులైన పద్మతీర్థుడు మొదలైన వారి అభిప్రాయములను తెలిపిన అహంకారి దుష్టుడును అగు ఇంకొక మూర్ఖుడు ఇతని పై రీతి మాటలను వినెను. తమ గుంపువారిని సంతోషపెట్టుచు గట్టిగా నిట్లనెను.

శ్లో. తేజః శంకామాత్రతో యద్విలీనం
ధిగ్భీరూణాం మానసం మానహీనం।
ఏకాంతేన ప్రాప్త తేజోవిలీనం
స్థేయో యస్మాద్భాతి హైయంగవీనమ్॥ 18

తా. ధైర్యములేని పిరికిపందలు ప్రతివాదులు సమర్థులైయున్నారను నూహచే క్రుంగిపోవుదురు. స్వల్పమైనను స్వాభిమానములేని వారి మనస్సునకు ధిక్కారముండుగాక. క్రొత్త నెయ్యి ఒకచోట నిప్పున్నది యనుటతోనే కరిగిపోదు. దానికి నిప్పుతో సంబంధం మేర్పడినపుడే అది కరగును. అందుచేత మూర్ఖుల మనస్సు కంటె ఆ నెయ్యే ఉత్తమమైనదని నాకు తోచును.

శ్లో. యేషాం విద్యా శాంకరీ శంకరీ నో
దేవాదీనాం బాధ్యతాం సాధయంతీ।
శాక్రీవాలం లజ్జయేద్దేవ పూజ్యం
తేషామేషాం సన్నిధాకో విషాదః॥ 19

తా. మనకు సుఖమును గలిగించు శంకరాచార్యుల శాస్త్రము దేవతలు మనుష్యులు పశుపక్ష్యాదులు బ్రహ్మపరోక్షమైన వెంటనే అబద్ధమని తోచుననుటను సమర్థించును. ఇది శుక్రాచార్యుల గారడి విద్యవలె బృహస్పత్యాచార్యులను లజ్జనొందించును. అనగా శుక్రాచార్యుల అభిచారిక (గారడి) విద్యయు దేవతల గురువైన బృహ

స్వశిష్యాచార్యులను జయించును. అట్లే యీ విద్యయు బృహస్పత్యాచార్యులకు విచారమును గలిగించి (తమ విద్య కంటె శ్రేష్ఠమైనదను జ్ఞానమును గలిగించి) లజ్జింపజేయును. ఇట్టి విద్యను తెలిసిన పద్మతీర్థాదులు ఇచట నున్నపుడు మన కేమి భయము?

శ్లో. యద్యద్వైతం కర్కశై ర్గాణతర్కై-
రుద్ధ సాధ్యం నైవ ఖాత్యస్తు తావత్ ।
షట్కర్మజ్ఞై ర్దివ్యమంత్రౌషధాద్యై
ర్వైతేర్గుప్తా న్నోన చేతాహి కోఽపి ॥ 20

తా. ద్వైతులు బ్రహ్మకు సగుణత్వమును సాధించు ప్రబల అనుపమాన ప్రమాణములచే అద్వైతశాస్త్రమును ఖండింతురు. అందుచేత అద్వైతశాస్త్రమును సమర్థించుటకు సాధ్యము లేదని తోచినచో అట్లే కాని. దానివలన భయపడనవసరము లేదు. ఆరు కర్మముల నెఱిగిన యుత్తమ మంత్రౌషధములున్న యీ పద్మతీర్థులు మొదలైన వారు మనలను కాపాడుదురు. అందువలన మనల నెవరు ఓడింపలేరు.

శ్లో. యద్యప్యేమం నహ్యుపేక్ష్యో విపక్షః
కింతు ప్రాప్తో సాధునాఽక్రంద కాలః ।
అప్య ద్వంద్వస్యాత్మ బోధప్రతీతై
రాచర్యైర్య చ్ఛంక్యతే శంకరాద్యైః ॥ 21

తా. ఆలోచించి చూచినచో ప్రబలుర సహాయముగల మనల నెవరును జయింపలేరు. అయితే అద్వైత సిద్ధాంతము అల్పమని ఉదాసీనులు కారాదు. మొత్తముమీద ఇపుడు బాధించునట్టి దుస్థితి మనకు ఏర్పడలేదు. ఈ పరసిద్ధాంతమున దృఢముగా జీవబ్రహ్మలు ఒకటేయని తెలిపియున్న శంకరులు మొదలైన ఆచార్యులు, ఖండించుటకు సాధ్యమా? లేదా? అని కలవరపడుచుండిరి అనిన తరువాత పరపక్షము ప్రబలమైనదే.

శ్లో. పారంపర్యేణాగతం తత్వశాస్త్రం
హంతోత్పన్నం నూతనే నేత్యుదీర్య ।
తేషాం దోషా వర్ణనీయా విదగ్ధైః
సంతో ఽసంతో వాపి మధ్యస్థలోకే ॥ 22

తా. మా యందు బుద్ధిమంతులైన కొందరు, మాయందును, మధ్వాదులయందును, ఉదాసీనులై యున్న జనుల మధ్యమందు అనాదికాలము నుండి వచ్చియున్న శంకరాచార్యుల వేదాంత శాస్త్రమును మధ్వుడను క్రొత్తవాడొకడు వచ్చి ఖండించి పాడుచేయుచున్నాడు. అయ్యో! అని ఆ మధ్వాదుల యందు లేకుండు దోషము లను బహిరంగముగా ప్రచారము చేయవలెను. ఇందుచేత ఉదాసీనులు ఆ మధ్వశాస్త్రమునందు ఆదరము చేయకుందురు.

శ్లో. స్వాభిప్రాయో బ్రహ్మవత్స్వ దవాచ్యో
మాయాశక్త్యా సర్వ నిర్వాహ సిద్ధిః ।
ఇత్థం నీత్యా శాస్త్ర నీత్యేవ బాధ్యః
సర్వోలోకః స్వాత్మనో యఃపరః స్యాత్ ॥ 23

తా. ఇట్లు మధ్వాదుల దోషములను ప్రకటించుమేము మన మతమే ఉత్తమమైనది. దీనినే ఆశ్రయింపుడు. మధ్వమతమును త్యజింపుడని జనులకు చెప్పరాదు. అద్వైతమతము నందు బ్రహ్మ అవాచ్యుడై యున్నయట్లు అది చెప్పఁదగినది కాదు. మాయచేతనే మన మతము సిద్ధమగునట్లు కపటము చేతనే అన్నియు సిద్ధమగును. ఇట్లు మన ప్రతివాదులనందరిని శాస్త్రయుక్తిచే ఇతర మతమును ఖండించునట్లు ఉపాయము చేతనే ఖండింపవలెను.

శ్లో. గ్రామే గ్రామే వార్యతాం మానసైషాం
పూర్వం పూర్వం సామపూర్వై రుపాయైః ।

స్వశాస్త్రాచార్యులను జయింతుము. ఇట్లీ యీ విద్యయు బృహస్పత్యాచార్యులకు విచారమును గలిగించి (తమ విద్య కంటె శ్రేష్ఠమనదను జ్ఞానమును గలిగించి) లజ్జింపజేయును. ఇట్టి విద్యను తెలిసిన పద్మతీర్థాదులు ఇచట నున్నపుడు మనకేమి భయము!

శ్లో. యద్యద్వైతం తర్కనై ర్గుణతర్కై-
ర్ధద్ధ సాధ్యం నైవ భాత్యస్తు తావత్ ।
షట్కర్మజ్ఞై ర్దివ్యమంత్రౌ షధాద్యై
ర్లేశైర్గుప్తా న్నోన చేతాహి కోఽపి ॥ 20

తా. ద్వైతులు బ్రహ్మకు సగుణత్వమును సాధించు ప్రబల అనుమాన ప్రమాణములచే అద్వైతశాస్త్రమును ఖండింతురు. అందుచేత అద్వైతశాస్త్రమును సమర్థించుటకు సాధ్యము లేదని తోచినచో అట్లే కాని. దానివలన భయపడనవసరము లేదు. ఆరు కర్మముల నెఱిగిన యుత్తమ మంత్రౌషధములున్న యీ పద్మతీర్థులు మొదలైన వారు మనలను కాపాడుదురు. అందువలన మనల నెవరు ఓడింపలేరు.

శ్లో. యద్యప్యేమం నహ్యుపేక్ష్య విపక్షః
కింతు ప్రాప్తో సాధునాఽక్రంద కాలః ।
అప్య ద్వంద్వస్యాత్మ బోధప్రతీతై
రాచర్యైరర్య చ్ఛింక్యతే శంకరాద్యైః ॥ 21

తా. ఆలోచించి చూచినచో ప్రబలుర సహాయముగల మనల నెవరును జయింపలేరు. అయితే అద్వైత సిద్ధాంతము అల్పమని ఉదాసీనులు కారాదు. మొత్తమునీద ఇపుడు బాధించునట్టి దుస్థితి మనకు ఏర్పడ లేదు. ఈ పరసిద్ధాంతమున దృఢముగా జీవబ్రహ్మలు ఒకటేయని తెలిపియున్న శంకరులు మొదలైన ఆచార్యులు, ఖండించుటకు సాధ్యమా! లేదా! అని కలవరపడుచుండిరి అనిన తరువాత పరపక్షము ప్రబలమైనదే.

శ్లో. పారంపర్యేణాగతం తత్వశాస్త్రం
హంతోత్పన్నం నూతనే నేత్యుదీర్య ।
తేషాం దోషా వర్ణనీయా విదగ్ధైః
సంతో ఽసంతో వాపి మధ్యస్థలోకే ॥ 22

తా. మా యందు బుద్ధిమంతులైన కొందరు, మాయందును, మధ్వాదులయందును, ఉదాసీనులై యున్న జనుల మధ్యమందు అనాదికాలము నుండి వచ్చియున్న శంకరాచార్యుల వేదాంత శాస్త్రమును మధ్వుడను క్రొత్తవాడొకడు వచ్చి ఖండించి పాడుచేయుచున్నాడు. అయ్యో! అని ఆ మధ్వాదుల యందు లేకుండు దోషములను బహిరంగముగా ప్రచారము చేయవలెను. ఇందుచేత ఉదాసీనులు ఆ మధ్వశాస్త్రమునందు ఆదరము చేయకుందురు.

శ్లో. స్వాభిప్రాయో బ్రహ్మపత్యా దవాచ్యో
మాయాశక్త్యా సర్వ నిర్వాహ సిద్ధిః ।
ఇత్థం నీత్యా శాస్త్ర నీత్యేవ బాధ్యః
సర్వోలోకః స్వాత్మనో యఃపరః స్యాత్ ॥ 23

తా. ఇట్లు మధ్వాదుల దోషములను ప్రకటించుమేము మన మతమే ఉత్తమమైనది. దీనినే ఆశ్రయింపుడు. మధ్వమతమును త్యజింపుడని జనులకు చెప్పరాదు. అద్వైతమతము నందు బ్రహ్మ అవాచ్యుడై యున్నయట్లు అది చెప్పదగినది కాదు. మాయచేతనే మన మతము సిద్ధమగునట్లు కపటము చేతనే అన్నియు సిద్ధమగును. ఇట్లు మన ప్రతివాదులనందరిని శాస్త్రయుక్తిచే ఇతర మతమును ఖండించునట్లు ఉపాయము చేతనే ఖండింపవలెను.

శ్లో. గ్రామే గ్రామే వార్యతాం మానసైషాం
పూర్వం పూర్వం సామపూర్వై రూపాయైః ।

స్పత్యాచార్యులను జయించును. అట్లే యీ విద్యయు బృహస్పత్యాచార్యులకు విచారమును గలిగించి (తమ విద్య కంటె శ్రేష్ఠమైనదను జ్ఞానమును గలిగించి) లజ్జింపజేయును. ఇట్టి విద్యను తెలిసిన పద్మతీర్థాదులు ఇచట నున్నపుడు మన కేమి భయము?

శ్లో. యద్యద్వైతం కర్కశై ర్గుణతర్కై-
రుద్ధ సాధ్యం నైవ భాత్యస్తు తావత్ ।
షట్కర్మజ్ఞై ర్దివ్యమంత్రౌషధాద్యై
రేతైర్గుప్తా న్నోన చేతాహి కోఽపి ॥ 20

తా. ద్వైతులు బ్రహ్మకు సగుణత్వమును సాధించు ప్రబల అనుపమాన ప్రమాణములచే అద్వైతశాస్త్రమును ఖండింతురు. అందుచేత అద్వైతశాస్త్రమును సమర్థించుటకు సాధ్యము లేదని తోచినచో అట్లేకాని. దానివలన భయపడనవసరము లేదు. ఆరు కర్మముల నెఱిగిన యుత్తమ మంత్రౌషధములున్న యీ పద్మతీర్థులు మొదలైన వారు మనలను కాపాడుదురు. అందువలన మనల నెవరు ఓడింపలేరు.

శ్లో. యద్యప్యేమం నహ్యుపేక్ష్యో విపక్షః
కింతు ప్రాప్తో సాధునాఽక్రంద కాలః ।
అప్య ద్వంద్వస్వాత్మ బోధప్రతీతై
రాచర్యైర్య చ్ఛంక్యతే శంకరాద్యైః ॥ 21

తా. ఆలోచించి చూచినచో ప్రబలుర సహాయముగల మనల నెవరును జయింపలేరు. అయితే అద్వైత సిద్ధాంతము అల్పమని ఉదాసీనులు కారాదు. మొత్తముమీద ఇపుడు బాధించునట్టి దుస్థితి మనకు ఏర్పడలేదు. ఈ పరసిద్ధాంతమున దృఢముగా జీవబ్రహ్మలు ఒకటేయని తెలిపియున్న శంకరులు మొదలైన ఆచార్యులు, ఖండించుటకు సాధ్యమా? లేదా? అని కలవరపడుచుండిరి అనిన తరువాత పరపక్షము ప్రబలమైనదే.

శ్లో. పారంపర్యేణాగతం తత్వశాస్త్రం
హంతోత్పన్నం నూతనే నేత్యుదీర్య ।
తేషాం దోషా వర్ణనీయా విదగ్ధైః
సంతో ఽసంతో వాపి మధ్యస్థలోకే ॥ 22

తా. నా యందు బుద్ధిమంతులైన కొందరు, మాయందును, మధ్వాదులయందును, ఉదాసీనులై యున్న జనుల మధ్యమందు అనాదికాలము నుండి వచ్చియున్న శంకరాచార్యుల వేదాంత శాస్త్రమును మధ్వుడను క్రొత్తవాడొకడు వచ్చి ఖండించి పాడుచేయుచున్నాడు. అహో! అని ఆ మధ్వాదుల యందు తీరుండు దోషములను బహిరంగముగా ప్రచారము చేయవలెను. ఇందుచేత ఉదాసీనులు ఆ మధ్వశాస్త్రమునందు ఆదరము చేయకుందురు.

శ్లో. స్వాభిప్రాయో బ్రహ్మపత్యా దవాచ్యో
మాయాశక్త్యా సర్వ నిర్వాహ సిద్ధిః ।
ఇత్థం నీత్యా శాస్త్ర నీత్యేవ బాధ్యః
సర్వోలోకః స్వాత్మనో యఃపరః స్యాత్ ॥ 23

తా. ఇట్లు మధ్వాదుల దోషములను ప్రకటించుటేకాక మన మతమే ఉత్తమమైనది. దీనినే ఆశ్రయింపుడు. మధ్వమతమును త్యజింపుడని జనులకు చెప్పరాదు. అద్వైతమతము నందు బ్రహ్మ అవాచ్యుడై యున్నయట్లు అది చెప్పదగినది కాదు; మాయచేతనే మన మతము సిద్ధమగునట్లు కపటము చేతనే అన్నియు సిద్ధమగును. ఇట్లు మన ప్రతివాదులనందరిని శాస్త్రయుక్తిచే ఇతర మతమును ఖండించునట్లు ఉపాయము చేతనే ఖండింపవలెను.

శ్లో. గ్రామే గ్రామే వార్యతాం మానసైషాం
పూర్వం పూర్వం సామపూర్వై రూపాయైః ।

సంప్రాప్తానాం మానభంగాయ కార్యం
గ్రంథాకర్షా ద్యుద్యతై రస్మదీయైః ॥ 24

తా. మనవారు ప్రతిపల్లెకు పోయి ఈ మాధ్వులు పల్లెలలో ప్రవేశించుటకు ముందే సామ, దాన, భేద, దండములను ఉపాయములను ప్రయోగించి జనులు వీరికి సన్మానము చేయకుండునట్లు చేయవలెను. ఏవిధముగానైనను వారు పల్లెలను ప్రవేశించినచో వారి మాటలను ఖండింప ప్రయత్నించుచున్న మనవారు వారి పుస్తకములను లాగుకొనవలెను. దండమును విరుగకొట్టవలెను.

శ్లో. ఇత్యాద్యేతే కార్యమాలోచ్య కాలే
చక్రు ర్వక్రాశ్చక్రి భక్త ప్రదీపమ్।
యోగ్యాః మంక్తుంతే ఽన్యథా స్యుః కథంవా
దుఃఖోగ్రాం భస్యంధతామిస్రసింధౌ ॥ 25

తా. శ్రీ మధ్వాచార్యులు శాస్త్రమును ప్రవచనము చేయుచున్నపుడు కుటిలబుద్ధి గల ఈ మాయావాదులు ఇటువంటి మాటలను పనులను చేయునట్లాలోచించి శ్రీవిష్ణు పరమభక్తులైన మధ్వాచార్యులకు విరుద్ధమైన కార్యమును చేసిరి. వారట్లే చేసియున్నచో దుఃఖమను కఠిన జలముచే నిండిన అంధతామిస్రమను సముద్రమునందు మునుగకుండుట కెట్లు యోగ్యులగుదురు!

శ్లో. ప్రత్యాకారం వాసుదేవ ద్విషం తం
ప్రాజ్ఞమ్మన్యం పుండరీకాభి దానం।
వాదవ్యాజా త్క్షేపకామాః కుమంత్రా
శ్చక్రుర్యత్తం (త్నం) రూప్య పీఠాలయేఽమీ ॥ 26

తా. దురాలోచనగల ఈ మాయావాదులు ఉడుపియందు ఒకటిగా చేరిరి. మధ్వాచార్యులను వాదపు నెపముచే ఆచటి నుండి తఱుముట కాలోచించిరి. దానికొఱకు సన్యాసివేషముగల తానొకడే

పండితుడనియున్న విష్ణుద్వేషి పుండరీకపురియను వానిని వాదమునకు పురికొల్పిరి.

శ్లో. యద్వత్సింహం గ్రామసింహో ఽనుచిహ్నో (ద్భుః)
హంసం కాకో యద్వదేవైక దృష్టిః।
యద్వన్మాయీ భూరి మాయుస్త రక్షుం
తద్వద్విద్వ ద్వర్య మాహ్వో స్త మూఢః ॥ 27

తా. మూర్ఖుడైన పుండరీకపురియు అమేధ్యాది నీచ వస్తువులందు అపేక్షగల కుక్కవలె తానే బ్రహ్మజ్ఞానముగలవాడని తలచియుండెను. ఒకే చూపుగల కాకివలె బ్రహ్మము ఒకటే సత్యము. తక్కినవన్నియు అసత్యమని తెలిసికొని యుండెను. కపటముగల నక్కవలె బ్రహ్మయందు ప్రపంచమునకు కారణమైన మాయను అంగీకరించియుండెను. ఇతడు కుక్క సింహమును ద్వేషించునట్లును, కాకి హంసను ద్వేషించునట్లును, నక్క పులిని ద్వేషించునట్లును విద్వాంసులందు శ్రేష్ఠులైన మధ్వాచార్యులను వాదమునకు పిలిచెను.

శ్లో. అప్యల్పో ఽసౌన హ్యాపేక్షం బభూవే (వ)
లోలాత్మే వాదక్షిపక్షః పతంగః।
మధ్వేనాహో దుస్తరేణ స్వభావా
త్తేజోరాజీ (రాశీ) రాజితే నాగ్నినేవ ॥ 28

తా. చంచలమైన మనస్సుగల, రెక్కల బలములేని సన్నని దీపపు పురుగు తనపైన పడుటకు వచ్చినపుడు స్వభావముచేతనే కాంతిపుంజములచే జ్వలించు అగ్ని యిది సన్నని ప్రాణియని లెక్కింపక కాల్చివేయును. అట్లే మంత్రౌషధాదుల సహాయములేక స్వభావము చేతనే వాదముచే ఓడించుటకశక్యులైన మధ్వాచార్యులు, ఈ పుండరీక పురి చంచల మనస్కుడు. తన సిద్ధాంతమును సమర్థింప చాలినంత శక్తిగల సిద్ధాంతపు బలములేని మనుష్యుడు అని ఉదాసీనులు కాలేదు.

శ్లో. మానై ర్మాన్యై ర్మానమానో ఒసమానై
రాక్షిప్యైనం స్వం మతం సాధయిత్వా।
ప్రీత్యై విష్ణో రుత్తమప్రీతి తీర్థో
వేదవ్యాఖ్యాం వేదవేదీ చకార ॥ 29

తా. వేదము నెఱిగిన శ్రీమదానంద తీర్థులు ప్రబలులైన ప్రతివాదులను గౌరవింప దగినదైన వేదాది ప్రమాణములచే విరాజిల్లుచు ఈ మూఢ పుండరీకపురిని ఖండించిరి. తమ సిద్ధాంతమును సమర్థించిరి. శ్రీమన్నారాయణుని సంతోషింపజేయుటకు వేదప్రవచనమును చేసిరి.

శ్లో. ఆమ్నాయం యేపేఠురామ్నాయ పూర్వం
ప్రాప్తా విప్రాస్తత్ర కౌతూహలేన।
పర్యాసీనాస్తా వదాచార్య వర్యం
ప్రేక్షం ప్రేక్షం చక్రిరే ఽనేకసంఖ్యాః ॥ 30

తా. ఉడుపియందు శ్రీ మధ్వాచార్యులు వేదమును ప్రవచనము చేయుచున్నపుడు వేదమును స్వరవర్ణము మొదలైన వ్యత్యాసములు లేని నియమముతో చదివిన చాలమంది బ్రాహ్మణులు కుతూహలముచే అచటికి వచ్చిరి. వారు సుందరులైన శ్రీ మధ్వాచార్యులను చుట్టును కూర్చుండి రక్షించిరి.

శ్లో. ఉక్తాంగేభ్యః కాదికాన్ వ్యంజయంతం
తత్తన్మాత్రా వ్యంజనాదౌ ప్రవీణమ్।
త్రిస్రోఽవస్థా స్తద్గుణై ర్భావయంతం
దేవా దృష్ట్వా హ్యస్మరన్ దేవదేవమ్ ॥ 31

తా. శ్రీమన్నారాయణుడు తన తల మొదలగు అంగములచే బ్రహ్మాదులను సృష్టించును. ఆకాశాది పంచభూతములను వాని గుణములైన శబ్దాదులను సృష్టించును. సత్వరజస్తమో గుణములచే

ప్రపంచపు సృష్టి, రక్షణము, నాశనము వీనిని చేయును. శ్రీ మధ్వాచార్యులును ఆయా కంఠాది రవములచే కకారము మొదలైన వాని నుచ్చరించుచుండిరి. హ్రస్వాది వర్ణములను స్పష్టము చేయుటయందు సమర్థులై యుండిరి. పశ్యంతీ, మధ్యమా, వైఖరీ అను మూడవస్థలను ఆయా అవస్థల దేవతా ధ్యానములచే కల్పించుచుండిరి. శాస్త్ర నియమము ప్రకారము వేదప్రవచనమును చేయుచున్న శ్రీ మధ్వాచార్యులను దేవతలు చూచి శ్రీహరిని స్మరించిరి.

శ్లో. ఆదౌ హ్రస్వత్వేన వత్సానువృత్త్యా
మాత్రాపాదౌ వర్తయన్ దృశ్యమానః।
కుర్వన్నన్యా శ్చాగ్ర్యరూపా వివృత్తీ
ర్గోవింద శ్రీరాస గోవింద భక్తః ॥ 32

తా. శ్రీ కృష్ణుడు బాల్యమునందు ఆలను దూడలను మేపుటకు వెంబడించి నడుచుచుండ తల్లి యశోద సంతోషముతో చూచుచుండెను. సుందరులైన గోపికాస్త్రీలను తనయందే ఆసక్తులగు వారినిగా శ్రీకృష్ణుడు చేయుచుండెను. అట్లే శ్రీ మధ్వాచార్యులు ఆదియందు హ్రస్వముగా నున్న వత్సానువృత్తి, అత్యహ్రస్వముగా నున్న వత్సానుసారిణీవృత్తి, అత్యంత హ్రస్వముగా నున్న పాకవతీ వృత్తి, దీర్ఘ మధ్యముగా నున్న పిపీలికా వృత్తియను నాలుగువృత్తులయందు (శబ్దరూపపు ప్రకటనలందు) మొదలు హ్రస్వముగా నుండుటచే వత్సానువృత్తిచే నాలుగు అంశములుగల హ్రస్వవర్ణపు కాలమైన మాత్రల రెండు అంశములను ఉచ్చారణచేసి చూపుచుండిరి. అట్లే శ్రేష్ఠమైన పాకవతీ, పిపీలికా వృత్తులను ఉచ్చారణచేసి చూపుచుండిరి. దీనిచే కృష్ణభక్తులైనవారికి వారు కృష్ణునివలె అగుపడుచుండిరి.

శ్లో. మాంగల్యాంగ వ్యక్తభావా త్రిలోకీం
రంగారూఢా విస్మయం ప్రాపయంతీ।

కృష్ణేవాన్యా మాన్య విన్యాసపాదా
రేజే మాధ్వీ సుస్వరా వేదవాణీ ॥ 33

తా. ద్రౌపది సుందరాంగములు ముల్లోకములను ఆశ్చర్యము గావించునది. స్వయంవర మంటపమును మనోహరమైన నడకతో ప్రవేశించెను. చిలుకవలె ఇంపైన ధ్వనిగల కంఠముగలది. అట్లే శ్రీ మధ్వాచార్యుల మాటలు శ్రేష్ఠమైన శిక్షాది షడంగములచే స్పష్టము గావింపబడిన అభిప్రాయముగలది. ముల్లోకముల నాశ్చర్యము నొందింపదగినది. ఏకమాత్ర ద్విమాత్రలను స్వరవిశేషము చేకూడి యున్నది. సరియైన విరామములున్న ఋక్కుల పాదముగలది. ఉత్తమ మైన ఉదాత్తాది స్వరముగలది. అందువలన మధ్వాచార్యులమాటలు ద్రౌపదివలె విరాజిల్లెను.

శ్లో. గాంభీర్యా ద్వైర్వ్యక్త మౌదార్య కార్యై
ర్నానానాద శ్లాఘ్య ముచ్చారణం తత్ ।
శిక్షా శిక్షా లక్షణానాం హి లక్ష్యం
మాన్యం మన్యే ధన్యబుద్ధే రతుల్యమ్ ॥ 34

తా. శ్రీ పూర్ణప్రజ్ఞుల మహత్త్వముచే వారి వేదోచ్చారణ గాంభీర్యముతో కూడియున్నది. అనేక రీతుల ధ్వనులచే స్తుత్యమై యుండినది. శిక్షాయను వేదాంగ గ్రంథము నందు చెప్పియున్న ఉచ్చారణ నియమమునకు సరియైన ఉదాహరణముగా పూజ్యమై యుండెను. దీనికిసరియైనది యేదియు లేదని తెలిసికొందుము.

శ్లో. కాల్పైః క్లుప్తిర్వ్యంజయన్ ఛాందసీశ్చ
వ్యక్తం శాబ్దం శాస్త్ర (శాస్త్రం శాబ్ది) ముద్భావ్య భూయః ।
సవ్యాచవ్యా వుక్తనైరుక్త మార్గో
జ్యాయాన్ జ్యోతిర్వేదినాం వేదమిత్థమ్ ॥ 35

తా. వేదములకు శిక్షా, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పమను ఆరు అంగములున్నవి. వీనియందు చెప్పి

యున్న నియమములనుసరించి వేదములకు అర్థము చెప్పవలెను. మఱియు ఉచ్చరించవలెనను అన్నిటిని తెలిసిన బుద్ధిమంతులగుటచే శ్రీ మధ్వాచార్యులు వేదప్రవచనము చేసిరి.

శ్లో. శ్రౌతే వ్యాఖ్యోచ్చారణే చారుణీ తే
మాదృగ్దేహీ వర్ణయేదస్య కోను ।
వాగీశాన్యై ర్వాగ్విహంగేశ జీవైః
భూర్యాశ్చర్యైః వర్ణితే యే ప్రణమ్య ॥ 36

తా. ఈ మధ్వాచార్యుల మనోహరమైన వేదప్రవచనము మఱియు ఉచ్చారణను వాగీశ్వరియైన సరస్వతి, గరుడ, బృహస్పతులును అత్యాశ్చర్యముతో నమస్కరించి పొగడుదురు. అనినతరువాత నావంటి అల్ప మనుష్యులకు వారిని పొగడుటకు సాధ్యమా?

శ్లో ఛందస్సార్థం సార్థమత్రా మునేత్థం
ప్రోక్తం శ్రుత్వా బ్రాహ్మణా బ్రహ్మణేవ ।
సర్వే సౌమ్యా జిష్ణు జిజ్ఞాస యామీ
ప్రాప్యప్రోచుః చిత్రాకాయా భిధానమ్ ॥ 37

తా. ఈ విద్యాంసుల సభయందు చేరిన బ్రాహ్మణులందరు చతుర్ముఖ బ్రహ్మవలె శ్రీ మధ్వాచార్యులు అర్థముతో వివరించిన వేదప్రవచనమును విని సంతోషము నొందిరి. వారు శ్రీ మధ్వ పుండరీకపురుల యందు యెవరు జయింతురని తెలిసికొనుటకై పుండరీకపురి వద్దకువచ్చి యిట్లనిరి.

శ్లో. ప్రాజ్యప్రజ్ఞః ప్రాజ్యయా ప్రజ్ఞయాసౌ
హంతావో చన్మంత్ర వర్ణాభిధేయమ్ ।
తత్రత్యర్థీ ప్రార్థ్యతే వక్తుమేతత్
ప్రాజ్ఞాస్మాభిః శ్రోతుకామైర్చ వాంఛ్య ॥ 38

కృష్ణేవాన్యా మాన్య విన్యాసపాదా
రేజే మాధ్వీ సుస్వరా వేదవాణీ। 33

తా. ద్రౌపది సుందరాంగములు ముల్లోకములను ఆశ్చర్యము గావించునది. స్వయంవరమంటపమును మనోహరమైన నడకతో ప్రవేశించెను. చిలుకవలె ఇంపైన ధ్వనిగల కంఠముగలది. అట్లే శ్రీ మధ్వాచార్యుల మాటలు శ్రేష్ఠమైన శిక్షాది షడంగములచే స్పష్టము గావింపబడిన అభిప్రాయముగలది. ముల్లోకముల నాశ్చర్యము నొందింపదగినది. ఏకమాత్ర ద్విమాత్రలను స్వరవిశేషము చేకూడి యున్నది. సరియైన విరామములున్న ఋక్కుల పాదముగలది. ఉత్తమమైన ఉదాత్తాది స్వరముగలది. అందువలన మధ్వాచార్యులమాటలు ద్రౌపదివలె విరాజిల్లెను.

శ్లో. గాంభీర్యా ద్వైద్యుక్త మౌదార్య కార్యై
ర్నానానాద శ్లాఘ్య ముచ్చారణం తత్।
శిక్షా శిక్షా లక్షణానాం హి లక్ష్యం
మాన్యం మన్యే ధన్యబుద్ధే రతుల్యమ్॥ 34

తా. శ్రీ పూర్ణప్రజ్ఞుల మహత్త్వముచే వారి వేదోచ్చారణ గాంభీర్యములో కూడియున్నది. అనేక రీతుల ధ్వనులచే స్తుత్యమై యుండినది, శిక్షాయను వేదాంగ గ్రంథము నందు చెప్పియున్న ఉచ్చారణ నియమమునకు సరియైన ఉదాహరణముగా పూజ్యమై యుండెను. దీనికిసరియైనది యేదియు లేదని తెలిసికొందుము.

శ్లో. కాల్పైః క్లుప్తిర్వ్యంజయన్ ఛాందసీశ్చ
వ్యక్తం శాబ్దం శాస్త్ర (శాస్త్రం శాబ్ది) ముద్భావ్య భూయః।
సవ్యాచవ్యా వ్యక్తనైరుక్త మార్గో
జ్యాయాన్ జ్యోతిర్వేదినాం వేదమిత్థమ్॥ 35

తా. వేదములకు శిక్షా, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పమను ఆరు అంగములున్నవి. వీనియందు చెప్పి యున్న నియమములనుసరించి వేదములకు అర్థము చెప్పవలెను. మఱియు ఉచ్చరించవలెనను అన్నిటిని తెలిసిన బుద్ధిమంతులగుటచే శ్రీ మధ్వాచార్యులు వేదప్రవచనము చేసిరి.

శ్లో. శ్రౌతే వ్యాఖ్యోచ్చారణే చారుణీ తే
మాధ్వగ్దేహీ వర్ణయేదస్య కోను।
వాగీశాన్యై ర్వాగ్విహంగేశ జీవైః
భూర్యాశ్చర్యైః వర్ణితే యే ప్రణమ్య॥ 36

తా. ఈ మధ్వాచార్యుల మనోహరమైన వేదప్రవచనము మఱియు ఉచ్చారణను వాగీశ్వరియైన సరస్వతి, గరుడ, బృహస్పతులును అత్యాశ్చర్యముతో నమస్కరించి పొగడుదురు. అనినతరువాత నావంటి అల్ప మనుష్యులకు వారిని పొగడుటకు సాధ్యమా?

శ్లో ఛందస్సార్థం సార్థమత్రా మునేత్థం
ప్రోక్తం శ్రుత్వా బ్రాహ్మణా బ్రహ్మణేవ।
సర్వే సౌమ్యా జిష్ణు జిజ్ఞాస యామీ
ప్రాప్యప్రోచుః చిత్రాకాయా భిధానమ్॥ 37

తా. ఈ విద్వాంసుల సభయందు చేరిన బ్రాహ్మణులందరు చతుర్ముఖ బ్రహ్మవలె శ్రీ మధ్వాచార్యులు అర్థముతో వివరించిన వేదప్రవచనమును విని సంతోషము నొందిరి. వారు శ్రీ మధ్వ పుండరీకపురుల యందు యెవరు జయింతురని తెలిసికొనుటకై పుండరీకపురి వద్దకువచ్చి యిట్లనిరి.

శ్లో. ప్రాజ్యప్రజ్ఞః ప్రాజ్యయా ప్రజ్ఞయాసౌ
హంతావో చన్మంత్ర వర్ణాభిధేయమ్।
తత్రప్రత్యర్థీ ప్రార్థ్యతే వక్తుమేతత్
ప్రాజ్ఞాస్మాభిః శ్రోతుకామైర్భ వాంశ్చ॥ 38

తా. ఈ పూర్ణప్రజ్ఞులు మిక్కిలి బుద్ధి బలముచే వేదార్థమును వివరించి యున్నారు. మీరు వారికి శత్రువులై యున్నారు. అందు వలన పండితులైన మీరు వేదార్థమును చెప్పుడు. దానిని విన నిచ్ఛతో మేము వేడుకొనుచున్నాము.

శ్లో. ఇత్యుక్తస్తై రేష విస్తారి బుద్ధేః
సామ్యం ప్రాప్తుం సంప్రవృత్తో దురాత్మా ।
హాస్యో ఽత్రాభూద్వాసుదేవ ప్రభార్థీ
యద్వత్పూర్వం పౌండ్రకో వాసుదేవః ॥ 39

తా. పూర్వము పుండ్రకుడనువాని మనుమడైన వాసుదేవుడు శ్రీ కృష్ణునివలె తాను గరుడవాహనత్వము, శ్రీవత్స ధారిత్వము, మొదలైన వైభవములను పడయగోరి హాస్యాస్పదు డయ్యెను. ఇపుడు ఈ పుండరీక పురియు శ్రీ మధ్వాచార్యులవలె వేద వ్యాఖ్యానము చేయుటకు సమర్థుడని చూపుటకు ప్రయత్నించి హాస్యాస్పదుడయ్యెను.

శ్లో. ఆజాదేశా దుత్తరం రాడిశబ్దం
శ్రుత్వా నారేత్యుక్తవంతం పదంతమ్ ।
వ్యాఖ్యా లౌల్యాదైతరేయో దిసూక్తే
పృథ్వీదేవా నిందనీయం నినిందుః ॥ 40

తా. పుండరీకపురియు వేదమునకు వ్యాఖ్యానముసేయ ఉత్సుకుడయ్యెను. అట్లు ఋగ్వేదపు మొదటి అధ్యాయపు మొదటి సూక్తమైన అగ్నిమీళే ఇత్యాది సూక్తమునందున్న 'అగ్ని నారయ మశ్నవత్ పూషమేవ దివే దివే' అను ఋక్కును తీసికొని పదములను విభాగింపనారంభించెను. దానియందు అగ్నినా అనుటయందు తృతీయా విభక్తి ఏకవచన ప్రత్యయమైన అకారమునకు పాణినియు ''అజ్ఞానాస్త్రియాం'' అను సూత్రముచే నాకారమును ఆదేశముగా చెప్పియున్నాడు. అగ్ని-ఆ యనునది అగ్నినా అని అగునట్టి కార

ణము అగ్నినారయిం అని విభాగించి అర్థము చెప్పవలసియుండెను. అయితే శ్రీ మధ్వాచార్యుల ప్రభావముచే వాగ్దేవి, పండితుడైన ఆ పుండరీకపురిచే అగ్నినారయని చెప్పునట్లు ప్రేరేపించినది. అట్లు అతడు పదవిభాగముచేయగా అచటనున్న బ్రాహ్మణులందరు వానిని దూషించిరి.

శ్లో. శార్దూలాఖ్యాం ప్రాప్యసంభావితః ప్రాక్
లోకేధూర్తో మాయిగోమాయు రేషః ।
వాది ద్వీపిధ్వంసినం మధ్వ సింహం
ప్రాప్తో హిత్థం శబ్దశేషో బభూవ ॥ 41

తా. వంచకుడైన యీ పుండరీక పురియు శ్రీ మధ్వాచార్యులు అచటికి వచ్చుటకు ముందే నక్క పులివలె నటించి సన్మానమును పొందునట్లు ప్రపంచమునందు గొప్పపండితుడని సన్మానితుడై యుండెను, ఇపుడు దుర్వాదులను పులులకు సింహమువలె మధ్వాచార్యులను చేరినవెంటనే అవమానము నొందెను. అహంకారము వదలిన వాడై పుండరీకపురియను పేరును మాత్రము నిలుపుకొనెను.

శ్లో. కృష్ణాభీష్టా శాస్త్ర విస్పష్ట సంజ్ఞా
యా స్వీయా శ్రీః పాలితా సద్ద్విజేన ।
పద్మాఖ్యా సత్సైంధవే నాహృతాంతాం
శుశ్రావలవాగ్వ్యాప్తి నందతీర్థాఖ్య పార్థః ॥ 42

తా. పూర్వము అర్జునుడు శ్రీ కృష్ణుని ప్రీతికి పాత్రురాలును, మహాభారతము నందు ప్రసిద్ధురాలును, ధౌమ్యులచే రక్షితయునైన తన సంపదవలెనున్న భార్య ద్రౌపదిని సైంధవుడు అపహరించినది విని యుండెను. అట్లే ఇపుడు ఉడుపియందున్న శ్రీ మధ్వాచార్యులు శ్రీ వేదవ్యాసులకు ప్రియమును, శాస్త్రమను పేరును పొందియున్నది యును, లికుచ వంశపు శంకరాచార్యుడను సద్బ్రాహ్మణునిచే

కాపాడబడుచున్నదియునైన తమ సంపదవలెనున్న శాస్త్రపుస్తకము లను పద్మతీర్థుడనువాడు అపహరించుకొని వెళ్లిన సమాచారమును వినిరి.

శ్లో. తూర్ణం తీర్ణాదత్ర మార్గోఽథ పార్థః
సంప్రాప్తోఽసౌ గోగణై ర్భీషయిత్వా ।
సం యమ్యాంతర్యం త్వకామేన హాస్యం
సంప్రాప్త శ్రీర్నిర్జితం తం జహాస ॥ 43

తా. పూర్వము అర్జునుడు అన్న భీమసేనునితో వెంటనే చాల దూరము సాగిపోయి ద్రౌపదిని అపహరించిన సైంధవుని పట్టుకొని బాణములతో బెదరించెను. పగ్గములతో కట్టి కామపీడచే హాస్య పాత్రుడైన ఓడిన వానిని హాస్యము చేసెను. అట్లే ఇపుడు శ్రీ మధ్వాచార్యులు శిష్యయతులతో వెంటనే చాల దూరము మార్గ మును దాటి ఆ పద్మతీర్థునివద్దకు వెళ్లిరి. వానిని మాటలచే బెదరించి నిరుత్తరుని గాఁజేసి జయమును బొందిరి. అంతర్యామియైన పరమా త్ముని యిచ్ఛచే ఓడిపోయి హాస్యాస్పదుడైన ఆ పద్మతీర్థుని హాస్యము చేసిరి.

శ్లో. దుష్టాత్మా సౌభద్రమేకాకినం యః
క్షేప్తుం హేతుః సౌఖ్యదాఖ్యం బభూవ ।
హర్యంశోఽయం తం న చక్షమ భూయ
స్తోకే సన్నే సూకరం కేసరీవ ॥ 44

తా. పూర్వము దుష్టసైంధవుడు పద్మవ్యూహమును చొచ్చిన యుధిష్ఠిరాదులకు సుఖమును గలిగించు ఒంటరియైన అభిమన్యుని చంపుటకు కారణుడయ్యెను. అనంతరము దీని నెఱిగిన ఇంద్రుని అంశమైన అర్జునుడు చచ్చువఱకు ఆ సైంధవుని క్షమింపలేదు. అట్లే దుష్టుడైన పద్మతీర్థుడు, శంకరుడను సహాయకులులేని బ్రాహ్మ ణుని ఖండనకు కారణుడయ్యెను. తరువాత దీనిని తెలిసిన ముఖ్య

ప్రాణుని అవతారులైన మధ్వాచార్యులు మఱి ఆ పద్మతీర్థుని క్షమింప లేదు. అది పంది సింహమును వంచించి దాని పిల్లను చంపునపుడు సింహము ఆ పందిని క్షమింపక చంపుననుటతో సమానము.

శ్లో. తస్య త్రాసాత్ పృష్ఠత స్థితో ఽభూత్
క్షేమాపేక్షీ యోజనః ప్రాగ్జితోఽపి ।
మధ్యే ఽన్యేషాం గోతతీ స్తత్ర యుక్తాః
సోఽద్య జిష్ణుః పంచషైర్గో విశేషైః ॥ 45

తా. పూర్వము అర్జునునిచే ఓడిన అశ్వత్థామాదులు అర్జు నుని భయముచే తమ వెనుక నిలబడియున్న సైంధవుని కాపాడ నపేక్షించిరి. అందువలన వారు పాండవులనడుమ బాణములను అర్జు నుని మీఁద ప్రయోగించిరి. అపుడు అర్జునుడు ఆ బాణములను ఐదారు విశేషబాణములచే ఖండించెను, అట్లే ఇపుడు ఓడిన పుండరీక పురియు శ్రీ మధ్వాచార్యుల భయముచే వెనుక నిలబడియున్న పద్మతీర్థుని కీర్తిని రక్షింప నపేక్షించెను. అందువలన నతడు మధ్వా చార్యుల శిష్యుల నడుమ ఉపన్యాసము చేసెను. అపుడు శ్రీ మధ్వా చార్యులు ఐదారు మాటలచే వాని మాటలయందున్న దోషములను చూపించి ఖండించిరి.

శ్లో॥ విష్ణోర్వ్యాయః శోభయద్భిః పదాంతం
పారంపర్యే ఙీర్యమాణై రవార్యైః ।
గోవ్రాతై స్తం దారయిత్వా న్యగృహ్ణాత్
కంజాఖ్యానం సింధుపం మధ్వ పార్థః ॥ 46

తా. పూర్వము అర్జునుడు ఆకాశమును ప్రకాశింపజేయు సహింపరాని బాణములను ఎడతెరపిలేక ప్రయోగించి అభిమన్యుని చంపిన సైంధవుని చీల్చి చంపియున్నాడు; అట్లే శ్రీ మధ్వాచార్యులు శ్రీమన్నారాయణుని స్వరూపమును నిర్ణయించు వేదాంతశాస్త్ర

మును పరిష్కరించు ప్రతివాదికి నిగ్రహింపలేని వాక్యములను ఎడ తెరపిలేక ఉచ్చరించి పద్మతీర్థుని ఖండించి నిరుత్తరునిగా చేసిరి.

శ్లో. ఆస్తామాస్తామేష వో విశ్వమోషో
రేరే మాయావాది చోరాంద్రవేత।
ద్రష్టా ద్రష్టా నిగ్రహీతా ధ్రువంవః
ప్రాప్తఃకాలో ద్రాగ్గుహాంతం ప్రవేష్టుమ్॥ 47

తా. మాయావాదులారా! మీరు ప్రపంచము మాయచే కల్పితమని చెప్పుచు దొంగలవలె నున్నారు. జీవబ్రహ్మలకు భేదము లేదు. ప్రపంచమసత్యమని చెప్పుచు భేదము మఱియు ప్రపంచపు దొంగతనమును చేయుచుండుటను నిలుపుడు. వెంటనే పరుగెత్తుడు. మిమ్ము చూచుచున్న ప్రతి మనుష్యుడును మిమ్మెట్లు అడుగును! మీరు చెప్పునది సత్యమా? అసత్యమా? సత్యమైనచో మీ సిద్ధాంతము విరోధమగును. అసత్యమైనచో మీమాట సత్యమై యున్నదని మీరు తెలిసియుండుటచే ప్రమాణమునకు విరుద్ధమగును. అని మీతో వాదించి మిమ్ము నిరుత్తరులుగా జేయుదును. అందుచే మీరు గుహలో చేరికొనుటకు సకాలమై యున్నది.

శ్లో. తేజో విద్వచ్చక్ర చంద్రస్య లీనం
విధ్వస్తాలం వాదినక్షత్ర లక్ష్మీః।
విశ్వవ్యాప్తం యత్తు తద్దీప్తిమూలం
యుష్మత్త్విష్టం తన్నిరస్త తమశ్చ॥ 48

తా. ఓ మాయావాది దొంగలారా! మీ దుష్ట విద్వాంసుల సామర్థ్యము చంద్రుని వెలుగు అణగినట్లు అణగిపోయినది. కువాదుల జయ సంపత్తు నక్షత్రముల కాంతి పాడగునట్లు పాడైనది. ఇంతకాలము అజ్ఞానమను చీకటి యొక్క ప్రభావముచే దుష్ట విద్వాంసులును కువాదులును లోకమునందు వ్యాపించుకొని యున్నను వారి సామర్థ్యమునకు కారణమైన ఆ అజ్ఞానమను,

మీకు అతి ప్రియమైన విశ్వవ్యాపకమైన చీకటియు, పాడైనది. అందువలన పరుగెత్తుడు.

శ్లో. పూర్వాశామా పూర్య విశ్వ ప్రకాశీ
గోసందోహైః సప్త విద్యాఖ్య వాహః।
యుష్మాభిః కిం నైక్షిదేదీప్యతేஉసౌ
దేవస్స్వాక్ష త్సర్వవిత్సర్వ దీపః॥ 49

తా. సకల ప్రపంచమునకు దీపమువలె నున్న సూర్యుడు ఏడుగుఱ్ఱములను గట్టిన రథము గలవాడై తన కిరణములచే పూర్వదిక్కును నిండి ప్రకాశించుచు ప్రత్యక్షముగా ఉదయించును. అట్లే శ్రీ మధ్వాచార్యులు ఋక్, యజు, సామ, అథర్వములను నాల్గు వేదములు, రామాయణము, భారతము, పంచరాత్రమును చేరి ఏడు విద్యలచే ప్రపంచ జనులకు బ్రహ్మస్వరూపమును బోధించుచు తమ వాక్చాతుర్యముతో పూర్వపు బ్రహ్మాదుల అభిప్రాయములను పూరించి ప్రత్యక్షముగా విరాజిల్లుచున్నారు. మాయావాది దొంగలారా! మీరు వీరిని చూడలేదా? వెంటనే వెళ్ళుడు.

శ్లో. సర్వాధారం బ్రహ్మసంజ్ఞం విహాయో।
రమ్యాకారం శారదేం దీవరాభమ్।
సన్నిర్ణీతం గుణ్యాలం శబ్దభేదై
ర్మధ్వాదిత్యం సంశ్రితంకో ఒపిధత్తే॥ 50

తా. సూర్యుడన్నిటికి ఆశ్రయమును, శరత్కాలపు నీలోత్పలములవలె నీలవర్ణమును, సుందరాకృతి గలదియు, శబ్దమే గుణముగా గలదని నిశ్చితమైన ఆకాశము నాశ్రయించి విరాజిల్లును. అట్లే మధ్వాచార్యులును శ్రీమన్నారాయణుని ఆశ్రయించియున్నారు. ఆ నారాయణుడు సమస్త ప్రపంచమునకు ఆశ్రయుడు. శరత్కాలపు నల్ల కలువలవలె నీలవర్ణుడు. సుందరరూపుడు. వేదములచే గుణ

పూర్ణుడని నిశ్చయింపబడినవాడు. దోషరహితుడు. ఇట్లు సూర్యుని వలె నున్న యిట్టి శ్రీ మధ్వాచార్యులను ఎవరు ఖండింపగలరు?

శ్లో. విధావత విధావత త్వరిత మత్రి వాదసురా
అదభ్ర ధిషణా భిధో నరహరి ర్హి జాజ్వల్యతే।
సయుక్తి నఖరైః ఖరైర్ముఖ రమూర్ఖ దుఃఖాంకురై
ర్విదారయతి దారుణ ప్రవచన ప్రణాదో ఽప్రియాన్॥ 51

తా. జీవ, ఈశ్వర, జగత్తులను బోధించు వేదవాక్యములు తత్త్వార్థమును బోధింపదని వాటిని ఒప్పుకొనకుండుటచే దైత్యుల వలెనున్న మాయావాదులారా! పూర్ణప్రజ్ఞుడను నరసింహుడు విరాజిల్లుచున్నాడు. ఆ మధ్వాచార్యుడను సింహమునకు యుక్తులను పచ్చని గోళ్లున్నవి. ఆగోళ్లు మిక్కిలి మాట్లాడు అవివేక కువాదులకు దుఃఖమును కల్గించును. ఆ మధ్వ నరసింహుడు వ్యాఖ్యానమను భయంకర గర్జనముగలవాడై ఆ గోళ్లచే శత్రువులైన మిమ్ము చీల్చును. (ఖండించును) అందువలన వెంటనే పరుగెత్తుడు.

శ్లో. ధత్తే రూపాణ్య నంతాన్య పి భువనపతే
ర్యో హృదాయప్యేక పక్షా
దక్షః సద్భ్యోఽఖిలేభ్యో ఽప్యమృతమహదదా
కేవలం యో న మాత్రే।
పక్షిశ్రేష్ఠో ఽపరః సన్నమిత మతిపదో
ఽసంపదేస్యాదయం వో
మాదర్పం మాయిసర్పా భజతభజత తాస్తా
గుహాద్రాగ్ద్వి జిహ్వాః॥ 52

తా. మాయావాదులారా! మీకు అబద్ధములు చెప్పుటచే రెండు నాలుకలుగల వారై సర్పములవలె నున్నారు. ఈ మధ్వాచార్యులు సిద్ధాంతవాదులయందు శ్రేష్ఠులై, పక్షిశ్రేష్ఠుడైన గరుడునికంటె మేటియై యున్నారు. అది యేవిధమనగా గరుడుడు శ్రీమన్నారాయణుని మాత్రము భుజములపై మోచుకొని యున్నాడు. రెండు రెక్కలుగలవాడు. దక్షప్రజాపతి యొక్క కూతురైన వినతయందు కశ్యపునిచే పుట్టి, తన తల్లికి మాత్రమే అమృతము నిచ్చినవాడు. ఈ మధ్వాచార్యులు తమ మనస్సున హరి అనంతరూపములను ధరించి యున్నారు. ప్రధానమైన సిద్ధాంతము నెఱిగినవారు. అన్ని విషయములయందును చతురులు. ప్రపంచమందున్న సజ్జనులందరికి మంచి సిద్ధాంతము బోధించి మోక్షము నిచ్చుచున్నారు. వీరు మిమ్ము ఖండించి అనిష్టము కలిగించి యున్నారు. వారిముందు అహంకారమును పొందకుడు. అభిమానులైన మేము వారి ముందు అహంకారమును ఎట్లు త్యజింతుమని సందేహమున్నచో వెంటనే పాములవలె రహస్యమైన చోటులందు దాగుకొనుడు.

శ్లో. వేదవ్రాత సుదర్శనః పరిలసత్తర్కాఖ్య శంఖధ్వనిః
విభ్రాజిష్ణు పురాణ సంహతి గదః శ్లోకౌఘ శార్ఙ్గాన్వితః।
సత్సూత్రే ష్వితిహాస నందక చణో మధ్వాఖ్య నారాయణః
ప్రాప్తోవో నిజిఘృక్షయా ద్రవత హే మాయా
వాదివద్విషః॥ 53

తా. నారాయణుడు శంఖము, చక్రము, గద, విల్లు, బాణము, ఖడ్గములను ధరించి దైత్యులను చంపును. అట్లే ఈ మధ్వాచార్యులు వేదములు, బ్రహ్మతర్కము, పురాణములు, పంచరాత్రము ఉత్తమబ్రహ్మ సూత్రము, మహాభారతము వీనినన్నిటిని బాగుగా తెలిసికొని మాయావాదులారా మిమ్ము నిగ్రహించుటకు వచ్చి యున్నారు. అందువలన వెంటనే వెళ్లిపొండు.

శ్లో. ఇతి నిగదతి మాయావాధి విద్వేషవే షే
శుభజననికరే స్వారామతో ఽస్మాత్ప్రియాతః।

న్యవ సదమర ధిష్ణ్యే ప్రాగ్యథివాటాభిధానే
గురుమతి రభినందన్ దేవ మానందమూర్తిమ్ ॥ 54

తా. పై జెప్పిన విధముగా మాయద్వేషులైన సజ్జనులు చెప్పుచుండిరి. అపుడు శ్రీ మధ్వాచార్యులు ఆకావు అను పల్లెటూరి నుండి వెడలిరి. కూడిపాడి దేవాలయమునకు వచ్చి అచట నున్న ఆనందమూర్తియైన జనార్దనస్వామిని చూచి నమస్కరించి అచటనే చాతుర్మాస్యవ్రతమును ఆచరించుటకు నిలిచిరి.

ఇతి శ్రీమత్కవికుల తిలక శ్రీ త్రివిక్రమ పండితాచార్య
సుత నారాయణపండితాచార్య విరచితే శ్రీమత్సు
మధ్వ విజయే మహాకావ్యే ఆనందాంకే
మాయావాది విజయోనామ ద్వాదశః సర్గః.
పంౘెండవ సర్గము ముగిసెను.

శ్రీ సుమధ్వవిజయము

త్రయోదశస్సర్గము

శ్లో. పృథుదర్శన ముత్థితం కృతార్థం
పృథివీ భృత్ప్రణతిం గృహీతవంతం।
నిజశిష్య ముదేఽథసహ్యా మాప్తం
పురుషః కశ్చి దుపాయియో కదాచిత్ ॥ 1

తా. శ్రీమధ్వాచార్యులు కూడిపాడిగ్రామ దేవాలయమునందు చాతుర్మాస్యవ్రతమును ముగించిరి. అంతలోపల పున్నమ రాత్రియందే పద్మతీర్థుడు తాను దొంగిలించిన వీరి పుస్తకములను అచటనే వదలి వెళ్లిపోయి యుండెను. గ్రామమునందలి జనులు ఆ పుస్తకములను శ్రీ మధ్వాచార్యులకు ఒప్పగించిరి. అచటి రాజువద్ద పద్మతీర్థుడు చేసిన అన్యాయమును తెల్పి ఆ పుస్తకములను తాము తీసికొనక అచటి ఒక పెద్దమనుష్యునివద్ద ఇచ్చిరి. తరువాత రాజుగారి నమస్కారమును స్వీకరించి తమ శిష్యుల ఆహ్వానమును గౌరవించి సహ్యాచలమునకు వచ్చిరి. అచట ఒకదినము జయసింహరాజు పక్షపు వాడొకడు వారివద్దకు వచ్చెను.

శ్లో. భగవానిహనః స్వ కిం కరాణా
మచిరేణా వ్రజతా దనుగ్రహార్థమ్ ।
ఇతి కార్యచికీర్షయార్థ యత్త్వాం
నృప ఇత్యభధితైషతం ప్రణమ్య ॥ 2

తా. ఈతడు మధ్వాచార్యులకు నమస్కరించి, పూజ్యులారా! తాము తమ సేవకులైన మమ్ము అనుగ్రహించుటకును, పద్మతీర్థుడు దొంగిలించిన పుస్తకములను పెద్దమనుష్యుని చేతినుండి తమకు నొసగి

క్షమింప వేడుటకును వెంటనే మా దేశమునకు రావలెనని మా జయసింహరాజు ప్రార్థించిరని చెప్పెను.

శ్లో. అథ మాఘవతీ మపాస్య కాష్ఠాం
ప్రజతా పైత్రిధిత తేజసా ప్రతీచీమ్।
పరితోష యతాస్వపాద సంగాత్
పృథివీం ప్రాజ్ఞ దివాకరేణ రేజే॥ 3

తా. తరువాత శ్రీమధ్వాచార్యులు ఆతని కోరిక ననుసరించి పూర్వ దిక్కును త్యజించి పశ్చిమ దిక్కునకు వెళ్లిరి. అపుడు వారి ప్రభావము అధికమై యుండెను. వారు తమ సంచారముచే భూమిని పవిత్రము గావించుచు ప్రకాశించిరి. అది సూర్యుడు పూర్వ దిక్కును త్యజించి పశ్చిమ దిక్కునకు వెళ్లుచు మిక్కిలి కాంతిచే విరాజిల్లుచు భూమిని తన కిరణములచే పవిత్రముచేసి ప్రకాశించు దానితో సమానము.

శ్లో. అశుభా నపహాయ మాయిజుష్టా
నథమా ద్రీనివగోత్ర నిమ్నగోఘైః।
సుజనై స్తరసాభిగమ్య మానః
పరమస్నేహ తయాక్రమ ప్రసన్నైః॥ 4

తా. గంగా ప్రవాహము వాంగలు వసించు చిన్న కొండలను విడిచి కాలక్రమము నందు తేటమైన పర్వత ఝురుల నుండి వెంటనే అనుసరించుచు మిక్కిలి విరాజిల్లుచు ప్రవహించును. శ్రీ మధ్వాచార్యులు మాయావాదులు స్వాధీనులుగా చేసికొన్న దుర్జనులను వదలి తమయందు మిక్కిలి ప్రీతితో క్రమముగా ప్రసన్నులైన సజ్జనులచే అనుసరింపబడినది, గంగా ప్రవాహముతో పోల్చదగును.

శ్లో. సుమనః ఫలశోభినోత్ర పుంసో
నమయన్ గోభిరనో కహాని వృక్షాన్।

అపి భంగము పానయ స్ననమ్రాన్
దృఢభావాన (ద) పరానవార్య వీర్యః॥ 5

తా. గంగ తన ప్రవాహముచే ఫల పుష్పములచే నిండి యున్న ఎత్తయిన వృక్షములను వంచును. గట్టిగా మొలచియున్న వంగకుండు చెట్లను క్రిందనున్న మట్టిని కోసి క్రిందపడవేసి విఱుగగొట్టును. అట్లే ఈ మధ్వాచార్యులు జ్ఞానభక్తి వైరాగ్యముగల యుత్తమ మనుష్యులను తమ యందు భక్తిగలవారినిగా జేసికొనిరి. దృఢమైన ఆగ్రహముగల అవిధేయులను ఓడించి మిక్కిలి సామర్థ్యము గలవారుగా విరాజిల్లిరి.

శ్లో. గమనోత్సవ విస్మితై ర్నిషేవ్యో
వివిధై ర్జానపదై ర్జనై రజస్రమ్।
పరిస్ఫుత్వర కీర్తిరార్తి ముక్త్యై
పురుషై ర్దూరభవైశ్చ గమ్యమానః॥ 6

తా. గంగా ప్రవాహమును చూచి ఆశ్చర్యము నొందిన అనేకజనులు దానిని స్నానపానాదులచే సేవింతురు. పాప నివారకమని ప్రపంచమందు వ్యాపించిన కీర్తిగల దానిని సంసార నివృత్తి కొఱకు దూర దేశపు జనులు సమీపించి సేవింతురు. అట్లే శ్రీ మధ్వాచార్యుల గమనమును ఉత్సవముచే ఆశ్చర్యము నొందిన నానాగ్రామస్థులు ఎల్లప్పుడు వారిని సేవింతురు. ప్రపంచమందు వ్యాపించిన వారి కీర్తిని విన్న దూర దేశపు జనులును తమ సంసార దుఃఖ నివృత్తి కొఱకు వారిని సమీపించి సేవింతురు. అట్లు మధ్వాచార్యులు గంగాప్రవాహమువలె ప్రకాశించిరి.

శ్లో. అమరై రమరానుగై ర్మునీంద్రై
రపరీక్షా విషయైశ్చ సేవ్యమానః।
హరిపాద సరోజ సంగసారో
భువనే పావనపావనో నికామమ్॥ 7

తా. గంగా ప్రవాహమును మనుష్యులకు కనపడని దేవతలు, గంధర్వులు, మునిశ్రేష్ఠులు సేవింతురు. అది విష్ణువు యొక్క పాదముల యందు పుట్టియుండుటచే లోకమునందు పవిత్రవస్తువులను పరిశుద్ధము చేయును. అట్లే శ్రీ మధ్వాచార్యులు మనుష్యులకు కనబడని దేవ, గంధర్వ, మునీంద్రాదులచే సేవింపబడుదురు. శ్రీమన్నారాయణ పాదకమలములను ధ్యానించుటచే ఉత్తములై లోక పవిత్ర వస్తువులను మఱింత పవిత్రము గావించుచు గంగా ప్రవాహమువలె విరాజిల్లిరి.

శ్లో. అయమప్రతివారణః ప్రయాణే
పరమానంద సుతీర్థ సూరిరాజః ।
విబభావ తివేలమచ్ఛ రూపరో
సుర సింధోరివ సంతత ప్రవాహః ॥ 8

తా. పవిత్రమై తెల్లగానున్న గంగా ప్రవాహము ఆటంకము లేక ముందుకు వెళ్లుచు మిక్కిలి ప్రకాశించును. అట్లే నిర్దుష్టమైన ఆకృతిగల ఈ మధ్వాచార్యులు అసదృశులై ప్రయాణకాలమునందు మిక్కిలి ప్రకాశించిరి,

శ్లో. సమయేన గతోఽ మహీయసా సౌ
విషయం స్తంభపదోప సర్జనాఖ్యమ్।
మదనాధిపతేః సుధామ ధామ
ప్రవివేశాఖిల లోక వందనీయమ్ ॥ 9

తా. మధ్వాచార్యులు స్వల్పకాలము నందు కబెనాడంబదేశమునకు వెళ్లిరి. అచట సమస్త జనులచేత నమస్కరింప నర్హమైన సుందరమైన మదనాధిపతి దేవాలయమును ప్రవేశించిరి.

శ్లో. క్షణదామిహ తావ దూషివాం సం
విహితా హర్మ్యఖయోగ్య యోగమేనమ్।

గమనోద్యమ లక్షితైర్య జానన్
గమనా యోద్యత మాశు శిష్య సంఘః ॥ 10

తా. శ్రీమధ్వాచార్యులు ఆ మదనేశ్వర దేవాలయము నందు ఒక రాత్రి గడపిరి. ఉదయమున లేచి ప్రాతఃకాలపు ఆహ్నికములను పూరించిరి. అపుడు వారు ప్రయాణమున కుద్యుక్తులై యుండిరని వారి ప్రయాణ ప్రయత్నపు చిహ్నములచే శిష్యులు తెలిసికొనిరి.

శ్లో. పురతో విసృతాః సమాధి శుద్ధ్యై
యత యస్తత్ర పటీః కషాయవేషాః ।
సహసో దహరన్ స్వయోగ్య ముద్రా
యుత దండాధిక ధారణోద్యమేన ॥ 11

తా. ఆ దేవాలయమునందు శ్రీమధ్వాచార్యుల శిష్యులైన యతీశ్వరులు తమ ధ్యానమునకు తొందర కలుగకుండ కావివస్త్రములను చుట్టును పరదావలె కట్టుకొని యుండిరి. మధ్వాచార్యులు అచటి నుండి వెళ్లుటను తెలిసిన వెంటనే వారు ఆ కావి బట్టలను, తమకుచితమైన గుర్తులైన దండము, పుస్తకము మొదలైన వానిని తీసికొని లేచిరి.

శ్లో. అవధార్య విశేషకారి శంఖ
ప్రకటాం కాన్సుధియా గతార్ధ్ధి భానాన్ ।
లసితా తులసీ స్రగస్య కంఠే
హరి నిర్మాల్య తయోచితాన్య భాయి ॥ 12

తా. శ్రీ మధ్వాచార్యులు గోపీచందనముచే నామములను, శంఖచక్రాది ముద్రలను ధరించిరి. బుద్ధిశాలియైన శిష్యుడు వారు ధరించియున్న చిహ్నములు ఎండియుండుటను చూచెను. భక్తుడు శ్రీహరికి సమర్పించిన తులసీమాలను వారి మెడలో వేసెను.

తా. గంగా ప్రవాహమును మనుష్యులకు కనబడని దేవతలు, గంధర్వులు, మునిశ్రేష్ఠులు సేవింతురు. అది విష్ణువు యొక్క పాదముల యందు పుట్టియుండుటచే లోకమునందు పవిత్రవస్తువులను పరిశుద్ధము చేయును. అట్లే శ్రీ మధ్వాచార్యులు మనుష్యులకు కనబడని దేవ, గంధర్వ, మునీంద్రాదులచే సేవింపబడుదురు. శ్రీమన్నారాయణ పాదకమలములను ధ్యానించుటచే ఉత్తములై లోక పవిత్ర వస్తువులను మరింత పవిత్రము గావించుచు గంగా ప్రవాహమువలె విరాజిల్లిరి.

శ్లో. అయమప్రతివారణః ప్రయాణే
పరమానంద సుతీర్థ సూరిరాజః ।
విబభావ తిపేలమచ్ఛ రూపర
సుర సింధోరివ సంతత ప్రవాహః ॥ 8

తా. పవిత్రమై తెల్లగానున్న గంగా ప్రవాహము అటంకము లేక ముందుకు వెళ్లుచు మిక్కిలి ప్రకాశించును. అట్లే నిర్దుష్టమైన ఆకృతిగల ఈ మధ్వాచార్యులు అసదృశులై ప్రయాణకాలము నందు మిక్కిలి ప్రకాశించిరి.

శ్లో. సమయేన గతోఽ మహీయసా సౌ
విషయం స్తంభపదోప సర్జనాఖ్యమ్।
మదనాధిపతేః సుధామ ధామ
ప్రవివేశాఖిల లోక వందనీయమ్ ॥ 9

తా. మధ్వాచార్యులు స్వల్పకాలము నందు కబెనాడంబ దేశమునకు వెళ్లిరి. అచట సమస్త జనులచేత నమస్కరింప నర్హమైన సుందరమైన మదనాధపతి దేవాలయమును ప్రవేశించిరి.

శ్లో. క్షణదామిహ తావ దూషివాం సం
విహితా హర్ముఖయోగ్య యోగమేనమ్ ।

గమనోద్యమ లక్షణైర్య జానన్
గమనా యోద్యత మాశు శిష్య సంఘాః ॥ 10

తా. శ్రీమధ్వాచార్యులు ఆ మదనేశ్వర దేవాలయము నందు ఒక రాత్రి గడపిరి. ఉదయమున లేచి ప్రాతఃకాలపు ఆహ్నికములను పూరించిరి. అపుడు వారు ప్రయాణమున కుద్యుక్తులై యుండిరని వారి ప్రయాణ ప్రయత్నపు చిహ్నములచే శిష్యులు తెలిసికొనిరి.

శ్లో. పురతో విసృతాః సమాధి కుద్యై
యత యస్తత్ర పటీః కషాయవేషాః ।
సహసో దహరన్ స్వయోగ్య ముద్రా
యుత దండాధిక ధారణోద్యమేన ॥ 11

తా. ఆ దేవాలయమునందు శ్రీమధ్వాచార్యుల శిష్యులైన యతీశ్వరులు తమ ధ్యానమునకు తొందర కలుగనట్లు కావివస్త్రములను చుట్టును పరదావలె కట్టుకొని యుండిరి. మధ్వాచార్యులు అచటి నుండి వెళ్లుటను తెలిసిన వెంటనే వారు ఆ కావి బట్టలను, తమకుచితమైన గుర్తులైన దండము, పుస్తకము మొదలైన వాటిని తీసికొని లేచిరి.

శ్లో. అవధార్య విశేషకారి శంఖ
ప్రకటాం కాన్సుధియా గతార్ద్రి భావాన్ ।
లసితా తులసీ స్రగస్య కంఠే
హరి నిర్మాల్య తయోచితాన్య ధాయి ॥ 12

తా. శ్రీ మధ్వాచార్యులు గోపీచందనముచే నామములను, శంఖచక్రాది ముద్రలను ధరించిరి. బుద్ధిశాలియైన శిష్యుడు వారు ధరించియున్న చిహ్నములు ఎండియుండుటను చూచెను. ఇపుడు శ్రీహరికి సమర్పించిన తులసీమాలను వారి మెడలో వేసెను.

శ్లో. యత ధీరురు చక్రి మూర్తి పూర్ణం
యత నిశ్వాసవ చా విశోధ్యపాణీ।
గుణ కుండలమండితం విమానం
గుణ బద్ధం కవచావృతం బభార ॥ 13

తా. సన్యాసియైన ఒక శిష్యుడు శ్వాసమును వదలక మాట్లాడక చేతులను కడుగుకొని ఆచార్యుల యొక్క దేవుని పెట్టెను తీసికొనెను. ఆ పెట్టెయందు ఆచార్యులు పూజించు సాలిగ్రామములు నిండియుండెను. అది పగ్గములచే కట్టి వస్త్రముచే చుట్టబడియుండెను. దారముతో చేసిన వలయములచే అలంకరింపబడియుండెను.

శ్లో. స కమండలు మండలావలంబం
స్వయమేవా లఘుపుస్తకాది భారమ్।
యువశిష్య గణోదధే న యత్నా
న్నహి దాక్షస్య సమోఽపరో గుణోఽస్తి ॥ 14

తా. తరుణులైనకొందరు శిష్యులు శ్రీ మధ్వాచార్యుల జలపాత్రలతో పుస్తకము మొదలైనవస్తువులను తామే మోయుచుండిరి. దక్షతకు సమానమైన గుణములేదు. దక్షత ఉండు శిష్యులు ఆ మూటలను మోయుటకు సమర్థులైరి.

శ్లో. అతి సంభ్రమతః పరిభ్రమంతం
భరదా మానవలోకినం చిరాయ।
అనుయోగపరం ముహుః ప్రమత్తం
జహసుర్నూత నశిష్యమత్ర కేచిత్ ॥ 15

తా. ఈ ప్రయాణ సమయమునందు ఒక క్రొత్త శిష్యుడు మోపును కట్టు త్రాటి నుంచియున్న స్థలమును మఱచి దానిని తొందరగా వెదకుచు, మీరు చూచితిరా? చూచితిరా? అని అందరిని యడుగుచుండెను. అట్టి జ్ఞాపకములేని శిష్యుని చూచి తదితరులు హాస్యము చేసిరి.

శ్లో. అథ తత్క్షణ ఘట్టితోరు ఘంటా
ఘననాదవ్య పదేశతః పరేణ।
అమిత ప్రమతిః ప్రచోదితోఽసా
వితి నిర్యత్సు నిజేషు నిర్జగామ ॥ 16

తా. ఇట్లు శిష్యులందరు తొందరతో వెళ్లుచుండిరి. అపుడు మదనేశ్వర దేవాలయమందున్న పెద్ద ఘంటను ఎవడో యొకడు స్వాభావికముగా (దేవస్థానమునకు వచ్చిన భక్తులు మ్రోగించునట్లు) మ్రోగించెను. మధ్వాచార్యులు ఘంటనెపముచే మదనేశ్వరుడు తాము బయలుదేరుటను ఆమోదించెనని తలచి ప్రయాణము చేసిరి.

శ్లో. ధృతమా తపవారణం వరేణ్యం
వ్రతిరాజం తముపర్య పర్యుదారమ్।
ఉదయన్ని హిరోపరిష్ఠ పూర్ణ
ద్విజరాజ శ్రియమాయ యావ భూతామ్ ॥ 17

తా. మధ్వాచార్యులు ప్రయాణము చేయుచున్నపుడు శిష్యులు వారితలపై ఉత్తమమైన గొడుగును పట్టిరి. అపుడా గొడుగు ఒకవేళ సూర్యునిపైన పూర్ణచంద్రుడు ఉన్నచో అపుడా చంద్రుడు ప్రకాశించునట్లు విరాజిల్లెను.

శ్లో. భువనత్రయ ధా(ధా)రిణం ముకుందం
దధదంతః సదధే గురుః స్వయంచ।
అపికేనచి దిత్యదో న చిత్రం
నను సప్రాణపతి ర్బభారతం ॥ 18

తా. మధ్వాచార్యులు తమ హృదయమందు మూడులోకములను, ఉదరమందు శ్రీహరిని ధరించి యున్నారు. వారిని ఒకానొక

మనుష్యుడు ప్రయాణ కాలమునందు తన భుజములపై మోసుకొని ముందుకు సాగెను. ఇది ఆశ్చర్యము కాదు. ఇంద్రియములకు ప్రభువైన ముఖ్య ప్రాణుని అంశావతారులైన శ్రీ మధ్వాచార్యులు అందరి యందును అంతర్యామియై యున్నందున తమ్ము ఆ మనుష్యుడు మోయునట్లే భావము.

శ్లో. యతయో గృహిణోఽథవర్ణిముఖ్యాః
ప్రుతిగా స్త్యక్త నిషిద్ధకామ్య భావాః।
ఇహమూర్తి ధరా ఇవ స్వధర్మాః
శత సంఖ్యాః శతసంఖ్య మన్వగచ్ఛన్ ॥ 19

తా. మధ్వాచార్యులు ప్రయాణము చేయుచున్నపుడు వేదాధ్యయనముచేసి వేదోక్తాచారమునందు ఆసక్తులై కామ్యకర్మములను త్యజించిన వందలమంది సన్యాసులును, గృహస్థులును, ఉత్తమ బ్రహ్మచారులును, వారిని వెంబడించిరి. వారెల్లరు వేదప్రతిపాద్యమైన నివృత్తిమార్గ విషయకమైన దేహధారి ధర్మమువలెనుండిరి.

శ్లో. పరివారజనాః నమార్గ దుఃఖం
ప్రయయుః పూరుషరత్న మీక్షమాణాః।
ఇతినాద్భుతమస్య హి ప్రయాంతి
స్మృతి మాత్రాద్భవినో భవాపవర్గమ్ ॥ 20

తా. మధ్వాచార్యుల శిష్యులు దారియందు పోవుచున్నపుడు వీరిని చూచుచు దారి నడచువారు ఆయాసమును మఱచిరి. సంసార దుఃఖమును అనుభవించుచున్న సంసారులు వీరి స్మరణచేతనే మోక్షమునకు పోవుటచే ఇది ఆశ్చర్యముకాదు.

శ్లో. మదనేశ్వర వల్లభ ప్రదేశే
ప్రభుమాయాంత మథాభ్య పద్యత ద్రాక్।
జయసింహ ఇమం నృసింహ వర్యః
శుభధీః స్తంభవిశిష్ట సింహనామా ॥ 21

తా. ఇట్లు శ్రీమధ్వాచార్యులు ప్రయాణము సేయ నారంభించిన తరువాత నరసింహుడను ప్రసిద్ధుడైన జయసింహుడను రాజశ్రేష్ఠుడు మదనేశ్వరస్వామికి ప్రియమైన ఒక స్థలమునందు వారికి నెదురుగావచ్చెను.

శ్లో. అవతీర్య పురైవ వాహనాత్స్వా
దపి మార్గాదపసార్య సైనికాన్ సః।
సహకైశ్చన భూసురైరవాప్త
స్త్రిజగత్పూజ్య పదాంతికే ననామ ॥ 22

తా. ఆ జయసింహరాజు శ్రీమధ్వాచార్యుల కడకు వచ్చిన వెంటనే తాను తన వాహనమును దిగెను. సైన్యమును దూరమునందే నిలిపెను. కొందరు బ్రాహ్మణులతో సమీపించి మూడు లోకములందును పూజ్యులైన శ్రీమధ్వాచార్యుల కాళ్ళకు నమస్కరించెను.

శ్లో. పృథివీపతి నానుగమ్య మానో
వినయాద్భక్తి రసార్ద్రి మానసేన।
అచిరేణ స విష్ణు మంగళస్య
ప్రయయావాయతనోత్తమస్యపార్శ్వమ్ ॥ 23

తా. అనంతరమా జయసింహరాజు భక్తివినయములతో మధ్వాచార్యులను వెంబడించెను. వారు వెంటనే అచటనున్న విష్ణుమంగళమను దేవాలయము వద్దకు వెళ్లిరి.

శ్లో. నరదేవ ది దృక్షయా సమేతా
ఉభయ గ్రామజనాః జనాఃపరే చ।
ఉపయాంత మనంత మానసం తం
మహురైక్షంత కుతూహలాబ్ధి మగ్నాః ॥ 24

తా. అచట జయసింహరాజును చూచుటకు రెండు గ్రామ

ముల జనులను, తదితర జనులును చేరియుండిరి. వారందరును వచ్చుచున్న మధ్వాచార్యులను మిక్కిలి కుతూహలముతో చూచుచుండిరి.

శ్లో. పురతో మధురస్వరై ర్వదద్భిః
స్వకృతః కర్ణ సుఖా ముకుందగాథాః ।
ధృత పంకజ బీజచక్ర చిహ్నైః
కృతనృత్యైశ్చ తురై ర్నిషేవ్య మాణమ్ ॥ 25

తా. మధ్వాచార్యులు వచ్చుచున్నపుడు కుశలురైన కొందరు జనులు తాము రచించిన శ్రీ హరిస్తోత్రమును ఇంపుగా చెప్పుచు, తామరగింజలమాలను, చక్ర చిహ్నములను ధరించి నటించుచు వారిని సేవించుచుండిరి. అట్టి మధ్వాచార్యులను జనులు చూచిరి.

శ్లో. కలితాం జలినా స్ఫుటాను యాతం
జనసంబాధ సహేన భూమి భర్త్రా ।
కరుణావిషయం చికీర్షుణా స్వం
వ్రజతా కింకరతా మకృతవేన ॥ 26

తా. జయసింహరాజు చేతులు జోడించుకొని యుండెను. జనులు పైబడినను సహించుకొని యుండెను. అతడు తన్ను మధ్వాచార్యుల దయకు పాత్రునిగా చేసికొనగోరి కపటములేనివాడై మధ్వాచార్యుల సేవకత్వమును పొంది వెంబడించెను. దీనిని జనులు చూచిరి.

శ్లో. ఇద మిత్థ మితీక్షణై ర్నరాణా
మపరిచ్ఛేద్య మహిష్ఠధామ రూపమ్ ।
అధికం ధరణీ మలంచికీర్షుం
స్ఫుట ముద్యంత మవద్యునాథ మన్యమ్ ॥ 27

తా. జనులు చూచిన మధ్వాచార్యుల తేజస్సును ఈ విధమైనదని నిర్ణయింప సాధ్యముకాలేదు. అందువలనవారు భూమి నలంకరించు నిచ్ఛతో మిక్కిలి తేజస్సుతో ఉదయించిన ఇంకొక సూర్యుడోయని భావించిరి.

శ్లో. అశనైః శనకై రివా వ్రజంతం
యువ సింహ ప్రవర ప్రగల్భ యానమ్ ।
అతిపాట లపాద పల్లవాభ్యా
మవనీం (నిం) పావన తామలం నయంతం ॥ 28

తా. శ్రీమధ్వాచార్యులు ప్రయాణమున వేగముగా నడచుచుండిరి. అయినను వారితో వచ్చుచున్న జనులకు దారి నడచిన ఆయాసము లేకుండుటచే ఆచార్యులు మెల్లగా వెళ్లుచున్నారని తోచుచుండెను. వారి నడక యువసింహపు నడకవలెనుండెను. వారు తమ మిక్కిలి యెఱ్ఱనైన చమటచే కూడిన పాదములచే భూమిని పరిశుద్ధముగా చేయుచుండిరి.

శ్లో. నఖ నిర్జిత పద్మరాగ రాగం
వర కూర్మ ప్రపదం నిగూఢగుల్ఫమ్ ।
సురవర్య కరాగ్ర సేవ్య జంఘం
ద్విరదో దార కరోపమోరు యుగ్మమ్ ॥ 29

తా. మధ్వాచార్యుల గోళ్లు పద్మరాగమణులవలె ఎఱ్ఱగానుండెను. పాదములు ఉత్తమమైన తాబేలువలె నుండెను. కాలిబంధములు గుండ్రముగా నుండెను. వారి మోకాళ్లను దేవోత్తములు సేవించుచుండిరి. వారి తొడలు ఏనుగుతొండములవలె నుండెను.

శ్లో. శుభ శుద్ధ నితంబ బింబ రాజ
న్నవకౌశేయ విశేషబాహ్య వస్త్రమ్ ।
తను కుక్షిగలాలికేష రేఖా
త్రితయేన ప్రకటేన శోభమానమ్ ॥ 30

తా. వారు తెల్లగానున్న నితంబమునందు పట్టు వస్త్రమును ధరించి యుండిరి. వారి సన్నని పొట్ట, గొంతు, నొసలు, వీటియందు మూడు మూడు రేఖలు స్పష్టముగా ప్రకాశించుచుండెను.

శ్లో. మృదుసూక్ష్మ ఘనారుణా వికాచ్ఛ
ప్రకటా ప్రావరణేన భాసమానమ్।
అతి నూతన తిగ్మభాను భాసాం
నికరేణేవ సువర్ణ సానుమతంమ్॥ 31

తా. మధ్వాచార్యులు నునుపైన దప్పమైన ఉన్ని శాలువను కప్పుకొనియుండిరి. అందువలనవారు క్రొత్తగా ఉదయించిన సూర్యుని కిరణములచే విరాజిల్లు మేరుపర్వతమువలె ప్రకాశమానులై యుండిరి.

శ్లో. పృథువక్ష సమున్నతాం స భిత్తిం
గురు వృత్తాయత హృద్యబాహు దండమ్।
పరమారుణ పాణి పల్లవాంతః
స్ఫురితోర్ధ్వ ధ్వజలాంఛనాది మంతమ్॥ 32

తా. మధ్వాచార్యుల రొమ్ము విశాలమై యుండెను. భుజములు ఎత్తైయుండెను. బాహువులు బలిష్ఠముగా వర్తులముగా పొడవుగా నుండెను. ఎఱ్ఱని అరచేతియందు ధ్వజము, చక్రము మొదలైన రేఖలు ప్రకాశించుచుండెను.

శ్లో. పరిపూర్ణ శశాంక బింబ శంకా
విషయం ప్రాక్ నహసావ లోకనేన।
అకలంక తయా పరం వివిక్తం
వందనం భిభ్ర తమచ్ఛ విభ్రమార్ద్ధిమ్॥ 33

తా. మధ్వాచార్యుల ముఖమును మొదట చూచినచోడనే యది పూర్ణచంద్ర మండలమో. యని సందేహమగుచుండెను. తరు

వాత ఆలోచించి చూచినచో నల్లని మచ్చ లేకుండుటచే చంద్రుడు కాదని విశదపడెను. ఇట్టి స్వచ్ఛకాంతిచే పూర్ణచంద్రుని కంటె మిక్కిలి విరాజిల్లు ముఖముగల మధ్వాచార్యులను జనులు చూచిరి.

శ్లో. అతిసుందర మందహాస రాజ
న్నవకుందా భరదం శుభా రుణోష్ఠమ్।
కమలాయత లోచనావ లోకై
రపి లోకాన్ సకలాన్ ప్రహర్షయంతం॥ 34

తా. మధ్వాచార్యుల పండ్లవరుస మల్లెమొగ్గలవలె కాంతి గలదై యున్న పండ్లతో చిరునవ్వును చిందించుచుండెను. వారి పెదవులు ఎఱ్ఱగా నుండెను. కన్నులు తామరపూవులవలె విశాలమై యుండెను. వారి చూపులచే జనులందరిని సంతోషము నొందించిరి.

శ్లో. అతి భాసురకర్ణ భాసిత శ్రీ
తులసీ గుచ్ఛమ తుచ్ఛకాంతి గండమ్।
భువనత్రయ భూత్య భూతిదానే
చతుర భ్రూవర విభ్రమంసు మౌలిమ్॥ 35

తా. వారు తమ సుందరమైన చెవులయందు ప్రకాశించు తులసీ దళమునుంచుకొని యుండిరి. వారి చిరునవ్వు మిక్కిలి శోభాయమానమై యుండెను. వారు శ్రేష్ఠమైన కనుబొమల సంజ్ఞల చేతనే మూడు లోకముల యుత్పత్తి, లయములను చేయ సమర్థులై యుండిరి. మరి తలయు సుందరమై యుండెను.

శ్లో. సకలావయవాన్ స్ఫుటం మిమానః
ప్రతిమా లక్షణ దర్శనాయ లక్ష్యమ్।
చతురా విదధుర్యదీయ గాత్రం
నను లక్ష్యే త్యధునా నిగద్యతే నో॥ 36

తా. సాముద్రిక లక్షణములను తెలిసిన పండితులు మధ్వాచార్యుల అన్ని అవయవములను లక్షణ శాస్త్రము ననుసరించి యుండుటవలన ఇకముందు ప్రతిమలను తయారుచేయునపుడు వాటి అంగములు వారి అవయవములవలె నుండవలెనని నిశ్చయించిరి. అనగా శ్రీ మధ్వాచార్యుల శరీరము లక్షణశాస్త్రమున కనుగుణముగా నున్నది. అందువలన ఈ అవతారమునందే (నారాయణ పండితాచార్యులైన) నేను మధ్వాచార్యుల మంచి లక్షణముగల వారని చెప్పుటలేదు. అనగా ఎల్లప్పుడు వారు మంచి లక్షణము గలవారు.

శ్లో. అతిలోల దృశాం సమీక్షితుం స్వం
జన సంబాధయేన దూరభాజామ్।
సమదర్శయదూర్ధ్వ మోరణోఽసౌ
దయయై వోరుజనౌఘ మధ్యగోఽపి॥ 37

తా. మధ్వాచార్యులను చూచుటకు వేలకొలది జనులు చేరియుండిరి. వారియందు కొందరు చూచుటకు కుతూహలముగలవారై యున్నను జనుల త్రోపులాటలో భయముచే దూరమున నిలిచియుండిరి. దీనిని చూచిన వేలకొలది జనుల మధ్యనున్న మధ్వాచార్యులు దయగలిగి చూడఁ గోరికగల జనులకు తాము ఎత్తుగా నిలిచి తమ నొసటి పై భాగమును చూపించిరి.

శ్లో. సవికాస దృశాం కృతాంజలీనాం
జనతానాం పరమాదరా న్నతానామ్।
వలయేన వృతః ప్రియం మురారేః
ప్రవివేశాయ తనం ప్రబద్ధ బోధః॥ 38

తా. శ్రీ మధ్వాచార్యులు ప్రయాణము చేయుచున్నపుడు వారిని జూచి జనులు సంతోషముతో చేతులు జోడించుకొని విధేయ

తతో వెంబడించుచుండిరి. వారితో శ్రీ మధ్వాచార్యులు విష్ణువుకు ప్రియమైన ఆ విష్ణుమంగళ దేవాలయమును చొచ్చిరి.

శ్లో. వివిధప్రభు మధ్య సన్నిషణ్ణో
నరదేవేన సమం స గూఢదేవః।
విబభావుడు రాడివోడు మధ్యే
సహ మహ్యాస్తన యేన పూర్ణబింబః॥ 39

తా. చంద్రుడు నక్షత్రములకు రాజు. చంద్రుడా నక్షత్రముల మధ్య అంగారక గ్రహముతో పూర్ణబింబుడై ప్రకాశించును. అట్లే ముఖ్యప్రాణదేవావతారుడైన మధ్వాచార్యులు అంగారకగ్రహము వలెనున్న జయసింహరాజుతో నక్షత్రములవలె నున్న నానా దేశపు రాజులమధ్య విరాజిల్లిరి.

శ్లో. అవదత్సకథాం రథాంగ పాణే
ర్భగవాన్ భాగవతే భవాప హంత్రీం।
అనురూప గుణస్వరాది భాజా
నిజ శిష్యప్రవరేణ వాచ్యమానే॥ 40

తా. ఆ విష్ణుమంగళ దేవాలయమునందు శ్రీ మధ్వాచార్యులు (తమవలె) గాంభీర్యస్వరము మొదలైనవిగల హృషీకేశతీర్థులచే శ్రావ్యముగా భాగవత పురాణమును చదివించిరి. తాము వారు యందు చెప్పియున్న సంసారమును పోగొట్టు శ్రీహరియొక్క కథను ప్రవచనము చేసిరి.

శ్లో. కథ నంత దుదార ధైర్య సారం
మధురం పుష్కల భావవత్ప్రసన్నమ్।
విదుషో ఽవిదుషోఽపి (త్ర) శృణ్వతోఽలం
వ్యధితానంద రసాంబుధౌ నిమగ్నాన్॥ 41

తా. మధ్వాచార్యులు పురాణమును ఇంపుగను, అభిప్రాయ గర్భితముగను, సౌమ్యముగను, ధైర్యముతోను ప్రవచనము చేయుచుండిరి. అందువలన (ఆసభయందున్న) పండితులును, పామరులును మిక్కిలి ఆనందము నొందిరి.

శ్లో. గమనాసన సంకథాది లీలాః
స్మృతిమాత్రేణభవాపవర్గ దాత్రీః।
కథ మప్యమరాః ప్రపంచయే యుః
నను మధ్వస్యన మాదృశోఽల్ప బోధాః ॥ 42

తా. మధ్వాచార్యుల నడకయు, కూర్చుండుటయు, భాగవత పురాణ ప్రవచనము మొదలైన కార్యములను తలచుకొనుటచేతనే భక్తులకు సంసార దుఃఖము తొలగి మోక్ష సుఖము లభించును. వీనిని దేవతలలో భారతీదేవి, రుద్రుడు మొదలైనవారి అనుగ్రహముతో చెప్పగలరు. మనవంటి స్వల్పజ్ఞానముగల మూఢులు చెప్పుటకు సమర్థులు కాజాలరు.

[ఇకముందు శ్రీమధ్వాచార్యులకు శ్రీ త్రివిక్రమ పండితాచార్యులతో జరిగిన వాదపు విషయమును తెలుపుటకా త్రివిక్రమాచార్యుల జనన విషయమును చెప్పుచున్నారు.]

శ్లో. సు తపః కవితాది సద్గుణానాం
లికుచానాం కులజోఽంగిరో న్వయానామ్।
అభవద్గుహానామకో విపశ్చిత్
కవివర్యో ఽఖిలవాది వందనీయః ॥ 43

తా. మంచి తపస్సు కవిత్వము మొదలైన సద్గుణభూషితులైన లికుచ వంశమునందు (పజతాయ ఇంటి సంబంధమునందు) జనించిన అంగిరసగోత్రపు సుబ్రహ్మణ్యులను నొక విద్వాంసు లుండిరి. వారు కవులై యుండిరి. వారిని వాదులందరును నమస్కరించుచుండిరి.

శ్లో. దయితాస్య సతీ గుణానురూపా
విధి వీర్యేణ ముహుర్మృత ప్రజాపి।
అభజ ద్భువనప్రభూ హరీశా
సుతకాద్యా వసుదేవసూను భక్తా ॥ 44

తా. సుబ్రహ్మణ్యపండితులకు అనుకూలవతియైన సాధ్వి భార్యయై యుండెను. ఆమె శ్రీ కృష్ణుని భక్తురాలు. అదృష్టవశముచే ఆమె యందనేకమైన బిడ్డలు జన్మించినను చచ్చుచుండిరి. అయినను ఆమెకు బిడ్డల ఆశ అధికమై యుండెను. అందువలన నామె దీర్ఘాయుష్మంతులైన బిడ్డలను పడయుటకు త్రిలోకనాయకులైన శంకరనారాయణులను సేవించుచుండెను.

శ్లో. పరమేశ్వరయోః ప్రసాద యోగాత్
సుతరత్నం తదసూత సూరిపత్నీ।
పరిషత్సద పత్తనేషు నార్ఘో
వివిదే యస్య సమః పరీక్ష కాగ్ర్యైః ॥ 45

తా. సుబ్రహ్మణ్య పండితుల భార్య ఉత్తముడైన యొక పుత్రుని గనెను. అతని యోగ్యతను విద్వాంసుల సభయందు పరీక్షానిపుణులు తెలిసికొన లేకుండిరి. పట్టణమునందు రత్నపరీక్షయందు నిపుణులైనవారు ఉత్తమమైన రత్నపు విలువను తెలిసికొనలేని యమూల్య రత్నమువలె ఈ బాలకుడు అతి బుద్ధిశాలియునై యుండెను.

శ్లో. వదనేందు మవేక్ష్య నందనస్య
స్వకులోత్తారణ దక్ష లక్షణస్య।
కృత కృత్య తయాక్రియాః ప్రకుర్వన్
కవిరాఖ్యా ధుచితాం త్రివిక్ర మాఖ్యామ్ ॥ 46

తా. సుబ్రహ్మణ్యపండితులు సుందరమైన తమ పుత్రుని ముఖమును చూచి యితడు సకల పాపములను నివారించి తమ వంశము నుద్ధరించునని తెలిసికొనిరి. సత్పుత్రుని పొందవలెనను తమ మనోరథము సిద్ధించుటచే కృతకృత్యులైరి. వానికి జాతకర్మాది సంస్కారములను నెరవేర్చి అతడు ముందు, కవిత్వము, వేదము, వేదాంతములందు బుద్ధిమంతుడగునని త్రివిక్రముడని పేరుపెట్టిరి.

శ్లో. కల భాషణ ఏవ సూరిపోతః
కవిరాసీ దనవద్య పద్య వాదీ।
అవభాతి నను ప్రభా ప్రభావీ
భగవాన్ బాలతరోఽపి తిగ్మభానుః॥ 47

తా. సూర్యుడుదయించిన వెంటనే లేతవాడయినను ఉజ్వల కాంతిగలవాడుగా వెలుగును. అట్లే ఆ సుబ్రహ్మణ్యపండితుల పుత్రుడు ముద్దు ముద్దుగా మాటలాడునపుడే నిర్దుష్ట శ్లోకములను చెప్పుకవి యయ్యెను.

శ్లో. సకలాంగ యుతావభాత శాఖః
సమయే ప్రాప్త ఉదారపక్షి సేవ్యః।
స ససర్జ సదధ్వగోప కృత్యై
లికుచః కావ్యఫలం రసాభిరామమ్॥ 48

తా. నిమ్మచెట్టు చిగురు కొమ్మలు మొదలైనదానిచే కూడి సకాలమునందు నానా విధములైన శ్రేష్ఠమైన పక్షులచే సేవింప యోగ్యముగాను బాటసారుల యుపయోగము కొఱకును రసభరితమైన పండ్ల నొసగును. అట్లే లికుచవంశమునందు పుట్టిన ఆ త్రివిక్రముడు సకల వేదవేదాంతములను తెలిసి శాస్త్రమును తెలిసిన ఉత్తమశాస్త్రజ్ఞులచే సేవింప యోగ్యులైరి. మఱియు సజ్జనులకొఱకు శృంగారాది రసములచే నిండిన ఉషాహరణ కావ్యమును రచించిరి.

శ్లో. ప్రతిభావి (ప్రాది)త మాత్మనా యథార్థం
పృథుమాయా సమయస్య దుర్ఘటిత్వమ్।
స్వగురౌ పరిహర్తు మక్షమేఽపి
శ్రుతవాన్ తంసవయస్య బోధితోఽలమ్॥ 49

తా. త్రివిక్రములు తాము గురువులవద్ద మాయావాది శాస్త్రమును చదువుచున్నపుడు ఆ శాస్త్రమందు నిజముగా సంభవించునట్టి కొన్ని అసాంగత్యములను చూపించిరి. దానిని వారి గురువులు నివారింపలేకపోయిరి. అందువలన వారికి ఆ శాస్త్రమును వినుటయందు అభిరుచి పోయినది. అయినను వారి స్నేహితులు చాల కాలము నుండి వచ్చిన శాస్త్రమునందు దోషములను ఆరోపించరాదు అని హెచ్చరిక చేసిరి. అందువలన వారు ఆ మాయాశాస్త్రమును వినిరి.

శ్లో. భగవత్యుదితే స గోవిలాసే
వటు భావం త్యజతి త్రివిక్రమార్యే।
అపిభాను పురస్సరాః సమస్తాః
ప్రయయుః కీటమణి ప్రభత్వమాశు॥ 50

తా. మాటలందు చతురులైన త్రివిక్రమ పండితాచార్యులను నారాయణుడు శాస్త్రమునందు నైపుణ్యమును సంపాదించి యువకుడయ్యెను. అపుడు భానుపండితుడు మొదలైన ప్రతివాది విద్వాంసులు కళాహీనులైరి. అది తేజస్వియైన వామనుడు క్రమముగా త్రివిక్రమ రూపముతో ప్రపంచమునంతయు వ్యాపింపగా సూర్యుడు మొదలైన దేవతల మెఱుపుయొక్క ప్రకాశమువలె నుండెను.

శ్లో. అతిదక్ష మతిం స పాదలక్షే
సమయే మాయిజనస్వ యుక్తిశూరమ్।
మహితం హి మహీతలే మహిమ్నా
జనకో నందన మబ్రవీ దుపాంశు॥ 51

తా. సుబ్రహ్మణ్యపండితులు సుందరమైన తమ పుత్రుని ముఖమును చూచి యితడు సకల పాపములను నివారించి తమ వంశము నుద్ధరించునని తెలిసికొనిరి. సత్పుత్రుని పొందవలెనను తమ మనోరథము సిద్ధించుటచే కృతకృత్యులైరి. వానికి జాతకర్మాది సంస్కారములను నెరవేర్చి అతడు ముందు, కవిత్వము, వేదము, వేదాంతములందు బుద్ధిమంతుడగునని త్రివిక్రముడని పేరుపెట్టిరి.

శ్లో. కల భాషణ ఏవ సూరిపోతః
కవిరాసీ దనవద్య పద్య వాదీ।
అవభాతి నను ప్రభా ప్రభావీ
భగవాన్ బాలతరోఽపి తిగ్మభానుః॥ 47

తా. సూర్యుడుదయించిన వెంటనే లేతవాడయినను ఉజ్వల కాంతిగలవాడుగా వెలుగును. అట్లే ఆ సుబ్రహ్మణ్యపండితుల పుత్రుడు ముద్దు ముద్దుగా మాటలాడునపుడే నిర్దుష్ట శ్లోకములను చెప్పుకవి యయ్యెను.

శ్లో. సకలాంగ యుతావభాత శాఖః
సమయే ప్రాప్త ఉదారపక్షి సేవ్యః।
స ససర్జ సదధ్వగోప కృత్యై
లికుచః కావ్యఫలం రసాభిరామమ్॥ 48

తా. నిమ్మచెట్టు చిగురు కొమ్మలు మొదలైనదానిచే కూడి సకాలమునందు నానా విధములైన శ్రేష్ఠమైన పక్షులచే సేవింప యోగ్యముగాను బాటసారుల యుపయోగము కొఱకును రసభరితమైన పండ్ల నొసగును. అట్లే లికుచవంశమునందు పుట్టిన ఆ త్రివిక్రముడు సకల వేదవేదాంతములను తెలిసి శాస్త్రమును తెలిసిన ఉత్తమశాస్త్రజ్ఞులచే సేవింప యోగ్యులైరి. మఱియు సజ్జనులకొఱకు శృంగారాది రసములచే నిండిన ఉషాహరణ కావ్యమును రచించిరి.

శ్లో. ప్రతిభావి (ప్రాది)త మాత్మనా యథార్థం
పృథుమాయా సమయస్య దుర్ఘటిత్వమ్।
స్వగురౌ పరిహర్తు మక్షమేఽపి
శ్రుతవాన్ తంసవయస్య బోధితోఽలమ్॥ 49

తా. త్రివిక్రములు తాము గురువులవద్ద మాయావాది శాస్త్రమును చదువుచున్నపుడు ఆ శాస్త్రమందు నిజముగా సంభవించునట్టి కొన్ని అసాంగత్యములను చూపించిరి. దానిని వారి గురువులు నివారింపలేకపోయిరి. అందువలన వారికి ఆ శాస్త్రమును వినుటయందు అభిరుచి పోయినది. అయినను వారి స్నేహితులు చాల కాలము నుండి వచ్చిన శాస్త్రమునందు దోషములను ఆరోపించరాదు అని హెచ్చరిక చేసిరి. అందువలన వారు ఆ మాయాశాస్త్రమును వినిరి.

శ్లో. భగవత్యుదితే స గోవిలాసే
వటు భావం త్యజతి త్రివిక్రమార్యే।
అపిభాను పురస్సరాః సమస్తాః
ప్రయయుః కీటమణి ప్రభత్వమాశు॥ 50

తా. మాటలందు చతురులైన త్రివిక్రమ పండితాచార్యులను నారాయణుడు శాస్త్రమునందు నైపుణ్యమును సంపాదించి యువకుడయ్యెను. అపుడు భానుపండితుడు మొదలైన ప్రతివాది విద్వాంసులు కళాహీనులైరి. అది తేజస్వియైన వామనుడు క్రమముగా త్రివిక్రమ రూపముతో ప్రపంచమునంతయు వ్యాపింపగా సూర్యుడు మొదలైన దేవతల మెఱపుయొక్క ప్రకాశమువలె నుండెను.

శ్లో. అతిదక్ష మతిం స పాదలక్షే
సమయే మాయిజనస్వ యుక్తిశూరమ్।
మహితం హి మహీతలే మహిమ్నా
జనకో నందన మబ్రవీ దుపాంశు॥ 51

తా. త్రివిక్రమపండితులు లక్షించిన ఇరువదియైదువేల శ్లోకములుగల అద్వైతశాస్త్రమును బాగుగా అభ్యాసముచేసి యుక్తియుక్తముగా స్వపక్షమున వాదించుటయందును, పరపక్షమును ఖండించుటయందును బుద్ధిమంతులై యుండిరి. అందువలన వారిని ప్రపంచపు జనులు పూజించుచుండిరి. ఇట్టి కొడుకునకు తండ్రి సుబ్రహ్మణ్యపండితులు ఇట్లనిరి.

శ్లో. శృణువాచ మిమాం విచారితార్థాం
న కలౌ నిర్గుణభావనా సుఖాయ।
ఇతి గౌణవిముక్తయే గుణాఢ్యం
స్మరదేవం వసుదేవ సూనుమేవ ॥ 52

తా. బిడ్డా! బాగుగా విచారముచేసి నామాట వినుము. కలియుగమునందు బ్రహ్మనిర్గుణుడని యుపాసన చేసినచో అట్టి జ్ఞానానందరహితమైన మోక్షమే లభించుటచే సౌఖ్యము కలుగ జాలదు. అందువలన గుణవిశిష్టమోక్షలాభము కొఱకు క్రీడాది గుణములతోఁగూడియున్న వసుదేవసుతుడైన శ్రీకృష్ణునే ధ్యానింపుము.

శ్లో. ఇతి తాతవచో నిశమ్య కించి
త్తరలాత్మాపి విచార్య శాస్త్రసారమ్।
పరమేవ స పారమారురుక్షు
ర్విగుణోపాస్తి ముపాశృణో త్పరేభ్యః ॥ 53

తా. నిర్గుణబ్రహ్మోపాసన మోక్షసాధనముకాదు. సగుణ బ్రహ్మోపాసనమే మోక్షసాధనమనుటను తండ్రి సుబ్రహ్మణ్య పండితులు చెప్పగా త్రివిక్రములు వినిరి. అందువలన నిర్గుణోపాసనమే మోక్షసాధనమను విషయమందు వారు సంశయము నొందిరి. అందువలన వారు వేదాంతశాస్త్రపు ముఖ్యాంశములను విమర్శనచేసి మోక్షమును పొంద నపేక్షించిరి. కాబట్టి మాయావాది పండితులచే నిర్గుణోపాసనయొక్క క్రమమును అడిగిరి.

శ్లో. నిజధర్మరతో గృహిప్రవర్వః
కలికాలాకులితాంతరోఽపి హంత।
నితరాం నిశితాత్మనాం నిసర్గాత్
స్ఫుటమాలోచ యదిత్య సౌకదాచిత్ ॥ 54

తా. త్రివిక్రములు గృహస్థశ్రేష్ఠులుగ తమ వర్ణాశ్రమము నందు ఆసక్తులై యుండిరి. వారు కలికాలపు సామర్థ్యముచే చంచల మనస్కులై యున్నను స్వభావముచే మిక్కిలి చాతుర్యముతో ఒకానొక దినము స్ఫుటముగా నిట్లు చింతించిరి.

శ్లో. రచితం నను సూత్రమత్ర మానం
విదుషా సత్యవతి సుతేన సాక్షాత్।
అపరస్పర సంగతాని భాష్యా
ణ్యపి(థ) సర్వాణి సమానతాం వ్రజేయుః ॥ 55

తా. ఆ బ్రహ్మతత్త్వ విషయమునందు సర్వజ్ఞులైన వేదవ్యాసులు రచించిన నాలుగు అధ్యాయములుగల బ్రహ్మసూత్రమే ముఖ్య ప్రమాణమైయున్నది. దీనికి భారతీవిజయ మొదలైన ఇరువదియొక్క మంది విద్వాంసులు ఇరువది యొక్క భాష్యములను రచించియున్నారు. అయితే అవియన్నియు ఒకదానితో నొకటి సంబంధము లేకయున్నవి. అనగా ఒక భాష్యమునందు చెప్పినట్లు మఱియొక భాష్యమునందు చెప్పలేదు. విరుద్ధముగా చెప్పబడి యున్నది. అందువలన వాని యందేదియు ప్రమాణముకాజాలదు.

శ్లో. యది తేషు నిరాగ్రహాంతరాః స్మః
సుఘటం నోపల భామహే హి కించిత్।
న తథాపి పరం పరోపి యాతం
న పతామః ప్రణయేన సాంకరీయమ్ ॥ 56

తా. మనము పక్షపాతము, హఠములేని అన్ని భాష్యములను విచారముచేసినచో వానియందు సరిగా పొందునట్టి యొక

భాష్యమును చిక్కటలేదు. అయినను వంశక్రమము ననుసరించి చదువుచు వచ్చిన శంకరభాష్యమును ప్రీతితో చదువుచునే యున్నాము.

శ్లో. ఘటనో పనిషత్సు నాల్ప బుద్ధేః
సుఘటీత్య భ్యుపగమ్య చింతయామః ।
నవిముక్తి ముపైతికోఽపి ముక్త్వా
సమయోక్తా మిహయా మిమా ముపాస్తిమ్ ॥ 57

తా. ఉపనిషత్తుల యందు భగవదుపాసనయొక్క క్రమము చెప్పఁబడినది. అయితే అది అల్పమతులకు సులభముగా తెలియదు. ఈ యుపాసనవలన యెవడును మోక్షమును పొందఁజాలడు. అందువలన అల్పబుద్ధి గల మనము భారతము, పంచరాత్రము, బ్రహ్మసూత్రము మొదలైన సచ్ఛాస్త్ర గ్రంథములయందు చెప్పి యున్న యుపాసనను విచారము చేయుదుము.

శ్లో. వితతః సుఖ సచ్చిద ద్వయాత్మా
సముపాస్యో విహితోహి తత్వవిద్భిః ।
స చ నావయవీ నిరూప్యతే చే
ద్ద్యుతిమాత్రం చ న హీత్యదో రహస్యమ్ ॥ 58

తా. భగవంతుని స్వరూపమును బాగుగా నెఱిగిన జ్ఞానులు భగవంతుని అన్నిచోట్లయందును వ్యాపించినవాడుగను, సుఖము మఱియు నిర్దోషజ్ఞాన స్వరూపుడుగను, తనకు సమానులు అధికులు లేనివారిగను తెలిసి యుపాసన చేయవలెనని వేదాదుల మూలమున నియమము చేసియున్నారు. ఇందువలన నతడు జ్ఞానానందాది రూపమైన చేతులు కాళ్ళు మొదలైన అవయములు గల వాడనుట స్పష్టమగును. అతడు శంకరభాష్యము నందు చెప్పినట్లు అవయవములు లేనివాడని చెప్పినచో మాయావాదులు చెప్పు బ్రహ్మ

యొక్క తేజస్వరూపత్వము సిద్ధింపలేక పోగలదు. ఇది శంకర భాష్యపు నిశ్చితార్థముగుగాక.

శ్లో. యదిచే ద్యగుపాస్య తేఽస్య రూపం
తిమిరత్వేన విభాతి పారశేష్యాత్ ।
ఫలమ ప్యథముక్తి రీదృశీ స్యా
దితి నో నైవ థినో త్యుపాస్తి రేషా ॥ 59

తా. ఈ బ్రహ్మను పూర్వము ఫలితమైనట్లు తేజోరూపుడు కాడని యుపాసన చేసినచో యింక చెప్పుటకు నిలిచి యున్నది యతడు తమోరూపుడనియే కాగలదు. అందుచేత బ్రహ్మకు జ్ఞానానందాత్మకత్వము సిద్ధింపకపోవును. అనంతరము ఉపాసన చేసిన భక్తునకు తమోరూపమోక్ష ఫలమే లభించును. ఇందుకొఱకు ఏ భక్తుడును ఉపాసన చేయడు. అందువలన ఈ యుపాసనాక్రమము మనకు సంతోషమును కలిగింపజాలదు.

శ్లో. అథవేదపురాణ భారతాని (ది)
స్వయమాలోచ్య యథావబోధమత్ర ।
గుణవంత ముపాస్మహే ముకుందం
స్మృతి ధర్మాన్ భృశమాచరంత ఏవ ॥ 60

తా. కనుక శంకర భాష్యమునందు చెప్పియున్న ఉపాసన క్రమము మనకు సరియని తోచకుండుటచే దానిని త్యజించుటయు, తరువాత మన్వాదిస్మృతులయందు చెప్పియున్న వర్ణాశ్రమ ధర్మములను బాగుగా ఆచరింతము. మఱియు వేద, పురాణ, మహాభారతాది గ్రంథములను స్వంతముగా విమర్శించి మనకు తోచినవిధముగా శ్రీమన్నారాయణుని గుణపూర్ణునిగా భజింతము.

శ్లో. అవధార్య యదేతికార్య మార్యః
సవివేకా దుపచక్రమే విధాతుమ్ ।

పరిపూర్ణ మతే ర్జగత్సు కీ_ర్తిం
పరిపూర్ణా మశృణో_త్తదా విశుద్ధామ్ ॥ 61

తా. త్రివిక్రమ పండితాచార్యులు ఇట్లు ఆలోచించి కార్యక్రమ మును చేయనారంభించిరి. అపుడు వారు ప్రపంచము దు వ్యాపించి యున్న శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యుల ధవళకీ_ర్తిని వినిరి.

శ్లో. విహీన స్తి హీనో జనోఽతి వాగ్మీ
సమయం కోఽపి పరంపరోప యాతమ్ ।
క్షిపతం త్వముదాత యు_క్తిరో
నపరే తత్ర సమర్థతాం వ్రజేయుః ॥ 62

తా. మాయావాదులు త్రివిక్రమ పండితాచార్యులను చూచి "ప్రపంచము నందొక విద్వాంసుడు పుట్టి యున్నాడు. అతడు మిక్కిలి మాటల చమత్కారి. అనాదికాలమునుండి వచ్చిన మన మాయావాది మతమును ఖండించుచున్నాడు. మీరు ఉత్తమమైన యుక్తుల యందు నిపుణులు, అందువలన అతనిని ఖండింపుడు వేరే యెవరును అట్లు అతనిని ఖండించుట యందు సమర్థులు కాజాలరు" అని వేడుకొనిరి. త్రివిక్రమపండితాచార్యులు ఆ మాటను విని సంశ యము నొందిరి.

శ్లో. తవ వేదనదీర్విగాహ్య భూయః
సమయాం భోధిషు కుర్వతో విహారమ్ ।
నవకావ్య రసప్రియస్య వాది
ద్విరదేంద్ర ప్రతివారణో న జజ్ఞే॥ 63

తా. త్రివిక్రమ పండితాచార్యులారా! ఉత్తమమైన మదపు టేనుగు కొలకులందు నీది సముద్రమునందు విహరించి ప్రకాశించు చుండ దానిని జయించుటకు సమర్థమైన శత్రుగజము లుండవు. అదే విధముగా మీరు వేదములన్నిటిని పరిశీలనచేసి యున్నారు. అనేక

సిద్ధాంతములను మథనము చేసి తెలిసికొని యున్నారు. కొన్ని గ్రం థ కావ్యముల యందు పరిశ్రమ పొందియున్నారు. అందువలన మిమ్ము ఓడించు ప్రతివాది ప్రపంచమునందు పుట్టియుండలేదు.

శ్లో. ఉపయాహి యశః శశాంక గౌరం
నిజయా ధస్య ధియాః నిరాకురుత్వం ।
అధునా విధినోప పాదితం తం
ప్రతిపాది ప్రతివారణం నివార్య ॥ 64

తా. త్రివిక్రమ పండితాచార్యులారా! ఇపుడు దైవము ఒక ప్రతివాదియను శత్రుగజమును సృష్టించియున్నది. మీరు దానిని ఓడించి ధవళ కీ_ర్తిని గడింపుడు. మనవారికి ఏర్పడియున్న కొరతను నివారింపుడు.

శ్లో. ఇతి మాయి జనేన తత్ర తత్ర
స్వజనత్వేన స తాపదర్థ్య మానః ।
అనుకూలవచా మహిష్ఠమానో
మనసా సంశయమాప సంశయచ్ఛిత్ ॥ 65

తా. త్రివిక్రమ పండితాచార్యులు సమాధానకర నైపుణ్యములు గలవారు. అనేక విధముల ప్రమాణముల నెఱిగినవారు. (మిక్కిలి అభిమానముగల వారు) అందరి సంశయములను నివారించువారు. అందువలన వారిని మాయావాదులు అందందు తమ వార్తన కార ణమున ఈ రీతి ప్రార్థనము చేయుచుండిరి.

శ్లో. శిత మధ్వవచః సృణిప్రయో క్త్రాన్
పురుషా నేష విషాదయన్ కపి థః ।
వివిధో_త్తర ధూలిపాతనే న
ప్రతి ఫేనాధిక మంధయాంచకార ॥ 66

తా. ఏనుగును వశము చేసికొనుటకు మావటివాడు దాని నెత్తిన అంకుశముతో పొడుచును. అపుడది కోపముతో మావటి

వానిపై ధూళిని చల్లి వాని కన్నులు కనపడనట్లు చేయును. ఆ విధముగా వినుగువలె నున్న ఈ త్రివిక్రమ పండితాచార్యులు మధ్వాచార్యుల అంకుశమువలెనున్న మాటలను ప్రమాణముగా చేసికొని వాదము చేయుచున్న వారి శిష్యులను ప్రత్యుత్తర మొసగ అసమర్థులుగా కోపముతో మనసుకు వచ్చినట్లు ఉత్తరముల నొసగి మాటలాడకుండునట్లు చేసిరి.

శ్లో. క్షణదాసు విచక్షణః సవీక్ష్య
ప్రచుర ప్రజ్ఞ మనోజ్ఞ శాస్త్రసారమ్।
అపరైరవిదితః ప్రసాద గర్భం
విభిదే విస్మయ మాంతరం మహాంతం ॥ 67

తా. అయితే వివేకశీలురైన ఆ త్రివిక్రమ పండితాచార్యులు తన తమ్ముడైన శంకరాచార్యులు. మధ్వాచార్యుల శిష్యులుగా వారివద్ద తెచ్చి యింటియందుంచి యున్న మధ్వాచార్యుల గ్రంథములను రాత్రులయందు తీసికొనివచ్చి యెవరికి తెలియనట్లు రహస్యముగా విమర్శన చేసిరి. దానియందు అసందర్భము లేక స్పష్టముగా తెలియుచున్న అభిప్రాయముల నెఱిగి మిక్కిలి యాశ్చర్యము నొందిరి.

శ్లో. విదితవాన్ వ్యవహృత్య సుదర్శనం
బహులబోధ మవేక్ష్య స నిశ్చయాత్।
అపి న తస్య మతం సహసాదదే
నను విమృశ్య కృతికురుతే ఽఖిలమ్ ॥ 68

తా. అనంతరమా త్రివిక్రమపండితాచార్యులు శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులను చూచిరి. వారితో భిన్నాభిప్రాయముగల ప్రమేయములను విచారముచేసి మెచ్చుకొనిరి. వారి ద్వైతశాస్త్రము అత్యుత్తమమైనదని నిశ్చయముగా తెలిసికొనిరి. అయితే బుద్ధిమంతులు విమర్శనచేసి కార్యము చేయువారగుటచే ఆ త్రివిక్రమపండితాచార్యులు అద్వైతశాస్త్రమును వెంటనే ఒప్పుకొన లేదు.

శ్లో. తం విష్ణుమంగళగతం బహుళ ప్రబోధం
ప్రాప్యాభ్యవందత తదాయుగ విక్రమార్యః।
ఆనంద దం స చతురానన హాసలక్ష్యై
తత్త్వం ప్రవేత్తు మమరేంద్ర ఇవాబ్జయోనిమ్ ॥ 69

తా. తరువాత ఒకానొక దినము ఆ త్రివిక్రమపండితాచార్యులు విష్ణుమంగళ దేవస్థానమునందున్న ముఖసౌందర్యముచే చూచువారికి సంతోషమును కలిగించు ఆ మధ్వాచార్యుల వద్దకు పోయి నమస్కారముచేసిరి. అది దేవేంద్రుడు పరబ్రహ్మ తత్వము నెఱుగుటకు చతుర్ముఖ బ్రహ్మను సమీపించుచనుటకు పోల్చదగును.

గద్య

ఇతిశ్రీ మత్కవికుల తిలక త్రివిక్రమ పండితాచార్య సుత
నారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమ
ధ్వవిజయే మహాకావ్యే ఆనందాంకే మధ్వ
త్రివిక్రమ పండితాచార్య సమాగమో
నామ త్రయోదశ స్సర్గః

వానిపై ధూళిని చల్లి వాని కన్నులు కనపడనట్లు చేయును. ఆ విధముగా ఏనుగువలె నున్న ఈ త్రివిక్రమ పండితాచార్యులు మధ్వాచార్యుల అంకుశమువలెనున్న మాటలను ప్రమాణముగా చేసికొని వాదము చేయుచున్న వారి శిష్యులను ప్రత్యుత్తర మొసగ అసమర్థులుగా కోపముతో మనసుకు వచ్చినట్లు ఉత్తరముల నొసగి మాటలాడకుండునట్లు చేసిరి.

శ్లో. క్షణదాసు విచక్షణః సవీక్ష్య
ప్రచుర ప్రజ్ఞ మనోజ్ఞ శాస్త్రసారమ్।
అపరా విదితః ప్రసాద గర్భం
వివిదే విస్మయ మాంతరం మహాంతం॥ 67

తా. అయితే వివేకశీలురైన ఆ త్రివిక్రమ పండితాచార్యులు తన తమ్ముడైన శంకరాచార్యులు. మధ్వాచార్యుల శిష్యులుగా వారివద్ద తెచ్చి యింటియందుంచి యున్న మధ్వాచార్యుల గ్రంథములను రాత్రులయందు తీసికొనివచ్చి యెవరికి తెలియనట్లు రహస్యముగా విమర్శన చేసిరి. దానియందు అసందర్భములేక స్పష్టముగా తెలియుచున్న అభిప్రాయముల నెఱిగి మిక్కిలి యాశ్చర్యము నొందిరి.

శ్లో. విదితవాన్ వ్యవహృత్య సుదర్శనం
బహులబోధ మవేక్ష్య స నిశ్చయాత్।
అపి న తస్య మతం సహసాదదే
నను విమృశ్య కృతికురుతే ఒఖిలమ్॥ 68

తా. అనంతరమా త్రివిక్రమపండితాచార్యులు శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులను చూచిరి. వారితో భిన్నాభిప్రాయముగల ప్రమేయములను విచారముచేసి మెచ్చుకొనిరి. వారి ద్వైతశాస్త్రము అత్యుత్తమమైనదని నిశ్చయముగా తెలిసికొనిరి. అయితే బుద్ధిమంతులు విమర్శనచేసి కార్యము చేయువారగుటచే ఆ త్రివిక్రమపండితాచార్యులు ఆద్వైతశాస్త్రమును వెంటనే ఒప్పుకొన లేదు.

శ్లో. తం విష్ణుమంగళగతం బహుళ ప్రబోధం
ప్రాప్యో ఫ్యుపండిత వరాయుగ విక్రమార్యః।
ఆనంద దం స చతురానన సోదరాఖ్య
తత్త్వం ప్రవేత్తు మమరేంద్ర ఇవాబ్జయోనిమ్॥ 69

తా. తరువాత [illegible] దినము ఆ త్రివిక్రమపండితాచార్యులు విష్ణుమంగళ దేవస్థానమునందున్న [illegible] ఆ మధ్వాచార్యుల వద్దకు పోయి [illegible] చేసిరి. [illegible]

గద్య

ఇతి శ్రీ మత్కవికుల తిలక త్రివిక్రమ పండితాచార్య సుత
నారాయణ పండితాచార్య విరచితే శ్రీమత్సుమ
ధ్వవిజయే మహాకావ్యే ఆనందాంకే మధ్వ
త్రివిక్రమ పండితాచార్య సమాగమో
నామ త్రయోదశ స్సర్గః

శ్రీ సుమధ్వ విజయము

చతుర్దశ స్సర్గము

శ్లో. పరివృఢ ఘనసంఘే రాజసింహోర్జ శక్త్యా
త్యజతి మలినభావంనీరసత్వాన్ని కామమ్।
స్ఫుట ముదయతి తేజస్యుజ్వలే మధ్వభానౌ
సుజన జలజ కాంత్యై విశ్వమాసీ న్మనోజ్ఞమ్॥ 1

తా. కార్తీకమాసమునందు మేఘములు నీళ్ళు లేకుండుటచే మిక్కిలి తెల్లగా నుండును. కాంతిచే ఉజ్వలమైన సూర్యుడు బాగుగా నుదయించి కమలములను వికసింపజేయును. అపుడు ప్రపంచము రమ్యముగా నుండును. అట్లే ఆకటీ గ్రామములోనివారు మధ్వాచార్యులకు జయసింహరాజు అధీనమగుటనుచూచిరి. తేజోబలము లేనందు వలన మధ్వాచార్యులయందు ద్వేషమును త్యజించిరి. ఇట్లతి తేజశ్శాలురైన సూర్యునివలె మధ్వాచార్యులు అభ్యుదయమును పొంది సజ్జనులను సంతోషపెట్టిరి. అపుడు సర్వము మనోహరమైనది.

శ్లో. కృతమపకృత మార్యైః క్షమ్యతాంషాం తి భూపైః
ఇతిమృదు వదతాం సం ప్రార్థనాభిః ప్రభూణామ్।
అపహృత మపరేషాం మంత్రతో గ్రథజాతం
దశహృదయ నియోగా దగ్రహీ చ్ఛంకరార్యః॥ 2

తా. పూర్వము లికుచ వంశపు శంకరులను విద్వాంసుల వద్దనుండిన శ్రీ మధ్వాచార్యుల పుస్తకములను పద్మతీర్థుడను మాయావాద విద్వాంసుడు దొంగలించెను. తరువాత శ్రీ మధ్వాచార్యుల భయముచే తాను దొంగలించిన పుస్తకములను తనవాసస్థలమునందే పెట్టి పున్నమరాత్రి వెళ్ళిపోయెను. దీని నెఱిగి ఆ గ్రామపు జనులు ఆ పుస్తకములను మధ్వాచార్యులకు ఒప్పగించిరి.

అయితే ఆచార్యులు పద్మతీర్థుడు చేసియున్న అన్యాయమును జయసింహరాజునకు తెలిపి ఆ పుస్తకములను తాము తీసికొనక ఆ గ్రామపు ఒక పెద్దమనుష్యునివద్ద నుంచిరి. ఇపుడు గ్రామ ముఖ్యస్థులు, జయసింహరాజు శంకరపండితులకు ఒప్పగించి పద్మతీర్థుడు ఇతరజనుల ప్రేరణచే ఈ పుస్తకములను దొంగిలించి యుండెను. తాము శాంతులు. అందువలన వానిని క్షమించి యీ పుస్తకములను స్వీకరింపుడని వేడుకొనిరి. శంకరపండితులు వారి ప్రార్థనచేతను, శ్రీ మధ్వాచార్యుల ఆజ్ఞచేతను ఆ పుస్తకములను మరల తీసికొనెను.

శ్లో. పరివృత మవనమ్రైర్గ్రామణీగ్రామ్య పూర్వై
రవనత మురుచేతః పాదపార్శ్వే నృసింహమ్।
సహజ విజయతో ఒయుగ్వి క్రమార్యః ప్రసన్నః
కవికుల తిలకో సావాశిషా ఒతోష యత్తమ్॥ 3

తా. కవిశ్రేష్ఠులైన ఈ త్రివిక్రమపండితాచార్యులు తమ శంకరపండితులకైన గెలుపుచే సంతోషించిరి. వారు గ్రామపెద్దలచే బ్రాహ్మణులచే కూడి శ్రీ మధ్వాచార్యుల పాదములవద్ద విధేయతతో కూర్చుండియున్న జయసింహరాజునకు "స్వఃసుందరీ భుజలతా పరిరంభణీధూః పౌరందరీ భవతి యుంభజతాం భుజిష్యా। ఆనందతీర్థ భగవత్పద పద్మరేణుః, స్వానందదో భవతు తే జయసింహభూపః" అనుపద్యముతో ఆశీర్వాదముచేసిరి.

శ్లో. ఉపచరతి నితాంతం హంత పౌరందరీ ధూ
ర్ద్యుసదసి భజతోయం దుర్లభాదగ్ర భాగ్యైః।
దిశతు స పరమాగ్ర్యానంద (దాగ్ర్య) తీర్థాంఘ్రిరేణు
ర్ధరణీధర సుఖంతే సంతతం స్వాంతరేతి॥ 4

తా. జయసింహరాజా! మీరు నిర్మల మనస్సుగలవారు శ్రీ మధ్వాచార్యులను నమస్కరించి సేవించు జనులను వారి పాదముల

ధూళి అల్పపుణ్యాత్ములకు దొరకని ఇంద్రపదవి నొసగగలదు. ఇంద్రుని సభయందు సన్మానమును పొందింపజేయును. ఆ పాదముల ధూళి నీకు ఎల్లప్పుడును సౌఖ్యము నొసగుగాక యని త్రివిక్రములు ఆశీర్వాదము చేసిరి.

శ్లో. అనతి పరిచిత స్యాప్యస్య సోఽయం కవీంద్రో
గుణరస మతిగూఢం జ్ఞాతవానిప్య చిత్రమ్।
మధు మధుకరరాజో నిష్పతన్ పౌష్పమాప్తుం
నను పరిచయ హీనః కాననేఽపి ప్రభుఃస్యాత్॥ 5

తా. అడవియందు ఎగురుచున్న క్రొత్త తుమ్మెద అడవి యందలి పుష్పముల పరిచయము లేకున్నను అచ్చటి పూల మకరందమును గ్రోలుటకు సమర్థమగును. అట్లే కవి వరేణ్యులైన త్రివిక్రములకు ఆ మధ్వాచార్యులు క్రొత్తవారై పరిచయములేనివారైనను వారి గూఢమైన ఇంద్ర పదవి నొసగు శక్తిని వారు తెలిసికొనిరనుటలో వింత లేదు.

శ్లో. అఖిలఖల కులానాం వర్ధయన్ ద్వేషదూషం
విదధదపి నరాణాం కౌతుకం మధ్యమానామ్।
స్వగతి సముచితానాం భూతిదాయీం శుభానాం
బహుళ హృదిహ నిన్యే శర్వరీః కాశ్చిదేవమ్॥ 6

తా. శ్రీ మధ్వాచార్యులు ఆ విష్ణుమంగళ దేవాలయమందు కొన్ని రోజుల కాలము నివసించియుండిరి. అపుడు వారు తమ సత్ప్రవర్తనలచే తమ్ము ద్వేషించు దుష్టులకు ద్వేషమును హెచ్చించుచుండిరి. భక్తి ద్వేషము లేని మధ్యస్థ జనులకు ఆశ్చర్యమును కల్గించుచుండిరి. వారికి శ్రేణిని జేయు ముక్తియోగ్యులైన సజ్జనులకు జ్ఞానభక్తి వైరాగ్యములను గల్గించుచుండిరి.

శ్లో. ఉదయతి వినతాయాః నందనే శ్లాఘ్యకాలే
సకృత సకలకృత్యః కృత్యవేదీ ప్రవేకః।

అరుణ యువనికాంత ర్బ్రహ్మనారాయణాఖ్యం
గురుగుణ మభివర్త్యో యోగ్య యోగాసనస్థః॥ 7

తా. కర్తవ్యము తెలిసిన వారియందు శ్రేష్ఠులైన ఆ మధ్వాచార్యులు అరుణోదయ కాలము నందు లేచిరి. ఆహ్నికమునకు యోగ్యమైన సమయమునందు స్నానముచేసి ఆహ్నికాదులను నెరవేర్చిరి. కాని వస్త్రపు పరదాలో ఎవరికి కనబడకుండునట్లు ధ్యాన యోగ్యమైన ఆసనమునందు కూర్చుండి సకల సద్గుణపూర్ణుడైన శ్రీమన్నారాయణుని ధ్యానముచేసిరి.

శ్లో. అతిధవళిత దంతికాష్ఠైః ప్రశస్తై
రపి యుగపద నేకే సన్నురత్ర వ్రతీంద్రాః
గురు విరతి హితేష్వా చార భేదేషు నిష్ఠాం
స్ఫుట మవగమయంతః సొష్ఠవాత్కర్మకాణాం చ॥ 8

తా. అపుడు వారితో నున్న చాలమంది యతివర్యులు లేచి పండ్రెండు అంగుళముల పొడవు మరికెనవ్రేలి యంతలావుగల పట్టతో కూడిన కట్టెలతో పళ్ళు దుద్దుకొని తెల్లగా చేసికొనిరి. ప్రాణాయామాది కార్యములను బాగుగా చేయుటచే తమ తమ గురువులు నేర్పించియున్న ఆచార విశేషములందు మిక్కిలి ఆసక్తిగలవారనుట జనులకు తెలుపుచు ఒకేసారి అందరు స్నానము చేసిరి.

శ్లో. చరమ సమయసుప్తాః పూర్వముత్థాయ శిష్యాః
గురుజన పరిచర్యాం చక్రిరే దుష్కరాంచ।
స బహుమతి తదాద్యప్యార్ధ రాత్రాత్ప్రసన్నాః
సుగతి రపరథైషాం స్యాత్కథాం కారమిష్టా॥ 9

తా. శ్రీ మధ్వాచార్యుల శిష్యులు వారు పడుకొనిన తరువాత పడుకొనిరి. అనంతరము గురువులు లేచుటకు ముందే లేచి మిగిలిన అర్ధరాత్రి కాలము సంతోషాదరములతో గురువులకు కష్టతర

మైన సేవను చేయుచుండిరి. వారు ఇట్లు చేయకున్నచో వారికి ఇష్టమైన సద్గతి యెట్లు దొరకగలదు.

శ్లో. శ్రవణమనన హేతోః ప్రాక్ చిరాయాస్త నిద్రః
సపది వివశయం త్యా నిద్రయాగ్రస్త చేతాః।
స్వమపి న యంతీంద్రా గంగవస్త్రాది పూజ్యే
ఝటితి విగత నిద్రః కోఽపిశిష్యో న్వశేత॥ 10

తా. గురువుల వస్త్రములు మొదలైనవానిని తీసికొని వెళ్లి యిచ్చునొక శిష్యుడు వెనుకటి రాత్రి గురువులచే వినిన గ్రంథమును చింతనచేయుట కొఱకు చాల ప్రొద్దు నిద్రలేక కూర్చుండి యుండెను. అందువలన అరుణోదయ కాలమునందు మిక్కిలి నిద్రవచ్చుటచే వెంటనే లేచుటకు వీలుకాలేదు. అందువలన గురువులు స్నానకాలము మీరుటచే తామే స్నానాంగ వస్త్రములను తీసికొని పోవుచుండిరి. దానిని వెంటనే నిద్ర నుండి లేచి మేల్కొని శిష్యుడు చూచి తాను కర్తవ్యభ్రష్టుడైతినని పశ్చాత్తాపము నొందెను.

శ్లో. విహిత మహితం ప్రాగేవ కస్మాద్వి నిద్రై
రితి గురుపరివాదా శంకయా నమ్రగాత్రాః।
చిర మనవరతరం తః శ్రావకా ముక్తామార్గా।
గురుషు జలసకాశ ప్తేషు తూష్ణిమతిష్ఠన్॥ 11

తా. శిష్యులారా! మీరు నాకంటె ముందే లేచి మేము నియమించినపనిని ఎందుకు చేయలేదు! అని గురువులాక్షేపింతురేమో యని యూహతో శిష్యులు భయముచే వినీతులై నిల్చియుండిరి. వారు నీళ్ళ దగ్గరనుండినను నీళ్లలో దిగకనే గురువులకు దారినిచ్చి యూరకుండిరి. శిష్యులకు గురువులందు అంతభక్తి యుండెను.

శ్లో. విపుల హృదయపార్శ్వే దీపదీప్తి ప్రదీప్తే
దరవర పరిపూర్ణై ర్వారిభిరర్ఘ్యాది దత్వా।

యతిరతి యతచేతాశ్చ క్రిణో ర్చాని కాయత్
కుసుమ సమితి మగ్ర్యా మాదరాదుజ్జహార॥ 12

తా. శ్రీ మధ్వాచార్యులు ఆహ్నికము చేయునపుడు వారి దగ్గరగా దీపమును పెట్టిరి. అపుడొక మిక్కిలి యింద్రియ నిగ్రహము గల యతివర్యులు శ్రీనారాయణుని సాలగ్రామ ప్రతిమ మొదలైన వానికి శంఖమందు నీటిని పోసి అర్ఘ్యము, పాద్యము మొదలైన వాని నొసగిరి. ఆ ప్రతిమ మొదలైనవానికి వెనుకటి దినము అలంకారముచేసిన ఉత్తమమైన పుష్పములను భక్తితో తీసి నిర్మాల్యమైనచోట విసర్జనము చేసిరి.

శ్లో. అమృతమపి నిరీక్ష్య స్రావి నిర్మాల్య సూనే
ఘృత మిదమితి సద్యో భ్రాంతిమంతోఽపి శిష్యాః।
శ్రదధు రధిక వాక్యై ర్విభ్రమా స్తచ్ఛపార్శ్వా
దనుదిన మమృతాన్నై స్తస్య సేవ్యస్య శక్త్యా॥ 13

తా. దేవపూజ్యులైన శ్రీ మధ్వాచార్యులు పూజించిన ఆ నిర్మాల్య పుష్పములందు వారి మహిమచే అమృతము స్రవించుచుండెను. శిష్యులు దానిని చూచి నెయ్యియని భ్రాంతిపడిరి. తరువాత అచటనున్న పెద్దవారు ఇది నెయ్యికాదు అమృతమని ఆ శిష్యులకు చెప్పిరి. అపుడు శిష్యులు అది అమృతమని నమ్మిరి.

శ్లో. అగమదుచిత మంత్రై స్తూదయానాం త్రయాణాం
కృతిభి రనుమతాత్మా తత్ర పంచాంగ విద్భిః।
ఉదయ మహిమరోచి శ్చక్రవర్తీ త్రిశక్తి
ర్దధతి బృహదంతః షడ్గుణం స్వాత్మతేజః॥ 14

తా. ఒక దేశపు చక్రవర్తి స్నేహితుల అభ్యుదయము మొదలైన వ్యవహారములందు నిపుణులైన కార్యమును ఆరంభించు యుక్తి, మనుష్యులు, ద్రవ్యము వీని సమృద్ధి, అవసర ప్రక్రియ, దేశ

కాలములను తెలిసికొనుట, కార్యసిద్ధి వీనిని తెలిపిన మంత్రులను పొందియుండును. వారి ప్రయత్నమువలన స్నేహితులు, భూమి, బొక్కసము వీని పాలనకనుగుణుడై యుండును. ప్రభు, మంత్ర, ఉత్సాహశక్తులచే కూడియుండును. తన దేశము సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సంశయమను ఆరు గుణములుగల మిక్కిలి అధికమైన సామర్థ్యమును పొంది పరిపాలనమును పొందును. అట్లే సూర్యుడు జపమునకు యోగ్యమైన గాయత్ర్యాది మంత్రములను, హృదయము, శిరస్సు, శిఖ, కవచము, అస్త్రమను పంచాంగములను తెలిసిన జ్ఞానులకు అరుణోదయము, ఉషోదయము, సూర్యోదయము అను మూడు ఉదయములకు ఇష్టమైన స్వరూపము గలవాడు. ప్రకాశము గావించునట్టి, వెలిగించు సంతోషింపజేయు సామర్థ్యము గలవాడు. తన బింబమునందు పూర్ణైశ్వర్యము, వీర్యము, కీర్తి, సంపత్తు, జ్ఞానము, వైరాగ్యములను ఆరు గుణములుగల శ్రీనారాయణుని తేజస్సును ధరించియుండు సూర్యుడు అపుడు ఉదయించును.

శ్లో. తిమిర నికర కుంభి వ్రాతమత్యంత తీవ్రం
స్థిరతరమఖిలానాం ప్రాణినాం రుద్ధమార్గమ్ ।
భువన భవన పూర్ణం భానుమానం జనాథం
హరిరివ నఖరైః ప్రాగ్రశ్మి జాలై ర్నిరాస ॥ 15

తా. యేనుగులసమూహము మిక్కిలి కఠినమై సకల ప్రాణుల మార్గమున కడ్డముగా నిలిచియుండును. భూప్రదేశమునంతయు నావరించుకొని నల్లనై యుండును. అట్టి యేనుగుల సమూహమును సింహము తన గోళ్లతో చీల్చి చంపునట్లు సూర్యుడుదయించి తన కిరణములచే ఏనుగులవలె మిక్కిలి దట్టముగానుండు సమస్త ప్రాణులకు దారి తోచకుండునట్లు లోకమునంతయు ఆవరించుకొని కాటుకవలె నల్లగా నుండిన చీకటిని దూరము చేసెను.

శ్లో. మధురవ తగరావాః శాంతనైశాంబు బాష్పాః
సపది విపులరాగాః సాభిసారా త్ర్యపన్నాః ।
అరుణ తరణి రత్య వ్యాంబరా దిక్పురంధ్రీః
స్మితసరసిజ వక్త్రాః స్వైః కరైరాలి లింగే ॥ 16

తా. ప్రియుడైన పతి తన చేతులతో ప్రేయసిని ఆలింగనము చేయును. ఆమె యింపుగా కూయు కోకిల ధ్వని గలదిగా నుండును. ప్రియుని సమాగమముచే అతని విరహ దుఃఖముచే గలుగు కన్నీరు లేనిదిగా నుండును. వెంటనే అతి స్నేహమును చూపించుచుండును. ప్రియుని ఆగమముచే శాంతమైన కోపము గలదిగా నుండును. నిర్మలమైన వస్త్రము ధరించి యుండును. అట్లే అప్పుడే ఉదయించి యెఱ్ఱగానున్న సూర్యుని కిరణములు దిక్కులయందు వ్యాపించును. ఆ దిక్కులు ఇంపైన పక్షుల కూతలచే నిండియుండెను. రాత్రియందు పడియున్న మంచుతుంపురులు ప్రాతఃకాలపు ఎఱుపును ప్రతిబింబించుచుండెను. స్వచ్ఛమైన ఆకాశము గలదిగా నుండెను. వికసించియున్న తామరపూవులు విరాజిల్లుచుండెను.

శ్లో. ప్రణతి రభస ధూళీ బద్ధశోభా విశేషా
దధురుపకృతి మత్తాం సాధుకాలాంత రాప్తాః ।
సమయ ముపనతం సంవేదయంతో వయస్యా
ఇవ దశశత కేతోః కేతవః శ్రావకాణామ్ ॥ 17

తా. సహపాఠకులు పాఠములను వినుటకంటె ముందు ఆచార్యులకు నమస్కారము చేయుచుండిరి. అందుచేత దుమ్ము పైకెగిరి వారి అవయవములందంటుకొనెను. వారు సజ్జనులు. శాస్త్రమును వినుసమయము వచ్చినదని ఒకరి కొకరు తెలుపుచుండిరి. ఇట్టి సహపాఠకులవలె వెలిగిన సూర్యకిరణములు శిష్యులు నమస్కారము చేయునపుడు ఎగిరిన దుమ్ము సంబంధముచే మిక్కిలి ప్రకాశించి యుండెను. గవాక్షములరంధ్రముల నుండి

లోపలికి సూర్యునికిరణములు వచ్చియుండెను. అందువలన శిష్యులకు శ్రవణకాలము సమీపించుటను సూచించుచుండెను. ఇట్లు సూర్యుని కిరణములు సహపాఠకులకును, సహపాఠకులు సూర్యునికిరణములకును ఉపకారము చేయుచుండిరి. అనగా అరుణోదయ కాలమునందు స్నానాదులను చేసి జపముచేయుచున్న యింటియందున్న శిష్యులు గవాక్షపురంధ్రముల నుండి లోపలికి వచ్చిన సూర్యకిరణములను చూచి యిది అధ్యయనకాలమని తెలిసి అధ్యయనమునకుద్యుక్తులైరి.

శ్లో. నిహిత ముచితముచ్చం యోగపీఠం ప్రవక్తుః
పరిషది పరితోఽమీ సత్వరాః సత్త్వభాజః ।
ద్రుతమ వసిత కృత్యైర్ధన్య సన్యాసివర్గైః (సంఘైః)
శ్రవణ పరమకృత్యా యోపతస్థుః సమేతాః ॥ 18

తా. ప్రవచనపు మండపమందు వ్యాఖ్యానము సేయుచున్న శ్రీమధ్వాచార్యులు కూర్చుండుటకు యోగ్యమైన యెత్తయిన ఒక యోగాసనమును పెట్టియుండిరి. దాని చుట్టును సాత్త్విక శ్రావకులు (వినువారు) ఆహ్నిక కార్యములను ముగించిన ఉత్తమ సన్యాసులతో వ్యాఖ్యానమును వినుటకొఱకు వెంటనే వచ్చి కూర్చుండిరి.

శ్లో. బభురమలగుణానాం శోభనా చ్ఛాదనానాం
మురరిపు నిలయానాం హంత వైదాంతికీనామ్ ।
సపదిను వివృతానామం తరర్థాధియాం వా
వివిధ కవలికానాం సంచయాః పత్రికాణామ్ ॥ 19

తా. సజ్జనుల మతులు జ్ఞానభక్తి వైరాగ్యాదులు గలవి. అయోగ్యులకు పరమాత్మని స్వరూపము తెలుపక గోప్యముగా నుంచదగినది. పరమాత్ముని ధ్యానించునవి, వేదాంత విచారమునే చేయుచు ప్రకాశించునవియగు ప్రవచనముచేయ అప్పుడే తెఱచిన పుస్తకముల పత్రములు నిర్మలమైన దారములచే గట్టబడి బట్టలచే చుట్టబడియుండెను. విష్ణుకథాగ్రంథపు వేదాంతవిషయములతో శాస్త్రమునకును సంబంధించియుండెను. విధవిధములైన పత్రములచే కూడిన ఆ పుస్తకములు సజ్జనులు బుద్ధులందు ప్రకాశించు విషయములవలె విరాజిల్లినవి.

శ్లో. అనతి విరలభావా అప్య నన్యోన్య సంగా
ఋజు తరతతనానా పంక్తిసామ్యాప్త శోభాః ।
ద్విరద తురగదేశ్యా దూరతో వర్జితాంతాః
కుశల లిఖితరూపా రేజిరే తేషు వర్ణాః ॥ 20

తా. ఆ వేదాంత పుస్తకముల యందున్న అక్షరములు ఒత్తుగా వ్రాసియున్నను ఒకటి కొకటి తాకియుండక పంక్తులు చక్కగా ఒకటికొకటి పోలికగలదిగా విరాజిల్లు చుండెను. ఏనుగులు గుఱ్ఱములవలె సుందరముగా వరుసలు తీరియుండినవి. పత్రముల చుట్టును కొనలయందు స్థలమును వదలి వ్రాయబడియుండెను. నేర్పరులు వ్రాసియుండుటచే ఆ యక్షరములు రమ్యముగా నుండెను.

శ్లో. స పది (ఝటితి) దదృశురేకే వాచనీయాది భాగం
పరిచయ పటుతాభ్యాం తావదేకే చిరేణ ।
హరి గురునమనం ద్రాగ్యత్నతోఽమీ విధాయ
ప్రయయుర పరసామ్యం సిద్ధయే స్యాద్ధి యత్నః ॥ 21

తా. ఆచార్యులు ప్రవచనము చేయుచున్నపుడు వినుటకు కూర్చుండియున్న కొందరు గ్రంథపు పరిచయము మఱియు దక్షతచే వెంటనే చెప్పుచున్న గ్రంథపు ఆ భాగమును కనిపెట్టిరి. అయినను ఆలస్యముగా కనిపెట్టినవారు వెంటనే గురువులకు నమస్కరించి ప్రయత్నముచేసి మొదటివారివలెనే చుఱుకుగలవారైరి. యత్నము చేసినచో కార్యము సఫలమే యగును.

శ్లో. యత వచసి జనేఽస్మి న్నానతే సన్నిరస్యన్
సిచయ యవని కాంతాం సాంధ్య జీమూతరక్తామ్।
రవిరివ రవిపూజ్యాం ఘ్రిః సమజాంతరిక్షే
వ్యలస దతిశయాలుః సన్ సహస్ర ప్రకాశః ॥ 22

తా. శ్రోత్రజనులు సభామంటపమునందు ఆచార్యులకు నమస్కారముచేసి మౌనముగా కూర్చుండిరి. వెంటనే సూర్యునిచే పూజ్యులై మిక్కిలి ప్రకాశితులైన శ్రీ మధ్వాచార్యులు రహస్యముగా జపముచేయుటకు చుట్టును కట్టుకొని యున్న ఎఱ్ఱని పరదాను తీయుచు ప్రవచన మంటపమందు విరాజిల్లిరి. అది సంధ్యాకాలమునందు సూర్యుడు ఎఱ్ఱని మేఘములను దూరముగావించి ఆకాశమునందు ప్రకాశించుటవలె శోభిల్లెను.

శ్లో. త్రిభువన వరతేజో వ్యక్తవేదార్థశుక్ల
త్రితయ రసతయా యే వర్ణితా వర్ణవర్యాః।
పృథుమతిరథ తేషా మైక్యమాపాద్య సమ్యక్
ప్రవచన పరిశుద్ధ్యై స్మ ప్రణౌతి ప్రవీణః ॥ 23

తా. ప్రపంచమందు భూమి, ఆకాశము, స్వర్గము అను మూడు లోకములుగలవు. వీనియందు అగ్ని, వాయు, సూర్యులను మూడు ఉత్తమ తేజస్సులున్నవి. ఈ మూడు తేజస్సులచే ఋక్, యజుః, సామములను మూడు వేదములు అభివ్యక్తమై యున్నవి. వీని అర్థములే భూః, భువః, స్వః అను మూడు వ్యాహృతులు. ఈ మూడు వ్యాహృతుల సారమే అకార, ఉకార, మకారములు. దక్షులైన శ్రీ మధ్వాచార్యులు తమ ప్రవచనపు శుద్ధికొఱకు ఈ మూడు అక్షరముల చేరికచే ఏర్పడిన ప్రణవమను ఓంకారమును మొదట ఉచ్చరించిరి.

శ్లో. స్వరమ చరమకాలే మంద్రమేవా త్వజద్భిః
స్ఫుట ముపనిషదంతే వాచకై ర్వాచ్యమానే

ప్రవచన మతిచిత్రం ప్రాణభాజాం శ్రుతీనా
మమృత మమృత భావస్యైష హేతుంచకార ॥ 24

తా. శిష్యులు ఉపనిషద్భాష్యపు మూలమును మొదట నిదానముగా స్పష్టముగా ఉచ్చరించుచుండిరి. శ్రీమధ్వాచార్యులు వినువారికి మోక్షమునిచ్చు దాని వ్యాఖ్యానమును వినువారికి ఇంపుగా చేసిరి.

శ్లో. ధనమివ సధనాయే భ్యోఽర్కసూనుః ప్రసన్నః
శరశత మివపార్థః సంయుగార్థిభ్య ఉగ్రః।
అరతి విరహితః సోఽనారతంనా (నో) దిశన్నో
ప్రతివచన మదీనం చోదకేభ్యో ఽఖిలేభ్యః ॥ 25

తా. సూర్యుని కుమారుడు కర్ణుడు కోరువారికి సంతోషముతో ఎల్లప్పుడు ద్రవ్యమును ఇచ్చుచుండెను. అర్జునుడు యుద్ధమునకు నిలిచిన శత్రువులపై తీవ్రమైన వేలకొలది బాణములను వేయుచుండును. అదేవిధముగా మధ్వాచార్యులు ఆలస్యములేక ప్రశ్నలడుగు వారికందరికి ఎల్లప్పుడు చక్కగా సమాధానము లిచ్చుచుండిరి.

శ్లో. అథ దశశత శోచిష్యా ప్రయాతి ప్రతీచ్యాః
ప్రవచన మవసాయ్య స్నాతుమాయ త్తటాకమ్।
పృథుమతి రిహ తావచ్ఛ్రేష్ఠ సంసర్గ లోలైః
సమగమి సపదిస్వర్ణిమ్న గాద్యైశ్చ (స్స) తీర్థైః ॥ 26

తా. ఇట్లు శ్రీ మధ్వాచార్యులు ప్రవచనముచేయుచుండ మధ్యాహ్నము దాటినది. వెంటనే వారు వ్యాఖ్యానమును ముగించి చెఱువుకు స్నానముచేయ వెళ్ళిరి. అపుడు గంగాది తీర్థాభిమాన దేవతలు మధ్వాచార్యుల సంబంధముచే తాము పవిత్రులగుటకు ఆ సరోవరమునకు వచ్చిచేరిరి.

శ్లో. ఘనరస వివరోఽసావంతరత్యంత శుద్ధో
మునిగణ ఇవ భూయః స్నేహవాన్ ప్రాగ్దధానః ।
ప్రతికృతి మఖిలజ్ఞస్యాపరోక్షేణ తావత్
స్ఫుటమలభత రూపం మజ్జనే సజ్జనేష్టమ్ ॥ 27

తా. మిక్కిలి శుద్ధమైన మనస్సుగల భగవద్భక్తిగల మునుల ధ్యానయోగము పక్వమగుట కంటె ముందు మనస్సునందు పరమాత్ముని ప్రతిబింబమును చూతురు. ధ్యానయోగము పక్వమైన తరువాత పరమాత్ముని ప్రత్యక్షముగా చూతురు. అట్లే లోపల అత్యంత నిర్మలమైన సరోవరమందలి నీరు స్నానమున కంటె ముందుగనే మధ్వాచార్యుల ప్రతిబింబమును పొందెను. తరువాత వారు స్నానము చేయునపుడు వారి రూపమును ప్రత్యక్షముగనే పొందెను.

శ్లో. అపరిమిత మనీషస్యోల్ల సచ్ఛంఖ బాహో
రథ చరణశిలానాం తన్వతోఽత్రాభిషేకమ్ ।
ప్రతిత నవ ఉదారాస్తాస్వలం సన్నిధాతు
స్తనవ ఇవ విరేజుః పాంచజన్య ప్రియస్య ॥ 28

తా. శ్రీ మధ్వాచార్యులు ఈ సరోవరమందు స్నానము చేసి గట్టుపై కూర్చుండి తీర్థముకొఱకు సాలగ్రామ శిలలకు కుడిచేతి యందున్న శంఖముచే అభిషేకము చేసిరి. అపుడు వారి అనేక ప్రతిబింబములు ఆ శిలలయందు కనబడినవి. ఆ ప్రతిబింబములు ఆ సాలగ్రామ శిలలయందు ఎల్లప్పుడు సన్నిహితుడై యున్న శంఖమును పట్టియున్న శ్రీహరి శరీరమువలె నుండెను.

శ్లో. అభి దధతి మునీంద్రా ద్వదశాబ్దో పవాస
ప్రతిమ ఫలమలం యత్సేవనం భక్తియుక్తమ్ ।
అధిక మమరనద్యాద్యాప్ల వాద్ధన్యమాన్యా
దపిబదలవ బోధో విష్ణుపాదోదకం తత్ ॥ 29

తా. మునివర్యులు శ్రీ విష్ణుపాదోదకమును భక్తితో సేవించినయెడల సముద్రమును చేరనిన్న నదుల నీరు మూడు రాత్రులు ఉపవాసఫలమును, సముద్రమును చేరు నదులనీరు పదునైదు రోజుల ఫలమును, సముద్రపునీరు ఒక మాసపు ఫలమును, గోదావరీ నదినీరు ఆరు నెలల ఫలమును, మహాత్ములు గౌరవించు గంగానది నీరు ఒక సంవత్సర ఫలమును, విష్ణుపాదోదకము పండ్రెండు సంవత్సరముల ఉపవాసఫలమును, ఇచ్చునను ప్రమాణము గలదు. పండ్రెండు సంవత్సరముల ఉపవాసఫలము నిచ్చు విష్ణుపాదోదకమైన తీర్థమును శ్రీ మధ్వాచార్యులు ప్రాశనము చేసిరి. (పానము చేసిరి.)

శ్లో. తరణి భిరివ గౌరై రూర్ధ్వ పుండ్రై ర్ద్విషద్భిః
సదర పరమచక్రో దీర్ణతేజా హరీష్టః ।
మురరిపు విముఖానాం దుస్సహో దేహభాజాం
లయసమయ ఇవాన్యోమాన్యధీరా బభాసే ॥ 30

తా. ప్రళయకాలమందు పండ్రెండుమంది సూర్యులు ఒక్కసారిగా ఉదయింతురు. ఆ కాలము ఆకులచే కూడిన విష్ణుచక్రము అధికమైన కాంతిగలిగి విష్ణుద్వేషులను చంపుటచే వారికి సహించుటకు సాధ్యముకాదు. అట్లే శ్రీ మధ్వాచార్యులు స్నానమైన తరువాత సూర్యునివలె వెలుగు పండ్రెండు ఊర్ధ్వ పుండ్రములను ధరించిరి. శంఖచక్రముల చిహ్నములచే మిక్కిలి కాంతిగల వారైరి. సమస్త జనులకు గౌరవార్హమైన బుద్ధిగలవారు విష్ణుద్వేషులకు సహింపరాని ప్రళయకాలమువలె విరాజిల్లిరి.

శ్లో. సమధిక ధిషణస్య ప్రేక్షమాణో జనౌఘః
ప్రకృతి మధురమాస్య వ్యాజపూర్ణేందు బింబమ్ ।
అముచద పరసరేతి శ్రావకోక్తేః పురాస్మిన్
ప్రచలతి పదవీంతాం ప్రాంజలిస్తూర్ణమారాత్ ॥ 31

తా. శ్రీ మధ్వాచార్యులు స్నానము ముగించుకొని తిరిగి వచ్చుటకుద్యుక్తులైరి. అపుడు వారి స్వభావసుందరమైన చంద్రుని వలెనున్న ముఖమును జనులు ఇరుపార్శ్వములనుండి చూచు చుండిరి. వారి శిష్యులు దారిని వదలి దూరము వెళ్ళుడని చెప్పుట కంటె ముందే జనులు భక్తితో చేతులు జోడించుకొని ఆచార్యులకు దారిని వదలిపెట్టిరి.

శ్లో. గురుచరణ సరోజద్వంద్వ నిర్ణేజనాంభో
దధతి జననికాయే సర్వమూర్ధ్వీగతం చ।
అవనిరన భినందిన్యస్య దశ్చక్షమేఽసౌ
కథ మపి కథమేవసాత్తమాఖ్యా ఽన్యథాస్యాః ॥ 32

తా. శ్రీ మధ్వాచార్యులు స్నానము చేసికొని దేవాలయమునకు వెళ్ళునపుడు తామరపూవులవలె సుందరమైన తమ పాదములను కడుగుకొనిరి. అచట నిలిచియున్న జనులు వారిపాదోదకమును భక్తితో కొంచమైనను వదలక తలపై ప్రోక్షణము చేసికొనిరి. తనకు లేకుండ చేయుటచే భూదేవికి జనులయందు అసూయకలిగినను ఆమె కోపగించుకొనక సహించుకొని తన క్షమాయను పేరును నిలుపుకొనెను. అనగా జనులందరు శ్రీ మధ్వాచార్యులను మిక్కిలి భక్తితో కొల్చుచుండిరి.

శ్లో. అవిదిత రసభేదం శీతలం లఘ్వగంధం
విమల మమలపాణిః పాణిజైర ప్రవిష్టమ్।
వదనపవన భీత్యాపార్శ్వతో బిభ్రదగ్ర్యం
కమథ కరకపూర్ణం సంయమీహాని నాయ ॥ 33

తా. తరువాత ఒక జితేంద్రియుడైన సన్యాసి చేతులు కడుగుకొని కమండలమునందు నీటిని తెచ్చిరి. దానిమీద నోటిగాలి పడనుభయముచే ఆ కమండలమును పైకి ఎత్తిపట్టుకొని యుండిరి. ఆ నీరు రస వ్యత్యాసములేక చల్లగను, దుర్వాసనలేక, నిర్మలమై గోళ్ళ స్పర్శము లేనిదయునై యుండెను.

శ్లో. విహసిత బిసభంగ శ్రీప్రకర్షం సితిమ్నా
జలజ యమృత పూరైః పూరయా మాసరమ్యమ్।
సమయ గుణవిశేషా లోచకైర్లాలనీయః
స సురభి సుమనో భిః సస్ఫుటం గౌరపక్షః ॥ 34

తా. ముహూర్తముల నెఱిగిన జ్యోతిష్కులు శుభకార్యములకు శుక్లపక్షము ఉత్తమమైనదని దానిని గౌరవింతురు. ఆ శుక్లపక్షమునందు దేవతలు కామధేనువుతో తాము కృష్ణపక్షమునందు త్రాగిన చంద్రికళలను తామరకాడ తుంటకంటె మిక్కిలి తెల్లగా సుందరమైయున్న చంద్రునకు నింపుదురు. అట్లు నిర్మలమైన సిద్ధాంతమును ప్రచారముచేయు శ్రీ మధ్వాచార్యులను శాస్త్రవిశేషములను తెలిసిన దేవతలు గౌరవించిరి. ఆ మధ్వాచార్యులు తామరకాడకంటె తెల్లనై సుందరమైన శంఖమునందు, దేవునికి అభిషేకము చేయుటకు సువాసన పుష్పములతో కూడిన నీటిని నింపిరి.

శ్లో. విమల మలయజాంభో బిందుభిశ్చర్చితార్చ్చా
నవలలిత తులస్యా పుష్పరాజ్యార్చ్చ చ(ర్చయ)త్సః।
స్థలజ జలజవల్లీ వృక్షవీరుత్సమస్త
ప్రసవ విజయ లక్ష్మ్యై మూర్తయే వేందిరేశమ్ ॥ 35

తా. మధ్వాచార్యులు శ్రీహరికి సమర్పించిన గంధమును లేపనము చేసికొనిరి. దేహమును ధరించి వచ్చిన అభిమానదేవతవలె తులసిచేతను, జాజి, తామర, సంపెగ, పందిరిపై నల్లినపూదీగె, నేలపై నల్లుకొనిన పూదీగె వీని పుష్పముల ఉత్కృష్ట అభిమానదేవతయైన లక్ష్మియో యనునట్లున్న పుష్పములచే శ్రీహరి నర్చించిరి.

తా. శ్రీ మధ్వాచార్యులు స్నానము ముగించుకొని తిరిగి వచ్చుటకుద్యుక్తులైరి. అపుడు వారి స్వభావసుందరమైన చంద్రుని వలెనున్న ముఖమును జనులు ఇరుపార్శ్వములనుండి చూచుచుండిరి. వారి శిష్యులు దారిని వదలి దూరము వెళ్ళుడని చెప్పుటకంటె ముందే జనులు భక్తితో చేతులు జోడించుకొని ఆచార్యులకు దారిని వదలిపెట్టిరి.

శ్లో. గురుచరణ సరోజద్వంద్వ నిర్ణేజనాంభో
దధతి జననికాయే సర్వమూర్వీగతం చ।
అవనిరన భినందిన్యప్య దశ్చక్షమేఽసౌ
కథ మపి కథమేవసాత్షమాఖ్యా ఽన్యథాస్యాః ॥ 32

తా. శ్రీ మధ్వాచార్యులు స్నానము చేసికొని దేవాలయమునకు వెళ్ళునపుడు తామరపూవులవలె సుందరమైన తమ పాదములను కడుగుకొనిరి. అచట నిలిచియున్న జనులు వారిపాదోదకమును భక్తితో కొంచెమైనను వదలక తలపై ప్రోక్షణము చేసికొనిరి. తనకు లేకుండ చేయుటచే భూదేవికి జనులయందు అసూయకలిగినను ఆమె కోపగించుకొనక సహించుకొని తన క్షమాయను పేరును నిలుపుకొనెను. అనగా జనులందరు శ్రీ మధ్వాచార్యులను మిక్కిలి భక్తితో కొల్చుచుండిరి.

శ్లో. అవిదిత రసభేదం శీతలం లఘ్వగంధం
విమల మమలపాణిః పాణిజైర ప్రవిష్టమ్।
వదనపవన భీత్యాపార్శ్వతో బిభ్రదగ్ర్యం
కమథ కరకపూర్ణం సంయమీహాని నాయ ॥ 33

తా. తరువాత ఒక జితేంద్రియుడైన సన్యాసి చేతులు కడుగుకొని కమండలమునందు నీటిని తెచ్చిరి. దానిమీద నోటిగాలి పడునను భయముచే ఆ కమండలమును పైకి ఎత్తిపట్టుకొని యుండిరి. ఆ నీరు రస వ్యత్యాసము లేక చల్లగను, దుర్వాసన లేక, నిర్మలమై గోళ్ళ స్పర్శము లేనిదియునై యుండెను.

శ్లో. విహసిత బిసభంగ శ్రీప్రకర్షం సితిమ్నా
జలజ యమృత పూరైః పూరయా మాసరమ్యమ్।
సమయ గుణవిశేషా లోచకైర్లాలనీయః
స సురభి సుమనో భిః సస్ఫుటం గౌరపక్షః ॥ 34

తా. ముహూర్తముల నెఱిగిన జ్యోతిష్కులు శుభకార్యములకు శుక్లపక్షము ఉత్తమమైనదని దానిని గౌరవింతురు. ఆ శుక్లపక్షమునందు దేవతలు కామధేనువుతో తాము కృష్ణపక్షమునందు త్రాగిన చంద్రికళలను తామరకాడ తుంటకంటె మిక్కిలి తెల్లగా సుందరమైయున్న చంద్రునకు నింపుదురు. అట్లు నిర్మలమైన సిద్ధాంతమును ప్రచారము చేయు శ్రీ మధ్వాచార్యులను శాస్త్ర విశేషములను తెలిసిన దేవతలు గౌరవించిరి. ఆ మధ్వాచార్యులు తామరకాడకంటె తెల్లనై సుందరమైన శంఖమునందు, దేవునికి అభిషేకము చేయుటకు సువాసన పుష్పములతో కూడిన నీటిని నింపిరి.

శ్లో. విమల మలయజాంభో బిందుభిశ్చర్చితార్చో
నవలలిత తులస్యా పుష్పరాజ్యార్చి చ(ర్చయ)త్సః।
స్థలజ జలజవల్లీ వృక్షవీరుత్సమస్త
ప్రసవ విజయ లక్ష్మ్యై మూర్తయే వేందిరేశమ్ ॥ 35

తా. మధ్వాచార్యులు శ్రీహరికి సమర్పించిన గంధమును లేపనము చేసికొనిరి. దేహమును ధరించి వచ్చిన అభిమాన దేవత వలె తులసిచేతను, జాజి, తామర, సంపెగ, పందిరిపై నల్లినపూదీగ, నేలపై నల్లుకొనిన పూదీగె వీని పుష్పముల ఉత్కృష్ట అభిమాన దేవతయైన లక్ష్మియో యనునట్లున్న పుష్పములచే శ్రీహరి నర్చించిరి.

శ్లో. స దదదధికబోధః షోడశాత్రోపచారాన్
వ్యరహ యదగుణాన్ ద్వాత్రింశ దాగః పురోగాన్ ।
అగణితగుణ ముచ్చైస్తోషయన్ శార్ఙ్గపాణిం
షడపి పరమభక్త్యా నోపచారాన్విదేశ ॥ ౩౬

తా. మధ్వాచార్యులు శ్రీ కృష్ణుని పూజయందు పదునారు ఉపచారములను గావించి అతనిని మిక్కిలి సంతోషము నొందించిరి. తమ ముప్పదిరెండు అపరాధములను క్షమించవలెనని వేడుకొనిరి. మిక్కిలి భక్తితో ఆరు అనూపచారములను గావించిరి.

విశేష విషయము

షోడశోపచారములు:-అర్ఘ్యము-పాద్యము - ఆచమనీయము-మధుపర్కము - పునరాచమనీయము - స్నానము - వస్త్రము - భూషణము-యజ్ఞోపవీతము- ఆసనము - గంధము - పుష్పము - ధూపము - దీపము-నైవేద్యము-నమస్కారము:- ఇవి.

అనూపచారములు:- ముఖవాసము-తాంబూలము-అద్దము-ఛత్రము-చామరము-పాదుకలు, ఇవి.

ముప్పదిరెండు అపరాధములు:- భోజనానంతరపూజ, నీరు త్రాగిన తరువాతి పూజ, పళ్లు శుభ్రము చేసికొనక దేవుని దగ్గరకు పోవుట, మైథునాంతరముపూజ, పీనుగను ముట్టి సమీపించుట, పూజాకాల మధ్యమున మలవిసర్జనము, మూత్ర విసర్జనము, కన్నీరు కార్చుచు మాట్లాడుట, నల్లని వస్త్రమును కప్పుకొని దగ్గరకుపోవుట, రాజాన్న భోజనము, దూరముగా నిల్చి పూజ, ఆచమనము చేయని పూజ, కోపము, నిషిద్ధ పుష్పముల పూజ, ఎఱ్ఱని కౌపీనధారణము, నగ్నివస్త్రమును దాల్చిన పూజ, చీకటిలో స్పర్శ చేయుట, కాముకత, నల్లని వస్త్రచాలనము, కుక్కను తాకుట, పందిమాంస భోజనము, తుదికాలి ఆసనము, బురదతో సమీపించుట, చిరిగిన తాకి

దగ్గరకు వచ్చుట, పిండి తినుట, పందిమాంసము వర్జించుట, మద్యపానము, పుష్పముల వర్జింపక ధూపదానము, విష్ణు ప్రతిమను మోయువాడు పాదరక్షధారణము, వగారి ప్రోగించు వాడు కాని శూద్రుడు దేవుని దగ్గరకు వచ్చుట, అన్నము తిన్నను కాని పూజ, ఇవి.

శ్లో. తమరుణ మణివర్ణం దివ్య దేహాఖ్య గేహే
స్నపితమతి పృథుశ్రద్ధా నదీచిత్త హార్భిః ।
వను సయజతి నిత్యంహృత్సరోజా సనస్థం
నతు సకృతి పుష్పై రష్టభిర్భావ పుష్పైః ॥ ౩౭

తా. మధ్వాచార్యులు ఇట్లు ఒకదినము ఇట్లు పూజించుచునట లేదు. వారి దివ్యదేహమే ఇల్లు. హృదయ కమలమే ఆసనము. మిక్కిలి శ్రద్ధయనునదియే నది. మనస్సనునదే నీరు. భావమనునదే పుష్పము. వీంచే వారు నిత్యము పద్మరాగమణివలె ఎఱ్ఱగా నున్న పరమాత్మునకు అభిషేకము చేసి పూజింతురు.

విశేష విషయము

అహింస - ఇంద్రియనిగ్రహము - సర్వభూతదయ - క్షమ - జ్ఞానము - తపము - ధ్యానము - సత్యము - అనునవి అష్టభావ పుష్పములు.

శ్లో. కృతపరమ సపర్యః పాంద్రస చ్చందనాం భః
పరిమలిత భుజోరూ మండలాంసో మనీషీ ।
స్మితరుచిర ముఖేందుః స్నిగకౌశేయ వాసాః
సమునిసుర (ససురముని) నరాణాంచక్షుసా ముత్సవో
భూత్ ॥ ౩౮

తా. పరమ జ్ఞానులైన ఆ మధ్వాచార్యులు దేవునికి పూజను చేసి దేవునికి సమర్పించిన మంచిగంధమును భుజములు, వాసలు

రొమ్ములపై పూసుకొని సువాసన గలవారైరి. మృదువైన పట్టు వస్త్రమును గట్టి చిరునవ్వు చిందు మోముగల వారైరి. అపుడు వారిని చూచిన మునులు, దేవతలు, మనుష్యులు ఆనందము నొందిరి.

శ్లో. పరమథపరమాన్నం ప్రాప్తమే వాప్రయాసం
ప్రభురిహ బుధజేఽసౌ వేద వాదప్రవీణః।
అజిత పరమభక్తః సంతతం మన్యమానః
సకల జగదధీశః ప్రీయతాం శౌరిరిత్థమ్॥ 39

తా. విష్ణుమంగళ దేవాలయమందు శ్రీహరి పూజను ముగించిన తరువాత వేదమును చెప్పుటయందు నిపుణులైన విష్ణుభక్తులైన శ్రీ మధ్వాచార్యులు ఆయాసము లేకయే కలిగిన పరమాత్మ ప్రసాదరూపమైన పరమాన్నమును భుజించిరి. వారు ఎల్లప్పుడు సమస్త జగత్ప్రభువైన శ్రీ కృష్ణపరమాత్ముడు సంప్రీతుడు కావలెనని ధ్యానించుచుండిరి.

శ్లో. సహచరిక్ల్ప్తే సూక్ష్మ వస్త్రాస్తృతే (వృతే) ఽసా
వవితను రుహరూపౌ శీరవర్యే నిషణ్ణః।
అరమ యదిహ నానాహృద్య విద్యా విలాసైః
కవిజన పరివారం మండయన్ మంటపాగ్ర్యమ్॥ 40

తా. తరువాత శ్రీ మధ్వాచార్యులు సభామంటపమందు శిష్యులు పలుచని వస్త్రములనుగప్పి సిద్ధము చేసిన రత్నకంబళి ఆసనమందు కూర్చుండిరి. వారు ఆ సభను అలంకరించుచు చుట్టును ఆసీనులైయున్న విద్వాంసులను వివిధములైన విద్యావిచారములచే ఆనందింపజేసిరి.

శ్లో. అవసర మధిగమ్య భ్రూవిజృంభాదభీష్టో
ముఖస తతగ లక్ష్మీ (క్ష్మీ) భూతపాణి ప్రవాలః।
స్మితనయన వికాసైస్తస్య విజ్ఞాతభావః
శ్రవసి కమపికార్యం మంత్రయామాసమంక్షు॥ 41

తా. శ్రీ మధ్వాచార్యులు ఒకసారి కనుబొమలను పైకెత్తి చిరునవ్వుతో కూడిన కన్నులతో సంజ్ఞ చేసిరి. అపుడొక ప్రియ శిష్యుడు వారి అభిప్రాయము నెఱిగి వెంటనే తన శ్వాసపు గాలి ఆచార్యులకు తాగకుండునట్లు నోటికి చేతినడ్డముగాబట్టి చెవియందు మాట్లాడుచు ఏదో యొక కార్యమును ఆలోచించెను.

శ్లో. ప్రణతి పరమకృత్యాః సన్మతేర్యే జనౌఘాః
విబు ధురనతిదూరే సంగతాస్తాన తీత్య।
అహమ హమిక యాశు ప్రాప్య పార్శ్వం ప్రణేము
ర్బహవ ఇహ గృహస్థాః పూర్వ సేవాం విధాతుమ్॥ 42

తా. ఆ శిష్యుడు ఆలోచించినట్లు ఆచార్యుల అభిప్రాయమును సభలోనివారికి తెలియజేయుగా సభయందు మధ్వాచార్యులను దగ్గరగా నమస్కరింప అనేక జనులు గుంపుచేరిరి. అపుడనేక గృహస్థులు తాము మొదలు ఆచార్యులను సేవించవలెనని ఆశపడి నేను ముందు, నేను ముందు అని ప్రవేశించి నమస్కారములు చేసిరి. అనగా ఆచార్యులను సేవించుటయందు జనుల ఆసక్తి అధికమై యుండెను.

శ్లో. వివిధజన పదస్థాః ప్రాక్ శ్రుతేభ్యో గుణేభ్యః
శత గుణగణమేనం విస్మితా వీక్షమాణాః।
ముకుళిత కరపద్మా ఆస్యతా మిత్య వాప్తాః
ప్రచురతర హృదా సంభావయాం చక్రిరేఽన్యే॥ 43

తా. నానా గ్రామముల జనులు శ్రీ మధ్వాచార్యుల మహాత్మ్యమును విని ప్రత్యక్షముగా చూచుటకు వారిదగ్గరకు వచ్చిరి. అపుడు ఆచార్యులు ఆ జనులు వెనుక వినినదానికంటె నూరింతలు హెచ్చు గుణముగల వారై కనపడిరి. అందువలన ఆశ్చర్యము నొందిన వారు చేతులు జోడించి నమస్కరించిరి. ఆచార్యులు వారిని కూర్చుండుడని గౌరవించిరి.

శ్లో. అలమల మనువాదే నానువచ్యేత పశ్చాత్
నను గురువ ఇదానీ ముద్యతాహి ప్రవక్తుమ్।
న మనన మధునా ప్రాగాప్రజేత్యా హ్వాయత్తాన్
శ్రుతపరిచయ సక్తాన్ శ్రావకాన్ శ్రావకాగ్ర్యః। 44

తా. తరువాత శ్రీ మధ్వాచార్యులు గ్రంథ ప్రవచనమునకు ఉద్యుక్తులైరి. అపుడు వినువారియందు కొందరు పూర్వము వినిన గ్రంథముల అభ్యాసమందు ప్రవేశించియుండిరి. అంతలో వినువారిలో ముఖ్యుడొకడు "ఇపుడు గ్రంథముల అనువాదము చాలు, చింతనయు చాలు-వెంటనే రండు ఆచార్యుల ప్రవచనమునువిందము" అని వారిని పిలిచెను.

శ్లో. అధికధిషణమేనం వ్యాఖ్యయా శోభమానం
హరిమివ కవివర్యం సత్యవత్యాస్తనూజమ్।
సతత మనిమిషం సందృశ్య సానంద చిత్తాః
సమయమపి గతం సంవిందతే న స్మలోకాః॥ 45

తా. శ్రీ మధ్వాచార్యులు ఆసభాభవనమందు శాస్త్ర ప్రవచనముచేయుచు సత్యవతీదేవి కుమారుడైన శ్రీ వేదవ్యాసులవలె విరాజిల్లుచుండిరి. అపుడు అచట చేరియున్న జనులు వారిని రెప్ప వాల్చక చూచుచు ఆనందోత్సాహులై జరిగిన కాలమును తెలియకుండిరి.

శ్లో. ఉదయమిత ఇవాస్తం యంశ్చ భానుర్బభావే
స్ఫుట మకలుషరూపో దర్శనీయో ఽనురాగీ।
శుచిహరిపద మాపత్సంపదోరా శ్రితానాం
న హి భవతి విశేషః స్వప్రకాశోన్నతానామ్॥ 46

తా. శ్రీమన్నారాయణుని ఆశ్రయించిన భక్తవర్యులు కష్ట సుఖములయందు ఒకేరీతిగా కనిపింతురు. అనగా వారు సంపదయందు

ఉప్పొంగరు. ఆపదయందు కుంభింపరు. అస్తమించుచుండుటచే చూచుటకు శక్యమై ఎఱ్ఱగనున్న సూర్యుడు ఆకాశమునందు ఉదయించుచున్నట్లు కనిపించుచున్నను ఆచార్యులు ప్రకాశించుచుండిరి.

శ్లో. మరకత మణివర్ణే భూతధాత్రీ పురంధ్ర్యా
అపతితజలధి వాసస్యర్ధలీనః కుజార్ధమ్।
అరుణతరణి బింబ ఛద్మనా పద్మరాగః
కపిశకరకలాపోల్లాసస్యభూ త్త్రేపణీయః 47

తా. ఇంద్రనీలమణివలె నీలమైన సముద్రము భూదేవి వస్త్రమువలె సాయంకాలము ఎఱ్ఱగనున్న సూర్యమండలము అర్ధము మునుగుచు కొంతసేపు ఎఱ్ఱని కిరణములచే కనుపడుచున్నగా చూచుటకు శక్యమగుచున్నది. అపుడది రొమ్ము కాంతిరొమ్ము నీలబంధు వల్లని చీరలో అర్ధము కనిపించు పద్మరాగమణివలె విరాజిల్లును. అనగా సూర్యుడు అస్తమించుచుండెను.

శ్లో. అవని వన వనధ్రుగ్వా యువాహమ్మహత్వ
ప్రకృతి గుణసమేతా వ్యాకృతాకాశ పీఠమ్।
తతమతను మనాః సో ఽచింతయత్స త్సమాధా
వసుర మనరేభ్యః సద్గుణం నాథమస్యామ్॥ 48

తా. శ్రీమన్నారాయణుడు భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, అహంకారతత్త్వము, మహత్తత్త్వము వీనియందును, జడప్రకృతి గుణములైన సత్వ, రజః, తమః అను మూడు గుణములచే కూడిన అవ్యాకృతాకాశమందును వ్యాపించి యున్నాడు. దేవ దానవులు, నరులు మొదలైన జీవరాసులయందు భిన్నముగా ప్రధానుడై యుండును. నిర్దుష్ట జ్ఞానానందాది సద్గుణపూర్ణుడై సకలమునకు స్వామియైన నారాయణుని సాయంకాలము శ్రీ మధ్వాచార్యులు ధ్యానించిరి.

శ్లో. అలమల మనువాదే నానువ ద్యేత వక్త్రాత్
నను గురువ ఇదానీ ముద్వతాహి ప్రవక్తుమ్।
న మనన మధునా ద్రాగ్యాప్రవేత్యా హ్యాయత్తాన్
శ్రుతపరిచయ సక్తాన్ శ్రావకాన్ శ్రావకాగ్ర్యః। 44

తా. తరువాత శ్రీ మధ్వాచార్యులు గ్రంథ ప్రవచనమును ఉపన్యసించిరి. అపుడు వినువారియందు కొందరు పూర్వము వినిన గ్రంథముల అభ్యాసమందు ప్రవేశించియుండిరి. అంతలో వినువారిలో ముఖ్యుడొకడు "ఇపుడు గ్రంథముల అనువాదము చాలు, చింతనయు చాలు-వెంటనే రండు ఆచార్యుల ప్రవచనమును విందము" అని వారిని పిలిచెను.

శ్లో. అధికధిషణమేనం వ్యాఖ్యయా శోభమానం
హరిమివ కవిపర్యం సత్యవత్యాస్తనూజమ్।
సతత మనిమిషం సందృశ్య సానంద చిత్తాః
సమయమపి గతం సంవిందతే న స్మలోకాః॥ 45

తా. శ్రీ మధ్వాచార్యులు ఆసభాభవనమందు శాస్త్ర ప్రవచనముచేయుచు సత్యవతీదేవి కుమారుడైన శ్రీ వేదవ్యాసులవలె విరాజిల్లుచుండిరి. అపుడు అచట చేరియున్న జనులు వారిని రెప్ప వాల్చక చూచుచు ఆనందోత్సాహులై జరిగిన కాలమును యెఱుగకుండిరి.

శ్లో. ఉదయమిత ఇవాస్తం యంశ్చ భానుర్వృథాసే
స్ఫుట మకలుషరూపో దర్శనీయో ఽనురాగీ।
శుచిహరిపద మాపత్సంపదోరా శ్రితానాం
న హి భవతి విశేషః స్వప్రకాశోన్నతానామ్॥ 46

తా. శ్రీమన్నారాయణుని ఆశ్రయించిన భక్తవర్యులు కష్ట సుఖములయందు ఒకేరీతిగా కనిపింతురు. అనగా వారు సంపదయందు ఉప్పొంగరు. ఆపదయందు కుంగరు. అస్తమయమునందున్నట్లే ఉదయించుటకు శక్యుడై ఎఱ్ఱగనున్న సూర్యుడు ఆకాశమునందు ఉదయించునపు డున్నట్లే కనిపించుచుండునట్లు ఆచార్యులు ప్రకాశించుచుండిరి.

శ్లో. మరకత మణిపట్టే భూతధాత్రీ పురంధ్ర్యా
ల సత్తిజలధి వాసస్యర్ధలీనః కనార్ధమ్।
అరుణతరణి బింబః భద్మనా పద్మరాగః
కపిశకరకలాపోల్లాస్యభూ త్త్రైడకీయః 47

తా. ఇంద్రనీలమణివలె నీలమైన సముద్రము భూదేవి వస్త్రమువలె నాయం కాలము ఎఱ్ఱగనున్న సూర్యబింబము అర్ధము మునుగుచు కొంతసేపు ఎఱ్ఱని కిరణములచే కనబడుచున్నట్లు చూచుటకు శక్యముగుచున్నది. అపుడది కొంతకాంతికాంతియు నీలపు పల్లవి చీరలో అర్ధము కనిపించు పద్మరాగమణివలె విరాజిల్లెను. అనగా సూర్యుడు అస్తమించుచుండెను.

శ్లో. అవని వన వసద్రుగ్వా యువాహమ్మహత్స్వ
ప్రకృతి గుణసమేతా వ్యాకృతాకాశ ఏకమ్।
తతమతను మనాః సో ఽచింతయత్ప్రత్యహాధా
వసుర సురసరేభ్యః సద్గుణం నాథమస్యమ్॥ 48

తా. శ్రీమన్నారాయణుడు భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, అహంకారతత్త్వము, మహత్తత్త్వము వీనియందును, జడప్రకృతి గుణములైన సత్త్వ, రజః, తమః అను మూడు గుణములచే కూడిన అవ్యాకృతాకాశమందును వ్యాపించి యున్నాడు. దేవ దానవులు, నరులు మొదలైన జీవరాసులయందు భిన్నముగా ప్రధానుడై యుండును. నిర్దుష్ట జ్ఞానానందాది సద్గుణపూర్ణుడై సకలమునకు స్వామియైన నారాయణుని సాయంకాలము శ్రీ మధ్వాచార్యులు ధ్యానించిరి.

శ్లో. వ్యదధత పరిదృష్టజ్యోతిషః సాధుసాంధ్యం
నియమ మవనిదేవా జ్యోతిషోఽప్యా వలోకాత్।
విహితమను సరంతో ధర్మశాస్త్ర ప్రవీణాః
సవితరి సవితారం చింతయంత స్త్రిలోక్యాః॥ 49

తా. శ్రీ మధ్వాచార్యులతో అనేక బ్రాహ్మణులుండిరి. వా రందరు ధర్మశాస్త్రములను తెలిసినవారై ఆయా కాలములందు విహితమైన కర్మములను చేయుచుండిరి. శాస్త్రమందు చెప్పినట్లు సూర్యుని కిరణములున్నపుడే సంధ్యాకాలపు విధి నారంభించి నక్షత్రములు తోచునపుడు అనుష్ఠానము చేయుచు సూర్యునందున్న త్రిభువన జనకుడైన నారాయణుని ధ్యానము చేయుచుండిరి.

విశేషవిషయము:—సంధ్యావిధిని తెల్లవారి నక్షత్రములు కనబడునపుడు ప్రారంభించి సూర్యుడుదయించువఱకును, సాయం త్రము సూర్యుని కిరణములున్నపుడే ప్రారంభించి నక్షత్రములు కన బడువఱకును చేయవలెనని ధర్మశాస్త్రనియమము.

శ్లో. వి విదురతి తరాం యే దేవతాః షోడశోక్తా
హరహరి హయ పూర్వాంత్యాః కలాభేదతోఽస్య।
సుహుత మతిసృజంతోఽ గ్న్యాహితాస్తే ఽగ్నిహోత్రం
వ్యధురచిత మపూర్వం యేనగాయత్రలోకః॥ 50

తా. సంధ్యాకాలమునందు అగ్న్యాధానము చేసిన అగ్ని హోత్రులు, గానమును చేయువారిని రక్షించు విష్ణువుయొక్క లోక మును పొందుటకు సాధకమైన అసాధారణ, అగ్నిహోత్రమును న మమ యను త్యాగపూర్వకముగా అహిస్సును అగ్నియందు వేయుచు నెఱవేర్చిరి. వారు అగ్నిహోత్రపు అభిమానులని వేదమునందు చెప్పిన రుద్రుడు మొదలైన పదునార్గురు దేవతలను బాగుగ నెఱిగియుండిరి.

విశేషవిషయము:—పదునారుమంది దేవతలు:- రుద్రుడు, వాయువు, అశ్వినీదేవతలు, సోముడు, వరుణుడు, పూషుడు, మరుత్తు, విశ్వేదేవులు, మిత్రుడు, ద్యావాపృథివీ, సవితా, విష్ణు, బృహస్పతి, అగ్ని, ప్రజాపతి, ఇంద్రుడు.

శ్లో. విధుర యమకలంకః స్యాద్యదిస్యా దవశ్యం
నను నిజసహజాయాః సుందరాస్యేందు కల్పః।
ఇతి సుర లలనాభిర్లాలితః ఖేచరీభిః
సమధిక మధురి మ్ణా పూర్ణచంద్ర సదొద్రైత్॥ 51

తా. ఇట్లు సంధ్యాకాలము గడిచిన తరువాత ఆ దినము పున్నమగుటచే ఆకాశమునందు పూర్తి కళలతో కూడిన పూర్ణ చంద్రుడుదయించెను. అతనిని చూచి ఆకాశమునందు సంచరించు దేవాంగనలు ఈ చంద్రునందు కళంకమొకటి లేకున్నచో ఇతను మిక్కిలి సుందరుడై తనతోబుట్టిన లక్ష్మీదేవి ముఖమునకు సమాను డగునని పొగడిరి.

శ్లో. ఇన విరహమసహ్యం ప్రాప్య పద్మైః సచక్రైః
చిరమిహ (మపి) పరితప్తం పూర్వతప్తైః సుతుష్టమ్।
మృదుకుముద చకోరైః పాదసంగేన రాజ్ఞః
కమపి సకలహృద్యం కల్పయేన్నైవ దైవమ్॥ 52

తా. రాత్రివేళ తామరలును, చక్రవాకములును సూర్యుని విరహముచే మిక్కిలి వ్యథనొందును. పగటియందు సూర్యుని కిరణములచే సంతాపము నొందిన కలువలును, చకోరపక్షులును చంద్రునికిరణములచే సంతోషమునొందును. విధియు నేవస్తువును అందరికిని అనుకూలముగా సృష్టించుట లేదు.

శ్లో. దలితేంద్ర నీలమణి నీలవిభ్రమం
నవ కుందకుట్మ లసితద్విజావలి।

స్మితయానగోత్తమ శిరస్సు జాతయా
వనమాలయా సురభితాశయాన్వితమ్ ॥ 53

తా. అపుడు ఉదయించిన పూర్ణచంద్రుడు, చీల్చిన యింద్రనీలమణివలె నీలవర్ణము గలదియు, క్రొత్త మల్లెమొగ్గలబోలు నక్షత్రముల వరుసలు గలదియు, వికసించిన పూవులచే విరాజిల్లు కొండకోనయందు పుట్టిన వనసమూహములచే కూడినదియు, అయిన ఆకాశమును తన కిరణములచే ప్రకాశింపజేసెను. అట్లే పూజ్యులైన శ్రీ మధ్వాచార్యులు ఈ మాటలచే శ్రీ కృష్ణుని వర్ణించిరి. ఆ కృష్ణుడు చీల్చిన యింద్రనీలమణివలె ప్రకాశించుచుండెను. అతని పండ్లు మల్లెమొగ్గలవలె తెల్లగ నుండెను. ఉత్తమమైన చెట్టుపై విరిసిన పూవులచే దిక్కులను పరిమళింపజేయు వైజయంతిమాలచే విరాజిల్లుచుండెను.

శ్లో. మృదుగామి విమాన సంపదో
రమయత్సు స్మితగోప సుందరీః ।
పరితాప విహీనముజ్వలం
సుతతం సూక్ష్మ తరాంబరం వరమ్ ॥ 54

శ్లో. గోభిస్తమాంస్య పనయన్ గతిదం ప్రజానా
మర్థాంతరం స భగవాన్ ప్రకటీచకార ।
సానంద చిద్గుణగణః పరిపూర్ణ సంవిత్
చంద్రస్తు శబ్దగుణమిత్యయమేన భేదః ॥ 55

తా. శ్రీ మధ్వాచార్యులు తమ శాస్త్రవ్యాఖ్యానముచే జనుల అజ్ఞానమును పోగొట్టి వారి మనస్సులందు జ్ఞానానందాది గుణపూర్ణుడైన శ్రీ కృష్ణునందు భక్తి యేర్పడునట్లు చేసిరి. కృష్ణుడు మోక్షమును పొందుటకు యోగ్యులైన భక్తులకు మోక్షము నిచ్చును. మందగమనులై లజ్జలేని చిరునవ్వుగల గోపాంగనలతో విహరించుచు వారిని సంతోషింపజేయును. స్వతంత్రుడగుటచే దుఃఖ

ము లేనివాడు, శోకదూరుడు, నానా వీణాదివాద్యములచే ఆనందము నొందువాడు, మృదువైన వస్త్రమును ధరించి సర్వోత్తముడై యుండువాడు. చంద్రుడు తన కిరణములచే చీకటిని పోగొట్టుచు ఆకాశమును ప్రకాశింపజేయును. విమానములందు కూర్చుండి మెల్లగా సంచరించు దేవతాస్త్రీలకు విహరించుటకు అనుకూలము కల్గించును. జడమగుటచే దుఃఖము లేనిది. ప్రకాశించుచు నిర్మలమై యుండును. అన్నిచోటులయందు వ్యాపించియుండును. అత్యంత సూక్ష్మమై యింద్రియములకు అగోచరమై యుండును. అయితే శబ్దమను ఒకే గుణముగలది. శ్రీ మధ్వాచార్యులకు చంద్రునకు ఇంతే వ్యత్యాసము.

గద్యము

ఇతి శ్రీమత్కవికులతిలక త్రివిక్రమ పండితాచార్య
సుత నారాయణ పండితాచార్య విరచితే
శ్రీమత్సుమధ్వవిజయే మహాకావ్యే
ఆనందాంకే ఆనంద తీర్థస్య
ఆహ్నిక వర్ణనో నామ
చతుర్దశస్సర్గః ।

పదునాలుగవ సర్గము ముగిసెను.

శ్లో. వ్యదధత పరిదృష్టజ్యోతిషః సాధుసాంధ్యం
నియమ మవనిదేవా జ్యోతిషోఽప్యా వలోకాత్ ।
విహితమను సరంతో ధర్మశాస్త్ర ప్రవీణాః
సవితరి సవితారం చింతయంత స్త్రిలోక్యాః ॥ 49

తా. శ్రీ మధ్వాచార్యులతో అనేక బ్రాహ్మణులుండిరి. వారందరు ధర్మశాస్త్రములను తెలిసినవారై ఆయా కాలములందు విహితమైన కర్మములను చేయుచుండిరి. శాస్త్రమందు చెప్పినట్లు సూర్యుని కిరణములున్నపుడే సంధ్యాకాలపు విధి నారంభించి నక్షత్రములు తోచునపుడు అనుష్ఠానము చేయుచు సూర్యునందున్న త్రిభువన జనకుడైన నారాయణుని ధ్యానము చేయుచుండిరి.

విశేషవిషయము:—సంధ్యావిధిని తెల్లవారి నక్షత్రములు కనబడునపుడు ప్రారంభించి సూర్యుడుదయించువఱకును, సాయంత్రము సూర్యుని కిరణములున్నపుడే ప్రారంభించి నక్షత్రములు కనబడువఱకును చేయవలెనని ధర్మశాస్త్రనియమము.

శ్లో. వి విదురతి తరాం యే దేవతాః షోడశోక్తా
హరహరి హయ పూర్వాంత్యాః కలాభేదతోఽస్య ।
సుహుత మతిసృజంతోఽ గ్న్యాహితాస్తే ఽగ్నిహోత్రం
వ్యధురచిత మపూర్వం యేనగాయత్రలోకః ॥ 50

తా. సంధ్యాకాలమునందు అగ్న్యాధానము చేసిన అగ్నిహోత్రులు, గానమును చేయువారిని రక్షించు విష్ణువుయొక్క లోకమును పొందుటకు సాధకమైన అసాధారణ, అగ్నిహోత్రమును న మమ యను త్యాగపూర్వకముగా అహిస్సును అగ్నియందు వేయుచు నెఱవేర్చిరి. వారు అగ్నిహోత్రపు అభిమానులని వేదమునందు చెప్పిన రుద్రుడు మొదలైన పదునార్గురు దేవతలను బాగుగ నెఱిగియుండిరి.

విశేషవిషయము:—పదునారుమంది దేవతలు:- రుద్రుడు, వాయువు, అశ్వినీదేవతలు, సోముడు, వరుణుడు, పూషుడు, మరుత్తు, విశ్వేదేవులు, మిత్రుడు, ద్యావాపృథివీ, సవితా, విష్ణు, బృహస్పతి, అగ్ని, ప్రజాపతి, ఇంద్రుడు.

శ్లో. విధుర యమకలంకః స్యాద్యదిస్యా దవశ్యం
నను నిజసహజాయాః సుందరాస్యేందు కల్పః ।
ఇతి సుర లలనాభిర్లాలితః ఖేచరీభిః
సమధిక మధురి మ్ణా పూర్ణచంద్ర సదాదైత్ ॥ 51

తా. ఇట్లు సంధ్యాకాలము గడిచిన తరువాత ఆ దినము పున్నమగుటచే ఆకాశమునందు పూర్తి కళలతో కూడిన పూర్ణచంద్రుడుదయించెను. అతనిని చూచి ఆకాశమునందు సంచరించు దేవాంగనలు ఈ చంద్రునందు కళంకమొకటి లేకున్నచో ఇతడు మిక్కిలి సుందరుడై తనతోబుట్టిన లక్ష్మీదేవి ముఖమునకు సమానుడగునని పొగడిరి.

శ్లో. ఇన విరహమసహ్యం ప్రాప్య పద్మైః సచక్రైః
చిరమిహ (మపి) పరితప్తం పూర్వతప్తైః సుతుష్టమ్ ।
మృదుకుముద చకోరైః పాదసంగేన రాజ్ఞః
కమపి సకలహృద్యం కల్పయేన్నైవ దైవమ్ ॥ 52

తా. రాత్రివేళ తామరలును, చక్రవాకములును సూర్యుని విరహముచే మిక్కిలి వ్యథనొందును. పగటియందు సూర్యుని కిరణములచే సంతాపము నొందిన కలువలును, చకోరపక్షులును చంద్రునికిరణములచే సంతోషమునొందును. విధియు యేవస్తువును అందరికిని అనుకూలముగా సృష్టించుటలేదు.

శ్లో. దలితేంద్ర నీలమణి నీలవిభ్రమం
[illegible] నవ కుందకుట్మ లసితద్విజావలి ।

స్మితయానగోత్తమ శిరస్సు జాతయా
వనమాలయా సురభితాశయాన్వితమ్ ॥ 53

తా. అపుడు ఉదయించిన పూర్ణచంద్రుడు, చీల్చిన యింద్రనీలమణివలె నీలవర్ణము గలదియు, క్రొత్త మల్లెమొగ్గలబోలు నక్షత్రముల వరుసలు గలదియు, వికసించిన పూవులచే విరాజిల్లు కొండకొనయందు పుట్టిన వనసమూహములచే కూడినదియు. అయిన ఆకాశమును తన కిరణములచే ప్రకాశింపజేసెను. అట్లే పూజ్యులైన శ్రీ మధ్వాచార్యులు తమ మాటలచే శ్రీ కృష్ణుని వర్ణించిరి. ఆ కృష్ణుడు చీల్చిన యింద్రనీలమణివలె ప్రకాశించుచుండెను. అతని పండ్లు మల్లెమొగ్గలవలె తెల్లగ నుండెను. ఉత్తమమైన చెట్లుపై విరిసిన పూవులచే దిక్కులను పరిమళింపజేయు వైజయంతిమాలచే విరాజిల్లుచుండెను.

శ్లో. మృదుగామి విమాన సంపదో
రమయత్సు స్మితగోప సుందరీః ।
పరితాప విహీనముజ్వలం
సతతం సూక్ష్మ తరాంబరం వరమ్ ॥ 54

శ్లో. గోభిస్తమాంస్య పనయన్ గతిదం ప్రజానా
మర్థాంతరం స భగవాన్ ప్రకటీచకార ।
సానంద చిద్గుణగణః పరిపూర్ణ సంవిత్
చంద్రస్తు శబ్దగుణమిత్యయమేన భేదః ॥ 55

తా. శ్రీ మధ్వాచార్యులు తమ శాస్త్రవ్యాఖ్యానముచే జనుల అజ్ఞానమును పోగొట్టి వారి మనస్సులందు జ్ఞానానందాది గుణపూర్ణుడైన శ్రీ కృష్ణునందు భక్తి యేర్పడునట్లు చేసిరి. కృష్ణుడు మోక్షమును పొందుటకు యోగ్యులైన భక్తులకు మోక్షము నిచ్చును. మందగమనులై లజ్జలేని చిరునవ్వుగల గోపాంగనలతో విహరించుచు వారిని సంతోషింపజేయును. స్వతంత్రుడగుటచే దుఃఖము లేనివాడు. దోషదూరుడు. నానా వీణాదివాద్యములచే ఆనందము నొందువాడు. మృదువైన వస్త్రమును ధరించి సర్వోత్తముడై యుండువాడు. చంద్రుడు తన కిరణములచే చీకటిని పోగొట్టుచు ఆకాశమును ప్రకాశింపజేయును. విమానములందు కూర్చుండి మెల్లగా సంచరించు దేవతాస్త్రీలకు విహరించుటకు అనుకూలము కలిగించును. జడమగుటచే దుఃఖము లేనిది. ప్రకాశించుచు నిర్మలమై యుండును. అన్నిచోటులయందు వ్యాపించియుండును. అత్యంత సూక్ష్మమై యింద్రియములకు అగోచరమై యుండును. అయితే శబ్దమను ఒకే గుణముగలది. శ్రీ మధ్వాచార్యులకు చంద్రునకు ఇంతే వ్యత్యాసము.

గద్యము

ఇతి శ్రీమత్కవికుల తిలక త్రివిక్రమ పండితాచార్య
సుత నారాయణ పండితాచార్య విరచితే
శ్రీమత్సుమధ్వవిజయే మహాకావ్యే
ఆనందాంకే ఆనంద తీర్థస్య
ఆహ్నిక వర్ణనో నామ
చతుర్దశస్సర్గః.

పదునాలుగవ సర్గము ముగిసెను.

శ్రీ సుమధ్వవిజయము

పంచదశస్సర్గః

శ్లో. భూయో బోధస్తతో భూయో వ్యాచఖ్యౌ భాష్యమద్భుతమ్
గ్రామే గ్రామీణ సామాన్యేవ సంస్త్రతా మరాలయే ॥ 1

తా. శ్రీమధ్వాచార్యులు పాడికుడల్ అను పల్లెయందున్న విష్ణుమంగళ దేవాలయమునందు కొన్ని దినములు నివసించిరి. తరువాత అదే గ్రామమునందున్న గ్రామపు జనులందరికి చెందిన కూడల్ అను ఒక దేవాలయమందు నివసించియుండిరి. అచట వారు బ్రహ్మసూత్రమునకు తాము వ్రాసిన అద్భుతమైన భాష్యమును జనులకు వినిపించిరి.

శ్లో. పరపక్ష రథారూఢం ఖరతర్క మహాయుధమ్ ।
త్రివిక్రమార్యం సోఽపశ్య త్ర్పతివీర మివాగ్రతః ॥ 2

తా. యుద్ధమునకు నిల్చిన సిపాయివలె శ్రీ మధ్వాచార్యులు సమరమునకు సిద్ధుడైన శత్రుసైన్యపు సిపాయిబోలు త్రివిక్రమ పండితాచార్యులను చూచిరి. ఆ త్రివిక్రములు అద్వైత సిద్ధాంతమను రథము నెక్కి కఠినమైన అనుమానమను ఆయుధమును పట్టియుండిరి. అనగా త్రివిక్రములు మధ్వాచార్యుల ద్వైతసిద్ధాంతమును తర్కయుక్తులచే ఖండించి అద్వైతమతమును సమర్థింప ఎదుర్కొనిరి.

శ్లో. తదా తదాననాం భోజా ద్వృత్తోపన్యాస భారతీ ।
సేనా సేనాగ్రహాదివ్యా శిబిరాదివ నిర్యయౌ ॥ 3

తా. యుద్ధమునకు సిద్ధమైన సైన్యము తన ప్రభువునకు విజయమును చేకూర్చుటయందు ఆసక్తమై తన వాసస్థలము నుండి

సమరాంగణమునకు బయలుదేరును. అట్లే శ్రీమధ్వాచార్యుల నోటినుండి దివ్యమైన యుపన్యాసవాణి బయలుదేరును. ఆ వాణి జగత్సృష్టికి కారణుడైన శ్రీహరి ప్రపంచ ప్రభువై యున్నాడనుటను సమర్థించుచుండెను.

శ్లో. నాత్యత్వరా నాతిరయా నస్ఖలంతీ నిరంతరా ।
అనానావయవేత్యేవ దవీయోభిః ప్రతర్కితా ॥ 4

తా. సైన్య మత్యంత నిదానమును, అత్యంత వేగమును కాక వదలని శిబిరమువలె వెళ్ళి దూరమందుండుటచే రథములు, గుఱ్ఱము మొదలైన సేనాంగములు లేనివిగా ఊహింపబడును. అదేవిధముగా శ్రీమధ్వాచార్యుల నోటినుండి వెడలిన మాట మిక్కిలి మెల్లనిదియు గాక అత్యంత వేగముగను గాక నుండెను. మధ్యమధ్య తప్పుచుండుటను లేదు. అందువలన దానిని దూరమునందుండి వినుచున్న జనులు స్వరము, వర్ణము మొదలైన మాటల అవయవములు లేవనియే ఊహించిరి.

శ్లో. సూత్రస్యందనవృందాఢ్యా దుర్వారశ్రుతి వారణా ।
సూపపత్తి మహాపత్తి ర్విచిత్ర స్మృతి సప్తికా ॥ 5

తా. చతురంగ బలములతో కూడిన సైన్యము శిబిరము నుండి యుద్ధమునకు బయలుదేరువిధమున శ్రీ మధ్వాచార్యుల ఉపన్యాసములు బ్రహ్మసూత్రములు ఖండించుట కసాధ్యమైన వేదోపనిషత్తులు, అనుమానములు (యుక్తులు) పురుషరచితములైన స్మృతిగ్రంథములు వీని సహాయముచే నిష్కృష్టముగా నోటినుండి వెడలెను.

శ్లో. వర్ధితోర్మి హరిప్రేష్ఠా సుపయోధర సుస్వనా ।
సవితాన ప్రకాశార్థా సాగరీ శ్రీరివాపరా ॥ 6

తా. శ్రీమధ్వాచార్యుల నోటినుండి వెడలిన ఉపన్యాసపుమాట మిక్కిలి తక్కువలేని లేక షడూర్ములను నివారించిన శ్రీ విష్ణువుకు

శ్రీ సుమధ్వ విజయము

పంచదశస్సర్గః

శ్లో. భూయో బోధస్తతో భూయో వ్యాచఖ్యౌ భాష్యమద్భుతమ్
గ్రామే గ్రామీణ సామాన్యేవ సంస్త్రా మరాలయే ॥ 1

తా. శ్రీమధ్వాచార్యులు పాడికుడల్ అను పల్లెయందున్న విష్ణుమంగళ దేవాలయమునందు కొన్ని దినములు నివసించిరి. తరువాత అదే గ్రామమునందున్న గ్రామపు జనులందరికి చెందిన కూడల్ అను ఒక దేవాలయమందు నివసించియుండిరి. అచట వారు బ్రహ్మసూత్రమునకు తాము వ్రాసిన అద్భుతమైన భాష్యమును జనులకు వినిపించిరి.

శ్లో. పరపక్ష రథారూఢం ఖరతర్క మహాయుధమ్।
త్రివిక్రమార్యం సోఽపశ్య త్ప్రతివీర మివాగ్రతః ॥ 2

తా. యుద్ధమునకు నిల్చిన సిపాయివలె శ్రీ మధ్వాచార్యులు సమరమునకు సిద్ధుడైన శత్రుసైన్యపు సిపాయిబోలు త్రివిక్రమ పండితాచార్యులను చూచిరి. ఆ త్రివిక్రములు అద్వైత సిద్ధాంతమను రథము నెక్కి కఠినమైన అనుమానమను ఆయుధమును పట్టియుండిరి. అనగా త్రివిక్రములు మధ్వాచార్యుల ద్వైతసిద్ధాంతమును తర్కయుక్తులచే ఖండించి అద్వైతమతమును సమర్థింప ఎదుర్కొనిరి.

శ్లో. తదా తదాననాం భోజా ద్వ్యత్తోపన్యాస భారతీ।
సేనా సేనాగ్రహాదివ్యా శిబిరాదివ నిర్యయౌ ॥ 3

తా. యుద్ధమునకు సిద్ధమైన సైన్యము తన ప్రభువునకు విజయమును చేకూర్చుటయందు ఆసక్తమై తనవాసస్థలము నుండి

సమరాంగణమునకు బయలు దేరును. అట్లే శ్రీమధ్వాచార్యుల నో[టి] నుండి దివ్యమైన యుపన్యాసవాణి బయలు దేరును. ఆ వాణి జగ[త్] సృష్టికి కారణుడైన శ్రీహరి ప్రపంచ ప్రభువై యున్నాడనుట[ను] సమర్థించుచుండెను.

శ్లో. నాత్యత్వరా నాతిరయా నస్ఖలంతీ నిరంతరా।
అనానావయవేత్యేవ దవీయోభిః ప్రతర్కితా ॥

తా. సైన్య మత్యంత నిదానమును, అత్యంత వేగమును కా[క] వదలని శిబిరమువలె వెళ్ళి దూరమందుండుటచే రథములు, గుఱ్ఱ[ము]లు మొదలైన సేనాంగములు లేనివిగా ఊహింపబడును. అదేవిధముగా శ్రీమధ్వాచార్యుల నోటినుండి వెడలిన మాట మిక్కిలి మెల్లనిది[యు] గాక అత్యంత వేగముగను గాక నుండెను. మధ్యమధ్య తప్[పి]ంచుండుటను లేదు. అందువలన దానిని దూరమునందుండి వినుచున్న జనులు స్వరము, వర్ణము మొదలైన మాటల అవయవములు లేవనియే ఊహించిరి.

శ్లో. సూత్రస్యందనవృందాఢ్యా దుర్వారశ్రుతి వారణా।
సూపపత్తి మహాపత్తి ర్విచిత్ర స్మృతి సప్తికా ॥

తా. చతురంగ బలములతో కూడిన సైన్యము శిబిరము నుండి యుద్ధమునకు బయలుదేరువిధమున శ్రీ మధ్వాచార్యు[ల] ఉపన్యాసములు బ్రహ్మసూత్రములు ఖండించుట కసాధ్యమై[న] వేదోపనిషత్తులు, అనుమానములు (యుక్తులు) పురుషరచితములై[న] స్మృతిగ్రంథములు వీని సహాయముచే నిష్కృష్టముగా నోటినుం[డి] వెడలెను.

శ్లో. వర్ధితోర్మి హరిప్రేష్ఠా సుపయోధర సుస్వనా।
సవితాన ప్రకాశార్థా సాగరీ శ్రీరివాపరా॥

తా. శ్రీమధ్వాచార్యుల నోటినుండి వెడలిన ఉపన్యాసప్రవాహ[ము] మిక్కిలి తక్కువలేని లేక మడూర్మలను నివారించిన శ్రీ విష్ణువు[న]

ప్రియమైనది. ఊబుమువలె గంభీరమైనది. విస్తారముగా ప్రకటమైన అభిప్రాయము గలది. ఈ మాట లక్ష్మీదేవివలె, సగరరాజ సైన్యమువలెను, సగరపుత్రుల కాంతివలెను, సముద్రమువలెను ఉండును. లక్ష్మీదేవి విహరింపబడిన ఆరు ఊర్ములుగల వారికి ప్రియురాలైనది. సుందరపదములు గలది. ఇంపైన కంఠధ్వనిగలది. విస్తారమైన కీర్తిమయ ద్రవ్యరూప శిబిరమునుండి వెడలిన సగరరాజసేనయు గుఱ్ఱపు కాలిలచే అధికము చేయబడిన ఊర్మివలె గమనముగల గుఱ్ఱములకు ప్రియమైనది. ఊబుమువలె ధ్వనిగలది. గుంపులు గుంపులై ముందుకువాగి శత్రువులకు భయమును కల్గించునది. సగరపుత్రుల కాంతి అధికము చేయబడిన ఊర్మివలె గతివిశేషముగల యజ్ఞాశ్వమునకు ప్రియమైనది. మేఘధ్వని పోలిన ధ్వనిచే కూడినది. యజ్ఞమును ప్రకటము చేయునను ప్రయోజనము గలది. సముద్రము తన అలలను పెంచ్చించిన చంద్రునకు ప్రియమైనది. మంచి ఊబుమువలె గంభీరమయిన శబ్దము గలది. ప్రకాశించు రత్నములను పదార్థము గలది.

శ్లో. పద్మేశ పదపద్మ శ్రీ త్కృత్యాంగం పన్మజన్మనః ।
లాలితా శిరసేశేన గంగేవాశేష పావనీ ॥ 7

తా. గంగ శ్రీమన్నారాయణుని చరణమునుండి పుట్టి దానినాశ్రయించియుండును. బ్రహ్మ శ్రీమన్నారాయణుని పాదములను కడుగ సాధనమైనది. శంకరుడు దానిని తలపై మోచుకొనియున్నాడు. అది జగత్తునందలి జనులను దర్శనపానాదులచే పవిత్రముగావించును. అట్లే శ్రీ మధ్వాచార్యుల ఉపన్యాస వాక్యము విష్ణుసర్వోత్తమత్వమును ప్రతిపాదించుటచే అతని పాదము నాశ్రయించియుండును. చతుర్ముఖుని పదవికి యోగ్యులైన జీవులకు బ్రహ్మపదవినిచ్చి ఆ బ్రహ్మకార్యమును చేయుటకు సాధనమైనది. శంకరుడు దానిని భక్తితో గౌరవించును. వినునట్టి జనులనందరిని పవిత్రముగావించును.

శ్లో. నారాయణో ఽనంతగుణో బ్రహ్మైకో వేదవేదితః ।
విశ్వకర్తేతి విశ్వజ్ఞః శ్రుత్యాయుక్త్యాప్య సీషధత్ ॥ 8

తా. శ్రీమన్నారాయణుడు జ్ఞాన, భక్తి, బల, ఐశ్వర్య, తేజస్సు మొదలైన శుభధర్మములచే పూర్ణుడైయుండును. అతని జ్ఞానాదులు ఇట్టి కోశములందు, ఇట్టి కాలములకు ఉండవగినవనియు, ఇన్ని గుణములు, ఇన్ని సంఖ్యలు గలవనియు నిర్ణయింపబడలేదు. అతడు సంపూర్ణుడగుటచే బ్రహ్మయని పేరుగలవాడు. వేదములచే ప్రతిపాదితుడు. ప్రపంచసృష్టి మొదలైన పనిని చేయును, అని శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు వేదము మరియు అనుమానము ప్రమాణముచే సాధించిరి.

విశేష విషయము

శ్రీ పూర్ణప్రజ్ఞులు సాధింప నుపయోగించిన వేదవాక్యములు: ౧ అనంతగుణత్వమునకు "యః పార్థివాని విమమే రజాంసి. సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ". ౨ బ్రహ్మత్వమునకు "సర్వేషు భూతేష్వేతమేవ బ్రహ్మేత్యాచక్షతే. ఏషపంథా, ఏతత్కర్మ. ఏష ఉ ఏవ". 3 వేదవేద్యత్వమునకు "తావా ఏతాః ఋచః సర్వేవేదాః సర్వే ఘోషాః ఏకైవ వ్యాహృతిః ప్రాణ ఋచ ఇత్యేవ విద్యాత్ స ఏవ సర్వవేదవేద్యః". ర విశ్వకర్తృత్వమునకు "యోనః పితా జనితా యో విధాతా ధామాని వేద భువనాని విశ్వా. సతంవిదాథ య ఇదం జజాన అన్యా వా ఇదమేక అగ్ర ఆసీన్నాన్యత్కించన మిషత్. స ఐక్షత, లోకాన సృజత ఇతి స ఇమాన్ లోకాన సృజత".

శ్లో. ప్రధాన మపరాధీనం కారణం పరిణామియత్ ।
పయోవదితి చేత్సాధ్య వైకల్యం స్యాన్నిదర్శనే ॥ 9

తా. ఈ పద్యమునుండి ఆరంభించి 63వ పద్యము వరకు 8వ పద్యములో చెప్పియున్న నారాయణుని అనంతగుణత్వాదులను ఇతరమత నిరాకరణపూర్వకముగా సమర్థించుచున్నారు. మొదట

సాంఖ్యమతమును ఖండించుచున్నారు. ఆ సాంఖ్యమతము సేశ్వర సాంఖ్య, నిరీశ్వర సాంఖ్యములని రెండు విధములు. అనగా ఈశ్వరుని ఒప్పుకొనువారు ఒక సాంఖ్యులు. ఈశ్వరుని ఒప్పుకొననివారు మరొక సాంఖ్యులు. ఇప్పుడు నిరీశ్వరసాంఖ్య మతమును ఖండింతురు. ఆ సాంఖ్యులు ప్రధానతత్త్వమను మూలప్రకృతియే స్వంతముగా వికారమునొంది జగత్తుయొక్క రూపమును పొందుటవలన అది స్వతంత్ర కారణమందురు. వాదికిముందు చెప్పినట్లు అనుమానమును ప్రయోగింతురు. న్యాయమతమువారు ఈ అనుమానమును స్వార్థానుమానము, పరార్థానుమానమని రెండు విధములుగా చెప్పుదురు. తన ఊహకు కారణమైనది స్వార్థానుమానము. పరుల ఊహకు కారణమైనది పరార్థానుమానము. దీనికి ప్రతిజ్ఞ, హేతు, ఉదాహరణము, ఉపనయము, నిగమనము అని ఐదు అంగములున్నవి. పర్వతోవహ్నిమాన్ (కొండయందు నిప్పున్నది) ఇది ప్రతిజ్ఞ. ధూమాత్ (పొగ ఉండుటచే) హేతువు. యోయోధూమవాన్ సః అగ్నిమాన్ యథామహానసమ్ ((ఎచ్చటెచట పొగయున్నదో, అచటచట అగ్నియున్నది) ఉదాహరణము. తథాచ అయం (ఈపర్వతము వలె) ఉపనయము. తస్మాత్ తథా (అందువలననే) నిగమనము. పరార్థానుమానమును ఇట్లు సాంఖ్యులు ప్రయోగింతురు. ప్రధానం స్వతంత్ర కారణం పరిణామిత్వాత్. యత్ పరిణామితత్ స్వతంత్ర కారణం పయోవత్, (యథా). ఇచట ప్రధానం పక్షము. స్వతంత్ర కారణం పయోవత్ ఉదాహరణము. ఇట్లు అనుమానమును చెప్పినచో ఉదాహరణముగా నిచ్చియున్న పాలయందు స్వతంత్ర కారణత్వము లేదని వేదము తెలుపుటచే పరిణామిత్వరూప హేతువు సాధ్యాభావవ్యాప్తమగుటచే విరుద్ధమను హేత్వాభాసముచే అనుమానము దుష్టమగును.

శ్లో. వివాదా ధ్యాసితా సృష్టిశ్చేతనే చ్ఛానుసారిణీ।
సృష్టిత్వా త్పటసృష్టి ర్వేత్యనుమా పక్షపాతికా॥ 10

తా. మేము ప్రపంచమును శ్రీమన్నారాయణుడు సృష్టించియున్నాడని చెప్పుదుము. వస్త్రమును నేయువాడు సృష్టించునట్లు వివాదమునకు విషయమైన ప్రపంచపు సృష్టియు సృష్టియగుటచే భగవంతుని అపేక్షను అవలంబించియున్నదని "వివాదా ధ్యాసితా సృష్టిః చేతనేచ్ఛానుసారిణీ సృష్టిత్వాత్ పటసృష్టిః యథా" అను అనుమానము మన సిద్ధాంతమును సాధింప సాధకమై యున్నది.

శ్లో. యచ్చేతనా చేతనయో రంగాంగి త్వాది మన్వతే।
సృష్టా వీశాన పేక్షయాం తన్నశోభనతాం వ్రజేత్॥ 11

తా. నిరీశ్వరసాంఖ్యమునందు కొందరు జడము ఒకటే ప్రపంచపు సృష్టికి కారణము కాదు, జీవమును కారణమైయున్నది. అయితే జీవము ముఖ్య. జడముఖ్య వీనియొక్క పాలు మజ్జిగల సంయోగముచే పెరుగును సృష్టించునట్లు అంగాంగి భావముచే ప్రపంచమును సృష్టించును అందురు. ఇట్లే ఈశ్వరునిసృష్టికి కారణుడని ఒప్పుకొనకుండిన పాలు మజ్జిగను చేర్చు మనుష్యుడు లేకున్నచో పెరుగు అగుటలేదుగదా. కాన ఈశ్వరుడు జగత్సృష్టికి అవసరము. ఇందువలన చేతనమును ఒప్పుకొనక భూమి మొదలైన నాల్గు అచేతన భూతములచేతనే ప్రపంచము సృష్టియగునని చెప్పు చార్వాకమతమును ఖండించబడినది. అట్లే యీశ్వరుని అంగీకరింపని భాట్ట ప్రాభాకరాదుల మతము నిరాకృతమైనది. మఱియు ఈశ్వరుని ఒప్పుకొనినను అతనికి సర్వ కర్తృత్వము, సర్వజ్ఞత్వము లేదను సేశ్వరసాంఖ్య మతము ఖండించబడినది.

శ్లో. సర్వవిన్నిర్మితం సర్వం కాదాచిత్కత్వ హేతుతః।
నయదేవం నోతదేవం యథాత్మే తీశ్వరానుమా॥ 12

తా. సకల వస్తువులు ప్రత్యక్షము, అనుమానము, ఆగమము (శబ్దము) అను మూడు ప్రమాణములచే సమర్థించుటకు సాధ్యమగును. అయితే యీశ్వరుడు కన్నులకు కనపడకుండుటచే ప్రత్యక్ష

ప్రమాణములచే అతనిని సాధింప సాధ్యముకాదు. దృష్టాంతము లేక యుండుటచే అనుమాన ప్రమాణములచే సాధించుటకు కాదు. ప్రతివాది వేదమును ప్రమాణమని ఒప్పుకొనుటచే ఆగమము చేతను కాదు. అందువలన యీశ్వరుడు లేడను మతము సరికాదని యుండుట సమంజసముకాదు. అని ఆశంకించినచో ఉత్తరముగా దీనిని చెప్పుదురు. అన్ని కార్యములు పూర్వము లేకుండి యిపుడు పుట్టి యుండుటచే సర్వజ్ఞుడైన యీశ్వరునిచే అవి నిశ్చయముగా పుట్టింపబడియున్నవి. అట్లుగాక యే వస్తువు నిత్యమైయుండి యీశ్వరునిచే సృష్టింపబడినదికాదో అది కాదాచిత్కము కాదని వ్యతిరేక దృష్టాంత ముండుటచే యీశ్వరు డున్నాడను అనుమానము ప్రమాణముచే నిరీశ్వరవాది ఒప్పుకొనవలసియే యున్నది.

శ్లో. బలాయ సర్వానుమానాం వేదాః స్యుర్యైర పాలితాః ।
కామాదేతాః ప్రవర్తంతే కామిన్యఇవ భర్తృభిః ॥ 13

తా. పూర్వము వేదములు ప్రమాణము కావను నిరీశ్వర మతమును వ్యతిరేక దృష్టాంతపు అనుమానముచే ఖండించిరి. ఇపుడు వేదప్రామాణ్యమును తప్పక ఒప్పుకొనవలెను. అట్లుగాక కేవలము అనుమాన ప్రమాణమును ఒప్పుకొనినచో వాది ప్రతివాదులు తమ యిచ్చవచ్చినట్లు అనుమానమును కల్పించుకొని దేనిని కావలసినను సాధింపవచ్చును. అపుడు వేదముల ప్రాబల్యమును పొందని ఆ అనుమానములు భర్త ఆజ్ఞలకు లోబడక యిష్టము వచ్చినట్లు తమ కిష్టులైన పురుషులతో విహరించు వ్యభిచార స్త్రీలవలె అగునని సాధించిరి.

శ్లో. కారణం పరిణామిస్యాద్బ్రహ్మనో చేతనత్వతః ।
నయదిత్థం నోతదిత్థం యథాక్షీర పురస్సరమ్ ॥ 14

తా. ప్రపంచమునందు చేతనముగానున్నది వికారముగల కారణముగుటలేదు. పాలు మొదలైనవి అచేతనముగా నుండుటచే వికారమునొంది పెరుగు అగును. అందుచేత ఆ పాలు పరిణామ కారణము. బ్రహ్మ చేతనమై యుండుటచే పరిణామ కారణము కాజాలదు. అందువలన బ్రహ్మయే వికారమునొంది జగత్స్వరూపముగా పరిణమించుచున్నదనుట సరికాదు. ఇటు "బ్రహ్మ పరిణామకారణం భవతి చేతనత్వాత్ యదృచ్ఛిణామికారణం తదచేతనం యథా క్షీరాదికం నతథా చేదం అచేతనం తస్మాత్ న పరిణామకారణం" అను అనుమానమును ప్రయోగించవలెను.

శ్లో. న విశ్వకృత్పశుపతిః క్రూయమాణా గుణత్వతః ।
చైత్రవత్కిం పునర్విష్ణు ర్బ్రహ్మాద్యా దాలశంకితాః ॥ 15

తా. పాశుపత, గాణపత్య, సౌర, స్కాంధ మొదలైన మతములవారు శివ, గణపతి, సూర్య, స్కాంధ మొదలైనవారు అన్నిటిని సృష్టింతురని వేద వాక్యములకు అపార్థమును చేసి సాధింతురు. ఇది సరికాదు. "సోऽరోదీత్" ఇత్యాది శ్రుతి వాక్యములు శంకరుడు దుఃఖాదిదోషముగలవాడని ప్రతిపాదించును. అందువలన యిట్టి దోషముగల శంకరుడు సమస్తమును సృష్టింపదగినవాడు కాడు. అందువలన అవివేకులు ఆపాదించు గణపతి మొదలైనవారు విశ్వకర్తలుకారు. గుణపూర్ణుడుగా నిర్దుష్టుడైన నారాయణుడు విశ్వకర్తయనుట అబాధిత సిద్ధాంతమైయున్నది.

శ్లో. నను సౌఖ్యాది మాన్నేశో దుఃఖాదిరహి తత్వతః ।
యోనైవం స్యాత్సనైవం స్యాద్యథా సంసృతిమానితి ॥ 16

తా. ద్వైతులు చెప్పునట్టి నారాయణుడు సౌఖ్యాది అనంత గుణములు గలవాడనుటను సహింపని నైయాయికుడు ఈ రీతి అనుమానముచే నారాయణుడు సౌఖ్యాద్యనంత గుణములు గలవాడు కాడని సాధించును. లోకమునందు సంసారియగు మనుష్యునందు సుఖ దుఃఖముల వ్యాప్తి కనబడుచుండుటచే అదేవిధముగా నారాయణుడు

సుఖదుఃఖాదులు గలవాడై యుండవలెను. అతనియందు దుఃఖము అజ్ఞానములు లేదని చెప్పిన సుఖాదులును లేవు. అతడు ఇట్లు అనుమానమును ప్రయోగించును. 'విమతః ఈశ్వరః సుఖాదిరహితః దుఃఖాదిరహితత్వాత్ యః సుఖాదిరహితః నభవతిసః దుఃఖాదిరహితః న భవతి యథా సంసారీ న చా యం దుఃఖాదిమాన్ తస్మాత్ న సుఖాదిమాన్'

శ్లో. ఏవం చే ద్విమతో జ్ఞానీ న భ్రాంతి రహిత త్వతః।
యః ఏవం నో న ఏవం నో భవివేత్యను మీయతే॥ 17

తా. వైశేషికుడు అనుమానముచే ఈశ్వరుని యందు సుఖాదులు లేవని సాధించినట్లయితే ద్వైతులైన మేము అనుమానముచే జ్ఞానముగలవాడు, జ్ఞానములేనివాడు అని వివాదమునకు విషయుడైన ఈశ్వరుడు భ్రాంతిలేకుండుటచే సంసారియైన మానవుని వలె జ్ఞానియు కాడు. 'విమతఃజ్ఞానీన భ్రాంతి రహితత్వాత్ యఃఏవం న సః ఏవం న యథా సంసారీ' అని.

శ్లో. సర్వజ్ఞస్యా జ్ఞతాం వేదః శ్రద్ధేయో విరుణద్ధి చేత్।
తస్యైవా మంద మానందం వదన్నా శ్రావ్య సౌకథమ్॥ 18

తా. మేము చెప్పిన అనుమానముచే ఈశ్వరునకు అజ్ఞానమును సాధించినట్లయితే అతనికి సర్వజ్ఞత్వమును సమర్థించు 'యః సర్వజ్ఞః సర్వవిత్ యస్యజ్ఞానమయం తపః' అను వేదవాక్యము దానిని నివారించునని-వైశేషికుడైన నీవు చెప్పుదువో అట్లయినచో, 'ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతికుతశ్చన. ఆనందో బ్రహ్మేతివ్యజానాత్. కోహ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ ఏష. ఆకాశః ఆనందో నస్యాత్'. అను ఈశ్వరునకు సుఖత్వమును సాధించు వేదవాక్యమును నీవు వినలేదా? నీవు ప్రమాణమని చెప్పు వేదవాక్యమును, మేము చెప్పు వేదవాక్యమును సమానము కాదా?

శ్లో. దుఃఖం పరిజిహీర్షన్యః సుఖం నో రీచి కీర్షతి।
స హంతా పతితం దుఃఖ మీ శస్యవ్య స్మరజ్జడః॥ 19

తా. ఈశ్వరుడు చేతనుడనుటను అందరు ఒప్పుకొనియున్నారు చేతనుడైన తరువాత అతనియందు సామాన్యమనుష్యునందున్నట్లు సుఖదుఃఖములయందు ఒకటి ఉండవలసినదే. సుఖము లేదని ఒప్పుకొనినచో దుఃఖమున్నదని అర్థమగును. అందువలన ఆ ఈశ్వరునియందు దుఃఖరహితసుఖ మున్నదని ఒప్పుకొనుటయే ఉత్తమము. అందుచేత ఈశ్వరుడు సుఖి అనగా దుఃఖత్వము అతనికి సంభవించును సుఖమును చెప్పు శ్రుతికి దుఃఖాభావమునందు తాత్పర్యమను వైశేషికుని మాట సరికాదు.

శ్లో. యో దుఃఖ సమవాయో ఽయంచైత్రేతే నహ్యభేదవాన్।
సమవాయః కశ్చిదీశే తదనేకత్వ మన్యథా॥ 20

తా. ఇంతవఱకు తార్కికుని 'ఈశ్వరః సుఖాదిరహితః దుఃఖరహితత్వాత్' అను అనుమానమునకు కలుగుబాధను చెప్పి ఇపుడు అసిద్ధియను దోషమును చెప్పుదురు. తార్కికులు గుణము మఱియు గుణములకున్న సంబంధమునకు సమవాయ సంబంధ మందురు. ఈ సమవాయ సంబంధము వారి మతమందు ఒకటే అయియున్నది. వారు చెప్పుచున్న సమవాయములన్ని ఒకటే అయియుండుటచే సంసారిచైత్రునందున్న దుఃఖసమవాయము ఈశ్వరుని యందున్న జ్ఞానసమవాయము ఒకటై ఈశ్వరునియందు దుఃఖసమవాయమే సంభవించుచున్నది. సమవాయములు వేర్వేరు అనునట్లయినచో తార్కికమతమునకు విరోధము వచ్చును. దీనివలన ఇది అపసిద్ధాంతము.

శ్లో. ఔపాధికోఽస్య భేదశ్చే త్సత్యో ఽసత్యః స్విదుచ్యతామ్।
తద్ద్వయం చోక్తదోషం హిమాయి వన్మావదే త్పరమ్॥ 21

తా. తార్కికుడు అనేక వస్తువులందున్న సమవాయము

ఒకటైనను చైత్ర మైత్రాది ఉపాధి (ఆశ్రయము) భేదముచే ఆ సమవాయము వేర్వేరని యొప్పుకొనును. ఆకాశము వేరే కాకున్నను ఘట మఠములను ఆశ్రయముల భేదముచే ఘటాకాశ మఠాకాశమనుటయే. అందువలన చైత్రునందున్న దుఃఖ సమవాయము నీవు చెప్పినట్లు ఈశ్వరునియందు లేదు. ఈశ్వరునందున్న జ్ఞానసమవాయము మైత్రునందు లేదు. ఇట్లు ఈశ్వరునియందు దుఃఖసమవాయము లేకుండుటచే దుఃఖ రహితత్వ అనుమానమునకు అసిద్ధిదోషము చెప్పియుండుట సరికాదని ఆశంకించినచో దానినెట్లు నివారింతురు. తార్కికుడైన నీవు సమవాయమునకు ఔపాధిక భేదమును చెప్పెదవు కదా ఆ భేదము సత్యమా! అబద్ధమా! చెప్పుము. సత్యమయిన సమవాయములందెల్ల భిన్నభిన్నములనబడినదై ఏకమను నీ సిద్ధాంతమునకు విరోధము వచ్చుచున్నది అబద్ధమనినచో సమవాయములందెల్ల ఒకటొకటై దుఃఖ సమవాయము ఈశ్వరునియందు రావలసినదిగా వచ్చి దుఃఖరాహిత్యానుమానము అసిద్ధమగును. ఇట్లు రెండుపక్షములయందును దోషములు సంభవించును. మాయావాదివలె సదసద్విలక్షణమను పక్షాంతరమును ఆశ్రయించువాడవినచో సత్తు కాదు, అసత్తు కాదు, విలక్షణమను విరుద్ధమైన మాట మాయావాదికి భూషణమే కాని తార్కికుడైన నీకు కాదు. ఇట్లు మూడవపక్షము నీయకుండుటచేతను, పక్షద్వయమందు చెప్పినట్టి దోషమును నివారించుటచేతను సమవాయమునకు భేదము చేరుటలేదు. అందుచే ఈశ్వరునియందు దుఃఖసమవాయము వచ్చుటచే సౌఖ్యరాహిత్య సాధనము సరికాదు. అందువలన మేము చెప్పినట్లు ఈశ్వరుడు సుఖాద్యనంతగుణాశ్రయుడనుటయే యుచితము.

శ్లో. బ్రూషు రౌపాధికం భేదం జ్ఞానాదీనాం యదాత్మనః।
నీ త్యానయా తన్నిరాసాత్స్వ తస్త్రస్యానంత ధర్మతా॥ 22

తా. సమవాయములకు ఔపాధిక భేదము లేదు. అన్ని

సమవాయములు ఒకే విధము ఔపాధిక భేదము నిరాకరింపబడినది. ఇందువలన తార్కికుడు చెప్పిన పరమాత్మని జ్ఞానాదుల ఔపాధిక భేదము లేదనునది సాధించినట్లయినది. ఇందువలన వాత్మ గుణములకు స్వాభావికముగనే భేదమున్నది. పరమాత్మ యనంత గుణములు గలవాడనుటయే సిద్ధమైనది.

శ్లో. గుణాదిభేదే సంబంధ మపేక్ష్య వ్యనవ స్థితేః।
విశేష మాత్రేణానంత్యం గుణానాం కోవిదే విభోః॥ 23

తా. వైశేషికులు ఘటము మఱియు దాని కపాలములు అవయవావయవులును, గంధము మఱియు పృథ్వి యను గుణ గుణులును చలనక్రియ మఱియు ఆ క్రియగల ద్రవ్యము ఘటత్వము మఱియు ఘటమును జాతివ్యక్తులు, విశేష నిత్యద్రవ్యములకు సమవాయమను సంబంధమును ఒప్పుకొందురు. ఇందువలన గుణ గుణులకు భేదమున్నదనుట యగును. దీని నిట్లు ఖండింతురు. గుణ గుణులకు భేదము ఒప్పుకొనినపుడు ఆ గుణ గుణులకు భేదమునకు పరస్పర సంబంధమును ఉద్దేశించి అనవస్థాదోషము వచ్చుటచే భేదమును ఒప్పుకొనకూడదు. అనగా గుణ గుణులకు వేరైనది యనుటయందు విశేష్యము, భేదవిశేషణము వీనికి పరస్పర భేదమును అంగీకరింపవలెను. భేదమును ఒప్పుకున్నపుడు విశేష్య విశేషణ భావము కూడదు. ఆ భేదమునకు గుణ గుణులకు భేదమున్నదను అనవస్థ సంభవించును. కావున మీ మతమందు గుణ గుణులకు భేదమును తప్పక ఒప్పుకొనవలసినదే. ఒప్పుకొనకుండిన ఈశ్వరుడు గుణము గలవాడు కాజాలడు. మఱియు గుణములకు పరస్పర భేదము లేదనచో ఆ గుణములు అనంతమనునది సరిపోవుట లేదు. ఇట్లు భేదమును తప్పక ఒప్పుకొనవలసియుండుటవలన మీ మతమునందును అనవస్థా దోషము సంభవించును. అనగా మేము భేదమును ఒప్పుకొనుట లేదు. దానికి బదులుగా భేదము లేని వస్తువునందు భేదవిశేషమైన

అనేక వ్యవహారములకు కారణమైన విశేషణమును ఒప్పుకొందుము. అందువలన వ్యాప్తుడైన నారాయణుని గుణములు అనంతమని సిద్ధమై అతనికి అనంత గుణత్వము ఆనందాదులు గుణములు. ఈశ్వరుడు గుణము గలవాడు. ఆనందాదులు భోగ్యములు. ఈశ్వరుడు భోక్తయనుట సంభవించును.

శ్లో. మన్యంతే శూన్యమేవాన్యే తత్త్వ మాగమ వైరిణః।
మతా మాధ్య మికాస్తేఽపి వ్యక్తాశ్ఛన్నా ఇతిద్వయే॥ 24

తా. భగవంతుని గుణములు అనంతమనుటను సహింపని బౌద్ధులకు, మాయావాదులకు (అద్వైతులకు) పరాపర ప్రమేయ విషయమందు వ్యత్యాసములే మాయావాదులు శూన్యవాదులని సమర్థించుటకొఱకు శూన్యవాదుల మత ప్రభేదములను చెప్పుదురు. వైశేషికులుగాక ఇతరులైన వేదద్వేషులైన మాధ్యమికులను బౌద్ధులు శూన్యమే పరతత్త్వమందురు. వారియందు స్పష్టులు, గుప్తులని రెండువిధములు. ఆ గుప్తులే మాయావాదులు అనగా, మాధ్యమికులు స్పష్టముగా శూన్యము పరతత్త్వమని చెప్పుదురు. అద్వైతులు దానిని గుప్తముగా చెప్పుదురు.

శ్లో. శూన్యం బ్రహ్మ హ్యాయేనా హుః స్వాంశ్చ వేదాంతినో ఽభ్యధుః।
అతత్త్వా వేదకం వేదం వదంత శ్చరమే ఖలాః॥ 25

తా. ఇపుడు బ్రహ్మను ఒప్పుకొనియున్న మాయావాదులు శూన్యవాదులనుటయు, వేదద్వేషు లనుటయు ఎట్లనుటను వివరింతురు. వేదము మంత్ర, బ్రాహ్మణ ఉపనిషత్తులను మూడు విధములై యున్నది. వానియందు మంత్ర, బ్రాహ్మణములు పరతత్త్వమును బోధించుట లేదు. ఉపనిషత్తులే పరతత్త్వబోధకములు. శూన్యమే బ్రహ్మమనుకొను బౌద్ధులవలెనున్న మాయావాదులు దుష్టులు. వారు ఇట్లు వేదద్వేషులైయున్నను తాము వేదాంతులందురు.

శ్లో. పరతత్త్వ వివర్తత్వా దపరస్యా ఖిలస్య చ।
అవిశేషత్వ తశ్చాస్య నాం తరంతర మేతయో॥ 26

తా. భూమి మొదలైన అపరతత్త్వములకు పరతత్త్వమే మూలకారణమై యుండుటచేతను బ్రహ్మయందు శూన్యమునకంటె విశేషము లేకుండుటచేతను ఈ బౌద్ధమాయావాదిమతముల నడుమ పరతత్త్వ అపరతత్త్వ విషయమందు భేదములేని కారణమున యీ రెండుమతములు ఒకటే అగుచున్నవి.

శ్లో. అఖండఖండనన్యాయా నఖండమపి ఖండయన్।
అఖండ యదఖండజ్ఞో ద్వయాంశ్చా ఖండలద్విషః॥ 27

తా. శ్రీ పూర్ణప్రజ్ఞులు బౌద్ధ మాయావాదుల సిద్ధాంతములను ఖండించిరి. ఇట్లు వారు పరతత్త్వము విశేషములేనిది అనుటకు ప్రమాణము లేదనుటను నిరూపించి ఇంద్రుని శత్రువులైన దానవుల వలెనున్న బౌద్ధులను మాయావాదులను ఖండించిరి.

శ్లో. విమతం కారణం నస్యా దసత్త్వా న్నయదీ దృశమ్।
నేదృశం తద్యథా కుంభకర్తే త్యత్రాను మీయతే॥ 28

శ్లో. అంఘో (అహో) తాపసనో శూన్యం కారణం కుంభకర్తృవత్।
యత్సం వృత్యుత్థితం విశ్వం తత్కారణ మితీర్యతే॥ 29

తా. ఓ బౌద్ధమునీ! కొందరు ఒప్పుకొని, కొందరు ఒప్పుకొనక వివాదవిషయమైన శూన్యము అసత్ (లేకుండునది) అందుచేత అది జగత్తుకు కారణము కాజాలదు. లోకమునందు కుమ్మరివాని వలె సత్తయియున్నదే కారణమగును. అసత్తు కాదు. 'విమతం శూన్యం కారణం నభవతి అసత్త్వాత్. యత్ కారణం తత్ సత్

యథా శుక్తిరజతాదయః" అని అనుమాన ప్రయోగము. దీనికి శూన్యవాది ఈ రీతి సమాధానము చెప్పును. "శూన్యము శుక్తిరజతమువలె జగత్తునకు కారణమని నా మతము కాదు. శూన్యపు అజ్ఞానముచే జగత్తు తప్పుగా కనబడును. అందుచేతనే శూన్యము జగత్తునకు కారణమని చెప్పుదును. ఎట్లన:- ముత్యపుచిప్పను చూచి మానవుడు భ్రాంతిచే అది వెండియని భ్రమించును. ఆ వెండి యను జ్ఞానమునకు ముత్యపుచిప్ప కారణమగునట్లు శూన్యతత్త్వమును బాగుగా తెలియకుండుటచే అది ప్రపంచమునకు కారణమని చెప్పుదును. శుక్తిరజతమువలె శూన్యము ప్రపంచమునకు కారణమని చెప్పుట లేదు".

శ్లో. ఏవం చేత్త్వాదృశం మాస్మ బ్రవీః శూన్యం కథంచన।
అయుక్తం త్వదధిష్ఠానం వ్యుత్పిత్సస్వ గురోర్గృహే॥ 30

తా. శూన్యమును బాగుగా తెలిసికొనుటచేతనే జగత్తు తోచును. అట్లే జగత్తునకు శూన్యము కారణమని నీవు చెప్పినట్లయినచో శూన్యమును కారణమని యే రీతిచేతను చెప్పవలదు. నీవు చెప్పు శూన్యము వాసస్థానము. కారణము కాదు. నీకు కారణాధిష్ఠానముల భేదము తెలియదు. అందుచేత గురువుయొక్క యింటికి పోయి వాటి భేదము తెలిసికొనగోరుము.

శ్లో. వివాదస్య పదం న స్యాదధిష్ఠాన మసత్త్వతః।
వైధర్మ్యే ణైష దృష్టాంతః శుక్త్యాది పదితీర్యతే॥ 31

తా. శూన్యవాది శూన్యమునకు కారణత్వమును చెప్పుట లేదు. అది అధిష్ఠానమందును ముత్యపుచిప్పను చూచి వెండియని అనుకొనినపుడు ముత్యపుచిప్పకంటె వేరైన వెండి యెట్లు నిజముకాదో అట్లే అధిష్ఠానమైన శూన్యముకంటె జగత్తు నిజము కాదు. వివాద విషయమైన శూన్యము అసత్తగుటచే అధిష్ఠానము కాజాలదు. వైధర్మ్యముచే (విరుద్ధధర్మము గలదగుటచే) ముత్యపుచిప్ప దృష్టాంత

ముగా చెప్పుదును. "వివతం శూన్యం జగదారోపాధిష్ఠానం న భవతి అసత్త్వాత్ యత్ ఆరోపాధిష్ఠానం తత్ సత్ యథా రజతాద్యారోపిత శుక్త్యాది" అను అనుమానప్రయోగము.

శ్లో. అతత్త్వ వేదకం మానమితి స్వవ్యాహతం యతః।
తద్వాదీ తేన వేదస్య సోఽభిప్రైత్య ప్రమాణతామ్॥ 32

తా. బౌద్ధ మాయావాదుల మతములందు విశేష భేదము లేకుండుటచే ఒకటియని చెప్పియుండుట యుక్తము కాదు. బౌద్ధులు వేద ప్రామాణ్యమును ఒప్పుకొనుట లేదు. మాయావాదులు వేద ప్రామాణ్యమును ఒప్పుకొనుదురు. అందువలన విశేషమున్నదను విషయము చెప్పినచో మాయావాదులు వేదముల తత్త్వమును తెలుపుట లేదు. అయథార్థవిషయమును తెలుపుదురు. ప్రమాణమైయున్నదని చెప్పుదురు. ఈమాట నా తల్లి చెడ్డది అనునట్లు ఒకదాని కొకటి విరుద్ధమైయున్నది. అందువలన వేదము తత్త్వమును తెలుపుట లేదు. అయథార్థ విషయమును తెలుపునని చెప్పు మాయావాది బౌద్ధునివలె వేదము ప్రమాణముకాదని ఒప్పుకొనినయట్లే అగును.

శ్లో. యం తత్త్వవేదకం వేద వేదాంశం వేదదూషకః।
తత్త్వస్యా వర్ణనీయత్వాత్స తత్త్వవేదకః కథమ్॥ 33

తా. మాయావాదులు, మంత్ర బ్రాహ్మణ రూపమైన వేద భాగము మిథ్యాభూతమైన ప్రపంచమును బోధించును. ఉపనిషత్తు మాత్రము బ్రహ్మతత్త్వమును బోధించునందురు. బ్రహ్మ వారి మతమందు దేనిచేతను చెప్పుటకు శక్యముకాదని ఒప్పుకొనియుండుటచే ఉపనిషత్తు బ్రహ్మవాచకము కాజాలదు. అందువలన మాయావాది మంత్ర బ్రాహ్మణములు మిథ్యాభూతమైన ప్రపంచమును బోధించుననుటచే ప్రమాణములు కావు. ఉపనిషత్తులు అవర్ణనీయమైన బ్రహ్మను ప్రతిపాదించును అనుటచే నిర్విషయములుగా ప్రమాణములు కావు. అందువలన మాయావాదులు వేదదూషకులైరి.

శ్లో. లక్షణాభిః ప్రవర్తంతే వాక్యాని తిసృభిర్యది।
విషయత్వం లక్షణానాం తస్యైవా నిష్టమాగతమ్॥ 34

తా. మాయావాది తత్త్వావేదకమని ఒప్పుకొనియున్న వేద వాక్యములు అభిధావృత్తిచే బ్రహ్మను ప్రతిపాదింపకున్నను 'జహత్, అజహత్, జహదజహత్' అను మూడు విధములైన లక్షణములచే బ్రహ్మను ప్రతిపాదించుటచే నిర్విషయము కాకున్న కారణము అవి తత్త్వావేదక ప్రమాణములు అని చెప్పియున్నది సరియని చెప్పినచో దానిని ఖండింతురు. వేదవాక్యములు మూడు విధములైన లక్షణములచే బ్రహ్మను ప్రతిపాదించును అని చెప్పుటవలన బ్రహ్మకు లక్షణా విషయత్వము వచ్చినది. అనగా సవిశేషుడయ్యెను. ఇది అద్వైత సిద్ధాంతమునకు విరోధమగుటచే అపసిద్ధాంతమైనది.

విశేష విషయము

ఒక శబ్దముచే మఱియొక శబ్దము అర్థమును తెలుపవలసినచో వృత్తి ఆవశ్యకము. ఈ ఆవృత్తి శక్తి (అభిదా) లక్షణా, వ్యంజనా యని మూడు విధములు. వ్యంజనావృత్తిని తార్కికులు మొదలైన శాస్త్రకారులు అంగీకరింటలేదు. ఈశ్వరసంకేతమే శక్తి. ఘట మను శబ్దము ఈ శక్తియను వృత్తిచే కుండయను అర్థమును బోధించును. ఇచట ఘటశబ్దము వాచకఘటమను పదార్థము వాచ్యము; ఈ శక్తిచే బోధించుటకుగాని అర్థమును లక్షణావృత్తి బోధించును. ఎట్లనగా 'గంగాయాంఘోషః' గంగా ప్రవాహమునందు గొల్లపల్లె యున్నది. ఈ యర్థము అసంగతమగును. అందువలన ప్రవాహమను శక్యార్థపు సంబంధము తీరమునందుండుటచే లక్షణావృత్తి గంగా తీరమునందు గొల్లపల్లె యున్నదని సరియైన యర్థమును తెలుపును. ఈ లక్షణావృత్తి జహల్లక్షణా, అజహల్లక్షణా, జహదజహల్లక్షణా అని మూడు విధములు. శక్యార్థ (వాచార్థ) మును త్యజించి లక్ష్యార్థమును మాత్రము బోధించును. జహల్లక్షణా గంగాయాం ఘోషః అనునది దీనికి ఉదాహరణము. ఇచట

ప్రవాహరూప శక్యార్థమును త్యజించి దాని సంబంధమున్న తీర రూపార్థమును మాత్రము బోధించుటచే జహల్లక్షణాయైనది. శక్య లక్ష్య ఉభయార్థమును బోధించునది అజహల్లక్షణ. దీనికి 'కాకేభ్యో దధిరక్షతాం' అనునది ఉదాహరణము. ఇచట కెలుగును పాడుచేయు కాకి రూపశక్యార్థము మఱియు పిల్లి మొదలైన లక్ష్యార్థమును బోధించుటచే అజహల్లక్షణాయైనది. శక్యార్థపుధర్మమును మాత్రము (శక్యతావచ్ఛేదకమును) త్యజించి వ్యక్తిమాత్రమును బోధించును. జహదజహల్లక్షణా. దీనికి (మాయావాద సాంకేతిచే) తత్త్వమసియను వేదాంతవాక్యము ఉదాహరణము. ఇచట యుష్మచ్ఛబ్దవాచ్యుడైన జీవుని ధర్మజీవత్వము, తచ్ఛబ్దవాచ్యుడైన బ్రహ్మధర్మము బ్రహ్మత్వము వీనిని త్యజించి కేవలము వ్యక్తులైన జీవబ్రహ్మలకు అభేదమును చెప్పుటచే ఇది జహదజహల్లక్షణా అయినది.

శ్లో. కించా ఖండే ఽత్ర వాక్యాని కించి ద్వేదయతే నహి।
తాన్యథ్య ధురభావంచే జ్ఞాద్యాదే స్తన్నశోభతే॥ 35

తా. బ్రహ్మయందు భేదము లేదు. అతనియందు సత్యం జ్ఞానం ఇత్యాది వేదవాక్యములు సత్యత్వము మొదలైన యే విశేషణములను చెప్పుట లేదు. దీనివలన బ్రహ్మ నిర్విశేషుడగునని చో ఆ వేదవాక్యములు బ్రహ్మయందు జనిత్వాద్యభావమును చెప్పునవి. దీనివలన నిర్విశేషణములు కావని చెప్పుదువే! అదియు బాగలేదు.

శ్లో. అభావ భావస్యా భావాద్భావ రూపస్య తస్యతు।
భావా భావ విశేషాణామ భావద విశేషిణః॥ 36

తా సత్యజ్ఞానాది వేదవాక్యముల అర్థమైయున్న అసత్యత్వాద్య భావములు బ్రహ్మస్వరూపముల అథవా బ్రహ్మయొక్క విశేషములో! బ్రహ్మస్వరూపము లనగా బ్రహ్మ అభావరూపుడా గాక. దీనిని అపసిద్ధాంత మందురు. భావాత్మకుడైన బ్రహ్మ అభావరూపుడు కాజాలడు. విశేషములు లేని ఆ బ్రహ్మయందు

భావాభావ విశేషములు లేవు. అనిన తరువాత సత్యజ్ఞానాది వేద వాక్యములు నీ మతమువలె అతత్త్వావేదకములుగా ప్రమాణములు కావు.

శ్లో. యోవేద వేదితార్థానాం నిత్యసంత్యాగ సంశ్రవీ।
వేదబాహ్యో విపశ్చిద్భిరేష నిశ్చీయతాం తతః॥ 37

తా. వేదములు ప్రపంచము సత్యము, విష్ణువు అనంత గుణములు కలవాడు, నిర్దోషుడని ప్రకటించును. మాయావాది తాను వీనిని ఒప్పుకొననని ప్రతిజ్ఞ చేసియున్నాడు. బౌద్ధుడు వేదమునే ఒప్పుకొనడు. అందువలన వేదబాహ్యుడు. ఇతడు నొప్పుకొనినను అది తెలిపియున్న అర్థము అబద్ధమని చెప్పుటచే బౌద్ధునివలె వేదబాహ్యుడనే పండితులు నిర్ణయింపని.

శ్లో. జ్యాయసో దూషణేనైవ దూర్తమ్మన్యో ఒపిదూషితః।
పక్షయో రవిశేషత్వా దేతయోః సద్విపక్షయోః॥ 38

తా. బౌద్ధులు మాయావాదు లిద్దరు పై చెప్పినట్లు వేదబాహ్యులు. వీరి సిద్ధాంతములు సజ్జనులకు విరుద్ధమైనవి. మొదట శూన్యవాదిని ఖండించియుండుటచే అతడే శ్రేష్ఠుడు. వానిని ఖండించుటచే తాను వంచకునివలె మాయావాదిని ఖండించినదానితో సమానము.

శ్లో. అసత్వా దిత్యసౌ హేతు రసిద్ధో బ్రహ్మవాదినః।
మేతి భాణ్య విశేషత్వాదే తయోః బ్రహ్మశూన్యయోః॥ 39

తా. మాయావాది ఒప్పుకొనియున్న బ్రహ్మకు, బౌద్ధుని శూన్యమునకు వ్యత్యాసము లేదు. అందువలన బ్రహ్మను సత్యమని అంగీకరించియున్న ఆ మాయావాది మతమందు అసత్వాత్ అను నీవు ప్రయోగించియున్న హేతువు అసిద్ధమని చెప్పకూడదు.

శ్లో. సోఽంగీకరోతి చేత్సత్త్వం బ్రహ్మణఃస్యా ద్విశేషితా।
నచేత్ప్రాప్తం పారిశేష్యాద సత్త్వం న నిరస్యతు॥ 40

తా. మాయావాది బ్రహ్మకు శూన్యమునకంటె వ్యత్యాసమును చెప్పవలసినచో సత్త్వమును ఒప్పుకొనవలెను. ఇట్లు ఒప్పుకొనినచో బ్రహ్మ సవిశేషుడగును. సత్త్వమును ఒప్పుకొనకున్నచో దానికి విరుద్ధమైన అసత్త్వము పరిశేషప్రమాణముచే సంభవించును. దాని నిరాకరించుట ఉచితముకాదు. అసత్త్వమును ఒప్పుకొనినచో పూర్వము చెప్పిన అసత్త్వహేతువు అసిద్ధమని చెప్పుట యుక్తము కాదు. ఇట్లు రెండు మార్గములచేతను తొందరవచ్చును.

శ్లో. విగీతం న విచార్యం స్యాన్నభావ్యం నఫలప్రదమ్।
శూన్యం బ్రహ్మద్య మద్వైతం విధిధీ గోచరోనయత్॥ 41

తా. మాయావాది బ్రహ్మ అసత్ అనగా ఆ బ్రహ్మ ఉన్నాడను జ్ఞానమునకు విషయుడగుట లేదు. అపుడు అట్టి సత్ అథవా అసత్ అను వివాదవిషయుడైన బ్రహ్మ శ్రవణమననాది విచారమునకు యోగ్యుడు కాజాలడు. ధ్యానయోగ్యుడు కాజాలడు. ధర్మము మొదలుకొని మోక్షాంతమైన యిష్ట ఫలమును ఇచ్చువాడు కాజాలడు.

శ్లో. ఖ పుష్పవదఖండత్వా ద్వ్యతిరిక్తం విదర్శనమ్॥
ప్రమాణాది వదిత్యేవ మూహనీయం యథేప్సితం॥ 42

తా. ఆకాశపుష్పము ఖపుష్పశబ్దముచే వాచ్యమైనను అది లేకుండుటచే విధివిజ్ఞానమునకు విషయము కాజాలదు. అట్లే మాయావాదుల బ్రహ్మశూన్యవాదుల శూన్యము, విజ్ఞానవాదుల విజ్ఞానము, వైయాకరణుల స్ఫోటము (కాలము) ఇవి నిర్విశేషములగుటచే విధిజ్ఞానమునకు విషయముగుటలేదు. దీనికి ఈ అనుమానమందున్న సాధ్యసాధనములులేని యిష్టమువచ్చిన ప్రమాణము ప్రమేయాదు

లను వ్యతిరేకదృష్టాంతముగా చెప్పవలెను. అనుమానప్రయోగము ఇట్లున్నది. 'విమతంబ్రహ్మాద్యం శ్రుతిమీమాంసాదిభిః విచార్యం న భవతి శ్రుత్యాద్య విషయత్వాత్ ఖపుష్పవత్, విమతంబ్రహ్మాద్యం ధ్యేయంనభవతి నిరాకరత్వాత్ ఖపుష్పవత్, విమతం బ్రహ్మాద్యం పురుషార్థప్రదం న భవతి అసద్విషయత్వాత్ అశ్వశృంగవత్, యత్ విచార్యః భావ్యం ఫలప్రదం వా తత్స దేవదృష్టం ప్రమాణాది వత్' అని వ్యతిరేక దృష్టాంతము.

శ్లో. ఆమ్నాయా నామమానత్వే ధర్మాదేర ప్రమాణతా।
ధర్మాద్య భావేనో మానం ప్రత్యక్షైక ప్రమాణినః॥ 43

తా. నారాయణుడు అనంతగుణములుగలవాడను విషయమందు మనుష్యుడు రచించని ఋగ్వాదివేదములు ప్రమాణమని ఒప్పుకొనవలసియే యున్నది. అట్లు ఒప్పుకొనకున్నచో కన్నులకు కనపడకున్న ధర్మము మొదలైనవి ఉన్నవనుట సరికాదు (ప్రమాణముకాదు) అని తేలినది. ఏలయన అది అతీంద్రియములగుటచే ప్రత్యక్ష ప్రమాణవేద్యము కాదు. అనుమానముచే వాని అభావమును సాధింపవచ్చును. అందువలన వానిని తెలియుటకు ఆగమమే సాధనమైన ప్రమాణమని తెలియవలెను. ప్రత్యక్షమొకటే ధర్మాదులయందు ప్రమాణము అను చార్వాకుడు కన్నులకు కనబడని ఆ ధర్మాదులయందనుటను ప్రత్యక్షముచే తెలియుటకు అసాధ్యమగుటచే ఆగమముచేతనే తెలియవలసి యున్నది. అందువలన ఆగమమును ప్రమాణమని ఒప్పుకొనవలసియే యున్నది.

శ్లో. న పౌరుషేయం వచనం ప్రామాణ్యేన వినిశ్చితమ్।
పౌరుషే యత్వతోయ ద్వద్వాక్య మున్మత్తభాషితమ్॥ 44

తా. వేదమును ఒప్పుకొనకున్నను ఆప్తులైన సర్వజ్ఞ బుద్ధాదుల మాటచే ధర్మాదులను తెలిసికొనెదము అని శూన్యవాది చెప్పినచో దానికి ఇట్లు ఉత్తరమొసగెదరు. ప్రపంచమునందు

పిచ్చివానిమాటయు మనుష్యునిమాట యగుటచే ప్రమాణము కాదనునట్లు బుద్ధాది మనుష్యుల మాటయు ప్రమాణముకాదు. అందువలన ధర్మాదులను తెలిసికొన సాధ్యముకాదు. అనుమాన ప్రయోగ మిట్లున్నది. "విమతం బుద్ధాది ప్రణీతవాక్యం ధర్మాదౌ మానం న భవతి పౌరుషేయత్వాత్ యద్యత్ పౌరుషేయంవాక్యం తత్తత్ ధర్మాదౌ న మానం యథా ఉన్మత్తవచనం".

శ్లో. విమతః పురుషోఽజ్ఞస్యా త్స్యాచ్చాసౌ విప్రలంభకః।
పుంస్త్వాచ్చైతవదిత్యస్తా సార్వజ్ఞే కేవలానుమా॥ 45

తా. ఇపుడు బుద్ధుడు సర్వజ్ఞుడు కాడనుటను సాధించుదురు. శూన్యవాది సర్వజ్ఞుడని, మఱెవరును సర్వజ్ఞులు కారని వివాదవిషయమైన బుద్ధుడే మనుష్యుడగుటచే సామాన్యచైత్రుడని మనుష్యునివలె అజ్ఞానియు, వంచకుడునగుగాక, ఇట్లే బుద్ధుని సర్వజ్ఞత్వ విషయమందు శూన్యవాది చెప్పు వేదము సహాయములేని అనుమానము ఈ రీతిగా యున్నది. 'ధర్మాదయః కస్యచిత్ప్రత్యక్షాః వస్తుత్వాత్ ఘటవత్'.

శ్లో. దుఃఖా(ఖీ) కరోతియద్దైవం దుశ్శాస్త్రైషోగ్ర ఆగ్రహః।
దుఃఖాకరోతి ఘోరపిస్యా ల్లోకోఽతస్తద్వతాం ధ్రువః॥ 46

తా. దుష్టశాస్త్రములయందు (అత్యంత) భయంకరమైన హఠముగల యెవరు తమ హఠముచే వేదాది ఆగమములచే ప్రతిపాద్యుడైన భగవంతుని వేరే విధముగా భావించి యుపాసన చేయుదురో వారు వెనుకకు తిరుగలేని భయంకర దుఃఖమును గల్గించు అంధఃతమస్సును చేరి దుఃఖపడుదురు.

శ్లో. అస్మాకే ఉపేక్షితే పక్షేమోక్షం ద ద్యా దధోక్షజః।
యత్ర స్వానం దినః సంతః సేవంతే విషయాన్ బహూన్॥ 47

తా. ముక్తినిపొందిన సజ్జనులు వైకుంఠలోకమందు స్వరూప సుఖము ననుభవించుచు అనేక విధములైన విషయములను అనుభ వింతురు. మన వైదికసిద్ధాంతమును అనుసరించి ఉపాసన చేసినపుడు వారికి శ్రీమన్నారాయణుడు అట్టి మోక్షసుఖముల నిచ్చును.

శ్లో. స్వవ్యాహత్యాది నోపేక్ష్యా ముక్తిర్యా నిర్విశేషి(ష)తా।
కదేత్యాద్యను యోగేఽస్యా విశేషస్స్యా స్వనూత్తరే॥ 48

తా. ముక్తి యెప్పుడగునని మాయావాదిని ప్రశ్నించినపుడు అతడు అభేదజ్ఞానము పరిపక్వమైన వెంటనే నిర్విశేషబ్రహ్మభావము ముక్తియని ఉత్తరమొసగును. అపుడు ముక్తికి ఐక్యజ్ఞానోత్తరకాల సంబంధము మొదలైన విశేషము వచ్చుటచే ముక్తి నిర్విశేషమైన దనుమాట పరస్పర విరుద్ధము కాగలదు. ఉత్తరమొసగక ఊరకున్నచో అనుక్తియను నిగ్రహస్థానమగును. అందువలన నిర్వి శేషమోక్షమును ఒప్పుకొనకూడదు.

శ్లో. అపిబుద్ధ్యాది రహితః పురుషార్థీ న సర్వదా।
నిఖిలానుభవా భావాత్ పుత్తలీకా పురోగవత్॥ 49

తా. వైశేషికుడు ముక్తునకు, బుద్ధి, కన్ను మొదలైన ఇంద్రియములు, వాని విషయానుభవములు లేవనును. లోపలి, వెలుపలి జ్ఞానలేశము లేని ముక్తజీవుడు బొమ్మవలెనై ధర్మాది పురుషార్థము గలవాడు కాజాలడు.

శ్లో. జ్ఞానప్రయత్న వాంఛావా నీశో నహ్యా శుభం భ(ప్ర)జేత్।
స్వ సామర్థ్యేన తేనైవతం చ కుర్యాత్పతాదృశమ్॥ 50

తా. వైశేషికులు ముక్తుడు జ్ఞానాదులు లేనివాడని చెప్పునది యుక్తివిరుద్ధమైయున్నది. ఎట్లనగ:—వారు ఈశ్వరుడు జ్ఞానేచ్ఛా కృతులు గలవాడందురు. అట్టి యీశ్వరుడు అనిష్టమును పొంద జాలడు. అతడు తన స్వంతశక్తిచే యీశ్వరుడై యుండుట అతడు

గన సామ్యమును పొంది ముక్తుడైన జీవుడును తనవలెనే జ్ఞానేచ్ఛాకృతులు గలవానిగ నే చేయును. అనిన తరువాత వైశే షికులు చెప్పునట్లు యీశ్వరుని సామ్యమును పొందిన ముక్తుడు బుద్ధ్యాదులు లేనివాడనుట యుక్తివిరుద్ధమగును.

శ్లో. దుఃఖవ్యాప్తం సుఖంబద్ధే దృష్ట్వాముక్తే నిరస్యతా।
స్వరూపంచ నిరస్యేత శూన్యవాదీ తదా భవేత్॥ 51

తా. సంసారి దుఃఖమై యుండును. దానిని చూచి దుఃఖ మున్నచో సుఖము. సుఖమున్నచో దుఃఖము అని సుఖదుఃఖములకు వ్యాప్తియుండుటచే దుఃఖము లేని ముక్తుని యందు స్వరూపము లేదని ఒప్పుకొనవలసినదే. అపుడతడు శూన్యవాదియే యగును.

శ్లో. నను ప్రతిపన్నః స్యాదూర్మిమాన్ దేహవత్త్వతః।
చైత్రో యథేత్యుపాధిః స్యాత్తత్ర చాశుద్ధ దేహితా॥ 52

తా. వైశేషికుడు ఇట్లు శంకించును:- ముక్తునకు బుద్ధ్యాదులు ఉన్నవని అంగీకరించినచో ఆ బుద్ధ్యాదులకు ఆశ్రయమైన దేహ మున్నదని ఒప్పుకొనవలసి యుండును. అట్లు ఒప్పుకొనినపుడు ముక్తుడు ఆరు ఊర్ములుగలవాడగును. ఊర్మిమత్త్వమునకు ముక్తత్వ మునకు పరస్పర విరోధమున్నది. అందువలన ముక్తునకు దేహము లేదని చెప్పవలసియున్నది. అట్లు దేహము లేకున్నచో జ్ఞానే చ్ఛాదులు లేకుండును. అందువలన పూర్వము చెప్పిన జ్ఞానేచ్ఛాకృతి గల ధర్మము నీవుజాలదు అని. దానికిట్లుత్తరమిచ్చెదరు. నీవు విప్రతిపన్నః ఊర్మిమాన్ స్యాత్ దేహవత్త్వాత్ చైత్రః యథా అని అనుమానమును చెప్పవలెను. ఈ అనుమానమందు అశుద్ధదేహిత్వ మనునది ఉపాధియగును. ఉపాధియనగా సాధ్యసాధ్య వ్యాప్యముగా సాధనావ్యాప్యమైయున్నది. పర్వతో ధూమవాన్ వహ్నేః అను అనుమానమందు ఆర్ద్రేంధనత్వం అనునది ఉపాధి. ఇది సాధ్యమైన ధూమమున్న స్థలమందు ఉండుటచేతను, వహ్నియను హేతువున్న

క్రాగిన యినుము ముద్దయందు లేకయుండుటచేతను సాధ్యము, వ్యాప్యము, మఱియు సాధనావ్యాప్యమై ఉపాధి యగును. ఇదే రీతి యిచట అశుద్ధ దేహిత్వమనునది ఊర్మ్ములుగల సంసారియందుండుట చేతను, దేహమున్న యీశ్వరునియందు లేకుండుటచేతను, ఉపాధి యైనది. అందువలన ఇట్టి ఉపాధి సహిత హేతువుచే ఊర్మిమత్త్వమును సాధింప సాధ్యము కాదు. అందువలన నీ యిష్టము నెరవేరదు. అదికాక వివాద విషయుడైన ముక్తుడు ఆరు ఊర్మ్ములు లేనివాడు. అశుద్ధ దేహము లేకుండుటచే ఈశ్వరునివలె అను అనుమానముచే ఊర్మియొక్క అభావమే సిద్ధించును. ఊర్మ్ములు అస్తి, జాయతే, వర్ధతే, క్షీయతే, హ్రసతి, నశ్యతి, అథవా అశన, పిపాస, రాగ, ద్వేష, శోక, మోహములను ఆరు.

శ్లో. అనైకాంతికా హేతో ర్దేహవత్త్వా దధీశితుః।
సో ఽదేహశ్చే దనీ చ్ఛాదిర్భవేచ్ఛశ విషాణవత్ ॥ 53

తా. పూర్వము దేహవత్త్వాను మానమందు ఉపాధిని చెప్పి ఇపుడు వ్యభిచారమను దోషమును చెప్పుదురు. ఇచట 'విమతః జీవః ఊర్మిమాన్ దేహవత్త్వాత్ యథాచైత్రః' అను అనుమానము, జీవము పక్షము. ఊర్మి సాధ్యము. దేహము హేతువు. చైత్రః దృష్టాంతము. సదను మానమందు హేతువు సాధ్యమున్నచోట మాత్రముండవలెను. సాధ్యాభావమున్నచోట ఉండిన వ్యభిచరిత (అనైకాంతిక) మగును. ఇచట దేహరూపమైన హేతువు ఊర్మ్ములు లేని అనగా సాధ్యాభావమున్న ఈశ్వరుని యందుండుటచే వ్యభిచరితమైనది. ఇందువలన సాధ్యమును సాధింప సాధ్యమగుటలేదు. సాధ్యాభావమున్న ఈశ్వరుని యందు దేహరూప హేతువు లేకుండుటచే దేహములేని యీశ్వరునందు కుందేలు కొమ్ము లేనట్లు జ్ఞానేచ్ఛాదులు లేవనుట అయినది. ఇది సరికాదు. అందువలన వ్యభిచారదోషము దృఢమైనది.

శ్లో. జ్ఞాత్రాది రూపమస్య స్యాద్వైలక్షణ్యాయ చేత్తతః।
తదేవ దేహశబ్దోక్తం నహ్యసౌ ప్రాకృతాకృతిః ॥ 54

తా. ఈశ్వరుడు కుందేలు కొమ్మువలె అభావరూపుడు కానని ఈశ్వరునకు కుందేలు కొమ్ము కంటె వ్యత్యాసమును చెప్పిన అతనికి జ్ఞాత్రాది రూపమున్నదని ఒప్పుకొనవలసినదే. అతడు ప్రాకృత దేహము లేనివాడగుటచే జ్ఞాత్రాదిరూపమే జ్ఞానానందమయ దేహమై యుండుటచే దేహమను హేతువు వ్యభిచరితమైనదనుట స్థిరపడినది.

శ్లో. ఏవం స్వరూప దేహత్వం ముక్తస్యాప్యురరీకృతమ్।
నానిష్ట భోగస్తేన స్యాత్ప్రాకృత క్షేత్రసంభవః ॥ 55

తా. ఈశ్వరునివలెనే ముక్తజీవుని దేహము జ్ఞానానందమయమైనదని మేము ఒప్పుకొందుము. అందువలన ఆ జీవునకు రక్తమాంసాదులున్న ప్రాకృత దేహముచే నేర్పడిన దుఃఖానుభవము లేకుండును. కేవలము పరమానందభోగమే ఉన్నది.

శ్లో. విమతో నావయవాన్ వినాశిత్వ ప్రసంగతః।
పటవచ్చేద వయవాని రస్యంతే ఽత్ర కీదృశాః ॥ 56

తా. ఇపుడు ముక్తునకు దేహాత్మకత్వమున్నది. అట్టిముక్తుడు అవయవసహితుడై యుండుటచే చనిపోవుస్వభావము కలవాడు కావలసియున్నదని శంకించుచున్నారు. వివాదవిషయుడైన జీవుని యందు అవయవములు లేవు. అతనియం దవయవము లున్నచో అతడు పటాదులవలె నాశము కావలసియున్నది. అనగా నీవు ముక్తునందు నిరాకరించు అవయవములు ఎట్టివి! అవి ముక్తుని కంటె వేరైనవియా? లేక అభిన్నమైనవా!

శ్లో. సిద్ధసాధన తాహేతోస్తే భిన్నాశ్చేద చిన్మయాః।
ఆత్మనో భేదరహితా ఏష్టవ్యా ఏవ వాదిభిః ॥ 57

తా. వైశేషికులు వినాశిత్వ సాధ హేతువుచే ముక్తాత్మునికంటె వేరైన జ్ఞానరూపము కాని అవయవములను నిరాకరించినదే యైనను దానిని ద్వైతులైన మేము మొదలే ఒప్పుకొనియుండుటచే నిశ్చితమైనదానిని మరల సాధించినట్లై హేతువుకు సిద్ధ సాధనతా దోషము వచ్చును. ఆత్మకంటె వేఱు కాని అవయవములను వైశేషికులు ఒప్పుకొనవలసియే యుండుటచే అట్టి అవయవములను నిరాకరింప కాదు.

శ్లో. పరమాణ్వాది దేశేషు వ్యాప్త్యైవ్యా మాదికేష్వపి।
యథాత్మనః ప్రదేశాః స్యుస్తేషాంనో ఽవయవా స్తథా॥ 58

తా. వైశేషికులు ఆత్మాభిన్నమైన అవయవములను అంగీకరింపవలసియే యుండుటను విమర్శింతురు:— వైశేషికులు పరమాత్మ లేక జీవాత్మలు వ్యాపులై యున్నారని ఒప్పుకొందురు. ఆ రీతి వ్యాప్తి సిద్ధింపవలసినచో ఆ వ్యాప్తి ప్రదేశములు పరమాణ్వాద్యల్ప ప్రదేశములు మఱియు మారు మొదలైన హెచ్చు ప్రదేశములై యుండవలెను. మఱియు అవి ఆత్మకంటె వేరై యుండరాదు. అదే విధముగ మా మతమందును ముక్తాత్ముల చేతులు కాళ్ళు మొదలైన అవయవములు ఆత్మకంటె వేరై యుండక సుఖజ్ఞానాదులు గలవై యుండును.

శ్లో. ముక్తో రూపాదివిత్సత్వాత్ జడాన్యత్వే సతీశవత్।
దృష్టాంతో ఽ సాధ్య వికలస్తస్య సర్వజ్ఞతా గ్రహాత్॥ 59

తా. ముక్తుడు అవయవములు గలవాడని సాధించి యిపుడు ఇంద్రియములును అతనికి గలవని చెప్పుదురు. ఈశ్వరునివలె ముక్తుడు జడవస్తువులకంటె వేరై చేతనుడగుటచేత రూపము, రసము, మొదలైన విషయములను తెలియగలడు. అతనికి వీనిని తెలియుటకు జ్ఞానానందాత్మక ఇంద్రియములున్నవి. ఈశ్వరుడు సర్వజ్ఞుడని ఒప్పుకొని యుండుటచే దృష్టాంతము సాధ్యములేనిది కాదు. అనగా 'ముక్తః రూపాదివిత్ జడాన్యత్వే సతి సత్వాత్ ఈశవత్' ఈ అనుమానమందు రూపాదివిత్ అనునది సాధ్యము. ఇది దృష్టాంతముగా నిచ్చియున్న ఈశ్వరుని యందును ఉన్నదని వాదియు ఒప్పుకొని యుండుటచే ఈశ్వరుని యందు సాధ్యాభావము లేదు. రూపాది జ్ఞానము ఈశ్వరునకు లేకున్నచో అతడు సర్వజ్ఞుడు కాజాలడు.

శ్లో. ఈశ్వరోన సుఖీ తేన రూపాద్యనుభవ స్నపి।
దుఃఖ ప్రసంగాదితి మావాది తద్వ్యాప్తి దూషణాత్॥ 60

తా. ఈశ్వరుడు సర్వజ్ఞుడగుటచే రూపాది జ్ఞానము గలవాడయినను రూపాదుల అనుభవముచే నేర్పడిన సుఖమైనదో దుఃఖము కావలసియున్నది. అందువలన 'ముక్తో రూపాదివిత్ సత్వాత్ ఈశవత్' అను అనుమానమందు దృష్టాంతమైన యీశ్వరునియందు రూపాదివిత్ అను సాధ్యము లేదు. అందువలన అనుమానము సాధ్యవికలమే అయినది. అని వాదియు శంకించినచో బదులు చెప్పుదురు. మేము పూర్వము యఃసుఖసః దుఃఖ అను వ్యాప్తిని ఖండించియుండుటచే ఈశ్వరుడు సుఖమైనచో దుఃఖము కావలెను అని ఆపాదించి దృష్టాంతము సాధ్యవికలమైనదే అని చెప్పుట సరికాదు.

శ్లో. దృష్టాంతో యస్యనేష్టోఽయం తస్యస్యాద్వ్యతి రేకవాన్।
శిలావదిత్యతః శుద్ధ చిద్దేహేంద్రియ భోగ్యసౌ॥ 61

తా. సర్వజ్ఞుడైన ఈశ్వరుని ఒప్పుకొనకయే భాట్టులు ఈశ్వర దృష్టాంతమును ఒప్పుకొనకున్నచో అతనిని గూర్చి (ముక్తో రూపాది జ్ఞానవాన్ జడాన్యత్వే సతి సత్వాత్. యఃరూపాది జ్ఞానవాన్ న భవతిసః జడాన్యత్వే సతిసన్ నభవతి యథాశిలాది) ముక్తజీవుడు రూపాదుల జ్ఞానము గలవాడు. జడముకంటె వేరై చేతనుడగుటచేత ఎవడు రూపాది జ్ఞానము గలవాడు అగుట లేదో అతడు జడభిన్నుడై చేతనుడు కాజాలడు. రాళ్ళవలె అను వ్యతిరేక దృష్టాంతమును చెప్పుదుము. ఈ రీతి ముక్తునకు దేహేంద్రియము లున్నవి.

అనుటకు సాధక ప్రమాణము లుండుటచే ఈ ముక్తుడు అప్రాకృతమైన జ్ఞానరూప దేహేంద్రియములు గలవాడును వానివలన స్వరూపానందుడు అని నిశ్చయమైనది.

శ్లో. స్వానందవిషయే మోక్షే వేదోక్తే యుక్తిసాధితే।
ద్వేషోఽయం వాదినాం కస్మాత్తద్విరుద్ధే ఽథవాగ్రహః॥ 62

తా. ఇంతవఱకు మేము చెప్పినవిధముగా స్వరూపానందరూప మోక్షము వేదముచే నిశ్చయింపబడియున్నది. యుక్తిచేతను సమర్థింపబడినది. ఇట్టి మోక్షమును ఒప్పుకొనక ఇతర వాదులు దేనికొఱకు ద్వేషించుచున్నారు? లేక దీనికి విరుద్ధమైన నిర్విశేష బ్రహ్మత్వరూపమైనదే మోక్షమని యెందుకు హఠవాదము చేయుచున్నారు. వారి ద్వేషమునకుగాని హఠమునకుగాని ఆధారమైన వేదవాక్యములు యుక్తులు లేవుగదా!

శ్లో. తతః స్వతః ప్రమాణేన దేవో వేదేన వేదితః।
విష్ణుర్మోక్షస్య దాతేతి విశ్వభవతి శోభనమ్॥ 63

తా. వేదము మఱియొక ప్రమాణపు అపేక్ష లేక యే ప్రమాణమై యున్నది. ఇది సర్వత్ర వ్యాప్తుడైన శ్రీమన్నారాయణుని ప్రతిపాదించును. అందువలన అతడే మోక్షమును ఇచ్చువాడని ఒప్పుకొనినచో అందరి కిష్టమైన మోక్షము మొదలైన వానియందెల్లను విరోధము లేక సమంజసమగును.

శ్లో. ఇత్యాదీన్ దర్శయంత్యర్థాన్ వ్యాఖ్యోప న్యాససంయుతా।
త్రివిక్రమార్యేణ తదా విశ్వాభిజ్ఞస్య శుశ్రువే॥ 64

తా. శ్రీ సర్వజ్ఞాచార్యులు పూర్వము చెప్పినట్లు పరసిద్ధాంతమును సయుక్తికముగా ఖండించి తమ సిద్ధాంతపు ప్రమేయములను సభయందు చేరిన జనులకు తెలిపిరి. దీనిని త్రివిక్రమ పండితాచార్యులు వినిరి.

శ్లో. అథప్రాయుంక్త వివిధాన్ బోధచాప గుణేరితాన్।
విపక్షయుక్తాన్ వీర్యేణ తీక్ష్ణాం స్తర్కశరానసౌ॥ 65

తా. తరువాత త్రివిక్రమ పండితాచార్యులు తమ బుద్ధి సామర్థ్యముచే మధ్వాచార్యుల సిద్ధాంతమును ఖండింపననేక అనుమానములను ప్రయోగించిరి. ఆ అనుమానములు జ్ఞానముచే ప్రేరితమైనవై విరుద్ధ సిద్ధాంతమును సాధింప సమర్థమైయుండెను. అది వీరుడైన సిపాయి తన శక్తినంతయు ఉపయోగించి వింటికి దారమును గట్టి దానిచేత పచ్చనైన పక్షి రెక్కలచే కూడిన బాణములను ప్రతిభటునిమీద ప్రయోగించినదానితో సమానముగా నుండెను.

శ్లో. చిచ్ఛేదా తుచ్ఛధిషణస్తాం స్తదాతర్క సాయకైః।
ప్రయుక్త మాత్రాన్ ప్రహసన్ లీలయాంతి కయాలుభిః॥ 66

తా. త్రివిక్రమ పండితాచార్యులు అనుమానములను ప్రయోగించిరి. వెంటనే శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు నవ్వుచు ఆ అనుమానములను వీరు నట్టి ప్రతి అనుమానములతో వాటిని అనాయాసముగా ఖండించిరి. అది ఒక భటుడు శత్రుభటుని బాణములను ప్రబలమైన తన బాణములచే తెగగొట్టుటతో సమానము.

శ్లో. అధార్యా ణీతర జనైరని వర్త్యాని పూరుషైః।
విజిగీషు ర్ద్విజశ్రేష్ఠో వేదాస్త్రాణి ప్రయుక్తవాన్॥ 67

తా. గెలుచు నిచ్ఛచే త్రివిక్రమ పండితాచార్యులు ప్రయోగించిన అనుమానముల నన్నిటిని శ్రీ మధ్వాచార్యులు ఖండించిరి. వెంటనే వారు జయింప వేదవాక్యములను ఉదాహరించిరి. అవి అల్పజనులకు తెలియ నశక్యమైనవియు, మనుష్యులచే వేఱే అర్థము కల్పింప సాధ్యము లేనిదియునై యుండెను. అది ఒక విజిగీషువైన క్షత్రియోత్తముడు ప్రతిభటుని శస్త్రములచే జయింపరాని బ్రహ్మాస్త్రము మొదలైన అస్త్రములను ప్రయోగించినవిధముగా నుండెను.

శ్లో. వాక్యైరతి బలీయోభిః ప్రత్యస్త్రైరివ వైదికైః।
అర్థాంతరం ప్రకటయన్ తాన్యసౌ సన్న్యవర్తయత్ ॥ 68

తా. మధ్వాచార్యులు త్రివిక్రమపండితాచార్యులు ఉదాహరించిన వేదవాక్యములకు నేత్రైన యర్థమును సయుక్తికముగా చెప్పిరి. అతి బలిష్ఠమైన ఇతర వేదవాక్యములతో ఆ వాక్యములను ఖండించిరి. అతి భటుడు ప్రతి భటుడు ప్రయోగించిన అస్త్రములను తన ప్రబలాస్త్రములచే ఎదుర్కొని ఆటంకపఱచునట్లే.

శ్లో. సప్తాష్టాని దినాన్యేవం వాదంకృత్వా సహిష్ణునా।
నిరుత్తరం తం నిశ్చోద్యం చక్రే చక్రాయుధ ప్రియః ॥ 69

తా. విష్ణువునకు ప్రియులైన శ్రీమధ్వాచార్యులు విష్ణుసర్వోత్తమత్వమును ప్రతిపాదించి త్రివిక్రమపండితాచార్యులతో పదునైదు దినములకాలము వాదముచేసి వారిని నిరుత్తరునిగాను, ప్రశ్నలను అడుగ లేకుండువారినిగాను చేసి శోభించిరి.

శ్లో. ప్రణమ్యా చష్టశిష్టో ఽసౌ క్షమ్యతాం నాథ చాపలమ్ ॥
పదపద్మరజోదాస్యం ధ్రువంమే దీయతామితి ॥ 70.

తా. త్రివిక్రమ పండితాచార్యులు పరమతమునకు చెందినవారైనను శ్రీ మధ్వాచార్యుల యుక్తియుక్తమైన మాటలను విని, దానిని ఒప్పుకొని యుండుటచే ఉత్తమ జీవులే. వారు మధ్వాచార్యులకు నమస్కరించిరి. స్వామీ! నేను చపలముచే తెలియక ఆడిన మాటలకు క్షమింపుడు. నన్ను తమ చరణకమలదాసునిగా చేసికొనుడని ప్రార్థించిరి.

శ్లో. వ్యాఖ్యాం భాష్యస్య భూయోధీః శ్రవణం సూరినందనః।
సంతః ప్రీతిమనంతోఽన్యాం సమమారీభిరే తతః ॥ 71

తా. అనంతరము శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు తాము రచించిన నాల్గు అధ్యాయములుగల బ్రహ్మసూత్రపు భాష్యమును ప్రవచనము చేయు నారంభించిరి. దీనిని ఆ సుబ్రహ్మణ్య పండితుల కుమారుడైన త్రివిక్రమపండితాచార్యులు వినుచుండిరి. దీనిని వినిన సజ్జనులు సంతోషము నొందిరి. దుర్జనుల ద్వేషము అధికమయించుచుండెను.

శ్లో. గుర్వాజ్ఞా గౌరవాట్టీకాం కుర్వన్ భాష్యస్య దుష్కరామ్।
షడర్థ విక్రమార్యో ఽసౌమహాచార్య మవోచత ॥ 72

తా. శ్రీమధ్వాచార్యులు తాము రచించిన బ్రహ్మసూత్రమునకు వ్యాఖ్యానమును వ్రాయువలసినదని త్రివిక్రమపండితాచార్యులకు ఆజ్ఞనిచ్చిరి. వారు మధ్వాచార్యుల ఆజ్ఞ మేరకు భాష్యవ్యాఖ్యానమును రచించి దానికి తత్త్వప్రదీపమని పేరు పెట్టిరి. మధ్వాచార్యులు వేద వ్యాఖ్యానకారులగుటచే గొప్ప ఆచార్యులను అన్వర్థనామమును పొందిరి.

శ్లో. కవీంద్రైర్న సమాప్యంతే సంగృహ్యాపి యతోఽనిశమ్।
న్యాయరత్నాని భాష్యాబ్ధీ రస్యగాంభీర్య మద్భుతమ్ ॥ 73

తా. తాము రచించియున్న భాష్యము లోతైన సముద్రమువలె గంభీరముగానుండెను. ఈ భాష్య సముద్రమునుండి జ్ఞానిశ్రేష్ఠులు నిత్యము రత్నములవలెనున్న శ్రుతిలింగాది న్యాయములను సంగ్రహించినను అవి తగ్గుటలేదు. ఇట్టి తమ భాష్యగాంభీర్యము ఆశ్చర్యము కలిగించుచుండెను.

శ్లో. దశోపనిషదో దేవీర్దేవా ఇవ సమీప్సితాః।
యుక్తాః ప్రసాదయత్యర్థా ఏషుభాష్యా లయేష్వలమ్ ॥ 74

తా. ప్రియులైన దేవతలు తమ యిండ్లయందు ఒక్కటిగా చేరి పత్నులను ఆనందింపజేయునట్లే తాము ఉపనిషత్తుల భాష్యములందు యుక్తమైనటువంటియు ఇష్టమైనటువంటి అర్థములను చెప్పి

యున్నారు. ఇందువలన పది ఉపనిషత్తుల అర్థములు స్పష్టముగా చదువువారికి సులభముగా తెలియును.

శ్లో. గీతా తాత్పర్య భాష్యాభ్యా మాభ్యాం విశ్వంప్రకాశ్యతే।
గోగణైర ప్రతీకారై రర్కేందుభ్యా మివాధికమ్॥ 75

తా. తాము రచించిన గీతాతాత్పర్య గీతాభాష్యములు సూర్యచంద్రులు తమ కాంతుల సమూహముచే ప్రపంచమును వెలిగించునట్లు ద్వైత సిద్ధాంత తత్వములను అన్నిటిని స్పష్టముగా వించెను.

శ్లో. ఇతిహాస పురాణాబ్ధేః భవచ్చిత్తాద్రి లోడితాత్॥
జాతాం భారత తాత్పర్యసుధాం కః సన్న సేవతే॥ 76

తా. తమ మనస్సు మందరపర్వతమును బోలును. తాము అందుచేత క్షీరసముద్రసమానమగు భారత భాగవతాది గ్రంథములను బాగుగా విమర్శించి (మథించి) భారత తాత్పర్య నిర్ణయమను గ్రంథమును రచించియున్నారు. ఇది అమృతమువలె నున్నందున ప్రతి సజ్జనుడు అమృతమును త్రాగునట్లు శ్రవణమననాదులచే దీనిని సేవించును.

శ్లో. పురాణస్థాన పంథానామ భాషాత్రయ వేదినామ్।
భవతా సుసఖా చక్రే శ్రీభాగవత నిర్ణయః॥ 77

తా. ప్రపంచమందు ఆయా దేశపు భాషల తెలుగని బాటసారులకు మంచి స్నేహితుడు దారిని చూపించువిధమున తాము రచించిన భాగవత తాత్పర్య నిర్ణయము స్నేహితునివలె గుప్య, దర్శనము, సమాధి అను మూడు భావములను తెలియని సజ్జనులకు పురాణములచేతనే తత్త్వజ్ఞానమును తెలియగోరువారికి పురాణముల అర్థమును సరిగా తెలుపును.

శ్లో. కస్తంత్రసారం సంప్రాప్య నస్యాత్పర్యాప్త వాంఛితః।
అమరైరాశ్రిత చ్ఛాయం కల్పద్రుమ మివోత్తమమ్॥ 78

తా. తాము తంత్ర గ్రంథములందు ఉత్తమమైన తంత్రసారమును రచించి యున్నారు. దీని సిద్ధాంతమును దేవతలు సమ్మతించియున్నారు. దీనిని తెలిసినవాడు దేవతల నీడ నాశ్రయించి కల్పవృక్షముచే ఇష్టార్థములను పొందునట్లు తన యిష్టార్థములను పూర్ణముగా పొందును.

శ్లో. లోకానామవ లోకాయ మార్గస్యాస్య వ్యధాద్భవాన్॥
కరుణాకర నేత్రాభీ వాదసన్మాన లక్షణే॥ 79

తా. దయాశీలురైన ఓ గురువరేణ్యులారా! తాము కథా లక్షణము, ప్రమాణ లక్షణము అను రెండు గ్రంథములను రచించి యున్నారు. ఈ గ్రంథములందు కథా లక్షణము జనులకు వాదము, జల్పము, వితండము అను మూడు కథా మార్గములను, ప్రమాణలక్షణము ప్రత్యక్షము, అనుమానము, ఆగమము అను మూడు ప్రమాణములను చూచి తెలిసికొనుటకు రెండు కన్నుల వలె నున్నవి.

శ్లో. ఏకాకీ కిల యశ్చక్రే పదం మౌలిషు విద్విషామ్।
తత్వనిర్ణయ పార్థోఽయం కేన నామ న పూజ్యతే॥ 80

తా. కుంతీ తనయుడైన అర్జునుడు గోగ్రహణమందును, నివాత కవచులు మొదలైన దానవుల సంహారకాలమునందును ఎవరి సహాయములేక ఒకడే శత్రువులను ఓడించి లోక పూజ్యుడై యున్నవిధమున తాము రచించిన విష్ణుతత్వవి నిర్ణయమను గ్రంథము ఇతర గ్రంథముల సహాయములేకయే పరాపరతత్త్వములను తెలుపుచు విరుద్ధమతీయుల సిద్ధాంతమును ఖండించుటవలన ఆ గ్రంథము అందరి గౌరవమునకు పాత్రమై యున్నది.

శ్లో. వాదాదయః ప్రకరణ స్ఫులింగా స్తవవో ఉజ్వలమ్।
విపక్ష కక్షం క్షిణ్వంతి మారుతే స త్వయేరితాః॥ 81

తా. తాము తత్త్వోద్యోతము మొదలైన ప్రకరణములను రచించియున్నారు. గాలిచే జ్వలించిన అగ్నిమిణుగురులవలె అవి మిగుల సన్నవైయున్నను ఎదిరి అడవివంటి ప్రతివాదులను ఖండించును.

శ్లో. అనంతో ఽర్థః ప్రకటిస్స్యయాణౌ భాష్య సంగ్రహే।
అహో ఆత్మ పరిజ్ఞప్త్యై కృష్ణే నేవాస నాంతరే॥ 82

తా. పూర్వము మన్నుతిన్నావని గద్దించిన యశోదకు శ్రీ కృష్ణుడు తన మాహాత్మ్యమును తెలుప నోటిని తెఱచి లోపల నున్న సమస్త బ్రహ్మాండమును చూపియున్నాడు. అట్లే తాము తమ సామర్థ్యమును జనులకు తెలుపుట కొఱకు 'అణు వేదాంత భాష్య'మను గ్రంథమును రచించి సకల ద్వైత సిద్ధాంతపు ప్రమేయమును స్పష్టపరచితిరి.

శ్లో. భగవం శ్చిత్రకవితాం లౌకికీం దర్శయన్ కిల।
గోప్యం భారత సంక్షేప మకృతా విశ్వ విస్మయమ్॥ 83

తా. పూజ్యులారా! తాము లోక విస్మయమైన అద్భుత కవితను చూపించుచు యమక భారత మను గ్రంథమును రచించి యున్నారు. దీనియందు భారత కథ సంక్షేపమై సమస్త జనులకు ఆశ్చర్యమును గల్గించుచున్నది.

శ్లో. నానా సుభాషితస్తోత్ర గాథాదికృతి సత్కృతీః।
త్వయి రత్నాకరే రత్న శ్రేణీర్వా గణయంతికే॥ 84

తా. సముద్ర మందడగియున్న రత్నములను లెక్కించుట సాధ్యముకాదు. అట్లే తాము రచించియున్న సుభాషిత, స్తోత్ర, సదాచార స్మృతి, జయంతీ కల్ప, మొదలైన కృతిను గ్రంథములు ఎన్నియున్నవని లెక్కించ సాధ్యము కాదు.

శ్లో. ఏషు దభ్రమతీన్ హసత్సు స్త్వైః సతాంపరా।
చింతామణీం శ్చింతయంతి మితావప్య మితార్థదాన్॥ 85

తా. తాము రచించిన గ్రంథములు సన్నవైనను మిక్కిలి అర్థములను ఒసగును. సజ్జనులు వీనిని కోరినవన్నిటి నిచ్చునట్టి దేవతల చింతామణి రత్నమువలె ఉన్నవని తెలియుదురు. ఇవి మొత్త చిన్న గ్రంథములని హాస్యముచేయు అల్ప జనులను వీరెంత మూర్ఖులని సజ్జనులు హాస్యము చేయుదురు.

శ్లో. అపరో ఽపేక్ష్యతే ఽస్మాభిః గ్రంథే ష్వేతేషు సత్స్వపి।
సత్స్వపీంద్రాదిషు పురా తారకారి రివామరైః॥ 86

తా. పూర్వము దేవతలు ఇంద్రుడు మొదలైన వారున్నను తారకాసురుని చంపుటకు షణ్ముఖుని కావలెనని అపేక్షించిరి. ఇపుడు తాము రచించిన యిన్ని గ్రంథములున్నను వేరే తమ గ్రంథములు కావలెనని మేము అపేక్షించుచున్నాము.

శ్లో. గ్రంథేభ్య ఏభ్యో ఽగాధేభ్యో యుక్తయో నో దురుద్ధరాః।
మనో మాంద్యాత్తతో గ్రంథం వ్యక్తతర్క తతిం కురు॥ 87

తా. గురువులారా! మేము మందబుద్ధులము. మాకు తాము ఇపుడు రచించియున్న ప్రౌఢ గ్రంథములచే యుక్తులను విచారించి తీయుటకు సాధ్యమగుట లేదు. అందువలన మాకొఱకు తాము స్పష్టముగా తెలియునట్టి యుక్తులుగల క్రొత్తదొక గ్రంథము రచించి యొసగుడు.

శ్లో. ఇత్యర్థితో వ్యధాన్మధ్వః సో ఽనువ్యాఖ్యాం సతాంముదామ్।
దుర్వాది గర్వాద్రి పవిం మాయిధ్వాంతితర విద్యుతిమ్॥ 88

తా. త్రివిక్రమ పండితాచార్యులు ఇట్లు ప్రార్థించిన వెంటనే మధ్వాచార్యులు అను వ్యాఖ్యానమను ఉత్తమ గ్రంథమును రచించిరి. ఈ గ్రంథము సజ్జనులకు అమృతమును త్రాగినట్లు ఆనందము నిచ్చుచుండెను. దుర్వాదుల అహంకారమును వజ్రాయుధము కొండల రెక్కలను కత్తిరించునట్లు నివారించుచుండెను. మాయావాదులను, సూర్యుడు తన కాంతిచే చీకటిని నాశముచేయునట్లు, ఖండించుచుండెను.

శ్లో. యుగపద్రచ యన్నేనాం కదాచిత్స నిరంతరమ్ ॥
చతుర శ్చతురః శిష్యాన్ లీలయా లేఖయత్ ఖలు ॥ 89

తా. ఒకపుడు శ్రీమధ్వాచార్యులు ఒకేసారి నాల్గు అధ్యాయములుగల అను వ్యాఖ్యానమును సమర్థులైన నాల్గురు శిష్యులచే ఎడతెఱిపి లేక ఒకేసారి అనాయాసముగా వ్రాయించిరి.

శ్లో. యుక్తాయాః యుక్తిమాలాయాః ప్రోక్తాయా స్తత్రచాత్మనా।
వ్యక్తం చక్రే వివరణం కవీంద్రై రేష దుష్కరమ్ ॥ 90

తా. శ్రీ మధ్వాచార్యులు ఆ అను వ్యాఖ్యానమందు యోగ్యమైన యుక్తులను ఉదహరించియుండిరి. అవి పండితోత్తముల చేతను వివరించుటకు సాధ్యమగు చుండలేదు. అందువలన వారు తామే ఆయుక్తులను స్పష్టముగా వివరించు న్యాయ వివరణమను మఱియొక గ్రంథమును రచించిరి. ఇట్లు వారు 1. తత్త్వ సంఖ్యానము. 2. తత్త్వ వివేకము. 3. ఉపాధి ఖండనము. 4. మాయావాది ఖండనము. 5. మిథ్యాత్వానుమాన ఖండనము. 6. తత్వోద్యోతము. 7. విష్ణుతత్వవినిర్ణయము. 8. కర్మనిర్ణయము. 9. కథాలక్షణము. 10. గీతాభాష్యము. 11. గీతా తాత్పర్యము. 12. ఋగ్భాష్యము. 13. బ్రహ్మసూత్ర భాష్యము. 14. అణు వేదాంతము. 15. అను వ్యాఖ్యానము. 16. న్యాయవివరణము. 17. తంత్రసారము. 18. ద్వాదశస్తోత్రము. 19. ప్రణవకల్పము. 20. జయంతీకల్పము. 21. నఖస్తుతిః. 22. యమక భారతము. 23. కృష్ణామృత మహార్ణవము. 24. సదాచారస్మృతి. 25. భాగవత తాత్పర్యము. 26. ప్రమాణ లక్షణము. 27. శ్రీమద్భారత తాత్పర్య నిర్ణయము. 28. ఐతరేయ భాష్యము. 29. తైత్తిరీయ భాష్యము. 30. బృహదారణ్యక భాష్యము. 31. ఈశావాస్య భాష్యము. 32. కాఠక భాష్యము. 33. ఛాందోగ్య భాష్యము. 34. అథర్వణ భాష్యము. 35. మాండూక్య భాష్యము. 36. షట్ప్రశ్న భాష్యము. 37. తలవకార భాష్యము అను ముప్పది యేడు గ్రంథములను రచించియున్నారు. వీనినిపుడు సర్వమూల గ్రంథమందురు.

శ్లో. మధ్వేందోః నిత్యసం బంధాత్ నిస్తమస్తాపచేతసోః।
వైకుంఠం యాతయోః పిత్రోర్గృహే ఉస్యావరజో
ఉవసత్ ॥ 91

తా. శ్రీ మధ్వాచార్యుల తల్లిదండ్రులు పాజకక్షేత్రమందున్న తమయింటియందు వారి అజ్ఞానమను చీకటి, చంద్రునివలె ప్రకాశించుచున్న మధ్వులను చూచుట, వారి వ్యాఖ్యానములను వినుట, మొదలైన వానిచే నశించెను. వారు వైకుంఠమును చేఱగా (మృతులుకాగా) తర్వాత వారి చిన్నకొడుకైన మధ్వుల తమ్ముడు తమ తండ్రి యింటియందు నివసించుచుండెను.

శ్లో. విధిభ్రూ విభ్రమ భ్రశ్యద్ధన గోధాన్య సంపదా।
నిర్వేదినా వేదవిదాతే నాపే వేదవాదిరాట్ ॥ 92

తా. తల్లిదండ్రుల మరణానంతరము ఆమధ్వాచార్యులతమ్ముని ధనము, గోవులు, ధాన్యములు, విధివశముచే పూర్తిగాపాడయ్యెను. అందువలన వేదజ్ఞానులైనవారు వైరాగ్యమునొంది అన్నవద్ద సన్యాసమును స్వీకరింప వచ్చిరి.

శ్లో. పారివ్రాజ్యం ప్రార్థయంతం పాదాస్రమిమం ముహుః।
సమయాపేక్షయో ర్వీక్ష్యో గమయామాస ధామతమ్ ॥ 93

తా. ఆ తమ్ముడు మధ్వాచార్యులవద్ద సన్యాసము నొసగవలెనని ప్రార్థించుచు మాటిమాటికి వారికి నమస్కారము చేయుచుండెను. ఆచార్యులు ఇది చాతుర్మాస్యకాలమగుటచే సన్యాసమును స్వీకరింప నకాలము కాదు. ఈ చాతుర్మాస్యకాలము తరువాత ఆశ్రమమును ఇత్తునని సమాధానముచెప్పి తమ్ముని యింటికి బంపిరి.

శ్లో. నజఘాస న సుష్వాప నజహాస సధీరధీః।
సమయార్థి స్మరన్ జ్యేష్ఠం రామరామానుజో యథా॥ 94

తా. శ్రీరాముడు వనవాసమందున్నపుడు భరతునకు పదునాల్గు సంవత్సరములు తరువాత అయోధ్యకు వత్తుననెను. భరతుడు రాముడు వచ్చు సమయమును నిరీక్షించుచు భోజనము చేయలేదు. నిద్రింపలేదు. నవ్వలేదు. అట్లే అన్నను చింతించుచున్న మధ్వాచార్యుల తమ్ముడు సన్యాస స్వీకారసమయమును నిరీక్షించుచు నిద్రాహారసుఖముల విసర్జించెను.

శ్లో. రాజ్యే కథంచిన్నిక్షిప్య రాజానం విరహార్దితమ్।
అవతార భువంప్రాయా ద్భగవాన్ శరదత్యయే॥ 95

తా. శ్రీ మధ్వాచార్యులు శరదృతువు చివరియందు తాము జన్మించిన స్థలమైన పాజకక్షేత్రమునకు వెడలగోరిరి. అపుడు వారి భక్తుడైన జయసింహరాజు విరహమును సహింపక వ్యథ నొందెను. ఆచార్యులు కష్టముచే వారిని సమాధానపఱచి ఆ రాజ్యమును వదలి వెళ్ళిరి.

శ్లో. విశుద్ధ ద్వికులంశ్రౌతం శుచింకృత పితృక్రియమ్।
విరక్తం విషయాన్ భుక్త్వా వ్యధాన్మధ్వో ఽనుజంయతిమ్॥ 96

తా. శ్రీ మధ్వాచార్యులు తమ తమ్మునకు సన్యాసము నిచ్చిరి. ఆతని తల్లిదండ్రుల వంశము శుద్ధమైయుండెను. వారు వేదములను వేదార్థములను తెలిసినవారై శుద్ధులైయుండిరి. సన్యాశ్రమమును స్వీకరించుటకంటె ముందు చేయవలసిన జీవచ్ఛ్రాద్ధాదులను నెఱవేర్చియుండిరి. విషయసుఖముల ననుభవించి వైరాగ్యము నొందియుండిరి.

శ్లో. రహస్యతి రహస్యం తద్బ్రహ్మ బ్రహ్మ సమోదదా।
అముష్మై పంచ తపనోన విదుర్యత్తపస్వినః॥ 97

తా. కొందరు మునులు నాల్గుదిక్కులందు అగ్నిని ప్రజ్వలించుకొని వాని నడుమ కూర్చుండి సూర్యుని దృష్టించి చూచుచు తపస్సును చేయుచుందురు. అట్టి పంచాగ్నుల నడుమ తపస్సును చేయుచున్న మహాతాపసులకు తెలియని ప్రణవమును చతుర్ముఖబ్రహ్మవలెనున్న మధ్వాచార్యులు తమ తమ్మునకు బోధించిరి.

శ్లో. ప్రేమామృత ప్రసన్నాస్య స్మితాంగా పాంగపూర్వకమ్।
శ్రీవిష్ణు తీర్థ నామస్మై ప్రీతితీర్థః ప్రదత్తవాన్॥ 98

తా. శ్రీ ఆనందతీర్థులు తమ్ముని యందున్న ప్రీతిచే ప్రసన్నముఖులై యుండిరి. వారు చిరునవ్వు కటాక్షముచే తమ్ముని చూచుచు వారికి విష్ణుతీర్థులను యత్యాశ్రమపు పేరు పెట్టిరి.

శ్లో. శ్రవణేనాను వాదేన మననేనా వృథాకరోత్।
కాలం వేదాంతశాస్త్రస్య వేదాంతగురు సోదరః॥ 99

తా. శ్రీమదానందతీర్థులు ఉపనిషత్తులను ఉపదేశము చేయుటచే గురువులై యుండిరి. వారి తమ్ముడు విష్ణుతీర్థులు ఎల్లప్పుడు వేదాంతశాస్త్రమును వినుటయు, దానిని మఱల చెప్పుటయు, మనస్సునందు చింతించుటయు వీనివలన కాలమును సార్థకముగా నడుపుచుండెను.

శ్లో. సదాంతి భక్తిమాధుర్య పరిచర్యాది మేదురైః।
మహా విటపినం చక్రేగురోః స్వస్థం కృపాంకురమ్॥ 100

తా. రైతు భూమియందు విత్తనమును నాటి దానిని మొలక నత్తవేసి దానికి ఎరువు నీరు మొదలైన వాటిని వేసి పెద్ద చెట్టుగా చేయును. అదేవిధముగా శ్రీ విష్ణుతీర్థులు ఆనందతీర్థులు తమయందు చూపినకృపను, ఇంద్రియనిగ్రహము, భక్తి, తియ్యనిమాటలు, ప్రసన్నమనస్సు, సేవ వీనిచే హెచ్చించిరి, అనగా ఆచార్యులు విష్ణుతీర్థులఇంద్రియ నిగ్రహాదులను చూచి వారియందు మిక్కిలి దయ చూపించిరి.

శ్లో. అనంత మతికారుణ్య కల్పద్రుమ వతోజనైః।
అవర్ణ్యో మహిమాతస్య లౌల్యాత్సం వర్ణ్యతేమనాక్॥ 101

తా. శ్రీ పూర్ణప్రజ్ఞల కృపయను కల్పవృక్షమే ఈ విష్ణుతీర్థుల వలచియున్నది. అందువలన అధికమైన వారి మాహాత్మ్యమును మనుష్యులకు వర్ణింపనలవికాదు. అయినను నేను ఉత్సుకతచే కొంత చెప్పెదను.

శ్లో. చతురోఽసౌ ప్రవచనే మనుసంసిద్ధి మాన్మనః।
సంఖ్యామాం పూరణే మాగాన్మధ్వదా సమితివ్యధాత్॥ 102

తా. ఆ విష్ణుతీర్థులు మధ్వశాస్త్రమును జనులకు వివరించి చెప్పుటయందు అతి బుద్ధిశాలురైయుండిరి. మఱియు ప్రణవాది మంత్రములను జపించి యిష్టార్థమును సాధించి యుండిరి. వీరు నేను మధ్వాచార్యుల శిష్యులందు రెండవ మూడవ అనుగణనకు ప్రాపు లాడక శిష్యశ్రేష్ఠులను కీర్తినార్జించుటకు ప్రయత్నింతునని సంకల్పించిరి.

శ్లో. దిశం ప్రయాంతం శశినశ్చిరం తం భువ్యశోధయత్॥
తీర్థకం విష్ణుతీర్థంచ విష్ణుతీర్థశ్చ తీర్థకమ్॥ 103

తా. విష్ణుతీర్థులు ఉత్తర ప్రదేశములందు సంచరించిరి. అపుడు వారిని అంటనున్న గంగాది తీర్థ జలములు పవిత్రములుగా చేసినవి. భగవద్భక్తులైన విష్ణుతీర్థులు తాము స్నానము చేయుటచే ఆ తీర్థ జలములను పరిశుద్ధిగావించిరి.

శ్లో. అకామా నామనేకేషాం సిద్ధిభూమిం తపస్వినామ్।
తిరోహితాత్మా ప్రాపాసౌ హరిశ్చంద్ర మహీధరమ్॥ 104

తా. అనేక మహర్షులు ఫలాపేక్ష లేక తపస్సిద్ధిగల్గిన హరిచంద్ర పర్వతమందు తపస్సు చేయుచుండిరి. విష్ణుతీర్థులు ఆ పర్వతమును అదృశ్యులై ప్రవేశించిరి.

శ్లో. ద్వంద్వదుఃఖానలే వీరోమాత్సర్యేణ విమత్సరః।
తత్యాజ మత్వా తస్యా సావశనాదీం ధనాయితమ్॥ 105

తా. ఆ విష్ణుతీర్థులు తాము ఆరంభించిన కార్యమును పూర్తి చేయుటయందు నిపుణులు. వారు అసూయలేనివారై నను భోజనము మొదలైనవి అగ్నివలె శీతోష్ణ సుఖదుఃఖాదులను కట్టెలవలె హెచ్చించుటకు కారణమైనవని తెలిసికొని వానిని త్యజించిరి. అనగా ఉపవాసముచేయ నారంభించిరి.

శ్లో. భక్తైరనుగిరం నీతం ప్రార్థితో యతిశేఖరః।
పంచగవ్యం పపౌకించిత్వం చ మే పంచమె దినే॥ 106

తా. ఉపవాసమును చేయుచున్న ఉత్తమ సన్యాసులైన ఆ విష్ణుతీర్థులు తపస్సును చేయుచున్న కొండదగ్గరకు భక్తజనులు పంచగవ్యమును తెచ్చిపెట్టి త్రాగవలెనని వేడుకొనుచుండిరి. వారు భక్తుల మాటను మన్నించి ఐదు దినముల కొకసారి ఆ పంచగవ్యమును స్వల్పముగా త్రాగుచుండిరి.

విశేషవిషయము: పంచగవ్యము :- ఆవుపాలు, పెరుగు, నెయ్యి, పేడ, గంజరము. (పంచితము) అయిదును కలుపుట.

శ్లో. సత్యజన్ సాహసీ తచ్చ తపస్తే పేఽతి తాపసమ్।
బిల్వపత్రైః శితౌపన్నై స్తృప్తిమాన్ సలిలైరపి ॥ 107

తా. ఆ విష్ణుతీర్థులు ఇంద్రియముల నన్నిటిని నిగ్రహించి ఆ పంచగవ్యమును త్రాగుటనుకూడ వదలిరి. భూమిపై రాలియున్న బిల్వపత్రములను తినుచు నీటిని త్రాగుచు మునులు చేయుటకంటె ఘోరమైన తపస్సును చేసిరి.

శ్లో. యదేష మద్యాస్త శిలాం యమీను నియమీనతామ్।
నాధ్యాసతే యామే కాహం దైవభగ్నా స్తపస్వినః ॥ 108

తా. ఆ విష్ణుతీర్థులు మనస్సు నిలిపి మునులు చేయవలసిన ఆహ్నికములను తప్పక ఆచరించుచుండిరి. వారు అదృష్టవశమున భగవంతుని అనుగ్రహమును పొందగోరిన మునులు ఒకదినము కూర్చుండుటకు వీలుకాని అతి చల్లగనున్న రాతిపై చాలకాలము కూర్చుండి తపస్సుచేసిరి.

శ్లో. పవనాం శానుజోజిత్వా పవనం రేచకాదిభిః।
విషయేభ్యో హృషీకాశ్వా న్మనోయంత్రా సమాహరత్ ॥ 109

తా. వాయుదేవుని అవతార రూపులైన మధ్వాచార్యుల తమ్ములైన విష్ణుతీర్థులు రేచక, పూరక, కుంభకములను మూడు ప్రాణాయామములచే వాయువును నిలిపి ముఖ్య ప్రాణదేవుని అనుగ్రహమును పొందిరి. దారివదలి పరుగెత్తు గుఱ్ఱములవలెనున్న చెవి మొదలైన ఇంద్రియములను గుఱ్ఱములను నిలుపు సారథివలె మనస్సుచే శబ్దము మొదలైన విషయములందు పోకుండునట్లు వానిని వెనుకకు త్రిప్పిరి. అనగా విషయాలను పూర్తిగా త్యజించి కేవలము భగవంతుని ధ్యానమందు నిమగ్నులైరి.

శ్లో. స్మరన్మురారే రాకారం దద్యావధ్యాత్మ కోవిదః।
సమారి మాధిశమనం యోగిలభ్యం సలబ్ధవాన్ ॥ 110

తా. పరమాత్ముని విషయమును (వేదాంతశాస్త్ర విచారమును) బాగుగా తెల్సిన ఆ విష్ణుతీర్థులు నిరాతంకముగా శ్రీమన్నారాయణుని ఆకారమును సదా చింతించుచు ధ్యానించిరి. మనోవ్యథను నివారించి స్థిరమనస్కులగు యోగులకు (చిత్తస్థైర్యముచే) పొందదగు కర్తవ్యమైన సమాధిని పొందిరి.

శ్లో. మాకుందే సుందరే రూపే స్వానందాది గుణార్ణవే।
స్వాశ్చర్య రత్నే మగ్నాత్మా నావ్యత్కించి ద్వివేదసః ॥ 111

తా. శ్రీ విష్ణుతీర్థులు అసంప్రజ్ఞాత సమాధిని పొందిరి. అపుడు వారు శ్రీ విష్ణువుయొక్క ఆనందాది సద్గుణములకు సముద్రమువలె నున్న ఉత్తమాశ్చర్యములన్నిటిలో శ్రేష్ఠమైన సుందరరూపమునందు మగ్నులైరి. ఆ రూపమునతప్ప వేరైన దేనినిగాని చూచుటలేదు.

శ్లో. కామత్రాస విహీనస్య తస్య (మజ్ఞాన) చక్షుషః।
వినా కైవల్యసామ్రాజ్యం నార్థో యోగమహేరభూత్ ॥ 112

తా. త్రాసమను దోషములేని కాంతిచే వెలుగు ఒక రత్నమునకు ఒక దేశమే సమానమైన వెలయగును. అట్లే అసంప్రజ్ఞాత సమాధి ధ్యానమందు నిరతులైన ఆ విష్ణుతీర్థుల యోగమునకు మోక్షమే సరియైన వెలయై యుండును. అనగా ఇట్టి ధ్యానమునందు మునిగియున్న ఆ విష్ణుతీర్థులకు మోక్షము అవశ్యముగా కలుగును.

శ్లో. మధ్వానుజే మధ్వనాథో యం ప్రసాదం వ్యధాత్తదా।
స చిత్తా విషయత్వాద్వా గోప్యత్వాద్వా నవర్ణ్యతే ॥ 113

తా. ఇట్టి ధ్యానమందు ఆ సక్తులైన విష్ణుతీర్థులకు శ్రీ హరి అనుగ్రహము కలిగెను. ఆ యనుగ్రహము మనస్సుకు అగోచరమగుట వలనను, ఇతరులకు తెలియకుండుటవలనను పెచ్చుగా నేను వర్ణించుటకు వీలుకాదు.

శ్లో. అహో మహోదోద సేవా మహిమాస్మిన్ యుగేయతః।
ధన్యో ఒసౌసిద్ధిమాపేమాంసో ఒమరైరిత్యలాల్యత ॥ 114

తా. ఈ విష్ణుతీర్థులు మధ్వాచార్యుల సేవచే ఈ కలియుగమందు ఇట్టి తపస్సిద్ధిని పొందిరి. ఆ మధ్వాచార్యుల సేవా మాహాత్మ్యము అద్భుతమైనదని దేవతలు గౌరవించిరి.

శ్లో. తీవ్రవ్రతో తీంద్రియ విద్విద్యార్థి స్తర్కపండితః।
అనిరుద్ధ పదాధారః ప్రేష్ఠః శిష్యస్త మాయయా ॥ 115

తా. విష్ణుతీర్థులకు అనిరుద్ధతీర్థులను వారు అత్యంత ప్రియశిష్యులై యుండిరి. వారు కఠిన వ్రతములను ఆచరించుచుండిరి. కన్నులకు కనబడని భూత భవిష్యత్ విషయములను తెలిసియుండిరి. సకల విద్యలయందు పండితులై తర్క శాస్త్రమునందు మేటి విద్వాంసులై యుండిరి. అట్టి అనిరుద్ధతీర్థులు విష్ణుతీర్థుల దగ్గఱకు వచ్చిరి.

శ్లో. తేన సంప్రార్థితం ప్రాప్తం రూప్యపీఠ మిమం పునః।
కృత్స్నజ్ఞం కృపయాస్వేషు సంప్రాప్తం మేనిరే ప్రజాః ॥ 116

తా. ఆ అనిరుద్ధతీర్థులు విష్ణుతీర్థులను ఉడిపికి రావలెనని వేడుకొనిరి. అట్లే వారు ఉడుపికి వచ్చిరి. అపుడు అచటనున్న జనులు వారిని చూచిపోలికచే మధ్వాచార్యులే తమయందు దయపెట్టి మఱల అచటికి వచ్చియున్నారని భావించిరి.

శ్లో. కపీంద్ర తిలకో విద్యచ్ఛేఖర స్తాపసాగ్రణీః।
మధ్వకేళి శుకో ఒస్యా భూచ్ఛిష్యోవ్యాస పదాశ్రయః ॥ 117

తా. ఆ విష్ణుతీర్థులకు బాదరాయణ తీర్థులను ముని శ్రేష్ఠులు శిష్యులైరి. ఆ బాదరాయణ తీర్థులు ఉత్తమ కవులై యుండిరి. శ్రేష్ఠ విద్వాంసులైన వారు శ్రీ మధ్వాచార్యులకు ముద్దు చిలుకవలె ప్రీతి పాత్రులై యుండిరి.

శ్లో. అసాదాస్యం ధ్రువం యాతం మహాంతం మహతామపి।
వ్యథాదనుగ్రహం కుర్వన్ సామర్థ్యైః కౌతుకం నృణామ్ ॥ 118

తా. శ్రీ విష్ణుతీర్థులు తమ ప్రభావముచే జనులకు ఆశ్చర్యమును కలిగించుచుండిరి. వారు తాము మెచ్చిన శిష్యులైన బాదరాయణ తీర్థులకు అనుగ్రహము చూపి జ్ఞాని శ్రేష్ఠుల గావించిరి.

శ్లో. ఆరురోహ దురారోహం సపరైః ప్రీతికృద్ధరేః।
మహాంతం మహిమానంచ మహీధ్రంచ గుహప్రియమ్ ॥ 119

తా. ఇట్లు ఆ విష్ణుతీర్థులు తమ భక్తిచే శ్రీ హరికి సంతోషమును కలిగించుచు ఇతరులకు నెక్కుటకు వీలుకాని కుమారునకు ప్రీతిపాత్రమైన కుమారమను సహ్య పర్వత శిఖరము నెక్కిరి.

శ్లో. ఆకృష్టోస్య గుణైర్వ్యాప్తై ర్యోగోదాయా ఉపాయయా।
స పద్మనాభ తీరాఖ్యః శిష్యోన్యో ఒభూత్సుచే తసః ॥ 120

తా. గోదావరీ తీరమందు నివసించుచున్న పండితోత్తములైన బ్రాహ్మణు లొకరు శ్రీ మధ్వాచార్యుల విశ్వవ్యాపికీర్తిని విని వారివద్దకు వచ్చిరి. వారు పద్మనాభ తీర్థులని పేరుతో పూర్ణప్రజ్ఞుల శిష్యులైరి.

శ్లో. శ్రుత్యా మత్యా సదాభక్త్యా విరక్త్యా నిత్యసేవయా।
తస్మై (అస్మై) ప్రసన్నః ప్రాజ్యైతః సద్యో విద్యాందదౌ శుభమ్ ॥ 121

తా. ఆ పద్మనాభ తీర్థుల వేదాంతశ్రవణము, మననము, సర్వదా భక్తి, వైరాగ్యము, నిరంతర సేవ వీటిచే పూర్ణప్రజ్ఞాచార్యులు ప్రసన్నులైరి. వారికి వెంటనే మంగళకరమైన వేదాంత విద్యను ఉపదేశము చేసిరి.

శ్లో. వేదాంతాబ్ధిం నయో జాతు జహౌ విద్వత్తిమింగలః।
యుక్తి ప్రవాహ సంరంభాత్ పరశాస్త్ర నదీచరః ॥ 122

తా. తిమింగలమను పెద్ద మీనము నదీ ప్రవాహమందు సంచరించుచు సముద్రమందు ఎల్లప్పుడు నివసించుచుండును. అదే రీతిని పద్మనాభతీర్థులు వైశేషికుల న్యాయముచే వారి యుక్తులను ఖండించుటకొఱకు వారి శాస్త్రములను పరిశీలించుచు ఎల్లప్పుడును వేదాంత శాస్త్ర విచారమందు ఆసక్తులై యుండిరి.

శ్లో. వ్యాఖ్యా ప్రణాదమాత్రేణ వీరంమన్యాన్ స్వమండలే।
మాయావి గ్రామసింహాన్యో వాదిసింహో నిరాకరోత్ ॥ 123

తా. కుక్కలవలెనున్న మాయావాదులు తమవారి సమూహమందు తామే సమర్థులని తెలిపి మెఱయుచుండిరి. సింహమువలె పద్మనాభతీర్థులు తమ శాస్త్ర వ్యాఖ్యానపు గర్జనచేత ఆ మాయావాదులను ఖండించుచుండిరి.

శ్లో. మత్తదుర్వాది మాతంగ తర్కమస్తక దారణే।
పంచాస్యో యోఽభవద్వ్యక్తం చతురాస్యోపి ఽకేవలమ్ ॥ 124

తా. అపుడు ఎచ్చులెచ్చులను మదించిన ఏనుగులవలె విద్యామదముచే అహంకారము నొందిన ఏనుగుల తలలవలెనున్న కుయుక్తులను ప్రయోగించుచు దుర్వాదులు గర్వించిరి. కుశలురైన పద్మనాభతీర్థులు సింహము ఏనుగుల తలలను చీల్చునట్లు వారి కుయుక్తులను ఖండించిరి.

శ్లో. సన్న్యాయ రత్నావళిరపు దపాది యతః శుభా।
టీకా పరాను వ్యాఖ్యాయా అనర్ఘా బోధసాగరాత్ ॥ 125

తా. ఆ పద్మనాభతీర్థులు జ్ఞానసాగరమువలె నుండిరి. వారు శ్రీ మధ్వాచార్యులు రచించిన ఉత్తమ అనువ్యాఖ్యానమను గ్రంథమునకు సన్న్యాయ రత్నావలియను టీకను రచించిరి. అది సముద్రమందు దొరకు రత్నములవలె అమూల్యమై యుండెను.

శ్లో. వేదప్రవచనార్య శిష్యో ఽసావితి పూజితః।
సభ్యః సభాయాం యో వేదం వ్యాచఖ్యౌ వేగసారవిత్ ॥ 126

తా. వేదముల సారము నెఱిగిన పద్మనాభతీర్థులు సభలయందు వేదములను ప్రవచనము చేసిరి. వీరిని జనులు వేదవ్యాఖ్యానము చేయుటయందు ఆచార్యులైన మధ్వాచార్యులకు తగిన శిష్యులని పూజించుచుండిరి.

శ్లో. అనయోః ప్రథమేశిష్యా శ్చరమేచా భవన్నిహ।
అనంత బోధస్యా నేకేయతీంద్రా బహుదేశజాః ॥ 127

తా. భారతదేశమందు శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులకు విష్ణుతీర్థులు పద్మనాభతీర్థులకంటె ముందును తరువాతను అనేకులు శిష్యులై యుండిరి. వారు నానాదేశములందు జనించిన యతివర్యులై యుండిరి.

శ్లో. వశీకృత హృషీకాశ్చ జననాద్యుప మర్దినః।
నరసింహ పదాధారా అభ్యస్తో పేంద్రనామకాః ॥ 128

తా. ఆ యతివర్యులు జితేంద్రియులైన హృషీకేశతీర్థులు, జనన మరణమును నివారించుకొనిన జనార్దనతీర్థులు, నరసింహోపాసకులైన నరసింహతీర్థులు, విష్ణువును సదా స్మరించు ఉపేంద్రతీర్థులు,

శ్లో. అదీర్ఘా న్యాభిధానా యే శ్రీమద్రామ పదాశ్రయాః।
అప్రత్యక్ష గుణోద్రిక్తా భక్తివైరాగ్య సాగరాః ॥ 129

తా. మఱియు వామనతీర్థులు, శ్రీరాముని ధ్యానించు రామతీర్థులు, అతీంద్రియ జ్ఞానముగల అధోక్షజతీర్థులు మొదలగు శిష్యులు భక్తివైరాగ్యముల సముద్రమువలె నుండిరి.

శ్లో. పాదైః పునంతః పృథివీం దర్శయంతో హరేఃపదం।
ధూత దుస్సమ యధ్వాంతా ఆదిత్యా ఇవగాం గతాః॥ 130

తా. సూర్యుడు తన కిరణములచే భూమిని పవిత్రము గావించును. ఆకాశమును ప్రకాశము నొందించును. చిమ్మచీకటిని నివారించును. భూమికి దిగిన అనేక సూర్యులవలె శ్రీ మధ్వాచార్యుల శిష్యులు సంచరించుచు తమ పాదముల తాకుడుచే భూమిని పవిత్రముగావించుచు శ్రీ విష్ణుస్వరూపమును శాస్త్ర వ్యాఖ్యానముచే తెలుపుచుండిరి. దుష్టశాస్త్రములను ఖండించుచుండిరి.

శ్లో. మోక్ష శాస్త్రామృతాంభోధి సేవయా నిత్యనిర్వృతాః।
చక్రి చారు తరార్చాసు చక్రిణ శ్చరణార్చకాః॥ 131

తా. ఆ శిష్యులు అమృత సముద్రమునుబోలు మోక్షము నిచ్చు మధ్వశాస్త్రమును వినుచు చింతించుచు ఎల్లప్పుడు సుఖించుచుండిరి. శ్రీ విష్ణువుయొక్క సుందర ప్రతిమలయందుండు శ్రీ విష్ణువును పూజించుచుండిరి.

శ్లో. మధ్వ ప్రశిష్యా బహవః శిష్యా యేషాం మహాంస్తథా।
అలంచ క్రురలం పృథ్వీం సర్వే సద్గుణ భూషణాః॥ 132

తా. ఇట్లు మంచిగుణశాలురైన చాలమంది మధ్వాచార్యుల శిష్యులు, వారి శిష్యులు, వారి ప్రశిష్యులు అందరు అతిశయముగా భూమండలమును అలంకరించిరి.

శ్లో. సదా సకల సచ్ఛాస్త్ర వ్యాఖ్యా సౌఖ్యామృతాబ్ధిగాః।
సర్వే దుర్వాది దుర్వాద కాండఖండన మండనా॥ 133

తా. ఆశిష్యులందరు మధ్వశాస్త్ర గ్రంథములన్నిటిని ప్రవచనముచేయుచు మిక్కిలి ఆనందము నొందుచుండిరి. దుర్వాదుల దుష్టవాదములను చెట్టుయొక్క కొమ్మలను ఖండించునట్లు ఖండించుచుండిరి.

శ్లో. భూరి భక్తిభరాః కేచిదప్యల్ప శ్రుతసంపదః।
అప్యల్ప బోధాః అపరే బహుశ్రుత మహాగుణాః॥ 134

తా. మధ్వాచార్యుల శిష్యులు కొందరు స్వల్పముగా శాస్త్రమును వినినవారైనను మిక్కిలి భక్తిగలవారు. ఇతరులు స్వల్పము తెలిసినవారైనను బహుళముగా శాస్త్రములను వినియుండుటచే మిక్కిలి గుణవంతులు.

శ్లో. బహవో గృహిణోఽప్య స్మాత్సమగ్రానుగ్రహం యయుః।
దీప్తా యత్రాగ్న యఇవ త్రయో లికుచశేఖరాః॥ 135

తా. శ్రీ మధ్వాచార్యులవలన చాలమంది గృహస్థులు సంపూర్ణమైన అనుగ్రహమును పొందిరి. వారియందు దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయమను మూడు అగ్నులవలె ప్రకాశమానులైన లికుచ వంశపు త్రివిక్రమ పండితాచార్యులు, వారితమ్ముడు శంకరాచార్యులు, వారి వంశములోని మరియొక శంకరాచార్యులు అను ముప్వురు అగ్రగణ్యులు,

శ్లో. మాధ్వం నియోగం యేప్రాయోనా త్యజన్ విదుషాంవరాః।
శిష్యక్షేత్రేషు సద్విద్యా బీజావాపైక దీక్షితాః॥ 136

తా. లికుచ వంశపు ఈ ముప్వురు పండితోత్తములై యుండిరి. వీరు మధ్వాచార్యుల ఆజ్ఞను దీక్షతో ననుసరించుచు క్షేత్రములవలెనున్న శిష్యులందు బీజములవలెనున్న సద్విద్యల నుపదేశము చేయుచు మధ్వమతమును అభివృద్ధిగావించిరి.

శ్లో. గ్రామణ్యో బ్రాహ్మణాగ్రణ్యః ప్రాపుః పూర్ణేష శిష్యతామ్।
యేషాం సద్గుప్తిమాత్రేణ భవేత్కిల పరంపదమ్॥ 137

తా. గ్రామములకు ప్రభువులైన బ్రాహ్మణాది వర్ణములవారు సజ్జనులను కాపాడుటచేతను, దుర్జనులను శిక్షించుటచేతను,

మోక్షమును పొందుదురు. అట్టి గ్రామముఖ్యులైన బ్రాహ్మణాది వర్ణములవారు శ్రీ పూర్ణప్రజ్ఞుల శిష్యులైరి.

శ్లో. శుశ్రూషా పక్షపాతాద్యైః కే ర్యక్తిత్కేవలం దదౌ।
రామప్రియో రామఇవ స్వాంగతిం యోగి దుర్లభమ్॥ 138

తా. శ్రీరాముడు తన ధ్యానముచే నిమగ్నులైన పక్షి మృగాదులకు తన నాకమైన వైకుంఠలోకము నిచ్చియున్నాడు. అదేవిధముగా శ్రీరాముని ప్రియభక్తులైన మధ్వాచార్యులు తమ సేవ, వైష్ణవ సిద్ధాంతమందు దృఢ భక్తి వీనిచే ప్రసన్నులై కొందరు భక్తులకు యోగులకు దొరకని మోక్షము నిచ్చిరి.

శ్లో. శిష్యప్రశిష్యాతి శయా ఈదృశా యద్దయోదయాత్।
కోనేచ్ఛే త్సులభం భక్త్యా తత్పాద సురపాదపం॥ 139

తా. ఇట్లు మధ్వాచార్యుల శిష్యుల శిష్యులు, వారి శిష్యులు ఆచార్యుల దయచే పూజించు జనులకు కల్పవృక్షమువలె ఇష్టార్థములను ఇచ్చుచుండినందున వారి పాదములను అందరు సేవింప వాంఛించిరి.

శ్లో. ఇత్థం సద్భిః సద్భిరర్చ్యైర్ధరాయాం
చక్రే వాసం శేషశయ్యేశ యానే।
గ్రామేవాప్తైః పావితే కాణ్వ తీర్థైః
భక్తి ప్రీత్యాసన్నతే ఒనూనబోధః॥ 140

తా. ఇట్లు సజ్జనులు పూర్ణప్రజ్ఞులను భక్తితో సేవించుచుండిరి. అంతలో చాతుర్మాస్య వ్రతకాలము వచ్చెను. అపుడు కణ్వతీర్థమందున్న ఏకవాటి (కాంత్య) గ్రామపు భక్తులు అచటనే చాతుర్మాస్యవ్రతము నాచరింపవలెనని వేడుకొనిరి. కనుక ఆచార్యులు

అచటనున్న మంగళకరమైన మఠమందు వాసము చేయ నారంభించిరి.

శ్లో. స్వానంద తీర్థ భగవద్వదనేందు బింబం
విద్యా సువితత కాంతి సుకాంతి కాంతమ్।
యైః ప్రేక్ష్యతాత్ర భవతాప శమాయభక్తై
స్తద్దానదాస్య మపి కిం న దదాతి పుంసః॥ 141

తా. శ్రీ మధ్వాచార్యుల ముఖము విద్యయను అమృత కాంతిచే సుందరముగా నుండును. దీనిని భక్తులు సంసార కష్టముల నివారణకొఱకు సందర్శింతురు. అందువలన వారికష్టములు పరిహారమై యిష్టార్థములు లభించును. మఱియును అట్లు చూచినవారి సేవకులను సేవించువారికికూడ సకల యిష్టార్థములు లభించును.

గద్య

ఇతి శ్రీ మత్కవికులతిలక త్రివిక్రమ పండితాచార్య
సుతనారాయణ పండితాచార్య విరచితే
శ్రీ సుమధ్వవిజయే మహాకావ్యే
ఆనందాంకే వాది నిగ్రహ
పూర్వక గ్రంథ రచనోనామ
పంచదశస్సర్గః
పదునైదవ సర్గ ముగిసెను.

శ్రీ సుమధ్వ విజయము

షోడశ సర్గః

శ్లో. సాధుభ్యో మధు మథనాంఘ్రి భక్తిభాగ్యః
శ్రాంతేభ్యో వితత మతే ర్మహాను భావమ్।
వేదాంతం స్వయమివ బంధమోక్షమూలం
వ్యాచష్ట స్ఫుట మథకోఽపి కోవిదో ఽత్ర॥ 1

తా. తరువాత ఒకచోట శ్రీమన్నారాయణునందు భక్తి గల కొందరు వైదిక సజ్జనులు చేరియుండిరి. అచట శ్రీ మధ్వాచార్యుల శిష్యులైన ఒక పండితులు వారికి సంసార బంధన విమోచన కారణమైన ఆచార్యుల అతిశయ మాహాత్మ్యమును స్పష్టముగా వివరించిరి. ఆమాహాత్మ్యము వేదాంత శాస్త్రమువలె నుండెను.

శ్లో. గోమత్యా స్తటసీకిటీ ఉచ్చకీర్తి చంద్రం
విశ్వఙ్ఞం క్షితిపతి రంత్య వర్ణజన్మా।
విద్వేష్టా శ్రుతి గుణసాధకం శ్రుతీనాం
వాచాలో వచనమువాచ వాగ్మివర్యమ్॥ 2

తా. ఆ శిష్యులు ఆచార్యుల మాహాత్మ్యమును ఈ రీతి చెప్ప నారంభించిరి. గోమతీ నదీతీరమునందొక శూద్రరాజుండెను. అతడు వాగ్చతురుడై వేదములను ద్వేషించుచుండెను. అపుడు అన్నిచోటులందును వాచాలురైన శ్రీ మధ్వాచార్యుల కీర్తి వెన్నెలవలె వ్యాపించియుండెను. ఆ రాజు వేదములయందున్న ప్రామాణ్యము మొదలైన అమూల్య గుణములను సాధించుచు మధ్వాచార్యులగూర్చి యిట్లనెను.

శ్లో. ఉన్మత్త ప్రలపిత వన్న తద్ధిమానం
యద్వాక్యం వ్యభి చరతి క్వచిత్ప చేఽత్ర।
దృష్టాంతో భవతి తదప్రమాణ తాయాం
సర్వేషాం శ్రుతివచసాం చ సర్వతేతి॥ 3

తా. వేదమునందు పుత్రోత్పత్తికై ధాన్యపు గింజను చేతియందు పట్టుకొని "యాఓషధీ పూర్వజాతా దేవేభ్యః" ఇత్యాది సూక్తమును జపించిన చో దానియందు మొలకలై పూలు మొదలగునవి పుట్టునని చెప్పబడియున్నది. అయితే దానినిపుడు పట్టుకొని జపించినచో అట్లగుటలేదు. అందువలన ఆ వాక్యపు దృష్టాంతముచే వేదవాక్యములన్నియు పిచ్చివానిమాటలవలె ప్రమాణములు కావని తెలియుచున్నది అనెను. ఇచట అనుమాన ప్రయోగ మేమనగా, "యాఓషధీ" ఇత్యాదివేద వాక్య ప్రమాణము 'నప్రమాణం వ్యభిచారిత్వాత్ ఉన్మత్త వాక్యవత్. అనంతర విప్రతి పన్నంసర్వం వేదవాక్యం అప్రమాణం వేదత్వాత్ యాఓషధీ ఇత్యాది వేద వాక్యవత్.'

శ్లో. వేదోక్తం ఫలమలమాప్యతే ఽధికారా
దిత్యుక్తో ఽతనమనసా ఽభ్యధత్త ధూర్తః।
యోగ్య త్వేసతి నహిదృశ్యతే ధికారీ
నాతః స్యాత్స ఖరవిషాణ వత్సదేతి॥ 4

తా. అపుడు పూర్ణ ప్రజ్ఞాచార్యులు ఆ శూద్రరాజును గూర్చి వేదమునందు చెప్పినట్లు చేయుటయందు మఱియు దానియందు చెప్పిన ఫలమును పొందుటకు యోగ్యత యుండవలెను. యోగ్యతయున్న యెడల అధికారి అవశ్యముగా ఫలమును పొందును అనిరి. అయితే ఆ మూర్ఖ రాజు మీరు చెప్పునది సరికాదు. మా కన్నులకట్టి ఫలమునుపొందిన అధికారి కనబడలేదు. అందువలన అధికారి గాడిద కొమ్మువలె అయినది.

శ్లో. ఆక్షేపం తమ సహమాన ఉచ్చమానః
సద్యో ఒసౌ నిజకరపల్లవ ద్వయేన।
ఆదాయవ్య తనుత బీజమోష ధీనాం
సూక్తేనాం కురదలపుష్ప బీజసృష్టిమ్ ॥ 5

తా. గౌరవమున కర్హులైన ఈ మధ్వాచార్యులకు ఆ శూద్ర రాజు ఆడిన తిరస్కారపు మాట సహించలేక, వారు తమ దోసిలి నుండి పెసలు గింజలను తీసికొనిరి. "యాఓషధీ" ఇత్యాది వేద మంత్రమును జపించిరి. వెంటనే మొలక, ఆకు, పూవు, గింజ వీటిని పుట్టించిరి.

శ్లో. వ్యాఖ్యాతా నిశి స కదాచన ప్రదీపే
సంశాంతే పునరపి వాచయాం బభూవ।
శిష్యాన్ స్వాన్ పురుకరుణాంబు దిర్నిజాంఘ్రే
రంగుష్ఠ స్ఫుటన ఖరోచి షైవ ॥ 6

తా. ఒకానొకదినము రాత్రి శ్రీ పూర్ణ ప్రజ్ఞాచార్యులు శిష్యులకు పాఠము చెప్పుచుండిరి. అపుడు దీపము ఆరిపోయెను. అపుడు ఆచార్యులు తమ కాలి బొటనవ్రేలి గోటి కొనయొక్క కాంతిచేతనే శిష్యులందు దయగలవారై మరల చదివించిరి.

శ్లో. తీర్థార్థం పృథుతర వప్రపాతి వారాం
ధారాణాం రయ సహనక్షమాం మహేశః।
ఆనీతాందశ శతపుంభి రత్య శక్త్యా
ప్రేక్ష్యోచే విపుల శిలాంక్వచిత్స ముక్తామ్॥ 7

తా. ఒకచోట ఒక వేయిమంది జనులు నదియొక్క మెట్ల కొఱకు ఒక ఎత్తయిన చోటినుండి పడు నీటి ప్రవాహమును అడ్డగించుటకు ఒక పెద్ద రాతిని ఇంకొక చోటినుండి తీసికొని

వచ్చుచుండిరి. మధ్యవాటికి దాని నెత్తుకొని వచ్చుటకు కాక క్రింద పెట్టిరి. శ్రీ పూర్ణప్రజ్ఞులు దానిని చూచి యిట్లనిరి.

శ్లో. లోకానాముపకృతయే కుతః శిలేయం
నిన్యేనో ఇతి జనతా జగాద తత్ర।
నేతారో యతివర మానవా నహీమాం
భీమశ్చేదిహాయత తే నయేన్న వేతి॥ 8

తా. ఓ జనులారా! ఈ శిలను ఎత్తుకొనిపోయి పెట్టినచో జనుల కుపకారమగును. ఎందుకు తీసికొని వచ్చి ఇచట పెట్టి యున్నారు అని అడిగిరి. అపుడు అచటనున్న జనులు యతి శ్రేష్ఠులారా! ఈ రాతిని మనుష్యులు తీసికొనిపోవ సాధ్యము కాదు. భీమ సేనుడు తీసికొని పోవ ప్రయత్నించినచో సాధ్యమగునేమో! లేదో! అనగా ఇది చాల బరువుగానున్నది అనిరి.

శ్లో. నిన్యేతాంగిరిమివ వానరీకృతాత్మా।
లీలావత్కరకమలేన సోఽమలేన।
తత్రాపిన్యధిత తయాస్య సూచ్యతేఽలం।
తత్తుంగా ననునికషాఽధునాపి కమ్॥ 9

తా. మధ్వాచార్యులు వెంటనే పూర్వము అంజనేయుడుగా నుండినప్పుడు గంధ మాదన పర్వతమును తెచ్చినట్లు అనాయాసముగా ఆ రాతినెత్తుకొని ఉంచవలసిన చోటునం దుంచిరి.

[ఇప్పుడును కర్ణాటక రాష్ట్రములో చిక్కమగళూరు జిల్లా బాళేహొన్నూరు తాలూకు కళస గ్రామమందు తుంగానదీ సమీపమునందున్న ఆ రాయి వీరి అద్భుత కార్యమును సూచించును. ఆ రాతియందు 'శ్రీ మధ్వాచార్యైః ఏక హస్తేన ఆనీయస్థాపితశిలా' అని వ్రాయబడియున్నది.]

శ్లో. సంఘాతైరధికఘ (ధ) నైరలంకృతాధ్వా
శిష్యాణాంయత మనసాముతే తరేషామ్।
యత్రా మావసతి తిథావినేన చంద్ర
స్తత్రా పౌసకలమతిః ససార సింధుమ్॥ 10

తా. ఒక అమావాస్య దినము సూర్యగ్రహణమైయుండెను. శ్రీ పూర్ణ ప్రజ్ఞాచార్యులు ఆ దిన పుణ్యకాలమందు స్నానము సేయుటకు వెళ్ళిరి. వారితో శిష్యులైన సన్యాసులు, గృహస్థులు దారియందు క్రిక్కిరిసి వచ్చుచుండిరి.

శ్లో. ఆర్ద్రాంగాః సపది నిమజ్జ నాత్సరస్యాం
కణ్వాస్యద్విజ ఋషభస్య వల్లభాయామ్।
తత్రాయన్ ఖరకిరణోపరాగ హేతో.
ర్గ్రామీణా అపిసకలాః సబాలవృద్ధాః॥ 11

తా. శ్రీ మధ్వాచార్యులు సముద్రస్నానము చేయుటకు వెళ్ళుచున్నపుడు సూర్యగ్రహణకాలమందు సముద్ర స్నానముచేయ ఆ ఏకవటగ్రామపు, బాలకులు మొదలుకొని వృద్ధులవరకు జనులందరు వారితోకూడ అచటికి వచ్చిరి. అపుడా జనులందరు కణ్వతీర్థమందు మునిగి స్నానమాడిరి.

శ్లో. సర్వజ్ఞం సపరిజనం సమీక్ష మాణాః
ఫుల్లాక్షాః సితమ్రవదనాః శుభాన నందుః।
దౌర్ముఖ్యం దధత ఉతాపరే నినిందు
ర్నాశ్చర్యం ద్వయమపి తత్స్వభావ తంత్రమ్॥ 12

తా. సర్వజ్ఞాచార్యులు పరివారముతో ఇల్లు వెళ్ళుచుండిరి. వారిని దృష్టించి చూచుచున్న సజ్జనులు చిరునవ్వు ముఖముగలవారై సంతోషము నొందిరి. దుర్జనులు ముఖమును త్రిప్పుకొని వెళ్ళిరి. ఇవి రెండును ఆ యా జనుల స్వభావమగుటచే ఆశ్చర్యము కాదు.

శ్లో. మామైనం భువనగురుం వినిందేత్థం
నిర్భర్త్స్యైత్య పతదివో త్తరంగ హస్తః।
సంక్షోభీ ఘనఘన ఘోష ఘోరవేషః
సంరంభీ ఖలమదమనాయ సింధురాజః॥ 13

తా. అపుడు సముద్రపుఅలలు ఎత్తుగా పైకి లేచెను. దానిని చూచినచో సముద్రరాజు చలించుచు కోపముచే భయంకరముగా ఘోషించుచు జగద్గురువులైన మధ్వాచార్యులను తగలవలదని బెదిరించి దుష్టులను శిక్షించునట్లుండెను. అది ఒక రాజు గురునిందకులను చూచి కోపముతో గర్జించుచు భయంకర రూపముదాల్చి చేతులు కాళ్ళనాడించుచు ఈ గురువులను నిందించకుడని బెదిరించుచు వారిని చంపుటకు చేతులెత్తుకొని యెదురుగా వచ్చుటవలె తోచెను.

శ్లో. సమ్మోదా త్తరల తరోద్రు తాభిగామీ
గంభీరస్వనను తిమాన్ సుఫేన హాస।
వీచ్యం నైరధికతరై (తై) రిహోధివేలం
మధ్వాయ ప్రణతిమివ వ్యధాత్సముద్రః॥ 14

తా. ఒకడు చాలకాలము తరువాత తన యింటికి వచ్చిన గురువులను వెంటనే యెదుర్కొని సంతోషముతో సాష్టాంగనమస్కారము చేయును. అపుడతడు సంతోషముతో బిగ్గరగా గురువులను స్తోత్రము చేయును. అట్లే సముద్రము ఎత్తయిన అలలను అవయవములచే మధ్వాచార్యులు వచ్చునపుడు వారికి తీరమునందు నమస్కారము చేసెనో యనువిధమయినది. అపుడది సంతోషముతో మిక్కిలి చంచలమై గంభీర ధ్వనియనుస్తోత్రముగలదై యుండెను. తెల్లగనున్న నురుగనునవ్వు గలదిగా నుండెను.

శ్లో. గోలీలా స్వతిశయినా వగాధ భావా।
నోల్లంఘ్యా వివిధ గుణ ప్రకాశరత్నా।

మధ్వాబ్ధీ పరమతేః ప్రియం జనానాం।
లావణ్యం నతుజలధేరయం విశేషః॥ 15

తా. శ్రీ మధ్వాచార్యులు మాటలయందు అందరిని మించినవారు. గంభీరులగుటచే ఎవరికిగాని వారిని మీఱుటకు సాధ్యము కాదు. అనేక భక్త్యాది గుణములచే విరాజిల్లు జ్ఞానమను రత్నము గలవారు. సముద్రము అగాధమైన నీటి విషయమందు అన్నిటిని మీఱినది. లోతగుటచే దాటరానిది. అనేక విధములైన రత్నములచే ప్రకాశించునది. అయితే ఆచార్యుల సౌందర్యమునుచూచి అందరును సంతోషము నొందుదురు. సముద్రపు నీరు ఉప్పగా నుండుటచే యెవరికి రుచింపదు. అదియే వీరిద్దరికిగల వ్యత్యాసము. అనగా శ్రీ మధ్వాచార్యులు సముద్రమునకంటె ఉత్తములు అని భావము.

శ్లో. అంభోధేస్త్వరిత తరోర్మి పాణిమృష్టే।
స్వచ్ఛేఽసౌ వికట తటాసనే నిషణ్ణః।
వ్యాచఖ్యావతి చిరమైతరేయశాఖా।
సూక్తాని ప్రథురతి సుందరప్రకారమ్॥ 16

తా. సముద్రతీరము అలలచే మిక్కిలి శుద్ధముగా నుండెను. సమర్థులైన ఈ మధ్వాచార్యులు ఆ తీరమందు కూర్చుండి చాల కాలము ఇంపుగా ఋగ్వేద ఐతరేయశాఖ సూక్తములకు వ్యాఖ్యానము చేసిరి.

శ్లో. గాంభీర్యాత్స్వన మధరీకరోతి సింధోః।
శ్రావ్యత్వం వహతి తథాప్యహోస్వనోఽస్య।
పూర్ణేందు ప్రభవదనః కఏషధన్యో।
మత్వేతం జనజలధి సమాఖ్య పర్యైత్॥ 17

తా. మధ్వాచార్యుల ఇంపైన వేదపఠన ధ్వనిని జనులు వినిరి. వీరి ధ్వని గంభీరతయందు సముద్రపు ధ్వనికంటె ఉత్తమమై

మిక్కిలి గంభీరమై యున్నను ఇంపుగా నున్నది. ఇది ఆశ్చర్యము. వీరి ముఖము చంద్రునివలె విరాజిల్లుచున్నది. సుకృతులైన వీరెవరు? అని ఆశ్చర్యముతో జనులు తండోప తండముగా వారిని చుట్టుకొనిరి.

శ్లో. వేదానాం సముచిత భావవాద దక్షం।
యే వేద ద్విషమిమ మూచిరే మహార్షాః।
ధిగ్ధిక్ తానితి జనతా జగాద తత్ర (గాఢం)
సాశ్చర్యాత్కల కలితాంజలిర్నమంతే॥ 18

తా. ఈ మధ్వాచార్యులు వేదములకు సరియైన అభిప్రాయములను వివరించుట యందు కుశలురై యున్నారు. కొంతమంది దుర్జనులు వీరిని అసూయతో వేదములను దూషింపదగినవారని చెప్పియున్నారు. ఛీ. వారెట్టి నీచులని ఆ సముద్రపుతీరమందు చేరిన జనులు ఆశ్చర్యముతో మధ్వాచార్యులకు చేతులు మోడ్చి నమస్కారము చేయుచు చెప్పిరి.

శ్లో. సన్నామం (సన్మానం) విపులహృదే విధాయభక్త్యా।
బిభ్రాణాశ్చరణ రజోఽస్య దేవసేవ్యమ్।
తత్స్నానాదధిక శుచౌనదదాధి రాజే।
సస్నుస్తే ద్విజనికరాః ప్రశస్తకాలే॥ 19

తా. ఆ జనులందరు పూర్ణప్రజ్ఞులకు భక్తితో నమస్కారమును (సన్మానమును) చేసిరి. దేవతలు ధరింప యోగ్యమైన వారి పాదధూళిని తలమీద ధరించిరి. ఆచార్యులు స్నానముచేయుటచే ఇంకను అధికముగా పవిత్రమైన సముద్రమందు ఉత్తమగ్రహణ కాలమందు స్నానము చేసిరి.

శ్లో. కల్లోలైఃకర నికరైరివా నివార్యై।
రుల్లోలైర్జన నికరాన్ని పాదయద్భిః।

ఆక్రాంతాః ప్రబలతరైశ్చ లోఠ్యమానాః
హాస్యత్వం ప్రయయురుదన్వతీహ నైకే॥ 20

తా. అపుడు సముద్రమందు ఏనుగులవంటి దిక్కులేని చంచలమైన పెద్ద అలలు లేచుచుండెను. అవి ధరింపరానివై జనులను తాకుచు ప్రబలమై యుండెను. ఆ యలలు అనేకులను ముంచి దొర్లించి వారిని చూచుచున్న జనులు నవ్వునట్లు చేసెను.

శ్లో. మజ్జంతం పృథులహరీ నిగూఢ మూర్తిం।
సంపూర్ణప్రమతి మసజ్జనో జహాస।
యోలోకత్రయ విజయీగురుః ప్రసిద్ధః।
సోఽయంహా పత తిలఘూర్మి లీలయేతి॥ 21

తా. శ్రీ పూర్ణప్రజ్ఞులును అలలనడుమ స్నానము చేయుచుండిరి. అపుడు వారి దేహమంతయు అలలలో మునిగిపోయెను. అపుడు అచటనున్న దుష్టజనులు ఈ మధ్వాచార్యులు మూడులోకములను జయించిన గురువులని విఖ్యాతులుగా నున్నారు. అయ్యో! వీరు అలల తాకిడిచే పడిపోవుచున్నారు కదా! అని వ్యంగ్యముగా హాస్యము చేసిరి.

శ్లో. నీచానామ వచవచాంస్య జీగణన్నో।
దభ్రాణాంక్షుభిత కరాణ్య దభ్రసంఖ్యః।
క్రోష్టూనాం శ్వకలకల ప్రవం విరావం।
పంచాస్యో నహిగణయేదు దారవీర్యః॥ 22

తా. నక్క కూయును. అపుడు కుక్కలు బెదురుచే కూయును. అతి బలవంతమైన సింహము ఆ నక్క కూతను లెక్కింపదు. అట్లే శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు సామాన్య జనులకు వ్యథను కలిగించు దుష్టుల అయోగ్యమైన హాస్యపుమాటలను లెక్కింపలేదు.

శ్లో. జన్మస్థిత్య పసితిదాయినం కటాక్షం।
లోకానామ ఘటయదంబుధౌ బృహద్ధీః।
ఆక్రాంతోఽధిక గురుణానతేన తావ।
న్మంచన్ సంచలన మభూత్తటాకదేశ్యః॥ 23

తా. శ్రీ పూర్ణప్రజ్ఞులు తమ కటాక్షము చేతనే సకల జనుల పుట్టుక-పాలన-నాశము వీనిని కలిగించు సమర్థులు. వారు తమ ఆ కటాక్షముచే ఆక్రమించుచున్న సముద్రమును చూచిరి. అపుడా సముద్రము వారి కటాక్షమున కధీనమై తన అలల ఉద్ధతమును విడిచి సామాన్యమైన చెఱువువలె మారెను.

శ్లో. ఇత్యాద్యైరపి చరితైరనన్య సాధ్యై
ర్నస్తేష్టాం బహుమతి మాపదుర్జనోఽస్మిన్।
విద్వేషం వ్యధిత పునర్నిరస్తభాగ్యే
తస్మిన్ దుర్మనసి తదేవ శోభనం స్యాత్॥ 24

తా. శ్రీ మధ్వాచార్యుల ఇతరులకు చేయ శక్యము కాని అమానుష కార్యములు చేసినను దుష్టులు మహాత్ములు వీరని గౌరవింపలేదు. దానికి బదులుగా వారిని ద్వేషించిరి. దుర్భాగ్యులైన తమోయోగ్యదుష్టులకు ఆచార్యులను ద్వేషించుటయే ఉచితమైనది.

శ్లో. సంప్రాప్తం సహ సహజేన గండవాటం
సోఽవ్యాజ స్పంప్రకటన అదిశద్విశంకం।
శుశ్రూషామయముచితో విధాతు మీష
ల్లోకానామితి వచసా పరీక్షకాణామ్॥ 25

తా. ఒక దినము శ్రీ మధ్వాచార్యుల బలమును పరీక్షించుట కొఱకు కొందరు జనులు గండవాటుడనువానిని చూపించి ఇతడు (కూడిపాడియు) తమకు కొంచెము సేవ చేయదగిన వాడనిరి. ఆ

గండవాటుడు సహోదరునితో ఆచార్యుల దగ్గరకు వచ్చెను. అపుడు ఆచార్యులు కొంచెమైనను సందేహింపక నీ బలమునంతయు నాయందు చూపింపు మనిరి.

శ్లో. శ్రీకాంతేశ్వర సదనేఽ నయత్క్యలైకో
యస్త్రింశన్నర పరనీత కేతు యష్టిమ్।
ఆ హత్యా గురుగదయైవ నాలికేరా (నారికేళా)
ద్యోతేభే తరలతరాత్ఫలాని కామమ్॥ 26

తా. అచటి శ్రీ కాంతేశ్వర దేవాలయమందు ఒక ధ్వజ స్తంభమును ముప్పదిమంది యెత్తుకొని వెళ్ళుచుండిరి. అంత భారమైన ధ్వజ స్తంభమును ఈ గండవాటుడు (కూడిపాడియు) ఒకడే యెత్తుకొని వెళ్ళెను. కొబ్బరిచెట్టను సన్నకోలచే కొట్టి దానిని కదలించి తనకు గావలసినన్ని కొబ్బరికాయలను పొందుచుండెను. అంతటి బలశాలి అతడు.

శ్లో. ఏతాదృగ్బల విభవః సతస్యకంఠం
తజ్జ్యేష్ఠోఽప్యభిత ఉభౌస మంగృహీత్వా।
నిష్పేష్టుం పరమ మవాపతుః ప్రయత్నమ్
సంఘర్షాత్రమ పరివర్ధ మానతైక్ష్ణమ్॥ 27

తా. ఇంత బలశాలియైన ఆ గండవాటుడు, అతని అన్నయు యిద్దరు చేరి శ్రీ మధ్వాచార్యుల గొంతును పిసుక నారంభించిరి. అందువలన వారి గొంతు ఇంకను గట్టి యగుచు వచ్చినది. అందువలన వారు గొంతును చుటును చేతులతో బట్టి నొక్కుటకు మిక్కిలి ప్రయత్నించిరి.

శ్లో. అస్విన్నావలసత రౌగురోర్న యోగా
చ్ఛ్రత్రాగ్ర్యా విలమహితౌ చ తావుభాభ్యామ్।
ముక్త్వాయః కఠిన తరత్వచం శిరోధిం
పర్యాయ (యాత్) స్ఫుటవచనాన్ని పేతతుఃకౌ॥ 28

తా. ఆ గండవాటుడును అతని అన్నయుచేరి మధ్వాచార్యుల గొంతును పిసుకుటచే మిక్కిలి ఆయాసము నొందిరి. వారి ఒళ్లు చెమరించినది. అపుడు ఆచార్యులు తమ ఇద్దరు శిష్యులకు మంచి విసనకఱ్ఱతో వారికి గాలిని విసరునట్లు చెప్పిరి. శిష్యులు అట్లే విసిరిరి. వారి ఆయాసముతగ్గుదల కాలేదు. అందువలన వారు ఆచార్యుల ఉక్కువంటి గట్టియైన చర్మముగలిగినట్టియు పిసుకునప్పుడు స్పష్టముగా మాట్లాడుచున్నటువంటిదియగు గొంతును వదలి భూమిమీద పడిరి.

శ్లో. అశ్వస్తౌ శుచిహృది మావనౌ నమానా
వుద్ధర్తుం సమగదదంగులీం ధరాస్థామ్।
సంగృహ్య ప్రసభరసాదపి ప్రయత్తౌ (ప్రయత్నౌ)
సామర్థ్యం యయతురి మౌనకంపినేఽస్యాః॥ 29

తా. ఇట్లు క్రింద పడిన గండవాటుడును వాని అన్నయు ఆయాసమును పోగొట్టుకొని మేము చాల బలశాలురము అని అహంకార పడుచుండిరి. అపుడు శ్రీ మధ్వాచార్యులు తమ వ్రేలిని నేలమీద పెట్టి దీని నెత్తుడని అనిరి. వారు మిక్కిలి బలమును ప్రయోగించి ప్రయత్నించినను ఆ వ్రేలిని కదలింప శక్తులు కాలేదు.

శ్లో. నిర్యత్నం వటుమధిరుహ్య మందహాసే
సప్రాయాదిహ పరితో నృసింహగేహమ్।
ఐశ్వర్యైరితి లఘిమాది కైరుపేతో
మధ్వోఽభూత్త్రి భువనచిత్ర రత్నరాజః॥ 30

తా. ఒకానొకదినము శ్రీమధ్వాచార్యులు తౌళవదేశమందు ప్రయత్న మేమియు లేని యొక బాలునిపై నెక్కుకొని నవ్వుచు నృసింహ దేవాలయము చుట్టును ప్రదక్షిణము చేసిరి. ఈ మధ్వాచార్యులు లఘిమాది అష్టసిద్ధులు లేక అష్టైశ్వర్యములతో కూడియుండుటచే ముల్లోకపు ఉత్తమ వస్తువు లన్నిటియందును శ్రేష్ఠులు.

విశేషవిషయము:—అణిమా-మహిమా-లఘిమా - ప్రాప్తి - ప్రాకామ్య - ఈశిత్వ - వశిత్వ - ప్రాకామ్యము - అనునవి అష్ట సిద్ధులు. 1. అణిమా :-కన్నులకు గనపడు వస్తువులందు మిక్కిలి సూక్ష్మమైనది. 2. మహిమా :-కన్నులకు గనపడు వస్తువులందు మిక్కిలి పెద్దదైనది. 3. లఘిమా :-అన్నిటికంటె తేలిక యగుట. 4. ప్రాప్తి :-తమ ఇంద్రియములకు గాక ఇతరుల మనస్సు ఇంద్రియములకు గోచరమైనవిషయములను తెలిసికొని పొందునది, 5. ప్రాకామ్యము :-వినినదానిని వెంటనే తెలిసికొనునది. వినని దానిని తెలియునది. 6. ఈశిత్వము :-భూమియందున్న ప్రాణులచే తాను చెప్పినట్లు పనిచేయించునది. 7. వశిత్వము:-సత్వ, రజః, తమోగుణములచే మనస్సుచంచలము కాకుండుట. 8. ప్రాకామ్యము:- ఇతరులకంటె విషయములచే మిక్కిలి సంతోషము నొందునది. ఈ అష్ట సిద్ధులు వాయుదేవునియందు స్వరూపముచేతనే యుండును.

శ్లో. పంచాశన్నర పనరోపనీత మాత్రాం
యోవార్క్షీ గృహ మధిరోహిణీం నినాయ।
సవ్యాఖ్యా స్వరదమనాయ పూర్వవాటో
నిర్దేశాద్వ్యధి తగురోర్గల ప్రవేశమ్॥ 31

తా. ఒకచోట మూడంపాడిత్తాయడను బ్రాహ్మణుడుండెను. అతడు ఏబదిమంది రాజసేవకులు కష్టముతో తీసికొనిపోవుచున్న ఒక గొప్ప వీణను తానొకడే అనాయాసముగా తన యింటికి తీసుకొని వెళ్లెను. అందువలన అతనికి తాను బలశాలియను గర్వముండెను. శ్రీమధ్వాచార్యులు అతనికి నీవు ప్రవచనము చేయు నా గొంతును పిసికి ధ్వనిని నిలుపుమని ఆజ్ఞ చేసిరి. వాడు గొంతును పిసుక ఆరంభించెను.

శ్లో. స్విన్నే౽స్మిన్నపి యతమాన ఆగ్రహోగ్రే।
ప్రాచ్యాత్తత్ప్ర వచన నిస్వనో౽తిరేజే।

ఉద్ధర్తుం విపులహృదంగులీం చలనాం।
సో౽భూదిత్యజని కుతూహలం జనానామ్॥ 32

తా. ఇట్లు మధ్వాచార్యుల గొంతును పిసుకుచున్న మూడంపాడిత్తాయుని శరీరము ఆయాసముచే చెమర్చెను. అయినను ఎట్లయినను చేసి ఆచార్యుల ధ్వనిని నిలుపవలెనని అతడు హఠముచే ప్రయత్నించెను. అయితే ధ్వని మొదలున్న దానికంటె అధికమయ్యెను. తరువాత ఆచార్యులు తమ వ్రేలిని నేలపై పెట్టి ఎత్తుమని చెప్పిరి. అయితే ఆ వ్రేలి నెత్తుటకు వానివలన కాలేదు. ఇందువలన అచట నున్న జనులు ఆశ్చర్యము నొందిరి.

శ్లో. పర్యైక్షి ప్రభురితరైః శివాగ్నిపూర్వై।
ర్నోపైక్షి ప్రబలతరైస్తథా ప్రయత్నే।
నావైక్షిక్వ చిదపిశక్త్య పూర్తి రస్మి।
న్నుత్ప్రైక్షి స్వయమపి భీమ ఇత్యవశ్యమ్॥ 33

తా. బలశాలులైన శివాగ్ని, వాసుదేవ, ఉగ్ర, అమోఘ మొదలైన ఇతర బ్రాహ్మణ జట్టులు శ్రీమధ్వాచార్యుల బలమును పరీక్షించి ఓడిపోయిరి. అట్లే ఇతర బలిష్ఠులైన జట్టులు వారిని పరీక్షింపక వదలలేదు. ఒక విషయమునందుగూడ ఆచార్యులు అశక్తులని ఎవరును భావింపలేదు. అందరు వీరు యింత బలశాలురగుటచే నిజముగా భీమసేనుడై యుండవలెనని ఊహించిరి.

శ్లో. లేఖిన్యాం (నాం) ముహురపినహ్య కృష్యమాణం
నాప్యేకంత నురుహమస్య తూదపాటి।
నాసాగ్రే మృదుని కృతైశ్చ ముష్టిఘాతై
ర్నాస్యేందోరతి బలిభిః ప్రసన్నతాసి॥ 34

తా. కొందరు బలిష్ఠులైన మనుష్యులు పరీక్షింప మధ్వాచార్యుల శరీర రోమములను గోళ్ళచే పట్టి అనేక పర్యాయములు

లాగిరి. అయినను ఒక వెంట్రుకను కూడ లాగుటకు కాలేదు. వారి మృదువైన ముక్కు-కొనను ముష్టితో బలముగా గ్రుద్దిరి. ఆచార్యులకు దానివలన నొప్పికలుగలేదు. వారి సుందరముఖము పూర్వము వలె ప్రసన్నముగనే యుండెను.

శ్లో. పంచాస్యః శ్వభిరివహీ (వై) విహీనసారై
రంభోధిర్నగ (ద) సరితాంజలై రివాల్పైః।
ఖద్యోతైరివ తరణిర్విదం బయన్ స్వాన్
ప్రత్యర్థి స్వసమనరైర్వ్య వాహరత్సః॥ 35

తా. ఆ మధ్వాచార్యులు తాము వాయుదేవుని అవతారులైనను మనుష్యునివలె నటించుచుండిరి. వారు బలశాలియైన సింహము నిర్బలమైన కుక్క-ను ఓడించునట్లు వైరులైన దుర్వాదులను ఖండించుచుండిరి. సముద్రము గిరి(నదనదుల) నీటిని తనయందు నింపుకొనునట్లు భక్తులకు ఆశ్రయమిచ్చుచుండిరి. సూర్యుడు తన ప్రకాశముచే మిణుగురు పురుగును కాంతిహీనము చేయువిధముగా ఉదాసీనులను నిర్బలులుగా చేయుచుండిరి.

శ్లో. పారంతి సురసదనం విశాల సంవిత్
సంప్రాప్తఃఖలు సుచిరాన్ని వేద్యహీనమ్।
గ్రామాగ్ర్యక్షితి పతి భిర్దినార్ధమాత్రా
త్తద్భూతిర్వ్యధిత సభూత బల్యనల్పాః॥ 36

తా. శ్రీ పూర్ణప్రజ్ఞాచార్యులు ప్రయాణక్రమముచే పారంతి దేవాలయమునకు వెళ్ళిరి. అపుడా దేవాలయమందున్న హరికి పూజ నైవేద్యము మొదలైనవి లేకుండుటను చూచిరి. వెంటనే గ్రామము నందలి ముఖ్యులను రాజును పిలిపించిరి. ఆరుగంటల కాలము లోపల దేవునికి భూతబలి, పూజ, నైవేద్యము మహోత్సవాదులు నడుమ నట్లు ఏర్పాటు చేసిరి.

శ్లో. భీమత్వే సహ సహజైః ప్రతిష్ఠితః ప్రాక్
పంచాత్మా మురరిపురంచితో యదత్ర।
పాంచాత్మ్యం బలిసలిలం సమందదత్యా
నో ఽస్మార్షీత్తమ మమత ప్రమాణ్య పూర్ణః॥ 37

తా. పూర్వము ద్వాపరయుగమందు భీమసేనుడు పాండు తనయుడై యుండునపుడు ఈ పారంతి దేవాలయమందు సహోదరులతో ఒక్కొక్క-రొక్కొక్క- విష్ణుప్రతిమను మొత్తము ఐదింటిని ప్రతిష్ఠ చేసియుండిరి. బలిని వేసి దానిపై నీటిని వేయుటకొరకు గ్రామ నీటిని తెచ్చియిచ్చుచుండెను. ఇట్లు వారు ఆ ప్రతిమలను స్థాపించి యుండిరి. ఇపుడు మధ్వాచార్యులు ఈ దేవాలయమును చూచిన వెంటనే ఆ విషయమును స్మరించిరి.

శ్లో. అయాస్యన్ కిల సరిదంతరాఖ్యదేశం
గ్రీష్మే నిర్జల మిహకుర్వతాం స్తటాకమ్।
తత్కాలే పరమభివర్షయన్ ఘనౌఘం
తత్పూర్త్యై వ్యధిత కుతూహలం జనానామ్॥ 38

తా. శ్రీ మధ్వాచార్యులు గ్రీష్మకాలమందు 'ఇజేయుర' గ్రామమునకు వచ్చుచుండిరి. అపుడు దారియందు కొందరు జనులు పారంతిగ్రామపు చెరువునందు నీరు లేదని తెలిపిరి. ఆచార్యులు వెంటనే ఆ చెరువు మాత్రము నీటిచే నిండునట్లు మేఘములచే వాన కురిపించిరి. దానివలన జనులందరు మిక్కిలి ఆశ్చర్యము నొందిరి.

శ్లో. దుర్మంత్రైఃఖల పటలైః ప్రబోధ్యమానో
గ్రామేశో వృషలపతిః ప్రహర్తుమేనమ్।
సంప్రాప్తస్తత ఉతయాంత మీక్షమాణః
ప్రోద్యంతం రవి మివవిస్మితో ననామ॥ 39

తా. శ్రీ మధ్వాచార్యుల మాహాత్మ్యమును విని చూచి సహింపని కొందరు దుష్టులు ఆచార్యులను చంపుటకొఱకు ఆ గ్రామపు ప్రభువైన శూద్రునకు దుర్బోధన చేసి పంపిరి. అతడు ఆచార్యుల దగ్గర చంపుటకొఱకు వచ్చెను. అంతలో ఆచార్యులు ఆ గ్రామమునుండి వెళ్ళిపోవుచుండిరి. అతడు ఉదయించు సూర్యునివలె ప్రకాశించుటచూచి ఆశ్చర్యముతో నమస్కరించెను.

శ్లో. క్షేత్రాగ్ర్యం త్రిభువన వైద్యనాథ నాదం
ప్రస్థాయ ప్రచురతరాంతరః ప్రభావీ।
శ్రీకృష్ణామృత పరమార్ణ వాభిధానం (నాం)
చక్రేసద్వచనతతిం స్వభక్తభూతై॥ 40

తా. మిక్కిలి సమర్థులైన మధ్వాచార్యులు ధన్వంతరీ దేవాలయమున్న 'కొక్కడ' గ్రామమునకు వెళ్ళిరి. అచట 'ఇడేపాడిత్తాయ' అను వారి భక్తుడొకడుండెను; వారాభక్తుని శ్రేయస్సుకొఱకు అచట పురాణముల సదుక్తులున్న కృష్ణామృత మహార్ణవమను గ్రంథమును రచించి అతనికి ఇచ్చిరి.

శ్లో. సగ్రామం పరమభియాత ఉచ్చభూతిం
విద్వాంసః క్వకుహర కోపదర్దురాభాః।
ఇత్యూచే మదమతి మానినోఽఖిలజ్ఞం
మన్యస్య క్షపయితు మేవతజ్జనస్య॥ 41

తా. ఆ పూర్ణప్రజ్ఞులు అచటినుండి ఉజీర్య (ఉజ్రె) అను మఱియొక గ్రామమునకు వెళ్ళిరి. అచట అనేకులు తామే సర్వజ్ఞులమని తలచిన పండితులుండిరి. వీరు వారి అహంకారమును నివారించుటకొఱకు కూపస్థమండూకమువలె (బావియందున్న కప్పవలె) నున్న ఇచటి విద్వాంసు లెక్కడ? ఎందుకు నావద్దకు వచ్చుటలేదు? అని యడిగిరి.

శ్లో. సర్వజ్ఞోఽప్యయ మధికం నయజ్ఞభంగిం
సంవిత్తే యతిరితి బద్ధ నిశ్చయోఽసౌ।
ఆభాంతం పరిషది మత్సరాదపృచ్ఛ
త్కర్మార్థశ్రుతి గహనార్థ ఖండభావమ్॥ 42

తా. మధ్వాచార్యులు సర్వజ్ఞులా? నిజము. అయితే సన్యాసులగుటచే యజ్ఞముచేయు నధికారములేని కారణమున యజ్ఞక్రమమును హెచ్చుగా తెలియదు అని ఆ గ్రామపు విద్వాంసులు నిశ్చయించుకొనిరి. సభయందు విరాజిల్లువారిని కర్మార్థమును బోధించు 'ఛందసాంవై' ఇత్యాది బ్రాహ్మణ భాగమునకు అర్థమును చెప్పుడు అని అసూయతో ప్రశ్నించిరి,

శ్లో. చందోభ్యశ్చ్యుతర ససంగ్రహ ప్రవీణాన్
షష్ఠేఽహ్ని ప్రతి విహితాన్ ప్రజాధిపేన।
నారాశంస్య చరమచారు మంత్రభేదా
నూచేఽసౌతమభిదధద్వి సంశయాంశః॥ 43

తా. మధ్వాచార్యులు ఆ పండితు లడిగిన మంత్రములకు నిశ్చితమైన అర్థమును చెప్పిరి. మఱియు బ్రహ్మ యజ్ఞపు ఆరవదినము విధించిన వేదము యొక్క ముఖ్యార్థపు శేఖరణగల నారాశంసీత్యాది మంత్రములను చెప్పిరి.

శ్లో. పాండిత్యం పరమ మవేక్ష్యతస్య తాదృక్
సంఘర్షా (ర్ష) త్కుభితమనా విపక్ష సంఘః।
నార్థః స్యాదయమితి వర్ణయన్నథ త్వం
తం బ్రూ హీత్యురుమతి నేరితోఽర్ద్రి వద్రాక్॥ 44

తా. ఆ ప్రతివాదులు శ్రీ మధ్వాచార్యుల అత్యద్భుత పాండిత్యమును చూచిరి. అయినను వాద వివాదముల ఒత్తిడిచే వారి

మనస్సు వ్యథ నొందియుండెను. అందువలన వారు ఆచార్యులారా! మీరు చెప్పిన అర్థము సరికాదనిరి. అపుడు ఆచార్యులు మీరే దాని అర్థమును చెప్పుడనగా వారచట నిలబడక పారిపోయిరి.

శ్లో. సోఽపృచ్ఛత్త మథమహాహ్వయోప సర్గా
యత్రోక్తా మనుచరణోప సృజ్యరూపాః।
తస్యార్థం వచన చయస్య తంబ్రువాణః
స్థైర్యార్థం సపదిస లేఖయాం బభూవ॥ 45

తా. ఆ ప్రతివాదులు మరల వచ్చి మధ్వాచార్యుల నోడింప ఆ బ్రాహ్మణ మంత్ర భాగపు అర్థమును అడిగిరి. ఆ మంత్రభాగమందున్న మహానామ్న్యయను ఋక్కులకు ప్రచేతన, ప్రచేతయ, ఆయాహిపిబమత్స్వ క్రతుఛందఋతం బృహాత్, సుమ్న ఆధేహి, నోవసో, అను నైదు (ఉపసర్గములు) అవయములు చెప్పబడినవి. ఆ ఉపసర్గములను అథత్వాన్యం జరతే ప్రేమరిచ్యతథా తారాధ స్తువతే కామ్యం వసు. అస్మాకంబోధిచోదితా. తం త్వాపరివ్రజామహే. యాతేరా కిర్దదిర్వసు అను మంత్రముల పాదములతో చేరినచో 'అథత్వాన్యం జరతే ప్రేమరిచ్యతథాతారాధ స్తువతే కామ్యం వసుప్రచేతయ' అస్మాకం బోధిచోదితా ఆయాహిపిబమత్స్వ' తం త్వా పరివ్రజామహేక్రతుఛంద ఋతంబృహాత్, అని అగును. మధ్వాచార్యులు ఇట్లు చేర్చవలెనని తెలిపి ఆ మహానామ్నీ ఋక్కుల అర్థమును చెప్పి లోకమందిది స్థిరమైయుండుట కొఱకు కర్మనిర్ణయ మను గ్రంథమును వెంటనే వ్రాయించిరి.

శ్లో. సంపూర్ణం శశి సమివోదితం కృశః శ్వా
చక్షోభ్యా ఉడునికరో నిరీక్ష్యమధ్వం।
ప్రత్యర్థి స్వయమితి దూరవో(తో) భిధావన్
కింతే నక్షత్ర మమృతాకరస్య తస్య॥ 46

తా. ఆ మధ్వాచార్యులను చూచి ఆ దుష్టజనులు తాము వారి ప్రతివాదులని యెదురుగా వచ్చి అరచుచు ఓడి ధైర్యములేని వారైరి. అది ఆకాశమందు పున్నమరోజు ఉదయించిన పూర్ణచంద్రుని చూచి దుర్బలమైన కుక్క తాను అతనికి ప్రతిభటుడని భావించి దుష్టశబ్దముచే మొఱుగు అధీకునివలె అయినది. అమృతమున కాశ్రయుడైన చంద్రునకు కుక్క కూతచే ఏమియు హాని లేనట్లు మోక్షప్రదులైన మధ్వాచార్యులకు ఆ దుష్టులకూతలచేత ఏమియు తొందర కలుగ లేదు.

శ్లో. నిస్వానాం కతిపయ భుక్తియుక్తభక్తం
భక్తానాం వ్యధిత చతురుణం దయాళుః।
భుక్తేస్మ త్రిదశనరోపభోజ్య మన్నం
సంప్రీత్యై స ధనవతాం బృహత్ప్రబోధః॥ 47

తా. దయామయులైన శ్రీ మధ్వాచార్యులు, బీదజనులు కొందరికొఱకు సిద్ధము చేసియున్న కొంచెము అన్నమును తమ అమానుష శక్తితో నాల్గింతలు హెచ్చించిరి. ధనవంతుల ముప్పదిమంది జనులకు చాలినంత సిద్ధము చేసియున్న అన్నమును వారిని సంతోషింపజేయుటకొఱకు ఆ యన్నమంతయు తాము ఒకరే భోజనము చేయుచుండిరి.

శ్లో. వృష్ట్యాదేః స నియమనాది చక్ర ఏత
చ్చిత్రం కిం భువననియామకే సమీరే।
అప్యేవం భువనగురోః కృతానువాదః
కృత్యేషు ప్రవర ఇతీహ వర్ణయామః॥ 48

తా. ఆ మధ్వాచార్యులు వానను కురిపించి ఒక చెఱువును మాత్రము నిండునట్లు చేసిరి. చంపుటకు వచ్చిన శూద్రరాజు బుద్ధిని మార్చిరి. అన్నమును హెచ్చుతగ్గులు చేసిరి. ఇవన్నియు ప్రపంచమునకు ప్రేరకులైన ముఖ్య ప్రాణదేవుని అవతారమూర్తి మధ్వాచార్య

లందు ఆశ్చర్యము కాదు. అయినను జగద్గురువులైన ఆచార్యుల చరిత్రను చెప్పుట ఇతర కార్యములను చేయుటకంటె శ్రేష్ఠమైనదని ఈ గ్రంథమునందు వర్ణించుచున్నాము.

శ్లో. ఇత్యూచే ధరణి సురేణ కేవలం నో
మాధ్వీయం వివిధ కథా కథాసుమాన్యా।
సాక్షాదప్య మరవరై రుదీర్యమాణా
గంధర్వై ర్వర్ధ్య సదసి తమ్మ దేజగేఽపా ॥ 59

తా. ఆ మధ్వాచార్యుల కథ మహానుభావుల కథలయందు పూజ్యమైనదనుట ఆచార్యుల శిష్యుడైన బ్రాహ్మణుడు చెప్పినందు వలన మాత్రము కాదు. దేవశ్రేష్ఠులు వీరి కథను పొగడియున్నారు. దానిని ఆ దేవతల సంతోషముకొఱకు గంధర్వులు దేవతల సభ యందు పాడి కొనియాడియున్నారు.

శ్లో. తాంపద్య ప్రణిగదితాంతు మూర్ఛయిత్వా
తా నానాముచిత తయాత్త పంచమాద్యాః।
గాంధారం ద్ర్యవిషయముజ్జ్వలం సృజంతో
గ్రామంతే ప్రజగురకాకి క్రమకంఠాః ॥ 60

తా. ఆ గంధర్వులు దేవతలు రచించిన ఆచార్యుల చరిత్ర పద్యములను దేవసభయందు రాగాలాపనతో పాడిరి. వారి కంఠ మందు కాకియను కంఠదోషము లేకుండుటచే ధ్వని యింపుగా సుశ్రావ్యమైయుండెను. వారి పంచమాది స్వరములను ఒక పాటను పాడి మఱియొక పాటను పాడునపుడు మిశ్రము కాకుండునట్లు యోగ్యరీతితో స్వీకరించుచు దేవలోకమునందు పాడదగిన రెండు శ్రుతులు గల గాంధారరాగమును మిక్కిలి స్పష్టముగా ప్రకటించు చుండిరి.

విశేష విషయము: నిషాద, ఋషభ, గాంధార, షడ్జ, మధ్యమ, ధైవతములను (స, రి, గ, మ, ప, ధ, ని) స్వరములు

ఏడు. వీనియందు నిషాద గాంధారస్వరములకు రెండు రెండు శ్రుతులు. ధైవత ఋషభములకు మూడు మూడు శ్రుతులు. షడ్జ, పంచమ, మధ్యమములకు నాల్గు నాల్గు శ్రుతులు. వీనియందు షడ్జగ్రామము. మధ్యమగ్రామము, గాంధారగ్రామములని గ్రామములు (శ్రుతి సమూహములు) మూడువిధములై యున్నవి. మొత్తమునందు గాన మునకు ఏడు స్వరములు, మూడు గ్రామములు. ఇరువదియొక్క మూర్ఛనలు. (ఆలాప విశేషములు) నలుబదియొక్క తానము లుండును.

శ్లో. ఆనమ్రైః సుమ(ము) కుటమౌళిభిః కరాగ్రై
రాతామ్రైః ప్రతికలితైః స్మితైః ముఖాబ్జైః।
అశ్రావి స్థిరతరభక్తిభిః సురేంద్రై
స్తద్గీతాదళదిషణార్యవర్య చర్యా ॥ 61

తా. ఆ గంధర్వులు శ్రావ్యముగా పాడిన శ్రీమధ్వాచార్యుల చరిత్రను దేవశ్రేష్ఠులు అతి దృఢమైనభక్తితో మంచి కిరీటము లున్న తలలను వంచి వినిరి. అపుడు వారు మిక్కిలి ఎఱ్ఱగనున్న తమ చేతులను జోడించుకొని చిరునవ్వు ముఖముగల వారై యుండిరి.

శ్లో॥ గీర్వాణై ర్విజయ మహోత్సవస్య పూజాం
కుర్వాణై రవిరలసంవిద స్తదానీం।
విస్మేరై ర్మునినికరోపదేవయుక్తైః
సుస్మేరై రథ తమవేక్షితుం ప్రజగ్మే ॥ 62

తా. దేవతలు గంధర్వులు పాడిన పాటను విని తరువాత శ్రీ మధ్వాచార్యుల జయోత్సవమును సన్మానించిరి. వారు చిరు నవ్వు ముఖముగలవారై ఆశ్చర్యముతో ఋషులు మఱియు గంధర్వు లతో ఆ మధ్వాచార్యులను చూచుటకు వెళ్ళిరి.

శ్లో. ఆదర్శం గుణగణదర్శనే మురారేః
సచ్ఛాస్త్రం రచితమనేన వర్ణయంతః।
ప్రద్యోతైరు డుపదవీం ప్రకాశ(సాద) యంతః
ప్రైక్షంత ప్రచుర మనోవిలాసమేతే ॥ 53

తా. శ్రీమధ్వాచార్యులు రచించియున్న సచ్ఛాస్త్రములు శ్రీమన్నారాయణుని గుణముల సమూహమును తెలుపుటవలన దేవతలు ఆచార్యుల శాస్త్రమును పొగడుచు తమ కాంతులచే ఆకాశము వెలిగించుచు శ్రీ మధ్వాచార్యులను చూచిరి.

శ్లో. నాకీంద్రా స్త మవని భాగమా వసంతం
సుశ్లోకై రపి భువనాని భూషయంతం।
నేముఃఖాదుపనిషదం తదైతరే యాం (యం)
వ్యాఖ్యాంతం వివిధ విశిష్ట శిష్యమధ్యే ॥ 54

తా. అపుడు శ్రీ మధ్వాచార్యులు భూమియందు తమ మంగళకీర్తిని లోకములందు ప్రసరింపజేసి ప్రపంచమును వెలిగించు చుండిరి. వారు బ్రహ్మచర్య గృహస్థము మొదలైన వివిధవిధములైన జ్ఞానభక్త్యాదులచే శ్రేష్ఠులైె శిష్యులకు ఐతరేయోపనిషత్తును ప్రవచనము చేయుచుండిరి. అట్టి మధ్వాచార్యులను దేవోత్తములు ఆకాశమునందే నిలిచి నమస్కరించిరి (పొగడిరి).

శ్లో. శ్రీమంతం శశివదనం కుశేశయాక్షం
గంభీరస్వన(ర) మతిదివ్య లక్షణాఢ్యమ్।
పశ్యంతః స్వగురుమథార్చిచన్(ర్చయన్) కృతార్థా
వాఙ్మాతం హరిరతి పూర్ణకామమేతే ॥ 55

తా. శ్రీ మధ్వాచార్యులు కాంతిగలవారై యుండిరి. వారి ముఖము చంద్రునివలె నుండెను. కండ్లు తామర రేకులవలె విశాలమై యుండెను. ధ్వని గంభీరమై యుండెను. దేవతలకంటె ఉత్తమ లక్షణములు గలవారై యుండిరి. తమ గురువులైనవారిని దేవతలు చూచి ధన్యులైరి. దేవతలు వారు శ్రీమన్నారాయణుని దర్శనముచే పూర్ణకాములైన ఆచార్యులను ఇట్లు స్తోత్రము చేసిరి.

శ్లో. అహరో దురాగమ తమస్సు గోగణై
రకరో ర్ముకుంద గుణవృంద దర్శనమ్।
అజయ శ్చతుర్దశ జగంతి సద్గుణై,
శ్శరణం గురో కరుణయాపినో భవ ॥ 56

తా. గురువరేణ్యులైన మధ్వాచార్యులారా! మీరు మీ మాటలచే దుష్టశాస్త్రములను చీకటిని నివారించినారు. శ్రీమన్నారాయణుని గుణసమూహమును సజ్జనులకు తెలియునట్లు చేసి యున్నారు.. మీరు పదునాల్గు లోకముల జనులలో ఉత్కృష్ట గుణములుగలవారై యున్నారు. మాయందు దయచేసి రక్షింపవలయును.

శ్లో. నమస్తే ప్రాణేశ ప్రణత విభవా యావనిముగాః
నమః స్వామిన్ రామప్రియతమ హనుమాన్ గురుగుణ
నమస్తుభ్యం భీమప్రబలతమ కృష్ణేష్ట భగవ
న్నమః శ్రీమన్మధ్వ ప్రదిశసుదృశంనో జయజయ ॥ 57

తా. జీవులకు ఒడయులైన ఓ ముఖ్యప్రాణా! మీరు నమస్కారము చేసిన సజ్జనులకు జ్ఞానాద్యైశ్వర్యములను ఇచ్చుటకు భూమియందు అవతరించి యున్నారు. మీకు నమస్కారము చేయుచున్నాము. మిక్కిలి గుణములు గల రాముని అతి ప్రియభక్తులైన ఆంజనేయ స్వామీ! మీకు నమస్కరించుచున్నాము. అతి బలశాలురై శ్రీకృష్ణుని కతిప్రియులైన భీమసేన దేవా! నీకు నమస్కారము. జ్ఞానాద్యైశ్వర్యములచే విరాజిల్లు శ్రీ మధ్వాచార్యులారా! మీకు నమస్కరింతుము. మాకు మంచి జ్ఞానము నిండు. సర్వోత్కృష్టులు కండు.

శ్లో. ఇతి నిగదితవంత స్తత్ర బృందారకేంద్రా
గురువిజయ మహంతం లాలయంతో మహాంతం।
వవృషు రఖిలదృశ్యం పుష్పవారం సుగంధం
హరిదయిత వరిష్ఠే శ్రీమదానంద తీర్థే॥ 58

తా. ఆకాశమందు నిల్చిన దేవతలు ఈ రీతి చెప్పి శ్రీ మధ్వాచార్యుల విజయమహోత్సవమును సన్మానించిరి. శ్రీమన్నారాయణుని భక్తాగ్రేసరులైన ఆ ఆనందతీర్థులమీద జనులందరు చూచునట్లు సువాసనమైన పూలవానను కురిపించిరి.

గద్యము

ఇతి శ్రీ మత్కవికుల తిలక త్రివిక్రమ పండితాచార్య
సుత నారాయణ పండితాచార్య విరచితే
శ్రీ మత్సుమధ్వ విజయే మహాకావ్యే
ఆనందాంకే శ్రీ పూర్ణప్రజ్ఞస్య
అమానుష కార్యవర్ణనో నామ
షోడశః సర్గః।

ఇది శ్రీ గురుగోవింద విఠలాత్మక శ్రీ వేణు వినోద విఠల
ప్రీతిగా శ్రీ వేణు వినోద విఠల దాస విరచితమైన
శ్రీ సుమధ్వవిజయ మహాకావ్యపు ప్రథమసర్గపు
శిశుబోధినీ యను ఆంధ్రానువాద
తాత్పర్యములు ముగిసినవి.

శ్లో. న మాధవ సమోదేవో నచమధ్వ సమోగురుః
సతద్వాక్య సమం శాస్త్రం నచతజ్ఞ సమః పుమాన్.

శ్రీ సుమధ్వవిజయము సంపూర్ణము.

శ్రీ సుమధ్వ విజయము

తప్పొప్పుల పట్టిక

పేజీ	శ్లోక సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
4	8	2	[illegible]	[illegible]
6	6	2	[illegible]	[illegible]
6	7	4	[illegible]	[illegible]
8	10	4	[illegible]	[illegible]
21	88	8	[illegible]	[illegible]
28	46	8	[illegible]	[illegible]
82	58	2	[illegible]	[illegible]
85	1	8	[illegible]	[illegible]
88	10	1	[illegible]	[illegible]
40	18	2	[illegible]	[illegible]
42	18	4	[illegible]	[illegible]
47	82	2	[illegible]	[illegible]
48	88	1	[illegible]	[illegible]
49	86	4	[illegible]	[illegible]
60	11	4	[illegible]	[illegible]
61	12	4	[illegible]	[illegible]
61	18	2	[illegible]	[illegible]
65	25	2	[illegible]	[illegible]
69	85	4	[illegible]	[illegible]
70	87	1	[illegible]	[illegible]
71	40	4	[illegible]	[illegible]
71	41	4	[illegible]	[illegible]
82	18	2	[illegible]	[illegible]
88	15	2	[illegible]	[illegible]

పేజీ	శ్లోక సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
83	15	4	నియోగతాం	నియోగతాం
84	19	2	తర్తోపగతో	తీర్త్వోపగతో
85	20	4	భాషతా	భాషత
85	21	4	నఖవాం	నభవాం
86	24	1	త్వాయది	త్వాద్యది
86	24	2	నసా	న్నసా
86	24	2	సకేతవత్	సహేతతే
86	25	2	దీచితం	దీతితం
86	25	3	తుందిరం	మందిరం
87	27	1	ప్యాలయ	ప్యాలయ
88	28	1	మాంతిం	మాం ప్తిం
88	28	1	సంవదస్మమా	సంవదస్మమాం
88	28	4	భవావివహ	భవామివహ
88	29	2	మృతేనిర్దశనం	మృతేర్నిదర్శనమ్
88	29	3	విచింత్యవర్యా	విచింత్యపర్యా
89	82	2	భదాః	బుదాః
89	32	4	యతిరశ్రత	యతిరస్య
90	34	3	మకేత్ష	మకేత్ష్య
90	34	4	స్వభావశోభాను ముపమేలిజం తవాః	స్వభావశోభానుపమేతి జంతవః
92	40	2	భూరిచేతని	భూరిచేతసి
93	44	1	సశిప్యం	స్వశిష్యం
96	50	1	రేష్వని	రేష్వపి
97	52	1	తదాబ్జయా	తదాజ్ఞయా
97	52	8	త్యజి	త్యజ
105	15	4	యాథ	యాపి
108	24	3	సుభాం	సుధాం
118	87	2	వాఖ్యా	వ్యాఖ్యా
113	87	4	బ్రహ్మచ్యుతాఖ్య	బ్రహ్మచ్యుతాఖ్యం
119	52	3	బాయిత	బ్జాయిత

పేజీ	శ్లోక సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
182	30	3	పాలిత	లాలిత
140	48	1	జనోదయం	జనోఽుదయం
141	50	3	తార	వార
141	51	1	దురమార్గ	దుర్గమార్గ
141	52	3	యయాస	యయాస
146	4	3	అపరస్వర	అపరస్వర
155	27	2	పరమాత్మ	పదమాత్మ
157	34	2	నిజయతే	నితాయతే
161	46	2	సదుణాన్	సద్గుణాన్
165	58	3	కపీంద్రయో	కవీంద్రయో
176	21	2	సహీఘనా	సహిష్ణునా
178	25	1	నలీలయా	సలీలయా
178	26	2	మగతాం	మాగతాం
179	26	3	విపిత	విజిత
179	27	2	పతామ్	సతామ్
184	35	2	మతాత్మనం	మలాత్మనః
184	35	2	విఘయశసో	విష్ణుయశసో
184	36	4	జమజీజనత్	సమజీజనత్
186	39	1	సీతా	సతా
186	39	3	శోధనమ్	శోభనమ్
190	49	1	గుగణే	గణే
190	51	1	మాత్రిమతి	రాత్రిమతి
192	54	3	లోకావహ	లోకావా
193	1	3	సౌఖ్యతీర్త	సౌఖ్యతీర్థ
194	4	2	మాన	ర్మాన
194	5	4	సర్వదీః	సర్వధీః
202	28	4	దైమిహ	దైవమిహ
202	24	1	మిహూ	మితో
205	33	4	కమత	కమత
207	38	2	అస్యతా	అస్యతాం

*

పుట	శ్లోక సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
210	42	4	శిలయా	శీలయా
210	44	4	ఉవ్యతే	ఉవ్యతే
211	45	3	సకిస్య	సనస్య
212	48	2	సర్వైరథిక్షకైః	సర్వైరథిక్షకైః
212	48	4	తతీపయాత్	తతీంతో పయాత్
214	53	1	సస్వతి	సరస్వతి
215	54	3	అనపేక	అనపేక్ష
220	11	1	పాదయో	పాదహో
220	12	3	ఉపారయుక్త్యోసకం	ఉపకారయుక్త్యోసకం
221	15	3	ప్రకాశైః కథం	ప్రకాశైః ప్రకాశైః కథం
224	22	2	మానమున్	మానసమున్
225	25	3	నియుక్త	నియుక్తి
228	33	1	మామహాన్నాయనిశా	మామహ్నాయనిశాం
231	41	2	తత్స్వరూపమ్	తత్స్వరూపమ్
232	44	3	పంక్తి	పంక్తి
232	45	3	క్షితిమత్	క్షితిమత్
232	45	4	స్వభావ	స్వభావ
233	46	3	ఉజ్జ్వలయే	ఉజ్జ్వలయ
236	52	3	పహా	పహా
239	1	2	వాస్సనకాది	వాస్సనకాది
244	15	3	ప్రకట	ప్రకర
246	19	4	కేయు	కేము
246	20	3	మతా	మితా
247	28	3	కుఫ్తం	కుఫ్తం
256	45	3	నిత్యమతావహో	నిత్యమహో
259	53	3	ధవిభి	ధవిభి
260	56	1	వ్యతుంగ	వ్యక్తతుంగ
262	61	1	రాతిరాన్	రాకిరాన్
265	70	2	పింపటమ్	పింగటమ్

పుట	శ్లోక సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
266	71	4	[illegible]	[illegible]
267	75	4	[illegible]	[illegible]
269	79	4	[illegible]	[illegible]
271	5	4	[illegible]	[illegible]
273	8	1	[illegible]	[illegible]
283	13	2	[illegible]	[illegible]
296	3	3	[illegible]	[illegible]
298	8	3	[illegible]	[illegible]
300	13	1	[illegible]	[illegible]
300	14	4	[illegible]	[illegible]
304	25	2	[illegible]	[illegible]
304	26	1	[illegible]	[illegible]
308	37	3	[illegible]	[illegible]
309	40	4	[illegible]	[illegible]
309	41	1	[illegible]	[illegible]
311	44	4	[illegible]	[illegible]
318	50	2	[illegible]	[illegible]
320	67	4	[illegible]	[illegible]
320	68	2	[illegible]	[illegible]
337	34	2	[illegible]	[illegible]
339	37	2	[illegible]	[illegible]
339	37	4	[illegible]	[illegible]
339	38	3	[illegible]	[illegible]
339	38	4	[illegible]	[illegible]
340	40	1	[illegible]	[illegible]
346	55	4	[illegible]	[illegible]
350	7	1	[illegible]	[illegible]
352	30	2	[illegible]	[illegible]

పుట	శ్లోక సంఖ్య	పం క్తి	తప్పు	ఒప్పు
365	36	1	[illegible]	[illegible]
369	46	2	[illegible]	[illegible]
371	52	1	[illegible]	[illegible]
376	69	1	[illegible]	[illegible]
382	88	2	[illegible]	[illegible]
387	98	2	[illegible]	[illegible]
395	126	1	[illegible]	[illegible]
398	189	2	[illegible]	[illegible]
401	8	1	[illegible]	[illegible]
402	6	4	[illegible]	[illegible]
403	9	4	[illegible]	[illegible]
405	14	4	[illegible]	[illegible]
407	20	1	[illegible]	[illegible]
418	46	4	[illegible]	[illegible]
421	52	4	[illegible]	[illegible]
422	58	4	[illegible]	[illegible]
424	(18 వ పం క్తి)			[illegible]

శ్రీ హరిః ఓం

వినతి

జ్ఞాన, భక్తి, వైరాగ్య సముపార్జనచే మురారి చరణకమలమును చేరు సన్మార్గమును సర్వజనులకు చూపిన శ్రీమదానంద భగవత్పాదాచార్యుల ఉపదేశము కడు విశిష్టమైనది. వేదప్రయుక్తమై, సచ్ఛాస్త్ర సమ్మతమైనది. వాయుజీవోత్తముల తృతీయావతారముగా వెలసి, ఆనందమయజ్ఞానమును జనులకు ప్రసాదించిన జగద్గురువులు శ్రీమధ్వాచార్యులు.

ఆంధ్రదేశమునందలి మధ్వజనులకు తదితరులకు ద్వైత వేదాంతమును గురించి తెలియజేయుటకై శ్రీహరి వాయుగురువుల కరుణా ప్రేరణతో పూర్ణబోధ పబ్లికేషన్సు ట్రస్టు ఏర్పడినది. తెలుగులోనికి ద్వైత వేదాంత గ్రంథముల అనువాదన, లోగడ తెలుగులో ప్రచురితమై ప్రస్తుతము లభ్యముకాని పుస్తకముల పునర్ముద్రణ, మా ఆశయములు. కాగితము, ప్రింటింగుధరలు విపరీతముగా పెరుగుచున్నందున కేవలము జీవిత సభ్యులకుమాత్రమే కావలసిన కాపీలను పరిమితముగా ముద్రించి అందజేయ నిశ్చయించినాము. జీవిత సభ్యత్వ చందా 75 రూ. లు చెల్లించి శ్రీమదాచార్యుల తత్త్వబోధ సాధనలో మీరు భాగస్వాములు కావలెననియూ, శ్రీహరి వాయుగురువుల కరుణకు పాత్రులగుటకై సుజ్ఞాన ప్రచారమునకు ఇతోధికముగా సహాయము చేయవలసినదిగా కోరుచున్నాము.

భవదీయు,

పూర్ణబోధ పబ్లికేషన్సు ట్రస్టు.

Presented by Madhu Kundagol
8/8/17

శ్రీమదానంద తీర్థులు



అభ్రమం భంగరహితమజడం విమలం సదా ।
ఆనందతీర్థమతులం భజే తాపత్రయా పహం ॥